నడుపల్లి

పాఠశాల నిఘంటువు

తెలుగు - తెలుగు

9,806 ఆరోపాలు

సంపాదకుడు

ఎన్. ఎస్. రాజు

తెలుగు భాషా వికాసమే

తెలుగు జాతి ప్రకాశం

సమర్పణ

తెలుగు భాషా చైతన్య సమితి

హైదరాబాదు

నడుపల్లి
పాఠశాల నిఘంటువు

తెలుగు - తెలుగు

9,806 ఆరోపాలు

సంపాదకుడు

ఎన్. ఎస్. రాజు

తెలుగు భాషా వికాసమే

తెలుగు జాతి ప్రకాశం

సమర్పణ

తెలుగు భాషా చైతన్య సమితి
హైదరాబాదు

494.8273 నడు

నడుపల్లి పాఠశాల నిఘంటువు

తెలుగు - తెలుగు

nadupalli pāthaśāla nighantuvu

Telugu - Telugu

సంపాదకుడు :
డా॥ ఎన్.ఎస్.రాజు
ప్రొఫెసర్, తెలుగుశాఖ,
హైదరాబాదు విశ్వవిద్యాలయం,
(సెంట్రల్ యూనివర్సిటీ)
హైదరాబాదు - 500 046.

Ed tor :
Dr. N.S.Raju
Professor, Dept. of Te ugu,
Un vers ty of Hyderabad
(Centra Un versity)
Hyderabad - 500 046.

C. 7427
Acc. No. 4856

ప్రచురణ: ఆగస్టు, 2005
ప్రతులు : 1100
వెల : రూ. 72/-

© సంపాదకుడు

Pub cation : August, 2005
Copies : 1100
Price : Rs. 72/-

© Ed tor

భారతీయ భాషల కేంద్ర సంస్థ, మైసూరు (భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి విభాగం - విద్యాశాఖ) - ఆర్థిక సహాయ ప్రణాళిక కింద లేఖ సంఖ్య F51-11(3)2004-05/TEL/GRNT తేది జనవరి 31, 2005 ద్వారా విడుదల చేసిన ఆర్థిక సహాయంతో ఈ గ్రంథం ముద్రితమైంది

Pub shed w th F nanc al Assistance from the Central Inst tute of Ind an Languages (M n stry of Human Resource Development, Department of Secondary and H gher Education, Government of Ind a) Mysore v de sanct on etter No. F.51-11(3)2004-05/TEL/GRNT dated Jan 31, 2005 under the scheme of Grant-in-Aid.

ప్రచురణ కర్త : శ్రీసత్య ఎన్.
297, డోయన్స్ కోలని,
శేరిలింగంపల్లి,
హైదరాబాదు - 500 019

Pub isher : Sr satya N.
297, Doyens Co ony,
Seri L ngampal y,
Hyderabad -500 019

సమర్పణ : తెలుగు భాషా చైతన్య సమితి,
హైదరాబాదు

Released by : Te ugu Bhasha
Cha tanya Sam th , Hyderabad

ముద్రణ : చరిత ఇంప్రెషన్స్,
అజమాబాద్, హైదరాబాద్

Pr nters : Charita Impress ons,
Azamabad, Hyderabad

గ్రంథాలయ
AC 88984

తల్లే దైవం

మాతృమూర్తి శ్రీమతి నడుపల్లి ఆదిలక్ష్మి

విషయసూచిక

తల్లే దైవం	౩
కృతజ్ఞతలు	౬
సంకేతసూచిక	౮
పరిచయం	౯
సంప్రదించిన నిఘంటువులు	౨౦

నిఘంటువు

అ	1	ద ధ	91
ఆ	19	న	108
ఇ ఈ	25	ప ఫ	130
ఉ ఊ ఋ	28	బ భ	163
ఎ ఏ ఐ	34	మ	172
ఒ ఓ ఔ	38	య	187
క ఖ	40	ర	190
గ ఘ	57	ల	196
చ ఛ	63	వ	200
జ ఝ	71	శ	219
ట ఠ	76	ష	226
డ ఢ	77	స	227
త	78	హ	246

అనుబంధం : విరామ చిహ్నాలు 251

కృతజ్ఞతలు

నిఘంటు నిర్మాణం ఒక్కరు చేసే పనికాదు. అయినా ఎవరో ఒకరు తలపెట్టాలి. అలా నా ఆలోచనను చెప్పగానే డా॥ కే. లక్ష్మీనారాయణ శర్మగారు తమ దగ్గర ఉన్న నిఘంటువులను, ఇతర పుస్తకాలను ఇచ్చి పదసేకరణ గురించి సూచనలు చేశారు. విశేషణ విశేష్యాల లక్షణాలలో సందేహం కలిగినప్పుడు దానిని ప్రొ॥ పి. రామనరసింహంగారు విశదపరచారు. ఆరోపాలకు ఇచ్చిన సంకేతాల నిర్ణయం దగ్గరా, విశేషణాలను ప్రత్యయ విరహితంగా ఇవ్వడంలోనూ ప్రొ॥ జి. ఉమామహేశ్వర రావుగారు తగు సూచనలు చేశారు. ఈయనే, దీని ప్రచురణకు మైసూరులోని భారతీయ భాషల కేంద్ర సంస్థ (సి.ఐ.ఐ.ఎల్.) నుంచి ఆర్థిక సహాయం అందడంలో సహకరించారు. నిఘంటువు త్వరగా పూర్తిచేయండని ప్రొ॥ ఎం. వీరభద్రయ్యగారు ఎదురుపడినప్పుడల్లా తొందర పెట్టడమే కాకుండా అమెరికా నుంచి ఫోన్లు కూడా చేసి ప్రోత్సహించారు. శ్రీకాశీనాధుని నాగేశ్వరరావుగారు ఆరోపాల నిర్ణయం దగ్గర చర్చల రూపంలో సహకరించారు.

సుమారు వంద ఏళ్లకు పూర్వం గిడుగు రామమూర్తిగారు చేసిన భాషాశాస్త్ర పరమైన కృషిని నేటి తరానికి పరిచయం చేసి, గిడుగువారిని *తొలి తెలుగు భాషా శాస్త్రవేత్త*గా స్థాపించినవారు ప్రొ॥ చేకూరి రామారావుగారు. ఆయనా నేనూ తరచుగా, మధ్యలో ఒక్కోరోజు తప్పినా, ప్రతిరోజూ ఫోనులో సంభాషించుకొంటూ ఉంటాం. ఆ మాటల్లో తొంభై పాళ్లు విజ్ఞానదాయక విషయాలే. వాటిలో భాషాశాస్త్ర ఛందో వ్యాకరణ విశేషాలు, గిడుగువారి భాషా కృషి, వివిధ ఉద్యమాల పూర్వాపరాలు, అమెరికాలో తాను ఉన్నప్పటి అధ్యయన పరిశోధనల సంగతులు, ఛార్లెస్ హాకెట్, స్టాన్లీ స్టరోస్టా, జెరాల్డ్ కెల్లీ మొ॥ వారితో తనకున్న భాషాశాస్త్రపరమైన అనుబంధం ఇంకా ఎన్నెన్నో తెలుసుకోదగ్గ విషయాలు ఆయన చెపుతూ ఉంటారు. ఇలా ఆయన చెప్పిన 'టెలిఫోన్ పాఠాలు' భాషాశాస్త్రంలోనూ, గిడుగువారి పట్లనూ నాకున్న అవగాహనను పెంచాయి. ఇది ఈ నిఘంటు నిర్మాణంలో ఉపకరించింది.

పుస్తకాలలో పదాలను గుర్తించి ఆరోపాలుగా నేనే రాసుకొన్నాను. అప్పుడప్పుడు ఒకరిద్దరు విద్యార్థుల సహాయం తీసుకొన్నాను. నిఘంటువు పూర్తి లిఖిత రూపాన్ని కార్డుల మీద సిద్ధం చేసుకొన్నాక, హైదరాబాదు-నారాయణగూడలోని రెడ్డి గ్రాఫిక్స్ సంస్థలో డి.టి.పి. చేయించాను. తర్వాత, భాషా పరిజ్ఞానంతో కూడిన పనితనంతో పరిశోధక

విద్యార్థి శ్రీ హెచ్. గంగరాజు, కంప్యూటర్ విద్యలో నైపుణ్యంతో శ్రీ వి. శ్యాంసుందర్, చిత్తు ప్రతిలో దిద్దినవాటిని మూలంలోకి ఎక్కించడం, పుటలను తీర్చిదిద్దడం వంటివి చేసి నిఘంటువుకి పుస్తకరూపం కల్పించారు. ముద్రణలో శ్రీ వి.వి.ఎస్.పరమేశ్వర్ సహకరించారు.

వీరందరకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నాకు ఉపకరించిన పార్య గ్రంథాల రచయితలకు, సంపాదకులకు; నిఘంటు నిర్మాతలకు, ప్రచురణకర్తలకు నా కృతజ్ఞతలు.

మా అమ్మాయిలు చిరంజీవినులు శ్రీమతి అపర్ణ, కుమారి శ్రీసత్య – ఇద్దరూ కలిసి గత నాలుగు ఏళ్లుగా వివిధ దశలలో కార్డులు రాయడంలోనూ, పదాలు వెదికి పెట్టడంలోనూ సహాయపడ్డారు. అనతి కాలంలోనే మాయింట శరత్పూర్ణిమా చంద్రికలు కాయించాడు మా అల్లుడు చి। లక్కాప్రెగడ రవికాంత్. ఏడాది వయస్సులోపలే మాయింట వందేళ్లకు సరిపడే ఆనంద సుమాలు పూయించాడు మా మనవడు చిరంజీవి రజత్. ఇంతవరకు చెప్పుకొన్నది ఒక ఎత్తు అయితే నా భార్య తోడు మరో ఎత్తు. ఈనాటి మధ్య తరగతి మహిళ ఇంటి పనులూ, ఉద్యోగమూ – రెండింటితో ఒకప్పటి మహిళ కంటె రెట్టింపు శ్రమ చేస్తోంది. అలా అన్నిటా తానై, తానే అన్నీ అయి భర్తకు ఏ శ్రమా తెలియనీయని భార్య నా శ్రీమతి అరుణ. ఇదీ నా వ్యాసంగానికి ఉన్న కౌటుంబిక నేపథ్యం. వీరికి నా ప్రేమపూర్వక ఆశీస్సులు.

ఇలా కొందరు ప్రత్యక్షంగా, కొందరు పరోక్షంగా ఇచ్చిన చేదోడు వాదోడు మూలంగా ఈ నిఘంటు నిర్మాణం పూర్తయింది. నిఘంటువుగా రూపు దాల్చిన పదకుసుమాలతో నాకు ఈ జన్మ ద్వారా రూపునిచ్చిన మాతృదేవత శ్రీమతి నడుపల్లి ఆదిలక్ష్మిగారి పదారవిందాలను అర్చిస్తున్నాను. దీని ప్రయోజనాన్ని విద్యార్థులు పొందాలని ఆశిస్తున్నాను.

నడుపల్లి శ్రీరామరాజు

(ఎన్.ఎస్.రాజు)

హైదరాబాదు,
పార్థివ శ్రావణ పూర్ణిమ,
ఆగస్టు 19, 2005.

సంకేతసూచిక

అ.	అవ్యయం
ఏ.	ఏకవచనం
క్రి.	క్రియ
క్రి.వి.	క్రియా విశేషణం
నా.	నామం
ప.	పర్యాయం
- పై -	పైది
(ప్ర.)	ప్రకృతి
బ.	బహువచనం
మొ॥	మొదలైన/మొదలైనవి
రూ.	రూపాంతరం
వి.	విశేషణం
(వి.)	వికృతి

వ్య.	వ్యతిరేకం
స.	సర్వనామం
	ఒకే అర్థానికి చెందిన పర్యాయ పదాలను సూచిస్తుంది.
	సముదాయంలోని విభాగాన్ని సూచిస్తుంది.
;	వేరువేరు అర్థాలను సూచిస్తుంది.
/	పర్యాయతను సూచిస్తుంది.
( )	అర్థాలలో ఇచ్చిన పరోక్ష అంశాలను సూచిస్తుంది.

నడుపల్లి పాఠశాల నిఘంటువు

పరిచయం

నేపథ్యం

1. ఈ నిఘంటు నిర్మాణానికి మహానుభావుడు గిడుగు రామమూర్తిగారు స్ఫూర్తి. ఆ స్ఫూర్తితోనే సమాజాభ్యుదయానికి మాతృభాష ప్రధాన సాధనం అనే సూత్రంపై ఆధారపడి సామాజిక భాషాశాస్త్ర భూమిక మీద ఒక సైద్ధాంతిక నేపథ్యాన్ని ఏర్పరచుకొని తెలుగు భాషా వికాసం కోసం కొందరు భాషావేత్తలతో కలిసి గత తొమ్మిది ఏళ్ళుగా కృషి చేస్తున్నాను. ఆ సందర్భంగా పాఠశాల స్థాయి తెలుగు పాఠ్యప్రణాళికతోను, వాచకాలతోను పరిచయం కలిగింది. విద్యార్థికి జ్ఞాన సముపార్జనలో తెలుగు నిర్వహిస్తున్న పాత్రను పరిశీలించినపుడు సంతృప్తి కలగలేదు. ఫలితంగా విద్యార్థికి పనికివచ్చే నిఘంటువును రూపొందిస్తే చేస్తున్న కృషికి కొంత సార్థకత అని భావించాను. ఈ సంకల్పం కార్యరూపం ధరించి పూర్తవడానికి సుమారు నాలుగు ఏళ్ళు పట్టింది.

లక్ష్యం

2. విద్యార్థికి మాతృభాషతో ఉండే అనుబంధం పరభాషతో ఉండదు కాబట్టి, భాషలను చదువుకోడంలో వ్యత్యాసాలు ఉంటాయి. దానిని దృష్టిలో ఉంచుకొని తెలుగును ప్రథమభాషగా చదువుకొనే విద్యార్థుల కోసం నిర్మించినది ఈ నిఘంటువు. దీనికి ఉద్దేశించిన ప్రయోజనం పాఠశాల విద్యార్థికి ఉపయోగపడడం. అంతకు మించి ఉపయోగపడడం ఔపచారికం. అందుచేత ఇది పాఠశాల నిఘంటువు.[1]

3. అర్థాలతో కూడిన పదాలను అకారాది క్రమంలో కూర్చిన పరామర్శ గ్రంథం నిఘంటువు. తెలుగు భాషకే చెందిన ఆరోపము, అర్థము కలిగిన ఏకభాషా నిఘంటువు ఇది. తెలుగులో ప్రసిద్ధ నిఘంటువులు ఎక్కువగా విద్వాంసులకు, పరిశోధకులకు ఉపకరించేవి. అవి ఆరోపాల సంఖ్యలోను, గ్రంథ పరిమాణంలోను, వెలలోను పాఠశాల విద్యార్థి స్థాయికి మించినవి; అలభ్యాలు కూడాను. అందువల్ల అన్నిటిలోను పాఠశాల విద్యార్థికి అందుబాటులో ఉండేటట్లు కూర్చడం ఈ నిఘంటు నిర్మాణ లక్ష్యం.

1 భాషాధ్యయన రంగంలో మాతృభాషను ప్రథమభాష అని, పరభాషను ద్వితీయభాష అని అంటారు కొన్ని రకాల పాఠశాలల్లో మాతృభాష కాకుండా ఇతర భాషను ప్రథమ భాషగా చదువుకోడం కూడా ఉంటుంది

సమస్య

4. విద్యార్థి పాఠ్యం చదువుతున్నపుడు ఏదైనా పదానికి అర్థం కోసం నిఘంటువు చూస్తే వెంటనే ఆరోపం కనిపించాలి. కానీ కొన్ని పదాలు రచనలో ఉన్నట్లుగా నిఘంటువులో కనిపించవు. రచనలో విశేషణం ప్రత్యయం లేకుండా సమాసంలో భాగంగా ఉంటే, నిఘంటువులో నామప్రత్యయంతో స్వతంత్ర పదంలా ఉంటుంది. రచనలో కొన్ని క్రియలు ప్రత్యయ సహితంగా ఉన్నప్పుడు మూల ధాతువు కంటె వేరైన వర్ణక్రమాన్ని కలిగి ఉంటాయి. ఈ రూపాలు నిఘంటువులో ఉండవు. వీటి ధాతువులు ఆరోపాలుగా ఉంటాయి. ఇలా వ్యాకరణశాస్త్ర పరిచయం ఉన్నవారికే నిఘంటువులు ఉపయోగపడుతూ, సామాన్య విద్యార్థికి దూరం అవుతున్నాయి. అదే ఇంగ్లీషు అయితే ముద్రిత రచనలో కనిపించే రూపం నిఘంటువులో దొరుకుతుంది. అటువంటి సౌలభ్యం తెలుగులో కల్పించలేమా అనే భావనతో ఈ నిఘంటువును ప్రారంభించాను. ఈ లక్ష్యం నెరవేరడం ఏమాత్రము సులభం కాదని తెలిసింది. దానికి, రచనారూప భాషలో సంధి సమాస రూపాలు ఉండడం ఒక కారణం.

పద సేకరణ

5. మొదటగా 8, 9, 10 వ తరగతుల వాచకాల నుంచి పదాలు సేకరించాను. విద్యార్థులు పాఠ్యగ్రంథాలే కాకుండా ఇతర రచనలూ చదువుతారు. కొంత కాలవ్యవధిలో పాఠ్యగ్రంథాల్లో మార్పులు చేర్పులు వంటివి జరుగుతాయి. ప్రస్తుత నిఘంటువును విద్యార్థులు ఇంటర్మీడియట్, డిగ్రీ తరగతుల్లోను ఉపయోగించుకొంటారు. అధ్యాపకులు, సామాన్య విద్యావంతులు కూడా ఈ నిఘంటువును ప్రాథమికంగా ఉపయోగించుకోవచ్చు. ఆ ఉద్దేశంతో రెండో విడతగా ఇంటర్మీడియట్, డిగ్రీ తరగతుల పాఠ్యగ్రంథాల నుంచి కొన్ని కఠిన పదాలను గ్రహించాను. మరికొన్ని ఇతర రచనల నుంచి, పూర్వ నిఘంటువుల నుంచి తరచుగా రాదగిన పదజాలాన్ని గుర్తించి తీసుకొన్నాను. సరైన పద్ధతి కాకపోయినా, ఇలా తీసుకోడంలో స్వీయానుభవాన్ని ప్రమాణంగా పెట్టుకొన్నాను.

6. పదసేకరణ కేవలం తెలుగు పాఠ్యగ్రంథాల పరిధిలోని సాహిత్య రచనలకే పరిమితం చేసుకొన్నాను. విద్యార్థుల కోసం ఇంతకు ముందు వచ్చిన నిఘంటువులలో

(తెలుగు నిఘంటువు. 1989. జి ఎస్. రెడ్డి) ఉన్నట్లుగా తెలుగు మాధ్యమంలో విద్యార్థులు పఠించే అర్థశాస్త్రం, భౌతికశాస్త్రం వంటి శాస్త్ర రచనల నుంచి పదాలను తీసుకోలేదు. ఆధునిక సాంకేతిక సమాచార రంగాలలో వచ్చిన వేగవంతమైన మార్పుల వల్ల సమకాలీనంగా తెలుగు వాడుకలోకి అనేక కొత్త పదాలు వచ్చాయి. వీటి వాడుక పాఠ్యగ్రంథాల పరిధిలో అంతగా లేకపోవడం చేత, వాటిని ఆరోపాలుగా గ్రహించే అవకాశం లేకపోయింది.

ఆరోపాలు

7. మూలరూపాల తోపాటు, రచనలో కనిపించే ప్రత్యయసహిత రూపాలను కొన్నిటిని కూడా ఆరోపాలుగా ఇచ్చాను. నేటి వాడుకలో ఉండే పదజాలం రచనల్లో ఉన్నప్పుడు, అవి సులభ గ్రాహ్యాలుగా ఉంటాయి. అందువల్ల ఎక్కువ వాడుకలో ఉండే పదాలు ఆరోపాలుగా తక్కువ ఉంటాయి. విద్యార్థికి ప్రాచీన సాహిత్యం చదవవలసి ఉంది. ఆ విభాగానికి చెందిన పదాలు నేటి వాడుకకు దూరంగా ఉన్నా, నేటి రచలలో అక్కడక్కడ ఉంటాయి. వాటి అర్థం తెలుసుకోవలసివస్తుంది కాబట్టి, అటువంటి పదాలు ఆరోపాలుగా ఎక్కువ ఉంటాయి.

8. సంకేతనామాలు, జాతీయాలు, సంధిల్లిన – సమాసాలుగా ఏర్పడిన పదబంధాలు మొదలైన ప్రత్యేక పదాలను ఆరోపాలుగా తీసుకొన్నాను. సంస్కృతంలోని అదంత ప్రాతిపదిక తెలుగులో ఇతర వ్యాకరణ కార్యాలు పొందుతూ పురుషవాచకం అయితే –డు ప్రత్యయాన్ని, స్త్రీవాచకం అయితే –అలు తో సమాసాన్ని, మనుష్యేతర వాచకం అయితే –ము/–ం ప్రత్యయాన్ని పొందుతుందని స్థూలంగా చెప్పవచ్చు. ఇటువంటి రూపాలను అన్నిటిని కాక రచనలలో ప్రసిద్ధి కలవాటినే ఆరోపాలుగా తీసుకోడం జరిగింది.

9. అర్థనిర్ణయంలో పాఠ్యగ్రంథాలలోను, పూర్వ నిఘంటువులలోను ఇచ్చిన అర్థాలను తీసుకొంటూ కొన్నిటికి ఆధునికమైన అర్థం ఈయడానికి ప్రయత్నించాను. సంధి రూపాన్ని వేరుచేసి చూపాను. కొన్నిటికి వ్యుత్పత్త్యర్థాల్ని, కొన్నిటికి వాక్యప్రయోగాలను ఇచ్చాను. కొన్నిటికి రూపాంతరాలు, పర్యాయాలు, ప్రకృతి వికృతులు, వచన భేద రూపాలు, వ్యతిరేక రూపాలు మొదలైనవాటిని చూపాను.

10. అష్టదిగ్గజాలు వంటి కొన్ని పదాలను ఆరోపాలుగా తీసుకోడం ద్వారా ఈ నిఘంటువుకి సంకేత పదకోశం, విజ్ఞాన సర్వస్వం మొ॥వాటికి మధ్య విభాజక రేఖ కొంచెం చెరిగిపోయింది. కొన్ని పదాలకు వ్యతిరేకాలు, ప్రకృతి వికృతులు వంటివి చూపడం ద్వారా నిఘంటువు పరిధి దాటిపోయినట్లు అనిపిస్తుంది. విద్యార్థి ప్రయోజనం కోసం ఇటువంటి ప్రణాళిక వేసుకోవలసివచ్చింది.

ఆరోప పదాల వరుస

11. దీనిలో మొత్తం 9,806 ఆరోపాలు ఉన్నాయి. వీటి క్రమం తెలుగు సంప్రదాయ వర్ణక్రమాన్ని అనుసరించినది; శబ్దరత్నాకర సూర్యరాయాంధ్ర నిఘంటువులు పాటించినది. దీనిలో అరసున్నాను(ఁ), శకటరేఫను(ఱ) తీసుకోలేదు. చ జల ఉచ్చారణలో దంతమూలీయ (చే జే), తాలవ్య (చ జ) భేదాన్ని తెలియజేయడం కోసం వాటితో ప్రారంభమైన పదాలకు ఆ భేదం చూపబడింది. దీనిలో ళకారం చివరి అక్షరం; క్షకారం క షల సంయుక్తాక్షరం. పదాల అకారాది క్రమంలో పై నిఘంటువులను అనుసరించి అం, ఆం - ఔం ల తర్వాత అ, ఆ - ఔ ల క్రమం పాటింపబడింది. తెలుగులో చారిత్రకంగా స్థిరపడిన వర్ణమాలను అనుసరించిన ఈ విధానమే, కొన్ని ఆధునిక నిఘంటువులు (తెలుగు-తెలుగు నిఘంటువు. 2001. తెలుగు అకాడమీ) పాటించిన పద్ధతి కంటె సరైనదనీ విద్యార్థులకు సులభంగా ఉంటుందనీ భావింపబడింది.

ఆరోప పదాల వర్గీకరణ

12. ఆరోప పదాలకు సాంప్రదాయికంగా శబ్దరత్నాకరాది నిఘంటువులలో ఉన్నట్లు సంస్కృతం, దేశ్యం; విశేషణం, విశేష్యం; అకర్మక క్రియ, సకర్మక క్రియ మొదలుగా ఉన్న వర్గీకరణను చూపలేదు. సాధారణంగా భాషా వ్యవహర్తకు వాడుకలో ఉన్న పదాలను రచనలో స్వీకరించడమేగాని పదాల పుట్టుకతో పనిలేదు. విద్యార్థికి కూడా వాక్యంలో అన్వయానికి పదాల అర్థజ్ఞానమే కావలసినది. దీనికి మించిన వ్యాకరణశాస్త్ర పరిచయంతో కూడిన పదాల వ్యుత్పత్తి మొదలైనవి విద్వాంసులకు, పరిశోధకులకు మాత్రమే అవసరం. సంస్కృత, దేశ్య శబ్దాల విభాగ పరిచయం సమాస

నిర్మాణం దగ్గర అవసరం అవుతుంది. ఇది స్వతంత్రంగా కొత్త సమాసాలను నిర్మించవలసిన అవసరం ఉన్న పద్య కవులకు, పండితులకు కావాలి. విద్యార్థులూ, సామాన్య విద్యావంతులూ స్థిరపడి ఉన్న సమాసాలను వాడతారు. వచన రచనలు చేసేవారు, పత్రికా రచన వంటి ఆధునిక రచనా వ్యాసంగంలో ఉన్నవారు కూడా భాషా వ్యవహారంలో గాని, రచనల్లో గాని స్థిరపడిన సమాసాలను గ్రహిస్తారు; లేదా ఆ మార్గంలో సృష్టించుకొంటారు. అవి వ్యవహార బలం చేత ఆమోదయోగ్యాలు అవుతాయి. అందువలన ఆరోప పదాలకు సంస్కృత దేశ్య విభాగ సూచన చూపలేదు. ఈ నిఘంటువు పాఠశాల స్థాయి విద్యార్థులకు ఉద్దేశించింది కాబట్టి, ఇది అవసరానికి మించిన విషయభారం అని భావింపబడింది.

13. అలాగే నామాలకు విశేషణ విశేష్య భేదం చూపలేదు. తెలుగులో పదాల వ్యాకరణ వర్గీకరణకు సంబంధించి, ఇంగ్లీషు వ్యాకరణం ప్రాచుర్యంలోకి వచ్చాక పార్ట్స్ ఆఫ్ స్పీచ్ (Parts of Speech) మాదిరిలో వింగడింపు వాడుకలోకి రావడం గమనింపదగింది. వాక్యంలోని పదాల వ్యాకరణ సంబంధం ఆధారంగా భాషాభాగాలు నిర్ణయింపబడతాయి. అవి ప్రత్యయాలతో నిర్దేశింపబడతాయి. నామ విభక్తులు నామాలనూ క్రియావిభక్తులు క్రియలనూ నిర్ణయిస్తాయి. "సర్వనామీకరణ, తరతమాది ప్రత్యయాలు విశేషణాలనూ; బహువచన, ద్వితీయాది ప్రత్యయాలను తీసుకోలేకపోవడం, స్థాన దిశా నిర్దేశ విభక్తి ప్రత్యయాలను తీసుకోగలగడం క్రియావిశేషణాలనూ నిర్ణయిస్తాయి."[2] వాక్యంలో పదాలుగా ఏర్పడడంలో సర్వనామాలకు, నామాలకు మధ్య భేదం లేదు. అయినా పద స్వభావాన్ని బట్టి, సంఖ్యా పరిమితిని బట్టి సర్వనామాలకు వేరే గుర్తింపు. ఇలాగే సంఖ్యా వాచకాలకు ప్రత్యయాలను (ఓ/అవ, ఇంట) బట్టి, పద స్వభావాన్ని బట్టి గుర్తింపు. పై వర్గాలకు చెందనివి అవ్యయాలు. ఈ వర్గీకరణ ఈ నిఘంటువులో పాటింపబడింది. తత్సమ పదాలలో ప్రత్యయ రహితమైన ప్రాతిపదికలు (అంకిత, అంచిత, అంతర్గత) సమాస పదంలో విశేషణాలుగా ఉంటాయి. కాబట్టి వాటిని అలాగే ప్రత్యయ రహితంగా ఆరోపాలుగా విశేషణ వర్గీకరణతో చూపడం జరిగింది. ఆరోపాలుగా సంఖ్యావాచకాలను చూపవలసిన అవసరం లేకపోయింది.

2. ప్రొ॥ జి ఉమామహేశ్వరరావు. ప్రవేశిక. తెలుగు-హిందీ నిఘంటువు 2004 తెలుగు అకాడమీ, హైదరాబాదు

14. క్రియలకు ఉండే సకర్మక అకర్మక విభజన విద్యార్థికిగాని, సాధారణ వ్యవహర్తకుగాని అంత అవసరం లేదని దీనిలో పాటించలేదు. జాతీయాలు, పదబంధాల వంటివి వాక్యంలో నామంగానో, క్రియగానో అన్వయాన్ని పొందుతాయి కాబట్టి వాటిని నామం, క్రియ అనే సంకేతాలతోనే చూపించడం జరిగింది. వాక్యంలో సమాసాలు నామాలుగా అన్వయాన్ని పొందుతాయి. సమాస నిర్మాణం తెలియకపోతే దాని అర్థం తెలియదు. అందుచేత ప్రసిద్ధ సమాసాలను కొన్నిటిని ఆరోపాలుగా తీసుకొన్నాను. సమాసాల ఎంపికకు ఏ నియతిని పాటించలేకపోయాను. ఈ సందర్భంలో, ప్రత్యేకంగా ఒక ప్రణాళిక వేసుకొని సమాస నిఘంటువును నిర్మిస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని అనిపించింది.

విద్యార్థికి నిఘంటువు ఉపయోగపడుతోందా?

15. తెలుగులో పదాలను ఎడం లేకుండా కలిపి రాయడం ఎక్కువగా కనిపిస్తుంది. ముద్రణలో అయితే పదాలు విడివిడిగా ఉంటాయి. అయినా పదవిభాగం అన్నిచోట్లా ఒకేలాగ ఉండదు. తెలుగులో పదాలను విడివిడిగా రాసే పద్ధతి గురించి ఒక సాంప్రదాయిక విధానం ఏర్పడలేదు. ప్రస్తుతం పెద్దగా సమస్యలు కనిపించకపోయినా రాతలోను, ముద్రణలోను ఒక పద్ధతి ప్రకారం పద విభజన చూపడం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ఇంగ్లీషు వంటి కొన్ని భాషలలో పదాలు కలిసిపోకుండా రాసే పద్ధతి ఉన్నట్లు మనకు తెలుసు. ఇటువంటి సంప్రదాయం తెలుగులో లేకపోవడం చేత పదాలను గుర్తించడంలో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

16. ఈ సందర్భంలో కింది అంశాలు గమనింపదగినవి :

(క) శబ్దరత్నాకర సూర్యరాయాంధ్ర నిఘంటువుల వంటి ప్రసిద్ధ నిఘంటువులలో నామాలు ప్రథమా ఏకవచనంలో విశేషణ విశేష్య సంకేతాలతో ఉంటాయి. ధాతువులు సకర్మక అకర్మక క్రియా సంకేతాలతో ఉంటాయి. వీటిని అర్థాలను బట్టే గుర్తించగలం కాని శబ్దస్వరూపాన్నిబట్టి కాదు. వీటితో పాటుగా ఉండే సర్వనామం, అవ్యయం మొ॥ వ్యాకరణం ఆధారంగా సంకేతించినవి. జాతీయాలు పదబంధాలు వంటివి ఆ సంకేతాలతోనే ఆరోపాలుగా ఉంటాయి. ఇవి వ్యాకరణ సంకేతాలు కావు. వీటి అన్నిటికి నిఘంటువులో పదాలుగా పరిగణన.

(గ) పదాల కలయికగా ఏర్పడిన సమాసానికి చివరన ప్రత్యయాలు చేరతాయి. అలా వ్యాకరణం ప్రకారం సమాసం అంతా ఒక పదం అవుతుంది.

(చ) సంధిలో మార్పుపొందిన రూపం లేఖనంలోను, అచ్చులోను కనిపిస్తుంది. మార్పు పొందని పూర్వరూపమే పదానికి సహజ రూపం. అది నిఘంటువులో ఉంటుంది.

ఇలా ఈ మూడు విధాలైన కారణాల వలన ముద్రణలో కనిపించే పదాలను గుర్తించడము, వాటికి నిఘంటువులో అర్థాలను చూసుకోడము, విద్యార్థికి కష్టసాధ్యం. భాషా వ్యాకరణాలతో పరిచయం ఉన్నవారే పదాలను గుర్తించి నిఘంటువును ఉపయోగించుకోగలుగుతారు. వీటిని నేర్చుకొనే దశలో ఉండే విద్యార్థులు, పదవిభాగం తెలుసుకొనే పద్ధతులు లేకపోవడం చేత, వారికై ప్రత్యేకమైన నిఘంటువులు లేదా ముద్రణలో కనిపించే రూపమే ఆరోపంగా ఉండే నిఘంటువులు అందుబాటులో లేకపోవడం చేత, వారు నిఘంటువును ఉపయోగించుకోలేకపోతున్నారు.

విద్యార్థి నిఘంటువుని ఎలా ఉపయోగించుకోవాలి?

17. దీనికి విద్యార్థులు అధ్యాపకుల సహాయం పొందడం తప్పనిసరి. అయినా వారు తమకు తాముగా పదాలను గుర్తించి నిఘంటువును ఉపయోగించుకోడానికి, ఈ కింది సూచనలు కొంతవరకు ఉపయోగపడతాయి.

పదాలు ఎడంగా ముద్రణలో కనిపిస్తాయి కాబట్టి, పదాలను కొంత వరకూ గుర్తించవచ్చు. ఇంగ్లీషులో అయితే పదాల మధ్య ఉండే ఎడమే పద నిర్ణయానికి ఒక నిర్వచనం.

వాచకాలలోని పాఠ్యాలు కొన్ని గ్రాంథిక భాషలో ఉంటాయి; కొన్ని ఆధునిక భాషలో ఉంటాయి. పద్యకావ్యాల్లో ఉండేది గ్రాంథిక భాష అని, ఇప్పటి పత్రికల్లోను కథలు నవలల్లోను ఉండేది ఆధునిక భాష అని స్థూలంగా తెలుసుకోవచ్చు. ఆధునిక భాషలోనే రాస్తున్నా, మౌఖిక భాషలో లేని పదాలను కొన్నిటిని రాసే భాషలో వాడతారు. ఇలా రెండు రకాలుగా కనిపిస్తున్న భాషా రూపాలను పరిశీలిస్తున్నప్పుడు, గ్రాంథిక భాషలో సంధి వల్ల మార్పు పొందిన పదాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించగలుగుతాం.

18. సంధి స్థానంలో ఉండే పదాల సహజ రూపాలను కొన్నిటిని తెలుసుకొనే పద్ధతులు :

(అ) యకారంతో మొదలైన పదాలకు నిఘంటువులో ముందుగా ఆ యకారంతో ఉన్న అక్షర క్రమంలో చూడాలి. అక్కడ ఆ పదం లేకపోతే, దానిని ఆ యకారంతో ఉండే అచ్చుతో మొదలైన పదంగా స్వీకరించి ఆ అచ్చు ఉన్న క్రమంలో చూడాలి.

ఉదా: *"హరుని చాపము రాముఁ డతి సత్వ యుక్తిఁ*
బెరిగి నేఁడిదె యెక్కుపెట్టుచున్నాఁడు" [3]

దీనిలో యుక్తి అనే పదం యకారం ఉండే చోట కనిపిస్తుంది. యెక్కుపెట్టు అనే పదం నిఘంటువులో ముందుగా యె తో మొదలయ్యే పదాల దగ్గర చూడాలి. ఆ పదం అక్కడ లేదని తెలియగానే యె లోని అచ్చు ఎ కాబట్టి ఎక్కుపెట్టు అని గ్రహించి ఎ తో మొదలయ్యే పదాల దగ్గర చూడాలి. ఈ సందర్భంలో యుక్తి అనే పదం యకారంతో ఉండే చోటుతో పాటు ఉక్తి అని అచ్చు ఉండే చోటున కూడా కనిపిస్తుంది. ఇలా అచ్చు హల్లు – రెండూ ఉండే చోట కనిపిస్తే వాటి అర్థాన్ని బట్టి పదాన్ని నిర్ధారించుకోవాలి. యుక్తికి కూడిక అని, ఉక్తికి మాట అని అర్థాలు. ఇక్కడ కూడిక అనే అర్థమే పొసగుతుంది. కాబట్టి యుక్తి అనే మాటనే గ్రహించాలి.

(ఆ) గ జ డ ద బ అనే సరళాలతో మొదలయ్యే పదాలకు ఆ అక్షరాల దగ్గర చూడాలి. అవి అక్కడ లేకపోతే వాటికి సంబంధించిన పరుషాలతో మొదలైన పదాలుగా స్వీకరించి ఆ అక్షరాల క్రమంలో చూడాలి. అంటే గకారాది పదాన్ని కకారాదిగాను, అలాగే జ కు – చ ను, డ కు – ట ను, ద కు – త ను, బ కు – ప ను గ్రహించి ఆ అక్షరాల దగ్గర పదాలను చూసుకోవాలి. పై ఉదాహరణలో సత్వ యుక్తిఁ బెరిగి అని ఉన్న చోట బెరిగి అని ముద్రణలో కనిపించే పదాన్ని ముందుగా బకార అక్షర క్రమంలో చూడాలి. అక్కడ ఆ పదం లేదని గ్రహించినపుడు బకారానికి సంబంధించిన పరుషం పకారం కాబట్టి ఆ పదాన్ని పెరిగి అని స్వీకరించి పకార అక్షర క్రమంలో చూడాలి.

(ఇ) ఇలాగే స వ లతో మొదలయ్యే కొన్ని పదాలకు అవి ఆ అక్షర క్రమంలో లేకపోతే వాటిని వరుసగా చ ప లతో ఉన్న పదాలుగా తీసుకొని నిఘంటువును చూసుకోవాలి.

3. శివధనుర్భంగం పాఠ్యం. (గోన బుద్ధారెడ్డి. రంగనాథరామాయణం-బాలకాండ). 9వ తరగతి తెలుగువాచకం. 2001. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ.

(ఈ) నకారంతో మొదలయ్యే పదాలకు నకారం దగ్గర ఆ పదం లేకపోతే, నకారంతో ఉన్న అచ్చుతో మొదలయ్యే పదంగా దానిని స్వీకరించి, ఆ అచ్చు ఉన్న వరుసలో చూడాలి.

ఉదా: *"ఇది చాల నిస్సార మిది చాల నలఁతి"* [4]

ఈ పాదంలో నకారంతో మొదలయ్యే పదాలు *నిస్సారం, నలఁతి* అనేవి. నిఘంటువులో నకారాది పదాల వరుసలో *నిస్సారం* అనే పదం ఉంటుంది; *నలఁతి* అనే పదం ఉండదు. దీనిని *న* లోని అకారంతో మొదలయ్యే *అలఁతి* గా తీసుకొని నిఘంటువు చూడాలి.

(ఉ) *బలము లాహుతులు, మంట లొలుక, చాప మవలీల, రాముఁ డెక్కుపెట్టు* [5] మొదలైనచోట్ల లాహుతులు, లొలుక, మవలీల, డెక్కుపెట్టు అనేవి ముందు పదాలతో కలిసిపోకుండా ఎడంగా ముద్రితమవుతాయి. అప్పుడు వాటిని పదాలుగా గుర్తించగలం. అవి ఆ విధంగా నిఘంటువుల్లో ఉండవు. వీటిలో తొలి హల్లును వదలిపెట్టి ఆహుతులు, ఒలుక, అవలీల, ఎక్కుపెట్టు అని గ్రహించి నిఘంటువు చూస్తే అవి కనబడతాయి. అప్పుడు అలా వదలిపెట్టిన హల్లులను పూర్వ పదాలతో కలిపితే బలములు, మంటలు, చాపము, రాముఁడు అని ఏర్పడినట్లు గుర్తించగలం. ఇటువంటిదే మరో ఉదాహరణ:

"అన్నలారా! తండ్రులారా!
ఆలకించం డొక్క విన్నప
మాడుబిడ్డల కాసుకొనుటకు
ఆశలేదొక్కో!" [6]

పై పాదాల్లో *డొక్క, మాడుబిడ్డ* అనే మాటలను అలాగే గ్రహిస్తే వాటి అర్థాలు అక్కడ పొసగవని తెలుసుకోగలం. వెంటనే మొదటి హల్లును తొలగించి *ఒక్క, ఆడుబిడ్డ* అని గ్రహిస్తే అర్థాలు పొసగుతాయని సులువుగా చెప్పగలం.

4,5 శివధనుర్భంగం పాఠ్యం (గోన బుద్ధారెడ్డి. రంగనాథరామాయణం-బాలకాండ). 9వ తరగతి తెలుగువాచకం. 2001 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ.

6. కన్యక పాఠ్యం (గురజాడ అప్పారావు ముత్యాలసరాలు). 8వ తరగతి తెలుగువాచకం. 2001 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే. ఇలా అన్నిటికీ చూపవచ్చు. ఇటువంటి పద్ధతులు ఏర్పడే వరకు సంధి ఉండే తావుల్లో ఆయా సంధి సూత్రాలను నేర్చుకోడం ద్వారా పద స్వరూపం తెలుసుకోవాలి.

ఆరోప పదాల వివరణ

19. ఈ నిఘంటువులో కొన్ని ఆరోప పదాలకు అర్థం తోపాటు వాక్యప్రయోగం కూడా ఉంది (అంకితం, అంతరం, అంటుకొను, అందెవేసిన చేయి). కొన్నిటికి సంధి విడదీసి చూపడం ఉంది (అంబుజాక్షి, అంభోరాశి, క్రొక్కారు). కొన్నిటికి వ్యుత్పత్తి అర్థాలు ఉన్నాయి (అబ్జజుడు, కువలయాక్షి). ఏకపదంలా భాసించే సమాస పదాలను చూపడం కొన్నిటికి ఉంది (ఆగారం, ఆవళి, ఆశయం, ఆలయం). కొన్ని అర్థాలలో విశేషాంశాలు కూడా ఉన్నాయి (అర్ఘ్యం, అక్కర, అర్చన, అక్షౌహిణి). కొన్ని ఆరోపాలకు సమాస ప్రయోగాన్ని చూపడం ఉంది (అకాల, వృషభ, ఉపేత, కల్ప).

ప్రకృతి వికృతులు (అక్షరం, ఆజ్ఞప్తి, అంచ, ఆకసం), పర్యాయ పదాలు (అంబుధి, అడిదం, అమృతం), రూపాంతరాలు (ఆలం, ఆవిష్కరణ, అడచు, అడలు, క్రొవ్వు క్రోలు), వ్యతిరేక రూపాలు (ఆధునిక, ఉపకారం), వచన భేదం (అలు, గమి, తేటి, రిపువు) అనేవి సంకేతాలతో చూపబడ్డాయి. అర్థంలో అధ్యాహారం చేసుకోవలసిన భాగం కుండలీకరణంతో చూపబడింది (అంశుకం, ఒగ్గు, కాచు, జడి).

కొన్ని ప్రత్యేక ఆరోపాలు

20. ఈ నిఘంటువులో కొన్ని సమాసాలను ఆరోపాలుగా తీసుకోడం జరిగింది (అధమాన్వయం, ఇందుబింబానన, ఏకార్ణవాకారం, కరాంబుజం). కొన్ని బహువచన రూపాలు ఆరోపాలుగా ఉన్నాయి (ఇంద్రియాలు, త్రికరణాలు). ఇమ్మాడ్కి , ఎబ్బంగి వంటి త్రికసంధిగత రూపాలు ఆరోపాలుగా ఉన్నాయి. ఒల్లు (క్రి.) ఒల్లమి (నా.) లతో పాటు ఒల్లకు వంటి వ్యతిరేక మధ్యమపురుష క్రియారూపాల వంటివి; కడుగు, కుంగు వంటి ధాతువుల తోపాటు కడిగివేయు, కుంగిపోవు వంటి శబ్దపల్లవాలు; కవియు వంటి యకారాంత ధాతువులకు వర్ణాలలో మార్పు కనిపించే భూతార్థక రూపాలైన కవిసి, కవిసెను వంటివి; కుడుచు వంటి ధాతువులతోపాటు కుడువన్ వంటి తుమర్థక

రూపాలు మొ। ఉన్నాయి. త్రాడు (నా.) వంటి ఆరోపాలు లేకపోయినా త్రాటను వంటి ఔపవిభక్తిక రూపాలు ఉన్నాయి. అస్మత్, భవత్ వంటి సంస్కృత సమాసగత సర్వనామాలు; కల్యాణమయ, వర్ణనీయ వంటి సంస్కృత ప్రత్యయసహిత విశేషణాలు; చలత్, విలసత్ వంటి సంస్కృత సమాసగత విశేషణాలు; భాసమాన, విరాజమాన వంటి సంస్కృత క్రియాజన్య విశేషణాలు; తెలుగులో అవ్యయాలుగా ఉండే తథాస్తు వంటి సంస్కృత వాక్యాలు; పంచవింశతి వంటి సంస్కృత సంఖ్యావాచకాలు ఉన్నాయి.

ఆకాంక్ష

21. 'తెలుగు భాషా సాహిత్యాలను అధ్యయనం చేయవలసిన అవసరం గుర్తించిన ఈ రోజుల్లో కూడా పాఠశాల బాలబాలికలకు ఉపయోగపడే పరామర్శగ్రంథాలు అందుబాటులో లేవు. ఇంటివద్దనే చదువుకొని సిద్ధపడి తరగతికి వెళ్ళవలసిన నియమం ఇంగ్లీషు పాఠ్యానికి ఉన్నట్లు తెలుగు పాఠ్యానికి లేదు. దానికి ఉన్న కారణాల్లో, పిల్లలకు తగిన నిఘంటువు లేకపోవడం ఒకటి.' అని 1934లో రాజమహేంద్రవర వీరేశలింగం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జయంతి గంగన్నగారు ప్రకటించిన అభిప్రాయం (శబ్దరత్నాపణము. 1934) ఈ నాటికీ సరిపోతుంది. 'విద్యార్థులు నిఘంటు సహాయంతో స్వయంకృషి చేసి ముందు పాఠ్యానికి సిద్ధపడి, అవగాహన చేసుకొని, పాఠశాలలో ఉపాధ్యాయుని దగ్గర స్థిరపరచుకొన్నప్పుడుగాని అన్వయజ్ఞానము, సాహిత్య దార్ఢ్యము ఏర్పడవు; భాషా విశేషాలు తెలియవు; భాషాభివృద్ధి జరగక వాళ్ళు జ్ఞానవంతులు కాలేరు. ఇతర భాషలలో కలిగినంత మాత్రమైన ఇప్పుడు స్వభాష యందు విద్యార్థులకు పరిచయం ఉండడం లేదు.' అని ఆకుండి వ్యాసశాస్త్రిగారు (శబ్దరత్నాపణము. 1934) ప్రకటించిన అభిప్రాయం నేటికీ వర్తిస్తుంది. విద్యార్థుల్లో భాషా సామర్థ్యం పెంపొందించడానికి చేసిన చిన్న ప్రయత్నం ఇది. దీని మెరుగుకు తగిన సూచినలు ఇచ్చి ఇంతకంటే ఎక్కువ ఉపయోగపడేటట్లు దీనిని తీర్చిదిద్దడానికి తోడ్పడవలసిందిగా విద్వాంసులను, అధ్యాపకులను కోరుతున్నాను.

నడుపల్లి శ్రీరామరాజు

సంపాదకుడు

సంప్రదించిన నిఘంటువులు

1. ఎ తెలుగు - ఇంగ్లీషు డిక్షనరీ.	1991. జె.పి.ఎల్.గ్విన్, జె.వెంకటేశ్వర శాస్త్రి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి ప్రెస్, ఢిల్లీ. (A Telugu - English Dictionary. 1991. By J.P.L.Gwynn, assisted By J. Venkateswara Sastry. Oxford University Press, Delhi.)
2. తెలుగు - తెలుగు నిఘంటువు.	2001. బూదరాజు రాధాకృష్ణ ప్రభృతి సంపాదక బృందం. తెలుగు అకాడమి, హైదరాబాదు.
3. తెలుగు నిఘంటువు (విద్యార్థుల కోసం)	1989. (4వ ముద్రణ.) జి.ఎన్.రెడ్డి. తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు. (ప్రథమ ముద్రణ: 1967.)
4. తెలుగు - హిందీ నిఘంటువు	2004. జి.ఉమామహేశ్వరరావు ప్రభృతి సంపాదక బృందం. తెలుగు అకాడమి, హైదరాబాదు.
5. విద్యార్థి కల్పతరువు	1979. ముసునూరి వెంకట శాస్త్రి. వేంకట్రామా అండ్ కో., ఏలూరు.
6. శబ్దరత్నాకరము	1981. (8వ ముద్రణ.) బహుజనపల్లి సీతారామాచార్యులు. చెన్నపట్టణపు దేశభాషా గ్రంథకరణ సభ, మద్రాసు. (ప్రథమ ముద్రణ: 1885.)
7. శబ్దరత్నాపణము	1934. ఆకుండి వ్యాసశాస్త్రి. శ్రీసత్యానంద ప్రెస్, రాజమహేంద్రవరం.
8. సంకేత పదకోశం	2002. ఆర్.శ్రీహరి. పతంజలి పబ్లికేషన్స్, హైదరాబాదు. (ప్రథమ ముద్రణ: 1973.)
9. సూర్యరాయాంధ్ర నిఘంటువు (8 సంపుటాలు)	1979-82. (పునర్ముద్రణ) జయంతి రామయ్యపంతులు ప్రభృతి పండిత బృందం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు. (ప్రథమ ముద్రణ: 1949-74).

నిఘంటువు

అ

అంకం నా. ఒడి, తొడ; పక్క, పార్శ్వం; గుర్తు, ఆక్షేపం; నాటకంలో ఒక భాగం
అంకపొంకాలు నా. కోపం; విరోధం; ఉగ్రం. (ఆయన అంకపొంకాలుగా ఉన్నారు.) రూ. అంకాపొంకాలు.
అంకమ్మ నా. ఒక గ్రామ దేవత.
అంకవిద్య నా. గణితం.
అంకించు క్రి. ఉల్లసిల్లు; ఆడించు; తిప్పు; అపహరించు; స్తుతించు.
అంకిత వి. గుర్తు ఈయబడిన (శబ్దశాసన బిరుదాంకితుడు నన్నయభట్టు).
అంకితం నా. సమర్పించడం, ఇచ్చివేయడం (జీవితాన్ని అంకితం చేయడం. గ్రంధాన్ని అంకితం చేయడం); పనిలో నిమగ్నమవడం. (విద్యార్థులు చదువుకు అంకితమవ్వాలి.)
అంకిలి నా. దౌడకీలు; మర్మం, కీలకం; అడ్డు.
అంకురం నా. మొలక, మొగ్గ.
అంకురార్పణ నా. మొలకెత్తడం; ప్రారంభం; శుభకార్యానికి/ఉత్సవానికి చేసే తొలిపూజ.
అంకురించు క్రి. మొలకెత్తు.
అంకె నా. వశం, స్వాధీనం; సామీప్యం; సంఖ్య.
అంగం నా. శరీరం; అవయవం; భాగం; శాఖ.
అంగజుడు నా. కుమారుడు; మన్మథుడు.
అంగటిముల్లు నా. కుత్తుక లోపల కలిగే ఒక రోగం, గళాంకురం.
అంగన నా. స్త్రీ; భార్య.
అంగబలం నా. మనుష్యుల సహకారం.
అంగరాగం నా. మైపూత.
అంగవైకల్యం నా. అవయవలోపం.
అంగారం నా. అగ్ని; ఎరుపు రంగు.
అంగారకవారం నా. మంగళవారం.
అంగారకుడు నా. కుజగ్రహం.
అంగి నా. అంగాలు కలది; ప్రధానమైనది.
అంగీకరించు క్రి. ఒప్పుకొను, సమ్మతించు.
అంగీకారం నా. ఒప్పుదల, సమ్మతి.
అంగీకృత వి. సమ్మతింపబడిన.
అంగుష్ఠం నా. బొటన వేలు. రూ. అంగుటం.
అంగుళం నా. వేలు; అడుగులో పన్నెండో వంతు.
అంగుళీయకం నా. ఉంగరం.
అంఘ్రి నా. పాదం, కాలు; పద్యపాదం; చెట్టువేరు.
అంచ నా. (ప్ర.) హంస
అంచనా నా. ఊహ; ఉజ్జాయింపు.
అంచలం నా. కొంగు; పల్లవం.
అంచిత వి. అలంకృతమైన, సుందరమైన; ఒప్పిదమైన; గౌరవం పొందిన; వంగిన; పోయిన.
అంజనం నా. ఒక పర్వతం; కాటుక; పశ్చిమ దిగ్గజం; మంత్రగాడు గుట్టును బయట పెట్టడానికి చేసే ఒక విద్య.
అంజలి నా. నమస్కారం, చేమోడ్పు; దోసిలి.
అంటు నా. స్పర్శ, తాకడం; మైల.
అంటుకట్టు క్రి. రెండు మొక్కలను గాని కొమ్మలను గాని దగ్గరకు చేర్చి కొత్త మొక్క పుట్టేటట్లు కట్టు. (మామిడంటు)
అంటుకొను క్రి. విడవకుండా ఉండు, వెన్నంటి ఉండు, అనుసరించి ఉండు; తాకు, ముట్టు కొను, స్పృశించు; నిప్పు రగుల్కొను (అడవి అంటుకొంది); నూనె మొ రాసుకొని స్నానం చేయు (పండుగనాడు తలంటు కొంటాం); తగులుకొను, సోకు (కొన్ని జబ్బులు అంటుకొంటాయి)
అండజం నా. పక్షి.

అంత అ. వెంటనే, అంతలోనే; పిమ్మట, తర్వాత; అప్పుడు. రూ. అంతట.
అంతం నా. తుద, చివర; సమాప్తి.
అంతంచేయు క్రి. ముగించు; చంపు.
అంతఃకరణం నా. మనస్సు, ఆత్మ.
అంతఃపురం నా. కోటలో రాణివాసం, స్త్రీలు ఉండే మందిరం. రూ. అంతిపురం.
అంతరం వి. వెలుపలి, వేరొక (గ్రామాంతరం). నా. ఎడం; భేదం (హస్తిమశకాంతరం); లోపలి భాగం (గుహాంతరం); మేర, తేడా (పెద్దంతరం, చిన్నంతరం లేకుండా మాట్లాడకూడదు).
అంతరంగం నా. మనస్సు, హృదయం.
అంతరాయం నా. అడ్డు, అడ్డంకి, అవరోధం, ఆటంకం, విఘ్నం.
అంతరాళం నా. దిక్కుల మధ్యప్రదేశం; భూమి ఆకాశాల మధ్యభాగం.
అంతరించు క్రి. నశించు.
అంతరిక్షం నా. తనలో నక్షత్రాలు కలది, ఆకాశం.
అంతరువు నా. అంతస్తు; తారతమ్యం.
అంతర్గత వి. లోపల ఉన్న.
అంతర్జాతీయ వి. ప్రపంచం అంతకీ చెందిన; పలు దేశాలకు / జాతులకు చెందిన.
అంతర్ధానం నా. మరుగుపడడం, మాయమవడం..
అంతర్నిహిత వి. లోపల ఉన్న.
అంతర్భూత వి. లోపల అణగిన.
అంతర్ముఖుడు నా. లోచూపు గలవాడు.
అంతర్యామి నా. లోపల ఉండేవాడు; దేవుడు; జీవాత్మ.
అంతర్యుద్ధం నా. తమలోతమకు జరిగే యుద్ధం.
అంతర్లీన వి. కలిసిపోయిన.
అంతర్వాణి నా. మనసులోని మాట; అంతరాత్మ ప్రబోధం; పండితుడు.
అంతర్హిత వి. మాయమైన; మరుగుపడిన.
అంతస్తు నా. హోదా, గౌరవం; స్థాయి; మేడపై మేడ.
అంతస్థ వి. లోపల ఉండే.
అంతియ అ. అంతమాత్రమే. రూ. అంతే.
అంతేవాసి నా. శిష్యుడు.
అందందు అ. అక్కడక్కడ.
అందెవేసిన చేయి నా. ఏదైనా విద్యలోగాని వృత్తిలోగాని నిపుణుడు (ఆదిభట్ల నారాయణ దాసుగారు సంగీత సాహిత్యాలలో అందె వేసిన చేయి).
అంధ వి. గుడ్డి అయిన.
అంధం నా. చీకటి. ప. ధ్వాంతం.
అంధకారం నా. లోకులను అంధులుగా చేసేది, చీకటి.
అంధత్వం నా. గుడ్డితనం.
అంధస్సు నా. అన్నం.
అంధానుకరణం నా. గుడ్డిగా అనుసరించడం.
అంధుడు నా. గుడ్డివాడు.
అంధువు నా. నుయ్యి.
అంబ నా. పార్వతి; తల్లి, అమ్మ.
అంబకం నా. బాణం; కన్ను.
అంబరం నా. ఆకాశం; శూన్యం; వస్త్రం; దూది; వ్యసనం.
అంబుజం నా. నీటి నుండి పుట్టినది, పద్మం, కమలం; శంఖం. ప. అంభోజం.
అంబుజగర్భుడు నా. అంబుజమే గర్భంగా (పుట్టుక స్థానం) కలవాడు, బ్రహ్మ.
అంబుజాక్షి నా. (అంబుజ+అక్షి) పద్మాల వంటి కన్నులు కలది, స్త్రీ.
అంబుజాసనుడు నా. అంబుజమే ఆసనంగా కలవాడు, బ్రహ్మ.
అంబుదం నా. నీటిని ఇచ్చేది, మేఘం. ప నీరదం.

అంబుధి నా. సముద్రం. ప. అంబునిధి.
అంబురుహం నా. పద్మం. ప. అంబుజం.
అంబురుహ గర్భుడు నా. పద్మం జన్మస్థానంగా గలవాడు, బ్రహ్మ.
అంబువు నా. నీరు, జలం.
అంభస్సు నా. - పై -
అంభోజం నా. పద్మం, తామరపువ్వు.
అంభోజపత్రం నా. పద్మపత్రం, తామర పూరేకు.
అంభోజాక్షుడు నా. (అంభోజ+అక్షుడు) పద్మాలవంటి కన్నులు కలవాడు, విష్ణువు.
అంభోధి నా. సముద్రం. ప. జలధి, పయోధి.
అంభోజిని నా. తామరతీగ, తామరకొలను.
అంభోరాశి నా. (అంభస్+రాశి) సముద్రం.
అంభోరుహం నా. పద్మం, తామర.
అంశం నా. భాగం; విషయం.
అంశుకం నా. (సన్నని) వస్త్రం; ఉత్తరీయం; పైట; కవ్వం తాడు.
అంశుమంతుడు నా. సూర్యుడు; చంద్రుడు; సగరుని మనుమడు.
అంశువు నా. కిరణం; కాంతి.
అంసం నా. మూపు, భుజాల శిరోభాగం.
అంహస్సు నా. పాపం; దోషం.
అకల్మష వి. స్వచ్ఛమైన; కల్మషం లేని.
అకస్మాత్తుగా క్రి.వి. తటాలున, ఉన్నట్లుండి.
అకళంక వి. కళంకం లేని, మచ్చ లేని, స్వచ్ఛమైన.
అకారణంగా క్రి.వి. ఏకారణం లేకుండగా.
అకార్యం నా. చేయకూడనిది.
అకార్యకరణం నా. చేయకూడని పని చేయడం.
అకాల వి. కాలంకాని కాలంలో (అకాలవర్షం).
అకించనుడు నా. జ్ఞాన శూన్యుడు, తెలివి లేనివాడు.
అకుంఠిత వి. మొక్కవోని, అడ్డు లేని, నిరాటంకమైన, వాడి అయిన.
అకృత్యం నా. తప్పు పని, తప్పు, చెడ్డ పని.
అక్కజం వి. అధికమ్మైన, హెచ్చైన, శక్తికి మించిన; ఆశ్చర్యకరమైన. నా. ఆశ్చర్యం; అధికం.
అక్కర నా. ఉపయోగం, వినియోగం, ప్రయోజనం; సమయం, అవసరం; కొరత, ఇబ్బంది; కోరిక; ఒక పద్యం. (ఐదు రకాలు: మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర.)
అక్కరపాటు నా. తగిన అవసరం.
అక్కసు నా. అసూయ; తీవ్రమైన కోరిక.
అక్కు నా. హృదయం, గుండె, రొమ్ము.
అక్కున జేర్చుకొను క్రి. ప్రేమాభిమానాలతో హృదయానికి హత్తుకొను.
అక్రమ వి. క్రమ విరుద్ధమైన.
అక్రమం నా. క్రమం కానిది; అన్యాయం.
అక్షం నా. రథచక్రాల మధ్యన ఉండే ఇరుసు; రథం; బండి చక్రం; జూదం; రుద్రాక్షం; కన్ను; ఇంద్రియం.
అక్షక్రీడ నా. పాచికలాట, జూదం. ష అక్షవిద్య.
అక్షమాల నా. జపమాల.
అక్షయ వి. నశించని, తరుగులేని; ఒక సంవత్సరం.
అక్షరం వి. క్షరం కాని, నాశనం లేని; మారని. నా. క్షరం కానిది, పరమాత్మ, జీవాత్మ, ఓంకారం, పరబ్రహ్మ, మోక్షం; తపస్సు; యజ్ఞం; జలం, నీరు; ఆకాశం; అ ఆ క ఖ మొ। వాటిలో ఒకటి. (వి.) అచ్చరం.
అక్షరుడు నా. నాశనం లేనివాడు; శివుడు; విష్ణువు.
అక్షి నా. కన్ను, నేత్రం.
అక్షీణ వి. క్షీణించని; అధికమైన.

అక్షౌహిణి నా. సేనా విశేషం. (21,870 రధాలు, అన్ని ఏనుగులు, 65,610 గుర్రాలు, 1,09,350 కాల్బలం.)
అఖండ వి. ఖండం కాని, సంపూర్ణమైన; ఒక్కటైన.
అఖండలుడు నా. ఇంద్రుడు.
అఖండుడు నా. సమర్థుడు; రకరకాల పనులు చేయడంలో ఆరితేరినవాడు.
అఖర్వ వి. అల్పం కాని; పొట్టిది కాని.
అఖిల వి. సమస్తమైన, సంపూర్ణమైన; నశించని, శిథిలం కాని.
అఖిలం నా. సమస్తం; నశించనిది; శాశ్వతమైనది.
అగచాట్లు నా. కష్టాలు.
అగద్త నా. కందకం.
అగణిత వి. లెక్కించని; విస్తారమైన.
అగణ్య వి. గణింప శక్యం కాని; లెక్క లేని.
అగమ్య వి. ఏమీ తోచని; గమ్యం లేని.
అగమ్య గోచరం నా. అయోమయం.
అగసాలి నా. బంగారం పనిచేసే వ్యక్తి కంసాలి.
అగాధం నా. చాలా లోతైనది; అంతు పట్టనిది.
అగోచర వి.కనిపించని; మనస్సుచేత ఇంద్రియాల చేత గ్రహింపరాని.
అగ్గలించు క్రి. ఎక్కువగు, అధికమగు, వ్యాపించు; విజృంభించు; పూను, ఉత్సాహపడు.
అగ్గలిక నా. ఆధిక్యం; శౌర్యం; పూనిక; ఉత్సాహం.
అగ్గించు క్రి. పొగడు, కొనియాడు, స్తుతించు.
అగ్గువ నా. చౌక, వెల తక్కువైనది.
అగ్నిత్రయం నా. మూడు అగ్నులు, త్రేతాగ్నులు.
అగ్రం నా. కొన, చివర.
అగ్రగణ్యుడు నా. పెద్దవాడు; మొదట లెక్కింప దగినవాడు.
అగ్రగామి నా. ముందు నడిచేది/వాడు, ముందున్నది/వాడు; ప్రధానమైనది/వాడు.
అగ్రచరుడు నా. ముందు నడిచేవాడు, ముందుండేవాడు.
అగ్రతాంబూలం నా. ఉన్నవారిలో ఉత్తముడుగా గుర్తించడం, ప్రథమస్థానం. (బాగా చదువు కొన్నవారికి అన్నిచోట్లా అగ్రతాంబూలం లభిస్తుంది.)
అగ్రభాగం నా. ఉన్నత స్థానం; మొదటి చోటు.
అగ్రసరుడు నా. ముఖ్యుడు, ప్రధానవ్యక్తి.
అగ్రేసరుడు నా. - పై -
అఘం నా. పాపం; వ్యసనం; దుఃఖం.
అఘాయిత్యం నా. ప్రమాదం; ఘోరమైన పని.
అచంచల వి. స్థిరమైన.
అచల వి. చలించని, స్థిరమైన. నా. భూమి.
అచలం నా. చలించనిది, కొండ, పర్వతం. (సింహాచలం, వేంకటాచలం)
అచిరకాలం నా. తక్కువ కాలం.
అచేతన వి. కదలిక లేని; జీవం లేని.
అచ్చ వి. స్వచ్ఛమైన, తెల్లని; కేవలం; (అచ్చతెనుగు) సహజమైన, (పల్నాటి వీర చరిత్ర అచ్చం తెలుగు వీరులగాధ.) సొంతం. ప. అచ్చం.
అచ్చర నా. దేవకాంత. (ప్ర.) అప్సర.
అచ్చెరువు నా. వింత. (ప్ర.) ఆశ్చర్యం.
అచ్యుత వి. చ్యుతం కాని, నాశనం లేని, స్థిరమైన.
అజగరం నా. కొండ చిలువ.
అజరామర వి. జరామరణాలు లేని, శాశ్వతమైన.
అజరామరుడు నా. శాశ్వతుడు (త్యాగరాజు సంగీత ప్రపంచంలో అజరామరుడు).
అజరుడు నా. ముసలితనం లేనివాడు; వేలుపు, దేవుడు.

అజస్రం అ. నిరంతరాయం, ఎల్లప్పుడు.
అజాగళస్తనం నా. మేక మెడ చన్ను; నిష్ప్రయోజనం.
అజాత వి. పుట్టని.
అజాత పక్షులు నా. రెక్కలు రాని పక్షులు, అప్పుడే గుడ్డు నుంచి పుట్టిన పక్షి పిల్లలు.
అజాత శత్రువు నా. శత్రువులు లేనివాడు, ధర్మరాజు.
అజిత వి. గెలువ శక్యం కాని.
అజితుడు నా. గెలువబడనివాడు; శివుడు; విష్ణువు.
అజినం నా. జింక చర్మం.
అజుడు నా. పుట్టుక లేనివాడు, బ్రహ్మ; విష్ణువు; శివుడు; మన్మథుడు; ఇక్ష్వాకు వంశపు రాజు, దశరథుని తండ్రి; చంద్రుడు; ఒక ఋషి.
అజేయ వి. గెలువ శక్యం కాని.
అజ్ఞాత వి. తెలియని.
అజ్ఞానం నా. తెలివి లేకపోవడం; మాయ.
అజ్ఞుడు నా. తెలియనివాడు, మూర్ఖుడు.
అటమట వి. అసత్యమైన; వ్యర్థమైన. నా. వంచన, మోసం; దుఃఖం.
అటమటీడు నా. మోసగాడు.
అటవి నా. అడవి.
అట్టం నా. మేడమీది గది; గోపురం; అంగడి వీధి.
అట్టహాసం నా. పెద్దనవ్వు; ఆడంబరం, ఆర్భాటం.
అడగోలుకొను క్రి. అపహరించు.
అడచు క్రి. కుంగజేయు; నశింపజేయు; లొంగదీయు; అపు. రూ. అణచు.
అడపం నా. వక్కలు ఆకులు ఉంచే బరణి.
అడపాదడపా అ. అప్పుడప్పుడు.
అడరు క్రి. అతిశయించు; విజృంభించు; వ్యాపించు; పూను; పుట్టు; తిరుగు.
అడలు క్రి. ఏడ్చు, దుఃఖించు, భయపడు, నా. ఏడుపు, శోకం, దుఃఖం; భీతి, భయం. రూ. హడలు.
అడిదం నా. కత్తి; ఒక ఇంటి పేరు (అడిదం సూరకవి). ప. ఖడ్గం, అసి.
అడుగంటు నా. క్షీణించు; కింది స్థాయికి చేరుకొను; అన్నం మొ॥ అడుగున మాడు.
అడుగుదమ్ములు నా. పద్మాలవంటి పాదాలు.
అడుగునపడు క్రి. కిందకు పోవు, వెనుకబడు.
అడుసు నా. బురద, మెత్తటి మట్టి.
అడ్డంకి నా. అవరోధం, ఆటంకం.
అడ్డగోలు వి. ఒక పద్ధతి లేని; అక్రమమైన.
అడ్డదారి నా. దగ్గరి దారి; అక్రమ మార్గం.
అడ్డుచెప్పు క్రి. వ్యతిరేకించు, కాదను.
అణగు క్రి. తగ్గు, ఉపశమిల్లు; లోబడు. రూ. అడగు.
అణచివేయు క్రి. తొక్కివేయు, కిందకి నెట్టివేయు.
అణచు క్రి. అణగించు, అణగునట్లు చేయు. రూ. అడచు.
అతకరించు క్రి. మించు, అతిశయించు; అతిక్రమించు; కిందుచేయు.
అతి వి. ఎక్కువైన, మితిమీరిన.
అతిక్రమించు క్రి. దాటు, కడచు, మీరు; అనాదరించు.
అతిథి నా. తిథి వారాలతో సంబంధం లేకుండా ఇంటికి వచ్చి భోజనం చేసేవాడు; ఆహ్వానాన్ని అందుకొని ఇంటికి వచ్చి విందు స్వీకరించేవాడు; ఆహ్వానం ఉన్నా లేకున్నా వచ్చే ముఖ్యుడు.
అతివ నా. స్త్రీ. ప. వనిత, మగువ.
అతివృష్టి నా. దేశానికి హానికరమైన పెద్ద వాన; ఈతి బాధలలో ఒకటి. వ్య. అనావృష్టి.

అతిశయం నా. గర్వం; గొప్పతనం; అహంభావం.
అతీంద్రియ శక్తి నా. ఇంద్రియాల ద్వారా తెలుసుకోలేని శక్తి.
అతీత వి. గడిచిన; అతిక్రమించిన, మీరిన; పోయిన.
అతీతుడు నా. ఏమీ పట్టనివాడు; అందనివాడు; అతిక్రమించినవాడు; చనిపోయినవాడు.
అతీవ వి. మిక్కిలి, ఎక్కువ.
అతుల వి. సాటిలేని.
అతులిత వి. - పై -
అత్తరి నా. (అ+తరి) ఆ సమయం.
అత్యంత వి. (అతి+అంత) అంతులేని; అధికమైన; శాశ్వతమైన. అ. ఎల్లప్పుడు.
అత్యావశ్యకం నా. ఎక్కువ అవసరమైనది.
అత్యుక్తి నా. (అతి+ఉక్తి) ఎక్కువచేసి చెప్పడం, ఎక్కువగా చెప్పడం.
అత్యుగ్ర వి. మిక్కిలి భయంకరమైన.
అత్యుద్ధతి నా. మిక్కిలి గర్వం.
అథవా అ. అలా కాకపోతే, లేదా.
అదనం నా. ఎక్కువ, మిగులు, అగ్గలం.
అదను నా. సరైన సమయం; అవకాశం. రూ. హదను, పదను.
అదితి నా. దేవతల తల్లి; కశ్యపుని భార్య; పార్వతి; భూమి.
అదుము క్రి. నొక్కు, అణచు.
అదృశ్య వి. కనిపించని.
అదృష్టం నా. కనిపించనిది; అనుకోని భాగ్యం.
అద్భుతం నా. ఆశ్చర్యం, విస్మయం, వింత.
అద్యతన వి. ఈ కాలానికి చెందిన, నేటి.
అద్రి నా. కొండ, పర్వతం; చెట్టు; సూర్యుడు.
అద్వితీయ వి. నిరుపమానమైన, గొప్పఅయిన.
అధఃకరించు క్రి. తక్కువచేయు; అవమానించు.
అధమ వి. తక్కువైన, నీచమైన.
అధమాన్వయం నా. (అధమ+అన్వయం) నీచమైన వంశం.
అధరం నా. కింది పెదవి. ప. ఓష్ఠం.
అధర్మం నా. అన్యాయం.
అధికప్రసంగం నా. హద్దుమీరి మాట్లాడడం.
అధికార వి. అధికారం ఉన్న; ప్రభుత్వ.
అధికారం నా. హక్కు; అర్హత, ఒక పని చేయడానికి గల యోగ్యత, చెల్లుబడి; పరిపాలన; ఆశ్రయం, స్థానం.
అధిక్షేపించు క్రి. ధిక్కరించు, తృణీకరించు, ఆక్షేపించు.
అధిగత వి. పొందబడిన, చదవబడిన.
అధిగమం నా. పొందడం, చదవడం, లాభం.
అధిగమించు క్రి. పొందు, తాల్చు, ధరించు; చదువు; తెలిసికొను; దాటు (అడ్డంకుల్ని అధిగమిస్తేనే గమ్యం చేరుకోగలం).
అధిపతి నా. రాజు, ప్రభువు; నాయకుడు.
అధిపుడు నా. శ్రేష్ఠుడు; రాజు; పెద్దవాడు; అధికారం కలవాడు.
అధిరోహణం నా. ఎక్కడం.
అధిరోహించు క్రి. ఎక్కు, ఆరోహించు.
అధివసించు క్రి. నివసించు, కూర్చుండు.
అధిష్ఠానం నా. ఆధారస్థానం; ఉనికిపట్టు; ఉన్నతస్థానం; అధికారం.
అధిష్ఠించు క్రి. ఎక్కి కూర్చొను.
అధీత వి. చదివిన; పొందిన.
అధీనం నా. స్వాధీనం; వశం.
అధునాతన వి. నేటి, ఈకాలానికి చెందిన.
అధోక్షజుడు నా. విష్ణువు.
అధోగతి నా. కిందికి పోవడం; పతనం, నాశనం.
అధోభాగం నా. కింది భాగం.
అధోముఖ వి. తలకిందులైన.

అధోముఖం నా. వంచిన ముఖం.
అధోలోకం నా. కింద ఉండే లోకం.
అధ్యయనం నా. అభ్యసించడం, నేర్చుకోడం; అనుశీలనం.
అధ్యాపనం నా. బోధన, బోధించడం.
అధ్యాయం నా. చదువు; గ్రంథ భాగం.
అధ్యాయి నా. చదివేవాడు, విద్యార్థి.
అధ్వం నా. మార్గం; ఆకాశం.
అధ్వగుడు నా. బాటసారి; సూర్యుడు.
అధ్వపతి నా. సూర్యుడు; మార్గరక్షకుడు.
అధ్వరం నా. యజ్ఞం; ఆకాశం.
అధ్వానం నా. అమార్గం, ఎటూకాని చోటు.
అనంగీకారం నా. ఒప్పుకోకపోవడం.
అనంగుడు నా. మన్మథుడు.
అనంత వి. అంతం లేని; అధికమైన.
అనంతం నా. విష్ణువు శంఖం పేరు; మేఘం; భూమి; పార్వతి; ఆకాశం; మోక్షం; వావిలి చెట్టు, సింధువారం; మేర లేనిది.
అనంతర వి. ఎడం లేని; లోపలి భాగం లేని; తర్వాత.
అనంతరం నా. సమీపం. అ. పిమ్మట, తర్వాత.
అనంతుడు నా. విష్ణువు; శివుడు; ఆదిశేషుడు; ఒక తెలుగు ఛందోవేత్త.
అనఘ వి. పాపం లేని. నా. పాపం చేయనిది, పుణ్యాత్మురాలు.
అనఘుడు నా. పాపం చేయనివాడు, పుణ్యాత్ముడు.
అనద నా. దిక్కులేనిది/వాడు; దుర్బలుడు.
అనధికారులు నా. అధికారులు కానివారు, అధికారం లేనివారు.
అనన్ అ. అనగా. రూ. నాన్.
అననుకూల వి. అనుకూలం కాని.
అననుభూత వి. అనుభవింపబడని.
అనన్య వి. అన్యం కాని, ఇతరం కాని; సాటి లేని.
అనన్య సామాన్య వి. మరొకదానికి సమానం కాని; ఇతరులకు లేని.
అనన్యాదృశ వి. నిరుపమానమైన, సాటి లేని.
అనన్వయం నా. ఒక దానితో ఒకటి కుదరకపోవడం; ఒక అర్థాలంకారం.
అనపత్యుడు నా. బిడ్డలు లేనివాడు.
అనపాయ వి. నాశనం లేని; అపాయం లేని; ఎడబాటు లేని; నిత్యమైన.
అనపాయి నా. నాశనం లేనిది.
అనభిమతం నా. ఇష్టం కానిది.
అనయ వి. నీతి లేని; అదృష్టం లేని.
అనయం నా. అవినీతి; దుర్మార్గం; కష్టం; దురదృష్టం; వ్యసనం. అ. ఎల్లప్పుడు, సతతం; అత్యంతం; అవశ్యం; మాటిమాటికి; ఇంకా, మరి; కేవలం.
అనర్గళ వి. అడ్డులేని, ఏకధాటిగా అయిన, నిరాఘాటమైన.
అనర్ఘ వి. అమూల్యమైన.
అనర్థం నా. అర్థంలేనిది, వ్యర్థమైనది; చేటు కలిగించేది, కీడు.
అనర్థక వి. అర్థంలేని; వ్యర్థమైన.
అనర్థదాయక వి. చేటుకలిగించే, కీడుకలిగించే.
అనర్హ వి. అర్హం కాని, తగని.
అనర్హుడు నా. తగనివాడు, అయోగ్యుడు.
అనలం నా. అగ్ని; జఠరాగ్ని; నల్లజీడి. ప. జ్వలనం.
అనలశిఖ నా. అగ్నిజ్వాల.
అనలుడు నా. అగ్నిదేవుడు; అష్ట వసువులలో ఒకడు.
అనల్ప వి. అల్పంకాని, అధికమైన. వ్య. అల్ప.
అనవద్య వి. అద్దు లేని; నింద్యం కాని; స్వచ్ఛమైన.
అనవధానత నా. ఏకాగ్రతలేకపోవడం, పరాకు.
అనవరత వి. ఎడతెగని, నిరంతరమైన.
అనవరతం అ. ఎడతెగకుండ, ఎల్లప్పుడు.

అనవహితుడు నా. ఏమరుపాటు గలవాడు
అనవుడు అ. అనిన తర్వాత. రూ. నావుడు.
అనశనం నా. నిరాహారవ్రతం, ఉపవాసం.
అనశ్వర వి. నాశనం లేని, శాశ్వతమైన.
అనాఘ్రాత వి. వాసన చూడని.
అనాచారం నా. ఆచారం కానిది.
అనాదరం నా. ఆదరం లేకపోవడం.
అనాదరణ నా. అగౌరవం.
అనాది వి. ఆది లేని, మొదలు లేని, నిత్యమైన, చిరకాలమైన.
అనాదిగా క్రి.వి. చాలా ప్రాచీన కాలం నుంచి.
అనాదృత వి. ఆదరణ పొందని; తిరస్కరించబడిన.
అనామకుడు నా. పేరు లేనివాడు, ప్రసిద్ధి లేనివాడు, సామాన్యుడు.
అనామయ వి. రోగం లేని.
అనామయం నా. ఆరోగ్యం.
అనామిక నా. ఉంగరం వేలు, చిటికెన వేలి పక్కవేలు.
అనాయాస వి. ఆయాసం లేని, సులభమైన, తేలికైన.
అనాయాసం నా. ఆయాసం లేకపోవడం; శ్రమ లేకపోడం.
అనారత వి. ఎడతెగని, శాశ్వతమైన.
అనాలోచిత వి. ఆలోచనకురాని, ఆలోచనలేని.
అనావశ్యకం నా. అవసరం లేనిది.
అనావృత వి. కప్పబడని; చుట్టబడని; ఆవరింపబడని.
అనావృష్టి నా. తక్కువ వానలు, వానలు లేకపోవడం; కరువు. వ్య. అతివృష్టి
అనాసక్త వి. ఆసక్తి లేని.
అని నా. యుద్ధం; సేన.
అనిందిత వి. నిందింపబడని; ప్రశస్తమైన; ప్రకాశవంతమైన; గొప్ప.
అనింద్య వి. నింద్యం కాని.
అనితరసాధ్య వి. ఇతరులచేత సాధ్యం కాని.
అనిత్య వి. నిత్యం కాని.
అనిదం పూర్వం నా. అపూర్వమైనది, ఇంతకు ముందులేనిది.
అనిపించు క్రి. అనునట్లు చేయు; తోచు.
అనిమిత్త వి. నిమిత్తం లేని, కారణం లేని.
అనిమిష వి. రెప్పపాటు లేని. నా. రెప్పపాటు లేని స్త్రీ, దేవతా స్త్రీ.
అనిమిషత్వం నా. దైవత్వం.
అనిమిషనది నా. దేవనది, ఆకాశగంగ.
అనిమిషులు నా. రెప్పపాటు లేనివారు, దేవతలు.
అనియత వి. నియతం కాని, ఏర్పాటు లేని.
అనిరుద్ధుడు నా. అడ్డగింపబడనివాడు, లొంగనివాడు; ప్రద్యుమ్నుని కొడుకు; విష్ణువు; శివుడు.
అనిర్వచనీయ వి. వర్ణించడానికి అలవి కాని.
అనిలం నా. గాలి; వాతరోగం; స్వాతి నక్షత్రం.
అనిలజుడు నా. వాయుపుత్రుడు, హనుమంతుడు, భీముడు.
అనిలాత్మజుడు నా. -పై-
అనిలుడు నా. వాయుదేవుడు.
అనివారిత వి. నివారింపబడని; ఆటంకంలేని.
అనివార్య వి. వారింప వీలులేని; తప్పనిసరైన.
అనిశం అ. ఎల్లవేళల.
అనిశ్చయ వి. నిశ్చయంకాని.
అనిశ్చయం నా. నిశ్చయం లేకపోవడం.
అనిశ్చిత వి. నిశ్చయింపబడని.
అనిష్ట వి. ఇష్టం లేని, ఇష్టం కాని.
అనీకం నా. సేన; సముదాయం; యుద్ధం; అంచు.
అనుకంప నా. దయ, జాలి.

అనుకరణ నా. ఒకరు చేసినట్లు చేయడం.
అనుగత వి. పొందబడిన; వెంబడించబడిన.
అనుగతి నా. అనుసరించడం, వెంబడించడం.
అనుగమనం నా. -పై-
అనుగమించు క్రి. వెంట నడచు, అనుసరించు.
అనుగు వి. ప్రియమైన; చక్కని.
అనుగుణంగా క్రి.వి. తగినట్లుగా.
అనుగ్రహం నా. ఏలుకోడం; దయ, ఆదరం.
అనుగ్రహించు క్రి. దయచూపు, దయతోఇచ్చు.
అనుచిత వి. ఉచితం కాని, తగని.
అనుజుడు నా. తోబుట్టువు, తోడపుట్టినవాడు.
అనుజ్ఞ నా. అనుమతి.
అనుజ్ఞాతుడు నా. అనుజ్ఞ పొందినవాడు.
అనుత్పాదక వి. ఉత్పాదకత లేని
అనుదినం అ. ప్రతిదినం, ప్రతిరోజు.
అనునయం నా. ఊరడింపు, ఊరట.
అనుపపత్తి నా. ఉపపత్తి లేమి; కలిమి లేకపోవడం; అర్హత లేకపోవడం.
అనుపమాన వి. పోలికలేని, సాటిలేని; శ్రేష్ఠమైన.
అనుబంధం నా. సంబంధం; చుట్టరికం; స్నేహం; పుస్తకం చివర అదనంగా చేర్చే భాగం.
అనుభవం నా. సుఖ దుఃఖాల్ని పొందడం; ప్రత్యక్ష జ్ఞానం; విషయాన్ని అర్థంచేసుకోడం.
అనుభవపూర్వకంగా క్రి.వి. స్వానుభవంతో.
అనుభవించు క్రి. అనుభవం చెందు; పొందు; భుజించు; సంభోగించు.
అనుభూత వి. అనుభవింపబడిన.
అనుభూతి నా. ప్రత్యక్ష జ్ఞానం; చెప్పలేని మానసిక ఆనందం.
అనుమతి నా. ఆమోదం, అంగీకారం, సమ్మతి; ఒక కళ తక్కువైన చంద్రుడు ఉన్న పౌర్ణమి, పౌర్ణమికి ముందు రోజు.
అనుయాయి నా. అనుసరించేవాడు; సమర్థించేవాడు.
అనురక్తి నా. అనురాగం, ప్రేమ.
అనురూప వి. తగిన, సాటి అయిన.
అనురూపం నా. యోగ్యత, అనుగుణం; రూపసామ్యం.
అనులేపనం నా. పూత, చందనపు పూత.
అనులోమ వి. క్రమాన్ని అనుసరించిన, సక్రమమైన. వ్య. విలోమ.
అనుల్లంఘనీయ వి. ఉల్లంఘనీయం కాని, మీరలేని, దాటలేని.
అనువర్తించు క్రి. అనుసరించు, వెంటనడుచు.
అనువాదం నా. భాషాంతరీకరణం, ఒక భాషలోని విషయాన్ని మరో భాషలో రాయడం; ఒకరు చెప్పిన దాన్ని మళ్ళీ అదే రకంగా చెప్పడం.
అనువు వి. యుక్తమైన, తగిన, వీలైన. నా. వీలు, అవకాశం; పద్ధతి, విధం.
అనుశ్రుత వి. మౌఖికంగా పొందే సంప్రదాయ జ్ఞానానికి చెందిన.
అనుషంగం నా. సంబంధం; దయ; ప్రసంగవశాన చెప్పే విషయం.
అనుష్ఠానం నా. నిత్య హోమకార్యం; ఆచారం, నడవడి; నిత్యం తప్పకుండా చేసే పని.
అనుష్ఠించు క్రి. ఆచరించు.
అనుసంధానం నా. కూర్చడం, కలపడం, జతపరచడం.
అనుస్యూతంగా క్రి.వి. పరంపరగా, వరుసగా, ఎడతెగకుండా.
అనూచానంగా క్రి.వి. సంప్రదాయబద్ధంగా; పరంపరగా ఉన్న
అనూన వి. నిండైన, తక్కువ కాని.
అనూహ్యం నా. ఊహింప లేనిది.
అనృతం నా. అబద్ధం, అసత్యం, కల్ల.
అనేకపం నా. ఏనుగు.
అనైక్యం నా. ఐకమత్యం లేకపోవడం.
అనోకహం నా. చెట్టు.

అనౌచిత్యం నా. ఔచిత్యం లేకపోవడం.
అన్నదాత నా. ఉచితంగా అన్నం పెట్టేవాడు; ఆహారం పండించే వ్యక్తి, రైతు.
అన్ను క్రి. మత్తిల్లు, పరవశమగు. నా. ఒళ్ళు తెలియక పోవడం, పారవశ్యం; శోభ, అందం; గర్వం; కన్య. రూ. అన్నువు.
అన్నుల వి. అందమైన.
అన్నువ వి. అల్పమైన; సన్ననైన.
అన్య వి. ఇతరమైన, వేరైన; సరి లేని.
అన్యత్ర అ. మరో చోట; మరో సమయంలో.
అన్యథా అ. వేరే విధంగా, ఇంకో రకంగా.
అన్యాక్రాంతం నా. ఇతరుల అధీనంలో ఉన్నది.
అన్యాపదేశం నా. పరోక్షంగా చెప్పడం; ఒకదాన్ని నెపంగా పెట్టుకొని చెప్పడం.
అన్యుడు నా. ఇతరుడు, వేరైనవాడు.
అన్యోన్యం నా. పరస్పరం, ఒకదాని కొకటి, ఒకరి కొకరు, సఖ్యత.
అన్వయం నా. వంశం; కులం; పొందిక.
అన్వయించు క్రి. పొందికపరచు, జతపరచు.
అన్వర్థ వి. సార్థకమైన; పొసగిన అర్థం కల.
అన్విత వి. కూడుకొన్న.
అన్వీక్ష నా. వెదకడం; ఆలోచన. ప. అన్వీక్షణం.
అన్వేషణ నా. వెదకడం.
అన్వేషి నా. వెదకేవాడు, పరిశీలకుడు.
అన్వేషించు క్రి. వెదకు.
అపకారం నా. కీడు. వ్య. ఉపకారం.
అపకీర్తి నా. చెడ్డ పేరు.
అపచారం నా. తప్పు.
అపజయం నా. ఓటమి.
అపత్యం నా. సంతానం.
అపదేశం నా. నెపం, మిష; కపటం; నిమిత్తం; ప్రసిద్ధి; స్థానం.
అపప్రథ నా. అపకీర్తి.
అపమార్గం నా. తప్పు దారి.
అపర వి. తరువాతి, వెనుక; పడమటి; చివరి.
అపరంజి నా. బంగారం.
అపరాజిత వి. ఓటమి లేని. నా. గెలువబడనిది, దుర్గ.
అపరాజితుడు నా. విష్ణువు; శివుడు.
అపరాధం నా. తప్పు, నేరం.
అపరాధి నా. అపరాధం చేసినవాడు.
అపరాహ్ణం నా. దిన శేషభాగం, పగటిని కొన్ని భాగాలు చేస్తే వాటిలో చివరి భాగం.
అపరిచిత వి. పరిచయం లేని.
అపరిమిత వి. పరిమితం లేని, అనంతమైన.
అపరిహార్యం నా. తప్పనిసరైనది.
అపర్ణ నా. తపస్సు చేసేటప్పుడు ఆకులు కూడా తిననిది, పార్వతి, దుర్గ.
అపవర్గం నా. మోక్షం; త్యాగం.
అపవాదం నా. అపకీర్తి; నిందించడం, నింద; చెడ్డవాదం.
అపశ్రుతి నా. క్రమ విరుద్ధమైన స్వరం; హాని కలిగించే మాట; దోషం.
అపసవ్యం నా. కుడివైపున ఉన్న; సరికాని, ప్రతికూలమైన.
అపసారిత వి. తొలగింపబడిన, నెట్టివేయబడిన.
అపస్మారకం నా. ఒళ్ళు తెలియకపోవడం, స్మృతి తప్పడం.
అపహరణం నా. దొంగిలించడం.
అపహరించు క్రి. దొంగిలించు, కాజేయు.
అపహసించు క్రి. గేలిచేయు.
అపహాస్యం నా. గేలి చేయడం, హేళన చేయడం, ఎగతాళి చేయడం.
అపాకృత వి. తొలగించిన; తీర్చిన; నిరాకరించిన.
అపార వి. దరిలేని, హద్దులేని, అంతులేని; అధికమైన.
అపార్థం నా. తప్పు అర్థం.
అపుత్రకుడు నా. పుత్రులు లేనివాడు.

అపురూప వి. అల్లారు ముద్దు ఐన, ప్రాణప్రదమైన; సుకుమారమైన; అపూర్వమైన, అరుదైన.
అపూర్వ వి. పూర్వం లేని; కొత్తదైన; అరుదైన.
అపేక్ష నా. కోరిక, ఆకాంక్ష; ప్రేమ.
అపేత వి. తొలగిన, పోయిన.
అపోహ నా. తప్పుగా ఊహించడం; అనుమానం, అపార్థం; భ్రాంతి.
అప్పళించు క్రి. చరచు,తట్టు; కొట్టు; పట్టుకొను; ఉత్సహించు.
అప్పు నా. ఋణం, బాకీ; నీళ్ళు.
అప్రతిముడు నా. సాటిలేనివాడు.
అప్రతిష్ఠ నా. అపకీర్తి, చెడ్డపేరు.
అప్రతిహత వి. అడ్డు లేని, ఎదురు లేని.
అప్రమత్తంగా క్రి.వి. ప్రమత్తం కాకుండ, జాగ్రత్తగా, ఏమరపాటు లేకుండ, ప్రమాదం లేకుండ.
అప్రమత్తుడు నా. ఏమరపాటు లేనివాడు, సావధానుడు.
అప్రమేయ వి. తెలుసుకోడానికి వీలు లేని, నిరూపించడానికి వీలులేని.
అప్రమేయుడు నా. దేవుడు.
అప్రస్తుత వి. అసందర్భమైన.
అప్రియ వి. రుచించని, తగని, హితవు కాని.
అప్సర నా. దేవకాంత. (వి.) అచ్చర.
అబల నా. స్త్రీ, ఇంతి.
అబ్జం నా. పద్మం, తామర పువ్వు; కర్పూరం; ఉప్పు; శంఖం.
అబ్జజుడు నా. పద్మము నందు పుట్టినవాడు, బ్రహ్మ.
అబ్జబాంధవుడు నా. సూర్యుడు.
అబ్జానన నా. (అబ్జ+ఆనన) పద్మం వంటి ముఖం కలది, స్త్రీ.
అబ్దం నా. సంవత్సరం; మేఘం; అద్దం.
అబ్ధి నా. నీటిని ధరించేది, సముద్రం. ప. జలధి, పయోధి.
అబ్ధిమేఖల నా. సముద్రం మొలనూలుగా కలది, భూమి.
అబ్బు క్రి. కలుగు, లభించు; ప్రాప్తించు; అలవడు.
అబ్బురం నా. ఆశ్చర్యం, వింత. రూ. అబ్రం.
అభంగ వి. భంగం లేని, విరుపుదల లేని; అడ్డు లేని.
అభంగుర వి. నశించని, స్థిరమైన.
అభవుడు నా. పుట్టుక లేనివాడు, శివుడు.
అభాండం నా. లేనిపోనివి ఆరోపించడం, అపవాదు.
అభాగ్యుడు నా. దురదృష్టవంతుడు.
అభావం నా. లేమి, లేకపోవడం; మిథ్య.
అభాసుపాలగు క్రి. నవ్వుల పాలగు.
అభిగత వి. పొందబడిన; అనుభవించిన.
అభిజనం నా. వంశం; పుట్టిన చోటు; కీర్తి; వంశంలోని పూర్వులు.
అభిజిత్తు నా. విష్ణువు; ఒక నక్షత్రం.
అభిజ్ఞానం నా. గుర్తు, ఆనవాలు.
అభిజ్ఞుడు నా. తెలిసినవాడు; విద్వాంసుడు.
అభిధానం నా. పేరు; పదం; చెప్పడం.
అభినందన నా. మెచ్చుకోలు, ప్రశంస; ప్రోత్సాహపరచడం.
అభినవ వి. మిక్కిలి కొత్తదైన.
అభినివేశం నా. ప్రవేశం; శ్రద్ధ, ఆసక్తి.
అభినుత వి. ప్రశంసింపబడిన.
అభినుతి నా. ప్రశంస, పొగడ్త.
అభినేత్రి నా. నటి.
అభిభాషణం నా. భాషణం, గంభీరోపన్యాసం.
అభిమత వి. సమ్మతమైన; ప్రియమైన.
అభిమతం నా. సమ్మతి; కోరిక.
అభిమానం నా. ప్రేమ, ఇష్టం; గర్వం; ఆత్మగౌరవం. వ్య. ద్వేషం.

అభిముఖం నా. ఎదురెదురు; ముందు భాగం.
అభిరతి నా. ఆసక్తి.
అభిరామ వి. మనోహరమైన, సుందరమైన.
అభిరుచి నా. కోరిక; ఆసక్తి; ప్రీతి.
అభిలషణీయ వి. కోరదగిన.
అభిలాష నా. కోరిక, ఆసక్తి.
అభివాదం నా. నమస్కారం.
అభిశంసన నా. నింద, ఖండన.
అభిషేకం నా. శివలింగానికి లేదా దేవతా విగ్రహానికి చేసే మంత్రపూర్వకమైన స్నానం; పట్టాభిషేకం; స్నానం.
అభిషేకించు క్రి. స్నానం చేయించు; అభిషిక్తుని చేయు.
అభిహిత వి. చెప్పబడిన, తెలిపిన.
అభీప్సితం నా. కోరిక.
అభీష్టం నా. - పై -
అభూత వి. లేని, అవాస్తవమైన.
అభేద్య వి. భేదించడానికి వీలుకాని.
అభ్యంగం నా. తలంటు.
అభ్యంజనం నా. తలంటు; చమురు; కాటుక.
అభ్యంతరం నా. అడ్డు, ఆటంకం; నడిమి కాలం; మధ్య స్థలం.
అభ్యసనం నా. నేర్చుకోడం; అలవాటు; సాధన.
అభ్యాసం నా. - పై -
అభ్యాగతుడు నా. భోజన సమయానికి వచ్చిన అతిథి.
అభ్యుత్థానం నా. లేవడం; పుట్టడం, పెరగడం; బయలుదేరడం.
అభ్యుదయం నా. శుభోదయం; ఇష్టప్రాప్తి; ఉత్సవం; అభివృద్ధి, సంక్షేమం; ప్రగతి, సమసమాజ నిర్మాణం.
అభ్యున్నతి నా. అభివృద్ధి, మిక్కిలి ఉన్నతి.
అభ్రం నా. మేఘం; ఆకాశం; బంగారం; హారతి కర్పూరం; సున్న; రెల్లు గడ్డి; అభ్రకం.
అభ్రగపతి నా. ఆకాశానికి రాజు వంటివాడు, గరుత్మంతుడు.
అభ్రవీధి నా. ఆకాశవీధి.
అమంగళం నా. అశుభం, కీడు.
అమంద వి. ఎక్కువైన, మిక్కుటమైన.
అమనస్కుడు నా. అన్యమనస్కుడు; యోగి; పరమాత్మ.
అమరజీవి నా. ప్రాణత్యాగం చేసిన వ్యక్తి, దేశం కోసం శత్రువులతో పోరాడి చనిపోయిన వ్యక్తి.
అమరతటిని నా. దేవతల నది, ఆకాశగంగ
అమరవీరుడు నా. దేశం కోసం ప్రాణాలు అర్పించినవాడు, అమరజీవి.
అమరానోకహం నా. (అమర+అనోకహం) దేవతావృక్షం, కల్పవృక్షం.
అమరు క్రి. ఏర్పాటు అగు; కుదురు; సిద్ధించు; కలుగు; పొసగు.
అమరుడు నా. మరణం లేనివాడు; వేల్పు.
అమర్యాద నా. అగౌరవం.
అమర్షం నా. కోపం; అసూయ.
అమర్షణుడు నా. కోపం కలవాడు; అసూయాపరుడు.
అమల వి. నిర్మలమైన, స్వచ్ఛమైన.
అమలిన వి. మలినం కాని, స్వచ్ఛమైన.
అమాంతం అ. ఒక్కపెట్టున, వెంటనే, అకస్మాత్తుగా.
అమానుషం నా. మనుష్య కృత్యం కాని, క్రూరమైన.
అమాయకుడు నా. తెలివి తక్కువవాడు, కల్లాకపటం తెలియనివాడు, మాయ చేయడం తెలియనివాడు.
అమావాస్య నా. నిండు చీకటి; కృష్ణ పక్షంలో చివరి రోజు. (వి.) అమవస, అమాస.
అమిత వి. మితం కాని, మితం లేని, ఎక్కువైన.

అమూర్త వి రూపం లేని
అమూల్య వి. విలువ కట్టలేని; ఎక్కువ విలువ గల, మిక్కిలి వెల గల, వెల లేని.
అమృతం నా. సుధ ప. పీయూషం.
అమృతసూతి నా. చంద్రుడు.
అమృతాంధసులు నా. (అమృత+అంధసులు) అమృతమే అన్నంగా కలవారు, దేవతలు.
అమృతాంశువు నా. చంద్రుడు.
అమృతాశనులు నా. అమృతమే ఆహారంగా కలవారు, దేవతలు.
అమేయ వి. అసమానమైన; లెక్కింప శక్యంకాని; తెలుసుకోలేని.
అమోఘ వి. వ్యర్థం కాని; సఫలమైన; గొప్పదైన.
అయఃపిండం నా. ఇనుప ముద్ద.
అయాచిత వి. యాచించని, అడగని.
అయోమయ వి. ఇనుముతో చేసిన; కఠినమైన; ఏమీ తోచని.
అయోమయం నా. గందరగోళం; ఏది చెయ్యాలో తోచని స్థితి.
అరణ్యం నా. అడవి, వనం. ప. కాననం.
అరణ్యరోదన నా. నిష్ఫలం, వ్యర్థం.
అరదం నా. (ప్ర.) రథం.
అరమర నా. గుట్టు; జంకు, సందేహం; దాపరికం.
అరమరిక నా. - పై -
అరయు క్రి. వెదకు; తెలిసికొను; ఆలోచించు; కనిపట్టు; రక్షించు; పరీక్షించు. వ్య అరయమి.
అరలేని వి. భేదం లేని; కల్మషం లేని.
అరవిందం నా. తామర, పద్మం.
అరవిందాక్షుడు నా. (అరవింద+అక్షుడు) పద్మాలవంటి కన్నులు కలవాడు, విష్ణువు.
అరసి క్రి తెలిసికొని; ఆలోచించి.
అరసు నా. ప్రభువు. (ప్ర.) రాజు.
అరాతి నా. శత్రువు, పగవాడు. రూ. ఆరాతి.
అరాళ వి. కుటిలమైన, వంకరలుగల, నొక్కులుగల. (అరాళ కుంతల)
అరి నా. శత్రువు; కప్పం, పన్ను; మర్యాద; అల్లెతాడు; చక్రం.
అరిందముడు నా. వీరుడు; శత్రువులను గెలిచేవాడు; శివుడు; సూర్యుడు.
అరికట్టు క్రి. ఆపు, నిలిపివేయు; చుట్టుకొను.
అరితి నా. ప్రేమ; సంతోషం; ఆసక్తి; భక్తి.
అరివీరుడు నా. శత్రువులకు శూరుడు.
అరిషడ్వర్గం నా. ఆరు శత్రు గుణాలు, మనిషి అంతశ్శత్రువులు. (కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం.)
అరిష్టం నా. కీడు; ఉపద్రవం.
అరు క్రి. నశించు, క్షీణించు.
అరుగు క్రి. వెళ్ళు; నశించు.
అరుణ వి. ఎర్రని.
అరుణం నా. ఎరుపు; కపిలవర్ణం; కుంకుమ; సంధ్యారాగం; రక్తం; రాగి.
అరుణిమ నా. ఎరుపు.
అరుణుడు నా. సూర్యుడు; అనూరుడు.
అరుణోదయం నా. (అరుణ+ఉదయం) సూర్యోదయం; సూర్యోదయానికి ముందు నాలుగు ఘడియల కాలం.
అర్కుడు నా. సూర్యుడు; ఇంద్రుడు; అన్న.
అర్ఘం నా. పూజ.
అర్ఘువు నా. - పై -
అర్ఘ్యం నా. పూజా ద్రవ్యం. (నీళ్ళు, పూలు, అక్షితలు మొ .)
అర్చ నా. పూజ; ప్రతిమ.
అర్చన నా. పూజ (ఇది ఎనిమిది రకాలు: ముగ్గు, సుగంధం, అక్షతలు, పుష్పం, ధూపం, దీపం, ఉపహారం, తాంబూలం). రూ. అర్చనం.

అర్చావతారం నా. పూజకు అర్హమైన అవతారం.
అర్ణం నా. అక్షరం; ప్రవాహం.
అర్ణవం నా. సముద్రం, కడలి; ప్రవాహం; అల.
అర్ణస్సు నా. నీళ్ళు; సముద్రం.
అర్ణోరాశి నా. సముద్రం.
అర్థం నా. ధనం, సంపద; మాటలోని భావం; తెలివిడి; యాచన, అడగడం; ప్రయోజనం.
అర్థి నా. అడిగేవాడు, యాచకుడు, కోరేవాడు.
అర్ధం నా. సగం, అర; అసంపూర్ణం.
అర్ధాంగి నా. భార్య
అర్ధాంతరంగా క్రి.వి. పని పూర్తి కాకుండా మధ్యలో.
అర్పించు క్రి. ఇచ్చు.
అర్పితం నా. ఈయబడినది; లగ్నం చేయబడినది.
అర్భకుడు నా. బాలుడు; దుర్బలుడు; మూర్ఖుడు; కృశించినవాడు.
అర్మిలి నా. ప్రేమ, అపేక్ష.
అఱ్ఱు నా. కంఠం.
అఱ్ఱులుచాచు క్రి. ఎక్కువగా ఆశపడు.
అర్హ వి. పూజించదగిన; యోగ్యమైన.
అర్వాచీన వి. ఇటీవలిదైన, కొత్తదైన.
అలంకరించు క్రి. సింగారించు, కైసేయు; శోభ కలిగించు; కూర్చుండు.(పదవిని అలంకరించండి)
అలంకృత వి. అలంకరింపబడిన.
అలంక్రియ నా. అలంకారం.
అలంఘ్య వి. దాటరాని; సాధ్యం కాని.
అలక నా. ముంగురులు; కోపం, కోపించడం.
అలఘుడు నా. గొప్పవాడు.
అలఘు వి. లఘువు కాని, గొప్పదైన.
అలఘువు నా. లఘువు కానిది, గొప్పది.
అలజడి నా. ఆపద; క్లేశం; గందరగోళం, బీభత్సం; కలత, బాధ.
అలతి వి. చిన్న, కొద్ది, స్వల్పమైన. నా. స్వర సాధనలో మొదట్లో పాడే సరిగమాది గీతి మాతృక.
అలమటించు క్రి. దుఃఖించు, బాధపడు.
అలయించు క్రి. బాధపెట్టు, నొప్పించు.
అలయు క్రి. అలసటపొందు; బాధపడు; శ్రమపడు.
అలరారు క్రి. ప్రకాశించు, ఒప్పు; పుష్పించు; సంతోషించు; కలుగు. రూ. అలరు.
అలరించు క్రి. ఆనందింపజేయు.
అలరు క్రి. పూయు; శోభిల్లు; ఒప్పు. నా. పువ్వు; శోభ; సంతోషం.
అలరుబోడి నా. స్త్రీ, పూబోడి. రూ. అలరుబోణి.
అలవడు క్రి. స్వాధీనమగు, వశమగు; అభ్యాసపడు, వాడుకపడు; నెరవేరు.
అలవరచుకొను క్రి. అలవాటు చేసికొను, నేర్చుకొను. రూ. అలవర్చుకొను.
అలవి వి. శక్యమైన, సాధ్యమైన. నా. కొద్ది, పరిమితి; శక్తి, సామర్థ్యం; విధం.
అలవికాని వి. అసాధ్యమైన, శక్యంకాని.
అలవోకగా క్రి.వి. అప్రయత్నంగా; అవలీలగా.
అలసుడు నా. చురుకుదనం లేనివాడు, మందుడు, సోమరి.
అలి నా. తుమ్మెద; తేలు; కోయిల; మద్యం; కాకి. రూ. అళి.
అలికిడి నా. చప్పుడు, సవ్వడి, ధ్వని.
అలినీలాలక నా. తుమ్మెదలవలె నల్లని ముంగురులు కలది, స్త్రీ.
అలివేణి నా. తుమ్మెదల వంటి జుట్టు కలది, స్త్రీ.
అలుక వి. కోపం. రూ. అలక. ప. కినుక.
అలుగు క్రి. కోపగించు. నా. బాణం ములికి; ఆయుధం, కత్తి.

అలేఖ్య వి. లిఖించడానికి శక్యం కాని.
అలౌకిక వి.ఆధ్యాత్మికమైన, ఈ లోకానికి చెందని.
అల్ప వి, అలతి, సూక్ష్మమైన; నీచమైన. వ్య. అనల్ప.
అల్పజ్ఞుడు నా. తక్కువ జ్ఞానం కలవాడు.
అల్పాయుష్కుడు నా. తక్కువ ఆయుర్దాయం కలవాడు.
అల్పాయుష్మంతుడు నా. – పై –.
అల్పుడు నా. తక్కువవాడు; అధికుడు కాని వాడు, సామాన్యుడు; మూర్ఖుడు; నీచుడు.
అల్లకల్లోలం నా. అశాంతి; చిందరవందర; గందరగోళం.
అల్లన అ. మెల్లన, నెమ్మది. (అల్లనల్లన)
అల్లాడు క్రి. చలించు.
అల్లారుముద్దుగా క్రి.వి. గారాబంగా, ఎక్కువ ప్రేమతో.
అల్లి నా. బాల క్రీడ, పిల్లల ఆట; ఒక చెట్టు పేరు; కలువ వంటి ఒక పువ్వు.
అల్లు క్రి. పాకు, అల్లుకొను; నేయు, కూర్చు.
అవంధ్య వి. సఫలమైన, నెరవేరిన. నా. సంతానవతి అయిన స్త్రీ.
అవకాశం నా. వీలు; సందర్భం; వ్యవధానం; కాళీచోటు.
అవకాశవాదం నా. అవసరాన్ని బట్టి మారిపోయే పద్ధతి.
అవగాహం నా. తెలుసుకోడం; మునగడం, స్నానం; లోపలికి చొచ్చుకుపోవడం; స్నానం చేసే చోటు. రూ. అవగాహనం.
అవగాహన నా. అర్థం తెలియడం, బోధపడడం; ఆకళింత.
అవగుణం నా. చెడ్డ గుణం; దోషం, తప్పు.
అవతంసం నా. శిరోభూషణం, చెవి నగ.
అవతరించు క్రి. పుట్టు, దిగు.
అవధరించు క్రి. ఆలకించు, విను; ధరించు; స్వీకరించు.
అవధానం నా. ఏకాగ్రత; ఒక సాహిత్య ప్రక్రియ.
అవధి నా. ఏకాగ్రత; మేర, హద్దు; ఎడం; సమయం, కాలం; బిలం; కష్టం.
అవన వి. రక్షించే, కాపాడే.
అవనం నా. రక్షించడం, కాపాడడం; కోరిక; తృప్తి.
అవనత వి. వంగిన; అణగిన.
అవనతం చేయు క్రి. కిందకు దించు. (సంతాప సూచకంగా జాతీయపతాకాన్ని అవనతం చేస్తారు.)
అవని నా. భూమి.
అవనిజ నా. భూపుత్రి, సీత.
అవనీచక్రం నా. భూమండలం.
అవనీనాథుడు నా. రాజు, పాలకుడు.
అవభృథం నా. యజ్ఞం చివర దోష పరిహారం కోసం చేసే కర్మ.
అవరోధ వి. అడ్డువచ్చే.
అవరోధం నా. అడ్డు, అడ్డంకి, నిరోధం; మరుగు; అంతఃపురం.
అవలగ్నం నా. నడుము.
అవలీల నా. సులువు, సునాయాసం; తేలిక; చులకన.
అవలేపం నా. పూత; చిమ్మడం; గర్వం.
అవలోకనం నా. చూపు, చూడడం; పరిశీలన.
అవశిష్ట వి. మిగిలిన.
అవశ్యం అ. తప్పకుండా.
అవసానం నా. చివర, సమాప్తి; హద్దు; చావు.
అవసాన కాలం నా. చివరిదశ; మరణ సమయం.
అవస్థ నా. ఉనికి, స్థితి; బాధ, కష్టం; దశ.
అవహితుడు నా. శ్రద్ధ కలవాడు, ఏమరుపాటు లేనివాడు.

అవహేళన నా. వెక్కిరింపు, ఎగతాళి; అనాదరణ; అవమానించడం.
అవాంఛనీయ వి. వాంఛనీయం కాని; కోరుకోని, విచ్ఛిన్నకరమైన.
అవాంఛిత వి. కోరని, అనవసరమైన.
అవాంతర వి. మధ్యలో ఉన్న, లోపల.
అవాంతరం నా. అడ్డు, విఘ్నం.
అవారిత వి. వారింపరాని; నిరంతరాయమైన; అడ్డగింపు లేని.
అవార్య వి. - పై -
అవాస్తవం నా. అసత్యం, నిజం కానిది.
అవిచ్ఛిన్నంగా క్రి.వి. నిరంతరాయంగా, ఆగిపోకుండా, అడ్డులేకుండా.
అవిద్య నా. అజ్ఞానం; చదువు లేకపోవడం.
అవిధేయత నా. వినయం లేకపోవడం.
అవిరళ వి. నిరంతరమైన, విరళంకాని; దగ్గరగా ఉన్న, ఎడం లేని.
అవిరామంగా క్రి.వి. ఎడతెగకుండా, విరామం లేకుండా.
అవుడు నా. పెదవి కింది భాగం. రూ. ఔడు;
అవ్యక్త వి. వ్యక్తం కాని, ప్రకటితం కాని.
అవ్యవధానం నా. అవకాశం లేకపోవడం; జాగరూకత లేకపోవడం; సమీపం.
అవ్యవధానంగా క్రి.వి. ఎడం లేకుండా, మధ్యలో మరేమి లేకుండా.
అవ్యవస్థ నా. ఒక పద్ధతి లేని స్థితి.
అశక్య వి. శక్యంకాని, అసాధ్యమైన, తరంకాని.
అశనం నా. ఆహారం, భోజనం.
అశనిపాతం నా. పిడుగు పడడం.
అశరీరవాణి నా. శరీరం కనిపించకుండా వినిపించే మాట. ఆకాశవాణి.
అశాంతి నా. అలజడి; శాంతి లేకపోవడం.
అశీతి నా. ఎనభై సంఖ్య.
అశేష వి. అధికమైన, అసంఖ్యాకమైన, సమస్తమైన.
అశ్రద్ధ నా. శ్రద్ధలేమి; పట్టించుకోకపోవడం; ఏకాగ్రతలేకపోవడం; విశ్వాసంలేకపోవడం.
అశ్రమ వి. శ్రమలేని, సునాయాసమైన.
అశ్రువు నా. కన్నీరు, బాష్పం. బ. అశ్రులు. రూ. అస్రువు.
అశ్లీల వి. అసభ్యకరమైన.
అశ్వం నా. గుర్రం.
అశ్వత్థం నా. రావిచెట్టు; ఆశ్వయుజ పూర్ణిమ; అశ్వనీ నక్షత్రం.
అష్ట వి. ఎనిమిది అయిన. (అష్ట దిక్కులు)
అష్టకం నా. ఎనిమిదింటి సమాహారం.
అష్టకష్టాలు నా. ఎనిమిది విధాలైన కష్టాలు. (దాస్యం, దారిద్ర్యం, భార్యలేకపోవడం, స్వయం కృషి, యాచనం, యాచకులకు లేదనడం, అప్పుపడడం, ప్రయాణం చేయడం.)
అష్టదిక్కులు నా. ఎనిమిది దిక్కులు. (తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైరృతి, పడమర, వాయవ్యం, ఉత్తరం, ఈశాన్యం.)
అష్టదిక్పాలకులు నా. ఎనిమిది దిక్కులను పాలించేవారు. (ఇంద్రుడు, అగ్ని, యముడు, నిర్రృతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశానుడు.)
అష్టదిగ్గజ కవులు నా. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలో వర్ధిల్లిన ఎనిమిది మంది కవులు. (అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, మాదయ్యగారి మల్లన, అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, రామరాజభూషణుడు.)
అష్టదిగ్గజాలు నా. ఎనిమిది దిక్కుల స్థానాలలో ఉన్న ఏనుగులు. (ఐరావతం, పుండరీకం, వామనం, కుముదం, అంజనం, పుష్ప దంతం, సార్వభౌమం, సుప్రతీకం.)

అష్టమ వి. ఎనిమిదో. (అష్టమ గర్భం)
అష్టమి నా. ఎనిమిదోది, పక్షంలో ఎనిమిదో తిథి.
అష్టలక్ష్ములు నా. ఎనిమిది సంపదలు. (ధనం, ధాన్యం, జయం, బలం, ధైర్యం, రాజ్యం, మోక్షం, సంపత్తి.)
అష్టవసువులు నా. ఎనిమిదిమంది వసువులు. (ఆపుడు, ధ్రువుడు, సోముడు, అధ్వరుడు, అనిలుడు, ప్రత్యూషుడు, అనలుడు, ప్రభాసుడు.)
అష్టవిధ వివాహాలు నా. ఎనిమిది విధాలైన వివాహాలు. (బ్రాహ్మం, దైవం, ఆర్షం, ప్రాజాపత్యం, రాక్షసం, ఆసురం, గాంధర్వం, పైశాచం.)
అష్టసిద్ధులు నా. ఎనిమిది విధాలైన సిద్ధులు. (అణిమం, మహిమం, గరిమం, లఘిమం, ప్రాప్తి, ప్రాకామ్యం, ఈశత్వం, వశిత్వం.)
అష్టాదశ పర్వాలు నా. మహా భారతంలోని పద్దెనిమిది పర్వాలు. (ఆది, సభా, ఆరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంతి, అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహా ప్రస్థానిక, స్వర్గారోహణ పర్వాలు.)
అష్టాదశ పురాణాలు నా. పద్దెనిమిది పురాణాలు. (మత్స్య, మార్కండేయ, భాగవత, భవిష్య, బ్రహ్మాండ, బ్రహ్మ, బ్రహ్మవైవర్త, వామన, వాయవ్య, వైష్ణవ, వరాహ, అగ్ని, నారద, పద్మ, లింగ, గరుడ, కూర్మ, స్కాంద పురాణాలు.)
అష్టావధానం నా. ఎనిమిది అంశాలపై ఏకాగ్రత నిలిపే ఒక సాహిత్య ప్రక్రియ. (సమస్యాపూరణం, దత్తపది, నిషిద్ధాక్షరి, వర్ణన, పురాణ పఠనం, అప్రస్తుత ప్రసంగం, వ్యస్తాక్షరి, ఘంటాగణనం. ఒక్కొక్కప్పుడు కొన్నిటికి బదులు చదరంగం, సంగీతం, చిత్రలేఖనం వంటివి ఉంటాయి.)
అష్టైశ్వర్యాలు నా. ఎనిమిది ఐశ్వర్యాలు. (దాసీజనం, భృత్యులు, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనం, ధనం, ధాన్యం.)
అసంఖ్యాక వి. లెక్కలేని.
అసంగత వి. పొసగని.
అసంభవ వి. సంభవంకాని, సాధ్యంకాని.
అసదృశ వి. పోలికలేని, అసమానమైన.
అసమర్థ వి. చేతకాని; దుర్బలమైన.
అసమర్థుడు నా. చేతకానివాడు, శక్తి లేనివాడు.
అసమశరుడు నా. పంచబాణుడు, మన్మథుడు.
అసమాక్షుడు నా. త్రినేత్రుడు, శివుడు.
అసమాన వి. సమానం కాని, సాటి లేని.
అసమానత్వం నా. సమానత్వం లేకపోవడం.
అసహనం నా. ఓర్వలేకపోవడం, అసూయ.
అసహ్యం నా. రోత, ఏవగింపు.
అసాధ్య వి. సాధ్యం కాని, వీలు కాని.
అసి నా. కత్తి.
అసితం నా. నలుపు, నల్లనిది.
అసితోత్పలం నా. (అసిత+ఉత్పలం) నల్లకలువ.
అసిధారావ్రతం నా. కత్తి అంచు మీద నడవడం వంటి కఠోర దీక్ష.
అసుర నా. రాక్షసుడు; వేశ్య; రాత్రి.
అసురం నా. మేఘం; ఏనుగు.
అసురుడు నా. రాక్షసుడు; రాహువు; సూర్యుడు.
అసుర సంధ్య నా. సాయం సంధ్య.
అసువులు నా. ప్రాణాలు, ఉసురు.
అసూయ నా. ఓర్వలేనితనం.
అసూర్యంపశ్య నా. అంతఃపుర కాంత, ఎండకన్నెరుగని స్త్రీ.

అసృక్కు నా. రక్తం, నెత్తురు.
అస్ఖలిత వి. స్ఖలితం కాని, జారని, చలించని.
అస్తంగతుడు నా. అస్తమించినవాడు.
అస్తమయం నా. అస్తమించడం; సూర్యాస్తమయం.
అస్తమానం అ. నిరంతరం, ఎల్లప్పుడు. రూ. అస్తమాను.
అస్తమించు క్రి. మరణించు; అడగు, కనబడకపోవు; క్రుంకు.
అస్తవ్యస్త వి. తారుమారైన; చిందరవందరైన.
అస్తొరపదం అ. అపురూపం, అల్లారుముద్దు.
అస్తోక వి. అల్పం కాని, అత్యధికమైన; గొప్ప.
అస్తోకాంబోధి నా. (అస్తోక+అంబోధి) మహా సముద్రం.
అస్త్రం నా. మంత్రం చేత ప్రయోగింపబడేది, ఒక ఆయుధం; బాణం; విల్లు; కత్తి.
అస్థి నా. ఎముక.
అస్థిరత నా. స్థిరత్వం లేకపోవడం.
అస్మత్ వి. మా, నా, మన. (అస్మదాజ్ఞ)
అస్మదీయ వి. - పై -
అస్వతంత్రుడు నా. స్వాతంత్ర్యం లేనివాడు.
అస్వస్థత నా. అనారోగ్యం.
అహం నా. దినం, పగలు; గర్వం.
అహంకరించు క్రి. గర్వించు.
అహంకారం నా. గర్వం; ఆత్మాభిమానం.
అహంభావం నా. నేను అనే గర్వం.
అహమహమిక నా. నేను ముందు నేను ముందు అనే అహంకారం.
అహరహం అ. ప్రతిదినం.
అహర్నిశం అ. పగలూ రాత్రీ, రోజంతా.
అహస్కరుడు నా. సూర్యుడు.
అహి నా. పాము, సర్పం; వృత్రాసురుడు; మోసగాడు; సూర్యుడు; జలం; మేఘం; భూమి; రోదసి; పాలిచ్చే ఆవు.
అహోరాత్రం అ. పగలూ రాత్రీ, ఎప్పుడూ.
అళి నా. తుమ్మెద; తేలు; కాకి; కోకిల. రూ. అలి.

ఆ

ఆంక్ష నా. అడ్డు, హద్దు; నిషేధాజ్ఞ.
ఆంధ్రు నా. భార్యలు. ఏ. ఆలు.
ఆంతరంగిక వి. అంతర్గతమైన; తనకు మాత్రమే సంబంధించిన.
ఆంతర్యం నా. మనస్సులో ఉన్నది, మనస్సులోని అభిప్రాయం, ఉద్దేశం.
ఆంధ్యం నా. చీకటి; అంధత్వం, గుడ్డితనం.
ఆకట్టు క్రి. అడ్డగించు, నిరోధించు; ఆక్రమించు.
ఆకట్టుకొను క్రి. తనది అనిపించుకొను (కొంత డబ్బు ఇచ్చి ఆ ఇంటిని ఆకట్టుకొన్నాను); ఆకర్షించు (ఆ కథ మమ్మల్ని ఆకట్టుకొంది).
ఆకతాయి నా. దుర్మార్గుడు; దుష్టుడు; అల్లరి చేసేవాడు. (ప్ర.) ఆతతాయి.
ఆకరం నా. ఆధారం, మూలం; ఉత్పత్తిస్థానం; సమూహం; ప్రమాణం.
ఆకర్ణనం నా. వినడం.
ఆకర్ణించు క్రి. విను.
ఆకర్ణికాంతర వి. చెవులదాకా వ్యాపించిన.
ఆకల్పం నా. అలంకరణం; కల్పనం; పన్నుగడ.
ఆకల్పించు క్రి. చక్కగా కల్పించు; అలంకరించు.
ఆకసం నా. మిన్ను. (ప్ర.) ఆకాశం.
ఆకస్మిక వి. హఠాత్తు, అకస్మాత్తు, ముందుగా తెలియని.
ఆకళించుకొను క్రి. అవగాహన చేసికొను, తెలిసికొను.
ఆకాంక్ష నా. కోరిక; అన్వయం కోసం ఒక పదం మరోదాన్ని కోరడం; క్రియను బట్టి కర్త్రాదులను తెలుసుకోడం కోసం వేసే ప్రశ్న.
ఆకారం నా. రూపం; మనసులో మాట తెలిపే చేష్ట; ఇంగితం; ఆ అనే అక్షరం.
ఆకాశం నా. సూర్యాది గ్రహాల చేత అంతటా ప్రకాశించేది, మిన్ను, నభం; పంచభూతాలలో ఒకటి. ప. గగనం, విహాయసం. (వి.) ఆకసం.
ఆకాశరామన్న నా. ఊరు పేరు లేని కల్పితమైన మనిషి.
ఆకాశాన్నంటు క్రి. చాలా ఎత్తుగా ఉండు. (భవనాలు ఆకాశాన్నంటుతున్నాయి.); చాలా ఎక్కువగా ఉండు. (ధరలు ఆకాశాన్నంటు తున్నాయి.)
ఆకాశానికి ఎత్తివేయు క్రి. ఎక్కువగా పొగడు, ఉబ్బవేయు (నభలో కొందరు వక్తలు అతిథిని ఆకాశానికి ఎత్తివేస్తారు).
ఆకృతి నా. ఆకారం, రూపం; దేహం; పోలిక.
ఆకె స. ఆమె.
ఆకొను క్రి. ఆకలిగొను, ఆకలితో ఉండు.
ఆక్రందన నా. ఏడుపు, బిగ్గరగా ఏడవడం. ప. రోదనం.
ఆక్రాంత వి. ఆక్రమించిన.
ఆక్రోశం నా. కోపం; తిట్టు; దుఃఖం.
ఆక్షేపం నా. నింద; అడ్డంకి; అసమ్మతి; అభ్యంతరం.
ఆక్షేపించు క్రి. నిందించు; దెప్పు; గేలిసేయు, పరిహసించు; అడ్డగించు; ధిక్కరించు.
ఆఖ్య నా. పేరు, సంజ్ఞ.
ఆఖ్యాత నా. చెప్పేవాడు.
ఆఖ్యాతం నా. క్రియాపదం.
ఆఖ్యాయి నా. కథ చెప్పేవాడు.
ఆఖ్యాయిక నా. కథ, కథాగ్రంథం.
ఆగంతకుడు నా. అకస్మాత్తుగా వచ్చినవాడు, కొత్తగా వచ్చినవాడు.
ఆగడం నా. అల్లరి, దుండగం; చేయకూడని పని.

అగత వి. వచ్చిన; జరిగిన; దొరికిన.
అగతం నా. రాక; ప్రాప్తి.
అగమం నా. రాక; పుట్టుక; ప్రవాహం; వేదం; జ్ఞానం; పూజా విధానాలు తెలిపే శాస్త్రం.
అగమనం నా. రాక, రావడం.
అగారం నా. మందిరం; ఇల్లు; చోటు. (కర్మాగారం, ప్రేక్షాగారం.)
ఆగ్రహం నా. కోపం, క్రోధం; పట్టుదల; ఆసక్తి. వ్య. అనుగ్రహం.
ఆఘాతం నా. దెబ్బ, కొట్టడం; చంపడం; చంపేచోటు.
ఆఘ్రాణం నా. వాసన చూడడం; తృప్తి.
ఆచంద్రతారార్కం అ. చంద్రుడు నక్షత్రాలు సూర్యుడు ఉండేవరకు.
ఆచంద్రార్కం అ. చంద్రుడు సూర్యుడు ఉండేవరకు.
ఆచరణ నా. వాడుక; అభ్యాసం; వినియోగం.
ఆచ్ఛాదనం నా. కప్పు, కప్పేది.
ఆచ్ఛాదిత వి. కప్పిన, మూసిన; దాచిన.
ఆజనేయం నా. మేలుజాతి గుర్రం. రూ. ఆజానేయం.
ఆజన్మం అ. పుట్టుక నుంచి; జీవిత పర్యంతం.
ఆజన్మభక్తి నా. పుట్టుకతోనే వచ్చిన భక్తి.
ఆజన్మవిరోధి నా. పుట్టినప్పటి నుంచి శత్రువు.
ఆజన్మాంతం అ. పుట్టింది మొదలు మరణించే వరకు.
ఆజి నా. యుద్ధం; క్షణ కాలం; సమభూమి.
ఆజీవం నా. జీవిక, బతుకుదారి.
ఆజ్ఞ నా. ఆదేశం, ఉత్తరువు. (వి.) ఆన.
ఆజ్ఞప్తి నా. -పై- (వి.) ఆనతి.
ఆజ్యం నా. నెయ్యి.
ఆటంకం నా. అడ్డంకి, నిరోధం.
ఆటకట్టు క్రి. ఆపుదల కలిగించు, అడ్డుకొను (చదరంగంలో ఆటకట్టించడానికి ఒక్క సైనికుడు చాలు); బుద్ధి చెప్పు (ప్రజా చైతన్యంతో మోసగాళ్ళ ఆటకట్టించవచ్చు).
ఆటపట్టు నా. నెలవు, ఉనికి; ఆట స్థలం; నాట్య స్థానం; విహార స్థలం.
ఆటవిడుపు నా. విశ్రాంతి; ఆడుకోడానికి విద్యార్థులను విడిచి పెట్టడం; విశ్రాంతికై సెలవు; తాత్కాలికంగా పొందే స్వేచ్ఛ.
ఆటోపం నా. ఆడంబరం.
ఆడంబరం నా. దర్పం, అతిశయం, ఎరువు తెచ్చుకొన్న అధిక్యం.
ఆడిక నా. నింద.
ఆడుతు పాడుతు క్రి.వి. ఆనందంగా, సునాయాసంగా (ఆడుతు పాడుతు పనిచేస్తే అలుపు సొలుపు ఉండవు).
ఆతత వి. విస్తృతమైన, విశాలమైన; ఎక్కించబడిన.
ఆతపం నా. ఎండ; వెలుతురు.
ఆతపత్రం నా. గొడుగు.
ఆతపోదకం నా. ఎండమావి.
ఆతిథేయం నా. అతిథికి చేసే మర్యాద, అతిథ్యం.
ఆతిథేయి నా. ఆతిథ్యం ఇచ్చేవ్యక్తి.
ఆతిథేయుడు నా. ఆతిథేయి.
ఆతిథ్యం నా. అతిథికి చేసే మర్యాద.
ఆతురత నా. తొందరపాటు; తొట్రుపాటు.
ఆతువు నా. తెప్ప.
ఆత్త వి. పొందిన, పొందబడిన.
ఆత్మ వి. తన(ఆత్మపురం). నా. ప్రాణం, మనస్సు, హృదయం, జీవుడు, పరమాత్మ స్వరూపం.
ఆత్మకథ నా. తన చరిత్ర, స్వీయ చరిత్ర.
ఆత్మజుడు నా. కొడుకు, సుతుడు.
ఆత్మత్యాగం నా. ఆత్మార్పణం.
ఆత్మనిగ్రహం నా. తనమీద తనకు అధికారం ఉండడం.

ఆత్మన్యూనత నా. తనను తాను తక్కువగా భావించుకోడం.
ఆత్మవంచన నా. మోసం చేయకూడదని తెలిసి మోసం చేయడం.
ఆత్మవిశ్వాసం నా. మనోనిశ్చయం, ఆత్మస్థైర్యం, గుండెబలం, తనమీద తనకు నమ్మకం ఉండడం (మాతృభాషలో చదువుకొంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది).
ఆత్మస్థైర్యం నా. - పై -
ఆత్మాభిమానం నా. (ఆత్మ+అభిమానం) వ్యక్తిత్వాన్ని నిలుపుకోడం. (ఆత్మాభిమానం ఉన్నవాడు దేహీ అని చేయి చాచలేడు.)
ఆత్మార్పణం నా. ఆత్మను అర్పించుకోడం, ఒక ప్రయోజనం కోసం తనకు తానుగా సిద్ధపడి మరణించడం; ప్రాణత్యాగం చెయ్యడం. (పొట్టి శ్రీరాములుగారి ఆత్మార్పణతో ఆంధ్రరాష్ట్రం సిద్ధించింది.)
ఆత్మావలోకనం నా. తనను తాను పరిశీలించుకోడం.
ఆత్మీయుడు నా. ప్రాణమిత్రుడు, బాగా దగ్గరవాడు.
ఆత్యయిక వి. అత్యవసరమైన.
ఆత్రం నా. ఆతురత, తొందర, త్వర; విపత్తు.
ఆత్రగాడు నా. త్వరపడేవాడు.
ఆత్రుత నా. తొందరపాటు. రూ. ఆతురత.
ఆదట నా. ప్రేమ; తృప్తి, తనివి; దయ; ఆసక్తి.
ఆదమరచు క్రి. ఒళ్ళుమరచు, ఏమరపాటు చెందు.
ఆదరం నా. గౌరవం; పాటింపు; వాంఛ, అభిలాష; ప్రయత్నం, పూనిక; ఆప్యాయం.
ఆదరణ నా. ఆప్యాయం చూపడం; మన్నించడం. వ్య. నిరాదరణ.
ఆదర్శం నా. చూసి నేర్చుకోదగింది; టీక; అనుసరించదగింది, మేలుబంతి; అద్దం.
ఆదరాబాదరా అ. తొందర తొందరగా, హడావిడిగా.
ఆదిమ వి. మొదటి, తొలి.
ఆదుర్దా నా. ఆందోళన, భయం; తొందర.
ఆదేశం నా. ఆజ్ఞ; ఉపదేశం; ఒక వర్ణం స్థానంలో మరొక వర్ణం రావడం. (గ స డ ద వాదేశం మొ॥)
ఆదేశించు క్రి. ఆజ్ఞాపించు; ఉపదేశించు.
ఆద్యంత వి. మొదటినుంచి చివరిదాకాఉన్న.
ఆధికారిక వి. అధికార సంబంధమైన. (ఆధికారిక సమావేశం)
ఆధిక్యం నా. ఎక్కువతనం, గొప్పతనం.
ఆధిపత్యం నా. పెత్తనం, దొరతనం, అధికారం కలిగి ఉండడం.
ఆధునిక వి. ఈనాటి, కొత్త, ఇప్పటి; అర్వాచీనమై, నవీనమైన. వ్య. ప్రాచీన.
ఆధ్యాత్మిక వి. ఆత్మజ్ఞానానికి సంబంధించిన.
ఆనంద బాష్పాలు నా. ఆనందం చేత పుట్టిన కన్నీళ్ళు.
ఆనంద పారవశ్యం నా. సంతోషంతో కలిగిన తన్మయత్వం.
ఆననం నా. ముఖం, మొగం, నోరు.
ఆనవాయితీ నా. ఆచారం, సంప్రదాయం, పరిపాటి.
ఆనవాలు నా. గుర్తు, సంకేతం.
ఆనీత వి. తెచ్చిన, తేబడిన.
ఆను క్రి. పట్టుకొను; పొందు; మోయు; తిను; తాగు; ఆశ్రయించు; కనబడు; నచ్చు.
ఆనుకూల్యం నా. సౌకర్యం, వీలు.
ఆనుగుణ్యం నా. అనుగుణంగా ఉండడం, ఆనుకూల్యం, తగి ఉండడం.
ఆనుపూర్వి నా. అనుక్రమం, వరుసక్రమం.

గ్రంథాలయ A C N 88784

అనువంశిక వి. వంశపారంపర్యంగా వచ్చిన.
ఆనుషంగిక వి. అప్రధానమైన; సందర్భవశాన వచ్చిన.
ఆపగ నా. నది, ఏరు.
ఆపద నా. కష్టం, విపత్తు, ప్రమాదం,ఇడుమ.
ఆపద్ధర్మం నా. ధర్మం కానిదానిని ఆపద సమయంలో ధర్మంగా అంగీకరించడం.
ఆపన్న ప్రసన్నుడు నా. కష్టాలలో ఉన్నవారిని ఆదుకొనేవాడు.
ఆపన్నసత్వ నా. చూలాలు, గర్భిణి.
ఆపన్నుడు నా. కష్టాల్లో ఉన్నవాడు.
ఆపాత మధురం నా. వినుటకు ఇంపైనది, వీనులవిందైనది.
ఆపాత రమణీయం నా. – పై –
ఆపాదమస్తకం అ. పాదాల నుంచి తలవరకు, నిలువెల్లా, శరీరమంతా.
ఆపోవు క్రి. తృప్తిపడు.
ఆప్త వి. ప్రియమైన, సన్నిహితమైన; మేలుచేసే.
ఆభరణం నా. నగ; భూషణం, తొడవు; చక్కగా పోషించడం.
ఆభాస వి. విఫలమైన, చెడిపోయిన.
ఆభిజాత్యం నా. గొప్పవంశంలో పుట్టడం; అభిమానం.
ఆమంత్రణం నా. సంబోధన; ఆహ్వానం, పిలుపు; సంతోషపెట్టడం; సెలవు పుచ్చుకోడం.
ఆమని నా. వసంత ఋతువు; పంట కోసి జాగ్రత్త చేయడం.
ఆమిక నా. గర్వం.
ఆముఖం నా. ప్రారంభం, ప్రస్తావన.
ఆమూలాగ్రం అ. మూలంనుంచి అగ్రం వరకు, మొదటినుంచి చివరిదాకా, పూర్తిగా.
ఆమెత నా. విందు.
ఆమోదం నా. అనుమతి, అంగీకారం; పరిమళం, వాసన; సంతోషం.

ఆయత వి. విస్తారమైన; విశాలమైన; ఆకర్షితమైన.
ఆయత్త వి. అధీనమైన; సిద్ధమైన.
ఆయత్తం నా. అధీనం; సిద్ధం.
ఆయత్తుడు నా. అధీనమైనవాడు; సిద్ధమైనవాడు.
ఆయాసం నా. ఎగశ్వాస; బడలిక, శ్రమ; బాధ, కష్టం.
ఆయిత వి. ఆయత్తమైన, సిద్ధమైన.
ఆయితం నా. సిద్ధం.
ఆయుధం నా. శస్త్రం, యుద్ధసాధనం, కైదువు.
ఆయుర్దాయం నా. జీవిత కాలం.
ఆయువు నా. ప్రాణం, ఊపిరి; జీవితకాలం; శరీరం; జీవితంలోని కీలకాంశం. రూ. ఆయుస్సు.
ఆరగించు క్రి. తిను, భుజించు; తాగు.
ఆరగింపు నా. నైవేద్యం; విందు. రూ. ఆరగింత.
ఆరటం నా. కష్టం, అగచాటు, ఇక్కట్టు, బాధ. రూ. ఆరాటం.
ఆరడి వి. నింద్యమైన; వ్యర్థమైన. నా. దుఃఖం; నింద; కష్టం; వ్యర్థం. అ. వ్యర్థంగా; నిష్కారణంగా.
ఆరళ్ళు నా. కష్టాలు.
ఆరాటం నా. ఆరడి, పరితాపం, సంతాపం, బాధ; తహతహ; తాపత్రయం. రూ. ఆరటం.
ఆరాటపడు క్రి. బాధపడు, తాపత్రయపడు, పరివేదన చెందు.
ఆరాధ్య వి. ఆరాధింపదగిన.
ఆరాధ్య దైవం నా. పూజింపదగిన దైవం; ముఖ్యమైన దేవుడు.
ఆరామం నా. వనం, తోట; విహరణం; బౌద్ధమత కేంద్రం (బౌద్ధారామాలు); శైవక్షేత్రం (పంచారామాలు).

ఆరితేరు క్రి సమర్థమగు, దిటవగు. (అర్జునుడు విలువిద్యలో ఆరితేరినవాడు.)
ఆరునూరగు క్రి. అసంభవమైనది సంభవమగు.
ఆరూఢ వి ఎక్కిన; ఉచ్చ స్థితిలో ఉన్న; పుట్టిన; పొందిన.
ఆరూఢం నా. ఎక్కడం; వృద్ధి,పెంపు.
ఆరెకుడు నా. గ్రామరక్షకుడు, తలారి.
ఆరోపణ నా. నిందను మోపడం.
ఆరోహణ నా. ఎక్కడం.
ఆర్జన నా. సంపాదన.
ఆర్జవం నా. ఋజుత్వం, కపటం లేకపోవడం.
ఆర్జిత వి. గడించిన, సంపాదించిన.
ఆర్ణవం నా. సముద్రం.
ఆర్త వి. దుఃఖం కలిగిన, బాధ కలిగిన.
ఆర్తనాదం నా. బాధితుల అరుపు.
ఆర్తి నా. దుఃఖం, బాధ, మనోవ్యధ; రోగం; కీడు, ఆపద; వింటి కొప్పు, అల్లెత్రాటిని బిగించి కట్టే వింటి చివరి భాగం.
ఆర్తుడు నా. దుఃఖితుడు, బాధితుడు.
ఆర్ద్రం నా. ప్రేమ; తడి; మెత్తన.
ఆర్భాటం నా. అతిశయం; విజృంభించు; హడావిడి; అట్టహాసం.
ఆర్యముడు నా. సూర్యుడు.
ఆలం నా. ఉపేక్ష; యుద్ధం; వినోదం; అసత్యం. రూ. ఆలము.
ఆలంబం నా. ఆధారం; ప్రాపు; వేలాడడం; ఊత; ఆశ్రయించడం. రూ. ఆలంబనం.
ఆలకించు క్రి. విను.
ఆలకు నా. ఆవులకు.
ఆలమంద నా. ఆవులమంద.
ఆలయం నా. కోవెల, గుడి; ఇల్లు; స్థానం, తావు. (గ్రంథాలయం)
ఆలవాలం నా. నెలవు, పాదు, స్థానం, నిలయం.
ఆలానం నా. ఏనుగును కట్టే స్తంభం, కట్టుకొయ్య.
ఆలాపన నా. రాగం తీయడం; పాడడం; మాట్లాడడం.
ఆలి నా. తుమ్మెద; సఖి, చెలికత్తె; పంక్తి, వరుస; సమూహం; అడ్డకట్ట.
ఆలించు క్రి. విను.
ఆలు నా. భార్య; స్త్రీ. బ. ఆండ్రు.
ఆలోకం నా. చూపు, చూడడం; దర్శనం; కాంతి. రూ. ఆలోకనం.
ఆలోకి నా. చూసేవాడు.
ఆవరణం నా. మూత; ఆచ్ఛాదనం, కప్పు; ప్రాంగణం, పరిసరాలు.
ఆవరించు క్రి. వ్యాపించు, ఆక్రమించు, చుట్టుకొను, కప్పు.
ఆవర్తనం నా. చుట్టూ తిరగడం; గుండ్రంగా అవడం; సుడి.
ఆవశ్యకం నా. అవసరం.
ఆవహ వి. కలిగించే.
ఆవహించు క్రి. కమ్ము; ఆవేశించు; కలిగించు.
ఆవళి నా. వరుస, పంక్తి పరంపర; సమూహం. (వ్యాసావళి) రూ. ఆవలి, ఆవడి.
ఆవాసం నా. ఇల్లు; ఉనికి పట్టు; ఉండడం.
ఆవాహనం నా. పిలుపు, ఆహ్వానం; మంత్ర పూర్వకంగా దేవతలను ఆహ్వానించడం.
ఆవిర్భవించు క్రి. పుట్టు; అవతరించు.
ఆవిర్భావం నా. పుట్టుక, ప్రభవం; బయటపడడం.
ఆవిష్కరణ నా. వెల్లడి చేయడం, తెరవడం, కొత్తగా ప్రకటించడం. రూ. ఆవిష్కరణం.
ఆవిష్కర్త నా. వెల్లడించేవాడు.
ఆవృత వి. చుట్టబడిన; ఆవరించిన; కప్పబడిన.
ఆవృత్తి నా. వచ్చినదే మళ్ళీ రావడం, తిరిగి రావడం; వృత్తంగా ఏర్పడడం.
ఆవేదన నా. బాధ, విచారం; విన్నవించడం; తెలపడం; వ్యాఖ్యం. రూ. ఆవేదనం.

ఆవేశం నా. అహంకారం, గర్వం; తొందర; కోపం; సోకడం; ఒళ్ళు తెలియకపోవడం.
ఆశ నా. కోరిక; దిక్కు (వి.) ఆస.
ఆశంస నా. కోరిక, కోరడం.
ఆశయం నా. అభీష్టం, కోరిక; నిలయం, ఆధారం, చోటు (జలాశయం).
ఆశాకరిణి నా. దిగ్గజం భార్య (ఆడ ఏనుగు).
ఆశించు క్రి. కోరుకొను; ఆశపడు, అపేక్షించు. రూ. ఆసించు.
ఆశీస్సు నా. దీవెన, ఆశీర్వాదం; హితం కోరడం; అభిలాష, కోరిక; పాము కోర.
ఆశు వి. వేగం కల.
ఆశుగం నా. బాణం; గాలి.
ఆశువు నా. ఒకజాతి వడ్లు; వేగంగా కవిత్వం చెప్పడం; మౌళికంగా అప్పటికప్పుడు పద్యాలు చెప్పడం.
ఆశ్చర్య వి. అద్భుతమైన, వింతైన.
ఆశ్చర్యం నా. విస్మయం, వింత.(వి.) అచ్చెరువు.
ఆశ్చర్యచకితుడు నా. ఆశ్చర్యపడినవాడు.
ఆశ్చర్యజనకం నా. ఆశ్చర్యం కలిగించేది.
ఆశ్రమం నా. ఋషులు నివసించేచోటు, పర్ణశాల; ఉనికిపట్టు, ఇల్లు; మఠం; జీవన వ్యవస్థ (చతురాశ్రమాలు).
ఆశ్రయం నా. ఆధారం; రక్షణ, ప్రాపు, అండ.
ఆశ్లిష్ట వి. కౌగలించుకోబడిన; కూడుకొన్న.
ఆశ్వాసనం నా. ఓదార్పు, ఊరడింపు.
ఆశ్వాసించు క్రి. ఓదార్చు, ఊరడించు.
ఆషాఢభూతి నా. నయవంచకుడు, మోసగాడు.
ఆసక్తి నా. కోరిక; కలయిక; లాభం.
ఆసనం నా. పీఠం, గద్దె.
ఆసన్న వి. సమీపించిన, దాపైన.
ఆసన్నం నా. సమీపంలో ఉన్నది, దాపు.
ఆసన్నమగు క్రి. సమీపించు.
ఆసవం నా. మద్యం, పూదేనె.
ఆసారం నా. పెద్ద వర్షం, జడివాన; మిత్రబలం.
ఆసీనుడు నా. కూర్చున్నవాడు.
ఆసేతు శీతనగం నా. సేతువు నుంచి హిమాలయం వరకు ఉన్న ప్రదేశం.
ఆసేతు హిమాచలం నా. – పై –
ఆస్కారం నా. వీలు, అవకాశం; ఆధారం.
ఆస్థ నా. కోరిక, అపేక్ష; శ్రద్ధ.
ఆస్పదం నా. నెలవు, చోటు, స్థానం.
ఆస్యం నా. నోరు; ముఖం.
ఆస్ఫాలన నా. చరుపు, చరచడం. రూ. ఆస్ఫాలం.
ఆస్వాదనం నా. తాగడం; అనుభవించడం; చవిచూడడం; భుజించడం. రూ. ఆస్వదనం.
ఆస్వాదించు క్రి. తాగు; భుజించు; గ్రహించు; అనుభవించు.
ఆస్వాద్యం నా. తినదగినది; తాగదగినది; అనుభవించదగినది.
ఆహవం నా. యుద్ధం; యజ్ఞం; పిలుపు.
ఆహతి నా. దెబ్బ; దెబ్బకొట్టడం.
ఆహారం నా. భోజన పదార్థం. (వి.) ఓగిరం.
ఆహార్యం నా. వస్త్రధారణ; అలంకరణ; అభినయ విశేషం.
ఆహితాగ్ని నా. అగ్ని రాజేసి అర్చించేవాడు, శ్రోత్రియుడు.
ఆహుతి నా. కాల్చడం, కాలిపోవడం; వేల్చడం; ప్రాణాలు కోల్పోవడం; హోమ ద్రవ్యం.
ఆహూతి నా. పిలుపు.
ఆహూతుడు నా. పిలువబడినవాడు.
ఆహ్లాదం నా. సంతోషం.
ఆహ్లాది నా. సంతోషం కలవాడు.
ఆహ్వ నా. పేరు; పిలుపు.
ఆహ్వయం నా. పేరు.
ఆహ్వయుడు నా. పేరు గలవాడు.
ఆహ్వానం నా. పిలుపు.
ఆళి నా. తుమ్మెద; పంక్తి; చెలికత్తె; తేలు; అడ్డుకట్ట; సమూహం.

ఇ ఈ

ఇంగితం నా. మనసులోని అభిప్రాయం; మనసులోని అభిప్రాయాన్ని తెలిపే చేష్ట.
ఇంగితజ్ఞానం నా. ఎదుటివారి మనసులోని అభిప్రాయాలను తెలుసుకోగల జ్ఞానం.
ఇంచుమించు అ. సుమారు; దాదాపు; రమారమి.
ఇంటిల్లపాది అ. (ఇల్లు+ఇల్లు+పాది) ఇంట్లోనివారంతా.
ఇంతి నా. స్త్రీ. ప. పడతి.
ఇందిర నా. లక్ష్మి.
ఇందీవరం నా. లక్ష్మిచే వరింపబడినది, నల్లకలువ, తామర, ఉత్పలం.
ఇందీవరుడు నా. విష్ణువు.
ఇందీవరేక్షణ నా. (ఇందీవర+ఈక్షణ) నల్లకలువల వంటి కన్నులు కలది, స్త్రీ.
ఇందుడు నా. చంద్రుడు.
ఇందుధరుడు నా. చంద్రుని ధరించినవాడు, శివుడు.
ఇందునిభాస్య నా. చంద్రకాంతి వంటి ముఖం కలది, స్త్రీ.
ఇందుబింబానన నా. చంద్రబింబం వంటి ముఖం కలది, స్త్రీ.
ఇందువదన నా. చంద్రుని వంటి ముఖం కలది, స్త్రీ.
ఇందువారం నా. సోమవారం.
ఇంద్రాణి నా. ఇంద్రుని భార్య (శచీదేవి); సప్తమాతలలో ఒకతె; పెద్ద ఏలకి చెట్టు; నల్ల వావిలి చెట్టు.
ఇంద్రాత్మజుడు నా. (ఇంద్ర+ఆత్మజుడు) ఇంద్రుని కొడుకు, అర్జునుడు.
ఇంద్రియాలు నా. ఇవి పది. కర్మేంద్రియాలు ఐదు (వాక్కు, చేతులు, పాదాలు, పాయువు ఉపస్థ); జ్ఞానేంద్రియాలు ఐదు (చర్మం, కన్నులు, చెవులు, నాలుక, ముక్కు); ఇవి మనస్సుతో కలిపి పదకొండు.
ఇంద్రుడు నా. స్వర్గాధిపతి; శ్రేష్ఠుడు. (కవీంద్రుడు)
ఇంధనం నా. శక్తిని పుట్టించే పదార్థం; మంట పుట్టించేది.
ఇంపారు క్రి. ఆనందాతిశయం కలిగించు, సంతోషించు.
ఇంపు నా. అందం; ఆనందం; రుచి; విలాసం; శోభ; ఆసక్తి, కోరిక; అనురాగం, వాత్సల్యం.
ఇంపెసలారు క్రి. శోభాతిశయం పొందు; శోభిల్లు.
ఇక్క నా. ఇల్లు; ఆశ్రయం; సంకేత స్థలం; స్థానం; సూచన.
ఇక్కట్టు నా. కష్టం, బాధ; ఆపద, చిక్కు
ఇక్షు నా. చెరకు. రూ. ఇక్షువు.
ఇక్షుకాండం నా. చెరకు గడ.
ఇక్షుధన్వుడు నా. చెరకు వింటివాడు, మన్మథుడు.
ఇక్షుశరాసనుడు నా. – పై –
ఇగం నా. మంచు; చల్లదనం.
ఇగురొత్తు క్రి. అనురాగవంతమగు; అలరు; ఉదయించు; చిగురించు; కలుగు.
ఇచ్ఛగించు క్రి. ఇష్టపడు; వాంఛించు, కోరు; మెచ్చు; సంతసించు; సమ్మతించు.
ఇచ్ఛ నా. కోరిక, కాంక్ష, అభిలాష.
ఇజుకు నా. శ్రమం, అలసట.
ఇజ్యుడు నా. గురువు; బృహస్పతి; పూజ్యుడు; శివుడు; విష్ణువు.
ఇడుగడ నా. అసూయ; బాధ.
ఇడుగడపడు క్రి. అసూయపడు; బాధపడు.
ఇడుము నా. ఆపద, కష్టం; లేమిరికం.
ఇతరత్ర అ. వేరే చోటు. రూ. ఇతరత్రా.

ఇతరేతరం అ. (ఇతర+ఇతరం) పరస్పరం.
ఇతోధిక వి. (ఇతః+అధిక) మరింత ఎక్కువైన; తగినంత, చాలినంత. (సమాజాభ్యున్నతికి కొందరు ఇతోధిక సేవ చేస్తారు.)
ఇదమిత్థంగా క్రి.వి. స్పష్టంగా; నిర్దిష్టంగా; కచ్చితంగా.
ఇద్ధర నా. (ఈ+ధర) ఈ భూమి.
ఇధ్మం నా. సమిధ; చిదుగు; వంటకట్టె.
ఇనుడు నా. సూర్యుడు; రాజు; భర్త.
ఇనుపగజ్జెలతల్లి నా. దరిద్ర దేవత.
ఇనుమడి నా. రెట్టింపు, రెండింతలు.
ఇనుమడించు క్రి. రెట్టింపగు, అధికమగు.
ఇబ్బంది నా. ఇక్కట్టు, కష్టం.
ఇబ్బందిగాడు నా. సంకరజాతి జంతువు.
ఇభం నా. ఏనుగు.
ఇభ్యకుడు నా. రాజు; శ్రేష్ఠుడు; మావటీడు.
ఇభ్యుడు నా. - పై -
ఇమ్మాడ్కి నా. (ఈ+మాడ్కి) ఈవిధం, ఈరీతి.
ఇమ్ము వి. మనోహరమైన; అనుకూలమైన; యుక్తమైన; స్పష్టమైన. నా. సుఖం, సంతోషం; వీలు; అవకాశం; ఉపాయం; స్థానం, చోటు; వైశాల్యం; ఆశ్రయం.
ఇయ్యకొను క్రి. ఒప్పుకొను, అంగీకరించు. రూ. ఈకొను, ఈయకొను.
ఇర నా. కల్లు; నీళ్ళు; నేల; మాట; మేర.
ఇర్రి నా. జింక.
ఇరు వి. రెండు అయిన.
ఇరుమారు అ. రెండు సార్లు.
ఇరులు నా. చీకటి, తమస్సు; నలుపు.
ఇరులుకొను క్రి. చీకట్లుకమ్ము, చీకటిపడు.
ఇరులుగొంగ నా. సూర్యుడు
ఇరుసు నా. బండి అక్షం, బండి రెండు చక్రాలకు మధ్యనుంచి కలిపి ఉంచే కడ్డీ.
ఇల నా. భూమి, నేల; ఆవు; మాట; బుధుడి భార్య. రూ. ఇళ.
ఇలవేలుపు నా. కులదైవం; బ్రాహ్మణుడు.
ఇల్లడపెట్టు క్రి. తాకట్టుపెట్టు, కుదువపెట్టు.
ఇల్లడసొమ్ము నా. తాకట్టు సొమ్ము.
ఇష్టసిద్ధి నా. కోరిక తీరడం.
ఇష్టసఖి నా. ప్రియమైన స్నేహితురాలు, నెచ్చెలి.
ఇష్టాగోష్ఠి నా. మనసు విప్పి మాట్లాడుకోడం; అనధికార సమావేశం. రూ. ఇష్టగోష్ఠి.
ఇష్టానిష్టాలు నా. ఇష్టము అనిష్టము, ఇష్టం ఉండడము లేకపోవడము. రూ. ఇష్టాయిష్టాలు.
ఇష్టుడు నా. ఆప్తుడు, ప్రియుడు.
ఇష్టి నా. యజ్ఞం.
ఇష్వాసం నా. ధనుస్సు, విల్లు. రూ. ఇష్వసనం.
ఇసుము నా. ఇసుక.
ఇసుమంత వి. కొంచెమైన, స్వల్పమైన.
ఇసుమంతలగు క్రి. క్షీణించు.
ఇహం నా. ఈ లోకం.
ఈక క్రి. ఈయక, ఇవ్వక. నా. పక్షి రెక్క; పక్షి రెక్కలో ఒక భాగం.
ఈకె స. ఈమె.
ఈకొను క్రి. అంగీకరించు, ఒప్పుకొను. రూ. ఈయకొను, ఇయ్యకొను.
ఈక్ష నా. చూడడం, పర్యాలోచనం.
ఈక్షణ నా. కన్ను; చూపు. రూ. ఈక్షణం
ఈక్షించు క్రి. చూచు.
ఈక్షిత వి. చూసిన. నా. చూసేవాడు.
ఈడ్చు క్రి. లాగు; ఆకర్షించు. రూ. ఈడుచు.
ఈతి బాధలు నా. కరువు బాధలు, అతివృష్టి మొ॥ ఉపద్రవాలు. (ఇవి ఆరు: అతివృష్టి, అనావృష్టి, ఎలుక, చిలుక, మిడుత, పొరుగు రాజు. ఇవి పంటలకు నష్టం కలిగిస్తాయి.)
ఈదు క్రి. ఇయ్యదు, ఇవ్వదు; దాటు, తరించు; ఈతకొట్టు, ఈదులాడు.

ఈదృశ వి. ఇటువంటి.
ఈన నా. చీపురు పుల్ల. రూ. ఈనె.
ఈని క్రి. ఈయని, ఇవ్వని.
ఈను క్రి. పశువులు ప్రసవించు, కను; కలిగించు; గింజపట్టు.
ఈపె స. ఈమె.
ఈప్స నా. కోరిక.
ఈప్సితం నా. – పై –
ఈరం వి. దట్టమైన, సాంద్రమైన. నా. పొదరిల్లు, నికుంజం. రూ. ఈరము.
ఈరసం నా. కోపం.
ఈరారు నా. పన్నెండు.
ఈరిక నా. మొలక.
ఈరేడు వి. పధ్నాలుగు అయిన. (ఈరేడు లోకాలు)
ఈర్ష్య నా. అసూయ, ఓర్వలేనితనం.
ఈర్ష్యాళువు నా. ఓర్వలేనివాడు, ఉడుకుమోతు.
ఈలుగు క్రి. ఒళ్ళు విరుచుకొను; మరణించు; గర్వించు. రూ. ఈల్గు, నీలుగు.
ఈవి నా. త్యాగం; దానం. రూ. ఈగి
ఈవు స. నీవు.
ఈశాని నా. దుర్గ.
ఈశానుడు నా. శివుడు; ఈశాన్య దిక్పాలుడు.
ఈషణం నా. కోరిక; త్వర.
ఈషణ్మాత్ర వి. కొంచమైన.
ఈసడించు క్రి. అసహ్యించు, రోతపడు, రోయు; విరోధించు, పగబూను; నిందించు.
ఈసు నా. ఈర్ష్య.
ఈసుకాడు నా. ఉడుకుమోతు.
ఈహామృగం నా. తోడేలు; మాయలేడి; ఒక నాటక భేదం.

ఉ ఊ ఋ

ఉంకు క్రి. ఎగురు; పూను.
ఉంకువ నా. వాసస్థానం, శుల్కం, ఓలి; కానుక.
ఉక్కివం నా. కపటం, మోసం.
ఉక్కు క్రి. చచ్చు, నశించు. నా. శౌర్యం; స్థైర్యం; బలం; గర్వం.
ఉక్త వి. చెప్పిన, చెప్పబడిన.
ఉక్తి నా. మాట, పలుకు; చెప్పడం; వాక్యం.
ఉక్రోషం నా. దుఃఖంతో కూడిన కోపం.
ఉగాది నా. చాంద్రమాన సంవత్సరంలో మొదటి రోజు, తెలుగువారి సంవత్సరాది పండుగ; యుగాది.
ఉగ్గడించు క్రి. మోగు, శబ్దించు; వచించు, పలుకు, పొగడు.
ఉగ్గడువు నా. ఎక్కువ, అధికం.
ఉగ్ర వి. భయంకరమైన.
ఉగ్రంపశ్యుడు నా. క్రూరుడు, భయంకరుడు.
ఉగ్రాణం నా. బొక్కసం, సామానుల గది.
ఉచిత వి. తగిన.
ఉచ్చయం నా. సమూహం; అతిశయం
ఉచ్చారణ నా. పలకడం.
ఉచ్చు క్రి. పైకి వచ్చు, అంకురించు; చీలు; చీల్చు; వెలువరుచు. నా. వల; ఉరి.
ఉచ్చైశ్రవం నా. ఇంద్రుడి గుర్రం.
ఉచ్చైస్స్వరం నా. పెద్ద గొంతు, పెద్ద కంఠధ్వని.
ఉచ్చనీచాలు నా. హెచ్చుతగ్గులు.
ఉచ్ఛిష్టం నా. ఎంగిలి; తేనె.
ఉజ్జగించు క్రి. వదలు, విడుచు, త్యజించు, ఉపేక్షించు; పోగొట్టు; తోసివేయు, నిరసించు.
ఉజ్జగింపదు క్రి. వదలదు, ఉపేక్షించదు.
ఉజ్జగిల్లు క్రి. తొలగిపోవు.
ఉజ్జాయింపు నా. అంచనా. అ. దాదాపు, సుమారు.
ఉజ్జ్వలిత వి. మిక్కిలి ప్రకాశించే.
ఉజ్ఝిత వి. విడువబడిన.
ఉటంకించు క్రి. ఉదాహరించు.
ఉడుకు క్రి. కాగు, తపించు; ఓడిపోతున్నానని బాధపడు; పక్వమగు, పచనమగు; కోపించు. నా. తాపం, వేడిమి.
ఉడుగు క్రి. మాను, విడుచు, నశించు, అణగిపోవు, శ్రమపడు. రూ. ఉడువు.
ఉడుపతి నా. చంద్రుడు; వరుణుడు.
ఉడుపథం నా. నక్షత్రమార్గం, ఆకాశం.
ఉడుపు క్రి. విడుచు, వదులు, ఆపు, అడుచు. నా. వస్త్రం, బట్ట.
ఉడువీథి నా. ఆకాశం, నక్షత్రమార్గం.
ఉడ్డీనం నా. పైకి ఎగరడం.
ఉడ్డోరం నా. ప్రమాదం.
ఉత్కంఠ నా. కుతూహలం, తహతహ, అత్యాసక్తి; వేడుక.
ఉత్కటం నా. అధికం; మదగజం.
ఉత్కరం నా. సమూహం; ధాన్యరాశి; చెత్తకుప్ప.
ఉత్కర్ష నా. గొప్పతనం; శ్రేష్ఠత్వం; ఆధిక్యం.
ఉత్కృష్ట వి. గొప్పదైన, శ్రేష్ఠమైన.
ఉత్తమ వి. శ్రేష్ఠమైన; ముఖ్యమైన, ప్రధానమైన.
ఉత్తమాంగం నా. శిరస్సు, తల.
ఉత్తముడు నా. శ్రేష్ఠుడు, యోగ్యుడు, మంచి గుణాలు కలవాడు.
ఉత్తరాయణం నా. సూర్యుడు ఉత్తర దిక్కుకు ప్రయాణించే కాలం, మకర సంక్రాంతి మొదలు కర్కాటక సంక్రాంతి వరకు ఉండే ఆరు నెలల కాలం.
ఉత్తరించు క్రి. ఖండించు.
ఉత్తరీయం నా. భుజంపై వేసుకొనే అంగవస్త్రం.
ఉత్తలపడు క్రి. త్వరపడు; పరితాపపడు; వ్యత్యస్తమగు; కలతపడు; దుఃఖపడు.

ఉత్తారణ వి. దాటించే, రక్షించే.
ఉత్తారణం నా. దాటించడం, రక్షించడం.
ఉత్తుంగ వి. ఉన్నతమైన, ఎత్తైన.
ఉత్తేజం నా. ఉత్సాహం; ప్రేరణం, ఉద్దీపనం.
ఉత్థానం నా. పుట్టుక, పైకి లేవడం; ప్రయత్నం.
ఉత్థాపక వి. మేలుకొలిపే, ప్రేరేపించే, లేవదీసే.
ఉత్థిత వి. లేచిన; పుట్టిన; వెలువడిన; ఎగసిన; ఎత్తిన.
ఉత్పలం నా. కలువ; కమలం, పద్మం.
ఉత్పలమాల నా. కలువల దండ; ఒక పద్యం.
ఉత్పలాక్షి నా. (ఉత్పల+అక్షి) ఉత్పలాల వంటి కన్నులు కలది, స్త్రీ.
ఉత్పాటించు క్రి. పెళ్లగించు; పెకల్చు; పెరకు.
ఉత్పాతం నా. ఉపద్రవం; అపశకున సూచకం; పైకి పోవడం.
ఉత్పాదక వి. పుట్టించే, ఉత్పత్తి చేసే.
ఉత్పాదకత నా. ఉత్పత్తి చేసే సామర్థ్యం.
ఉత్పాదన నా. పుట్టించడం, తయారుచేయడం; తయారయ్యేది.
ఉత్ప్రేరకం నా. మార్పును కలిగించే పదార్థం; కృత్రిమ శక్తినిచ్చేది, మద్యం వంటిది.
ఉత్ఫుల్ల వి. వికసించిన; విడిన, తెరచి ఉన్న.
ఉత్సంగ వి. ఒడిలో పెట్టిన, కలయికగా చేరిన.
ఉత్సంగం నా. ఒడి; తొడ; నితంబం, తుంటి; మధ్యభాగం; పైభాగం; ఆలింగనం, కౌగిలింత.
ఉత్సర్జనం నా. త్యాగం, విడుపు; సమాప్తి.
ఉత్సవం నా. పండుగ, ఊరేగింపు; సంతోషం; కోపం; గర్వం; కోరికలు పుట్టడం.
ఉత్సాహం నా. మిక్కుటమైన కోరిక, అభిలాష, ఆశ; పూనిక, ప్రయత్నం; స్థాయి భావాలలో ఒకటి; ఒక పద్యం.
ఉత్సాహుడు నా. ప్రయత్నం గలవాడు.
ఉత్సుకం నా. తహతహ, కుతూహలం.
ఉత్సేకం నా. అతిశయం; గర్వం; పొంగు; చల్లడం.
ఉత్సేధ వి. బలమైన; పొడవైన; ఘనత వహించిన.
ఉదంచిత వి.పైకి నెట్టిన; చెలరేగిన; పూజితమైన.
ఉదకం నా. నీరు, జలం.
ఉదగ్ర వి. భయంకరమైన, మిక్కిలి తీక్షణమైన; గర్వించిన; ఎత్తైన; గొప్పదైన.
ఉదగ్రుడు నా. భయంకరమైన రూపం కలవాడు.
ఉదధి నా. సముద్రం. ప. పయోధి, అబ్ధి.
ఉదయం నా. పొద్దుటిపూట; ఉదయించడం; కలగడం, పుట్టడం; అంకురం.
ఉదయాచలం నా. (ఉదయ+అచలం) తూర్పు కొండ. ప. ఉదయాద్రి.
ఉదయించు క్రి. పుట్టు, కలుగు, అంకురించు
ఉదరం నా. కడుపు, పొట్ట; యుద్ధం.
ఉదరగోళం నా. కడుపు.
ఉదాత్త వి. గౌరవమైన; ఎత్తైన; గొప్పవైన.
ఉదాత్తత నా. గొప్పదనం; ఔదార్యం.
ఉదార వి. గొప్ప అయిన; దయగల.
ఉదారం నా. గొప్పది; దయ.
ఉదారుడు నా. గొప్పవాడు, దాత.
ఉదాసీనం నా. పట్టించుకోకపోవడం; తటస్థంగా ఉండడం; ఆసక్తి చూపక పోవడం; ఉపేక్ష. రూ. ఉదాసీనత.
ఉదాహరణం నా. నిదర్శనం, దృష్టాంతం, ప్రమాణం; మచ్చు; ఒక కావ్యభేదం.
ఉదిలకొను క్రి. చలించు, వణకు; అతిశయించు; వెనుదీయు, జంకు; అధైర్యపడు; వ్యాపించు.
ఉదుటు నా. ఉద్ధతి, గర్వం; విలాసం.
ఉదుటున క్రి.వి. గర్వంతో, ఒక్కగంతులో, ఒక్కమారుగా.
ఉదూఖలం నా. రోలు; గుగ్గిలం చెట్టు.

ఉద్గత వి. పుట్టిన; పైకివచ్చిన
ఉద్గమించు క్రి. పైకి వచ్చు; ఎగురు, పైకిలేచు.
ఉద్గారం నా. తేన్పు.
ఉద్గ్రంథం నా. మహా గ్రంధం, గొప్ప పుస్తకం, ప్రామాణిక గ్రంధం.
ఉద్ఘాటనం నా. ప్రకటించడం, ఉగ్గడించడం; భేదించడం; తెరవడం; పైకి లాగడం; పైకి లాగే సాధనం, ఏతం, గిలక.
ఉద్ఘాటించు క్రి. ప్రకటించు, నొక్కి చెప్పు; పగులగొట్టు; పైకి లాగు.
ఉద్ఘోషించు క్రి. మొరపెట్టు; బలంగా చెప్పు, గట్టిగా మాట్లాడు.
ఉద్దండ వి. ప్రచండమైన; ఎక్కువైన; భయంకరమైన.
ఉద్దండపిండం నా. ఘటికుడు, ఘటనాఘటన సమర్థుడు, ఎంతటి పనైనా చేయగలవాడు.
ఉద్దండుడు నా. ప్రముఖుడు; సమర్థుడు; నేర్పుకలవాడు.
ఉద్దామ వి. ఎక్కువైన; భయంకరమైన; గంభీరమైన.
ఉద్ది వి. సాటి, ఉజ్జీ; సమానమైన; జంటగల. నా. జత; చెలిమి; జట్టు.
ఉద్దీపనం నా. వెలగడం, వెలిగించడం.
ఉద్దీపిత వి. ప్రకాశింపజేయబడిన, వెలిగించబడిన.
ఉద్దేశం నా. లక్ష్యం, గురి; అభిప్రాయం, తలపు.
ఉద్దేశించు క్రి. తలచు; భావించు; లక్షించు; దృష్టిలో పెట్టుకొను.
ఉద్దేశ్య వి. లక్ష్యంగా పెట్టుకోతగిన; అభిలాషకు గాని అభిప్రాయానికి గాని విషయమైన.
ఉద్దేశ్యం నా. లక్ష్యంగా ఉన్నది.
ఉద్ధత వి. గర్వం ఉన్న.
ఉద్ధతి నా. గర్వం.
ఉద్ధతుడు నా. గర్వం ఉన్నవాడు.
ఉద్ధరణం నా. లేవనెత్తడం; రక్షించడం; అభివృద్ధి పరచడం.
ఉద్ధరించు క్రి. లేవనెత్తు, పెల్లగించు; రక్షించు, అపదనుంచి తొలగించు; పునరుజ్జీవింపజేయు, తిరిగి బతికించు.
ఉద్ధుర వి. దట్టమైన.
ఉద్బుద్ధ వి. మేలుకొన్న; వికసించిన.
ఉద్బోధ నా. ప్రబోధం; తలపు, వికాసం; మేలుకొలుపునది. రూ. ఉద్బోధనం.
ఉద్భటుడు నా. శూరుడు; శ్రేష్ఠుడు; సూర్యుడు.
ఉద్భవం నా. పుట్టుక.
ఉద్భవించు క్రి. పుట్టు, జన్మించు.
ఉద్భాసి వి. ప్రకాశించే, మెరిసే.
ఉద్భాసిత వి. ప్రకాశించిన.
ఉద్భిత్తు వి. మొలిచే. నా. మొలక, మొక్క
ఉద్భిదం నా. చెట్టు; పొద.
ఉద్భిన్న వి. పుట్టిన; చీల్చిన.
ఉద్యత వి. పూనుకొన్న, యత్నించిన; సిద్ధమైన; ఎగిరిన; పైకి ఎత్తిన.
ఉద్యతం నా. పని; పూనిక.
ఉద్యమం నా. ప్రయత్నం, పూనిక, సిద్ధమవడం; లక్ష్యసాధనకు సామూహికంగా కృషి చేయడం.
ఉద్యానం నా. విహారార్థం నిర్మించిన తోట, పూలతోట. ప. ఉద్యానవనం.
ఉద్యోగం నా. ప్రయత్నం, పూనిక; పని, కొలువు; పాటుపడడం.
ఉద్యోతం నా. కాంతి, కిరణం.
ఉద్రిక్తత నా. భయాందోళన స్థితి.
ఉద్రిక్తుడు నా. ఉద్రేకం కలవాడు, కోపం వచ్చినవాడు.
ఉద్రేకం నా. విజృంభణం; అతిశయం; కోపం.
ఉద్రేకపడు క్రి. తీవ్ర భావావేశానికి గురి అవు.
ఉద్రేకించు క్రి. విజృంభించు, అతిశయించు.
ఉద్వాసనం నా. ముగింపు, పరిసమాప్తి; వెళ్ళగొట్టడం, తొలగించడం.

ఉద్విగ్న వి. వ్యాకులత చెందిన; భయపడిన; వ్యవస్థ తప్పిన; ఆతృతతో ఉన్న.
ఉద్వృత్త వి. గర్వించిన; కలతచెందిన; అధికమైన; పైకి ఎత్తిన.
ఉద్వృత్తి నా. గర్వం; కలత; అధికం; పైకి ఎత్తడం.
ఉద్వేగం నా. వ్యాకులత్వం, ఆందోళన; ఎడబాటు వల్ల కలిగిన దుఃఖం; భయం.
ఉద్వేల వి. అధికమైన; హద్దు మీరిన.
ఉధృత వి. తీవ్రమైన; విరివియైన. రూ. ఉద్ధృత.
ఉధృతం నా. తీవ్రస్థాయి పొందడం.
ఉధృతి నా. గర్వం; తీవ్రత; ఆధిక్యం. రూ. ఉద్ధృత.
ఉనికి నా. ఉండడం; నివాసం; స్థానం; బతుకు.
ఉనికిపట్టు నా. నివాస స్థానం.
ఉనిచి క్రి. ఉంచి.
ఉనుచు క్రి. ఉంచు, ఉండేటట్లు చేయు.
ఉన్మత్త వి. పిచ్చెక్కిన; మత్తెక్కిన; గర్వించిన.
ఉన్మాదం నా. పిచ్చి; మదం.
ఉన్మిష వి. వికసించిన, విచ్చుకొన్న రూ. ఉన్మిషిత.
ఉన్మీలనం నా. వికసించడం; కన్ను తెరవడం; బయటపడడం.
ఉన్మీలిత వి. వికసించిన.
ఉపకరణం నా. సాధనం.
ఉపకర్త నా. ఉపకారి.
ఉపకారం నా. సహాయం, మేలు. వ్య. అపకారం
ఉపకారి నా. సహాయం చేసే వ్యక్తి. రూ. ఉపకర్త.
ఉపక్రమం నా. ప్రారంభించడం; విక్రమం.
ఉపక్రమణి నా. పీఠిక, అవతారిక. రూ. ఉపక్రమణిక.
ఉపక్రమించు క్రి. ప్రారంభించు, మొదలుపెట్టు; విక్రమించు.
ఉపచరించు క్రి. సేవించు; గౌరవించు.
ఉపచారం నా. సేవ; సన్మానం; పూజాసాధనం.
ఉపజ్ఞ నా. సహజంగా వచ్చిన తెలివి, ప్రతిభ.
ఉపద నా. కానుక, కానుకగా ఇచ్చే వస్తువు.
ఉపదేశం నా. హితవచనం; దీక్షాపూర్వకంగా మంత్రాలను ఉపదేశించడం; విధి వాక్యం.
ఉపదేశించు క్రి. ఉపదేశం చేయు, బోధించు.
ఉపద్రవం నా. ఆపద; కష్టం; ప్రకృతివైపరీత్యం.
ఉపపత్తి నా. హేతువు, కారణం; ఉపాయం.
ఉపపన్నుడు నా. ధనవంతుడు.
ఉపపాండవులు నా. పాండవుల ఐదుగురు కొడుకులు. (ప్రతివంధ్యుడు, శ్రుతసోముడు, శ్రుతకీర్తి, శతానీకుడు, శ్రుతసేనుడు.)
ఉపప్లవం నా. ఉపద్రవం; ఆపద; భయం.
ఉపబృంహిత వి. చక్కగా పెరిగిన.
ఉపమించు క్రి. పోల్చు, సాదృశ్యం చెప్పు.
ఉపరి వి. పైదైన, పైన ఉన్న.
ఉపరితలం నా. పైభాగం.
ఉపలక్షించు క్రి. చూచు, శ్రద్ధగా చూచు; ఉద్దేశించు.
ఉపలభ్యం నా. పొందదగినది.
ఉపలాలనం నా. బుజ్జగించడం.
ఉపవిష్టుడు నా. కూర్చున్నవాడు.
ఉపశమనం నా. శాంతి; మనశ్శాంతి; చల్లార్చడం; తగ్గడం.
ఉపశమించు క్రి. శాంతించు; తగ్గు. రూ. ఉపశమిల్లు.
ఉపసంహరించు క్రి. సంహరించు; మరలించు; పూర్తిచేయు; మాట వెనక్కి తీసికొను.
ఉపసంహారం నా. సంహారం; ముగింపు.
ఉపస్కారం నా. అలంకరించడం, అలంకారం; హింసించడం; మరో గుణం కల్పించడం.
ఉపస్థితి నా. స్మరణకు రావడం, స్మృతి; సమీపంలో ఉండడం; సేవ; దైవోపాసన; హాజరు కావడం.
ఉపాంతం నా. సమీపం; మూల, చివర.

ఉపాంశువు నా. రహస్యం, ఏకాంతం.
ఉపాఖ్యానం నా. ఇతిహాసం; పిట్టకథ; అవాంతర కథ.
ఉపాధి నా. జీవనాధారం; ఉద్యోగం.
ఉపాయం నా. సాధనం; వెరపు; పన్నుగడ, యుక్తి; మార్గం.
ఉపాయనం నా. కానుక.
ఉపాలంభన నా. దెప్పడం; నింద, దూషణ.
ఉపాసన నా. సేవ, పూజ; చింతన.
ఉపాసించు క్రి. సేవించు,పూజించు, కొలుచు.
ఉపేంద్రుడు నా. విష్ణువు.
ఉపేక్ష నా. అశ్రద్ధ, ఉదాసీనత, నిర్లక్ష్యం.
ఉపేత వి. సమీపించిన; కూడుకొన్న; పొందిన, పొందబడిన. (శౌర్యోపేతుడు)
ఉప్పతిల్లు క్రి. జరుగు, సంభవించు, పుట్టు.
ఉప్పరం వి. ఎత్తైన, ఉన్నతమైన. నా. ఆకాశం; మీద; ఉపరితలం. రూ. ఉప్పర.
ఉప్పరిగ నా. మేడ.
ఉప్పెన నా. సముద్రపు పొంగు.
ఉప్పొంగు క్రి. ఎక్కువగా పొంగు; మిక్కిలి సంతోషించు; విజృంభించు.
ఉబలాటం నా. అతిశయించిన కోరిక, కుతూహలం.
ఉబుకు క్రి. పైకిలేచు, ఉప్పొంగు, ఉబ్బు. నా. పొంగడం.
ఉభయతారకం నా. రెండు వైపులా పనికివచ్చేది, ఇద్దరికీ లాభం కలిగేది.
ఉభయత్ర అ. రెండు చోట్లా, రెండు వైపులా.
ఉభయభ్రష్టం నా. రెంటికీ చెడినది.
ఉమ్మలించు క్రి. దుఃఖించు, శోకించు.
ఉరం నా. రొమ్ము, వక్షం. రూ. ఉరస్సు.
ఉరగం నా. పాము.
ఉరవడి నా. వేగం.
ఉరు వి. విరివిఐన, అధికమైన, గొప్పఐన; శ్రేష్ఠమైన. నా. ఉచ్చు, పశువులకు వేసే బంధం.
ఉరుం క్రి. గర్జించు. రూ. ఉరుము.
ఉరుతర వి. మిక్కిలి అధికమైన, మిక్కిలి శ్రేష్ఠమైన.
ఉరులు క్రి. వికసించు; రాలు; దొర్లు.
ఉర్రు నా. పశువులకు వేసే బందం. రూ. ఉరు.
ఉర్వర నా. భూమి, నేల; అన్ని పంటలతోను నిండిన నేల. ప. మేదిని, పృధ్వి, ధరణి.
ఉర్వి నా. – పై –
ఉర్వీధరం నా. పర్వతం.
ఉర్వీపతి నా. రాజు.
ఉర్వీరుహం నా. చెట్టు.
ఉర్వీశుడు నా. రాజు.
ఉర్వీసురుడు నా. బ్రాహ్మణుడు.
ఉలియు క్రి. మోగు; వెళ్లు; అరుచు; తొలగు; కదులు.
ఉలిసెను క్రి. మోగెను; వెళ్లెను; కదలెను.
ఉల్ల అ. మిక్కిలి దగ్గర మిక్కిలి దూరం కాని స్థలం.
ఉల్లం నా. హృదయం, మనస్సు. రూ. ఉల్లము. ప. ఎద, ఎడద, డెందం.
ఉల్లంఘించు క్రి. దాటు, అతిక్రమించు.
ఉల్లసిల్లు క్రి. ఒప్పు; ప్రకాశించు; సంతోషించు.
ఉల్లాసం నా. సంతోషం, ఆహ్లాదం.
ఉల్లేఖనం నా. ఉచ్చరించడం, చెప్పడం; రాయడం.
ఉల్లేఖించు క్రి. ఎక్కువచేసిచెప్పు, వర్ణించిచెప్పు.
ఉల్లోల వి. ఎక్కువగా కదిలే.
ఉవిద నా. స్త్రీ, మగువ; భార్య. ప. పడతి.
ఉవ్విళ్ళూరు క్రి. ఆశించు, కోరు; త్వరపడు, తహతహలాడు.
ఉషఃకిరణాలు నా. ఉదయకిరణాలు.
ఉషస్సు నా. తెల్లవారుజాము; సూర్యోదయం.

ఉష్ట్రం నా. ఒంటె.
ఉష్ట్ర పక్షి నా. నిప్పుకోడి.
ఉష్ణం నా. వేడిమి; తాపం; ఎండ.
ఉష్ణీషం నా. తలపాగ; కిరీటం.
ఉసురు నా. ప్రాణం; తాపంవల్ల కలిగే నిట్టూర్పు.
ఊచపోవు క్రి. కృశించు.
ఊటించు క్రి. వచించు.
ఊడిగం నా. పరిచర్య, సేవ. రూ. ఊడియం.
ఊడ్చు క్రి. ఏమీ లేకుండా తీసివేయు (ఇల్లు ఊడ్చు). అ. సర్వం, అన్ని (ఇల్లంతా ఊడ్చి ఇచ్చాను).
ఊఢ నా. పెళ్ళయిన స్త్రీ.
ఊత నా. ఆధారం, అవలంబం; రక్షణ; చేపలు పట్టే ఒక రకం గంప.
ఊతం నా. మద్దతు; ఆధారం; బరువు.
ఊదర నా. పొగపెట్టడం (కలుగుల్లో ఎలుకలు చనిపోవడానికి పెట్టే పొగ).
ఊదరగొట్టు క్రి. తోచకుండా చేయు; ఎక్కువగా పొగడు; తొందరపెట్టు.
ఊదరపోవు క్రి. వాడిపోవు.
ఊదు క్రి. నోటితో గాలి వెలువరించు (నిప్పును ఊదు); నొక్కు, పూను; అదుము.
ఊను క్రి. పూను, వహించు; ధరించు; అను, మోపు; నెలకొను; తగులు.
ఊపు క్రి. ఊగునట్లు చేయు. నా. ఊపడం; ఉత్సాహం.
ఊరట నా. ఓదార్పు, ఊరడించడం, ఆశ్వాసం; విరామం, తెరపి.
ఊరడించు క్రి. ఓదార్చు.
ఊరడిల్లు క్రి. ఉపశమించు, విశ్రాంతిపొందు.
ఊరించు క్రి. ఊరునట్లుగా చేయు; ఆసక్తి కలిగేటట్లు చేయు.
ఊరువు నా. తొడ.
ఊర్జిత వి. బలమైన; గొప్పదైన, గంభీరమైన.
ఊర్జితం నా. బలం; ఉత్సాహం.
ఊర్ధ్వగతి నా. పైకి పోవడం; చావు.
ఊర్ధ్వగుడు నా. పైకి పోయేవాడు.
ఊర్ధ్వరేతుడు నా. జితేంద్రియుడు; ఋషి; శివుడు. రూ. ఊర్ధ్వరేతసుడు.
ఊర్మి నా. అల; వేగం; ప్రకాశం; పీడ; ఆసక్తి; బట్ట మడత.
ఊర్మిక నా. అల; ఉంగరం; బట్ట మడత.
ఊష్మం నా. వేడిమి; ఉక్క; వేసవి.
ఊసర వి. బలహీనమైన. నా. చవిటి నేల.
ఊహ నా. ఊహించడం; అనుమానిండం.
ఊహాజనితం నా. కల్పితమైనది, వాస్తవం కానిది.
ఊహాతీత వి. ఊహించడానికి అందని.
ఊళ నా. నక్కకూత.
ఋక్కు నా. వేద మంత్రం.
ఋక్షం నా. ఎలుగు గొడ్డు; నక్షత్రం.
ఋజు వి. తిన్నని.
ఋజుత్వం నా. తిన్నదనం; నిజాయితీ.
ఋజువర్తనం నా. సత్ప్రవర్తన.
ఋణం నా. అప్పు; తీసివేసే సంఖ్య; గుర్తు.
ఋణత్రయం నా. మూడు ఋణాలు. (దేవ ఋణం, ఋషి ఋణం, పితృ ఋణం.)
ఋణపడి ఉండు క్రి. తీర్చలేని ఉపకారం చేసిన వారిపట్ల కృతజ్ఞతతో ఉండు. (స్వాతంత్ర్య సమర యోధులకు మనం ఎంతో ఋణపడి ఉన్నాం.)
ఋతం నా. సత్యం; పరబ్రహ్మ; మోక్షం; యజ్ఞం.
ఋతువు నా. రెండు మాసాల కాలం.
ఋత్విక్కు నా. యజ్ఞం నిర్వహించేవాడు.
ఋత్విజుడు నా. - పై -
ఋద్ధి నా. పార్వతి; లక్ష్మి; కుబేరుడి భార్య; సమృద్ధి.
ఋషభం నా. ఎద్దు; మదపుటేనుగు; ఒక స్వరం.
ఋషి నా. ముని; వేదం; వెలుగు. (వి.) రుసి.

ఎండమావులు నా. బాగా ఎండకాస్తున్నపుడు మైదానాల్లో నీళ్లలా కనిపించే దృశ్యం, మృగతృష్ణ. ప. మరీచిక.
ఎకసక్కెం నా. పరిహాసం, పరిహాసపు మాటలు; ఎగతాళి; అవమానం; మోసం. రూ. ఎకసెక్కెం, ఎకసెక్కియము, ఎకసక్కియము, ఎకసకియము.
ఎకాయెకి అ. తిన్నగా, ఒక్క ఊపులో, వ్యవధానం లేకుండా.
ఎకిమీడు నా. రాజు; శ్రేష్ఠుడు; అధిపతి.
ఎక్కిలి నా. శ్వాసాంగాలు అనైచ్ఛికంగా సంకోచం చెంది శ్వాసద్వారం మూసుకోడంవల్ల కలిగే ధ్వని.
ఎక్కుపెట్టు క్రి. సంధించు, కూర్చు; గురిపెట్టు.
ఎగచు క్రి. ఎగయజేయు, తరుము. రూ. ఎగుచు.
ఎగతాళి నా. హేళన, వేళాకోళం, పరిహాసం.
ఎగయు క్రి. పైకిపోవు; ఎగురు; వెడలు.
ఎగసి క్రి. ఎగిరి.
ఎగ్గు నా. కీడు, అపకారం, దోషం.
ఎగ్గులాడు క్రి. నిందించు.
ఎడ నా. దూరం; అవకాశం; ఆలస్యం; తావు. రూ. ఎడ్డం.
ఎడగలుగు క్రి. వీలగు.
ఎడచేయు క్రి. ఆలస్యం చేయు.
ఎడజేరు క్రి. దూరమవు.
ఎడతెగని వి. విడిపోని, విరామంలేని, నిరంతరం.
ఎడతెగు క్రి. విడివడు, వేరుపడు.
ఎడతెరిపి నా. వ్యవధానం, విరామం.
ఎడద నా. హృదయం, రొమ్ము, వక్షస్థలం, మనస్సు, గుండె. ప. డెందం, ఎద.
ఎడపక క్రి. విడువక, వదిలిపెట్టక.
ఎడపు క్రి. విడుచు, వదలు, తొలగించు.
ఎడబాటు నా. దూరమవడం; వియోగం.
ఎడవు నా. దూరం.
ఎడాటం నా. విషయం; భేదం; మార్పు.
ఎడ్డం నా. ఇబ్బంది; అడ్డు, నిరోధం.
ఎత్తిచూపు క్రి. ప్రకటించు, బయటపెట్టు.
ఎత్తిపొడుచు క్రి. దెప్పు, దెప్పిపొడుచు.
ఎత్తిలి అ. గట్టిగా.
ఎత్తెరగు నా. (ఏ+తెరగు) ఏ విధం, ఏ క్రమం.
ఎద నా. గుండె; రొమ్ము, స్తనం; హృదయం, మనస్సు; భయం; పశు రుతువు.
ఎదకందు నా. చంద్రుడు.
ఎదిరి నా. శత్రువు, విరోధి; ఎదుట ఉన్నవాడు, ప్రతివాది.
ఎదురాడు క్రి. ఎదురుమాట చెప్పు.
ఎదురీత నా. ప్రవాహానికి ఎదురీదడం; సాహసంతో పరిస్థితులకు ఎదురు తిరిగి పని చేయడం.
ఎద్దడి నా. నీటి కొరత; దారిద్ర్యం; కరువు; దుర్లభం.
ఎన వి. సాటి, సమానం.
ఎనయు క్రి. ఒప్పు; తగిఉండు; పోలు; ఒప్పారు; కూడు; తాకు.
ఎన్నిక నా. ఎంపిక; నిర్ణయం; లెక్క
ఎన్నికకెక్కు క్రి. (ఎన్నికకు+ఎక్కు) ప్రసిద్ధికెక్కు
ఎబ్బంగి నా. (ఏ+భంగి) ఏరీతి, ఏవిధం.
ఎమ్మె నా. విలాసం; చక్కదనం; ప్రీతి; అధిక ప్రసంగం.
ఎర నా. చేపలు పక్షులు మొ॥ వాటి ఆహారం, బలి; వ్యసనం; వానపాము.
ఎరక నా. రెక్క
ఎరగొను క్రి. మింగు; కబళించు; మత్తెక్కు

ఎరచూపు క్రి. ఆశచూపు, ప్రలోభపెట్టు.
ఎరవేయు క్రి. లోబరుచుకొను, గాలంవేయు.
ఎరియించు క్రి. కాల్చు, మంటపెట్టు; బాధించు, పీడించు.
ఎరియు క్రి. బాధపడు, తపించు; కాలు, మండు; నశించు
ఎరుక క్రి. తెలివి, జ్ఞానం.
ఎరుగు క్రి. తెలియు.
ఎరువు నా. పొలానికి బలం చేకూర్చే పెంటలు లేదా రసాయన పదార్థాలు; తిరిగి ఈయవలసినది.
ఎల వి. లేతదైన; కొత్తదైన; స్వల్పమైన; సాక్షి అయిన; యవ్వనం గల.
ఎలనాగ నా. స్త్రీ, యువతి, పడుచుది.
ఎలనీరు నా. లేటనీరు.
ఎలప్రాయం నా. యవ్వనదశ, పడుచుదనం.
ఎలమావి నా. తీపి మామిడి; లేత మామిడి.
ఎలమి నా. సంతోషం; దయ; ప్రేమ; ప్రీతి; వికాసం; పెంపు; ఉత్సాహం.
ఎలయు క్రి. పొందు; కలుగు; వశమగు; వ్యాపించు; సిద్ధపడు.
ఎలయించు క్రి. లోబరచుకొను, వశపరచుకొను; ప్రోత్సహించు; తీసికొనిపోవు; సమకూర్చు.
ఎలుగు నా. కంఠస్వరం; కూత; ధ్వని; ఎలుగుబంటి.
ఎలుగెత్తు నా. గట్టిగా అరుచు, గొంతెత్తు.
ఎల్ల నా. హద్దు, సీమ, పొలిమేర. అ. అన్నీ, అందరూ, అంతా.
ఎల్లఎడల అ. అన్నిచోట్ల.
ఎల్లి నా. రేపు, మర్నాడు.
ఎస నా. ఆధిక్యం; విధం; ప్రేరణ. రూ. వెస.
ఎసకమెసగు క్రి. అతిశయించు; ఒప్పు; వర్ధిల్లు.
ఎసగు క్రి. విజృంభించు, అతిశయించు; ఒప్పు.
ఎసలారు క్రి. ఒప్పు; అతిశయించు.
ఏకం నా. ఒకటి; ప్రథమం; ముఖ్యం; అన్యం; కేవలం; సత్యం; అభిన్నం; అల్పం; అసమానం.
ఏకగ్రీవంగా క్రి.వి. ఒకేవిధంగా, పోటీలేకుండా.
ఏకట నా. కోరిక; కష్టం; తృప్తి.
ఏకటి నా. గర్వం; ఆకలి.
ఏకత వి. ఒంటరిగా ఉన్న; రహస్యంగా ఉన్న.
ఏకతం నా. ఒంటరి ప్రదేశం; ఆలోచనకు తగిన చోటు.
ఏకత్ర అ. ఒకే చోట.
ఏకత్వం నా. ఒక్కటిగా ఉండడం.
ఏకధాటి అ. ఎడతెరిపి లేకుండా, అవిచ్ఛిన్నంగా. రూ. ఏకధార.
ఏకపక్షం నా. ఇతరుల ప్రమేయం లేకుండా ఒకరే చేసేది.
ఏకరువుపెట్టు క్రి. మొదట నుంచి పూర్తిగా చెప్పు; ఒప్పజెప్పు.
ఏకరూపత నా. ఒకే రూపం; ఒకే విధం.
ఏకవింశ వి. ఇరవై ఒకటవ.
ఏకవింశతి నా. ఇరవై ఒకటి; ఇరవై ఒకటి కలది.
ఏకవింశతితమ వి. ఏకవింశ.
ఏకశతం నా. నూట ఒకటి.
ఏకశతతమ వి. నూట ఒకటవ.
ఏకసూత్రత నా. వేరువేరు విషయాలను కలిపి ఒక్కటిగా చెప్పే లక్షణం.
ఏకాంతం నా. నిర్జన ప్రదేశం; రహస్యం.
ఏకాకి నా. ఒంటరివాడు.
ఏకాగ్రత నా. ఏకైక ధ్యానం; అవధానం; ఒకే విషయం మీద మనస్సు నిల్పడం; ధారణ; నిబ్బరం.
ఏకాదశ వి. పదకొండో; పదకొండు అయిన. (ఏకాదశ రుద్రులు)

ఏకాదశకం నా. పదకొండు కలది.
ఏకాదశి నా. పదకొండోది, పక్షంలో పదకొండో తిథి.
ఏకార్ణవాకారం నా. (ఏక+అర్ణవ+ఆకారం) ఒకే సముద్ర రూపం.
ఏకాహం నా. ఒక్క దినం; ఒక్క రోజుకు పరిమితమై జరిగే ఉత్సవం.
ఏకె. స. ఏమె, ఏ స్త్రీ.
ఏకైక అ. (ఏక+ఏక) ఒకటొకటి, ఒక్కొక్కటి; ఒకే ఒక్కటి; సాటిలేని.
ఏకోదరులు నా. (ఏక+ఉదరులు) ఒకే కడుపున పుట్టినవారు, ఒకే తల్లి పిల్లలు.
ఏకోనవింశ వి. పంధొమ్మిదో.
ఏకోనవింశతి నా. పంధొమ్మిది.
ఏకోన్ముఖంగా క్రి.వి. ఒకే వైపుగా; ఒకే విధంగా.
ఏగు క్రి. పోవు, గమించు.
ఏచు క్రి. బాధించు; విజృంభించు.
ఏటికెదురీదు క్రి. ప్రవాహానికి ఎదురీదు; పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకు పోవు.
ఏటికోళ్ళు నా. నమస్కారాలు, పేరు వంశం చెప్పి చేసే నమస్కారాలు.
ఏడిపించు క్రి. బాధపెట్టు; దుఃఖం కలిగేటట్లు ఎగతాళి చేయు.
ఏడుగడ నా. రక్షకుడు; రాజు.
ఏడ్తెర నా. అతిశయం; పరాక్రమం; విజృంభణ; పెంపు; నేర్పు.
ఏణం నా. లేడి; జింక.
ఏణాక్షి నా. (ఏణ+అక్షి) లేడి కన్నుల వంటి కన్నులు కలది, స్త్రీ.
ఏణి నా. ఆడ లేడి.
ఏణీలోచన నా. లేడి చూపులవంటి చూపులు కలది, స్త్రీ.
ఏతన్మాత్రుడు నా. (ఏతత్+మాత్రుడు) సామాన్యుడు.
ఏతావాతా అ. చివరకు, సారాంశంగా.
ఏతెంచు క్రి. (ఏగు+తెంచు) వచ్చు; పోవు; సంభవించు. రూ. ఏగుదెంచు.
ఏతేరను క్రి. రాగా.
ఏతేరు క్రి. వచ్చు.
ఏనిక నా. ఏనుగు.
ఏను నా. అయిదు. స. నేను.
ఏపారు క్రి. విజృంభించు; అతిశయించు; ఒప్పు; అధికమగు; ప్రకాశించు; శోభిల్లు.
ఏపు నా. ఆధిక్యం; విజృంభణం; దట్టం; పెరుగుదల; అతిశయం; నిండు; బాధ.
ఏమరుపాటు నా. పరాకు.
ఏము స. మేము.
ఏయు క్రి. వేయు; కొట్టు; ఆయుధం ప్రయోగించు.
ఏరాలు నా. తోడికోడలు.
ఏర్చు క్రి. కాల్చు; బాధించు; ఏరు, ఎన్ను; నిర్ణయించు; విభజించు, ఏర్పరచు; చక్కబరుచు; కూర్చు; (వ్యూహం) పన్ను; శోధించు; తొలగించు, ఏరిపారవేయు.
ఏర్పడు క్రి. ఉండు; కనబడు; స్పష్టమవు, తెలియు; బయల్పడు; స్థిరపడు; వర్ధిల్లు.
ఏలిక నా. రాజు, ప్రభువు.
ఏలుకొను క్రి. పాలించు; సంసారం చేయు; కాపాడుకొను.
ఏలుబడి నా. పరిపాలన, ప్రభుత్వం; అధీనం.
ఏవ నా. రోత, అసహ్యం; అసూయ.
ఏవగింపు నా. - పై -
ఏవురు స. ఐదుగురు. రూ. ఏగురు.
ఐకమత్యం నా. ఏక మతిత్వం, ఒకే అభిప్రాయాన్ని కలగిఉండడం; కలసికట్టుగా ఉండడం.
ఐచ్ఛికంగా క్రి.వి. ఇష్ట ప్రకారంగా, తనకు తానుగా.

ఐతిహాసిక వి. ఇతిహాసానికి సంబంధించిన.

ఐతిహ్యం నా. పారంపర్యమైన ఉపదేశం; ప్రసిద్ధమైన కథ.

ఐదువతనం నా. ముత్తయిదువతనం.

ఐరావతం నా. ఇంద్రుడి ఏనుగు; తూర్పు దిక్కున ఉండే ఏనుగు; ఇంద్రధనుస్సు; గజనిమ్మ.

ఐదువరాలు నా. ముత్తయిదువ.

ఐశ్వర్యం నా. ఈశ్వర సంబంధమైనది; సంపద; విభూతి.

ఐశ్వర్యవంతులు నా. సంపన్నులు.

ఐహిక వి. ఇహలోక సంబంధమైన.

ఒ ఓ ఔ

ఒంటెద్దుపోకడ నా. ఎవరితోను కలియక ఒంటరిగా ఉండడం.
ఒందు నా. అన్యం, ఇతరం; ఏకం, ఒకటి.
ఒండె అ. కాకపోతే.
ఒండొరులు నా. ఒకరిని ఒకరు; ఒకరికి ఒకరు.
ఒకించుక అ. చాలా తక్కువ.
ఒకింత వి. చాలా కొంచెమైన. రూ. ఒక్కింత.
ఒగి అ. క్రమంగా, యథా సంఖ్యగా; చక్కగా; విధిక్రమాన్ని అనుసరించి; పూనికతో.
ఒగ్గు క్రి. అడ్డంగాపెట్టు; వదలిపెట్టు; పట్టు, ఘటించు (దోసిలొగ్గు); (వినడానికి చెవిని) అభిముఖం చేయు; పందెం వేయు; (వల) పన్ను; (మనసు) నిల్పు; సిద్ధపడు; వశమగు.
ఒగ్గేయు క్రి. విడిచిపెట్టు, వదలిపెట్టు.
ఒజ్జ నా. ఉపాధ్యాయుడు; పురోహితుడు; యాజికుడు.
ఒజ్జనం నా. గురుత్వం.
ఒజ్జబంతి నా. ఒరవడి, విద్యార్థులు రాయడానికి ఉపాధ్యాయుడు రాసే పంక్తి; మార్గదర్శి.
ఒడంబడిక నా. ఒప్పందం, అంగీకారం.
ఒడంబడు క్రి. అంగీకరించు, ఒప్పుకొను.
ఒడగూర్చు క్రి. కలిగించు.
ఒడయడు నా. రాజు, ప్రభువు; భర్త; సేనాపతి; శ్రేష్ఠుడు.
ఒడియు క్రి. హఠాత్తుగా పట్టుకొను; చీల్చు, నశింపజేయు; కారు; పైకెగురు; వ్యాపించు.
ఒడిసి క్రి. కొంచెం పైకి ఎగిరి.
ఒడుచు క్రి. ఓడించు, గెలుచు; నశింపచేయు; తీసివేయు; బాధించు; దొంగిలించు; చంపు.
ఒడ్డు క్రి. పన్ను (వలను ఒడ్డడం); పందెం వేయు; పడవేయు; అమర్చు; (చెయ్యి) చాచు; అడ్డగించు; ప్రయోగించు; దాటు నా. పందెం, పందెంగా పెట్టినది; తీరం, గట్టు; వ్యూహం; అడ్డు; పూనిక.
ఒడ్డుకొను క్రి. తప్పుకొను; పణంగా పెట్టు; పూను; మొదలుపెట్టు.
ఒడ్లు నా. ఇతరులు. ప. ఒరులు.
ఒత్తిలి అ. గట్టిగా.
ఒదలు క్రి. వర్ధిల్లు.
ఒదవు క్రి. కలుగు, సంభవించు; బయటకు వచ్చు; లభించు, దొరుకు; ఉపయోగపడు; వచ్చు; పెరుగు; నెరవేరు; ఒప్పు.
ఒనగూడు క్రి. నెరవేరు, కలుగు, సమకూడు.
ఒనరజేయు క్రి. ఒప్పునట్లుగా చేయు; పొందికగా చేయు; కలుగజేయు.
ఒనరించు క్రి. చేయు; ఇచ్చు; నెరవేర్చు.
ఒనరు నా. అనుకూలం; ఇంపు; పొందిక; కలుగు; ఒప్పు; ఇంపగు; పొసగు, సరిపడు.
ఒనరుచు క్రి. ఒనరించు, చేయు; రచించు; నిర్మించు; కూర్చు; నెరవేర్చు. రూ. ఒనర్చు.
ఒప్పందం నా. ఒడంబడిక; ఒక విషయంపై ఏకాభిప్రాయానికి రావడం.
ఒమ్మిక నా. అందం; పొందిక; స్నేహం.
ఒయ్యన క్రి.వి. వెంటనే; మెల్లగా; తిన్నగా; క్రమంగా.
ఒరపు వి. దృఢమైన; యోగ్యమైన. నా. నేర్పు; సౌందర్యం; ఉపాయం; తాపం; ప్రతాపం; యోగ్యత; స్థైర్యం; ఒరిపిడి, రాపిడి.
ఒరయు క్రి. రాచు; పరీక్షించు; సంఘర్షించు; ఒరుసుకొనిపోవు.
ఒరలు క్రి. దుఃఖించు; (బాధతో) దొర్లు, పొర్లు.
ఒరవడి నా. ఒజ్జబంతి, మేలుబంతి; మార్గదర్శకం.
ఒరసికొను క్రి. రాసుకొను; గీసుకొను.
ఒరుడు నా. ఇతరుడు; ఒకడు. బ. ఒరులు.
ఒలపక్షం నా. పక్షపాతం. రూ. వలపక్షం.
ఒల్లకు క్రి. ఇష్టపడకు.

ఒల్లబాటు వి. (ఒల్లమి+పాటు) వ్యర్థమైన, పనికి మాలిన నా. అపేక్ష లేమి, ఒప్పుకోకపోవడం.
ఒల్లన క్రి వి తిన్నగా; వేగంగా; అధికంగా.
ఒల్లమి నా. అనిష్టం, ఇష్టం లేకపోవడం; నిరాకరణ, అసహ్యం. రూ. వలవమి.
ఒల్లు క్రి. ఒప్పుకొను, అంగీకరించు, ఇష్టపడు.
ఒవ్వని క్రి. గిట్టని, పొసగని.
ఒవ్వమి నా. విరోధం, గిట్టకపోవడం, శత్రుత్వం.
ఒవ్వు క్రి. అనుకూలించు, గిట్టు, పొసగు; చెడు, పాడవు.
ఒసగు క్రి. ఇచ్చు, అప్పగించు.
ఒళ్ళుదాచుకొను క్రి. పనిచేయకుండా తప్పించుకొను.
ఒళ్ళుమరచిపోవు క్రి. పరవశత్వం చెందు.
ఓగిరం నా. (ప్ర.) ఆహారం.
ఓఘం నా. గుంపు, సమూహం; ప్రవాహం; పరంపర; ఉపదేశం.
ఓజ నా. ఉపాధ్యాయుడు, గురువు; ఉత్సాహం; శోభ, కాంతి; మహిమ, గొప్పదనం; పద్ధతి; క్రమం; నేర్పు; భయం; ఆజ్ఞ; స్వభావం; విరివి, విస్తృతి; ధర్మం; నీతి.
ఓజస్సు నా. తేజస్సు; బలం; కాంతి; ఉత్సాహం.
ఓటమి నా. సంకోచం; భయం; వినయం; అపజయం, ఓడిపోవడం. రూ. ఓట.
ఓటు నా. భంగం; ఓడడం; లేమి; ఎన్నికలలో అభిప్రాయం ప్రకటించడం.
ఓడిక నా. ప్రవాహం, చిన్నకాలువ; తూము.
ఓదనం నా. అన్నం; మేఘం.
ఓపు క్రి. సహించు, ఓర్చు; ఇష్టపడు, ఒప్పుకొను.
ఓము క్రి. కాపాడు, రక్షించు; దాచు; బాగుచేయు; (పురుడు) పోయు, పోసికొను; అనుగ్రహించు; వహించు.
ఓరిమి నా. ఓర్పు, క్షమ, సహనం. రూ. ఓర్మి.
ఓర్వలేనితనం నా. ఈర్ష్య, అసూయ.
ఓలం నా. మరుగు ప్రదేశం.
ఓలగం నా. కొలువు, సభామందిరం.
ఓలలాడు క్రి. జలక్రీడలాడు; విలాసంగా జీవించు, ఆనందంలో మునిగిపోవు.
ఓలి నా. ఉంకువ, కన్యాశుల్కం. అ. వరుస, క్రమం, పంక్తి; సంపూర్ణం.
ఓషధి నా. మందు చెట్టు, వనమూలిక.
ఓషధీశుడు నా. చంద్రుడు.
ఓష్ఠం నా. పెదవి, అధరం.
ఓసరిలు క్రి. ఒదిగి ఉండు, తగ్గు; విరమించు; తొలగు.
ఔగాములు నా. అవడము కాకపోవడము; మేలుగీళ్ళు. రూ. అవుగాములు.
ఔచిత్యం నా. ఉచితత్వం, తగినది; సత్యం. రూ. ఔచితి.
ఔదు నా. పెదవి; పల్లు, దంతం. రూ. అవుదు.
ఔత్తరాహులు నా. ఉత్తరాదివారు.
ఔత్సుక్యం నా. ఉత్సుకత్వం, ఉత్కంఠ.
ఔదల నా. (ఔ+తల) నడితల; తల. రూ. అవుదల.
ఔదలదాల్చు క్రి. తలదాల్చు, గౌరవించు.
ఔదార్యం నా. ఉదారత, దాతృత్వం.
ఔదాసీన్యం నా. ఉదాసీనత, పట్టించుకోని లక్షణం; వైరాగ్యం; తటస్థంగా ఉండడం.
ఔద్ధత్యం నా. పొగరుబోతుతనం, గర్వం.
ఔన్నత్యం నా. గొప్పతనం, ఉన్నతి.
ఔపచారికం నా. అప్రధానం, అముఖ్యం.
ఔపమ్యం నా. పోలిక, సామ్యం.
ఔరసి నా. ధర్మపత్నికి పుట్టిన కూతురు.
ఔరసుడు నా. ధర్మపత్నికి పుట్టిన కుమారుడు; రాజ్యానికి వారసుడు. ప. ఔరసపుత్రుడు.
ఔషధం నా. మందు; ఓషధి.
ఔష్ణ్యం నా. ఉష్ణత.

కంకణం నా. చేతికి కట్టుకొనే తోరం; చేతి కడియం, మురుగు; నీటి బొట్టు.
కంకాళం నా. ఎముకల గూడు, అస్థిపంజరం.
కంగాళీ నా. గందరగోళం; కలగాపులగం; రోత; సంకరం.
కంచిగరుడసేవ నా. ఎంత చేసినా తృప్తిలేని లేదా ఫలితంలేని సేవ; నిష్ఫల ప్రయాస, ఫలితంలేని కష్టం.
కంచుకం నా. రవిక; కుబుసం; కవచం.
కంచుకి నా. అంతఃపురం కావలివాడు; విటుడు.
కంజం నా. పద్మం, తామర; అమృతం.
కంజాక్షుడు నా. (కంజ+అక్షుడు) పద్మాల వంటి కన్నులు గలవాడు, విష్ణువు.
కంజాతం నా. పద్మం.
కంటకం నా. ముల్లు; చేప మొ॥ వాటి ఎముక; కాకి; రోమాంచం.
కంటకనిపెట్టు క్రి. జాగ్రత్తగా గమనించు. (కొందరిని ఓ కంట కనిపెడుతూ ఉండాలి.)
కంటకుడు నా. ముల్లులా బాధించేవాడు, శత్రువు.
కంఠం నా. గొంతు, కుత్తిక; కంఠస్వరం, ఎలుగు; సమీపం.
కంఠసీమ నా. మెడభాగం.
కంఠస్థ వి. కంఠగతమైన; నోటికి వచ్చిన; ఒప్పగించడానికి సిద్ధంగా ఉన్న.
కంఠీరవం నా. సింహం; మదపుటేనుగు; పావురం.
కంఠేకాలుడు నా. శివుడు.
కంఠోక్తిగా క్రి.వి. బిగ్గరగా, గట్టిగా.
కండూతి నా. దురద.
కండకావరం నా. కొవ్వు; గర్వం; పొగరుమోతుతనం.
కంత నా. చిల్లు, రంధ్రం; సందు, తోవ.
కంతుడు నా. మన్మథుడు.
కందకం నా. అగడ్త.
కందరం నా. గుహ; కనుమ; అంకుశం; అల్లం; మొలక.
కందర్పహరుడు నా. మన్మధుని సంహరించిన వాడు, శివుడు.
కందర్పుడు నా. మన్మధుడు.
కందళం నా. ఎద్దు వీపు మీద వేసే గంత/బొంత; కొత్త మొలక; అవ్యక్త మధుర ధ్వని; సూర్య చంద్రుల గ్రహణం; అపవాదం, నింద; కపాలం; అరటి చెట్టు.
కందళించు క్రి. మొలకెత్తు; వికసించు.
కందుకం నా. బంతి; తలగడ; పూలచెండు.
కందుడు నా. కుమారస్వామి.
కందువ నా. గుర్తు, జాడ; ప్రదేశం, ఏకాంత స్థలం; రహస్యం; తెగ, సంఘం, ప్రతిజ్ఞ.
కందువారు క్రి. ఎరుపెక్కు; వివర్ణమగు; మచ్చపడు.
కందోయి నా. కనుదోయి, కనుల జంట.
కంధర నా. మెడ, కంఠం.
కంధరం నా. మేఘం.
కంపం నా. కదలిక; వణుకు.
కంపించు క్రి. చలించు; కదిలించు, వణికించు.
కంపిల్లు క్రి. కదలు; వణుకు.
కంబళి నా. చలికాలంలో కప్పుకొనే దళసరి దుప్పటి, గొంగళి; ఎద్దు; ఒక జాతి ఆడ లేడి. రూ. కంబలి.
కంబుకంఠి నా. శంఖం వంటి కంఠం కలది.
కంబువు నా. శంఖం. రూ. కంబు.
కంసారి నా. కంసుని సంహరించినవాడు, కృష్ణుడు.

కకావికలు నా. చెల్లాచెదరు; గందరగోళం.
కచం నా జుట్టు, వెంట్రుక; కట్టు, బంధం; మబ్బు.
కచేరి నా. కొలువుకూటం, కార్యాలయం; చావడి; న్యాయస్థానం. రూ. కచ్చేరి.
కచ్చితంగా క్రి.వి. హెచ్చుతగ్గులు లేకుండా సరిగ్గా ఉండేటట్లుగా.
కటకం నా. దర్పణం, పారదర్శకమైన అద్దం; ముష్టి, పిడికిలి; కడియం, వలయం, కంకణం; లోయ; సముద్రపు ఉప్పు; రాజధాని; దండు విడిసే చోటు; సైన్యం.
కటాక్షం నా. కడగంటి చూపు, దయతో చూసే చూపు.
కటారి నా. ఒక రకమైన ఆయుధం, బాకు; రూ. కటారం, కటారు.
కటి నా. నడుము, మొల; పిరుదు; ఏనుగు.
కటిశృంఖల నా. మొలతాడు, ఒడ్డాణం.
కటిసూత్రం నా. - పై -
కటువు నా. కఠినం; భయంకరమైనది; ఇంపుకానిది.
కట్ట నా. ఒకటిగా చేర్చి కట్టిన సముదాయం, గుంపు; చెరువుగట్టు; ఏటిగట్టు; ఆనకట్ట.
కట్టకడ నా. (కడ+కడ) మిక్కిలి కడ, చిట్టచివర.
కట్టడ నా. ధర్మం; నియమం; ఆజ్ఞ; స్వభావం.
కట్టడచేయు క్రి. ఏర్పాటుచేయు, ఆజ్ఞాపించు; నియమించు; ఇచ్చు; అనుగ్రహించు.
కట్టడి నా. అదుపు, నియంత్రణ; కట్టుబాటు.
కట్టడిచేయు క్రి. అదుపులో పెట్టు, కట్టుబాటు చేయు, నియంత్రించు.
కట్టబెట్టు క్రి. తీసుకొనేవాడి ప్రమేయం లేకుండానే బాధ్యతను అప్పగించు; అంటగట్టు. (అతనికి ఆమెను కట్టబెట్టారు).
కట్టలుక నా. (కడు+అలుక) మిక్కిలి కోపం.
కట్టు క్రి. బంధించు(చేతులు కట్టు); (బట్టలు) కట్టుకొను; నిరోధించు (వాంతులు కట్టాయి); ఆరోపించు, మోపు; కలిగించు (మామిడి చెట్టు పిందె కట్టింది); కూడబెట్టు; కూర్చు (దండను కట్టు); నిర్మించు (ఇంటిని కట్టు); మూయు (కొట్టు కట్టేశారు); అడ్డగించు (దారి కట్టేశారు), చెల్లించు (పన్ను కట్టు); అగు, ఏర్పడు (జతకట్టు), పిండికట్టు, ఆటకట్టు, పని ఆగిపోవు (నామాటతో ఆయన నోరు కట్టుబడిపోయింది); పట్టుదల (నడుం కట్టుకొని పనిచేయడం).
నా. బంధనం, తాడు; కూర్పు (మీసకట్టు); ఉడికిన కందిపప్పు మొ।వాటి రసం. (పెసరకట్టు)
కట్టుదిట్టం నా. నిర్మాణపు గట్టితనం; పకడ్బందీ ఏర్పాటు.
కఠినచిత్తుడు నా. దయలేని హృదయం కలవాడు.
కఠినాత్ముడు నా. - పై -
కఠినుడు నా. దయలేనివాడు.
కఠోర వి. క్రూరమైన; కఠినమైన, గట్టిదైన; దుర్భరమైన.
కడక నా. పూనిక, ఉత్సాహం; ధైర్యం, స్థైర్యం; గర్వం; చేష్ట, వ్యాపారం; విధం, రీతి, పోలిక; సంతోషం; ఆధిక్యం. రూ. కడంక.
కడగండ్లు నా. బాధలు; కష్టాలు, ఇక్కట్లు.
కడగి క్రి. పూవుకొని. రూ. కడంగి.
కడగు క్రి. ప్రయత్నించు, పూనుకొను, సాహసించు; ప్రారంభించు.
కడగొట్టు వి. చివరి, కడపటి.
కడచు క్రి. గతించు; చచ్చు, నశించు; దాటు; పొద్దుపుచ్చు; అతిక్రమించు; మించు; తొలగిపోవు.
కడతేరు క్రి. చనిపోవు; పూర్తిచేయు.

కడపు క్రి. చంపు; తొలగించు; వెళ్ళగొట్టు; పారదోలు.
కడలి నా. సముద్రం. ప. అబ్ధి, పయోధి.
కడలు వి. తరంగం, కెరటం, అల. బ. కడళ్ళు.
కడలుకొను క్రి. అతిశయించు; వ్యాపించు; కలుగు; ఉప్పొంగు, పొంగు; ప్రవహించు. రూ. కడల్కొను.
కడవ నా. కుండ, పెద్దకుండ.
కడవంబెట్టు క్రి. దాటించు; తొలగించు.
కడవను క్రి. గతించగా; దాటగా. రూ. కడవన్.
కడవంబెట్టు క్రి. దాటించు; తొలగించు.
కడి నా. అన్నం ముద్ద, పేడముద్ద; సుగంధం; దుర్గంధం.
కడిగివేయు క్రి. శుభ్రం చేయు; తొలగించు; (గంగా స్నానం పాపాల్ని కడిగివేస్తుంది.) విమర్శించు, తిట్టు, నిందించు (నాలుగూ కడిగివేశాడు).
కడిది నా. శౌర్యం; ఆపద; కఠినం; జయింప శక్యం కానివాడు.
కడిమి నా. అతిశయం; ఆధిక్యం; బలం, శౌర్యం, పరాక్రమం; గొప్పదనం; ఒక జాతి వృక్షం; సంపద.
కడివోవు క్రి. వాడిపోవు; క్షీణించు; శుభ్రమవు.
కడుకొను క్రి. పూను, ప్రయత్నించు; అతిశయించు; ఉత్సహించు.
కడుగు క్రి. శుభ్రంచేయు. నా. బియ్యం కడిగిన నీరు.
కడుపారా క్రి.వి. కడుపు నిండా.
కణం నా. బిందువు; సూక్ష్మ పదార్థం.
కత నా. (ప్ర.) కథ.
కతం నా. కారణం; గుర్తు.
కతన అ. కారణం చేత.
కతిపయ వి. కొన్ని, కొంత.
కత్తిమీద సాము నా. కష్టంతో కూడిన పని, జాగ్రత్తగా చేయాల్సిన పని (కొన్ని ఉద్యోగాలు చేయడం కత్తిమీద సాము వంటిది.)
కదంబ వి. కలిసిన, మిశ్రమమైన.
కదంబం నా. సముదాయం, గుంపు, గుత్తి; కడిమిచెట్టు. రూ. కదంబకం.
కదనం నా. యుద్ధం; వధ, హింస; పాపం; మర్దనం; విహ్వలత్వం. ప. రణం, సమరం.
కదనరంగం నా. యుద్ధభూమి.
కదను నా. అశ్వగతి విశేషం.
కదనుదొక్కు క్రి. కోపంతో చిందులువేయు. రూ. కదందొక్కు
కదళి నా. అరటి.
కదియు క్రి. కూడు, కలియు; సమీపించు; తగులు.
కదిసి క్రి. కూడి; సమీపించి.
కదురు క్రి. కలుగు, అతిశయించు, వ్యాపించు. నా. నూలు వడికే సాధనం.
కదుష్ణ వి. కొంచెం వేడిగల, వెచ్చని, గోరు వెచ్చని. ప. కవోష్ణ
కదుష్ణం నా. నులివెచ్చన, గోరువెచ్చన.
కద్రువ నా. నాగుల తల్లి, కశ్యపుని భార్య.
కనకం నా. బంగారం; మోదుగు, కడిమి, సంపెంగ మొ॥ వృక్ష విశేషాలు.
కనకధరాధరం నా. బంగారు పర్వతం, మేరు పర్వతం. ప. కనకాచలం.
కనరు నా. వెగటు; చేదు.
కనలు నా. కోపం; మంట.
కనిపెట్టు క్రి. కనిపట్టు, కొత్తగా కనుగొను, వెతికిపట్టు; జాగ్రత్తగా గమనించు. (వాణ్ణి కాస్త కనిపెడుతూ ఉండు)
కనిష్ఠ వి. చిన్నదైన (కనిష్ఠ భాగం). నా. చిటికెన వేలు (కనిష్ఠిక); ఒక నాయిక; తమ్ముడి భార్య; చెల్లెలు.
కనిష్ఠుడు నా. తమ్ముడు; అతి హీనుడు; బాగా తక్కువ వయసు కలవాడు.

కను క్రి. చూచు; ప్రసవించు; తెలియు; పొందు; ఆశ్రయించు, శరణుజొచ్చు. వి. అల్పం (కను చీకటి). నా కన్ను; చెరకు కణుపు కింది బుడిపె.
కనుకలి నా. చూపు.
కనుగవ నా. కన్నుల జంట, నేత్ర ద్వయం. రూ. కన్నుగవ, కన్గవ.
కనుగొను క్రి. చూచు, వీక్షించు; తెలిసికొను, వాకబుచేయు; అన్వేషించి తెలిసికొను; కనిపెట్టు.
కనుదామరలు నా. తామరల వంటి కన్నులు.
కనుపపులు నా. రెల్లుగడ్డి.
కనుబడి నా. ఉత్పత్తి; రాబడి; అంచనా.
కనువిందు నా. నేత్రోత్సవం, కన్నుల పండుగ.
కనువిప్పు కలుగు క్రి. తెలిసివచ్చు; గుణపారమగు.
కనుసన్న నా. కంటితో చేసే సంజ్ఞ.
కన్గవ నా. కన్నుల జంట. రూ. కనుగవ.
కన్నకడుపు నా. తల్లిప్రేమ; బిడ్డను కన్నతల్లి.
కన్ను నా. నేత్రం. ప. నయనం, చక్షువు.
కన్నెర్రచేయు క్రి. కోపించు, ఆగ్రహించు.
కన్య నా. దుర్గ; స్త్రీ. (వి.) కన్నియ, కన్నె.
కపటం నా. మోసం, కైతవం.
కపటి నా. మోసగాడు.
కపి నా. కోతి; పంది; ఏనుగు; సూర్యుడు; విష్ణువు.
కపిత్థం నా. వెలగచెట్టు; వెలగపండు.
కపోతం నా. పావురం, గువ్వ.
కపోలం నా. చెక్కిలి, గండం, చెంప, బుగ్గ.
కప్పం నా. పన్ను.
కప్పురం నా. (ప్ర.) కర్పూరం.
కబరి నా. కొప్పు; ఇంగువ చెట్టు.
కబరీభరం నా. దట్టమైన కొప్పు.
కబళం నా. గ్రాసం; అన్నం ముద్ద; ఒక చేప.
కబళించు క్రి. మింగు; ఆక్రమించు, అన్యాయంగా స్వాధీనపరచుకొను.
కమఠం నా. తాబేలు; వెదురు; భిక్షాపాత్ర.
కమనీయ వి. మనోహరమైన.
కమలం నా. తామర పువ్వు. ప. పద్మం.
కమలగర్భుడు నా. కమలం గర్భంగా గలవాడు, బ్రహ్మ. (కమలం నుంచి పుట్టినవాడు.) ప. కమలజుడు.
కమలదళాక్షి నా. కమలదళాల వంటి కన్నులు కలది, స్త్రీ.
కమలనయన నా. కమలాల వంటి కన్నులు కలది, స్త్రీ.
కమలాకరం నా. (కమల+ఆకరం) కమలాలకు నెలవైనది, తామర కొలను.
కమలాక్షుడు నా. కమలాల వంటి కన్నులు గలవాడు, విష్ణువు. ప. కమలనేత్రుడు.
కమలాప్తుడు నా. కమలాలకు అప్తుడు, సూర్యుడు. ప. కమలబాంధవుడు, కమలమిత్రుడు.
కమలాలయ నా. కమలం ఆలయంగా గలది, లక్ష్మి.
కమలాసనుడు నా., కమలం పీఠంగా కలవాడు, బ్రహ్మ.
కమలిని నా. తామర తీగ; తామర కొలను.
కమలు క్రి. కాలు, దగ్ధమగు, కందు, వివర్ణమగు. (కొందరు ఎండలో కమలిపోతారు). నా. వైవర్ణ్యం.
కమియు క్రి. తిను; తాగు; కొరుకు; కరచు; కమ్ము, ఆవరించు, వ్యాపించు; బాగాపండు; నలుగు;
కమిసి క్రి. తిని; తాగి; కొరికి; వ్యాపించి; పండి. రూ. కమిచి.
కమ్మచ్చు నా. (కమ్మి+అచ్చు) బంగారు, వెండి మొ వాటి తీగతీసే పనిముట్టు.

కమ్మటం నా. అగసాలెవాని కుంపటి, కంసాలి కుంపటి.
కమ్మటీడు నా. స్వర్ణకారుడు.
కమ్మతం నా. కమతం, వ్యవసాయం.
కమ్మతీడు నా. రైతు, కృషీవలుడు.
కమ్ర వి. మనోహరమైన, ఇంపైన.
కమ్రత నా. మనోహరత్వం, ఇంపు.
కయి నా. చెయ్యి, హస్తం. రూ. కై.
కయిత నా. (ప్ర.) కవిత.
కయిదువు నా. ఆయుధం. రూ. కైదువు.
కర వి. చేసేది, కలిగించేది. (దుఃఖకరం).
కరం నా. ఏనుగు తొండం; చెయ్యి; కిరణం; కప్పు, పన్ను; వడగళ్ళు; 24 అంగుళాల కొలత; హస్తా నక్షత్రం; హింస; ముద్ర; చిమ్మడం; అన్నం; ఇంద్రధనుస్సు. అ. మిక్కిలి, అత్యంతం (కరవాడి చూపు). రూ. కరము.
కరండిక నా. పూలసజ్జ; భరణి; చేప.
కరకంఠుడు నా. కంఠము నందు నలుపు కలవాడు, శివుడు.
కరకమలం నా. కమలం వంటి చెయ్యి.
కరకు వి. కఠినమైన. నా. కర్కశత్వం, మోటు, కాఠిన్యం; పరుషవచనం.
కరగ్రహణం నా. పాణిగ్రహణం, పెళ్ళి.
కరగ్రాహి నా. పన్ను వసూలు చేసే అధికారి; మగడు.
కరటం నా. కాకి; కప్పు; ఏనుగు చెక్కిలి.
కరటి నా. ఏనుగు; మోసగాడు; దుర్జనుడు; మూర్ఖుడు.
కరడు నా. తరంగం, అల; పక్షి విశేషం.
కరణం నా. గ్రామం లెక్కలురాసే ఉద్యోగి; పని; వాణిజ్యం; ఇంద్రియం (త్రికరణాలు); దేహం; సాధనం; పరమాత్మ; కారణం; గీతభేదం, నృత్యభేదం, తాళభేదం, క్రియాభేదం; సాక్షి పత్రం; పూత; క్షేత్రం.
కరణి నా. విధం, రీతి, చందం.
కరణీయ వి. చేయదగిన.
కరతలం నా. అరచేయి.
కరతలామలకం నా. (కరతల+ఆమలకం) అరచేతిలోని ఉసిరి; బాగా తెలిసిన విషయం.
కరతామరసం నా. పద్మంలాంటి చేయి.
కరతాళం నా. చప్పట్లు; చేత్తో వేసే తాళం.
కరదీపం నా. దివిటీ.
కరదీపిక నా. దివిటీ, మార్గదర్శనం చేసేది.
కరపత్రం నా. రంపం; జలక్రీడ; ప్రకటన పత్రం, ప్రచారంకోసం సంగ్రహంగా ముద్రించింది.
కరపు క్రి. బోధించు, నేర్పు.
కరవాలం నా. కత్తి, ఖడ్గం.
కరసాన నా. బాణాలు మొదలైనవాటిని పదును పెట్టడానికి ఉపయోగించే సాన.
కరాంబుజం నా. (కర+అంబుజం) పద్మం వంటి చేయి. ప. కరాంభోజం, కరాబ్జం.
కరాళ వి. భయంకరమైన; ఎత్తైన; విశాలమైన.
కరి వి. నల్లని. నా. నిదర్శనం, దృష్టాంతం; మేర, హద్దు; గురి, లక్ష్యం; నియమం; తొండం కలది, ఏనుగు; కోతి. బ. కరులు.
కరిణి నా. ఆడ ఏనుగు.
కరుడు నా. గట్టిపడిన ముద్ద.
కరుడుకట్టు క్రి. ఘనీభవించు, కఠినమగు, గట్టి ముద్ద అగు. రూ. కరడుగట్టు.
కరుణ నా. దయ, జాలి, కనికరం.
కరుణం నా. శోకం; నవరసాల్లో ఒకటి.
కరువలి నా. గాలి, వాయువు. ప. వాతం.
కరువు నా. క్షామం, ఎద్దడి.
కరేణువు నా. ఆడ ఏనుగు; గున్న ఏనుగు, ఏనుగు. ప. కరేణుక.

కర్కటం నా. ఎండ్రి, ఎండ్రకాయ; కొక్కెర, కొంగ, జ్యోతిషంలో నాలుగో రాశి; నూగుదోస; అభినయ హస్త విశేషం; తామర దుంప; ముల్లు. రూ. కర్కాటకం.
కర్కశ వి. కనికరం లేని; కరకైన; కఠినమైన, గట్టి; తెగువకల; నొప్పించే.
కర్కోటకం నా. ఒక పాము; మారేడు.
కర్జం నా. పని. (ప్ర.) కార్యం.
కర్ణం నా. చెవి.
కర్ణాకర్ణి నా. వినికి వరుస, ఒక చెవినుంచి మరొక చెవికి చేరేలా చెప్పడం.
కర్ణిక నా. చెవి కమ్మ, తామర దుద్దు; ఏనుగు తొండం చివర; మధ్య వేలు; ఒక బాణం.
కర్ణికారం నా. కొండగోగు (చెట్టు).
కర్తవ్య వి. చేయదగిన.
కర్తవ్యం నా. విధి, పని.
కర్మ నా. పని; యజ్ఞం; పాపం; పుణ్యం; విధ్యుక్త ధర్మం; మూడు విధాలైన కర్మలు (నిత్యం, నైమిత్తికం, కామ్యం).
కర్మఠుడు నా. పని అయ్యేదాకా పట్టువదలనివాడు.
కర్మవీరుడు నా. పని చేయడంలో గొప్పవాడు.
కర్మసాక్షి నా. జీవుల కర్మలకు సాక్షి అయినవాడు, సూర్యుడు.
కర్మాగారం నా. యంత్రాల ద్వారా వస్తువులను తయారుచేసే శాల, ఫ్యాక్టరీ.
కర్మిష్ఠి నా. నిష్ఠతో కర్మచేసేవాడు.
కర్రి వి. నల్లని. నా. అర్జునుడు, నలుపు.
కర్రు నా. మరక, డాగు; నాగటి దుంపకు అమర్చే ఇనుప ముక్క.
కర్రెక్కు క్రి. నల్లబారు, నల్లగా మరకపడు.
కర్షకుడు నా. వ్యవసాయం చేసేవాడు, కృషీవలుడు, రైతు; కుజుడు; అంగారకుడు.
కల వి. అవ్యక్త మధురమైన. నా. స్వప్నం.
కలక నా. కలత, వ్యాకులత; కాలుష్యం; కళంకం; ఒక రకం కంటి జబ్బు.
కలకంఠం నా. అవ్యక్త మధుర ధ్వని; కోకిల; పావురం; హంస.
కలకంఠకంఠి నా. స్త్రీ; భార్య; అవ్యక్తమధుర స్వరం ఉన్న స్త్రీ.
కలకలం నా. గుంపు నుంచి వచ్చే ధ్వని, కోలాహలం.
కలకాలం అ. ఎల్లప్పుడు, ఎల్లకాలం.
కలగలపు నా. (కలపు+కలపు) కలుపుగోలుతనం; అన్నిటిని కలిపివేయడం. రూ. కలగలుపు.
కలగు క్రి. చలించు, చెదురు; వ్యాకులమవు, కలతపడు; కలుషమవు; భయపడు; మోహవశుడవు.
కలగూరగంప నా. భిన్న వస్తువులు లేదా విషయాలను వర్గీకరించకుండా కలిపి ఉంచడం.
కలగొను క్రి. కలియు; వ్యాకులపడు; కమ్ము; వ్యాపించు.
కలతపడు క్రి. బాధపడు, సంక్షోభించు.
కలత నా. క్షోభ, బాధ, వ్యాకులత.
కలధౌతం నా. బంగారం; వెండి; ఇంపైన స్వరం.
కలధ్వని నా. అవ్యక్త మధుర ధ్వని; కోకిల; నెమలి; పావురం
కలప నా. చెక్క, ఇల్లు కట్టడానికి వాడే కర్ర; నాగలి.
కలమం నా. వరి పైరు, ఒకజాతి వరిధాన్యం; మొలక.
కలయజూచు క్రి. నలువైపులా పరికించిచూచు.
కలరూపు నా. నిజం, సత్యం.
కలవరం నా. అందోళన; క్షోభ, కలత; విచారం.
కలశం నా. పాత్ర; కుండ.

కలశాంబుధి నా. (కలశ+అంబుధి) పాల సముద్రం. ప. కలశాబ్ధి.
కలహం నా. కయ్యం, జగడం, వివాదం, దెబ్బలాట; యుద్ధం; కత్తి ఒర.
కలహాంతరిత నా. ఒక కావ్య నాయిక, కోపంతో ప్రియుణ్ని వదలిపెట్టి తర్వాత బాధపడే ప్రేయసి.
కలహాశనుడు నా. (కలహ+అశనుడు) కలహమే అశనంగా కలవాడు, నారదుడు.
కలహించు క్రి. దెబ్బలాడు; యుద్ధంచేయు.
కలాపం నా. పింఛం; నెమలిపురి; సమూహం; అమ్ములపొది; మొలనూలు; దేశి నృత్య భేదం (భామా కలాపం).
కలాపి వి. కలాపం కల. నా. నెమలి; జువ్వి; ఈశ్వరుడు; నెమలి పురివిప్పే కాలం.
కలిత వి . పొందబడిన; కూడుకొనిన.
కలిమి నా. కలగడం, ఉండడం; సంపద, భాగ్యం; పుట్టుక. రూ. కల్మి.
కలుగు క్రి. అగు; ఉండు, నిలుచు; చాలు, సమర్థమగు; పుట్టు; సంభవించు; గతించు; పొందు, కలుగు. నా. కన్నం, రంధ్రం; గుహ.
కలుష వి. మలినమైన; నిందితమైన; నల్లని.
కలుషం నా. దున్నపోతు; నలుపు; పాపం; మురికి.
కలుషించు క్రి. కోపించు; కలకబారు; విరోధించు; అసహ్యించుకొను.
కలుషిత వి. కలకబారిన; పాపంతో కూడిన; మలినమైన; విషపూరితమైన.
కల్ప వి. ఉచితమైన; దాదాపుగా సమానమైన (ద్వీపకల్పం, గురుకల్పుడు).
కల్పం నా. అన్యాయం; ప్రళయం; కల్పవృక్షం; మద్యవిశేషం; ఒక శాస్త్రభేదం, వేదాంగాల్లో ఒకటి.
కల్పన నా. సృజన, కల్పించడం; ఊహ; రచన; ఆరోపణ.
కల్పశాఖిక నా. కల్పవృక్షం.
కల్పాంతం నా. (కల్ప+అంతం) ప్రళయం, ప్రపంచమంతా నశించే కాలం.
కల్మషం నా. మురికి, మాలిన్యం; పాపం; స్వచ్ఛం కానిది.
కల్యాణమయ వి. శుభాలతో కూడిన.
కల్యుడు నా. పుణ్యాత్ముడు; ఇష్టుడు; ఆసక్తి ఉన్నవాడు.
కల్ల వి. అసత్యమైన. నా. అబద్ధం; నేరం, తప్పు; పరుష వచనం; హాని.
కల్లరి నా. అబద్ధాలాడేవాడు, తప్పుచేసేవాడు; రూ. కల్లరీడు
కల్లు నా. రాయి; మద్యం; బండి చక్రం.
కల్లుపడు క్రి. నివ్వెరపోవు, స్తంభించు.
కల్లోలం నా. అల్లరి, గొడవ, గందరగోళం, కలవరం, పెద్ద అల; సంతోషం.
కల్లోలిని నా. నది, ఏరు.
కల్లోలుడు నా. శత్రువు.
కల్హారం నా. సౌగంధికం.
కవ వి. రెండు అయిన. నా. జంట, జత, యుగళం (కన్నుగవ).
కవనం నా. కవిత్వం.
కవాటం నా. తలుపు.
కవిత్రయం నా. నన్నయ తిక్కన ఎఱ్రన అనే ముగ్గురు కవులు.
కవియు క్రి. వ్యాపించు, విజృంభించు; పైబడు; ఎదుర్కొను; చేరు, పొదువు; కప్పు.
కవివృషభుడు నా. కవిశ్రేష్ఠుడు.
కవిసి క్రి. వ్యాపించి; కప్పి.
కవీంద్రుడు నా. (కవి+ఇంద్రుడు) కవిశ్రేష్ఠుడు.
కవీశ్వరుడు నా. – పై –
కవోష్ణం నా. గోరువెచ్చన.

కవ్వడి నా. (కవ+వడి) రెండు చేతుల వడిగలవాడు, సవ్యసాచి, అర్జునుడు.
కష్టతమ వి. మరీ ఎక్కువ కష్టమైన.
కష్టతర వి. ఎక్కువ కష్టమైన.
కష్టసాధ్యం నా. కష్టంచేత సాధింపదగినది.
కష్టాతికష్టం నా. మిక్కిలి కష్టమైనది.
కష్టార్జితం నా. కష్టం చేసి సంపాదించుకొన్నది.
కసటు నా. అజ్ఞానం; విషాదం; మలిన పదార్థం; మచ్చ; వెగటు; తప్పు; పాపం; నిష్ఠురత్వం.
కసవు నా. గడ్డి; చెత్త.
కసి వి. అల్పం, కొద్ది, స్వల్పం. నా. కోపం; తీట, దురద.
కసు వి. లేతదైన; అల్పమైన.
కసుగాయ నా. పిందె, లేతకాయ.
కళ నా. భాగం, పాలు; మూర్ఛ; 30 కాష్ఠల కాలం (కాష్ఠ : 18 రెప్పపాటుల కాలం); చంద్రుడిలో పదహారో భాగం; ఏక మాత్రాత్మకమైన లఘువర్ణం; మూలధనం మీద వచ్చే వడ్డీ; నౌక; కపటం; శిల్పం.
కళంకం నా. గుర్తు; మాయనిమచ్చ, చెడ్డపేరు; మరక, మచ్చ; దోషం, తప్పు. రూ. కలంకం.
కళత్రం నా. భార్య; కోట.
కళవసం నా. చర్మం, తోలు.
కళావతి నా. తుంబురుని వీణ; కళలలో ప్రవీణురాలు.
కళేబరం నా. శరీరం, మేను; మృతదేహం.
కళోద్ధారకుడు నా. (కళా+ఉద్ధారకుడు) కళలను ఉద్ధరించేవాడు, కళలను పోషించేవాడు.
కళ్ళలో ఒత్తులు వేసుకు కూర్చొను క్రి. నిద్ర పోకుండా మెళకువతో ఎదురు చూచు.
కళ్లు కాయలుకాయు క్రి. (తదేకంగా ఎదురు చూడడం వల్ల) కళ్లు మొద్దుబారు.
కాంక్ష నా. కోరిక, వాంఛ.
కాంచనం నా. బంగారం; ధనం; కాంతి; పద్మకేసరం; సంపెంగ.
కాంచు క్రి. చూచు.
కాండం నా. చెట్టు మొదలు; గుర్రం; బాణం; కర్ర; పువ్వుకాడ; ఈనె; గుంపు; నీళ్ళు; సమయం; రామాయణ భాగం.
కాంతారం నా. అడవి; కష్టమైన దారి; కన్నం.
కాంతుడు నా. మగడు; ప్రియుడు; రాజు.
కాంభోజి నా. సంగీతంలో ఒక రాగం; వస్త్ర విశేషం.
కాక నా. వేడి; జ్వరం; తాపం.
కాకతాళీయం అ. (అనుకోకుండా) రెండు పనులు ఏ సంబంధం లేకుండా ఒకేసారి జరగడం. (కాకి వాలగా తాటిపండు పడిన విధంగా)
కాకోదరం నా. పాము.
కాకోలం నా. పాము; ఒక నరకం; ఒక విషం; కాకి; అడవి పంది.
కాచు క్రి. ఎదురుచూచు; క్షమించు; ఆపు; రక్షించు; రహస్యంగా ఉంచు; పథ్యం చేయు; పుట్టు; (ఎండ) కాయు, ప్రసరించు; (కాయ) కాయు; సహించు.
కాచుకొను క్రి. రక్షించుకొను; ప్రతీక్షించు; ఎదురుచూచు.
కాటకం నా. కరువు.
కాడు నా. శ్మశానం; అడవి; నాశం, కీడు.
కాణాచి నా. చిరకాల వాసస్థానం, ఆటపట్టు. రూ. కాణయాచి.
కాదంబరి నా. సరస్వతి; కల్లు; గోరువంక.
కాదంబిని నా. మబ్బుల వరుస, మేఘమాల.
కాననం నా. అడవి; ఇల్లు. రూ. కాన.
కానిచ్చు క్రి. చేయు (ఆపని కానివ్వండి.)

కాపట్యం నా. కపటత్వం, మోసం.
కాపరి నా. కావలి కాసే మనిషి; రక్షకుడు.
కాపురుషుడు నా. చెడ్డవాడు.
కామితం నా. కోరిక.
కామితార్థదుడు నా.(కామిత+అర్థదుడు) కోరినవి ఇచ్చేవాడు, భగవంతుడు.
కాయం నా. శరీరం; చెట్టుబోదె; సమూహం; మూలధనం; స్వభావం; గృహం; లక్ష్యం; తీగలేని వీణ; బాలెంతలకిచ్చే మందు; ప్రాజాపత్యం అనే వివాహభేదం.
కాయకం నా. జీవన వ్యాపారం; వృత్తి; శరీర శ్రమ.
కాయకష్టం నా. దేహ శ్రమ, శరీర కష్టం.
కాయజుడు నా. మన్మథుడు.
కారణభూతం నా. తగిన హేతువు, నిజమైన హేతువు.
కారాగారం నా. చెరసాల, జైలు, కారాగృహం.
కారు క్రి. స్రవించు; రాలు. వి. నల్లని (కార్మొగులు); దట్టమైన (కారడవి). మిక్కిలి (కారుచౌక); వ్యర్థమైన, పరుషమైన (కారు కూతలు). నా. సమయం; వర్షాకాలం; ఎండాకాలం చల్లే వరిధాన్యం (కారు వడ్లు); కారాకు, పండినది, ముదిమి; వయసు; జ్యేష్ఠం మొదలుకొని నాలుగు మాసాల కాలం (ముక్కారు); ఒగరు, ఉప్పు(నూతి నీళ్ల కారెక్కాయి); కాడు, అడవి (కార్చిచ్చు); కద్రు, అజ్ఞానం, అబద్ధం.
కారించు వి. బాధించు.
కారియ నా. బాధ.
కార్చిచ్చు నా. దావానలం, అడవిలో పుట్టే అగ్ని.
కార్మికులు నా. పనివారు; కర్మాగారంలో పనిచేసే వాళ్లు; రైతు కూలీలు; శరీర శ్రమ చేసేవారు.
కార్ముకం నా. విల్లు, ధనుస్సు; వెదురు; ఎర్రగన్నేరు.
కార్మొగులు నా. (కారు+మొగులు) దట్టమైన మేఘం.
కార్య వి. చేయదగిన.
కార్యం నా. కర్మ; పని; ప్రయోజనం; అవశ్యకం; వ్యాజ్యం; హేతువు; కథా పర్యవసానం; శోభనం. (వి.) కర్తవ్యం.
కార్యకలాపాలు నా. పనులు.
కార్యవాది నా. ఆచరణకు ప్రాధాన్యం ఇచ్చేవాడు.
కార్యాంతరం నా. మరోపని.
కార్యాచరణం నా. పని చేయడం.
కార్యార్థి నా. ప్రయోజనాన్ని కోరేవాడు.
కార్యాలయం నా. అధికారికమైన పనులు జరిగే చోటు, ఆఫీసు.
కార్శ్యం నా. కృశించడం, తగ్గుదల.
కాలం నా. సమయం; నలుపు; తావు; కోయిల; తాటిచెట్టు.
కాలంచెల్లు క్రి. మరణించు; గడువు తీరిపోవు.
కాలంచేయు క్రి. మరణించు.
కాలకంఠుడు నా. నల్లని కంఠం కలవాడు, శివుడు. ప. నీలకంఠుడు, నీలకంధరుడు.
కాలకృత్యాలు నా. సమయం ప్రకారం రోజూ చేసే పనులు, ఉదయమే చేసే శౌచక్రియలు.
కాలక్షేపం నా. కాలం గడపడం, కాలం వెళ్ళబుచ్చడం, కాలయాపన.
కాలదోషంపట్టు క్రి. గడువు తీరిపోవు.
కాలధర్మం నా. మరణం; కాల స్వభావం.
కాలధర్మంచేయు క్రి. మరణించు.
కాలప్రవాహం నా. కాలమనే ప్రవాహం; కాల గమనం, కాలగతి.
కాలయాపన నా. ఆలస్యం; కాలం గడపడం, పొద్దుపుచ్చడం.
కాలహరణం నా. ఆలస్యం, జాగు.
కాలికి బుద్ధిచెప్పు క్రి. పారిపోవు.
కాలిడు క్రి. ప్రవేశించు, కాలుపెట్టు, కాపురంచేయు.

కాలుడు నా. శివుడు; యముడు, శని
కాలుష్యం నా. మాలిన్యం (జల కాలుష్యం); కలక (హృదయ కాలుష్యం).
కావరం నా. గర్వం, మదం.
కావలుడు నా. గర్వితుడు; పాపాత్ముడు.
కావించు క్రి. చేయు.
కావ్యం నా. కవిత్వం. (వి.) కబ్బం.
కావ్యుడు నా. కవి; శుక్రుడు.
కాష్ఠం నా. కొయ్య, కఱ్ఱ, కట్టె; చితి.
కాసారం నా. సరస్సు, కొలను, చెరువు.
కాహళి నా. బాకా; శివుడు; యువతి.
కాళీనందనుడు నా. వినాయకుడు.
కింకరుడు నా. సేవకుడు; అధీనుడు.
కింకిణి నా. గజ్జె, చిరుగంట.
కించిత్తు అ. కొంచెం.
కింజల్కం నా. పుప్పొడి; ఆకాశం.
కింవదంతి నా. లోక ప్రవాదం, జనశ్రుతి, లోకులు చెప్పుకొనే మాట.
కికురించు క్రి. మోసగించు, వంచించు; కికురు వెట్టు; జయించు; ఓడించు; పోగొట్టు; వారించు.
కికురింత నా. మోసం, వంచన. రూ. కికురింపు.
కిటి నా. పంది, వరాహం; కీర్తి.
కితవుడు నా. జూదరి; మోసగాడు.
కినియు క్రి. కోపించు; ద్వేషించు; సమీపించు.
కినుక నా. కోపం. రూ. కిన్క ప. అలక, క్రోధం.
కిన్నెర నా. ఒక రకం వీణ.
కిరాటుడు నా. వైశ్యుడు.
కిరాతుడు నా. బోయవాడు.
కిరి నా. మేఘం; వింటి కొప్పు; పంది.
కిరీటి నా. అర్జునుడు.
కిల్బిషం నా. పాపం; రోగం; తప్పు.
కిశోరం నా. పిల్ల; యువకుడు; యువతి.
కిసలయం నా. చిగురు, లేత చిగురుటాకు.
కీటకం నా. పురుగు. రూ. కీటం.
కీరం నా. చిలుక.
కీలకం నా. మర్మం; స్తంభం; చాలా ముఖ్యమైనది.
కీలించు క్రి. తగిలించు; పట్టుకొను; దగ్గరగాచేర్చు; ఉంచు, పెట్టు; ప్రయోగించు. రూ. కీలుచు.
కీలెరిగి వాతపెట్టు క్రి. తగిన సమయం చూసి బుద్ధి చెప్పు.
కుంగిపోవు క్రి. నిరుత్సాహపడు; తగ్గిపోవు.
కుంగు క్రి. వంగు; తగ్గు; దిగబడు. రూ. క్రుంగు.
కుంజరం నా. ఏనుగు.
కుంటుపడు క్రి. వెనకబడు; ఆగిపోవు.
కుంఠిత వి. మొక్కవోయిన, పదును చెడిన.
కుంఠితం నా. మూర్ఖం.
కుండ మార్పిడి నా. ఒక కుటుంబంలోని సోదరీ సోదరులు మరో కుటుంబంలోని సోదర సోదరీమణులను పెళ్ళిచేసుకోడం.
కుంతలం నా. జుట్టు, వెంట్రుక; నాగలి.
కుందనం నా. మేలిమి బంగారం.
కుందు క్రి. బాధపడు; తపించు, దుఃఖించు; క్రుంగు; తగ్గు; నరుకు, ఖండించు. వి. తక్కువైన, పొట్టిదైన. నా. తక్కువ, దుఃఖం, శోకం; తక్కువ స్థితి.
కుంభసంభవుడు నా. అగస్త్యుడు; ద్రోణుడు.
కుంభి నా. ఏనుగు; మొసలి.
కుంభించు క్రి. ఊపిరి బిగపట్టు.
కుంభిని నా. భూమి; ఆడ ఏనుగు.
కుక్కుటం నా. కోడి; అగ్నికణం.
కుక్షి నా. కడుపు, పొట్ట.
కుజం నా. చెట్టు.
కుజనుడు నా. దుర్మార్గుడు, చెడ్డవాడు.

కుజవల్లికలు నా. చెట్లకు అల్లుకున్నతీగలు.
కుటిల వి. వంకరైన; కపటం కల. నా. నది.
కుటిల నీలాలక నా. వంకరైన నల్లని కురులు కలది, స్త్రీ.
కుటీరం నా. పర్ణశాల, గుడిసె. రూ. కుటిరం.
కుట్టిమం నా. రాతికట్టడం.
కుట్టుసురు నా. కొన ఊపిరి.
కుట్మలం నా. సగం విరిసిన మొగ్గ; బాణం ములికి.
కుట్మలిత వి. మొగ్గ తొడిగిన.
కుట్ర నా. మోసం; కుత్సితపు ఆలోచన; వంచన; ద్రోహం; మాయ.
కుఠారం నా. గొడ్డలి.
కుడితి నా. బియ్యం కడిగిన నీళ్లు.
కుడుచు క్రి. తిను; తాగు; అనుభవించు.
కుడువన్ క్రి. తినడానికి, తినడంకోసం.
కుడ్యం నా. గోడ.
కుతంత్రం నా. చెడు ఆలోచన, కుట్ర.
కుతపం నా. నువ్వులు; ఎద్దు; గడప; పగటి 15 భాగాలలో 8వ భాగం (మధ్యాహ్నం తర్వాత).
కుతుకం నా. కుతూహలం.
కుతూహలం నా. ఆశ్చర్యం, ప్రశస్తం, శ్రేష్ఠం; సంతోషం; అభిలాష, ఆసక్తి; తెలియని విషయం తెలుసుకోవాలనే జిజ్ఞాస.
కుత్సిత వి. నింద్యమైన.
కుత్సితం నా. నింద.
కుత్సితుడు నా. మోసగాడు, దుర్మార్గుడు.
కుదప నా. నారు మొక్క అంటుకట్టిన మొక్క
కుదించు క్రి. తగ్గించు; అడ్డగించు, ఆపు; అదుము, నొక్కు; నియమించు, లొంగజేయు.
కుదుటపడు క్రి. స్థిమితపడు; తేరుకొను.
కుదురు క్రి. అనుకూలమగు; స్థిరమగు; స్వస్థమగు. వి. స్థిరమైన. నా. పాదు; మొదలు, మూలం; వంశం; ప్రాపు, ఆధారం, ఉనికిపట్టు; అగసాలె వాని కుంపటి; నెమ్మది; పొందిక; వరుస; కుండకింద పెట్టే పీఠం (చుట్టకుదురు).
కుప్పకూలు క్రి. కుప్పగా కూలు, పోగుగా పడు; పతనమగు; ఓటమి చెందు.
కుప్పించు క్రి. ఊపిరి బిగబట్టు.
కుప్పిగంతులు నా. చిన్న పిల్లల ఆట; చిన్న దుముకు; ఆనందంతో వేసే చిందులు.
కుమారాయిత వి. కుమారస్వామితో సమానమైన.
కుముదం నా. తెల్లకలువ; ఎర్రతామర; శివుడి శంఖం; కర్పూరం; నైరుతి దిక్కున ఉండే ఏనుగు.
కుముదిని నా. తెల్ల కలువల గుంపు; కలువల కొలను.
కుముద్వతి నా. - పై - ; శ్రీరాముని కోడలు (కుశుని భార్య).
కుయ్యి నా. మొర;అరుపు. రూ. కుయి,కూయి.
కుయుక్తి నా. చెడు పన్నాగం.
కురంగం నా. లేడి, జింక; కోతి; వెండి.
కురంగ నాభం నా. కస్తూరి. రూ. కురంగనాభి.
కురంగాక్షి నా. (కురంగ+అక్షి) లేడి కన్నుల వంటి కన్నులు కలది, స్త్రీ.
కురంగి నా. ఆడ లేడి.
కురుచ వి. హ్రస్వం, పొట్టి.
కురులు నా. వెంట్రుకలు, జుట్టు, ముంగురులు.
కురువు నా. ఒడి, తొడ; గట్టు; అన్నం.
కులం నా. సమూహం.
కులకాంత నా. భార్య; గృహిణి.
కులగిరులు నా. ప్రధాన పర్వతాలు. (ఇవి ఏడు: మహేంద్రం, మలయం, సహ్యం, శుక్తిమంతం, గంధమాదనం, వింధ్యం, పారియాత్రం.)

కులట నా. జారిణి, వేశ్య.
కులపర్వతాలు నా. కులగిరులు.
కులాంగన నా. కుల స్త్రీ
కులాయం నా. పక్షి గూడు; ఇల్లు; చోటు.
కులిశం నా. వజ్రాయుధం; పిడుగు; ఒక రకం చేప; నల్లేరు.
కుల్య నా. కాలువ.
కువలయం నా. కలువ; భూమండలం.
కువలయాక్షి నా. (కువలయ+అక్షి) కలువల వంటి కన్నులు కలది, స్త్రీ. ప. కువలయనేత్ర.
కుశ నా. దర్భ; తాడు; అరణి; గుర్రపు కళ్ళెం; ఒక ద్వీపం.
కుశలత్వం నా. నైపుణ్యం, నేర్పు.
కుశలుడు నా. నేర్పరి, ప్రవీణుడు; క్షేమంగా ఉన్నవాడు బ. కుశలురు.
కుశాగ్రబుద్ధి నా. చాలా చురుకైన బుద్ధి కలవాడు.
కుసుమం నా. పుష్పం, పువ్వు.
కుసుమాకరం నా. (కుసుమ+ఆకరం) తోట; పూలగుత్తి; వసంత ఋతువు.
కుసుమాయుధుడు నా. పుష్పబాణుడు, మన్మథుడు.
కుహన వి కపటపు, మోసపు.
కుహరం నా. గుహ; రంధ్రం; తొర్ర; కంఠం; కంఠధ్వని; చెవి; సామీప్యం; ఒక రకం పాము.
కుళీరం నా. ఎండ్రకాయ, పీత; కర్కాటక రాశి.
కూకటి వి. ప్రధానమైన; లేతదైన. నా. జుట్టు, శిరోజం; నెమలి పురి.
కూకటివేరు నా. తల్లివేరు, చెట్టు మూలం.
కూజితం నా. కూత, అవ్యక్త ధ్వని.
కూటస్థుడు నా. పరమాత్మ.
కూపం నా. నుయ్యి; గుంట, చెలమ; రంధ్రం; తెరచాప కొయ్య.
కూపస్థమండూకం నా. నూతిలో కప్ప, ప్రపంచ జ్ఞానం లేనివాడు.
కూరిమి నా. ప్రేమ, స్నేహం, అనురాగం. రూ. కూర్మి. ప. చెలిమి.
కూరుకు క్రి. నిద్రించు. నా. నిద్ర.
కూరుకుపోవు క్రి. దిగబడిపోవు, మునిగిపోవు.
కూలంకష వి. పూర్ణమైన, ఒడ్డును ఒరిసే. నా. ఒడ్డును ఒరసి ప్రవహించేది, నది, ఏరు.
కూలంకషం నా. సముద్రం; సమగ్రం. క్రి.వి. పూర్వాపరాలను సంపూర్ణంగా సమీక్షించడం. (వేటూరివారు శాసనాలపై కూలంకషమైన పరిశోధన చేశారు.)
కూసం నా. పాము కుబుసం. రూ. కుప్పసం.
కూళ నా. అల్పుడు; అవివేకి; మూర్ఖుడు.
కృచ్ఛ్రం నా. కష్టం, దుఃఖం, బాధ, పీడ; పాపం.
కృత వి. చేయబడిన, పొందబడిన; సంపాదింపబడిన; నియమితమైన; అలవాటైన; చాలిన.
కృతం నా. పని, చేష్ట; చేసిన మేలు.
కృతక వి. కృత్రిమమైన, కల్పింపబడిన, కపటమైన.
కృతకృత్యుడు నా. కోరిక నెరవేరినవాడు, కృతార్థుడు; విహితమైన పని చేసినవాడు.
కృతఘ్నత నా. చేసిన మేలు మరచిపోవడం.
కృతజ్ఞత నా. చేసిన మేలు మరవకపోవడం.
కృతనిశ్చయం నా. నిశ్చయం చేసుకోడం; గట్టి పట్టుదల.
కృతమతి నా. నిశ్చయమైన మనస్సు ఉన్నవాడు; విద్వాంసుడు.
కృతహస్తుడు నా. ఆరితేరినవాడు, నేర్పరి.
కృతి నా. ధన్యుడు; నేర్పరి; పండితుడు; చేయడం; క్రియ, పని; ప్రబంధం, గ్రంథం, కావ్యం; ప్రయత్నం; హింస; ఒక ఛందస్సు.

సుందరయ్య గ్రంథాలయ 484849

కృత్రిమ వి. కల్పితమైన, అసహజమైన.
కృత్రిమం నా. ఒక రకం ఉప్పు; రసాంజనం; అసహజమైనది, కల్పితమైనది.
కృప నా. దయ, జాలి.
కృపణుడు నా. లోభి, పిసినిగొట్టు; పేదవాడు, చెడ్డవాడు; అవివేకి; మందుడు; దీనుడు.
కృపసేయు క్రి. (కృప+చేయు) కనికరించు, అనుగ్రహించు, జాలి వహించు.
కృపాణం నా. కత్తి, ఖడ్గం. రూ. కృపాణకం.
కృశానుడు నా. అగ్నిదేవుడు.
కృశించు క్రి. చిక్కు; సన్నబడు; క్షీణించు.
కృశోదరి నా. (కృశ+ఉదరి) సన్నని నడుము కలది, స్త్రీ
కృషాణుడు నా. కర్షకుడు, సేద్యగాడు.
కృషి నా. ప్రయత్నం, వ్యవసాయం, సేద్యం.
కృషీవలుడు నా. వ్యవసాయం చేసేవాడు, కర్షకుడు, రైతు
కృష్ణ వి. నల్లని. నా. ద్రౌపది.
కృష్ణం నా. అగ్ని; నల్లతాచు; నలుపు; కాకి; కోయిల; నల్లజింక; ఇనుము; సీసం.
కృష్ణద్వైపాయనుడు నా. వ్యాసుడు.
కృష్ణపక్షం నా. చంద్రుడు క్షీణదశను పొందే రోజులు, బహుళ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ఉండే పదిహేను రోజులు.
కృష్ణాజినం నా. నల్లజింక చర్మం.
కెంగేలు నా. (కెంపు+ కేలు) ఎర్రని చేయి.
కెంజాయ నా. (కెంపు+చాయ) ఎర్రని కాంతి.
కెందమ్మి నా. (కెంపు+తమ్మి) ఎర్రతామర.
కెందొవ నా. (కెంపు+తొవ) ఎర్రకలువ.
కెంపు వి. ఎర్రని. నా. ఎరుపు, పద్మరాగమణి.
కెడ నా. పార్శ్వం, పక్క దిక్కు అ. దగ్గర.
కెమ్మోవి నా. (కెంపు+మోవి) ఎర్రని పెదవి.
కెరటం నా. తరంగం, అల.
కెరలు క్రి. వ్యాపించు, ప్రసరించు, విజృంభించు, చెలరేగు, దొర్లు.
కెరళ్లు నా. ప్రవాహాలు.
కెలకు నా. పార్శ్వం; దిక్కు. రూ. కెలను. బ. కెలకులు.
కేతనం నా. టెక్కెం, ధ్వజం; ఇల్లు; గుర్తు.
కేదారం నా. ఇక్కడ నీళ్ళు మడులుగా కట్టి దున్నుతారు, పొలం, వరిపొలం, వరిమడి; హిమాలయాల దగ్గరి కొండ; ఆలవాలం; ఒక పుణ్యక్షేత్రం. రూ. కేదరం.
కేయూరం నా. భుజకీర్తి అనే ఆభరణం.
కేరింతలుకొట్టు క్రి. ఉత్సాహంతో కేకలువేయు.
కేలించు క్రి. గేలిచేయు.
కేలు నా. చెయ్యి; తొండం. ప. కరం, హస్తం, పాణి.
కేశం నా. జుట్టు, వెంట్రుకలు.
కేశపాశం నా. వెంట్రుకల సముదాయం.
కేశబంధం నా. కొప్పు.
కేసరం నా. జూలు; తంతువులు; ఇంగువ; పొన్నచెట్టు; కింజల్కం.
కేసరి నా. జూలు కలది, సింహం; గుర్రం; హనుమంతుడి తండ్రి; ఒక రకం వరిపైరు.
కేళి నా. క్రీడ, ఆట.
కై నా. చెయ్యి; తొండం.
కైంకర్యం నా. సేవ; భగవంతునికి చేసే సేవ; మోసంతో ధనాన్ని కాజేయడం.
కైకొను క్రి. గ్రహించు; అంగీకరించు.
కైటభారి నా. విష్ణువు.
కైత నా. కవిత్వం. (ప్ర.) కవిత.
కైతవం నా. మోసం, కపటం; జూదం.
కైదండ నా. నమస్కారం, దణ్ణం; చేయూత.
కైదువు నా. ఆయుధం. రూ. కయిదువు.
కైమోడ్పు నా. నమస్కారం.
కైరవం నా. తెల్ల కలువ.
కైరవుడు నా. జూదరి; పగవాడు.
కైవడి నా. విధం, ప్రకారం, పోలిక.
కైవల్యం నా. మోక్షం, ఐక్యం.

క్రైవారం నా. పాత్ర అంచు; స్తోత్రం, పొగడ్త.
క్రైసేత నా. అలంకరించడం.
క్రైసేయు క్రి. అలంకరించు; పూజించు.
కొంకర్లుపోవు క్రి. వంకరపోవు, మెలికలు తిరుగు.
కొంకికొను క్రి. జంకు, భయపడు.
కొంకు క్రి. - పై -.
కొంగుపసిడి నా. కొంగుకు కట్టిన బంగారం; సులువుగా దొరికే విలువైన వస్తువు.
కొంగుబంగారం నా. - పై -
కొండరాచూలి నా. పార్వతి.
కొండాడు క్రి. పొగడు; స్తుతించు; కొట్లాడు, కలహించు.
కొండేలు నా. చాడీలు. రూ. కొండెములు.
కొండ్ర నా. పొలం; ఎగువచాలు దిగువచాలుల మధ్య ప్రదేశం.
కొందలం నా. విచారం, కలత, వ్యథ; జంకు; అనుమానం.
కొందలపాటు నా. - పై -
కొక్కెర నా. కొంగ. రూ. కొక్కెరాయి.
కొణిదెడు వి. చేరెడు (కొణిదెండటుకులు).
కొణుగు నా. దీపపు చిట్టెం; శరీరంలో చలి వల్ల కలిగే వంకర. రూ. కొడుగురు.
కొదమ వి. బలమైన, పదుచుదైన, లేతదైన. నా. పశుపక్ష్యాదుల పిల్ల; గుర్రం.
కొదమ తేటులు నా. గండు తుమ్మెదలు.
కొదువ నా. తక్కువ, కొరత, లోపం; లేమి, దారిద్ర్యం; తక్కువపాటు, అవమానం; సంశయం, సందేహం; అపరాధం, తప్పు.
కొద్దో గొప్పో అ. తక్కువో ఎక్కువో, కాస్తోకూస్తో.
కొనకొను క్రి. యత్నించు; పూను; సమ్మతించు. రూ. గొనకొను.
కొనితెచ్చుకోడం క్రి. కొని తీసుకొనిరావడం; నష్టం కలిగించే పని నెత్తిమీద వేసుకోడం. (మూర్ఖులతో సహవాసం చేస్తే, ఆపదలు కొనితెచ్చుకొన్నట్లే)
కొనియాడు క్రి. పొగడు, స్తుతించు, ప్రశంసించు.
కొమరాలు నా. సుందరి; యువతి; స్త్రీ.
కొమరు నా. అందం; మనోజ్ఞత; రీతి; పదుచు.
కొమ్మ నా. స్త్రీ; వృక్షశాఖ, చెట్టుకొమ్మ.
కొమ్ములు తిరిగిన వి. ఆరితేరిన.
కొరకంచు నా. కాగడా, కొరవి. రూ. కొరకచ్చు.
కొరలు క్రి. ఉండు, ఒప్పు; అతిశయించు; కోపించు; ప్రకాశించు; మోహించు; పొందు; కోరు.
కొలను నా. చెరువు, కోనేరు. రూ. కొలకు. బ. కొలకులు.
కొలుచు క్రి. పూజించు, సేవించు; కొలతవేయు. రూ. కొల్చు.
కొలుపు నా. సేవ, జాతర. రూ. కొల్పు.
కొలువు నా. సేవ, ఉద్యోగం; రాజసభ. రూ. కొల్వు.
కొల్ల నా. పుష్కలం, సమృద్ధం.
కొల్లాయి నా. అంగవస్త్రం. రూ. కొల్లాయ పంచె.
కొస నా. చివర.
కోకొల్లలు అ. (కొల్లలు+కొల్లలు) లెక్కలేనన్ని, పుష్కలంగా.
కోటరం నా. కోదరికం, కోడంత్రికం; చెట్టుతొర్ర.
కోటి నా. సముదాయం (ప్రాణికోటి); వంద లక్షలు.
కోటికి పడగెత్తు క్రి. ధనవంతుడగు.
కోడె వి. పదుచు. నా. పిల్ల ఎద్దు; విటుడు.
కోడెదూడ నా. మగదూడ.
కోదండం నా. ధనుస్సు.
కోన నా. తోట; అడవి; లోయ; మూల.
కోనేరు నా. చెరువు, కొలను.
కోపం నా. అలుక. ప. కినుక, క్రోధం.
కోమల వి. మృదువైన, సుకుమారమైన.
కోరకం నా. మొగ్గ; తామరతూడు.
కోరకిత నా. మొగ్గతొడిగిన. రూ. కోరిత.

కోల నా. కఱ్ఱ; బాణం; చిన్నకొమ్మ.
కోలాహలం నా. కలకలం, సందడి.
కోలుపడు క్రి. పోగొట్టుకొను; మోసపోవు; నష్టపోవు.
కోల్పోవు క్రి. - పై -
కోవిదుడు నా. పండితుడు, విద్వాంసుడు.
కోశం నా. ధనాగారం, బొక్కసం, పుస్తకం, నిఘంటువు; కత్తిఒర, పెట్టె; మేఘం; గుడ్డు.
కోష్ఠం నా. గాదె; సామగ్రి ఉంచే గది; ఇంటి లోపలి భాగం; కడుపులోని భాగం. *(వి.)* కొట్టు.
కౌంతేయుడు నా. కుంతి కొడుకు.
కౌటిల్య వి. కుటిలత్వం గల.
కౌటుంబిక వి. కుటుంబ సంబంధమైన, కుటుంబానికి చెందిన.
కౌతుకం నా. కుతూహలం, పెళ్లిలో చేతికి కట్టుకునే తోరం; ఉత్సవం, పండుగ; సంతోషం; వినోదం; కోరిక.
కౌతుకోద్ధతి నా. (కౌతుక+ఉద్ధతి) ఎక్కువ కుతూహలం.
కౌను నా. నడుము; వింటి మధ్య భాగం.
కౌముది నా. వెన్నెల; పండుగ; ఆశ్వయుజ పూర్ణిమ, కార్తీక పూర్ణిమ.
కౌమోదకి నా. విష్ణువు గద.
కౌశలం నా. నేర్పరితనం, ప్రావీణ్యం.
కౌశికుడు నా. కుశికుడు అనే రాజు మనుమడు, విశ్వామిత్రుడు; పాములవాడు; ఇంద్రుడు; కోశాధ్యక్షుడు; నిఘంటువు తెలిసినవాడు.
కౌశేయం నా. (తెల్లని) పట్టుబట్ట.
కౌస్తుభం నా. విష్ణువు వక్షస్థలంపై ఉండే మణి.
క్రంత నా. రంధ్రం. చిల్లు; సందు, తోవ. రూ. కంత.
క్రందు క్రి. ఏడ్చు, విలపించు; మోగు, ఒప్పారు. వి. అధికమైన, ఎక్కువైన. నా. ఏడ్పు; మోత; సందడి; పెంపు.
క్రందుకొను క్రి. అతిశయించు; వ్యాపించు; ఒప్పు.
క్రచ్చర అ. విలాసంగా; అమోఘంగా, నిష్ఫలం కాకుండా; స్పష్టంగా; ఎప్పుడూ; తొందరగా, శీఘ్రంగా, అనాలోచితంగా.
క్రతువు నా. యజ్ఞం; విష్ణువు.
క్రన్నన అ. తర్వాత; త్వరగా.
క్రమశిక్షణ నా. శిక్షణలో పద్ధతిని పాటించడం; ఒక పద్ధతి ప్రకారం ప్రవర్తించడం.
క్రముక నా. పోక, పోకచెట్టు.
క్రమ్మర అ. మళ్ళీ, తిరిగి.
క్రమ్మరు క్రి. మరలు, మళ్ళు.
క్రమ్ము క్రి. కవియు; పైకి ఉబుకు; వ్యాపించు.
క్రయం నా. వెల, ధర; కొనుగోలు.
క్రాంతదర్శి నా. ఇంద్రియాలకు గోచరం కాని విషయాలను గ్రహించగలిగేవాడు, సర్వజ్ఞుడు.
క్రాంతి నా. అడుగుపెట్టడం, ముందుకుపోవడం.
క్రాగు క్రి. కాలు, తప్తమగు; బాధపడు; నశించు. రూ. కాగు.
క్రాలు క్రి. ఒప్పు, వర్తిల్లు; చలించు, కదలు; తిరుగు; చెదరు; కమ్ము; అతిశయించు, విజృంభించు; క్షోభపడు.
క్రావడి నా. సంయుక్తాక్షరంలో రెండో హల్లుగా వచ్చే రేఫ.
క్రియ నా. పని; వ్యాకరణంలో ఒక పారిభాషిక పదం, పనిని తెలియజేసే పదం; విద్యాభ్యాసం, శిక్ష; ప్రాయశ్చిత్తం; పూజ; చికిత్స; ఉపాయం; ప్రారంభం; విధం. అ. వలె.
క్రియాశీలి నా. ఆచరణకు ప్రాధాన్యమిచ్చేవాడు, పనిచేసే స్వభావం ఉన్నవాడు.
క్రీగన్ను నా. (క్రిందు+కన్ను) దయగల చూపు, కటాక్షం.
క్రీడ నా. ఆట.
క్రీనీడ నా. (క్రిందు+నీడ) కింది నీడ. రూ. కీనీడ.

క్రుంకు క్రి. మునుగు; స్నానంచేయు; గుచ్చు కొను; మరణించు; అడుగుకు పోవు; కిందకు వంగు; అస్తమించు.
క్రుంగు క్రి. కిందికి అణగు, దిగబడు. రూ. కుంగు
క్రుద్ధం నా. కోపం, క్రోధం.
క్రుద్ధుడు నా. కోపం కలవాడు.
క్రుమ్మరించు క్రి. పారబోయు. రూ. కుమ్మరించు.
క్రుమ్మరు క్రి. తిరుగు, సంచరించు, మెలగు.
క్రుస్సి క్రి. క్రుశించి.
క్రూర వి. భయంకరమైన; నొప్పించే; గట్టి.
క్రేణి నా. పరిహాసం; కౌలు; అధికారం.
క్రేపు నా. దూడ; పాడిపశువు; పర్వత శిఖరం.
క్రేవ నా. పక్క, పార్శ్వం; దగ్గర; వైపు.
క్రేళ్ళు నా. గంతులు, పరుగులు; అతిశయం.
క్రేళ్లుదాటు క్రి. గంతులు వేయు; ఎగిరిపడు.
క్రొందమ్మి నా. (క్రొత్త+తమ్మి) అప్పుడే వికసించిన తామరపువ్వు.
క్రొక్కారు నా. (క్రొత్త+కారు) కొత్తకాలం, వర్షాకాలం.
క్రొవ్వారు క్రి. మదించు, బలియు; అతిశయించు; సుందరమవు.
క్రొవ్విరులు నా. (క్రొత్త+విరులు) అప్పుడే వికసించిన పూలు.
క్రొవ్వు క్రి. గర్వించు, మదించు; బలియు. నా. మదం; సారం, నిగ్గు; మెదడు; బలుపు. రూ. కొవ్వు.
క్రోడం నా. పంది; చెట్టుతొర్ర; రొమ్ము; ఒడి; లోపలిభాగం.
క్రోధం నా. కోపం; రౌద్రరస స్థాయిభావం
క్రోధి నా. కోపం గలవాడు,కోపి; కుక్క; దున్నపోతు; ఒక సంవత్సరం.
క్రోలు క్రి. అనుభవించు; తిను; తాగు; గ్రహించు. నా. చిమ్మన గ్రోవి; తామర తూడు. రూ. గ్రోలు
క్రోవి నా. గొట్టం.
క్లిష్టం నా. కష్టం.
క్లుప్త వి. సంగ్రహం చేసిన.
క్లేశం నా. కష్టం, దుఃఖం; కోపం; ప్రయత్నం; సేవ.
క్వచిత్ అ. అక్కడక్కడ.
క్వాచిత్కంగా క్రి.వి. అరుదుగా.
క్వాణం నా. మోత, ధ్వని. రూ. క్వణం.
క్షంతవ్యుడు నా. క్షమింపదగినవాడు.
క్షణం నా. అత్యల్పకాలం; తీరిక; అవసరం; సమయం, సందర్భం; ఉత్సవం; అస్వతంత్రత.
క్షణభంగురం నా. క్షణంలో నశించేది.
క్షత వి. గాయాలు తగిలిన; నాశనమైన.
క్షతం నా. గాయం; దెబ్బ; దుఃఖం.
క్షతగాత్రుడు నా. ఒంటికి గాయాలైనవాడు, గాయపడినవాడు.
క్షతి నా. క్షీణత్వం; తగ్గడం; హాని; నాశం; గాయం.
క్షమ నా. ఓర్పు, సహనం; మన్నింపు; భూమి.
క్షమత నా. సామర్థ్యం, యోగ్యత.
క్షమాజం నా. భూమినుంచి పుట్టినది, చెట్టు.
క్షమార్హుడు నా. క్షమింప దగినవాడు.
క్షమించు క్రి. మన్నించు, తప్పు సహించు.
క్షయం నా. తరిగిపోవడం, తగ్గుదల; క్షయరోగం; నాశనం. వ్య. వృద్ధి.
క్షాత్రవంతుడు నా. రాజు.
క్షామం నా. నాశం; కరువు.
క్షారం నా. ఉప్పు, ఉప్పదనం; కారం; చౌడు; బెల్లం; బూడిద; గాజు.
క్షాళనం నా. కడగడం, శుద్ధి చేయడం.
క్షాళిత వి. కడిగిన; శోధితమైన.
క్షితి నా. భూమి; ఇల్లు; నాశం, ప్రళయం; తగ్గుదల.

క్షీణించు క్రి. తరుగు; కృశించు; సన్నగిల్లు; నశించు.
క్షీరం నా. పాలు; నీళ్ళు.
క్షుణ్ణ వి నలిగిన, అలవాటు పడిన; పూర్తి అయిన, సమగ్రమైన.
క్షుణ్ణంగా క్రి.వి. పూర్తిగా, కూలంకషంగా.
క్షుత్తు నా. ఆకలి.
క్షుద్ర వి. అల్పమైన, స్వల్పమైన; నీచమైన.
క్షేత్రజ్ఞుడు నా. జీవుడు; పరమాత్మ; నేర్పరి; సేద్యగాడు.
క్షోణి నా. భూమి.
క్షోభ నా. బాధ; దుఃఖం; వ్యాకులత.
క్షౌద్రం నా. తేనె.
క్ష్మ నా. భూమి.
క్ష్మాజం నా. చెట్టు.
క్ష్మాధరం నా. భూధరం, కొండ.
క్ష్వేళ నా. సింహనాదం; వీరునిపెడబొబ్బ. రూ. క్ష్వేడ.
ఖంజనం నా. కాటుక పిట్ట. రూ. ఖంజకం.
ఖండం నా. భాగం, ముక్క; అర్ధం, సగం; కండ చక్కెర; ఒక రకం ఉప్పు, ఒక జాతి చెరకు.
ఖండనం నా. నరకడం, తిరస్కరించడం, ఒప్పుకోకపోవడం.
ఖండించు క్రి. ముక్కలు చేయు; తిరస్కరించు, ఒప్పుకోకపోవు
ఖంబు నా. ఆకాశం; స్వర్గం; ఇంద్రియం; తెలివి; వరిమడి; సుఖం; పట్టణం.
ఖగం నా. ఆకాశ సంచారి; పక్షి; గాలి; గ్రహం; బాణం. ప. పులుగు, విహంగం.
ఖగనాధుడు నా. పక్షిరాజు, గరుత్మంతుడు.
ఖగపతి నా. - పై -
ఖగుడు నా. సూర్యుడు; వేల్పు.
ఖగోళం నా. ఆకాశ మండలం.
ఖచరం నా. పక్షి; మేఘం; గాలి
ఖచరుడు నా. సూర్యుడు; దేవత.
ఖచిత వి. పొదిగిన, తాపిన; చెక్కిన; వ్యాపించిన.
ఖజ్యోతి నా. సూర్యుడు; మిణుగురు పురుగు.
ఖట్వాంగం నా. శివుని గద.
ఖడ్గం నా. కత్తి. ప. అసి, అడిదం.
ఖడ్గలతిక నా. తీగవంటి ఖడ్గం.
ఖద్యోతం నా. మిణుగురు పురుగు.
ఖద్యోతుడు నా. సూర్యుడు.
ఖననం నా. పాతిపెట్టడం; తవ్వడం.
ఖని నా. రత్నాలు పుట్టేచోటు, గని.
ఖర వి. తీక్షణమైన; క్రూరమైన; వాడిఅయిన.
ఖరం నా. గాడిద; కాకి; వేడిమి; వాడిమి.
ఖర్వాటుడు నా. బట్టతలవాడు. రూ. ఖల్వాటుడు.
ఖలుడు నా. చెడ్డవాడు, దుర్మార్గుడు; నీచుడు; సూర్యుడు.
ఖాండవం నా. ఇంద్రుని వనం.
ఖాదనం నా. తినడం, తిండి; పల్లు.
ఖాద్యము నా. తినదగినది.
ఖామందు నా. యజమాని, రైతు, భూస్వామి. రూ. కామందు.
ఖాయం నా. స్థిరం, శాశ్వతం.
ఖిన్న వి. దుఃఖాన్ని పొందిన.
ఖిన్నుడు నా. దుఃఖితుడు.
ఖురం నా. గిట్ట; మంగలి కత్తి; మంచం కోడు; గుర్రం డెక్క.
ఖేచరుడు నా. ఆకాశంలో సంచరించేవాడు, దేవత; సూర్యుడు; రాక్షసుడు.
ఖేదం నా. బాధ, విచారం, దుఃఖం, శోకం; దైన్యం; బడలిక; దారిద్ర్యం; రోగం. వ్య. మోదం.
ఖేల నా. ఆట.
ఖేలనం నా. ఆట; ఆట పనిముట్టు; కదలడం.
ఖ్యాతి నా. కీర్తి; ప్రసిద్ధి; జ్ఞానం; పొగడ్త.

గంగాభాగీరథీ సమానురాలు నా. భర్తలేని స్త్రీ, (విధవకు గౌరవవాచకం).

గండం నా. చెక్కిలి; ఏనుగు చెక్కిలి; కవచం; అపద.

గండకత్తెర నా. ప్రాణాంతకం, పెద్ద సమస్య, విషమ పరిస్థితి; తననుతాను బలి ఇచ్చు కోడం కోసం మెడ కత్తిరించుకోడానికి వాడే పెద్ద కత్తెర.

గండడు నా. శూరుడు. రూ. గండరుడు.

గండు వి. అధికమైన; బలమైన; మగదైన; గర్వం గల, పౌరుషం గల.

గండూషించు క్రి. పుక్కిలించు; క్షుణ్ణంగా అభ్యసించు.

గంధం నా. చందనం; వాసన; లేశం, సూక్ష్మాంశం; సంబంధం; గర్వం.

గంధవతి నా. భూమి; సత్యవతి (వ్యాసుడితల్లి).

గంధవహుడు నా. గంధాన్ని (వాసనని) మోసుకెళ్లేవాడు, వాయువు, గాలి.

గంధసింధురం నా. మదించిన ఏనుగు.

గంభీర వి. లోతైన (నది); దురవగాహమైన (మనస్సు); మంద్రమైన (ధ్వని); ఏ వికారాలకు లోనవని (ఆయన చాలా గంభీరమైన మనిషి).

గంభీరం నా. తామర; నిమ్మ; గ్రహింపరానిది; లోతు కలది. రూ. గభీరం.

గగనం నా. అకాశం; సున్న. ప. విహాయసం, నభం.

గగన కుసుమం నా. శూన్యం; అసంభవము అసాధ్యము అయినది.

గగనధుని నా. అకాశగంగ.

గజం నా. ఏనుగు; సేనాంగాలలో ఒకటి; మూడు అడుగుల పరిమాణం.

గజాననుడు నా. (గజ+ఆననుడు) ఏనుగు మోము వేల్పు, వినాయకుడు. ప. గజముఖుడు, గజవదనుడు.

గజ్జకట్టు క్రి. (బాహాటంగా) నర్తించు, మెలగు, ప్రవర్తించు.

గట్టిగా చెప్పు క్రి. నొక్కి చెప్పు, నమ్మకం కలిగేలా చెప్పు.

గట్టు నా. అరుగు; ఒడ్డు, తీరం; పర్వతం.

గట్టు రాచూలి నా. పార్వతి.

గట్టు విలుతుడు నా. శివుడు.

గడి నా. దుర్గం, కోట; భవనం; పొలిమేర, ఎల్ల; మరియాద, కట్టుబాటు; చదరం, చతురస్రం.

గడించు క్రి. సంపాదించు, పొందు.

గడుపుకొను క్రి. కాలం వెళ్లబుచ్చు.

గడువు నా. కాల వ్యవధి, నిర్ణీత కాలం; బల్లెం; మెడమీది కంతి; మరగుజ్జువాడు.

గడుసరి నా. అసాధ్యుడు; ధైర్యం కలవాడు; కఠినుడు. రూ. గడసరి.

గడుసు వి. కఠినమైన; అసాధ్యమైన; గాఢమైన; హెచ్చైన. నా. కాఠిన్యం; ధైర్యం; మొండితనం; తెలివి.

గడ్డు రోజులు నా. కష్ట కాలం.

గణం నా. సమూహం; ప్రమథుల సముదాయం; పద్యపాదంలోని భాగం.

గణన నా. ఎన్నిక, లెక్కపెట్టడం.

గణనకెక్కు క్రి. ప్రసిద్ధిచెందు, పేరుపొందు.

గణనీయ వి. చెప్పుకోదగిన, ఎన్నదగిన.

గణాచారి నా. దేవత ఆవేశించిన వ్యక్తి.

గణాధిపుడు నా. వినాయకుడు; శివుడు.

గణిక నా. వేశ్య; ఆడ ఏనుగు.

గణుతికెక్కు క్రి. కీర్తిపొందు.

గతజలసేతుబంధనం నా. జరిగిపోయినదాని గురించి ఆలోచించడం.

గతానుగతికం నా. ఒకరు చేసినట్లే తరువాతి వారు కూడా చేయడం.
గతి నా. గమనం, పోక; నడక; తోవ; జ్ఞానం; ఉపాయం; స్థానం; విధం; శరణం, దిక్కు అ. వలె.
గదమాయించు క్రి. గద్దించు.
గదాహస్తుడు నా. చేతిలో గద కలవాడు.
గదుము క్రి. హుంకరించు, గద్దించు, అదలించు; ఆక్రమించు.
గద్దించు క్రి. అరచు, మందలించు, బెదిరించు.
గభస్తి నా. సూర్యుడు; కిరణం.
గమనం నా. వెళ్ళడం; ప్రయాణం; పొందడం; కూటమి; సంగమం.
గమనించు క్రి. చూచు, పరిశీలించు; నడపు; పయనమగు; కుతూహలపడు; గ్రహించు.
గమి వి. దట్టమైన; తరచు అయిన. నా. పోవడం, వెళ్ళేవాడు; సమూహం. బ. గములు.
గమించు నా. దాటు; చేరు; ప్రయాణంచేయు.
గమ్య వి. పొందదగిన; చేరదగిన.
గమ్యం నా. పొందదగినది; చేరదగినది.
గరిమ నా. గొప్పతనం.
గరిష్ఠ వి. మిక్కిలి బరువుగల; గొప్పదైన; శ్రేష్ఠమైన; అధికమైన.
గరీయ వి. గొప్పదైన; గురుతరమైన.
గరుడుడు నా. గరుత్మంతుడు.
గరుత్తు నా. రెక్క పక్షం.
గరుపారు క్రి. గగురుపొడుచు.
గరువం నా. గర్వం; గొప్పతనం; విస్మృతి; గౌరవం.
గరుసు నా. కఠినభూమి, గరువునేల; గులకరాయి; తోలు, చర్మం; మేర, మర్యాద, అవధి; చెలియలికట్ట.
గరుసుపారు క్రి. హద్దుమీరు; కఠినమగు; పొంగు. రూ. గరుసెక్కు
గర్జన నా. సింహనాదం; అరుపు; ఉరుము. రూ. గర్జనం, గర్జ.
గర్భం నా. పొట్ట, మధ్యభాగం; కడుపులోని పిండం; చూలు (ఆమె గర్భంతో/కడుపుతో ఉంది); శిశువు.
గర్భవతి నా. చూలాలు, గర్భిణి.
గర్వం నా. అతిశయం; అహంకారం; మదం.
గర్వాంధుడు నా. (గర్వ+అంధుడు) గర్వం చేత కళ్ళు కనబడనివాడు, గర్వంతో మంచి చెడులను గుర్తించలేనివాడు.
గర్వితుడు నా. గర్వించినవాడు.
గర్హణ నా. నింద. రూ. గర్హణం, గర్హ
గర్హణీయ వి. నిందించదగిన, ఖండించదగిన.
గర్హించు క్రి. నిందించు;ఏవగించు;ఖండించు.
గవను నా. గోపురం; సింహద్వారం.
గవేషణ నా. వెదకడం, అన్వేషణ.
గహన వి. దట్టమైన; తెలుసుకోలేని; ప్రవేశింప వీలుకాని.
గహనం నా. అడవి; గుహ; దుఃఖం; జలం.
గహ్వరం నా. గుహ, కొండగుహ; గాంభీర్యం; ఏడుపు; అడవి; పొదరిల్లు.
గళం నా. కంఠం, గొంతు, కుత్తుక.
గాంగేయుడు నా. భీష్ముడు; కుమారస్వామి.
గాంభీర్యం నా. గంభీర భావం; లోతు; క్రోధాదుల వల్ల వికారాన్ని పొందకుండడం.
గాడ్పు నా. గాలి, వాయువు. రూ. గాడుపు.
గాఢ వి.అధికమైన;దట్టమైన; కిక్కిరిసిన; బిగువైన.
గాణిక్యం నా. గణికల బృందం, వేశ్యాసమూహం.
గాత్రం నా. కంఠం, స్వరం; దేహం, మేను.
గాదిలి వి. ప్రియమైన. నా. ప్రేమ; చుట్టం; ప్రియుడు; ప్రియురాలు; భార్య; భర్త.
గాద్గద్యం నా. గద్గద స్వరం, కంఠం బొంగురు పోవడం.

గాధి నా. విశ్వామిత్రుడి తండ్రి.
గారవం నా. గౌరవం, ఆదరం; గొప్పతనం; ప్రేమ, అనురాగం, ముద్దు, లాలనం; రీతి, విధం; గారాబం. రూ. గారాము.
గార్దభం నా. గాడిద.
గార్హస్థ్యం నా. గృహస్థాశ్రమం; గృహస్థునికి చెందినది.
గాలించు క్రి. శోధించు, వెతకు; నీళ్లుపోసి రాళ్లు రాకుండ బియ్యాన్ని పైకితీయు.
గాలిమేపరి నా. పాము.
గాసట బీసట నా. పద్ధతిలేని విద్య; గందరగోళం.
గాసి వి. వ్యర్థమైన; నశించిన. నా. బాధ, కష్టం; నష్టం.
గాసిపడు క్రి. బాధపడు.
గాసిపెట్టు క్రి. బాధపెట్టు.
గాసిలు క్రి. బాధపడు; కోపపడు; శ్రమపడు. రూ. గాసిల్లు.
గాహం నా. స్నానం; తడవడం; చొరబడడం.
గింజుకొను క్రి. కాళ్లు చేతులు విదిలించుకొను, గిజగిజలాడు; బాధపడు, విసుక్కొను.
గిట్టదు క్రి. ఇష్టముండదు, సరిపడదు. వస్తువుల అమ్మకంలో పెట్టుబడికి తగిన లాభం లేకపోవడం (మీరు అడిగిన ధర నాకు గిట్టదండి). రూ. కిట్టదు.
గిట్టు క్రి అనుకూలించు; నశించు; ఇష్టపడు; చాలు; చచ్చు; తగినఫలం లభించు. రూ. కిట్టు.
గిట్టుబాటు నా. అమ్మకంలో వచ్చే లాభం.
గిరి నా. కొండ; మేఘం; కొందరు సన్యాసుల పేర్ల చివర చేరే బిరుదు. (విద్యాప్రకాశానందగిరి)
గిరికీలు నా. పల్లటీలు, కిందమీదులు, తలకిందులు (గాలిపటం గిరికీలు కొట్టింది).
గిరికొను క్రి. తగుల్కొను, అంటుకొను; పారు; వ్యాపించు; అతిశయించు; కమ్ము; కప్పు.
గీము నా. ఇల్లు. (ప్ర.) గృహం. ప. గేహం.
గుంజాటన నా. ఊగులాట; ఆరాటం; బాధ.
గుండం నా. నిప్పుల గుంట; నీళ్లలో లోతైనచోటు.
గుండు నా. కొండ; తూనిక రాయి; తుపాకి గుండు; లంగరు, పూర్తిగా జుట్టు తీసిన తల.
గుణం నా. స్వభావం, అలవాటు; దారం, తాడు; అప్రధానం; ప్రయోజనం; తంత్రి, తీగె; వింటినారి, అల్లెతాడు; ఇంద్రియం. (వి.) గౌనం. వ్య. నిర్గుణం.
గుణపాఠం నా. బుద్ధి వచ్చేట్లు చేసేపని; అనుభవంతో జాగ్రత్తపడడం.
గుణవంతుడు నా. మంచి గుణాలు కలవాడు, బుద్ధిమంతుడు.
గుణాఢ్యుడు నా. గుణసంపన్నుడు, మిక్కిలి సద్గుణాలు కలవాడు; ఒక కవి.
గుణోన్నతుడు నా. (గుణ+ఉన్నతుడు) గుణాల చేత ఉన్నతమైనవాడు.
గుత్తి నా. కలిసి ఉన్నవి (ద్రాక్షగుత్తి); పూలు మొ వాటి గుచ్ఛం; చీలమండ; మణికట్టు కింది భాగం; కవ్వం బిళ్ళ.
గునియు క్రి. చలించు, చెదరు; కులుకు; అసంతృప్తి తెలుపు; గారాలు పోవు.
గుప్త వి. రక్షింపబడిన; గూఢమైన; దాచబడిన.
గురుత నా. గురుత్వం; గొప్పతనం, గౌరవం; బరువు.
గురుతు నా. ఆనవాలు, చిహ్నం; కీర్తి; సాక్షి పరిమితి, మేర; లక్ష్యం; జ్ఞాపకం. రూ. గుర్తు.
గుల్మం నా. పొద; ప్లీహం పెద్దదయ్యే రోగం; ఠాణా; ఒక రకం సైన్యం. (9 రథాలు, 9 ఏనుగులు, 27 గుర్రాలు, 45 మంది కాల్బలం.)
గుహ నా. కొండ లోపలి బిలం; దాగడం; పల్లం; హృదయం; బుద్ధి.

గుహుండు నా. కుమారస్వామి; ఒక నిషాద రాజు.
గుళుచ్ఛం నా. గుత్తి, గుచ్ఛం.
గూఢం నా. గుట్టు, రహస్యం.
గూఢచర్యం నా. రహస్యంగా సమాచారాన్ని సేకరించడం.
గూఢచారి నా. వేగు, రహస్య భటుడు.
గృధ్రం నా. గద్ద, పక్షి.
గృహం నా. ఇల్లు. (వి.) గీము.
గృహమేధి నా. ఇంటి యజమానుడు.
గృహస్థుడు నా. యజమానుడు, గృహస్థాశ్రమం స్వీకరించినవాడు. రూ. గృహస్థు.
గృహి నా. - పై -
గృహిణి నా. ఇల్లాలు.
గెంటరి నా. వీరుడు.
గెంటసం నా. పరిహాసపు మాట; కరిన వాక్కు
గెంటెం వి. రెట్టింపైన; దట్టమైన.
గెడ నా. దగ్గర; స్నేహం; లోపల; గడ.
గేస్తుడు నా. గృహస్థుడు; భర్త. రూ. గేస్తు.
గేహం నా. ఇల్లు, గృహం.
గేహళి నా. గడప.
గేహి నా. గృహస్థుడు; గృహిణి.
గేహిని నా. గృహిణి, ఇల్లాలు.
గొంటు వి. దుష్టమైన, వంచనతో కూడిన. నా. దుష్టుడు; వంచకుడు; నేర్పరి.
గొంతెమ్మ కోరిక నా. సాధ్యంకాని లేదా తీరని కోరిక.
గొడ్డలిపెట్టు నా. పెద్ద దెబ్బ, హాని, తేరుకోలేని నష్టం. (పరభాషా మాధ్యమంలో చదువు కోడం వ్యక్తి వికాసానికి గొడ్డలిపెట్టు.)
గొదకొను క్రి. త్వరపడు; అతిశయించు; అకలిగొను; చెలరేగు; వహించు.
గొనం నా. (ప్ర.) గుణం.
గొనకొను క్రి. యత్నించు, పూను; సమ్మతించు; అతిశయించు. రూ. కొనకొను.
గొనబు వి. పరిమళించే; సొగసైన; చెవికి ఇంపైన. నా. విలాసం; సొగసు.
గొనయం నా. వింటినారి, అల్లెత్రాడు; వింటికొప్పు.
గొబ్బున క్రి.వి. శీఘ్రంగా, వెంటనే.
గోగణం నా. గోవుల సమూహం, ఆవుల మంద.
గోచరించు క్రి. కనిపించు, అగపడు; తట్టు, స్ఫురించు.
గోటు నా. ఒయ్యారం; పోకచెక్క; రేఖ; చీరఅంచు సరిగపట్టి.
గోత్ర నా. భూమి; ఆవుల మంద.
గోత్రం నా. వంశం; కొండ; మేఘం; ధనం; బలం; గొడుగు; గుంపు; అడవి.
గోత్రాచలం నా. (గోత్ర+అచలం) ప్రధానమైన పర్వతం. ప. కులపర్వతం.
గోప వి. కప్పిపుచ్చదగిన, రహస్యమైన, కాపాడదగిన.
గోపనీయం నా. గోప్యంగా ఉంచదగినది.
గోపుడు నా. గోపాలకుడు; రాజు; రక్షకుడు; పెక్కు గ్రామాలకు అధిపతి.
గోప్యం నా. రహస్యం.
గోమయం నా. ఆవు పేడ.
గోమాయువు నా. నక్క
గోముఖ వ్యాఘ్రం నా. మేకవన్నె పులి, పైకి నమ్మదగినట్టుగా ఉండి ద్రోహ చింతన చేసేవాడు.
గోళి నా. గోళకం; సీసపుగుండు; కొండముచ్చు. రూ. గోళి.
గోవు నా. ఆవు; భూమి; సూర్యుడు; దిక్కు; ఉదకం.
గోష్ఠం నా. పశువుల శాల, కొట్టం.
గోష్ఠి నా. సభ; సంఘం; సల్లాపం.
గోళ వి. గుండ్రమైన.
గోళం నా. మండలం.
గౌరవం నా. మన్నన. (వి.) గారవం.

గౌళ నా. ఒకజాతి విశేషం; కఠినం, ఒక రాగం; బొంగురుపోయినది.
గౌళి నా. బల్లి.
గ్రంథం నా. కూర్పు, రచన; ధనం; ముప్పై రెండు అక్షరాల శ్లోకం
గ్రంథి నా. ముడి, గంటు, కంతి.
గ్రక్కదలు క్రి. (కదలు+కదలు) మిక్కిలి కదలు, (గ్రక్కున కదలు) శీఘ్రంగా కదలు.
గ్రక్కున క్రి.వి. వెంటనే, శీఘ్రంగా.
గ్రథనం నా. కూర్చడం; గ్రంథం రచించడం; పూలు గుచ్చడం
గ్రసించు క్రి. మింగు; తిను; లోగొను.
గ్రహణం నా. పట్టుకోడం; తెలుసుకోడం; తీసుకోడం; ఆదరించడం; బుద్ధి; చెయ్యి; రాహు కేతువులు సూర్య చంద్రులను పట్టుకోడం.
గ్రహీత నా. తీసుకొనేవాడు
గ్రామణి నా. గ్రామానికి నాయకుడైనవాడు, ఊరిపెద్ద; గ్రామాధికారి; ముఖ్యుడు; వేశ్య; విష్ణువు; మంగలి.
గ్రామసింహం నా. కుక్క
గ్రామాంతరం నా. ఊరి పొలిమేర; వేరొక గ్రామం.
గ్రావ వి. దృఢమైన, కఠినమైన
గ్రావం నా. రాయి; కొండ; మేఘం.
గ్రాసం నా. ఆహారం; ముద్ద; గ్రహణం.
గ్రాసవాసోద్వైన్యములు నా. కూడు గూడు దిక్కు అనేవి లేకపోవడం.
గ్రాహం నా. మొసలి; జ్ఞానం; పట్టుదల; పట్టుకోడం.
గ్రాహక వి. గ్రహించే, గ్రహింపజేసే.
గ్రాహకం నా. డేగ.
గ్రాహ్యం నా. గ్రహించదగినది.
గ్రీవ నా. మెడ, కంఠం. రూ. గ్రీవం.
గ్రైవం నా. మెడలో వేసుకొనే ఆభరణం.
గ్రైవేయం నా. మెడతాడు; కంఠాభరణం. రూ. గ్రైవేయకం.
గ్లాని నా. బడలిక; దుర్బలత్వం; అసమర్థత; హాని; తెగులు.
ఘంటాపథం నా. రాజమార్గం; నిస్సందేహ మార్గం.
ఘటన నా. కలగడం, సంభవం; కూర్చడం, కూర్పు; పూనిక. రూ. ఘటనం.
ఘటించు క్రి. కలుగు; కూర్చు; పొందు.
ఘటికుడు నా. సమర్థుడు, దక్షుడు.
ఘటిల్లు క్రి. కలుగు, సంభవించు. రూ. ఘటియిల్లు.
ఘటుకురాలు నా. ఏదైనా చేయగల సమర్థురాలు. రూ. ఘటికురాలు.
ఘన వి. గొప్పదైన; దృఢమైన.
ఘనం నా. మేఘం, మబ్బు; సమూహం; దిటవు, దార్ఢ్యం; శరీరం.
ఘనతర వి. మిక్కిలి గొప్ప అయిన.
ఘనపాంశుజాలం నా. దట్టమైన ధూళి రేణువుల సముదాయం.
ఘనసారం నా. పచ్చ కర్పూరం.
ఘనాఘనం నా. కురిసే మేఘం; మదపుటేనుగు.
ఘనీభవించు క్రి. గడ్డకట్టుకొనిపోవు.
ఘనుడు నా. గొప్పవాడు; మేఘుడు.
ఘర్మం నా. చెమట; వేడిమి; ఎండ; వేసవి; ఏనుగు మదజలం.
ఘర్మజలం నా. చెమట.
ఘర్షణ నా. రాపిడి; స్పర్థ; వాగ్వివాదం.
ఘస్రం నా. దినం; కుంకుమ పువ్వు; నొప్పించునది.
ఘుసృణం నా. కుంకుమ పువ్వు
ఘూకం నా. గుడ్లగూబ.
ఘూర్జరి నా. ఘూర్జర స్త్రీ; గుజరాతీ భాష; ఒక రాగం.

ఘూర్ణనం నా. తిరుగుడుపడడం.
ఘూర్ణిత వి. తిరుగాడుపడిన; సుళ్ళుతిరుగు చున్న; కునికిపాటుపడిన.
ఘూర్ణిల్లు క్రి. తిరుగుడుపడు; పరిభ్రమించు; సుళ్ళుతిరుగు.
ఘృతం నా. నెయ్యి; జలం.
ఘోటకం నా. గుర్రం. రూ. ఘోటం.
ఘోర వి. భయంకరమైన.
ఘోరం నా. విషం; కుంకుమ పువ్వు; నక్క
ఘోరకలి నా. తీవ్రమైన దారిద్ర్యం; భయంకరమైన అకృత్యాలు.
ఘోరుడు నా. శివుడు; భయంకరుడు.
ఘోష నా. గొల్లపల్లె; ఆవుల మంద; ఉరుము; ధ్వని.
ఘోషణ నా. చాటించడం.
ఘోషించు క్రి. మ్రోయు, మోగు.
ఘ్రాణం నా. ముక్కు; వాసన చూడడం.

చ ఛ

చంక్రమణం నా. దాటడం, తిరగడం. రూ. చంక్రమం.
చంచరీకం నా. తుమ్మెద.
చంచల వి. చలించే, కదలే; నిలుకడ లేని; కలచివేసిన. నా. లక్ష్మి; మెరుపు; పిప్పలి.
చంచలం నా. గాలి.
చంచలాత్ముడు నా. (చంచల+ఆత్ముడు) కలత చెందిన మనస్సు కలవాడు.
చంచువు నా. పక్షి ముక్కు; ముట్టె; మృగం; ఆముదపు చెట్టు.
చందం నా. విధం, రీతి; అందం; మర్యాద; ఆకారం; ఛందస్సు.
చందనోదకం నా. (చందన+ఉదకం) మంచి గంధపు నీరు.
చందమామ పులుగు నా. చకోరపక్షి.
చంద్రకాంత నా. రాత్రి; వెన్నెల; ఒక పువ్వు.
చంద్రకాంతం నా. చలువరాయి; తెల్ల కలువ; మంచి గంధం.
చంద్రనిభానన నా. చంద్రబింబం వంటి కాంతి గల ముఖం కలది, స్త్రీ.
చంద్రరేఖ నా. నెలవంక.
చంద్రవదన నా. చంద్రుని వంటి వదనం కలది, స్త్రీ. ప. రాజవదన.
చంద్రశేఖరుడు నా. చంద్రుడు శిరోభూషణంగా కలవాడు, శివుడు.
చంద్రహాసం నా. రావణుడి కత్తి; వెండి.
చంద్రానన నా. (చంద్ర+ఆనన) చంద్రుని వంటి ముఖం కలది, స్త్రీ.
చంద్రాలోకం నా. (చంద్ర+ఆలోకం) చంద్రకాంతి, వెన్నెల; చంద్రకిరణం.
చంద్రిక నా. వెన్నెల.
చంద్రునకో నూలిపోగు నా. చాలా పెద్దవారికి ఇచ్చే చాలా చిన్న కానుక.
చంద్రోపలం నా. చంద్రకాంతమణి; చలువరాయి.
చంపకం నా. సంపెంగ.
చంపు క్రి. ప్రాణాలు తీయు, వధించు; బాధించు; విసిగించు.
చంపువు నా. ఒక కావ్య ప్రక్రియ. (గద్యపద్యాలు కలిసి ఉన్న కావ్యం)
చకిత వి. వెరచిన; కలతచెందిన; బెదరిన, భయపడిన.
చకితం నా. భయం; కలత; నాయికకు ప్రియుని ఎదుట కలిగే భయ సంభ్రమాలు.
చకితుడు నా. భయపడినవాడు; తొట్రుపాటు పడినవాడు.
చకోరం నా. ఒక పక్షి, వెన్నెల పులుగు.
చక్రం నా. వలయం; సముదాయం; సేన; యుద్ధవ్యూహం; దేవతార్చనయంత్రం.
చక్రధరుడు నా. చక్రాన్ని ధరించినవాడు, విష్ణువు.
చక్రపాణి నా. చేతిలో చక్రం కలవాడు, విష్ణువు.
చక్రవాకం నా. చక్రవాక పక్షి, జక్కువ పక్షి.
చక్రి నా. విష్ణువు; చక్రవర్తి; కుమ్మరి; కాకి; గాడిద.
చక్షువు నా. కన్ను. ప. నేత్రం, నయనం.
చచ్చేంత అ. బాగా ఎక్కువ (చచ్చేంత పని చేస్తాడు). రూ. చచ్చేటంత.
చటుల వి. చలించే; మనోహరమైన.
చటులం నా. మెరుపు, విద్యుత్తు; అందమైనది; చెలించేది.
చట్టు నా. సమతలంగా ఉండే రాయి, బండ; కొండ; శిష్యుడు.
చట్టుప నా. రెక్క. రూ. చెట్టుప.
చట్టుబండలగు క్రి. పాడవు, నాశనమవు. (చదువు చట్టుబండలయ్యింది)

చణుడు నా. నేర్పరి, సమర్థుడు.
చేతికిలపడు క్రి. కూలబడు. రూ. చేదిగిలబడు
చతుర్ వి. నాలుగు ఐన. (చతురోపాయాలు)
చతురంగ బలం నా. నాలుగు అంగాలు గల సేన. (రథాలు, ఏనుగులు, గుఱ్ఱాలు, కాల్బలం.)
చతురంతం నా. నాలుగు సముద్రాలు ఎల్లలుగా గలది.
చతురంతయానం నా. పల్లకి, మేనా.
చతురాననుడు నా. (చతుః+అననుడు) నాలుగు ముఖాలు కలవాడు, బ్రహ్మ.
చతురాశ్రమాలు నా. నాలుగు జీవన వ్యవస్థలు. (బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం)
చతురుడు నా. నేర్పరి, చురకైనవాడు.
చతురోపాయాలు నా. (చతుః+ఉపాయాలు) నాలుగు పద్ధతులు. (సామం, దానం, భేదం, దండం. వీటికి మాయ, ఉపేక్ష, ఇంద్రజాలాల్ని కలిపితే సప్తోపాయాలు.)
చతుర్థ వి. నాల్గో.
చతుర్థి నా. నాల్గోది; చవితి.
చతుర్దశ వి. (చతుః+దశ) పధ్నాలుగో; పధ్నాలుగు అయిన.
చతుర్దశభువనాలు నా. పధ్నాలుగు లోకాలు. (భూలోకం, భువర్లోకం, సువర్లోకం, మహర్లోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకం అనే ఏడు ఊర్ధ్వలోకాలు; అతలం, వితలం, సుతలం, రసాతలం, తలాతలం, మహాతలం, పాతాళం అనే ఏడు అధోలోకాలు).
చతుర్దశి నా. పధ్నాలుగోది, పక్షంలో పధ్నాలుగో తిథి.
చతుర్భుజుడు నా. (చతుః+భుజుడు) నాలుగు చేతులు కలవాడు, విష్ణువు.
చతుర్ముఖుడు నా. (చతుః+ముఖుడు) నాలుగు ముఖాలు గలవాడు, బ్రహ్మ.
చతుర్వర్గం నా. (చతుః+వర్గం) నాలుగు పురుషార్థాలు (ధర్మం, అర్థం, కామం, మోక్షం).
చతుర్విధావస్థలు నా. (చతుర్విధ+అవస్థలు) నాలుగు జీవన దశలు (బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యం).
చతుర్వేదాలు నా. (చతుః+వేదాలు) నాలుగు వేదాలు. (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం.)
చతుష్పథం నా. మొగ, కూడలి, నాలుగు దారులు కలిసే చోటు.
చతుష్షష్టి వి. (చతుః+షష్టి) అరవై నాలుగు అయిన. (చతుష్షష్టి కళలు)
చతుష్టయం నా. నాలిగింటి సముదాయం.
చేదలు నా. ఆకాశం.
చేదలుకాపు నా. వేలుపు.
చేదలుమానికం నా. సూర్యుడు, నభోమణి.
చేదలేరు నా. ఆకాశగంగ, మందాకిని.
చేదురు నా. నేర్పు, చాతుర్యం; చతురోక్తి; సభ, ఆస్థానం; గద్దె, సింహాసనం; విధం.
చేదువరి నా. పారకుడు, ఎక్కువగా చదివేవాడు; విద్యావంతుడు, పండితుడు; వంది.
చేననేరక క్రి. వెళ్ళలేక.
చేను క్రి. వెళ్లు.
చేనుదెంచు క్రి. విచ్చేయు, వచ్చు; పోవు, వెళ్ళు.
చేనువు నా. స్నేహం, పరిచయం; అనురాగం; అధికారం; కోరిక; అర్హత; అవకాశం. రూ. చనవు.
చేనువుగాఉండు క్రి. సన్నిహితంగా మెలగు.
చేనువుతీసుకొను క్రి. ఒకరితో హద్దుమీరి మెలగు.
చపల వి. కదిలే; వేగం గల; చంచలమైన; నీచమైన. నా. లక్ష్మి; మెరపు; చేప; కోతి; ఒక సంస్కృత పద్యం; ఒక జాతి రాయి.

చపలత నా. రాగద్వేషాదుల వల్ల కలిగే తొట్రుపాటు.
చపలాక్షి నా. (చపల+అక్షి) చంచలమైన కనులు కలది, స్త్రీ.
చేప్పరించు క్రి. నాలుకపై వేసుకొని రుచిచూడు. (బిళ్ళను నోట్లో వేసుకొని చప్పరిస్తారు); నిర్లక్ష్యం చేయు; నిమురు; ఒప్పించు, సమ్మతింపజేయు.
చేప్పున క్రి.వి. వెంటనే; శీఘ్రంగా.
చమత్కారం నా. విస్మయం; నేర్పు, ఆనందం కలిగించే నేర్పు.
చమువు నా. సేన (729 రథాలు, 729 ఏనుగులు, 2187 గుర్రాలు, 3645 కాల్బలం); ఒక యజ్ఞపాత్ర; భూమ్యాకాశాలు.
చమూధవుడు నా. సేనానాయకుడు.
చమూపతి నా. - పై -
చయం నా. సమూహం; పువ్వులు మొ వాటిని సేకరించడం (కోయడం); ఒక యజ్ఞం. రూ. చయనం.
చేయ్యన క్రి.వి. శీఘ్రంగా, త్వరగా.
చేరచు క్రి. అరచేతితో సమతలమైన ప్రదేశం మీద కొట్టు; నశింపజేయు, పోగొట్టు.
చరణం నా. పాదం, కాలు; పద్యపాదం, గేయపాదం; వేదశాఖ; కిరణం; సంచారం; ప్రవర్తన; ఆచరణ; తినడం; గురువు మొ శబ్దాలతో చేరి పూజ్యతను తెలియజేస్తుంది. (గురు చరణులు)
చరణద్వంద్వం నా. చరణద్వయం, పాదాలజంట.
చరమ వి. చివరి.
చరమదశ నా. చివరి కాలం, మరణ సమయం; చివరి స్థితి.
చరమాద్రి నా. (చరమ+అద్రి) సూర్యుడు అస్తమించే పర్వతం.
చరాచర వి. కదిలేది కదలనిది అయిన.
చరాచరం నా. స్థావర జంగమ జగత్తు; ప్రపంచం.
చరించు క్రి. సంచరించు; ఆచరించు, చేయు; ప్రవర్తించు; వ్యభిచరించు. రూ. చరియించు.
చరితార్థ వి. కృతార్థమైన; సార్థకమైన.
చరితార్థుడు నా. కృతార్థుడు, ధన్యుడు.
చేరియ నా. తటం, కొండ కింది చోటు.
చరుము క్రి. రాయు, పూయు; నిమురు; ఎన్ను, ఏరు.
చర్చ నా. అధ్యయనం చేయడం, చదవడం; విచారణ; చందనం మొ వాటిని పూసుకోడం; దుర్గ (అమ్మవారు); ఒక విషయంపై లోతైన పరిశీలనతో వాద ప్రతివాదనలు చేయడం.
చర్చకుడు నా. చదివేవాడు; చర్చించేవాడు, విమర్శించేవాడు; చందనం మొ వాటిని పూసేవాడు.
చర్య నా. పని; తిరగడం; గతి, గమనం; నడవడి, ప్రవర్తన; నిబంధనల ప్రకారం అధికారులు చేసే పని (నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటారు).
చర్వణ నా. నమలడం. రూ. చర్వణం
చర్విత వి. నమలబడిన.
చర్వితచర్వణం నా. నెమరు వేయడం; చేసిన దానినే మళ్ళీ చేయడం, చెప్పిందే చెప్పడం.
చలం నా. కదలిక; వణుకు; గాలి; పట్టుదల; అసూయ.
చలత్ వి. కదలుచున్న. (చలద్వేణి)
చలనం నా. కదలడం; తిరగడం.
చేలిమల నా. చలికొండ, హిమాలయ పర్వతం. ప. శీతాద్రి.
చేలివెలుగు నా. చంద్రుడు.
చేలువగట్టు నా. హిమవంతం.

చేలువరాయి నా. చంద్రకాంతం, చంద్రకాంత శిల.
చేవక నా. వెల తక్కువ. రూ. చవుక.
చేవి నా. రుచి; ఉప్పు; ప్రేమ; అనుభవం; ఆశ; ఆసక్తి; సౌఖ్యం; ముత్యం.
చేవిగొను క్రి. రుచి చూచు. రూ. చేవిచూచు.
చేవుడు నా. ఉప్పుమన్ను, చౌటినేల. రూ. చౌడు.
చేవుడుభూమి నా. చవుడు నేల, నిస్సారమైన భూమి, ఊసర క్షేత్రం, పంటలు పండని భూమి.
చషకం నా. పాత్ర, మద్యం తాగే పాత్ర; ఒక రకం మద్యం.
చాంచల్యం నా. చపలత్వం.
చాంద్రి నా. వెన్నెల.
చాంపేయం నా. బంగారం; సంపెంగ.
చాకచక్యం నా. చకచక భావం, చురుకుదనం, నేర్పరితనం.
చాగం నా. ఈవి. (ప్ర.) త్యాగం.
చాగంగ అ. సాకగా.
చాగు క్రి. సాష్టాంగ నమస్కారం చేయు; పొడవగు, దీర్ఘమగు; వెడలు, పోవు; ప్రవహించు; ప్రవర్తిల్లు; కూడావచ్చు, వెంటవచ్చు; ఆరంభించు; సాకు, పెంచుకొను, ఒకరి మంచిచెడులు గమనిస్తూ పెంపకం బాధ్యత వహించు. రూ. సాగు
చాటించు క్రి. డప్పు వాయిస్తూ ఒక విషయం ప్రచారం అయ్యేటట్లు చేయు.
చాటింపువేయడం నా. చాటించడం; పదిమందికీ తెలియ చేయడం.
చాటు నా. మరుగు; అండ, ప్రాపు.
చాటువు నా. ప్రియమైన మాట; చమత్కారం గొలిపే ముక్తక రచన.
చాడీ నా. కొండెం, పితూరీ; కొప్పు.
చాడ్పు నా. విధం, రీతి.
చాణూరుడు నా. కంసుని వద్ద ఉన్న ఒక మల్లుడు. (ఇతణ్ణి కృష్ణుడు చంపాడు)
చాతకం నా. ఒక పక్షి, వాన కోయిల.
చాతుర్యం నా. నేర్పు, మెళకువ.
చాదస్తుడు నా. వెర్రిబాగులవాడు; ఎదుటివారికి విసుగు కలిగించే మనస్తత్వం కలవాడు; ఒకే విషయంపై అతిగా ప్రవర్తించేవాడు.
చాపం నా. ధనుస్సు, విల్లు; ధనూరాశి; వృత్తభాగం.
చాపలం నా. నిలుకడ లేకపోవడం, అస్థిరత్వం, చాంచల్యం; కంపం, వడకు; పొగరుబోతుతనం. రూ. చాపల్యం.
చామ వి. నలుపు. (ప్ర.) శ్యామ.
చామరం నా. వింజామరం.
చామరగ్రాహి నా. వింజామరం వీచేవాడు.
చామీకరం నా. బంగారం.
చారణుడు నా. వేగువాడు, వార్తాహరుడు; గూఢచారి.
చారు వి. మనోహరమైన, ఒప్పిదమైన; కాంతిగల; అందమైన.
చారుడు నా. చారణుడు. బ. చారులు.
చారువు నా. కుంకుమ పువ్వు; బృహస్పతి.
చారుహాసిని నా. నవ్వు ముఖంగల స్త్రీ; ఒక పద్యం.
చార్చికుడు నా. చర్చలో పాల్గొనేవాడు; విమర్శ విషయిక గ్రంధాలు చదివేవాడు.
చార్వాకుడు నా. లోకాయతం అనే నాస్తిక మతాన్ని వ్యాపింపజేసినవాడు, ఇతడు బృహస్పతి శిష్యుడు; చార్వాక మతస్థుడు. రూ. చార్వాకు.
చాలు క్రి. సరిపడు, సరిపోవు; సమాప్తమగు, ముగియు. నా. వరుస,

శ్రేణి, సమూహం, రాశి, పోగు; సీత, నాగటి రేఖ; సంవత్సరం (హిందీ : సాల్). రూ. సాలు.

చావడి నా. నడవ, వీధి గుమ్మానికి లోపలి గుమ్మానికి మధ్య ప్రదేశం; మండపం; కొలువు కూటం; శాల (ఎడ్ల చావడి).

చింత నా. దుఃఖం; తలపు, ఆలోచన; చింతచెట్టు.

చింతన నా. ఆలోచించడం; తలచుకోడం; మననం చేసుకోడం.

చింతాక్రాంతుడు నా. దిగులుతో ఉన్నవాడు.

చింతించు క్రి. వగచు, విచారించు, దుఃఖించు; ఆలోచించు; పరిశీలించు; ధ్యానించు.

చింత్యం నా. ఆలోచించదగినది; విచారించదగినది.

చిందరవందరచేయు క్రి. ముక్కలు ముక్కలుగా చేయు; చెల్లాచెదరుచేయు.

చిందాడు క్రి. (చిందు+ఆడు) గంతులువేయు, నాట్యంచేయు. రూ. చిందులాడు.

చిందు క్రి. ఒలుకు, తొణుకు; గంతు.

చిందులుదొక్కు క్రి. గంతులు వేయు, నర్తించు; చిర్రు బుర్రులాడు, కింది స్థాయి వాళ్ళమీద కోపంతో దుర్భాషలాడు.

చికాకు నా. విసుగు; కలత. రూ. చీకాకు.

చికిత్స నా. వైద్యం; విరుగుడు.

చికిలి వి. అందమైన; ప్రకాశించే; పదునైన. నా. మెరుగు; పదును.

చికుర వి. చంచలమైన.

చికురం నా. వెంట్రుక; కొండ; అరమోడ్పు కన్ను.

చిక్కం నా. సంచి; ఉట్టి; దూడలు మట్టి తినకుండా మూతికి కట్టే వల లాంటి సంచి.

చిక్కు క్రి కృశించు, క్షీణించు, సన్నమగు; తగులు; దొరకు; మిగులు; బద్ధుడగు; వశమగు, లొంగు. నా. మెలిక; ఇబ్బంది, సంకటం, ఆపద; ముడి, గ్రంధి; పట్టు; సంశయం, సందేహం.

చిక్కుప్రశ్న నా. చాలా కష్టం మీదగాని సమాధానం దొరకని ప్రశ్న.

చిక్కుముడి నా. చాలా కష్టం మీదగాని విడువడని ముడి లేదా సమస్య.

చిగురించు క్రి. చిగురువట్టు, చిగుర్చు, పల్లవించు; పెరుగు, వర్ధిల్లు. రూ. చిగిరించు.

చిగురు నా. పల్లవం, కిసలయం, కొత్తగా పుట్టే లేత ఆకు; దంతాల చుట్టూ ఉండే మెత్తని భాగం; గోళ్ళుచుట్టూ ఉండే మెత్తని భాగం. రూ. చివురు, ఇగురు, ఇవురు.

చిగురుబోడి నా. చిగురువలె మనోజ్ఞురాలైనది, స్త్రీ. రూ. చిగురుబోణి, చివురుబోడి, చివురుబోణి.

చిగురొత్తు క్రి. చిగురించు; మొలకెత్తు; అతిశయించు; అనురక్తమవు.

చిచ్చర నా. నిప్పు, అగ్ని.

చిచ్చరకంటి నా. అగ్నివంటి నేత్రం కలవాడు, శివుడు.

చిచ్చు నా. అగ్ని, నిప్పు; తాపం, ఉడుకు.

చిచ్చుపెట్టు క్రి. కలతలు సృష్టించు, మనస్పర్థలు కలిగించు, నాశనం చేయు, (స్నేహితుల మధ్య కొందరు చిచ్చుపెడతారు).

చిచ్చురపిడుగు నా. అగ్గిపిడుగు; చూసి రమ్మంటే కాల్చివచ్చే మనస్తత్వం కలవాడు. రూ. చిచ్చరపిడుగు.

చిడిముడి నా. కలత; కోపం.

చిత నా. చితి; పోగు.

చితక్కొట్టు క్రి. చితుకునట్లుగా కొట్టు, బాగా కొట్టు.

చితుకు క్రి. పళ్ళు మొదలైనవి నలిగి పోవు లేదా పగిలిపోవు.

చితుకులు నా. ఎండిన పుల్లలు, చిన్న చిన్న కట్టెలు. రూ. చిదుగులు.
చిత్తం నా. మనస్సు.
చిత్తజుడు నా. మన్మథుడు. ప. చిత్తభవుడు.
చిత్తభువు నా. - పై -
చిత్తశుద్ధి నా. నిజాయితి, స్వచ్ఛమైన మనస్సు, అనిన మాట ప్రకారం పనులు చేసే మనస్తత్వం.
చిత్తు నా. జ్ఞానం, చైతన్యం, ఎరుక; సమిధ, చితుకు; సరిచేయనిది.
చిత్రం నా. ఆశ్చర్యం; కాగితం మీద గాని బట్ట మీద గాని వేసిన బొమ్మ; సినిమా (చిత్రరంగం).
చిత్రభానువు నా. సూర్యుడు; అగ్ని.
చిత్రరథుడు నా. సూర్యుడు; ఇంద్రుడు.
చిత్రవధ నా. ఎక్కువగా బాధించి చంపడం; ఎక్కువగా బాధలకు గురిచేయడం.
చిత్రించు క్రి. బొమ్మలు వేయు, చిత్రం గీయు; వర్ణించు; చేయు.
చిదంబర రహస్యం నా. ఏమీలేనిది; అర్థం కానిది; కనిపించనిది.
చిదానందం నా. (చిత్+ఆనందం) ఆత్మానందం.
చిదియు క్రి. నలగు.
చిదుము క్రి. గిల్లు; కోయు; తుంచు; పొడుచు, గుచ్చు; నరకు, ఖండించు; వధించు, చంపు; వైచు.
చిద్రుపలు నా. చిన్న ముక్కలు. రూ. చిదురుపలు.
చిన్నతనం నా. బాల్యం; అవమానం.
చిన్ననాడు నా. బాల్యసమయం, చిన్నప్పుడు. రూ. చిన్నటనాడు.
చిన్నబుచ్చుకొను క్రి. అవమానంగా భావించుకొను.
చిన్మయం నా. (చిత్+మయం) జ్ఞానస్వరూపమైనది, ఆత్మస్వరూపమైనది; ఆధ్యాత్మికమైనది.
చిబుకం నా. గడ్డం. రూ. చీబుకం, చుబుకం.
చిబుకు క్రి. చప్పరించు.
చిర వి. శాశ్వతమైన.
చిరకాలం నా. చాలాకాలం, ఎల్లప్పుడు.
చిరస్మరణీయ వి. చిరకాలం స్మరింపదగిన.
చిరు వి. చిన్నదైన; అల్పమైన.
చిరుత వి. - పై - ; నా. బాలుడు; బాలిక; చిరుతపులి; చెక్కతాళం.
చిరుతప్రాయం నా. బాల్యం.
చిర్రుముర్రాడు క్రి. పెనగులాడు, దొమ్ములాడు, తొట్రుపడు; చీల్చు, భేదించు.
చిర్రుబుర్రులాడు క్రి. కోపాన్ని ప్రదర్శించు.
చివాలున క్రి.వి. వెంటనే, శీఘ్రంగా; హఠాత్తుగా.
చివ్వ నా. యుద్ధం, కలహం; సన్నటికొమ్ము; ఈటె.
చిహ్నం నా. గుర్తు.
చీటికిమాటికి అ. మాటిమాటికి; తగిన కారణం లేకుండా ప్రతి చిన్న విషయానికి.
చీరు క్రి. చీల్చు; గీరు; పిలుచు.
చుంచు నా. చిన్న జుట్టు, జూలు; నెమలి జుట్టు; చుంచెలుక.
చుంబనం నా. ముద్దు.
చుంబించు క్రి. ముద్దు పెట్టుకొను; తాకు. (భవనాలు ఆకాశాన్ని చుంబిస్తున్నాయి)
చుంబిత వి. ముద్దుపెట్టుకొన్న; తెలుసుకొన్న; తాకిన.
చేక్కెదురు నా. ప్రతికూలం.
చేట్టకుదురు నా. కుండ వంటివి నిలబడడానికి వాటి కింద ఉంచే చుట్ట. (గడ్డి, బట్ట మొ॥ వాటితో చుట్టినది)

చేట్టుముట్టు క్రి. ముట్టడించు; అన్నివైపుల నుంచి వచ్చి పట్టుకొను
చుబుకం నా. గడ్డం. రూ. చిబుకం.
చేరకపెట్టు క్రి. వాతపెట్టు; ఒక్క మాటతో గుణపారం చెప్పు. (కృతఘ్నుడికి చురక పెట్టే నేర్పు అందరికి ఉండదు.)
చేలకన వి. తేలికైన, బరువులేని; హీనమైన, గౌరవం లేని; పలుచన. నా. తేలిక; వేగం; హీనం. రూ. చులుకన.
చులుకం నా. పుడిసిలి, దోసిలి. రూ. చుళుకం.
చేచాయగా క్రి.వి. (చూపు+చాయ) సూచన ప్రాయంగా; లీలగా, స్పష్టాస్పష్టంగా; జాడగా.
చేచుకం నా. చనుమొన.
చేడ్కి నా. చూపు; కన్ను; పోలిక; రీతి. బ. చూడ్కులు.
చూతం నా. మామిడి. ప. ఆమ్రం.
చూత్కారం అ. చుయ్‌చుయ్ అనే ధ్వని.
చేపరులు నా. చూసేవారు.
చేరగొను క్రి. కొల్లగొట్టు; ఆకట్టుకొను.
చూషణ నా. జుర్రడం, పీల్చడం, తాగడం.
చెండు నా. బంతి.
చెందొవ నా. (చెన్ను+తొవ) ఎర్ర కలువ.
చెంప నా. కపోలం; పార్శ్వం, పక్క
చెక్కిలి నా. - పై -
చెక్కు నా. చెక్కిలి, గండ స్థలం; ఫలకం, చెక్క; చెట్టు బెరడు.
చెచ్చెర క్రి.వి. శీఘ్రంగా, వేగంగా.
చెట్టపట్టాలు వేసుకొను క్రి. చేయిచేయి కలుపుకొను; ఒకరి భుజం మీద ఒకరు చేయి వేసికొను, జతకట్టుకొను; అన్యోన్యంగా ఉండు.
చెట్టవట్టు క్రి. పెళ్ళి చేసికొను.
చెట్టుప నా. రెక్క. రూ. చట్టుప.
చెణుకు నా. చమత్కారం.
చెనకు క్రి. తాకు, ముట్టుకొను; ఎదిరించు, ఎదుర్కొను; రేపు, రేగజేయు; ద్వేషించు.
చెనటి వి. వ్యర్థమైన; శూన్యమైన; కఠినమైన; వట్టిదైన; క్రూరమైన; నీచమైన; కుత్సితమైన. నా. అదృష్టం లేనివాడు. రూ. చెన్నటి.
చెన్ను నా. అందం; ఎరుపు; శోభ, కాంతి; విలాసం; విధం.
చెన్నుమీరు క్రి. ఒప్పు.
చెప్పుచేతలు నా. ఆధీనం; చెప్పినట్లు వినడం.
చెయిదం నా. పని, చేష్ట రూ. చెయ్దం, చైదం.
చెయిది నా. - పై - రూ. చెయ్ది.
చెయివు నా. - పై -
చెరగు నా. బట్ట అంచు; కొంగు; దిక్కు; కొన; వస్త్రం; భాగం.
చెరచు క్రి. చెడగొట్టు, పాడుచేయు; చంపు, నశింపజేయు; మానభంగం చేయు.
చెరుపు నా. చేటు, హాని.
చెలగు క్రి. విజృంభించు; వికసించు; వ్యాపించు; మ్రోయు; సింహనాదం చేయు; సంతోషించు; ఒప్పు. రూ. చెలంగు
చెలమ నా. నీళ్ళు ఊరడానికి తవ్విన గుంట.
చెలరేగు క్రి. ఎక్కువగా విజృంభించు.
చెలిమి నా. స్నేహం, అనురాగం. ప. కూరిమి.
చెలువం నా. అందం, సౌందర్యం; సొగసు; కాంతి; ప్రకాశం. రూ. చెలువు, చెల్వం.
చెలువారు క్రి. ఒప్పు.
చేకురు క్రి. లభించు, దొరకు; సిద్ధించు, ఫలించు; కలుగు; నెరవేరు. రూ. చేకూరు.
చేకొను క్రి. గ్రహించు; ఆదరించు; జయించు; తోడ్కొను; పొందు; పెళ్లాడు; రక్షించు.
చేజారిపోవు నా. అదుపు తప్పిపోవు, అధీనం నుంచి తొలగిపోవు.

చేజిక్కు క్రి. లభించు, దొరకు.
చేద్పడు క్రి. బాధపడు; చలించు.
చేద్పాటు నా. ఆపద; బాధ, కష్టం.
చేతం నా. మనస్సు; జ్ఞానం. రూ. చేతస్సు.
చేతస్కుడు నా. హృదయం కలవాడు.
చేతివాటం నా. చిన్న చిన్న దొంగతనాలు చేసే అలవాటు; కొందరు పిల్లలలో ఉండే తోటివారిని కొట్టే లక్షణం.
చేతులారంగ క్రి.వి. చేతులు నిండుగా.
చేదోడువాదోడు నా. సహాయం. (చేతిసాయం, మాటసాయం.)
చేదోయి నా. రెండు చేతులు.
చేపట్టు క్రి. చేతితో పట్టుకొను; ప్రారంభించు; నిర్వహించు; స్వీకరించు; ఆశ్రయించు; పూను, వహించు; పెళ్ళాడు; ధరించు. నా. అవలంబం; అనుగ్రహం; స్థానం.
చేబూను క్రి. చేయడానికి పూనుకొను, ప్రయత్నించు.
చేరుగడ నా. సమీపం.
చేరుబడి నా. - పై -
చేలం నా. వస్త్రం, బట్ట. ప. వలువ.
చేలాంచలం నా. కొంగు కొస, కొంగు అంచు.
చేవ నా. బలం; సారం; పొగరు.
చేష్ట నా. పని, కార్యం; నడవడి.
చేష్టిత వి. చేష్టగల.
చైతన్యం నా. జాగృతి, మేలుకొలుపు; జ్ఞానం, తెలివి; ప్రాణం, జీవం; ప్రకృతి.
చైత్యం నా. బౌద్ధస్తూపం; యజ్ఞశాల; దేవాలయం.
చొక్కం వి. దోషం లేని; స్వచ్ఛమైన.
చొక్కు క్రి. పరవశమవు; వలపుగొను; లొంగు. వి. శుష్కమైన, ఎండిన. నా. పారవశ్యం; వలపు; మత్తు; మూర్ఛ.
చొచ్చు క్రి. ప్రవేశించు; చొరబడు; వెళ్ళు; మొదలుపెట్టు.
చొరబడు క్రి. ప్రవేశించు, చొచ్చు; కలబడు.
చొరబాటు నా. ప్రవేశించడం.
చొరబారు క్రి. చొరబడు.
చొరవ నా. సాహసం, తెగింపు; బుద్ధి కుశలత; ప్రవేశం; రుచి.
చోదకుడు నా. తోలేవాడు; ప్రేరేపించేవాడు.
చోదనం నా. తోలడం; ప్రేరేపించడం, చైతన్యం కలిగించడం.
చోదితుడు నా. ప్రోత్సహించబడినవాడు; ప్రేరేపించబడినవాడు.
చోద్యం నా. వింత, ఆశ్చర్యం.
చోరుడు నా. దొంగ.
చోష్యం నా. పీల్చదగిన పదార్థం.
చౌకచేయు క్రి. తక్కువగా చూచు, అగౌరవంగా చూచు.
చౌర్యం నా. దొంగతనం.
చ్యవనం నా. జారడం; కారడం; పోవడం.
చ్యవమాన వి. జారుచున్న; కారుచున్న; పోతున్న.
చ్యుత వి. జారిన, కారిన, పోయిన.
చ్యుతి నా. జారడం, కారడం, పోవడం.
ఛట నా. వరుస; గుంపు, సమూహం; కాంతి.
ఛత్రం నా. గొడుగు; కప్పు, ఆచ్ఛాదన.
ఛదం నా. కప్పు, కప్పేది; ఆకు; రెక్క రూ. ఛదనం.
ఛవి నా. కాంతి; కిరణం.
ఛాత్రుడు నా. శిష్యుడు.
ఛాయ నా. నీడ; కాంతి; శోభ; వరుస; వర్ణం; సూర్యుని భార్య; రక్షణం; ప్రతిబింబం.
ఛేదించు క్రి. నరకు; తుంచు; పగలగొట్టు.

జ ఝ

జెంకు క్రి. భయపడు; సంకోచపడు; వెనుకాడు. నా. భయం; సంకోచం. (ప్ర.) శంక.
జంగమ వి. చలించే, కదిలే; నడిచే.
జంఘ నా. పిక్క
జంఘాలుడు నా. వేగంగా నడిచేవాడు.
జెంత్రం నా. సూత్రం. (ప్ర.) యంత్రం.
జెంత్రగాడు నా. సూత్రకారుడు, బొమ్మలను తాడుతో (సూత్రం) కట్టి ఆడించేవాడు.
జంబుకం నా. నక్క; నేరేడు; ఒక ద్వీపం. రూ. జంబూకం.
జెక్కవ నా. చక్రవాక పక్షి. రూ. జెక్కువ
జెక్కులు నా. దేవతలలో ఒక తెగ. (ప్ర.) యక్షులు.
జగజెట్టి నా. గొప్ప శూరుడు, ఎదురులేనివాడు. రూ. జగజ్జెట్టి.
జెగడం నా. కలహం, యుద్ధం.
జగతి నా. లోకం. రూ. జగత్తు, జగము.
జగద్విఖ్యాత వి. ప్రపంచ ప్రసిద్ధమైన.
జగద్విదిత వి. లోకానికి తెలిసిన.
జఘనం నా. మొల, నడుము; పిర్ర.
జట నా. జెడ; ఊడ.
జటాజూటం నా. జడల గుంపు.
జటాధరుడు నా. శివుడు.
జటాధారి నా. ముని.
జటిల వి. జడలున్న; క్లిష్టమైన; దట్టమైన.
జటిలుడు నా. జడధారి, ముని; లొంగనివాడు.
జట్టి నా. కయ్యం, తగువు; వెల; అమ్మకం.
జఠరం నా. కడుపు, ఉదరం. ప. కుక్షి.
జడత నా. చలనం లేకపోవడం, మొద్దుబారడం.
జడి నా. ముసురు, విడవకుండా కురిసేవాన, జడివాన; (వాన) ధార; బాధ.
జడిగొను క్రి. నిరంతరమగు; అతిశయించు.
జెడియు క్రి. భయపడు; చలించు, వడకు; మ్రోగు.
జడుడు నా. చలనం లేనివాడు; తెలివి లేనివాడు.
జెడుపు నా. భయం.
జెతనం నా. ప్రయత్నం. (ప్ర.) యత్నం.
జనకుడు నా. తండ్రి; రామాయణంలో మిథిలా నగరం రాజు, సీతాదేవి తండ్రి; పుట్టించేవాడు.
జనత నా. జనులు, జన సమూహం.
జననం నా. పుట్టుక; వంశం.
జనని నా. తల్లి; దయ. ప. జనయిత్రి, మాత.
జనపదం నా. గ్రామం; దేశం. రూ. జానపదం
జనపదుడు నా. పల్లెటూరివాడు. రూ. జానపదుడు.
జనయిత నా. తండ్రి, జనకుడు.
జనయిత్రి నా. తల్లి, జనని.
జనరంజక వి. జనులకు ఆనందం కలిగించే.
జనశ్రుతి నా. జనులు చెప్పుకొనే వృత్తాంతం.
జనార్దనుడు నా. విష్ణువు.
జనించు క్రి. పుట్టు.
జనిత వి. పుట్టిన.
జెన్నం నా. హోమం. (ప్ర.) యజ్ఞం.
జన్మం నా. పుట్టుక, ఉద్భవం.
జపం నా. వేదాధ్యయనం; మంత్రాన్ని పఠించడం. (మనస్సులోనే చేసుకొనేది)
జపించు క్రి. జపం చేయు.
జెముడు నా. (ప్ర.) యముడు.
జెమున నా. (ప్ర.) యమున.
జెమ్మి నా. శమీవృక్షం.
జయ నా. పార్వతి; మహాభారతం; ఒక సంవత్సరం.

జయం నా. గెలుపు; సాఫల్యం; భారతం.
జయంతి నా. పార్వతి; ఇంద్రుని కూతురు; జన్మదినం.
జయంతుడు నా. శివుడు; ఇంద్రుని కొడుకు; భీముడు.
జయంత్యుత్సవం నా. (జయంతి+ఉత్సవం) జన్మదినంనాడు చేసే ఉత్సవం.
జయకేతనం నా. జయాన్ని సూచించే జెండా లేదా సంకేతం.
జయపెట్టు క్రి. జయ జయ మను.
జయవారం నా. మంగళవారం.
జర నా. ముసలితనం; ఒక రాక్షసి.
జేరుగుబాటు నా. ఇతరుల సహాయంతో దర్జాగా జరిగే జీవనం.
జర్జరిత వి. శిథిలమైన; చిల్లులుపడిన, తూట్లుపడిన.
జలం నా. నీరు. ప. ఉదకం, సలిలం.
జలకమాడు క్రి. స్నానంచేయు.
జలచరం నా. నీటిలో సంచరించే జంతువు.
జలజం నా. పద్మం, తామర; శంఖం.
జలజాకరం నా. (జలజ+ఆకరం) పద్మాలకు నిలయం, సరస్సు.
జలజాక్షి నా. పద్మాలవంటి కన్నులుకలది, స్త్రీ.
జలదం నా. మేఘం, మబ్బు.
జలధరం నా. - పై -
జలధి నా. సముద్రం. ప. కడలి, అర్ణవం, అబ్ధి, పయోధి.
జలనిధి నా. - పై -
జలరుహనాభుడు నా. పద్మం నాభిలో కలవాడు, విష్ణువు.
జలసమాధి నా. నీటిలో సమాధి అయిపోవడం, నీటిలో మునిగి చనిపోవడం.
జలాశయం నా. చెరువు, తటాకం.
జేల్లుకొను క్రి. తొందరపడు.
జవ వి. వడిగల. నా. వేగం, వడి. రూ. జవం.
జేవనిక నా. తెర. (ప్ర.) యవనిక.
జవరాలు నా. స్త్రీ, యువతి.
జవసత్వాలు నా. వేగమూ శక్తీ.
జవాది నా. సంకుమదం (సుగంధ ద్రవ్యం). రూ. జవ్వాది, జవ్వాజి.
జేవురు క్రి. కొట్టు; చెదరినవి పోగుచేయు; తొలగించు.
జేవురుకొను క్రి. ప్రేమతో దగ్గరకు తీసికొను, దొరికినమటుక్కి పోగుచేసికొను.
జేవ్వనం నా. (ప్ర.) యౌవనం.
జేవ్వని నా. యౌవనవతి.
జహ్నువు నా. ఒకానొక రాజర్షి; విష్ణువు.
జాంబూనదం నా. బంగారం; ఉమ్మెత్త.
జాగరం నా. మేల్కొని ఉండడం; ప్రమాదం లేకపోవడం; హెచ్చరిక. రూ. జాగారం, జాగరణం.
జాగరూకుడు నా. జాగ్రత్తగా ఉండేవాడు; మేల్కొని ఉండేవాడు.
జాగృతం నా. మేల్కొల్పు, చైతన్యం.
జాడ్యం నా. జబ్బు, రోగం; జడత, మందం.
జాతకర్మం నా. పుట్టినప్పుడు చేసే క్రియ.
జాతర నా. ఉత్సవం, తిరునాళ్ళు.
జాతరూప వి. పుట్టిన రూపంగల.
జాతరూపం నా. బంగారం.
జాతవేదుడు నా. ప్రజ్ఞావంతుడు; అగ్ని; సూర్యుడు. రూ. జాతవేదసుడు.
జాతీయ వి. జాతికంతకు చెందిన, దేశానికంతకు చెందిన.
జాతీయం నా. పలుకుబడి, నుడికారం; జాతికి లేదా దేశానికి చెందినది.
జాతీయగీతం నా. దేశాన్ని వర్ణిస్తూ దేశభక్తిని ప్రబోధించే గేయం; ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన గీతం.

జాతీయత నా. ఒక జాతి అనే గుర్తింపు.
జాతీయ సంపద నా. దేశ సంపద, జాతికి చెందిన లేదా ప్రభుత్వానికి చెందిన సొత్తు.
జాత్యంధుడు నా. పుట్టుగుడ్డి.
జానపదం నా. జనపదం.
జానపదుడు నా. జనపదుడు.
జానువు నా. మోకాలు. బ. జానులు, జానువులు
జాన్వీతుడు నా. పిక్కబలం ఉన్నవాడు.
జాడ్యం నా. జాగు, ఆలస్యం.
జామాత నా. అల్లుడు; పెనిమిటి.
జాయమాన వి. కలుగుతున్న; పుడుతున్న.
జారకామిని నా. వేశ్య.
జారవిడుచు క్రి. జారునట్లుగా వదలిపెట్టు, పారవేయు.
జారిణి నా. రంకుటాలు, వ్యభిచరించెడి స్త్రీ.
జారుడు నా. వ్యభిరించెడి పురుషుడు.
జారుడు నా. జారిపోవడం, జారడం.
జాలం నా. సమూహం, సముదాయం (గ్రంథజాలం); కిటికి; వల; మొగ్గ; కపటం; మాయ.
జాలకం నా. మొగ్గ, మొగ్గల సమూహం; వల; పక్షిగూడు; కపటం; కిటికి.
జాలపాదం నా. బాతు; హంస.
జాలువారు క్రి. ప్రవహించు.
జాస్తి వి. ఎక్కువ, అధికం.
జాహ్నవి నా. జహ్నుని వలన పుట్టినది, గంగా నది, మిన్నేరు.
జిగి నా. కాంతి, చల్లని వెలుగు. బ. జిగులు.
జిగీష నా. జయించాలనే కోరిక; ప్రయత్నం; అతిశయం.
జిగీషువు నా. జయించాలనే కోరిక గలవాడు. రూ. జిగీషుడు
జిజ్ఞాస నా. తెలుసుకోవాలనే కోరిక.
జిజ్ఞాసువు నా. తెలియగోరువాడు.
జితేంద్రియుడు నా. ఇంద్రియ నిగ్రహం గలవాడు.
జిత్తు నా. మోసం, మాయ.
జిత్తులమారి నా. మోసాలు చేసేవాడు, మాయలమారి.
జిలుగు వి. ఇంపైన; సుకుమారమైన, సున్నితమైన, సన్ననైన. నా. ఇంపు; సన్నని వస్త్రం, పల్చటి వస్త్రం; గొలుసుకట్టు వ్రాత; చిక్కు రూ. జిలువు.
జిష్ణువు నా. జయశీలుడు; విష్ణువు; అగ్ని; ఇంద్రుడు; అర్జునుడు; సూర్యుడు. రూ. జిష్ణుడు.
జిహ్వ నా. నాలుక. రూ. జిహ్వక.
జిహ్వాచాపల్యం నా. తినాలనే కోరిక.
జీను నా. లంగరు; గుర్రంమీద ఎక్కి కూర్చునే టప్పుడు వేసుకునే మెత్త.
జీమూతం నా. మేఘం; కొండ.
జీరాడు క్రి. వస్త్రపుకొంగు నేలకు తగిలి రాసుకొను.
జీర్ణ వి. అరిగిన; పాత; చినిగిన; శిథిలమైన.
జీర్ణవస్త్రం నా. పల్చటి పాతబట్ట, చినిగిన బట్ట.
జీవగర్ర నా. జీవనాధారం, జీవనౌషధం.
జీవచ్ఛవం నా. బతికి ఉండి చచ్చినవానితో సమానమైనవాడు; చేవలేనివాడు.
జీవనం నా. నీళ్ళు; బతుకు; బతుకుతెరువు.
జీవనది నా. అన్ని కాలాల్లోను ప్రవహించేనది.
జీవన్ముక్తుడు నా. జీవించి ఉండీ ముక్తి పొందిన వాడు, జీవిస్తూ బ్రహ్మజ్ఞానాన్ని పొందినవాడు.
జీవన్మృతుడు నా. జీవించి ఉండీ చచ్చినవానితో సమానుడు, జీవచ్ఛవం.
జీవాతువు నా. జీవగర్ర, బతుకు.
జీవాత్మ నా. జీవుడు. రూ. జీవాత్ముడు.
జీవిక నా. బతుకుతెరువు.

జీవితం నా. బతుకు; జీతం, వేతనం.
జీవితకాలం నా. ఆయువు, జీవించిఉండే కాలం.
జీవితసత్యం నా. బతికి ఉన్నకాలానికి చెందిన అనుభవాల నుంచి నేర్చుకొన్నది.
జీవితేశుడు నా. (జీవిత+ఈశుడు) ప్రాణనాథుడు; యముడు.
జుగుప్స నా. రోత, అసహ్యం.
జూటం నా. జుట్టు ముడి.
జృంభణం నా. వికాసం; అతిశయం; ప్రకాశం; అవులింత; ఒళ్లు విరుచుకోడం.
జృంభమాణ వి. విజృంభిస్తున్న.
జెట్టి నా. మల్లుడు, శూరుడు; శ్రేష్ఠుడు.
జెల నా. భూమిలో నుంచి పైకి ఊరే జలధార. రూ. జల.
జేగంట నా. విజయ చిహ్నంగా వాయించే పెద్దగంట.
జేగీయమాన వి. ప్రకాశిస్తున్న.
జేగురు వి. ఎఱ్ఱని. నా. ఎరుపు. రూ. జేవురు.
జేజే నా. జయము జయము; నమస్కారం; దేవుడు; జయ జయ ధ్వని. బ. జేజేలు.
జైత్రయాత్ర నా. విజయాలను సాధించుకొంటూ ముందుకు వెళ్ళడం.
జొంపం నా. గుబురుగా ఉండే మొక్కలు/కొమ్మలు.
జోక్యం చేసుకోడం నా. సంబంధం కల్పించుకోడం, కలగజేసుకోడం, తలదూర్చడం. (ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకూడదు)
జోగి నా. సాధువు; భిక్షకుడు, యాచకుడు; భిక్షువు. (ప్ర.) యోగి.
జోతం నా. నమస్కారం. రూ. జోత.
జోదు నా. యోధుడు, యుద్ధం చేసేవాడు.
జోరు నా. వేగం; బలం; వాన కురవడంలోని ధ్వని అనుకరణ.
జోలి నా. వైపు; సంబంధం; పని; రీతి; గాథ; సంచీ.
జోసరచు క్రి. (జో+చరచు) జోకొట్టు.
జోస్యం నా. జ్యోతిషం.
జోలునేత నా. జంట పోగుల నేత. రూ. జవులునేత.
జ్ఞప్తి నా. తెలివి; తలపు; జ్ఞాపకం, గుర్తు.
జ్ఞాతం నా. తెలియబడినది; తెలివి, జ్ఞానం.
జ్ఞాతి నా. దాయాది (ఒకే వంశానికి చెందిన వానిగా తెలిపే బంధువాచక పదం); తండ్రి.
జ్ఞానోదయం నా. (జ్ఞాన+ఉదయం) తెలివి కలగడం; బుద్ధి తెలిసిరావడం.
జ్ఞాపిక నా. గుర్తుకోసం ఇచ్చే కానుక.
జ్ఞేయ వి. తెలియదగిన.
జ్యా నా. వింటినారి; నేల; తల్లి.
జ్యేష్ఠ నా. ఒక నక్షత్రం; ఒక నెల; (నిందార్థంలో) పెద్దమ్మ, దరిద్ర దేవత.
జ్యేష్ఠుడు నా. అగ్రజుడు; మిక్కిలి పెద్దవాడు, వృద్ధుడు; మిక్కిలి శ్రేష్ఠుడు.
జ్యోతి నా. కాంతి; దీపం.
జ్యోతిరింగణం నా. మిణుగురు పురుగు. రూ. జ్యోతిరింగం.
జ్యోతిర్మయం నా. వెలుగుతో నిండినది.
జ్యోతిషం నా. జ్యోతిశ్శాస్త్రం. (వి.) జోస్యం.
జ్యోతిష్మంతుడు నా. సూర్యుడు.
జ్యోత్స్న నా. వెన్నెల; వెన్నెల రేయి.
జ్యోత్స్నిక నా. జ్యోత్స్న.
జ్వలనం నా. అగ్ని, మంట, జ్వాల.
జ్వలనుడు నా. మండే స్వభావం ఉన్నవాడు, అగ్నిహోత్రుడు.
జ్వలించు క్రి. మండు; ప్రకాశించు.
జ్వలిత వి. మండిన; ప్రకాశించిన.
జ్వాల నా. మంట, అగ్నికీల.

జ్వాలాముఖి నా. అగ్నిపర్వతం; ఒక దేవత.

ఝంకారం నా. తుమ్మెదలు చేసే ధ్వని.

ఝంకృతి నా. - పై -

ఝంఝ నా. వానగాలి, పెనుగాలి.

ఝంఝామారుతం నా. వానతో కూడిన పెనుగాలి. రూ. ఝంఝానిలం.

ఝటితి అ. తొందరగా, శీఘ్రంగా. రూ. ఝడితి.

ఝరం నా. సెలయేరు, ప్రవాహం.

ఝరి నా. - పై - బ. ఝరులు.

ఝషం నా. చేప; మొసలి; అడవి. రూ. ఝష.

ట ర

టంకం నా. పదహారు డబ్బుల బంగారు నాణెం, దీనారం; వెలిగారం; గడ్డపార; కత్తి; కత్తిఒర; కోపం.

టంకసాల నా. నాణాలు ముద్రించే చోటు.

టంకారం నా. వింటినారి ధ్వని; ఆశ్చర్యం; ప్రసిద్ధి.

టంకృతి నా. - పై -

టక్కరి నా. మోసగాడు, మోసగత్తె.

టక్కియం నా. ధ్వజం. రూ. టక్కెం, టెక్కెం, టెక్కియం.

టక్కు నా. మోసం, వంచన.

టిప్పణం నా. టీకకు టీక. రూ. టిప్పణి.

టీక నా. అర్థ వివరణ.

టూకీగా క్రి.వి. సంగ్రహంగా.

టెక్కు నా. గర్వం.

టెక్కెం నా. ధ్వజం, జెండా.

టోకు నా. మొత్తం.

రపీమని అ. వెంటనే, అకస్మాత్తుగా.

రావు నా. చోటు, నెలవు, తావు, స్థానం.

రికాణా నా. ఆశ్రయం.

రీవి నా. హుందా; వైభవం.

రేవ నా. ఒప్పిదం; విధం.

డ ఢ

దంగైపోవు క్రి నిశ్చేష్టుడగు.
దంబం నా. కాంతి, బడాయి, స్థితికి మించిన వేషం.
దంబు నా. కాంతి; గర్వం; విధం; కపటం.
దగ్గరు క్రి. సమీపించు. రూ. దగ్గరు.
దగ్గుత్తిక నా. (దగ్గు+కుత్తిక) గద్గద స్వరం.
దప్పి నా. దాహం; శ్రమ. రూ. దప్పి.
దబ్బాటు అ. అకస్మాత్తుగా.
దమరుకం నా. ఒక చర్మ వాద్య విశేషం.
దయ్యు క్రి. అలయు, బడలికచెందు, కృశించు, బలహీనమగు.
దస్సిపోవు క్రి. అలసిపోవు.
డా వి. ఎడమ.
డాకడ నా. ఎడమ వైపు; ఉత్తర దిక్కు.
డాకన్ను నా. ఎడమ కన్ను.
దాగు క్రి. మరుగున ఉండు, దాక్కొను. నా. గుర్తు, మచ్చ రూ. దాగు.
డాపల నా. ఎడమ వైపు. రూ. దాపల.
డాపు నా. సమీపం. రూ. దాపు.
డాబు నా. దంబం, దంభం, బడాయి.
డాయంబోయి క్రి. సమీపించి.
డాయు క్రి. సమీపించు; ప్రవేశించు; తాకు; పొందు; కలియు. రూ. దాయు.
డాలు నా. కాంతి; రంగు; జెండా.
డింగరీడు నా. సేవకుడు; భక్తుడు.
డిండిమం నా. వాద్యవిశేషం.
డిండీరం నా. నురుగు, ఫేనం.
డిందు క్రి. అడగు; కుంగిపోవడం, కుంగు; ఇంకు.
డింభం నా. పిల్ల; గుడ్డు. రూ. డింభకం.
డింభకుడు నా. బాలకుడు.
డిగ్గియ నా. నడబావి.
డిగ్గు క్రి. దిగు; తగ్గు; కిందకివచ్చు.
డిల్లపడు క్రి. బలహీనపడు.
డుల్లు క్రి. రాలు, ఊడిపడు; విడుచు. రూ. దుల్లు.
డెందం నా. హృదయం, మనస్సు. ప. ఎద, ఎడద.
డెప్పరం వి. సహించరాని; ఆపద కలిగించే; ఆశ్చర్యం కలిగించే. నా. ఆపద. రూ. దెప్పరం.
డొగరు నా. అపరాధం; నింద.
డోల నా. ఉయ్యాల; సందేహం.
డోలనం నా. ఊగడం; ఊపడం.
డోలాయమానం నా. ఊగిసలాట, ఎటూ తేల్చుకోలేని స్థితి.
డోలిక నా. ఉయ్యాల, ఉయ్యాలవంటి అందలం.
ఢంక నా. ఒక రకం చర్మవాద్యం.
ఢక్క నా. - పై - రూ. దక్క ఢక్కా
ఢక్కాముక్కీలు తిను క్రి. జీవితంలో ఆటుపోట్లు ఎదుర్కొను, ఎదురు దెబ్బలు తిను.
ఢాక నా. పరాక్రమం; ఉత్సాహం.
ఢులి నా. ఆడ తాబేలు. రూ. ఢుళి.
ఢోకా నా. మోసం; లోటు; ప్రమాదం.

త

తంట నా. కలహం; చాడీ. రూ. తంటా.
తంటాలుపడు క్రి. కష్టాలుపడు; లక్ష్యసిద్ధికై శ్రమించు.
తండులం నా. బియ్యం.
తండోపతండాలు అ. గుంపులు గుంపులు, కోకొల్లలు.
తంతి నా. లోహపు తీగ.
తంతు నా. తంత్రం; కార్యక్రమం; ఉపాయం.
తంత్రి నా. తంతి, తీగ; కంతి; నరం; తాడు.
తంపర నా. గుంపు (తామర తంపర, తేగల తంపర); సమూహం.
తంబుర నా. తంత్రీ వాద్యవిశేషం, శ్రుతి కోసమైన వాద్యం. రూ. తంబురా.
తక్క అ. తప్ప, కాక.
తక్కిడి నా. మోసం; మోసగాడు. ప. కపటం, వంచన.
తక్కు క్రి. విడుచు; మానుకొను; మోసగించు; తక్కువవు; అణగు; మిగులు. వి. వేరొక్కటైన. నా. మోసం; మిగులు; విలాసం; కులుకు; అసత్యం.
తక్కొను క్రి. (తల+కొను) పూను, ప్రయత్నించు.
తక్కొరుడు నా. వేరొకడు, ఇతరుడు.
తగరం నా. ఒక లోహం.
తగరు నా. పొట్టేలు.
తగవరి నా. న్యాయాధికారి.
తగవు నా. న్యాయం; జగడం; పెళ్ళి సమయంలో పెళ్ళికూతురికి తల్లిదండ్రులు ఇచ్చే బహుమానం. రూ. తగువు.
తగు క్రి. యుక్తమగు.
తగులం నా. మోహం, వలపు, కోరిక.
తగులబెట్టు క్రి. తగిలించు, తాకించు; కాల్చు.
తగులు క్రి. కూడు, వెంబడించు, వెన్నంటు; మోహించు; ఆసక్తిచెందు; పూనిక వహించు. నా. ఆసక్తి; మోహం; పూనిక. రూ. తవులు.
తగులుకొను క్రి. అంటుకొను, తాకు; మోహించు.
తటం నా. ఏటి ఒడ్డు; ప్రదేశం.
తటపటాయించు క్రి. సందేహించు, ఎటూ తేల్చుకోలేకపోవు.
తటస్థం వి. సమీపంలో ఉన్న; ఒనగూడిన; ఎటు వైపు మొగ్గకుండా ఉన్న. నా. ఒడ్డున ఉండడం; ఎటూమొగ్గకుండా ఉండడం; ఉదాసీనత.
తటస్థించు క్రి. కలుగు, ఏర్పడు; సమీపించు.
తటస్థుడు నా. న్యాయస్థుడు; ఎటువైపుకు చెందనివాడు; ఉదాసీనుడు.
తటాకం నా. చెరువు. ప. సరస్సు, కొలను.
తటాలున క్రి.వి. అతిశీఘ్రంగా, వెంటనే, అకస్మికంగా, హఠాత్తుగా. రూ. తటాన.
తటి నా. ఏటి ఒడ్డు; ప్రదేశం.
తటిత్తు నా. మెరుపు, విద్యుత్తు.
తటిని నా. తటం గలది, నది, ఏరు.
తటిల్లత నా. మెరుపు తీగ.
తటుక్కున క్రి.వి. తటాలున. రూ. తటుకున
తట్టుకొను క్రి. ఓర్మి కలిగి ఉండు, సహించు.
తడబడు క్రి. తొట్రుపాటుపడు, తబ్బిబ్బు అగు; చలించు, కలహించు; తారుమారు అగు; జంకు, వెనుకాడు, సందేహించు; పొరపడు.
తడబాటు నా. తొట్రుపాటు, తబ్బిబ్బు.
తడయు క్రి. ఆలస్యంచేయు; ఉండు.
తడవ అ. మారు, సారి, పర్యాయం. (ఒక తడవ, తడవ తడవకు.)
తడవు క్రి. నిమురు, చేతితో దువ్వు; వెదకు, అన్వేషించు. వి. దీర్ఘమైన, చిరమైన. నా. ఆలస్యం, జాగు; కొంతకాలం, కొంతసేపు.

తడసి క్రి. ఆలస్యం చేసి.
తడి నా. తేమ, ఆర్ద్రత.
తడియు క్రి. తేమ అగు, ఆర్ద్రమగు
తడిసి క్రి. తడిసిపోయి.
తడుము క్రి. నిమురు; వెదకు
తతంగం నా. కార్యక్రమం.
తతి నా. తగిన సమయం; సమూహం.
తత్తర వి. తొందరపడిన. నా. తొందర, కలవరం, సంభ్రమం.
తత్తరపడు క్రి. తొందరపడు; కలతపడు.
తత్తరపాటు నా. తొందరపాటు, తొట్రుపాటు, కలవరపాటు.
తత్క్షణం అ. ఆ క్షణం, అప్పటి కప్పుడు, వెంటనే. రూ. తక్షణం.
తత్త్వం నా. దాని స్వభావం, యధార్థ్యం, అసలు స్వరూపం; బ్రహ్మం; సారం.
తత్పర వి. అదే ఉత్తమంగా ఉండే; ఆసక్తి గల.
తథ్యం నా. సత్యం, యధార్థ్యం, నిజం.
తథా అ. అట్లు, ఆ ప్రకారంగా.
తథాగతుడు నా. బుద్ధుడు.
తథాస్తు అ. అట్లే అగుగాక.
తదనంతరం అ. దాని తరువాత, వాని తరువాత; మరణించిన తర్వాత.
తద్ద అ. మిక్కిలి, అత్యంతం.
తద్ధర్మ వి. అదియే ధర్మంగా గల, స్వాభావిక ధర్మాన్ని తెలిపే.
తద్ధర్మం నా. ఆ ధర్మం; దాని ధర్మం.
తనయ నా. కూతురు.
తనయుడు నా. కొడుకు.
తనరారు క్రి. ఒప్పు; అతిశయించు; విజృంభించు; పేరుపొందు.
తనరు క్రి. ఒప్పు; ప్రకాశించు; అతిశయించు; పెరుగు; ఉప్పొంగు. రూ. తనరుచు, తనర్చు.
తనియు క్రి. తృప్తిపడు, అపోవు.
తనివి నా. తృప్తి.
తనివి తీరు క్రి. తృప్తి కలుగు.
తనిసి క్రి. తృప్తిపడి, తృప్తినొంది.
తనుతర వి. మిక్కిలి సన్నని.
తనుపు క్రి. తృప్తి కలిగించు, తనియజేయు. వి. చల్లనైన, ఇంపైన. నా. తనివి; సంతృప్తి; తడి; చల్లదనం.
తనుమధ్య నా. సన్నని నడుము గలది; స్త్రీ.
తనువు వి. చిన్నదైన, సన్ననైన. నా. దేహం, మేను, శరీరం.
తనువు చాలించు క్రి. మరణించు.
తనూజ నా. కూతురు. రూ. తనుజ.
తనూజుడు నా. కుమారుడు. రూ. తనుజుడు.
తనూభవ నా. తనూజ.
తన్మయం నా. మైమరపు.
తన్వంగి నా. స్త్రీ, ఉవిద, పడతి.
తన్వి నా. స్త్రీ; తృప్తి, తనివి.
తపన నా. తాపం, వేడి; ఆర్తి.
తపనీయం వి. కాచదగిన; ఆచరించదగిన. నా. బంగారం.
తపనుడు నా. సూర్యుడు; అగస్త్యుడు; అగ్ని.
తపశ్శక్తి నా.(తపః+శక్తి) తపస్సువలన కలిగిన శక్తి.
తపించు క్రి. తాపం పొందు; మథనపడు. రూ. తపియించు.
తప్త వి. తపింపచేయబడిన, కాచబడిన, కాల్చబడిన.
తప్పజూచు క్రి. తప్పునట్లు చూచు.
తప్పిదం నా. పొరపాటు.
తమం నా. చీకటి; అజ్ఞానం; ఒక గుణం. ప. ఇరులు, అంధకారం. రూ. తమస్సు.
తమకం నా. మోహం; త్వర; ఉత్కంఠ.
తమకించు క్రి. తొందరపడు, మోహించు.

తమస్సు నా. చీకటి; అజ్ఞానం.
రూ. ధ్వాంతం.
తమి నా. అపేక్ష; కుతూహలం; వలపు; రాత్రి; చీకటి.
తమిస్రం నా. తమస్సు, చీకటి; అజ్ఞానం.
తమ్మి నా. పద్మం; తామర. బ. తమ్ములు.
తమ్మికంటి నా. పద్మంవంటి కన్నుకలది, స్త్రీ; విష్ణువు.
తమ్మిచూలి నా. పద్మంలో పుట్టినవాడు, బ్రహ్మ.
తబ్బిబ్బు నా. తడబాటు, తొట్రుపాటు; తారుమారు.
తరం నా. జీవిత కాలం; తారతమ్యం; వరుస.
తరంగం నా. అల, కెరటం; ఒక రకమైన సంగీత రచన.
తరంగిణి నా. నది, ఏరు.
తరంగిత వి. తరంగాలు ఉన్న; కదిలే, ఊగిసలాడే.
తరణం నా. తరించడం; దాటడం; ఓడ.
తరణి నా. సూర్యుడు; సముద్రం; ఏరు, నది; ఓడ; దాటడం.
తరణోపాయం నా. (తరణ+ఉపాయం) దాటే ఉపాయం.
తరతరాలు అ. (తరం+తరం) పరంపర, ఒకతరం నుంచి మరోతరానికి, క్రమంగా.
తరమగు క్రి. సాధ్యమవు.
తరళ వి. చలించే; ప్రకాశించే. రూ. తరల.
తరళం నా. నాయకమణి, హారం మధ్యమణి.
తరళేక్షణ నా. (తరళ+ఈక్షణ) ప్రకాశించే చూపులు గలది; చలించే చూపులు గలది; స్త్రీ.
తరి నా. సమయం, అదను; అవకాశం; చిలకడం; ఓడ; మబ్బు; పొగ.
తరించు క్రి. దాటు; ముక్తుడగు.
తరిగిపోవు క్రి. తగ్గిపోవు.
తరిగొండ నా. మందర పర్వతం.
ప. తరిగట్టు.
తరియు క్రి. దాటు, అతిక్రమించు; సమీపించు.
తరుచు క్రి. బాగా ఆలోచించు; పరిశీలించు; చిలుకు; సానబెట్టు; రాచు.
తరుణ వి. లేత అయిన.
తరుణం నా. తగిన సమయం.
తరుణి నా. స్త్రీ, యువతి. బ. తరుణులు.
తరుణేందుశేఖరుడు నా. (తరుణ+ ఇందుశేఖరుడు) బాలచంద్రుడు శిరోభూషణంగా కలవాడు, శివుడు.
తరుము క్రి. పారదోలు, పరుగెత్తుకొని పోవునట్లు చేయు; త్వరపెట్టు.
తరువు నా. చెట్టు. ప. వృక్షం, భూరుహం. బ. తరువులు, తరులు.
తర్కం నా. ఒక శాస్త్రం, న్యాయశాస్త్రం, మీమాంసాశాస్త్రం; అర్థవాదం; కారణం; వాదం, కలహం; కాంక్ష; ఊహ; మీమాంస.
తర్జని నా. చూపుడు వేలు.
తర్ఫీదు నా. శిక్షణ.
తలం నా. చోటు; ప్రదేశం, సమతల ప్రదేశం; చదునైన చోటు; పాతాళ లోకం; కారణం; అరికాలు; ఆకారం; అవసరం; విధం; చెయ్యి; తాటి చెట్టు; తాటి పండు; అడవి; కత్తి పిడి.
తలడు క్రి. తలగుడు, తొలగుడు.
తలదన్ను క్రి. మించిపోవు (ఏ విద్యలో అయినా ఒకరిని తలదన్నేవారు మరొకరు ఉంటారు).
తలపడు క్రి. ప్రారంభించు; ఏర్పడు; ఎదిరించు, ఢీకొను.
తలపు నా. ఆలోచన.
తలపువ్వు వాడని వి. ఏమాత్రం శ్రమపడని.

తలపెట్టు క్రి. అరంభించు, మొదలుపెట్టు, పూనుకొను.
తలపోత నా. ఆలోచన; ఊహ; కోరిక; విచారం.
తలపోయు క్రి. ఆలోచించు; తలచు, భావించు; సంకల్పించు.
తలపోసి క్రి. తలచి, భావించి; ఊహించి.
తలబొప్పికట్టడం నా. విసుగుచెందడం, కష్టాల వల్ల కలిగే అనుభవం (అతనికి చెప్పిచెప్పి నా తలబొప్పికట్టింది).
తలమానికం నా. శ్రేష్ఠం, ఉత్తమం; శిరోరత్నం.
తలము వి. శక్యమైన, సాధ్యమైన. నా. విధం, తెరగు. రూ. తరము.
తలమునక వి. నిమగ్నమైన; అధికమైన; దుర్భరమైన. నా. తలస్నానం, పూర్తిగా మునగడం.
తలయెత్తు క్రి. తల పైకి ఎత్తు, (గౌరవ సూచకం); పైకివచ్చు, వర్ధిల్లు; చెలరేగు, విజృంభించు.
తలలో నాలుక నా. అందరితో కలసిపోవు, కలుపుగోరు; ఆత్మీయ సలహాదారు.
తలవంపు వి. అవమానకరం. నా. అవమానం.
తలాడ నా. తలగడ.
తలారి నా. రాత్రి కావలివాడు.
తలిరాకు నా. చిగురాకు, పల్లవం. రూ. తలిరుటాకు.
తలిరాకుబోడి నా. స్త్రీ.
తలిరు వి. లేతదైన. నా. చిగురు, పల్లవం.
తలిరుచు క్రి. చిగురించు, పల్లవించు; తోచు; అతిశయించు, మించు; ఒప్పు; సంతోషించు. రూ. తలిర్చు.
తలిరుపు నా. తలిర్చడం, అతిశయం, పెంపు. రూ. తలిర్పు.
తలిరుబోడి నా. స్త్రీ.
తలిర్ప క్రి. అతిశయించగా.
తలోదరి నా. స్త్రీ.
తల్లడం నా. చలనం, చాంచల్యం; సంభ్రమం, తొట్రుపాటు; కలత, బాధ; భయం.
తల్లడపాటు నా. - పై -
తల్లడిల్లు క్రి. కంపించు, వణకు; బాధపడు; భయపడు; విచారించు, దుఃఖించు.
తల్లి వి. మొదటిదైన; పెద్దదైన. నా. అమ్మ. ప. మాత, జనని.
తవిలించు క్రి. తగిలించు; లగ్నంచేయు; బంధించు; ముట్టించు, అంటించు.
తవులబడు క్రి. తగులబడు, చిక్కు, లగ్నమగు. రూ. తౌలబడు.
తవులు క్రి. తగులు, వెంబడించు. రూ. తౌలు.
తహతహ నా. తమకం; తొందర; వ్యథ, బాధ; కుతూహలం.
తహతహలాడు క్రి. కుతూహలపడు, ఉత్సుకత చూపు.
తాండవం నా. (తండు - నందికేశ్వర ప్రోక్తమైనది) మగవాడు చేసే నృత్యం.
తాండవించు క్రి. నృత్యం చేయు.
తాటించు క్రి. చరచు, కొట్టు; ఆలోచించు; అప్పళించు; వాయించు; కదిలించు.
తాడనం నా. కొట్టడం; తన్నడం; దెబ్బ.
తాడిత వి. కొట్టిన, కొట్టబడిన; తన్నిన.
తాత్కాలిక వి. ఆ కాలంలో ఉండే, తత్కాలంలో ఉండే; ఆ కాలానికి చెందిన; సమయానికి తగిన; శాశ్వతం కాని; అన్ని కాలాలకు చెందని.
తాదాత్మ్యం నా. తదాత్మ భావం, అభేదం; లీనమైపోవడం, పారవశ్యం.
తాదృశం అ. అటువంటిది.
తాప నా. సోపానం, మెట్టు; నిచ్చెన; రత్నం, మణి.
తాపం నా. వేడిమి; బాధ, కష్టం.

తాపడం నా. అంటుకొని ఉన్నటువంటిది; పొదిగినటువంటిది.

తాపత్రయం నా. ఆకాంక్ష; కాంక్షతో కష్ట పడడం, తపన, ఆరాటం. (చిన్న పనికి కూడా కొందరు ఎంతో తాపత్రయం పడతారు); ఆధ్యాత్మికం ఆధిభౌతికం ఆధిదైవికం అనే మూడు బాధలు.

తాపసి నా. ముని.

తాపీ నా. ఇల్లు కట్టేటప్పుడు వాడే ఒక పనిముట్టు. రూ. తాపి.

తాపీగా క్రి.వి. మెల్లగా, నెమ్మదిగా.

తామరకంటి నా. పద్మాక్షుడు, విష్ణువు; స్త్రీ.

తామరకెంపు నా. పద్మరాగమణి.

తామరచూలి నా. కమల గర్భుడు, బ్రహ్మ.

తామరచెలి నా. పద్మ మిత్రుడు, సూర్యుడు.

తామరతంపర క్రి.వి. బాగా ఎక్కువగా, విపరీతంగా (ఈమధ్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలు తామర తంపరగా పుట్టుకొస్తున్నాయి). నా. తామరల సముదాయం; అభివృద్ధి.

తామరసం నా. తామర; బంగారం; రాగి.

తామరసాక్షి నా. (తామరస+అక్షి) తామరల వంటి కన్నులు కలది, స్త్రీ.

తామస వి. తమోగుణంగల; అంధకారంగల.

తామసం నా. తమోగుణం; చీకటి; ఆలస్యం; కోపం; అజ్ఞానం.

తామసి నా. అధికమైన తమస్సు; రాత్రి; నిద్ర; కారుచీకట్లు కలది; మహాకాళి; తమోగుణం గల స్త్రీ.

తామ్ర వి. ఎరుపురంగు కల.

తామ్రం నా. రాగి; రాగి వంటి ఎరుపు రంగు.

తార నా. నక్షత్రం; వాలి భార్య; బృహస్పతి భార్య; హరిశ్చంద్రుని భార్య; కంటిలోని నల్ల గుడ్డు; ముత్యం.

తారక నా. నక్షత్రం; కంటి నల్లగుడ్డు. రూ. తారకం.

తారతమ్యం నా. తరతమభావం, ఎక్కువ తక్కువలు, న్యూనాధిక్యం.

తారసపడు క్రి. ఎదురుపడు; సమీపించు; ఒనగూడు, ప్రాప్తించు, కలుగు.

తారసిల్లు క్రి. - పై -

తారస్థాయి నా. పరాకాష్ఠ, పతాకస్థాయి, చివరిదశ.

తారాడు క్రి. అటూ ఇటూ తిరుగు, తచ్చాడు; బట్టల అంచులు నేలపై పొరలు.

తారాధిపుడు నా. నక్షత్రాధిపతి; చంద్రుడు; బృహస్పతి; వాలి; సుగ్రీవుడు.

తారాపథం నా. ఆకాశం.

తారు స. తాము.

తారుణ్యం నా. పడుచుదనం.

తార్కాణ నా. దృష్టాంతం, నిదర్శనం, రుజువు, ప్రమాణం. రూ. తార్కాణం.

తార్కికుడు నా. తర్కశాస్త్రం తెలిసినవాడు.

తార్కొను క్రి. యుద్ధంలో కలియు, మార్కొను, పైబడు; కమ్ముకొను; చేరు, పొందు; కలియు; తగుల్కొను.

తార్చు క్రి. చేర్చు, కూర్చు; పొందించు; తాల్చు, వహించు.

తాలిమి నా. ఓరిమి, ఓర్పు, క్షమ; ధైర్యం. రూ. తాల్మి.

తాలుచు క్రి. ధరించు; గ్రహించు; పొందు; వహించు, మోయు; పూను, అవలంబించు. రూ. తాల్చు.

తాలువు నా. దవడ భాగం, నోటి లోపలి దవడ.

తావక వి. నీ సంబంధమైన, నీ.

తావకీన వి. - పై -

తావన్మాత్ర వి. అంతమాత్రమైన, అంతపరిమితి గల.

తావలం నా. చోటు, ఉనికిపట్టు, స్థానం; ఆధారం; తార్కాణం, దృష్టాంతం.
తావళం నా. హారం, సరం, రుద్రాక్షమాల. రూ. తావడం.
తావి నా. వాసన, సువాసన, పరిమళం.
తావు నా. తావలం, స్థానం, చోటు.
తాళపత్రం నా. తాటాకు; చెవికమ్మ.
తాళబద్ధ వి. తాళానికి బద్ధమైన, తాళానికి సరిపోయిన.
తాళవృక్షం నా. తాటిచెట్టు.
తింత్రిణీ నా. చింతచెట్టు.
తికమక వి. కలత నొందిన; తడబాటు చెందిన. నా. బాధ; తడబాటు.
తిక్తం నా. చేదు; కారం; సుగంధం.
తిగకంటి నా. మూడు కన్నులు కలవాడు, శివుడు.
తిగిచికొను క్రి. లాగుకొను, ఊడబెరుకు.
తిగుచు క్రి. లాగు, ఆకర్షించు; ఊడదీయు, తొలగించు; పెల్లగించు, బయటకు తీయు. రూ. తిగియు, తివ్వు.
తిగువను క్రి. లాగగా.
తిథి నా. పాడ్యమి మొ॥; శ్రాద్ధదినం.
తిథులు నా. ఇవి పదిహేను: పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి/అమావాస్య.
తిన్న వి. మనోజ్ఞమైన, ఇంపైన; సూటి అయిన; యుక్తమైన; సౌమ్యమైన.
తిన్నగా క్రి.వి. సూటిగా; సరిగ్గా; తగినట్లుగా; సౌమ్యంగా.
తిన్నదనం నా. మనోజ్ఞత, చక్కదనం; ఋజుత్వం; ఔచిత్యం; స్వస్థత.
తిన్నన వి. మనోజ్ఞమైన, ఒప్పిదమైన. నా. యుక్తత, ఉచితత్వం; ఋజుత్వం, సూటి; స్వస్థత; సౌమ్యత.
తిమిరం నా. చీకటి, అంధత్వం.
తిమిరౌఘం నా. (తిమిర+ఓఘం) చీకట్ల సమూహం, చీకటి ప్రవాహం.
తియ్యబోడి నా. స్త్రీ.
తిరం వి. స్థిరమైన, నిశ్చలమైన. నా. నెలవు, ఉనికిపట్టు. రూ. తిరము. (ప్ర.) స్థిరం.
తిరస్కరించు క్రి. అనాదరం చేయు, పరాభవించు.
తిరస్కారం నా. అనాదరం, అవమానం చేయడం; నింద.
తిరస్కృత వి. తిరస్కరింపబడిన.
తిరస్కృతి నా. అనాదరం; నింద. రూ. తిరస్క్రియ.
తిరిపం నా. భిక్షం, భిక్షుక వృత్తి; భిక్షుకుడు. రూ. తిరిపెం.
తిరియు క్రి. బిచ్చమెత్తు.
తిరుగబాటు నా. ఎదురు తిరగడం; విప్లవం. రూ. తిరుగుబాటు.
తిరుగదోడు క్రి. మళ్లీ మొదటి నుంచి చేయు; పునర్విమర్శనానికి తెచ్చు. రూ. తిరగదోడు.
తిరుగబడు క్రి. ప్రతిఘటించు, ఎదురు తిరుగు; వ్యత్యస్తమగు, తలకిందగు. రూ. తిరగబడు.
తిరుగుముఖంపట్టు క్రి. మరలిపోవు, వెనుకకు తిరిగిపోవు; తగ్గిపోవు.
తిరునాళ్లు నా. శుభ దినాలు; దేవాలయ ఉత్సవ దినాలు.
తిరుమంత్రం నా. అష్టాక్షరి, నారాయణ మంత్రం.
తిరుమజ్జనం నా. తిరుమంజనం, అభిషేకం, దేవతా విగ్రహాలకు చేయించే స్నానం.
తిరోగతుడు నా. మరుగుపడినవాడు; అడ్డుగా వెళ్లినవాడు.

తిరోగమనం నా. వెనక్కు మళ్ళడం; అడ్డంగా వెళ్ళడం; మరుగుపడడం.
తిరోధానం నా. అంతర్ధానం, మరుగుపాటు; ముసుగు.
తిరోహిత వి. అదృశ్యమైన, మరుగుపడిన.
తిరోహితుడు నా. మరుగుపడినవాడు; ఆచ్ఛాదితుడు, కప్పబడినవాడు.
తిర్యక్కు వి. వక్రమైన, వంకరైన; అడ్డంగా వెళ్లే (జంతువు). నా. మృగం; పక్షి.
తిలకించు క్రి. కనపడు; పొడచూపు, వ్యక్తమగు; చూచు, వీక్షించు; ఆదరణతో చూచు.
తిలలు నా. నువ్వులు.
తిలోదకం నా. చనిపోయినవారికి నువ్వులతో తర్పణం విడిచే జలం; ఎటువంటి ఆశ లేకుండా ఒక విషయాన్ని పూర్తిగా వదలుకోడం. రూ. తిలోదకాలు.
తివియు క్రి. మరలు, వెనుకకు తిరుగు; ఆరిపోవు; ఆకర్షించు, లాగు, ఊడదీయు; పైకి లాగు; కిందికి లాగు, దించు; తిప్పు; గుచ్చు; మింగు.
తివుచు క్రి. మరల్చు; లాగు. రూ. తిగుచు.
తివుట నా. కోరిక, ఆసక్తి; ఉత్సాహం, పూనిక. అ. శీఘ్రంగా, వడిగా. రూ. తిగుట.
తివురు క్రి. కుతూహలపడు; త్వరపడు, వేగిరపడు; పూను, ప్రయత్నించు; అతిశయించు; ఇష్టపడు, ఒప్పుకొను.
తీండ్ర నా. వేడిమి; ప్రతాపం, ప్రభావం; కోపం; వేగం; తీవ్ర వాంఛ.
తీండ్రం వి. తీక్షణమైన, ప్రచండమైన.
తీండ్రించు క్రి. వెలుగు, ప్రకాశించు; అతిశయించు; ప్రజ్వలించు, మంటలు గ్రక్కు; నిక్కించు. రూ. తీండ్రిల్లు.
తీక్షణ వి. వాడియైన; చురుకైన.
తీక్షణం నా. వేడిమి; ఇనుము; యుద్ధం; విషం; మరణం.
తీరం నా. ఒడ్డు, దరి, గట్టు.
తీరు క్రి. నెరవేరు, సిద్ధించు; తెగు, పరిష్కృతమగు, కుదురు; స్వస్థమగు; యుక్తమగు. వి. చక్కనిదైన, ఒప్పిదమైన. నా. చక్కదనం, సౌదర్యం; విధం; మేర, సీమ, అవధి.
తీర్చు క్రి. సరిగా జరుగు, శుభప్రదంగా ప్రవర్తిల్లు; నెరవేర్చు, నిర్వహించు; చక్కగా ఉంచు; చక్కబరుచు; పరిష్కరించు, దిద్దు; నిర్ణయించు; సమాధానపరచు, ఒప్పించు; ఏర్పరచు, నిర్మించు; అమర్చు, ఒగ్గు, పన్ను; (అప్పు) చెల్లించి పోగొట్టుకొను, ఇచ్చి పరిహరించుకొను; వెళ్ళబుచ్చు; పోగొట్టు, తొలగజేయు; చంపు.
తీర్థమాడు క్రి. స్నానం చేయు. రూ. తీర్థములాడు.
తీర్థం నా. పుణ్యక్షేత్రం; జలం, ఉదకం, మహర్షులు స్నానాదులు చేసిన నదులు చెరువులలోని నీరు; దేవుళ్లను పూజించిన తర్వాత భక్తులకు ఇచ్చే పుణ్యోదకం; దేవతోత్సవం, జాతర; రేవు, ఒడ్డు, దరి, గట్టు, ఘట్టం; యజ్ఞం; శాస్త్రం; అర్చుడు, పూజ్యుడు; ఉపాధ్యాయుడు; మంత్రి; సన్యాసులు పెట్టుకునే పేర్లలో ఒకటి (ఆనంద తీర్థులు).
తీవ నా. తీగ.
తీవరం నా. కోపం; గర్వం; తొందర; సముద్రం.
తీవరించు క్రి. త్వరపెట్టు; గర్వించు; కోపగించు.
తీవ్ర వి. అధికమైన, ఎక్కువ వేడిగల.
తీవ్రతరంచేయు క్రి. ముమ్మరం చేయు, ఎక్కువ చేయు.

తుంట వి. దుష్టమైన, తుచ్ఛమైన.
నా. ముక్క, తునుక, ఖండం; తుంటరి, దుష్టుడు రూ. తూట, తూడ.
తుంటరి నా. దుష్టుడు, దుష్టురాలు; కొంటెవాడు, చెడ్డవాడు. రూ. తూటరి, తూడరి.
తుంట విలుతుడు నా. మన్మథుడు.
ప. తుంటవిలుకాడు, తుంటవింటి దొర. రూ. తుంట విల్తుడు.
తుండెములు నా. ముక్కలు.
తుందిల వి. గొప్పదైన, అధికమైన; సంపూర్ణమైన.
తు.చ.తప్పకుండ క్రి.వి. ఉన్నది ఉన్నట్లుగా, సంపూర్ణంగా; క్రమం తప్పకుండా. (సంస్కృతంలో శ్లోకాలు రచించేటప్పుడు పాదాలను పూర్తిచేయడానికి తు.చ. అనే అక్షరాలను వాడతారు. అనువాదంలో వాటిని కూడా గ్రహించినట్లుగా అనే అర్థంలో ఈ వాడుక వచ్చింది.) రూ. తూచా తప్పకుండా.
తుట్టతుద వి. (తుద+తుద) చిట్టచివర.
తుత్తునియలు నా. (తునియలు+తునియలు) ముక్కముక్కలు, అత్యల్ప ఖండాలు.
తుత్తుమురు నా. (తుమురు+తుమురు) బాగాచేసిన పొడి.
తుదముట్టించు క్రి. పూర్తిచేయు, ముగించు.
తుదముట్టు క్రి. నెరవేరు, సిద్ధించు; ముగియు, సంపూర్ణమగు; పోవు, గతించు, చచ్చు. రూ. తుదిముట్టు.
తునియ నా. తునుక, ముక్క, ఖండం.
తునుమాడు క్రి. తుంచు; చంపు; నశింపజేయు
తునుము క్రి. ఖండించు, తుంచు.
తురంగం నా. వేగంగా వెళ్లేది, గుర్రం; మనస్సు.
తురగలిగొను క్రి. అతిశయించు.
తురీయం నా. నాల్గవ అవస్థ, జాగ్రత్ స్వప్న సుషుప్తులనే మూడు అవస్థలకు మించిన సమాధి అనే అవస్థ.
తురుము క్రి. (కొప్పు) ముడుచు; (తలలో పువ్వులు) పెట్టు, గుచ్చు; సరిచేయు.
నా. స్త్రీ కొప్పు, జుట్టుముడి, శిఖ.
తుల వి. సదృశమైన. నా. త్రాసు; త్రాసుకొయ్య; తూచడం; పోలిక, సాదృశ్యం; ఒక రాశి.
తులకించు క్రి. ప్రకాశించు; ఆనందించు; ఒప్పు; మనోజ్ఞమగు; తోచు; కుతూహలపడు.
తులకింపు నా. ప్రకాశం, కాంతి, వెలుగు.
తులతూగు క్రి. పోలు, సరిపోవు, సమానమగు.
తులనాత్మక పరిశీలన నా. ఒక దానితో మరొక దానిని పోల్చుతూ చేసే పరిశీలన.
తుల్య వి. సమానమైన, సరిసాటి అయిన.
తుల్యం నా. సాటి, సమం.
తుషార వి. శీతలమైన, చల్లని.
తుషారం నా. మంచు, నీహారం, హిమం; మంచు బిందువు, తుంపర; ఒక రకమైన కర్పూరం; ఒకానొక దేశం. ప. తుహినం.
తుషారకరుడు నా. చంద్రుడు. ప. తుషార కిరణుడు.
తుషారగిరి నా. హిమవంతం, మంచుకొండ. ప. తుషారాద్రి.
తుష్టి నా. తృప్తి; సంతోషం.
తుహిన వి. చల్లనైన, శీతలమైన.
తుహినం నా. హిమం, మంచు; చంద్రుని కాంతి, వెన్నెల; కర్పూరం. ప. తుషారం.
తుహినకరుడు నా. చల్లని కిరణాలు కలవాడు, చంద్రుడు.
తుహినాచలం నా. (తుహిన+అచలం) హిమవంతం, మంచుకొండ.
ప. తుహిన శైలం, తుహినాద్రి.
తూణం నా. అమ్ముల పొది. రూ. తూణి.

తూణి నా. అమ్ముల పొది, అమ్ము విలుకాడు.
తూణీరం నా. అమ్ముల పొది.
తూణీరుడు నా. అమ్ముల పొది కలవాడు.
తూపు నా. బాణం, అమ్ము.
తూపొడుచు క్రి. (తూతూ అంటూ) ఉమియు, ఉమ్మివేయు; ఊదు.
తూరి నా. సారి, మారు, తేప, తడవ, పర్యాయం, ఆవృత్తి (ఒక తూరి, ఈ తూరి).
తూర్యధ్వని నా. మంగళ వాద్యాల మోత.
తూష్ణీం భావం నా. మాట్లాడకుండా ఉండడం; మౌనం; ఉపేక్ష.
తృణం నా. గడ్డి, గడ్డి పరకలు, గడ్డి మొక్కలు.
తృణధాన్యం నా. విత్తక పండెడు గునుగు నివ్వరి దూసరి మొ॥ ధాన్యం; గడ్డిలా ఉండే మొక్కల నుంచి పుట్టే ధాన్యం.
తృణప్రాయం నా. గడ్డిపోచతో సమానమైనది, అల్పమైనది.
తృణరాజం నా. కొబ్బరిచెట్టు; చెరకు; వెదురు; తాటిచెట్టు.
తృణీకరించు క్రి. అలక్ష్యంచేయు, లెక్కచేయకపోవు.
తృతీయ వి. మూడవ. నా. తదియ.
తృతీయం నా. మూడవది.
తృప్తి నా. తనివి, ఇక చాలు అనుకోడం; సంతోషం.
తృప్తుడు నా. తృప్తినొందినవాడు, తనివి తీరినవాడు.
తృష నా. పిపాస, కోరిక.
తృష్ణ నా. దప్పిక; కోరిక; పేరాస; లోభం.
తెంపరి వి. క్రూరమైన, కఠినమైన. నా. సాహసం కలవాడు, శూరుడు;
తెంపుసేయు క్రి. సాహసించు.
తెకతేర క్రి.వి. కడు సులభంగా, మిక్కిలి అనాయాసంగా, నిష్కారణంగా, వృథాగా.
తెగ నా. జాతి; రాశి, సమూహం; విధం; ఉపాయం. క్రి.వి. ఎక్కువగా, అపరిమితంగా. (తెగ మాట్లాడుతున్నాడు)
తెగగొట్టు క్రి. ఖండించు, నరుకు, తెగునట్లుగా కొట్టు, తెగగోయు.
తెగజూచు క్రి. వధించు, చంపు.
తెగబడు క్రి. సాహసించు, విజృంభించు.
తెగడు క్రి. నిందించు, దూషించు; తిరస్కరించు; అధఃకరించు; ఆక్షేపించు; ఉపేక్షించు. నా. నింద, తిట్టు.
తెగనాడు క్రి. నిష్కర్షగా పలుకు, కఠినంగా పలుకు; నశింపజేయు, పోగొట్టు.
తెగవేయు క్రి. నరుకు, ఖండించు.
తెగింపు నా. సాహసం, తెగువ.
తెగుదెంపు నా. సాహసం, తెగువ; తీర్పు, పరిష్కారం, నిర్ణయం; పర్యవసానం, ఫలం.
తెగువ నా. సాహసం; ఔదార్యం, దాతృత్వం; నిశ్చయం, నిర్ణయం; వాడి, పదును.
తెట్టతెన్ను నా. (తెన్ను+తెన్ను) నడివీధి.
తెట్టతెరువు నా. (తెరువు+తెరువు) – పై –
తెన్ను నా. దారి, మార్గం; విధం, రీతి, ప్రకారం.
తెప్ప నా. పడవ, నౌక; రాశి, ప్రోవు (ప్రోగు), గుట్ట (సముదాయం); మెరక ప్రదేశం.
తెప్పరిల్లు క్రి. (దుఃఖం మొ॥ వాటి నుండి) తేరుకొను.
తెప్పలుగ క్రి.వి. సమృద్ధిగా, అధికంగా, పుష్కలంగా. (తెప్పలుగ జెరువు నిండిన గప్పలు పదివేలు జేరు గదరా సుమతీ.)
తెమ్మెర నా. గాలి; చల్లగాలి, మందమారుతం.
తెరగంటి నా. వేల్పు, దేవత; చేప.

తెరగు నా. విధం, పద్ధతి, ప్రకారం; దశ, అవస్థ. రూ. తెరవు, తెరంగు.
తెరగుపరచు క్రి. నెరవేర్చు; చక్కబరుచు; సిద్ధపరుచు; శాంతపరుచు.
తెరపి నా. ఎడం; వ్యవధానం; సందు; విశ్రాంతి; కురుస్తున్న వాన ఆగడం.
తెరలు క్రి. కాగిపొంగు; పారు; చెదురు; వెనుకకుపోవు; తొలగిపోవు.
తెరవ నా. బాలిక; స్త్రీ; బయలు.
తెరవపిండు నా. స్త్రీల సమూహం.
తెరువరి నా. బాటసారి, పాంథుడు.
తెరువు నా. మార్గం, దారి; ధర్మం, న్యాయం; సాధనం, ఉపాయం; స్థితి, అవస్థ; సంగతి, సంబంధం, జోలి. ప. పథం.
తెలివిడి నా. జ్ఞానం; తెలియజేయడం; దృష్టాంతం; అర్థ వివరణ, టీక.
తెలివిమీరు క్రి. అతి తెలివి ప్రదర్శించు; విర్రవీగు.
తెల్లబోవు క్రి. ఆశ్చర్యపోవు, నిశ్చేష్టుడగు.
తెవులు నా. వ్యాధి. రూ. తెగులు.
తేంట్లు నా. తుమ్మెదలు. ఏ. తేటి.
తేజఃపుంజం నా. కాంతి కిరణం.
తేజరిల్లు క్రి. ప్రకాశించు, వెలుగు; ప్రసిద్ధమగు, ఒప్పు; అతిశయించు, అధికమగు.
తేజస్కర వి. ప్రకాశం కలిగించే; సత్తువ కలిగించే.
తేజస్వి నా. తేజస్సు గలవాడు.
తేజస్సు నా. ప్రకాశం, కాంతి; జ్ఞానం; ప్రభావం; ప్రతాపం, పరాక్రమం; రేతస్సు, శుక్రం, వీర్యం, సారం; అగ్ని; బంగారం; మేనికాంతి; శక్తి; చైతన్యం; నీరు.
తేజి నా. జాతిగుర్రం, ఉత్తమాశ్వం; వాహనం, గుర్రం. రూ. తేజీ.
తేజుడు నా. తేజస్సు గలవాడు.
తేజోమయ వి. ఎక్కువ తేజస్సు గల.
తేటతెల్లం వి. ప్రస్ఫుటమైన, విస్పష్టమైన, విశదమైన.
తేటపరచు క్రి. స్పష్టంచేయు, వివరించు, అర్థం అగునట్లుచేయు.
తేటి నా. భ్రమరం, తుమ్మెద. బ. తేంట్లు.
తేటిగములు నా. తుమ్మెదల గుంపులు.
తేప నా. సారి, తడవ, మారు, పర్యాయం.
తేరు క్రి. కలుగు, పుట్టు; ఉపశమిల్లు, ప్రసన్నత నొందు (తేరుకొను). నా. రథం; బండి, శకటం.
తైల వి. తిల సంబంధమైన.
తైలం నా. నూనె, నువ్వుల నూనె.
తొంగలి వి. వాలిన, వేలాడే; స్రవించే, కారే; సాంద్రమైన, దట్టమైన. నా. దీప్తి, కాంతి; గొడుగు, రాజ చిహ్నమగు గొడుగు.
తొంగిళ్ళు నా. పొత్తులు, మెత్తని సన్నని పాత బట్టలు; బట్ట పింజలు.
తొంగు క్రి. పడుకొను; వంగు.
తొంగొను క్రి. పడుకొను.
తొగ నా. కలువ, ఎర్ర కలువ; సమూహం; విధం; ఒక పక్షి. రూ. తొవ.
తొగకంటి నా. కలువల వంటి కన్నులు కలది, స్త్రీ.
తొగరు వి. ఎర్రని. నా. ఎరుపు. రూ. తొవరు.
తొగలరేడు నా. చంద్రుడు. ప. తొగలవిందు.
తొట్టి నా. బుట్ట,పెద్దబుట్ట, నీటి గోలెం. అ. మొదలుకొని.
తొట్రిలు క్రి. తొట్రుపడు, తడబడు; వ్యాపించు; భేదిల్లు.
తొట్రుపాటు నా. తడబాటు, తొందర.
తొడగు క్రి. పూనుకొను; మొదలుకొను; పూను, ప్రారంభించు; అభ్యసించు, మొదలుపెట్టు. రూ. తొణగు.

తొడతొక్కుడు నా. (తొక్కుడు+తొక్కుడు) మిక్కిలి జనసమ్మర్దం.
తొడరు క్రి. ఎదిరించు; ధిక్కరించు, మించు; పూను, ధరించు; పట్టుకొను; ప్రాప్తించు, పొందు; అనుసరించు.
తొడవు క్రి. అలంకరించు. నా. నగ, ఆభరణం; కవచం; బాణం.
తొత్తరికం నా. దాస్యం.
తొనకు క్రి. (నీరు మొ॥) చెదరు, చిందు. నా. పొంగు; ఒప్పు, తొట్రుపాటు. రూ. తొలకు, తొడకు, తలకు.
తొనికిసలాడు క్రి. తొనకు, చలించు, తొలకు, చెదరు, చిందు. రూ. తొటికిసలాడు.
తొరగు క్రి. పడు; (పుష్పాదులు) రాలు; కారు, స్రవించు; ప్రవహించు; కురియు, వర్షించు; లోబడు, వశమగు; విడుచు, త్యజించు. రూ. తొరంగు, తొరుగు.
తొలకరి నా. తొలుకారు; వర్షాకాల ఆరంభం; వ్యవసాయపు పనులు మొదలుపెట్టే కాలం.
తొలకు క్రి. తొనకు.
తొలచు క్రి. కడుగు, తోము; రంధ్రం చేయు; డొల్ల చేయు; నశింప చేయు.
తొలికోడి నా. తెల్లవారు జామున మొదట కూసేకోడి. రూ. తొలుకోడి.
తొలిచదువులు నా. పూర్వ విద్యలు, వేదాలు.
తొలిచూలు నా. మొదటి బిడ్డ, ప్రథమ సంతతి. రూ. తొలుచూలు.
తొలిదిక్కు నా. తూర్పు.
తొలినాడు నా. మొదటి రోజు; ముందటి రోజు, రూ. తొలునాడు.
తొలిపలుకు నా. ముందుమాట.
తొలిమబ్బు నా. తొలకరి మేఘం.
తొలిమల నా. తూర్పుకొండ, ఉదయాద్రి.
తొలుగట్టు నా. తూర్పుకొండ, ఉదయపర్వతం.
తొలుదొలుత నా. (తొలుత+తొలుత) మొట్టమొదలు. రూ. తొలుదొల్త.
తొల్లి వి. ముందటి. నా. పూర్వం, మునుపు; రంధ్రం. రూ. తొలి.
తొవ నా. కలువ. రూ. తొగ.
తొవకంటి నా. తొగకంటి, స్త్రీ.
తొవరాయుడు నా. చంద్రుడు. ప. తొవవిందు.
తొస్సి నా. ఉచ్చారణలోపం, తొస్సిమాటలు; ముందటి పలువరుసలో పన్ను లేకపోవడం. రూ. తొస్స.
తోకచుక్క నా. అప్పుడప్పుడు ఆకాశంలో కాంతివంతమైన తోకతో కనిపించే నక్షత్రం, ధూమకేతువు.
తోకతొక్కిన పాము నా. కోపోద్రిక్తుడై చిర్రుబుర్రు లాడేవాడు. (చిన్నమాటకే కొందరు తోక తొక్కిన పాములా లేస్తారు)
తోకముడుచు క్రి. వెనుకకు తగ్గు.
తోచు క్రి. అనిపించు, స్ఫురణకు వచ్చు; కనిపించు; ఉదయించు.
తోడితెచ్చు క్రి. వెంటగొనివచ్చు. రూ. తోతెచ్చు.
తోడ్తోడ అ. (తోడ+తోడ), వెనువెంటనే, అవ్యవహితంగా, శీఘ్రంగా; మొదట, తొల్త.
తోతెంచు క్రి. కనబడు; వినబడు; పుట్టు, కలుగు; ప్రత్యక్షమగు; ఉదయించు.
తోపాటు అ. తోడుత, తోడుగా. (సహార్థకం)
తోయం నా. విధం, రీతి; మారు, తడవ; గుంపు, తెగ; బంధుమిత్రులు; పరివారం; సమయం; నీరు.
తోయజం నా. నీటిలో పుట్టినది, పద్మం.
తోయదం నా. నీటిని ఇచ్చునది, మబ్బు, మేఘం; నెయ్యి.
తోయధరం నా. నీటిని ధరించునది, మేఘం.
తోయధి నా. సముద్రం.

తోయరుహం నా. పద్మం.
తోయరుహానన నా. పద్మం వంటి ముఖం కలది, స్త్రీ
తోరం వి స్థూలమైన, లావైన; అధికమైన, గొప్ప, ఎక్కువైన, పెద్ద; దట్టమైన, సాంద్రమైన; పొడుగైన; బలంగల; చక్కనైన. నా. వ్రత సూత్రం.
తోషణం నా. సంతోషం; సంతోషపెట్టడం; తృప్తి; తృప్తిపరచడం.
త్యజించు క్రి. విడుచు, వదలు.
త్యాగం నా. విడవడం, వదలడం; ఈవి, దానం. (వి.) చాగం
త్యాజ్యం నా. విడువదగినది, వర్జనీయమైనది.
త్రచ్చు క్రి. తరచు, చిలుకు, మధించు; మేయు; సానబెట్టు; రాచు, ఒరపెట్టు; ఖండించు.
త్రప నా. సిగ్గు, లజ్జ, బిడియం; రంకుటాలు, కులట; కులం; కీర్తి.
త్రయం నా. మూడింటి సమూహం. (కవిత్రయం)
త్రయి నా. మూడింటి సమూహం; మూడు వేదాలు; పురంధ్రి, భర్త బిడ్డలుగల స్త్రీ, గృహిణి; మంచి మనస్సుగల స్త్రీ.
త్రయోదశ వి. పదమూడో; పదమూడు ఐన.
త్రయోదశి నా. పదమూడోది; పక్షంలో పదమూడో తిథి.
త్రాటను క్రి. తాడుతో.
త్రాణ వి. కాపాడే, రక్షించే. నా. బలం, శక్తి; జాగరూకత, మెలకువ.
త్రాణం నా. రక్షణం, కాపు, రక్షణ సాధనం (శిరస్త్రాణం).
త్రాత నా. రక్షకుడు, కాచేవాడు.
త్రాసం నా. భయం; భయపెట్టడం.
త్రి వి. మూడు అయిన. (త్రిమూర్తులు)
త్రికరణశుద్ధి నా. మనస్సు వాక్కు శరీరం అనే మూడింటితో చేసే పనిలో స్వచ్ఛత. (వీటి ద్వారా మంచిని మాత్రమే చేయడం); అనుకొనేది చెప్పేది చేసేది ఒకటే అయి ఉండడం.
త్రికరణాలు నా. మూడు సాధనాలు. (మనస్సు, వాక్కు, కాయం.)
త్రిగుణాలు నా. మూడు గుణాలు. (సత్వం, రజస్సు, తమం.)
త్రిదశుడు నా. వేల్పు, దేవత.
త్రిదశేంద్రుడు నా. ఇంద్రుడు.
త్రిదివం నా. (మూడవ లోకం) స్వర్గం; ఆకాశం.
త్రినయనుడు నా. మూడు కన్నులు కలవాడు. శివుడు. ప. త్రిలోచనుడు.
త్రినేత్రుడు నా. - పై -
త్రిపథగ నా. ముయ్యేరు, గంగానది.
త్రిపుండ్రం నా. నొసట విభూదితో పెట్టిన మూడు రేఖలు.
త్రిపురాంతకుడు నా. శివుడు.
త్రిమూర్తులు నా. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు.
త్రిమ్మరు క్రి. సంచరించు, తిరుగు; మెలగు, ప్రవర్తించు, ఉండు; చుట్టివచ్చు, వలగొను.
త్రిలింగదేశం నా. తెలుగునాడు (శ్రీశైలం దాక్షారామం కాళేశ్వరం అనే మూడు శైవక్షేత్రాలున్న దేశం), ఆంధ్రదేశం.
త్రిలోచనుడు నా. మూడు కన్నులు కలవాడు, శివుడు. ప. ముక్కంటి, త్రినేత్రుడు.
త్రివర్గం నా. ధర్మార్థకామాలు; సత్త్వరజస్తమో గుణాలు; స్థితివృద్ధిక్షయాలు.
త్రివిక్రముడు నా. మూడులోకాలను మూడు అడుగులచే ఆక్రమించిన వామన రూపుడగు విష్ణువు.
త్రివిష్టపం నా. స్వర్గం.
త్రిశతి నా. మూడు వందలు, మూడు వందలు గలది. (వరలక్ష్మీ త్రిశతి)

త్రుటి నా. కాలపరిమాణ భేదం; తామర రేకు నందు తీక్షణమగు సూది దిగునంతటి కాలం, (లఘ్వక్షరంలో నాలుగోభాగం ఉచ్చరించే కాలం) లేశం, అల్పాంశం.

త్రెళ్లు క్రి. పడు, రాలు, కూలు; విరుగు; చచ్చు.

త్రేతాగ్నులు నా. మూడు అగ్నులు. (గార్హపత్యం, దక్షిణాగ్ని, ఆహవనీయం.)

త్రోవ నా. దారి, మార్గం, పద్ధతి; ఉపాయం, సాధనం; విధం, రీతి; గతి, దిక్కు; జోలి, సంబంధం. రూ. తోవ.

త్రోవరి నా. దారి తెలిసినవాడు; బాటసారి.

త్రోసిపుచ్చు క్రి. తిరస్కరించు. రూ. తోసిపుచ్చు.

త్ర్యంబక నా. పార్వతి.

త్ర్యంబకుడు నా. శివుడు.

త్వక్కు నా. తోలు, చర్మం; చెట్టుపట్ట (బెరడు) దాల్చిన చెక్క; స్పర్శేంద్రియం.

త్వగింద్రియం నా. చర్మం, స్పర్శను గ్రహించే ఇంద్రియం.

తోయరుహం నా. పద్మం.

త్వదీయ వి. నీకు సంబంధించిన.

త్వష్ట నా. బ్రహ్మ; ద్వాదశ ఆదిత్యులలో ఒకడు; వడ్రంగి; దేవశిల్పి.

ద ధ

దండ నా. వైపు, పక్క, పార్శ్వం; స్థానం, చోటు; సమీపం; సప్తమీ విభక్త్యర్థకం (అందు); ప్రాపు, ఆధారం; మాల, హారం; భుజబలం; బాహువు, భుజం (కైదండ).

దండం నా. నమస్కారం, దణ్ణం; కఱ్ఱ; దండు, సేన; బాహువు.

దండకం నా. ఒక వృత్తవిశేషం (ఆంజనేయ దండకం మొ॥); ఒక రకమైన స్తుతి; ఒక విషయం గురించి ఎక్కువగా చెప్పడం.

దండ కవిలె నా. పాతలెక్కల పుస్తకపు కట్ట. రూ. దండ కవిలియ.

దండధరుడు నా. యముడు; రాజు.

దండనీతి నా. శిక్ష విధించడం; రాజనీతి; న్యాయ పరిపాలన; నీతివిద్య.

దండపాణి నా. చేతిలో దండం గలవాడు, యముడు. ప. దండహస్తుడు.

దండయాత్ర నా. యుద్ధయాత్ర, దిగ్విజయయాత్ర, రాజు సేనతోగూడి శత్రురాజ్యంపై దాడి చేయడం.

దండు క్రి. గ్రహించు, సంపాదించు (దండుకొను). నా. సేన; దండయాత్ర; సమూహం.

దండుగ నా. నష్టం. రూ. దండగ, దండుగు, దండువు, దండువ.

దండువెడలు క్రి. దాడివెడలు, దండెత్తు, దాడిచేయు.

దండెత్తు క్రి. - పై -

దంతక్షతం నా. పల్లునొక్కు, కొరకడంవల్ల అయిన గాయం.

దంతధావనం నా. పళ్ళు తోముకోడం.

దంతహతి నా. కాటు.

దంతావళం నా. ఏనుగు.

దంతి నా. దంతాలు కలది, ఏనుగు; కొండ.

దందడి వి. అధికమైన, సాంద్రమైన. నా. సాంద్రత, ఆధిక్యం; దొమ్మి, సంకుల సమరం; సమ్మర్దం.

దంభం నా. మోసం, కపటం, బడాయి. రూ. దంభనం.

దంభకుడు నా. మోసగాడు.

దంభోళి నా. వజ్రాయుధం; పిడుగు.

దంష్ట్ర నా. కోర, పల్లు.

దక్కు క్రి. లభించు, దొరకు, చేకూరు, లొంగు; నిలుచు. రూ. డక్కు

దక్ష నా. భూమి.

దక్షత నా. సామర్థ్యం, నేర్పు. రూ. దక్షత్వం.

దక్షాధ్వర ధ్వంసి నా. దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేసినవాడు, శివుడు.

దక్షిణ దిక్పతి నా. యముడు.

దక్షిణాచలం నా. (దక్షిణా+అచలం) మలయ పర్వతం.

దక్షిణాపథం నా. దక్షిణ దేశం.

దక్షిణాభిముఖుడు నా. దక్షిణపు వైపునకు తిరిగినవాడు.

దక్షిణాయనం నా. సూర్యుడు దక్షిణ దిక్కునకు ప్రయాణించే కాలం, కర్కాటక సంక్రాంతి మొదలు మకర సంక్రాంతి వరకు ఉండే ఆరు నెలల కాలం.

దక్షుడు నా. ప్రజాపతులలో ఒకడు; సమర్థుడు, నేర్పరి.

దగా నా. మోసం.

దగాకోరు నా. మోసగాడు.

దగుత్తిక నా. గద్గద స్వరం. రూ. డగ్గుత్తిక.

దగ్ధ వి. కాల్చబడిన; బూడిద చేయబడిన; అశుభమైన.

దగ్ధం నా. పనికిమాలినది, కాల్చబడినది.
దట్టం వి. సాంద్రమైన, ఒత్తుగాగల; అధికమైన, గొప్పదైన. నా. పావడ, వస్త్రం.
దడం నా. సేన; సమూహం. రూ. దళం
దడియక క్రి. భయపడక.
దడియు క్రి. భయపడు, వణకు. రూ. జడియు.
దత్త వి. ఈయబడిన.
దత్తం నా. దానం.
దద్దరిల్లు క్రి. తబ్బిబ్బుపడు; కంగారుపడు; త్రుళ్ళిపడు, అదరిపడు.
దధి నా. పెరుగు; వస్త్రం; మద్దిచెట్టు.
దధీచి నా. ఒక ముని (దేవతలకు ఆయుధాలుగా తన ఎముకలను ఇచ్చి మహాదాత అని పేరు పొందినవాడు). రూ. దధీచుడు.
దనుజారి నా. దనుజులకు శత్రువు, విష్ణువు; వేల్పు, దేవత.
దనుజుడు నా. దనువు వంశంలో పుట్టినవాడు, అసురుడు, రాక్షసుడు.
దనువు నా. దక్షుని కుమార్తెలలో ఒకర్తె. (కశ్యపుని భార్య, దానవుల తల్లి)
దప్పి నా. శ్రమ, బడలిక; దాహం, పిపాస. రూ. దప్పిక, డప్పి.
దబ్బర వి. అసత్యమైన, కల్ల అయిన, కృతకమైన; భయంకరమైన. నా. బొంకు, అసత్యం; మోసం; విపత్తు; నిందావాక్యం; తప్పు; అసత్యం పలికేవాడు; మోసగాడు. రూ. డబ్బర.
దమం నా. అణచడం; దండనం, శిక్షించడం; ఇంద్రియనిగ్రహం; వాక్కు మొ॥ బహిరింద్రియ నిగ్రహణ; కష్టాలను సహించడం.
దమనం నా. అణచడం.
దమనుడు నా. ఒక ముని; అణచేవాడు; శూరుడు.
దమి నా. అణచేవాడు; శిక్షించేవాడు.
దమించు క్రి. అణచు; అణగదొక్కు; దండించు, శిక్షించు. రూ. దమియించు.
దమిత వి. అణచబడిన; శిక్షింపబడిన; మచ్చిక చేయబడిన. నా. అణిచేవాడు; దండించేవాడు.
దముడు నా. శ్రీమహావిష్ణువు.
దమ్మం నా. (ప్ర.) ధర్మం.
దయచేయు క్రి. కరుణించు; వచ్చు; పోవు. రూ. దయసేయు.
దయాదాక్షిణ్యాలు నా. కరుణ ఔదార్యాలు; కనికరము దానగుణము.
దయాళువు నా. దయ కలవాడు.
దయిత నా. ప్రియుడు; ప్రియురాలు, భార్య.
దయితుడు నా. ఇష్టుడు, ప్రియుడు; పతి.
దయివారు క్రి. అతిశయించు; పొంగిపొరలు; ఈడేరు, నెరవేరు. రూ. దైవారు.
దయ్యు క్రి. అలయు, శ్రమనొందు, కృశించు; బలహీనమగు. రూ. డయ్యు.
దరహాసం నా. చిరునవ్వు.
దరి నా. ఒడ్డు, గట్టు, తీరం; హద్దు, మేర, అంతం, సమీపం; సానువు, చరియ; దిక్కు శరణం.
దరియు క్రి. సమీపించు.
దరోదరం నా. జూదం; పందెం. రూ. దురోదరం.
దర్దురం నా. కప్పు; మబ్బు; ఒక పర్వతం.
దర్పం నా. అహంకారం, గర్వం; కస్తూరి; సాహసం; ఉత్సాహం; పోలిక, విధం.
దర్పకుడు నా. మన్మథుడు.
దర్పణం నా. అద్దం; కన్ను; కుబేరుని నివాస పర్వతం.
దర్శన వి. చూపే; చూసే; బోధించే; చూపడానికి సాధనమైన; చూడడానికి సాధనమైన.

దర్శనం నా. చూడడం; చూపడం; ముందు చూపు, దృష్టి; పరిశీలించడం; ప్రతిభ; జ్ఞానం, అధ్యాత్మిక విషయ శాస్త్రం; షడ్దర్శనాలలో ఒకటి, ధర్మం; అద్దం.
దర్శనీయ వి. చూడదగిన, సుందరమైన; చూపదగిన.
దవ్వు వి. దూరమైన; దూరమందున్న. నా. దూరప్రదేశం. క్రి.వి. దూరంగా. రూ. దవు.
దశ వి. పది అయిన (దశ రూపకాలు). నా. పది; స్థితి, అవస్థ; సూర్యాది గ్రహాలు ఫలం ఇచ్చే కాలం; వరుస; దీపం వత్తి.
దశకం వి పది పరిమాణం ఉన్న. నా. పదింటి సమూహం.
దశకంఠుడు నా. పది తలలు కలవాడు, రావణాసురుడు.
దశకంధరుడు నా. – పై –
దశమ వి. పదో. (దశమ గ్రహం)
దశమి నా. పదోది, పక్షంలో పదో తిథి
దశముఖుడు నా. పది ముఖాలు కలవాడు, రావణాసురుడు.
దశరథాత్మజుడు నా. (దశరధ+ఆత్మజుడు) దశరధుని కొడుకు, శ్రీరాముడు.
దశరూపకాలు నా. పది రూపక భేదాలు. (నాటకం, ప్రకరణం, భాణం, ప్రహసనం, డిమం, వ్యాయోగం, సమవాకారం, వీథి, అంకం, ఈహామృగం.)
దశాననుడు నా. దశముఖుడు.
దశావతారాలు నా. విష్ణువు పది అవతారాలు. (మత్స్యం, కూర్మం, వరాహం, నారసింహుడు, వామనుడు, పరశురాముడు, శ్రీరాముడు, బలరాముడు, బుద్ధుడు, కల్కి.)
దస్యుడు నా. అసుర, రాక్షసుడు; దొంగ; శత్రువు.
దహన వి. కాల్చే; నాశనం చేసే.
దహనం నా. కాల్చడం.
దహనక్లేశం నా. అగ్నిబాధ.
దహనుడు నా. అగ్ని.
దహించు క్రి. కాల్చు, బాధించు.
దళం వి. దట్టమైన, దళసరిఅయిన, మందమైన; చిక్కనైన; సాంద్రమైన; పూర్ణమైన, సమృద్ధమైన. నా. ఆధిక్యం; పరిమాణం; భాగం, పాలు; అర్ధం, సగం; ఖండం, తునక; భేదించడం, తుంచడం; పుష్పదళం, రేకు; తమాలపత్రం; దండు, సేన. రూ. దడం.
దళవాయి నా. సేనానాయకుడు.
దళిత వి. ఖండింపబడిన, చీల్చబడిన; వికసించిన, విరిసిన.
దళితుడు నా. వేరుచేయబడినవాడు.
దాంభికుడు నా. దంభం గలవాడు, మోసపు బుద్ధి గలవాడు.
దాక్షాయణి నా. పార్వతి; సతీదేవి; రోహిణీ నక్షత్రం; లక్ష్మి; భూమి; కద్రువ; వినత; అదితి; దితి.
దాక్షిణ్యం నా. కనికరం, జాలి; అనుకూలం; సామర్థ్యం, పటుత్వం, నైపుణ్యం; దక్షిణ నాయకుని ధర్మం.
దాక్షిణ్యభావం నా. దయాగుణం, అనుకూల భావం.
దాగర నా. తట్ట.
దాటు క్రి. తరించు, లంఘించు; అతిక్రమించు; ఉల్లంఘించు, మీరు. నా. గుంపు, సమూహం.
దాడిమ నా. దానిమ్మ. రూ. డాడిమ.
దాణ నా. పశువుల ఆహారం; గుర్రం మొ॥ వాటికి వేసే ఉలవలవంటి ఆహారం.
దాతృత్వం నా. దానగుణం.
దాదాపు అ. (దాపు+దాపు) రమారమి; మిక్కిలి సమీపం.

దానం నా. ఇవ్వడం, త్యాగం. ప. ఈవి.
దానజలం నా. ఏనుగు మదజలం.
దానవుడు నా. దనువు పుత్రుడు, రాక్షసుడు.
దాపరించు క్రి. ప్రాప్తించు; పొందేవారి ఇష్టం లేకుండా ప్రాప్తించు; ప్రాప్తింపజేయు, లభింపజేయు.
దాపరికం నా. గోప్యం, దాచడం, మరుగు పరచడం.
దాపల నా. ఎడమవైపు. రూ. డాపల.
దాపు క్రి. చేర్చు. నా. ఆధారం, అండ; ఊత, అవలంబన; సమీపం, చేరువ, దగ్గర.
దామం నా. తాడు, రజ్జువు; మాల, దండ, హారం.
దామోదరుడు నా. విష్ణువు; కృష్ణుడు; నిష్ప్రయోజకుడు.
దాయ నా. జ్ఞాతి, సగోత్రుడు; శత్రువు.
దాయం నా. (జూదం, గవ్వలాట మొ వానిలోని) పందెం; విపత్తు, ఆపద; దానం, ఈవి; వివాహ సమయంలో కన్యకు ఇచ్చే ధనం; అరణం; అల్లునికి ఇచ్చే కట్నం; పంచుకోదగిన తండ్రుల సొత్తు; లయం, నాశనం; ఖండనం, ఛేదించడం; ఎత్తిపొడుపు మాట.
దాయభాగం నా. దాయంలోని భాగం, పంచుకోదగిన ఆస్తిలో భాగం.
దాయాది నా. దాయమును పుచ్చుకొనేవాడు, దాయాదుడు; జ్ఞాతి; పుత్రుడు, పుత్రిక.
దాయు క్రి. సమీపించు, చేరు; అంటు, లగ్నమగు; కలుగు, పుట్టు. రూ. డాయు
దార నా. నీటిధార, నీటివాలు; దానం; క్రమం, విధం; ధర, అవిచ్ఛిన్నగతి; భార్య.
దారాపుత్రులు నా. భార్య పిల్లలు.
దారుకర్మ నా. కర్రపని, చెక్కపని.
దారుకుడు నా. శ్రీకృష్ణుని సారథి.
దారుణ వి. కనికరం లేని, భయంకరమైన, ఘోరమైన, పరుషమైన, దుస్సహమైన.
దారుణం నా. భయంకరం, క్రూరత్వం, నాశనం; సహింపరానిది.
దారువు నా. కాష్ఠం, కర్ర, కొయ్య; దాత; శిల్పి; చీల్చేవాడు; ఇత్తడి; దేవదారువు.
దార్ఢ్యం నా. దృఢత్వం, గట్టితనం; సత్తువ.
దార్శనికుడు నా. దర్శనాలు తెలిసినవాడు; ముందుచూపు గలవాడు; కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించేవాడు.
దావానలం నా. దావాగ్ని, కార్చిచ్చు. ప. దవానలం.
దాశరథి నా. దశరథుని కొడుకు, రాముడు.
దాశార్హుడు నా. దశార్హ సంతతివాడు, యాదవుడు; కృష్ణుడు.
దాశుడు నా. బెస్తవాడు. రూ. దాసుడు, జాలరి.
దాష్టికం నా. అధికారగతమైన దురుసుతనం. రూ. దాష్టీకం, దాస్టికం.
దాసరి నా. విష్ణు భక్తుడు; బిచ్చగాడు.
దాసు నా. భక్తుడు.
దాసుడు నా. భక్తుడు; సేవకుడు; బానిస; జ్ఞాని; జాలరి.
దాస్యం నా. దాసత్వం, బానిసతనం, సేవ. ప. ఊడిగం.
దాహం నా. కాల్చడం; కాక; దప్పిక.
దాహక వి. దహించే, కాల్చే; తాపం కలిగించే.
దాహకం నా. అగ్ని.
దిక్కరి క్రి.వి. దిక్కులేక.
దిక్కు నా. దిశ, కడ (తూర్పు మొ॥); మార్గం, పద్ధతి; రక్షకుడు, రక్ష, అండ; విషయం, ఎడ; పక్షం, వైపు; నెలవు, స్థానం.
దిక్కుమాలు క్రి. గతి లేకుండా ఉండు, రక్షణ లేకపోవు.

దిక్కులుచూడు క్రి. అటు ఇటు చూడడం; ఏమీతోచక అమాయకంగా ఎటో చూడడం.
దిక్తటం నా. దిక్కుల ప్రదేశం.
దిక్పతి నా. దిక్పాలుడు.
దిక్పాలుడు నా. దిక్కులను పాలించేవాడు, దిక్కునకు అధిపతి.
దిగంబరుడు నా. దిక్కులే వస్త్రంగా గలవాడు; శివుడు; భైరవుడు; దిసమొలవాడు.
దిగదీయు క్రి. దిగదుడుచు; తగ్గించు, మానిపించు; వెనుకకులాగు, నిరుత్సాహపరచు.
దిగదుడుచు క్రి. దృష్టిదోషం పోవడానికి (దిష్టి తగలకుండా) ఉప్పు మొ॥ వాటిని తలచుట్టూ తిప్పి పడవేయు.
దిగదుడుపు నా. దిగదుడుచే పని చేయడం; మరొకరి కంటే మిక్కిలి తక్కువ అవడం.
దిగబడు క్రి. కూరుకొను, గుచ్చుకొను; అడగు, కుంగు; నశించు, తగ్గు; ఉండిపోవు; ఇష్టంకాని వ్యక్తి రాక.
దిగబెట్టు క్రి. విడుచు; మిగుల్చు; (వ్యక్తిని) తీసికొనివెళ్ళి దింపు.
దిగజారు క్రి. మీది నుండి కిందికి బడు; స్రవించు, కారు; పోవు; కుంగు, దిగబడు.
దిగమింగు క్రి. మింగు; అపహరించు; అణచు కొను; నెమ్మదిగా సంపదను వశం చేసికొను.
దిగిపోవు క్రి. కిందికి వచ్చు; తప్పుకొను.
దిగులు నా. బెంగ; బాధ; భయం.
దిగ్గజం నా. ఎనిమిది దిక్కులలో ఉండే ఏనుగులలో ఒకటి (అష్టదిగ్గజాలు); దిట్ట; పండితుడు; సమర్థుడు.
దిగ్గున క్రి.వి. తటాలున, గబుక్కున. రూ. దిగ్గన.
దిగ్గియ నా. దీర్ఘిక, నడబావి, దిగుడుబావి.
దిగ్భ్రమ నా. ఒక దిక్కును మరో దిక్కుగా అనుకోడం; నిశ్చేష్టత్వం; ఆశ్చర్యం, నివ్వెరపాటు.
దిగ్భ్రాంతి నా. – పై –
దిగ్విజయం నా. అన్ని దిక్కులలోని రాజులను గెలవడం; అందరినీ జయించి ఆధిక్యాన్ని ప్రకటించడం.
దిఙ్మండలం నా. (దిక్+మండలం) దిక్కుల వలయం, దిక్చక్రం.
దిటం నా. దార్ఢ్యం, శక్తి; ధైర్యం; అతిశయం.
దిటవు వి. గట్టిఅయిన, అచంచలమైన. నా. దిట్ట, శక్తి, సత్తువ, గట్టిదనం.
దిట్టతనం నా. శక్తి, సామర్థ్యం, నేర్పు, చాతుర్యం; ధైర్యం; గొప్పతనం.
దితి నా. దైత్యుల తల్లి, కశ్యపుని భార్య.
దితిజుడు నా. దితి కొడుకు, దైత్యుడు.
దిదృక్ష నా. చూడాలనే కోరిక.
దిద్దుపాటు నా. సవరించడం; శిక్షించడం. రూ. దిద్దుబాటు.
దినకరుడు నా. సూర్యుడు.
దినక్షయం నా. తిథి తగ్గడం; సాయంకాలం.
దినచర్య నా. దినకృత్యం, ప్రతిదినం చేయవలసిన పని.
దినమణి నా. సూర్యుడు.
దినమయూఖుడు నా. సూర్యుడు.
దినవెచ్చం నా. ప్రతిదినం జరిగే వ్యయం, రోజువారీ ఖర్చు.
దినుసు వి. తుల్యమైన, సమానమైన. నా. వస్తువు; పోలిక; జాతి, రకం.
దివం నా. పగలు; ఆకాశం; స్వర్గం.
దివంగతుడు నా. చనిపోయినవాడు.
దివసం నా. దినం; పగలు.
దివస్పతి నా. స్వర్గాధిపతి, ఇంద్రుడు.

దివాంధం నా. పగటిపూట గుడ్డి అయినది, గబ్బిలం; ఆడ గుడ్లగూబ.
దివాకరుడు నా. సూర్యుడు.
దివాణం నా. ఆస్థానం, సభాస్థానం; జమీందారు ఉండే భవనం; రాజభవనం.
దివాణపువారు నా. రాజు కొలువులోనివారు.
దివారాత్రం నా. అహోరాత్రం, రాత్రింబవళ్ళు.
దివి నా. స్వర్గం; ఆకాశం; దినం; పగలు.
దివిజుడు నా. స్వర్గంలో పుట్టినవాడు, దేవత. ప. వేల్పు.
దివియ నా. దీపం. రూ. దివ్య, దివె, దివ్వియ, దివ్వె, దీవె, దీవియ.
దివిషదుడు నా. దేవత, వేల్పు.
దివోకసం నా. చాతకం, వానకోయిల. రూ. దివౌకసం.
దివోకసుడు నా. స్వర్గం నివాసంగా గలవాడు, దేవత, వేల్పు. రూ. దివౌకసుడు.
దివ్య వి. స్వర్గంలో పుట్టిన; స్వర్గానికి చెందిన; ఆకాశానికి చెందిన; మనోజ్ఞమైన; ప్రకాశించే; లోకాతీతమైన, అమానుషమైన. నా. ఒక నాయికా భేదం.
దివ్యాంగన నా. దేవతా స్త్రీ, అప్సరస.
దివ్యుడు నా. దేవత, వేల్పు; యముడు; కావ్య నాయకా భేదం.
దివ్వటి నా. కరదీపిక, ఇనుప కడ్డీకి గుడ్డలు చుట్టి ముట్టించే దీపం. రూ. దివిటి.
దివ్వె నా. దీపం. రూ. దివ్వియ.
దిశ నా. దిక్కు, కడ. (వి.) దెస.
దిసమొల నా. బట్టలు కట్టని మొల, దిగంబరుడు. రూ. దిస్సమొల, దెసమొల.
దిస్టి నా. చూపు; దృష్టి దోషం. (ప్ర.) దృష్టి (దిస్టికొట్టు, దిస్టితీయు, దిస్టిపిడత, దిస్టిబొమ్మ)
దీకొను క్రి. ఒప్పుకొను; ఎదిరించు; తాకు.
దీక్ష నా. నియమం; పట్టుదల; మంత్రోపదేశం.
దీటు క్రి. సరిచేయు, చక్కబరచు. వి. సరైన, సమానమైన; అర్హమైన, తగిన. నా. విధం, రీతి. క్రి.వి. తిన్నగా, సూటిగా.
దీటువచ్చు క్రి. సమానమగు; పోలు.
దీధితి నా. వెలుగు, కాంతి; కిరణం; వేలు, అంగుళి.
దీన వి. జాలిగొలిపే, దయనీయమైన.
దీనస్థితి నా. దయనీయమైన పరిస్థితి.
దీనుడు నా. దరిద్రుడు, బీదవాడు; దుఃఖితుడు, విచారంలో ఉన్నవాడు; గర్వం తగ్గినవాడు; భయపడినవాడు; జాలిగొలుపువాడు.
దీపం నా. దీపిక, జ్యోతి, దివ్వె.
దీపక వి. రగిల్చే; ప్రకాశింపజేసే; వివరించే, స్పష్టపరిచే; ఉద్దీపకమైన, ప్రేరేపించే.
దీపకం నా. దీపం; ఒక అలంకారం.
దీపకళిక నా. దీపశిఖ, మొగ్గవంటి దీపం.
దీపన వి. దీపసాధనమైన; రగిల్చే; దీపనకారి; ప్రేరేపించే, ఉద్దీపకం.
దీపనం నా. రగల్చడం; ప్రకాశింపజేయుడం.
దీపావళి నా. దీపాల వరుస; ఒక పండుగ. (ఆశ్వయుజ మాసంలోని అమావాస్య)
దీపించు క్రి. ప్రకాశించు, ప్రజ్వలించు; హెచ్చు, అతిశయించు; (కాంతిని) కలుగజేయు.
దీపిక నా. దీపం, దివ్వె; దీపంలా విషయాలను స్పష్టపరిచే గ్రంథం. (అప్పకవీయ ద్వితీయాశ్వాస వర్ణ పరిచ్ఛేదానికి ఈ నిఘంటుకర్త రచించిన వ్యాఖ్యానం.)

దీప్తి నా. ప్రకాశం, వెలుగు; (దేహ) కాంతి; అభివ్యక్తి; లక్క
దీర్ఘ వి. నిడుద అయిన, పొడుగైన; ఎత్తైన; దూరమైన.
దీర్ఘం నా. రెండుమాత్రల కాలం ఉచ్చరింపదగిన అచ్చు.
దీర్ఘదర్శి నా. దూరాలోచన ఉన్నవాడు, పండితుడు; గద్ద.
దీర్ఘదృష్టి నా. దూరాలోచన కలవాడు, పండితుడు.
దీర్ఘనిద్ర నా. దీర్ఘకాలంపట్టే నిద్ర, పెద్దనిద్దుర; చావు.
దీర్ఘనిశ్వాసం నా. ఎక్కువసేపు నిట్టూర్పు.
దీర్ఘాయతాక్షి నా. (దీర్ఘ+ఆయత+అక్షి) పొడవైన విశాలమైన కన్నులు కలది.
దీర్ఘాయువు నా. చిరకాలజీవి, దీర్ఘకాలం బ్రతికేవాడు; చిరంజీవి; మార్కండేయుడు; అశ్వత్థామ మొ వారు (అశ్వత్థామ, బలి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపుడు, పరశురాముడు); బూరుగువృక్షం.
దీర్ఘాలోచన నా. ఎక్కువసేపు ఆలోచించడం.
దీర్ఘిక నా. నడబావి, దిగుడుబావి. వి. డిగ్గియ.
దీవన నా. ఆశీర్వాదం, ఆశీర్వచనం. రూ. దీవెన.
దీవియ నా. దీపం, కరదీపిక. రూ. దివియ.
దీవ్యత్ వి. ప్రకాశించుచున్న.
దుఃఖ వి. దుఃఖకరమైన, బాధించే; కష్టమైన, సుకరంకాని.
దుఃఖం నా. బాధ; వ్యధ.
దుఃఖదాయిని నా. దుఃఖాన్ని కలిగించేది.
దుఃఖాంతం నా. దుఃఖం అంతమందు కలది.
దుండగం నా. దుష్టచేష్ట, చెడుపని; కీడు, అపద; దౌష్ట్యం, దుర్మార్గత, ధౌర్త్యం; అపరాధం, తప్పు.
దుండగీడు నా. దుర్మార్గుడు, ధూర్తుడు.
దుందుడుకు వి. (దుడుకు+దుడుకు) తొందరపాటైన; దుష్టమైన. నా. ఔద్ధత్యం, గర్వం; మిక్కిలి తొందరపాటు; కష్టం, అపద.
దుందుభి నా. భేరి; విషభేదం; ఒకానొక రాక్షసుడు; వరుణుడు; ఒక సంవత్సరం.
దుకూలం నా. పట్టుబట్ట; సన్ననివస్త్రం; తెల్లనిబట్ట.
దుగ్ధ వి. పిదుకబడిన; నింపబడిన. నా. అసూయ; కాంక్ష.
దుగ్ధం నా. పాలు; చెట్లనుండి వచ్చే పాలవంటి రసం; పాలు పిదకడం.
దుడుకడు నా. బాలుడు, పిల్లవాడు.
దుడుకు నా. దౌష్ట్యం; ఔద్ధత్యం; చెడ్డ పని; తొందర, వేగం.
దునేదారు నా. శూరుడు; రాజు; దళవాయి, సేనాపతి.
దుబాసీ నా. రెండు భాషలు వచ్చినవాడు; అనువాదకుడు. (ప్ర.) ద్విభాషి
దురం నా. యుద్ధం; వేగం.
దురంతం నా. చెడ్డపని.
దురదృష్ట వి. చెడ్డ దృష్టితో చూసిన; రాగాది దోషాలతో అన్యంగా తీర్పుచేయబడిన.
దురదృష్టం నా. దౌర్భాగ్యం.
దురన్వయ వి. అనుసరించడానికి కష్టమైన; దుర్బోధమైన, గ్రహించడానికి కష్టమైన; దుష్టమైన అన్వయం కల; దుష్టమగు వంశం కల; తగనిదైన.
దురన్వయం నా. కష్టమైన అన్వయం; దుష్టవంశం.
దురపిల్లు క్రి. శోకించు, దుఃఖించు; పరితపించు; కలతనొందు. నా. వ్యథ; దుఃఖం.

దురభిమాన వి. దుర్గర్వం కల, పనికిమాలిన గర్వం కల.
దురభిమానం నా. దుష్టమైన అభిమానం.
దురభిమాని నా. దురభిమానం కలవాడు.
దురవబోధ వి. తెలిసికొన శక్యం కాని.
దురవస్థ నా. చెడ్డ పరిస్థితి; ఆపద.
దురాక్రమణ నా. అధర్మంగా ఆక్రమించడం; దుష్టమైన ఆక్రమణం. రూ. దురాక్రమణం.
దురాగతం నా. దౌర్జన్యం; చట్టవ్యతిరేక కార్యకలాపం.
దురాచారం నా. చెడ్డ నడవడి; చెడ్డ అలవాటు.
దురాత్ముడు నా. చెడ్డ మనస్సు కలవాడు.
దురాలాపం నా. తిట్టు; చెడ్డ మాట.
దురాశ నా. పేరాశ; దుష్టమైన ఆశ.
దురితం నా. పాపం; కష్టం, ఆపద
దురుక్త వి. పరుషంగా పలుకబడిన.
దురుక్తం నా. చెడ్డ మాట; పరుష వాక్కు
దురుక్తి నా. - పై -
దురుసు వి. గట్టిదైన, కఠినమైన, క్రూరమైన, నిర్దయగల; అధికమైన. నా. వేగం, తొందర; కాఠిన్యం.
దురూహ వి. ఊహింపరాని.
దురూహం నా. చెడ్డ ఊహ.
దురోదరం నా. జూదం; పందెం; అక్షం, పాచిక. రూ. దరోదరం.
దుర్గం నా. కోట; కష్టం; విపత్తు
దుర్గంధం నా. చెడ్డ వాసన, దుర్వాసన, ఉల్లి.
దుర్గతి నా. దౌర్భాగ్యం, దుస్థితి; దారిద్ర్యం; విపత్తు; నరకం; చెడ్డ దోవ.
దుర్గతుడు నా. దీనుడు, దైన్యం పొందినవాడు; దరిద్రుడు, బీద; విపన్నుడు, కష్టాలు పొందినవాడు.
దుర్గమ వి. ప్రవేశించ వీలులేని; పొందుటకు కష్టమైన; తెలిసికొనుటకు కష్టమైన.
దుర్ఘట వి. ఘటింపరాని, కూర్ప శక్యంకాని.
దుర్జనుడు నా. దుష్టజనుడు, ఖలుడు.
దుర్జయ వి. జయింప శక్యం కాని.
దుర్జయుడు నా. గెలువరానివాడు, జయింప శక్యం కానివాడు.
దుర్ణయ వి. దుర్నీతిగల, చెడ్డ నడవడిగల.
దుర్ణయం నా. దుర్నీతి, చెడ్డనడత. రూ. దుర్నయం.
దుర్దశ నా. దుస్థితి, దురవస్థ.
దుర్దినం నా. చెడ్డ దినం; కటిక చీకటి; మబ్బు కమ్మిన దినం.
దుర్నిమిత్తం నా. అపశకునం; కుచ్ఛితపు నెపం.
దుర్నిరీక్ష్యుడు నా. చూడ శక్యం కానివాడు.
దుర్నీతి నా. చెడ్డ నీతి, చెడ్డ నడవడి.
దుర్నీతుడు నా. దుర్నీతి కలవాడు.
దుర్బల వి. బలం లేని, శిథిలమైన.
దుర్బలం నా. అల్పబలం; కృశం, బక్క
దుర్బలుడు నా. బలం లేనివాడు, అశక్తుడు.
దుర్బుద్ధి నా. దుష్టమగు బుద్ధి; దుష్టబుద్ధి కలవాడు; మూఢుడు.
దుర్బోధ వి. తెలిసికొన శక్యం కాని; దుష్టమగు విషయం కల. నా. దుష్టమగు బోధ.
దుర్భర వి. భరింపరాని, ఓర్వలేని.
దుర్భాగ్యం నా. దురదృష్టం.
దుర్భిక్షం నా. క్షామం, కరవు.
దుర్భేద్య వి. భేదింప శక్యం కాని.
దుర్మతి నా. చెడ్డ బుద్ధి కలవాడు, దుర్బుద్ధి; ఒక సంవత్సరం.
దుర్మరణం నా. అసహజమైన చావు; అకాల మరణం, ప్రమాదవశాన కలిగే మరణం.
దుర్లభ వి. పొంద శక్యం కాని, అసాధ్యమైన; అతిప్రశస్తమైన; ప్రియమైన.
దుర్వ్యయం నా. వృథా ఖర్చు.

దుర్వ్యసనం నా. చెడ్డ వ్యసనం; కూడని అలవాటు.
దుర్వార వి. వారింప శక్యంకాని.
దుర్వారుడు నా. వారింపరానివాడు.
దుర్వార్త నా. అప్రియమైన వార్త; చెడ్డ వృత్తాంతం.
దుర్విదగ్ధుడు నా. నేర్పరి కానివాడు; గర్వితుడు, విర్రవీగువాడు.
దుర్వినీతుడు నా. చెడ్డ నడవడి ఉన్నవాడు; వినయం లేనివాడు.
దుశ్చరితం నా. చెడ్డ నడవడి.
దుశ్శకునం నా. దుష్ట శకునం, అపశకునం.
దుశ్శీలుడు నా. చెడ్డ స్వభావం కలవాడు.
దుష్కర వి. చేయడానికి శక్యం కాని, వీలుకాని, కఠోరమైన. వ్య. సుకర.
దుష్కర్మ నా. చెడ్డపని, పాపం.
దుష్కర్ముడు నా. చెడ్డపని చేసేవాడు, పాపి.
దుష్కృత వి. చెడ్డగా చేయబడిన.
దుష్కృతం నా. చెడ్డపని, పాపం.
దుష్కృతి నా. చెడ్డపని, పాపం; దుష్టకర్మలు కలవాడు; చెడ్డపని చేసేవాడు.
దుష్ట వి. చెడ్డ, చెడిన; అధమమైన, తక్కువైన; దోషం కల.
దుష్టం నా. దోషం కలది.
దుష్టచతుష్టయం నా. మహాభారతంలో నలుగురు చెడ్డవారు. (దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, శకుని.)
దుష్టాత్ముడు నా. చెడ్డ మనస్సు గలవాడు.
దుష్పరిణామం నా. చెడు మార్పు.
దుస్తర వి. తరింప శక్యంకాని, దాటరాని; మీరరాని.
దుస్సహ వి. సహింపరాని.
దుస్సాధ్య వి. సాధింప శక్యంకాని, అతి కష్టంతో మాత్రమే సాధ్యమయ్యే.
దుస్సాహసం నా. సాధ్యాసాధ్యాలు తెలుసుకోకుండా చేసే సాహసం.
దుస్స్థితి వి. దుష్ట స్థితిగల. నా. చెడ్డ స్థితి.
దుస్స్వప్నం నా. చెడ్డ కల.
దుహిత నా. కూతురు (తల్లిదండ్రుల దగ్గర సంపదను పాలు పిదికినట్లుగా ఆదరంగా తీసికొని వెళ్ళేది).
దూకలి నా. బాధ.
దూత నా. రాయబారి. రూ. దూతుడు.
దూతి నా. రాయబారం చేసే స్త్రీ. రూ. దూతిక.
దూత్యం నా. దూతధర్మం, రాయబారం.
దూపటిలు క్రి. దప్పిగొను; అలసట పొందు.
దూరగు క్రి. నింద్యమగు.
దూరగ్రహణం నా. దూరంలో ఉన్నవాటిని గ్రహించడం.
దూరదృష్టి నా. దూరంగా వ్యాపించే చూపు; ముందుచూపు; దూరదృష్టి కలవాడు.
దూరనాడు క్రి. నిందించు, దూషించు.
దూరబంధువు నా. దూరపు చుట్టం; దూరమందున్న బంధువులు కలవాడు.
దూరస్థుడు నా. దూరమందున్నవాడు.
దూరీకృత వి. దూరంగా చేయబడిన.
దూరీభూత వి. దూరమైన.
దూరు క్రి. నిందించు, దూషించు, తిట్టు. నా. నింద, తిట్టు.
దూషించు క్రి. నిందించు, దూరు.
దూసరి నా. ఒక రకం గడ్డి; ఒక రకం వడ్లు.
దృక్కు నా. దృష్టి, చూపు; కన్ను; చూసేవాడు; తెలిసికొనేవాడు, కనుగొనేవాడు.
దృక్పథం నా. దృష్టి మార్గం; ఆలోచన విధానం.
దృగ్గోచరం నా. కంటికి కనిపించడం; కనుచూపు మేర.

దృఢ వి. గట్టి, కఠినమైన; పట్టుగల, పూనిక విడువని; బలంకల; స్థూలమైన, లావైన.
దృఢవ్రతుడు నా. గట్టి సంకల్పంతో కూడినవాడు, గట్టి పట్టుదల కలవాడు.
దృత వి. పగిలిన; ఆదరించబడిన.
దృశానం నా. జ్యోతి, తేజస్సు.
దృశానుడు నా. చూసేవాడు, కనిపెట్టి చూసేవాడు, ఆచార్యుడు, ఉపాధ్యాయుడు; బ్రాహ్మణుడు; లోకపాలుడు; సూర్యుడు.
దృశ్య వి. దర్శనీయమైన, చూడదగిన; కంటికి ఇంపైన.
దృశ్యం నా. కనబడు వస్తువు.
దృష్ట వి. చూడబడిన; తెలియబడిన.
దృష్టం నా. చూడబడినది; సాక్షాత్కారం; చూపు.
దృష్టాంతం నా. ఉదాహరణ; ఒక అర్థాలంకారం.
దృష్టి నా. చూపు; కన్ను; తలపు, అభిప్రాయం. (వి.) దిస్టి.
దృష్టి ఆనడం నా. కనిపించడం, చూపు కనిపించడం, కన్ను కనిపించడం.
దృష్టి గోచరం నా. కంటికి కనిపించేది.
దృష్టి సారించు క్రి. చూచు.
దృష్ట్వా అ. దానిని బట్టి.
దెప్పరం వి. అధికమైన, గొప్ప; విషమమైన; ఆపత్కరమైన, కష్టదాయకమైన. నా. ఆపద; ఆధిక్యం; దుస్సహవచనం, దుష్టవచనం; విధం, రీతి.
దెప్పు క్రి. దూరు, తిట్టు; ఎత్తిపొడుచు.
దెబ్బతీయు క్రి. కొట్టు, అడచు; నష్టం కలిగించు.
దెస నా. దిక్కు; వంక, వైపు; శరణం, ఆశ్రయం; చోటు, ప్రదేశం. (ప్ర.) దిశ.
దేదీప్యమానం నా. వైభవోపేతం; ఎక్కువ ప్రకాశం.
దేవతార్చన నా. దేవతను పూజించడం; దేవునికి చేసే ఒక రకమైన పూజ.
దేవబ్రాహ్మణుడు నా. దేవుడిని పూజించడం వలన జీవించేవాడు, పూజారి.
దేవమాతృకం నా. మేఘమే మాతగా కల పంటభూమి, వాననీళ్ళచేత పండే పంటకల దేశం. వ్య. నదీమాతృకం
దేవవ్రతుడు నా. భీష్ముడు.
దేవశిల్పి నా. విశ్వకర్మ.
దేవళం నా. గుడి, కోవెల. (ప్ర.) దేవాలయం.
దేవానాం ప్రియుడు నా. మూర్ఖుడు.
దేవు క్రి. తడివితీయు, తడవు; కలచు; సంగ్రహించు; వెదకు.
దేవురించు క్రి. దీనంగా అడుగు; దీనత్వాన్ని పొందు.
దేవురు నా. దైన్యం.
దేవురుగొట్టు నా. దీనుడు, దేబె.
దేవుళ్ళాడు క్రి. చింతించు, విచారించు; వెదకు, ప్రాధేయపడు; కాలం గడుపు.
దేవేరి నా. రాణి, రాజు భార్య.
దేశవాళీ నా. దేశానికి చెందినది; దేశీయమైనది, ప్రాంతీయమైనది.
దేశాంతరం నా. అన్యదేశం, మరొకదేశం.
దేశి నా. నాట్య విశేషం; దేశ భాషా కవిత్వం; దేశీయ లేదా ప్రాంతీయ లక్షణాలు కలది.
దేశికుడు నా. గురువు, ఆచార్యుడు.
దేహం నా. శరీరం, ఒళ్ళు.
దేహత్యాగం నా. ఆత్మార్పణం, స్వచ్ఛంద మరణం, ఒక ఆశయం సిద్ధించడానికి తనకు తానుగా మరణించడం.
దేహళి నా. ఇంటి గడప.
దేహి నా. దేహం గలవాడు, ప్రాణి, జీవుడు.
దేహుండు నా. - పై -

దైతేయుడు నా. దితి సంతతివాడు, రాక్షసుడు.
దైత్యగురువు నా. రాక్షస గురువు, శుక్రుడు.
దైత్యాంతకుడు నా. (దైత్య+అంతకుడు) దైత్యులను అంతం చేసినవాడు, విష్ణువు.
దైత్యారి నా. దైత్యులకు శత్రువు, విష్ణువు; వేలుపు.
దైత్యుడు నా. రాక్షసుడు; దితి సంబంధమైన వాడు; దితి సంతతివాడు.
దైనందిన వి. ప్రతిదినం కలిగే, ప్రతిదినం ఉండే.
దైనిక వి. దినంలో ఉండే; దినానికి చెందిన.
దైన్యం నా. దురవస్థ, దీనత్వం; పేదరికం; దుర్బలత్వం; నీచత్వం, హైన్యం.
దైర్ఘ్యం నా. దీర్ఘత్వం, నిడువు.
దైవం నా. దేవుడు, దేవత. (వి.) దయ్యం.
దైవారు క్రి. అతిశయించు, అధికమగు; పొంగిపొరలు; ఒప్పు. రూ. దయివారు.
దైవోపహతుడు నా. దురదృష్టవంతుడు.
దైహిక వి. దేహ సంబంధమైన.
దొంగచాటు వి. మోసపూరితమైన, వంచనతో కూడిన.
దొడ్డ వి. గొప్పదైన; శ్రేష్ఠమైన; కష్టమైన, దుష్కరమైన; ఎక్కువైన; పెద్దదైన, ప్రౌఢమైన.
దొడ్డతనం నా. పెద్దరికం.
దొడ్డమ్మ నా. పెదతల్లి, తల్లి అక్క.
దొమ్మి నా. కలహం, గొడవ.
దొరకొను క్రి. యత్నించు, పూను; లభించు; కలుగు; సమర్థమగు; స్ఫురించు; సిద్ధించు; ఉపక్రమించు, ప్రారంభించు; ప్రాప్తించు, పొందు.
దొరయించు క్రి. కలిగించు; ఉంచు.
దొరయు క్రి. తగులు, అంటుకొను; చిక్కుకొను, సమానమగు, సాటియగు; యుక్తమగు, తగు; కలుగు, జనించు; ప్రవర్తిల్లు; ప్రకాశించు; పోలు; సమీపించు; స్పృశించు, తాకు.
దొసగు నా. ఆపద, చిక్కు; కష్టం, బాధ; అపకారం, కీడు; దోషం, తప్పు; విఘ్నం; పాపం; సంబంధం, సాంగత్యం. రూ. దొసవు.
దోఃశక్తి నా. భుజబలం.
దోదూయమాన వి. ఎక్కువగా తపింపజేస్తున్న; ఎక్కువగా తపించే.
దోపిడి నా. దొంగిలించడం, దొంగతనం; ఇతరుల శ్రమకు తగిన మూల్యం చెల్లించకుండా ప్రయోజనం పొందడం.
దోయి నా. జత, జోడు, ద్వయి; సాటి, సామ్యం; సహాయం, తోడు.
దోయిటను నా. దోసిట్లో.
దోయిలి నా. దోసిలి, అంజలి.
దోర్బలం నా. (దోః+బలం) భుజబలం.
దోర్మధ్యం నా. (దోః+మధ్యం) బాహువుల మధ్యభాగం; మోచేయి.
దోర్మూలం నా. బాహుమూలం, చంక.
దోర్యుద్ధం నా. (దోః+యుద్ధం) బాహుయుద్ధం.
దోర్లీల నా. (దోః+లీల) బాహువుల విలాసం.
దోశ్శక్తి నా. దోఃశక్తి.
దోసిటను నా. దోసిట్లో.
దోసిలి నా. దోయిలి, అంజలి.
దోహదం నా. తోడ్పాటు; సహకారం, సహాయం; గర్భం, చూలు; గర్భలక్షణం; ఇచ్ఛ; అధికమైన కోరిక.
దోహద క్రియ నా. కొన్నిరకాల మొక్కలకు అకాలంలో పుష్పాదులను పుట్టించే కావ్య నాయికల పాదతాడనం మొ। క్రియలు. (వీటి ప్రస్తావన ప్రబంధాల్లో ఉంటుంది. అశోకానికి దోహదక్రియ పాదతాడనం.

సుందరయ్య గ్రంథాలయ
A C No 88984

ఇలాగే పొగడకు ముఖసీదువు, గోరంటకు ఆలింగనం, బొట్టుగునకు వీక్షణం, మామిడికి కరస్పర్శం, సంపెంగకు ముఖరాగం, కొండగోగునకు సల్లాపం, వావిలికి ఊర్పు, మోరటికి పాట, సుర పొన్నకు నవ్వు.)

దౌత్యం నా. దూత కృత్యం, రాయబారం, దూత్యం.

దౌర్గత్యం నా. దారిద్ర్యం; దుఃఖాన్ని కలిగి ఉండడం.

దౌర్జన్యం నా. దుర్జనుని స్వభావం, చెడ్డతనం.

దౌర్బల్యం నా. దుర్బలత్వం, తక్కువ బలం కలిగి ఉండడం.

దౌర్భాగ్యం నా. దురదృష్టం.

దౌవారికుడు నా. ద్వారపాలకుడు.

దౌష్ట్యం నా. దుష్టత్వం, చెడ్డతనం.

దౌహిత్రం నా. కూతురు సంతతి; నువ్వులు; కపిలగోవు నెయ్యి; ఖడ్గమృగం.

దౌహిత్రి నా. దుహిత కూతురు, మనుమరాలు (కూతురి కూతురు).

దౌహిత్రుడు నా. దుహితకొడుకు, మనుమడు (కూతురి కొడుకు).

ద్యావాపృథువులు నా. ఆకాశము భూమీ.

ద్యు నా. ఆకాశం.

ద్యుతి నా. దీప్తి, కాంతి, తేజస్సు; వెలుగు, కిరణం; శోభ, దేహ కాంతి.

ద్యునది నా. ఆకాశ గంగ.

ద్యుపతి నా. ఆకాశపతి, సూర్యుడు; స్వర్గపతి, ఇంద్రుడు.

ద్యుమణి నా. ఆకాశానికి మణివంటి వాడు, సూర్యుడు.

ద్యూతం నా. (వి.) జూదం.

ద్యోతం నా. ప్రకాశం, కాంతి; ఎండ.

ద్యోతక వి. ప్రకాశించే; ప్రకాశింపజేసే; తెలిపే.

ద్యోతనం నా. దీపం; ప్రకాశించడం, ప్రకాశింపజేయడం; తెలియజేయడం; వెలుతురు.

ద్యోతమాన వి. ప్రకాశిస్తున్న; స్ఫురిస్తున్న.

ద్యోతిత వి. ప్రకాశించిన, ప్రకాశం కలిగిన; స్ఫురించిన; ప్రకాశింపజేయబడిన; తెలుపబడిన.

ద్రఢిమ నా. దార్ఢ్యం, దిట్టతనం. రూ. ద్రఢిమం.

ద్రవిణం నా. ధనం, సొమ్ము; బంగారం; పరాక్రమం; శరీరబలం; కోరిక.

ద్రష్ట నా. చూసేవాడు; మనస్సుచే కనుగొనేవాడు (ఋషులు మంత్ర ద్రష్టలు); గుణదోషాలను కనుగొనేవాడు, నిర్ణయకర్త, న్యాయాన్యాయాలను పరిశీలించేవాడు.

ద్రవ్యం నా. ధనం; వస్తువు, పదార్థం, పూత, విలేపనం; విలేపన వస్తువు; మందు, ఔషధం; వినయం; లక్క; మద్యం; పృథివి మొ వాటిలో ఒకటి (పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం, కాలం, దిక్కు, ఆత్మ, మనస్సు అనే తొమ్మిది).

ద్రాఘిష్ఠం నా. మిక్కిలి పొడవైంది.

ద్రుత వి. వడిగల; పారిపోయిన; కరిగిన.

ద్రుతం నా. తేలు; ద్రుమం, చెట్టు; పిల్లి; (తెలుగు వ్యాకరణంలో) అవసరం లేనపుడు లోపించే నకారం.

ద్రుమం నా. కొమ్మలు కలది, చెట్టు; పారిజాత వృక్షం.

ద్రోవది నా. ద్రౌపది.

ద్రౌపది నా. ద్రుపదుడి కూతురు, పాంచాలి.

ద్వంద్వం నా. జత, కవ; స్త్రీ పురుషుల జత; ఒకదాని కొకటి విరుద్ధమైన రెండింటి జత (సుఖదుఃఖాలు); ఒక సమాసం (అన్న దమ్ములు).

ద్వయం నా. రెండు అవయవాలు కలది, జత, యుగ్మం, జంట.
ద్వాత్రింశ వి. ముప్పైరెండో.
ద్వాత్రింశత్ వి. ముప్పైరెండు అయిన. (ద్వాత్రింశత్ సాలభంజికలు)
ద్వాత్రింశత్తమ వి. ద్వాత్రింశ.
ద్వాత్రింశిక నా. ముప్పైరెండు కలది. (సింహాసన ద్వాత్రింశిక)
ద్వాదశ వి. పన్నెండో (ద్వాదశ స్కంధం); పన్నెండు అయిన (ద్వాదశ స్కంధాలు).
ద్వాదశాదిత్యులు నా. పన్నెండు మంది సూర్యులు. (ఇంద్రుడు, ధాత, పర్జన్యుడు, త్వష్ట పూష, అర్యముడు, భగుడు, వివస్వంతుడు, విష్ణువు, అంశుమంతుడు, వరుణుడు, మిత్రుడు. కశ్యపునకు అదితి యందు కలిగిన తుషితులు అనబడే దేవతలు.)
ద్వాదశి నా. పన్నెండోది, పక్షంలో పన్నెండో తిథి.
ద్వాపరం నా. సందేహం, సంశయం; వేద ప్రామాణ్యాదులందు సంశయం కలిగించేది; ద్వాపరయుగం.
ద్వావింశతి వి. ఇరవై రెండు అయిన.
ద్వి వి. రెండు అయిన. (ద్విజన్మము)
ద్విగుణ వి. రెండు రెట్లు కల.
ద్విగుణిత వి. రెట్టింపబడిన, రెంటితో గుణింపబడిన.
ద్విగుణీకృత వి. రెండు రెట్లు చేయబడిన, రెట్టింపైన.
ద్విగువు నా. రెండు గోవులు కలవాడు; ఒక సమాసం (ముల్లోకాలు).
ద్విజం నా. రెండు పుట్టుకలు కలది, పక్షి, పాము, చేప; దంతం, పల్లు.
ద్విజుడు నా. రెండు జన్మలు కలవాడు, బ్రాహ్మణుడు.
ద్వితయం నా. ద్వయం, జోడు.
ద్వితీయ వి. రెండో.
ద్విధా అ. రెండుగా, రెండు విధాలా.
ద్విరదం నా. ఏనుగు.
ద్విరుక్తం నా. పునరుక్తి, రెండుసార్లు చెప్పడం, చెప్పిందే చెప్పడం.
ద్విరుక్తి నా. - పై -
ద్విరేఫం నా. రెండు రేఫలు కలది, భ్రమరం, తుమ్మెద.
ద్వీపం నా. నాలుగువైపుల నీరు ఉన్నభూమి; పులి. (వి.) దీవి.
ద్వీపకల్పం నా. మూడు వైపుల నీరు ఒకవైపు భూమి ఉన్న ప్రదేశం.
ద్వీపవతి నా. నది; భూమి.
ద్వేషం నా. పగ, విరోధం, శత్రుత్వం; ఏవ, రోత.
ద్వేషి నా. ద్వేషించేవాడు, శత్రువు, పగవాడు.
ద్వేషించు క్రి. విరోధించు, పగగొను; అనిష్టంగా తలచు, ఏవగించు.
ద్వైతం నా. రెండుగా ఉండడం; జీవాత్మ పరమాత్మలకు భేదం చెప్పే మతం; ఒక వనం.
ద్వైధీభావం నా. రెండు విధాలైన భావాలు; సంశయం.
ద్వైపాక్షిక వి. రెండు పక్షాలకు సంబంధించిన.
ద్వైపాయనుడు నా. వ్యాస మహర్షి.
ద్వైవార్షిక వి. రెండు సంవత్సరాలకు చెందిన.
ద్వైవిధ్యం నా. రెండు విధాలుగా ఉండడం.
ద్వ్యర్థి వి. రెండు అర్థాలు ఉన్న.
ధనం నా. విత్తం, సొమ్ము; గోరూప ధనం, ఆవుల మంద.
ధనంజయుడు నా. అర్జునుడు; అగ్ని; ఇంద్రుడు.
ధనపతి నా. కుబేరుడు; కోశాధ్యక్షుడు.
ధనపాలుడు నా. - పై -

ధనాఢ్యుడు నా. ధనవంతుడు.
ధనాభావం నా. (ధన+అభావం) ధనం లేకపోవడం.
ధనిష్ఠ నా. ఒక నక్షత్రం.
ధనుర్ధరుడు నా. (ధనుః+ధరుడు) ధనుస్సు ధరించినవాడు, విలుకాడు; దుర్యోధనుని సోదరులలో ఒకడు.
ధనుర్మాసం నా. (ధనుః+మాసం) సూర్యుడు ధనూరాశిలో ఉండే నెల; సంక్రాంతి.
ధనుర్లత నా. (ధనుః+లత) లత వంటి ధనుస్సు.
ధనుర్విద్య నా. (ధనుః+విద్య) విలువిద్య.
ధనువు నా. విల్లు; వింటినారి; ఒక రాశి; ఉత్తమ స్త్రీ. రూ. ధనుస్సు.
ధనుష్పాణి నా. (ధనుః+పాణి) విల్లు చేబట్టినవాడు; శ్రీరాముడు.
ధనుష్మంతుడు నా. ధానుష్కుడు, విలుకాడు.
ధనుస్సు నా. ధనువు.
ధన్య వి. ధనహేతుకమైన; ధనలాభం కలుగజేసే; స్థారకమైన, కృతార్థమైన.
ధన్యవాదం నా. కృతజ్ఞత.
ధన్యుడు నా. శ్లాఘ్యుడు; సుఖం కలవాడు; సుకృతి, పుణ్యం చేసికొన్నవాడు; ధనం పొందినవాడు; ఇష్ట కార్యాన్ని నెరవేర్చుకొన్న వాడు, కృతార్థుడు; ఔదార్యం కలవాడు.
ధన్వంతరి నా. దేవ వైద్యుడు; సూర్యుడు.
ధన్వి నా. ధనుర్ధరుడు, విలుకాడు; విదగ్ధుడు, నేర్పరి.
ధమని నా. గొట్టంలా ఉండేది, నరం, నాడి; ఊదుగొట్టం, కొలిమితిత్తి.
ధమ్మిల్లం నా. కొప్పు; జుట్టు ముడి.
ధర నా. భూమి; వెల, మూల్యం; రక్తనాళం.
ధరణి నా. విశ్వాన్ని ధరించేది, భూమి, నేల.
ధరణిజ నా. భూపుత్రి, సీత. ప. ధరణిసుత. రూ. ధరణీజ.
ధరణీధరం నా. భూమిని ధరించేది, పర్వతం; ఆదికూర్మం; దిగ్గజం. రూ. ధరణిధరం.
ధరణీధరుడు నా. ఆదిశేషుడు; విష్ణువు; శివుడు; రాజు; భూమిని ధరించేవాడు. రూ. ధరణిధరుడు.
ధరణీపతి నా. రాజు, భూపతి. రూ. ధరణిపతి.
ధరణీభృతం నా. పర్వతం. రూ. ధరణిభృతం.
ధరణీభృతుడు నా. రాజు. రూ.ధరణిభృతుడు.
ధరణీభృత్తు నా. కొండ; రాజు; ఆదిశేషుడు; విష్ణువు. రూ. ధరణిభృత్తు.
ధరణీరుహం నా. చెట్టు. రూ. ధరణిరూహం.
ధరణీసురుడు నా. బ్రాహ్మణుడు. రూ. ధరణిసురుడు.
ధరాతలం నా. భూమి.
ధరాత్మజ నా. సీత.
ధరాధరం నా. పర్వతం.
ధరాధిపుడు నా. (ధరా+అధిపుడు) రాజు.
ధరామరుడు నా. (ధరా+అమరుడు) ధరణిసురుడు, బ్రాహ్మణుడు.
ధరిత్రి నా. భూమి.
ధర్మం నా. లోకాన్ని ధరించేది, లోకాన్ని మంచి స్థితిలో నిలిపేది, శ్రుతి స్మృతి మొ॥ వాటిలో చెప్పబడినది; పుణ్యం; న్యాయం; పద్ధతి; గుణం, స్వభావం; అహింస; యజ్ఞం; ఉపనిషత్తు, వేదాంతం; దానం.
ధర్మరాజు నా. యముడు; యుధిష్ఠిరుడు.
ధర్మవిదుడు నా. ధర్మం తెలిసినవాడు.
ధర్మవ్యాధుడు నా. ధర్మవేత్త అయిన ఒక బోయవాడు, ఒక పురాణ పాత్ర.
ధర్మ సూక్ష్మం నా. న్యాయపరమైన సూక్ష్మ విషయం.
ధర్మి వి. ధర్మం కల. నా. విష్ణువు.

ధవళ వి. తెల్లని; అందమైన; తేట అయిన.
ధవళం నా. తెలుపు; ఒక గేయ విశేషం.
ధవళిత వి. తెల్లగా చేయబడిన.
ధవుడు నా. మనుష్యుడు; భర్త, అధిపతి; మోసగాడు.
ధాటి నా. దండయాత్ర, దాడి.
ధాత నా. బ్రహ్మ; ఆత్మ; ఒకానొక ఆదిత్యుడు; ఒక సంవత్సరం; ధరించేవాడు; పోషించే వాడు; సృజించేవాడు; విష్ణువు; శివుడు. రూ. ధాతృడు.
ధాత్రి నా. భూమి, దాది, తల్లి.
ధానం నా. పోషించడం; ధరించడం.
ధాని నా. చోటు, స్థానం; ఉండడానికి ఆధారమైనస్థానం. (రాజధాని)
ధానుష్కుడు నా. ధనుస్సు ఆయుధంగా కలవాడు.
ధాన్యం నా. ధానమునకు (పోషించదానికి) అనుకూలమైనది, వడ్లు.
ధామం నా. ఇల్లు; స్థానం, చోటు; వెలుగు, కిరణం; ప్రభావం, శక్తి; దేహం. (పరంధామం, పుణ్యధామం.)
ధార నా. జడివాన; కత్తిపదును; అంచు; సమూహం; వరుస; పోలిక.
ధారణ నా. ధరించడం; పోషించడం; జ్ఞప్తిలో ఉంచుకోడం; జ్ఞాపక శక్తి; నిలుకడ; స్థైర్యం; విలువ, వెల.
ధారణి నా. వరుస; నిలుకడ, ఏకాగ్రత; భూమి.
ధారపోయు క్రి. ధారాపూర్వకంగా ఇవ్వు, దానం చేయు. రూ. ధారవోయు.
ధారాదత్తం నా. ధారాపూర్వకంగా ఇచ్చినది; సంపూర్ణమైన అధికారాలతో ఇచ్చినది.
ధారాధరం నా. వర్షధారలను ధరించేది మేఘం; వాదరను (అంచు) ధరించేది, కత్తి, ఖడ్గం.
ధారాపాతంగా క్రి.వి. ధారలుగా పడేటట్లు, కుంభవృష్టి.
ధారావాహికం నా. అవిచ్ఛిన్నంగా కొనసాగేది, ఎడతెగక జరిగేది.
ధారాళంగా క్రి.వి. ధార కలదిగా; అడ్డులేనిదిగా; ఉదారంగా.
ధారిణి నా. భూమి.
ధారుణి నా. – పై –
ధావళ్యం నా. ధవళత్వం, తెలుపు.
ధాళధళ్యం నా. ధళధళమనే కాంతి.
ధిక్కరించు క్రి. తిరస్కరించు; బెదిరించు. రూ. ధిక్కారించు.
ధిక్కారం నా. తిరస్కారం; బెదిరింపు.
ధిషణ నా. బుద్ధి, మనీష; వాక్కు; స్తోత్రం; గౌరి; భూమి.
ధీ నా. బుద్ధి, జ్ఞానం, తెలివి; భావన, ఊహ; ఆలోచన.
ధీమంతుడు నా. ప్రశస్తమైన బుద్ధికలవాడు; విద్వాంసుడు.
ధీమా నా. ధైర్యం, నిబ్బరం.
ధీర వి. గంభీరమైన (ధ్వని); మందమైన (గాలి); నా. ధీరురాలు; కావ్య నాయికలలో ఒకర్తె.
ధీరుడు నా. ధైర్యం కలవాడు; నిలుకడ కలవాడు; దృఢచిత్తం కలవాడు; గంభీరుడు.
ధీరోదాత్తుడు నా. ధైర్యం ఉదాత్తం అనే గుణాలు కలవాడు, నాలుగు విధాలైన కావ్య నాయకులలో ఒకడు.
ధీశక్తి నా. బుద్ధి బలం.
ధీశాలి నా. ప్రతిభావంతుడు, తెలివైనవాడు.
ధురంధర వి. కాడిని మోసే; బరువు మోసే; సమర్థమైన.
ధురంధరుడు నా. కార్యభారం వహించేవాడు; అగ్రేసరుడు, సమర్థుడు; శ్రేష్ఠుడు.

ధురీణం నా. బరువు మోసేది, ఎద్దు; గుర్రం.
ధురీణుడు నా. ధురంధరుడు.
ధుర్యం నా. ధురీణం.
ధుర్యుడు నా. ధురీణుడు.
ధూత వి. కంపితమైన, వణకింపబడిన; విడువబడిన; అదల్పబడిన; వీవనతో విసరబడిన.
ధూప వి. పొగ వేసే; సంతాపం కలిగించే.
ధూపం నా. సుగంధ ద్రవ్యాల నుండి వచ్చే పొగ; పొగకు సాధనమైన సుగంధ ద్రవ్యం.
ధూపవాసం నా. స్నానం తర్వాత తడి ఆరడానికీ శిరోజాలను పరిమళింప జేయడానికీ సుగంధద్రవ్యాలతో వేసుకొనే పొగ.
ధూమం నా. పొగ; ఆవిరి; తోకచుక్క.
ధూమకేతువు నా. పొగ చిహ్నంగా గలది, అగ్ని; తోకచుక్క.
ధూమ్ర వి. నలుపు కలిసిన ఎరుపుకల, పొగ వన్నె కల.
ధూమ్రం నా. పొగవన్నె; నలుపు కలిసిన ఎరుపురంగు.
ధూర్జటి నా. బరువైన జటలు కలవాడు, శివుడు.
ధూర్తు నా. మోసగాడు, వంచకుడు; జూదరి; వంచకుడగు నాయకుడు; శివుడు. ప. ధూర్తుడు.
ధూర్వహ వి. ధురంధరమైన.
ధూర్వహం నా. బరువు మోసేది, ఎద్దు.
ధూర్వహుడు నా. ధురంధరుడు.
ధూసరం నా. బూడిద వన్నె, గాడిద.
ధూసరిత వి. ధూసరి వర్ణం కలదిగా చేయబడిన, బూడిద రంగు కలదిగా చేయబడిన.
ధూళి నా. దుమ్ము; పరాగం.
ధృత వి. ధరింపబడిన, తాల్పబడిన; పట్టుకొనబడిన.
ధృతం నా. పతనం, పాటు; స్థితి, ఉనికి; ధారణం, తాల్చుట; పట్టుకోడం.
ధృతి నా. ధరించడం, తాల్చడం; గ్రహించడం, పట్టుకోడం; ఆత్మస్థైర్యం; ధైర్యం, స్థిరత్వం; సంతోషం, సుఖం, ఒక ఛందస్సు.
ధృతిమంతుడు నా. ధైర్యం కలవాడు; సంతోషం కలవాడు.
ధృతిమతి నా. సంతోషం ఉన్న స్త్రీ; ధైర్యం ఉన్న స్త్రీ.
ధేనువు నా. ఆవు. బ. ధేనువులు, ధేనులు.
ధేనుకోటి నా. ఆవుల మంద.
ధైర్యం నా. ధీరత్వం; నిర్వికార చిత్తత; గంభీరత; అవిధేయత.
ధోరణి నా. పరంపర, పంక్తి; రీతి, పద్ధతి.
ధౌత వి. కడుగబడిన, ప్రక్షాళితమైన; పరిశుద్ధం చేయబడిన, శోధితమైన; తుడువబడిన, మార్జితమైన; తెల్లని, తెల్లగా చేయబడిన, స్వచ్ఛంగా చేయబడిన.
ధౌతం నా. ప్రక్షాళనం, కడగడం; శుద్ధి చేయడం; వెండి, కలధౌతం.
ధౌరంధర్యం నా. ధురంధరత్వం, కార్యభారం వహించడం.
ధౌరేయం నా. ధురీణం.
ధౌరేయుడు నా. ధురీణుడు, కార్యభారం వహించేవాడు.
ధౌర్త్యం నా. ధూర్తత్వం, దుండగం.
ధ్యాత నా. ధ్యానించేవాడు. దూ. ధ్యాయకుడు.
ధ్యానం నా. చింతనం; పరమాత్మను మనస్సులో తలచుకోడం.
ధ్యానించు క్రి. ధ్యానం చేయు, చింతనచేయు.

ధ్యాయి నా. ధ్యాత.
ధ్యాస నా. ఏకాగ్రత; ఆసక్తి.
ధ్యేయం నా. లక్ష్యం, ఆశయం.
ధ్రువ వి. నిలకడ ఉన్న; నిక్కమైన, నిశ్చితమైన. నా. సాధ్వి; గీతి విశేషం; గుర్రం సుడి; భూమి.
ధ్రువం నా. ధ్రువ నక్షత్రం; స్థాణువు, మోడు; శంకువు; ఒక తాళ విశేషం; ముక్కుకొన; ఒక జాతి గుర్రం సుడి; మఱ్ఱి; ఆకాశం; తర్కం; స్థిరం, నిశ్చయం; అయస్కాంత క్షేత్రం.
ధ్రువపత్రం నా. నిశ్చయ పత్రం, నిర్ధారణ పత్రం.
ధ్రువపరచు క్రి. స్థిరపరచు; రుజువుచేయు; స్థాపించు.
ధ్రువీకరించు క్రి. స్థిరపరచు; అధికారికంగా చెప్పు.
ధ్రువుడు నా. బ్రహ్మ; విష్ణువు; శివుడు; ఉత్తానపాదుని కొడుకు (ధ్రువ నక్షత్రాధిష్ఠాత); అష్ట వసువులలో ఒకడు.
ధ్వంసం నా. నాశనం, పతనం; కూలగొట్టడం.
ధ్వజం నా. పతాకం, టెక్కెం; ధ్వజస్తంభం; చిహ్నం, గుర్తు; గర్వం; ఖట్వాంగం, మంచంకోడు; చెట్టు; తాటిచెట్టు.
ధ్వజిని నా. సేన.
ధ్వని నా. చప్పుడు, శబ్దం; వ్యంజనా వృత్తిచే తోచే అర్థం; వ్యంగ్య ప్రధాన కావ్యం.
ధ్వస్త వి. జారిన; కింద పడిన; నీతిహీనమైన; నశించిన.
ధ్వస్తి నా. నాశం; జారడం.
ధ్వాంతం నా. చీకటి. ప. తమస్సు.
ధ్వానం నా. ధ్వని, చప్పుడు.

న

నందక వి. సంతోషించే, ఆనందించే; సంతోషపెట్టే, ఆనందింప జేసే.
నందకం నా. విష్ణు ఖడ్గం; ఖడ్గం, కత్తి; కప్ప; ఆనందం.
నందకి నా. విష్ణువు.
నందన వి. సంతోషపెట్టే; సంతోషించే; సంతోష సాధనమైన; ఆనందం కలిగించే. నా. కూతురు; ఒక సంవత్సరం.
నందనం నా. ఉద్యానవనం; ఇంద్రుని ఉద్యానవనం; ఆనందం; ఆనందించడం.
నందనుడు నా. సంతోషాన్ని కలిగించేవాడు, కొడుకు. ప. పుత్రుడు, కుమారుడు.
నందిని నా. అవుదూడ; ఆడపడుచు; కూతురు; గంగ; దుర్గ; వసిష్ఠమహర్షి హోమధేనువు; ఇళ్ళు కట్టుకొనే నేల.
నక్కు క్రి. ఒదుగు, దాగు.
నక్కజిత్తులు నా. మోసాలు.
నక్తం నా. రాత్రి; ఒక వ్రతం.
నక్తంచరం నా. గుడ్లగూబ.
నక్తంచరుడు నా. రాత్రించరుడు, రాక్షసుడు; దొంగ.
నక్రం నా. మొసలి; మకర రాశి; నాసిక, ముక్కు
నఖం నా. గోరు; భాగం, అంశం.
నఖక్షతం నా. గోటినొక్కు
నగం నా. గమనం లేనిది, కొండ, పర్వతం; చెట్టు; పాము.
నగజ నా. పార్వతి.
నగజం నా. ఏనుగు.
నగజాత నా. పార్వతి.
నగధరుడు నా. విష్ణువు, శ్రీకృష్ణుడు.
నగపతి నా. హిమవంతుడు; ఓషధులకు రాజు, చంద్రుడు.
నగరి నా. నగరం; అంతఃపురం.
నగరు నా. అంతఃపురం; రాజభవనం; సభాగృహం, కొలువుకూటం; గుడి.
నగవు నా. నవ్వు, హాసం.
నగవైరి నా. ఇంద్రుడు.
నగాధిరాజం నా. శ్రేష్ఠ పర్వతం; హిమవత్పర్వతం; సుమేరువు; కైలాసం.
నగించు క్రి. నవ్వించు; సంతసింపజేయు; అపహసింపజేయు, ఎగతాళిజేయు. రూ. నగియించు.
నగు క్రి. నవ్వు; అపహసించు, గేలిచేయు.
నగుబాటు వి. ఎగతాళి చేయదగిన. నా. అపహాస్యం; ఎగతాళి; నింద.
నగ్న నా. దిసమొల గల ఆడుది; రజస్వల కాని పడుచు. ప. నగ్నిక.
నగ్నుడు నా. దిగంబర సన్యాసి; దిగంబర బౌద్ధుడు; బట్టువాడు; వేద దూషకుడు, వేదం అభ్యసించిన తర్వాత వేదమార్గాన్ని విడిచి అపమార్గంలో వర్తించేవాడు; వివస్త్రుడు, దిస్సమొలవాడు, దిగంబరుడు.
నచ్చు క్రి. హితమగు, ఆప్తమగు, రుచించు; నమ్మకం కలుగు; లగ్నమగు; నమ్ము; బాధించు, పీడించు. నా. ఆలస్యం, బాధ.
నటత్ వి. నాట్యం చేస్తున్న; కదలుతున్న. (నటన్మత్త ద్విరేఫాళి)
నటనం నా. నాట్యం; అభినయించడం; కపట ప్రవర్తనం.
నట్టాడు క్రి. నర్తించు, నాట్యమాడు; చలించు, తిరుగు.
నట్టువ నా. నాట్యం; నాట్యం నేర్పేవాడు; నటుడు; నటి.
నట్టువకాడు నా. నర్తకుడు.

నట్టువరాలు నా. నర్తకి.
నడగొట్టు క్రి. అగు, ఉండు.
నడయాడు క్రి. సంచరించు, విహరించు.
నడవడి నా. గమనం, నడక; ప్రవర్తనం; న్యాయం, ధర్మం; వృత్తి. రూ. నడవడిక.
నడుం కట్టు క్రి. ఉపక్రమించు, సిద్ధపడు. (మద్యపాన వ్యతిరేక ఉద్యమానికి స్త్రీలు నడుం కట్టారు.)
నతి నా. వంగడం; వంపు, వంకర; నమస్కారం.
నతులు నా. నమస్కారాలు.
నది నా. ఏరు. ప. స్రవంతి, ఝరి, కూలంకష.
నదీమతల్లిక నా. ప్రశస్తమైన నది.
నదీ మాతృకం నా. ఏటి నీళ్లచేత పండే పైరు కల ప్రదేశం. వ్య. దేవ మాతృకం.
నన నా. పువ్వు; పల్లవం, చిగురు; మొగ్గ, కోరకం.
ననబోడి నా. స్త్రీ రూ. ననబోణి.
ననయు క్రి. పూయు, చిగురించు.
ననలెత్తు క్రి. మొలకలెత్తు; పల్లవించు, కలుగు, పుట్టు, చిగుర్చు. రూ. ననలొత్తు.
ననవింటిజోదు నా. మన్మధుడు. ప. ననవింటి దంట, ననవింటి దొర, ననవింటి మన్నెవాడు, ననవిలుకాడు, ననవిల్తుడు.
ననుచు క్రి. పూచు, చిగుర్చు; మొగ్గతొడుగు, కోరకితమగు; వికసించు; అనురాగ మొందు, ఇష్టపడు; అతిశయించు; కలుగు, పుట్టు.
ననుపు క్రి. వికసింపజేయు. వి. అనురాగం కల; అధికమైన, అతిశయం కల నా. అనురాగం, ప్రేమ; జీవనోపాధి; ఇంపు, ఒప్పు. రూ. నన్పు.
ననుపుకత్తె నా. ప్రియురాలు; విటురాలు.
ననుపుకాడు నా. విటుడు, వలపుకాడు.
ననుబ్రాయి నా. చక్కగా ఉడుకని బియ్యం, ఉడికీఉడకని అన్నం. రూ. ననుబాయి.
ననువు నా. అందం; ఒప్పు, ఇంపు; నర్మవచనం.
నన్ని వి. ప్రియమైన; సుందరమైన.
నప్త నా. మనుమడు; మునిమనుమడు.
నప్త్రి నా. మనుమరాలు; మునిమనుమరాలు.
నభం నా. ఆకాశం; మేఘం; వర్షాకాలం; ముక్కు.
నభూతో నభవిష్యతి అ. ఇంతకు ముందు లేనిదీ ఇకపై ఉండనిదీ.
నభోంతరాళం నా. ఆకాశ ప్రదేశం.
నభోమండలం నా. ఆకాశం.
నభోమణి నా. సూర్యుడు.
నభోవీథి నా. ఆకాశమార్గం.
నమస్తే అ. (నమః+తే) నీకు నమస్కారం.
నమోవాకం నా. నమస్కారం; నమః అని పలకడం.
నమ్ర వి. వంగిన; లోతైన, లోపలికి అణగిన; అణకువ కల; మొక్కిన.
నమ్రత నా. అణకువ, వినయం.
నయ వి. నడిపే; కొనిపోయే; పొందించే, న్యాయం నుండి తప్పని.
నయం వి. రమ్యమైన, అందమైన; సుకుమారమైన, మృదువైన. నా. మనోహరత్వం, పొలుపు, అందం; రీతి, విధం; నేర్పు; ఆసక్తి; లాభం; కొనిపోవడం; నడపడం; పొందించడం; నీతి; న్యాయం, ధర్మం, పాడి; దర్శనం, శాస్త్రం.
నయకోవిదుడు నా. నీతి చక్కగా తెలిసినవాడు.
నయగారం నా. మృదుత్వం; మనోజ్ఞత, ఒప్పు, అందం; విలాసం; ప్రియవాక్యం; అలంకారం.
నయనం నా. కన్ను. ప. నేత్రం, చక్షువు.

నయనగోచరం నా. కంటికి కనబడేది, చూపుమేరలోనిది.
నయనాభిరామం నా. (నయన+అభిరామం) కంటికి ఇంపైనది, చక్కనిది.
నయమగు క్రి. రోగం తగ్గిపోవు.
నయవంచన నా. మోసం, ద్రోహం.
నయవాది నా. రాజనీతి చెప్పేవాడు, నీతిశాస్త్రవేత్త.
నయవిదుడు నా. నీతిశాస్త్రజ్ఞుడు.
నయశాలి నా. న్యాయశీలుడు.
నయశాస్త్రం నా. నీతిశాస్త్రం.
నరకాంతకుడు నా. (నరక+అంతకుడు) శ్రీకృష్ణుడు.
నరపతి నా. రాజు.
నరవాహనుడు నా. కుబేరుడు.
నరాజి నా. కత్తి, ఖడ్గం. రూ. నారాజి.
నరాధిపుడు నా. (నర+అధిపుడు) రాజు.
నరాశంస నా. యజ్ఞం; అగ్ని.
నరుడు నా. మనుష్యుడు; మగవాడు; అర్జునుడు.
నరేంద్రుడు నా. (నర+ఇంద్రుడు) నరులలో శ్రేష్ఠుడు; రాజు.
నరోత్తముడు నా. (నర+ఉత్తముడు) - పై -
నర్మం నా. వినోదం, పరిహాసం, మేలం.
నర్మగర్భం నా. లోపల పరిహాసం ఉన్నది (మాట మొ॥); నిగూఢమైనది.
నర్మభాషణములు నా. పరిహాసపు మాటలు; గూఢార్థం ఉన్న మాటలు.
నర్మసచివుడు నా. ఆట చెలికాడు, కేళీ సఖుడు; శృంగార నాయకుడికి సహాయంగా ఉండే స్నేహితుడు.
నర్మాలాపములు నా. (నర్మ+ఆలాపములు) అభిప్రాయ గర్భితమైన మాటలు.
నర్మిలి నా. అపేక్ష. రూ. అర్మిలి.
నలకూబరుడు నా. కుబేరుని కొడుకు.
నలగుడు నా. బాధ, కష్టం. ప. నలకువ.
నలత నా. కొంచెం అనారోగ్యం, అల్పరోగం. రూ. అలత.
నలభీమపాకం నా. రుచికరమైన వంటకం.
నలినం నా. పద్మం; నీరు. రూ. నళినం.
నలిననేత్ర నా. పద్మాలవంటి కన్నులు కలది, స్త్రీ.
నలినాక్షుడు నా. (నలిన+అక్షుడు) పద్మాల వంటి కన్నులు కలవాడు, విష్ణువు.
నలినానన నా. (నలిన+ఆనన) పద్మం వంటి ముఖం కలది, స్త్రీ.
నలిని నా. పద్మిని, తామర తీగ; తామర కొలను; పద్మ సముదాయం, తామర తంపర; నది; కొబ్బరి; ఒక పద్యం. రూ. నళిని.
నలినీబాంధవుడు నా. పద్మబాంధవుడు, సూర్యుడు.
నలినీరుహం నా. మృణాళం, తామరతూడు.
నలిరేగు క్రి. విజృంభించు.
నలుగడ నా. నాలుగు దిక్కులు. రూ. నలుగడలు, నల్గడ. ప. నల్దిక్కు
నలుగు క్రి. కృశించు, తగ్గు, మెత్తగా అగు, శ్రమపడు. నా. తలంటుకొనే టప్పుడు శరీరానికి నూనె రాసుకొన్న తర్వాత రాసుకొనే పిండి; తలంటుకొనే టప్పుడు పిండి రాసుకొనే విధానం.
నలుగుడు నా. శ్రమ, బాధ, కష్టం.
నలుచు క్రి. మర్దించు, శరీరంపై చేతితో తోము, నలిగేటట్లుచేయు. రూ. నలుపు.
నలుదిక్కులు నా. నాలుగు దిక్కులు. రూ. నల్దిక్కులు.
నలుమారు నా. నాలుగు పర్యాయాలు.
నలువ నా. చతుర్ముఖుడు, బ్రహ్మ.

నలువంక నా. నాలుగు వైపులు.
రూ. నలువంకలు.
నలువు వి. చక్కని, ఒప్పైన; సమర్థమైన, శక్తి ఉన్న. నా. సౌందర్యం, అందం; ప్రేమ, అనురాగం; శక్తి, సామర్థ్యం; రీతి, విధం.
నలువొందు క్రి. ఒప్పారు, శోభిల్లు.
నల్దెస నా. నలుగడ, నాలుగు దిక్కులు.
రూ. నలుదెస.
నవ వి. కొత్తదైన; తొమ్మిది అయిన. (నవ గ్రహాలు)
నవకం వి. కోమలమైన; అందమైన.
నా. మెత్తదనం, మృదుత్వం; అందం, ఒప్పు.
నవగ్రహాలు నా. తొమ్మిది గ్రహాలు. (సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు, కేతువు.)
నవతి నా. తొంభై.
నవదశ వి. పంధొమ్మిదో; పంధొమ్మిది ఐన.
నవధాన్యాలు నా. తొమ్మిది రకాలైన ధాన్యాలు. (గోధుమలు, యవలు, పెసలు, కందులు, సెనగలు, బొబ్బర్లు, నువ్వులు, ఉలవలు, మినుములు.)
నవనిధులు నా. కుబేరుని తొమ్మిది నిధులు. (మహాపద్మం, పద్మం, శంఖం, మకరం, కచ్ఛపం, ముకుందం, కుందం, నీలం, వరం.)
నవనీత వి. కొత్తగా పొందింపబడిన; కొత్తగా తీయబడిన.
నవనీతం నా. వెన్న.
నవమ వి. తొమ్మిదో.
నవమి వి. తొమ్మిదోది, పక్షంలో తొమ్మిదో తిథి.
నవరంధ్రాలు నా. శరీరానికి ఉన్న తొమ్మిది రంధ్రాలు. (రెండుకళ్ళు, రెండుచెవులు, రెండు ముక్కురంధ్రాలు, నోరు, మలమూత్రవిసర్జన రంధ్రాలు.)
నవరత్నాలు నా. తొమ్మిది రకాలైన రత్నాలు. (మౌక్తికం, మాణిక్యం, వైడూర్యం, గోమేధికం, వజ్రం, విద్రుమం, పుష్యరాగం, మరకతం, నీలం.); విక్రమాదిత్యుని ఆస్థానంలో ఉన్న తొమ్మిది మంది పండితులు. (ధన్వంతరి, క్షపణకుడు, అమరసింహుడు, శంకువు, బేతాళభట్టు, ఘటకర్పరుడు, కాళిదాసు, వరాహమిహిరుడు, వరరుచి.)
నవరసాలు నా. అలంకారశాస్త్రంలో చెప్పిన తొమ్మిది రసాలు. (శృంగారం, వీరం, కరుణ, అద్భుతం, హాస్యం, భయానకం, బీభత్సం, రౌద్రం, శాంతం.)
నవరాత్రులు నా. తొమ్మిది రాత్రులు; తొమ్మిది రోజులు జరిగే పండుగ; వసంత నవరాత్రులు. (చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు తొమ్మిది రాత్రులు.); గణపతి నవరాత్రులు. (భాద్రపద శుద్ధ చతుర్థి మొదలు తొమ్మిది రాత్రులు.); దేవీ నవరాత్రులు. (ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు తొమ్మిది రాత్రులు.)
నవవిధభక్తులు నా. తొమ్మిది విధాలైన భక్తిమార్గాలు. (శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మ నివేదనం.)
నవీన వి. కొత్తదైన, ఆధునికమైన, ఇప్పటిదైన.
వ్య. ప్రాచీన
నవోఢ నా. కొత్తగా పెళ్లి అయినది, నూతన వివాహిత.
నవ్య వి. కొత్తదైన, ఆధునికమైన, ఇప్పటిదైన; నుతింపదగిన.
నశ వి. నశించే.
నశ్యం నా. నశింపదగినది.

నశ్వరం నా. నశించే స్వభావం ఉన్నది, శాశ్వతం కానిది.

నష్టం నా. కనబడకుండా పోయినది.

నసుగు క్రి. వినిపించీ వినిపించనట్లుగా మాట్లాడు, అస్పష్టంగా చెప్పు. నా. అస్పష్టంగా చెప్పేమాట.

నస్య వి. నాసికకు హితమైన, నాసికయందు పుట్టిన. నా. ముక్కు; పశువుల ముకుతాడు.

నస్యం నా. ముక్కులోని వెంట్రుక; ముక్కుపొడి, పొడుం.

నాంది నా. ఆనందం, సంతోషం; సమృద్ధి, పెంపు; నాటకారంభంలో మంగళార్థం పఠించే పద్యాలు; దేవతలు బ్రహ్మణులు చేసే ఆశీర్వాదం.

నాందిపలుకు క్రి. ప్రారంభించు, మొదలుపెట్టు.

నాకం నా. దుఃఖం లేనిది, స్వర్గం; ఆకాశం.

నాకేశుడు నా. (నాక+ఈశుడు) స్వర్గాధిపతి, ఇంద్రుడు.

నాకౌకసుడు నా. (నాక+ఓకసుడు) స్వర్గం నివాసంగా కలవాడు, దేవత.

నాగం నా. పాము, త్రాచు; ఏనుగు; కొండ; మేఘం.

నాగభూషణుడు నా. సర్పాలు అలంకారంగా కలవాడు, శివుడు.

నాగమాత నా. నాగుల తల్లి, కద్రువ.

నాగర వి. నగరంలో పుట్టిన; నగరంలో ఉన్న; నగరానికి సంబంధించిన.

నాగరం నా. కపటం; మోసం; ఒకానొక లిపి, నారింజ; గోరంట; స్త్రీ శిరోభూషణ విశేషం.

నాగరకుడు నా. నగరమందు పుట్టినవాడు; ప్రవీణుడు, నేర్పరి.

నాగరి నా. ఒక లిపి, దేవనాగరి లిపి; పట్టణవాసపు స్త్రీ.

నాగరిక వి సున్నితమైన, నాజూకైన.

నాగరికం నా. నగరం నుండి వచ్చే సుంకం; నాణ్యమైనది.

నాగరికుడు నా. నగర రక్షణమందు నియుక్తుడు; నగరాన్ని రక్షించేవాడు; నగరంలో నివసించే వాడు; నాగరికత తెలిసినవాడు. రూ. నాగరకుడు.

నాగరుడు నా. నగరవాసి, పౌరుడు.

నాగేంద్రం నా. గజరాజు.

నాగేటిదొర నా. రైతు.

నాచి నా. స్త్రీ.

నాజూకు వి. సుకుమారమైన, సున్నితమైన.

నాటంగోలె అ. నాడు మొదలుకొని.

నాటకీయ వి. నాటక సంబంధమైన; నాటకంలో వలె వెంటవెంటనే మార్పులు పొందే.

నాటు క్రి. పాతు. వి. దేశీయమైన, మొరటు. (నాటు వైద్యం, నాటు సరకు.)

నాడు నా. దినం, రోజు; సమయం, కాలం; దేశం (తెలుగునాడు); పల్లె, ప్రదేశం, చోటు.

నాడెం వి. మేలైన, శ్రేష్ఠమైన; మనోహరమైన. నా. శుద్ధదీనారం; శ్రేష్ఠత్వం; మనోహరత్వం. రూ. నాణెం.

నాతి నా. స్త్రీ, ఆడది. ప. నాతుక.

నాతికఠినం నా. మిక్కిలి కఠినం కానిది.

నాతిదూరం నా. మిక్కిలి దూరం కానిది.

నాథుడు నా. స్వామి, యజమానుడు; పెనిమిటి, భర్త; ఏలిక, ప్రభువు; ఇంద్రుడు.

నాదం నా. ధ్వని, మోత; ప్రణవనాదం; వర్ణోచ్చారణ మందలి బాహ్య ప్రయత్న భేదం.

నాన్ అ. అనగా. రూ. అనన్.

నానా వి. అనేకమైన, పెక్కు; వివిధ; బహు. నా. సరస్వతి; తల్లి; కూతురు.

నాపచేను నా. పంట కోసిన తరువాత మొలకెత్తే చేను.
నాభీలం నా. కష్టం; కస్తూరి పరిమళం.
నామం నా. తిలకం; వస్తువును తెలిపేది, నామధేయం, పేరు; వాచకం; ప్రాతిపదిక; జలం, నీరు.
నామకరణం నా. పేరుపెట్టడం; పిల్లలకు పేరుపెట్టే ఒక సంస్కార విశేషం.
నామధేయుడు నా. నామం కలవాడు.
నామమాత్రం నా. వట్టి పేరు, పేరు మాత్రం.
నామమాత్రావశిష్టం నా. పేరుకు మాత్రం మిగిలిన.
నామాంతరం నా. మరోపేరు.
నామోషీ నా. సిగ్గు; చిన్నతనం; అగౌరవం.
నారసం నా. బాణం, గంటం; నీటి ఏనుగు, దుర్దినం; తూముల్లో కిందది.
నారాచం నా. బాణం, ఇనుప బాణం; గంటం; నీటి ఏనుగు; మబ్బు కమ్మిన దినం.
నారాజి నా. ఖడ్గం, కత్తి. రూ. నరాజి.
నారాయణి నా. లక్ష్మి; దుర్గ; శక్తి.
నారాయణుడు నా. విష్ణువు; సూర్యుడు; చంద్రుడు; బ్రహ్మ; శివుడు; అగ్ని.
నారాశంసులు నా. పితృదేవతలు.
నారి నా. వింటి అల్లెత్రాడు, మౌర్వి; నరం. స్త్రీ, మానుషి; భార్య. ప. పడతి, మహిళ, వనిత.
నారీమణి నా. స్త్రీ, స్త్రీరత్నం.
నారుపోయు క్రి. మొక్కనాటు; తొలిప్రయత్నం చేయు.
నావుడు అ. అనిన తర్వాత. రూ. అనవుడు.
నాశం నా. చేటు; మరణం; కనబడమి; పలాయనం, పారిపోవడం.
నాశనం నా నశింపజేయడం; కనబడకుండా చేయడం.
నాస నా. ముక్కు, ఘ్రాణేంద్రియం; ఏనుగు తొండం కొన; ద్వారంపై ఉండే అడ్డకమ్మి; శబ్దం, ధ్వని.
నాసత్యులు నా. అసత్యం లేనివారు, అశ్వినీ దేవతలు, దేవవైద్యులు.
నాసిక నా. నాస, ముక్కు.
నాసిక్య వి. ముక్కులో పుట్టిన; ముక్కులో ఉన్న.
నాసిక్యం నా. అనునాసిక ధ్వని; నాసిక, ముక్కు.
నాస్తి అ. (న+అస్తి) లేదు.
నాస్తికత నా. దేవుడు లేడని పరలోకం లేదని నమ్మడం.
నాస్తికుడు నా. దేవుడు లేడనే నమ్మకం కలవాడు; వేద ప్రామాణ్యాన్ని అంగీకరించనివాడు.
నాస్తిక్యం నా. నాస్తికత.
నాళం నా. గడ్డి మొ। వాటి కాడ, తామర మొ॥ వాటి కాడ; క్రోవి, గొట్టం; రక్తనాళం; కత్తిపిడి; రంధ్రం; నీరు పోవడానికి ఏర్పరచిన గొట్టం, తూము.
నాళిక నా. నాళం, తామర మొ। వాటి కాడ; గొట్టం, క్రోవి; పొయ్యిసందు; గడియకాలం; రంధ్రం.
నాళికం నా. తామర; దున్న, మహిషం; తామర పువ్వు; వేణువు, పిల్లనగ్రోవి.
నాళీకం నా. ఇనుప నాళం కల ఆయుధం; బాణం, బాణపు ములికి; కొబ్బరి చిప్పతో చేసిన కమండలము; తామర పువ్వు; పద్మ సమూహం.
నాళీకాసనుడు నా. (నాళీక+ఆసనుడు) పద్మాసనుడు, బ్రహ్మ.
నాళీకముఖి నా. పద్మముఖి, స్త్రీ.
నింగి నా. ఆకాశం, అంతరిక్షం.
నిండారు క్రి. నిండు, వ్యాపించు; పూర్ణమగు; కడచు, అతిక్రమించు; అతిశయించు, అధికమగు; లోతు కలదగు, గంభీరమగు.

నిండుకొను క్రి. అతిశయించు, ఎక్కువవు; వ్యాపించు; అయిపోవు, వ్యయమగు; సంతోషించు.
నిందాస్తుతి నా. నిందారూపమగు స్తుతి, పైకి నిందలా కనిపించే స్తుతి; వ్యాజస్తుతి అలంకారం.
నిందించు క్రి. దూషించు, దూరు.
నిందిత వి. నిందింపబడిన, గర్హితం; అధమం, నీచం; తిరస్కరింపబడిన.
నింద్యం నా. నిందింపదగినది.
నికట వి. సన్నిహితమైన, ఆసన్నమైన, సమీపంలో ఉన్న.
నికటం నా. సామీప్యం.
నికర వి. శ్రేష్ఠమైన, సారభూతమైన, పోవలసిందిపోగా మిగిలిన.
నికరం నా. పోగు, రాశి, సమూహం; సారం; మిగులు; వరుస; న్యాయంగా ఇచ్చిన ధనం; నిధి.
నికషం నా. ఒరయిక, రాపు; ఒరగల్లు, సాన, గీటురాయి; గీటురాయి వంటి పరీక్షా సాధనం.
నికషోపలం నా. గీటురాయి, ఒరగల్లు.
నికాయం నా. సజాతీయ ప్రాణుల సంఘం, వర్గం, తెగ; సమూహం, పోగు; నివాసం; లక్ష్యం, గురి; పరమాత్మ.
నికాయ్యం నా. ఇల్లు, గ్రహం. రూ. నీకాయ్యం.
నికుంజం నా. పొదరిల్లు; గుహ.
నికుంభం నా. దంతి; ఏనుగు.
నికుంభుడు నా. కుంభకర్ణుని కొడుకు.
నికురంబం నా. సమూహం. రూ. నికురుంబం.
నికృంతనం నా. ఖండించడం, తుంచడం.
నికృష్ట వి. అధమమైన; జాతి వృత్తి హీనమైన; నీచమైన.
నికేతనం నా. నివాసానికి తగినది, ఇల్లు. ప. గృహం. రూ. నీకేతనం, నికేతం.
నిక్కం వి. యథార్థమైన, సత్యమైన, అసందిగ్ధమైన, సార్థకమైన. నా. వాస్తవం, యాథార్థ్యం, నిజం; సత్యం, శాశ్వతత్వం, సత్యవాక్యం.
నిక్కచ్చి నా. నిర్బంధం; నిగ్గు, సారం; సూటి; వ్యవహారంలో మొహమాటం లేకపోవడం.
నిక్కువం నా. నిక్కం.
నిక్వణం నా. ధ్వని, శబ్దం; వీణాధ్వని.
నిక్వాణం నా. – పై –
నిక్షిప్త వి. విడువబడిన; తాకట్టుగా ఉంచబడిన; పూడ్చబడిన, పాతబడిన; భద్రపరిచిన; లోపల ఉంచిన.
నిక్షేపం నా. లెక్కపెట్టి దాచిన సొమ్ము; తాకట్టు; నిధి, పాతిపెట్టిన సొమ్ము; ఉంచడం, పెట్టడం; విడువడం, త్యజించడం.
నిక్షేపంగా క్రి.వి. హాయిగా, సుఖంగా. ప. నిక్షేపంలా.
నిక్షేపించు క్రి. పాతు, పూడ్చు; ఉంచు, పెట్టు; దాచు, మరుగుపరచు.
నిఖిలం నా. సర్వం, అంతా, సమస్తం.
నిగమం నా. వేదం; న్యాయశాస్త్రం, తర్కశాస్త్రం; నిశ్చయం; దారి, మార్గం.
నిగిడించు క్రి. నిగుడ్చు, నిగుడజేయు, వ్యాపింప జేయు; సాగజేయు, చాచు; వెలువరుచు; బాణాలు ప్రయోగించు; కలిగించు. రూ. నిగుడించు.
నిగుడు క్రి. వ్యాపించు, ప్రసరించు; నిక్కు (పైకి) లేచు; బయలుదేరు; కవియు, మార్మోను; విజృంభించు; వెలువడు; కలుగు; యత్నించు; ఒప్పు; అతిశయించు. రూ. నివుడు.
నిగురు నా. భస్మం, బూడిద. రూ. నివురు, నీరు.

నిగూఢ వి. రహస్యమైన; వాచ్యంకాని, తెలియని.
నిగ్గు నా. కాంతి; జిడ్డు; కిరణం; సారం.
నిగ్రహం నా. అడ్డగించడం; అణచడం; ఓర్పు; ఓడించడం; బాధించడం; బెదిరింపు; దండనం; నింద, తిట్టు; సీమ, మేర; చికిత్స; సహనం; నిరసన; చంపడం. వ్య. అనుగ్రహం.
నిగ్రహించు క్రి. నిరసించు; అణచు; తిరస్కరించు.
నిఘంటువు నా. అర్థాలను తెలిపే పదాలను అకారాది క్రమంలో కూర్చిన పరామర్శ గ్రంథం; కోశం.
నిచయం నా. సమూహం, రాశి; నిశ్చయం.
నిచ్చ అ. ఎల్లప్పుడు, సదా; ప్రతిదినం. రూ. నిచ్చలు.
నిజ వి. తన; శాశ్వతమైన.
నిజం నా. సత్యవచనం; నిశ్చయం; స్వభావం.
నిజనివాసం నా. తన నివాసం.
నిజపురం నా. తన పట్టణం.
నిజమరి నా. సత్యం; సత్యం పలికేవాడు.
నిజాంగకం నా. తన అవయవం.
నిటలం నా. ఫాలం, నుదురు.
నిటలాక్షుడు నా. (నిటల+అక్షుడు) నుదుట కన్ను కలవాడు, శివుడు.
నిటారు నా. నిలువు.
నిట్ట వి. నిడుపైన, పొడవు కల; పోటైన; సూటిగా పైకి లేచిన; స్థిరమైన, చలింపని. నా. వెల్లువ, ప్రవాహం; పోటు; నిగడటం, నిక్కు; స్తంభం; నెలవు.
నిట్టలం వి. అధికమైన. నా. నిశ్చయం, నిలుకడ.
నిట్టు వి. శుష్కమైన. నా. ఉపవాసం, పస్తు; క్షామం. రూ. నిట్రు.
నిట్టుపవాసం నా. శుష్కోపవాసం. రూ. నిట్టుపాసం.
నిట్టూరుచు క్రి. (నిడు+ఊరుచు) నిట్టూర్పు విడుచు. రూ. నిట్టూర్చు.
నిట్టూరుపు నా. దీర్ఘ నిశ్వాసం. రూ. నిట్టూర్పు.
నిట్రుపాసం నా. నిట్టుపాసం, శుష్కోపవాసం.
నిడివి వి. దీర్ఘమైన. నా. పొడవు, దైర్ఘ్యం.
నిడుజడి నా. పెద్దవాన, విడువని వాన.
నిడుద వి. నిడుపుగల, దీర్ఘమైన.
నితంబం నా. పిరుదు; మొల, కటి; స్కంధం, మూపు; ఒడ్డు; కొండనడుమ.
నితాంత వి. అధికమైన.
నిత్య వి. నియతంగా ఉండే, ఎడతెగని, వినాశం లేని, శాశ్వతమైన; అవశ్యమైన.
నిత్యం అ. ప్రతిదినం; ఎల్లప్పుడు; శాశ్వతంగా.
నిత్యకల్యాణం నా. ఎడతెగని శుభం, ఎల్లప్పుడును కలిగే శుభం.
నిదర్శన వి. చూపించే; తెలిపే; బోధించే; వెల్లడించే.
నిదర్శనం నా. చూపు, దృష్టి; చూపడం, నిరూపించడం; ఉదాహరణం, దృష్టాంతం; ప్రమాణం, నిరూపణం.
నిదాఘం నా. ఉష్ణం, వేడిమి; గ్రీష్మం, వేసవి; చెమట, ఘర్మజలం.
నిదాఘకరుడు నా. సూర్యుడు.
నిదానం నా. అత్రుత పడకుండా చేసే ఆలోచన; నెమ్మదిగా చేయడం, తొందర లేకపోవడం; నిదర్శనం; మూలహేతువు; అంతా ఒకే విధంగా ఉండడం.
నిద్దం వి. చక్కనైన; నున్ననైన, స్నిగ్ధమైన; అధకమైన; దట్టమైన; స్నేహం ఉన్న.

నిద్దపుదనం నా. చక్కదనం; నునుపు, స్నిగ్ధత్వం; స్నేహం; ఆధిక్యం.
నిద్రాణ వి. నిదురించే; ముకుళించే.
నిద్రాభంగం నా. నిద్రకు ఆటంకం.
నిధనం నా. మరణం, చావు; నాశం, చేటు; సమాప్తి, ముగియిక.
నిధానం నా. ఉంచడం; పాతర.
నిధి నా. ఆధారం, ఆశ్రయం (జలనిధి, గుణనిధి); పాతర; కోశాగారం, బొక్కసం.
నినదం నా. ధ్వని, శబ్దం, మోత. రూ. నినాదం.
నినాదం నా. ధ్వని; ప్రచారంలో ఉత్తేజం కలిగించే పదం.
నినుపారు క్రి. పూర్ణమగు, నిండు; అధికమగు, అతిశయించు; వ్యాపించు; చిప్పిలు, పైకి ఉబుకు. రూ. నింపారు.
నినుపు వి. మనోహరమైన; సమృద్ధమైన. నా. జలపూరం, వెల్లువ. రూ. నిన్పు.
నిపాతం నా. పడడం, పతనం; మృతి, చావు; వ్యాకరణంలో సూత్రాలకు వ్యతిరేకంగా విధించిన శబ్దం; అవ్యయం.
నిపుణుడు నా. ప్రవీణుడు, నేర్పరి.
నిప్పులాంటి మనిషి నా. కచ్చితంగాను నిజాయితీగాను ఉండే వ్యక్తి.
నిప్పులుచెరుగు క్రి. భరించలేని వేడిమి (మధ్యాహ్నపు టెండ నిప్పులు చెరుగుతోంది); కోపంతో తీవ్రంగా నిందించడం. (కొందరు ప్రత్యర్థులపై నిప్పులు చెరుగుతారు.)
నిబంధన వి. బంధించడానికి సాధనమైన. నా. నియమం, కట్టుబాటు.
నిబంధనం నా. బంధించడం, కట్టడం, నిర్మించడం; కట్టు; అడ్డగించడం; ఊత, ప్రాపు; స్థానం; ఏర్పాటు; హేతువు; రచన, కూర్పు.
నిబిడ వి. సాంద్రమైన, దట్టమైన; దృఢమైన, గట్టిదైన.
నిబ్బరం వి. దృఢమైన, గట్టిదైన, నిశితమైన; అధికమైన; దిట్టమైన, సాహసమైన; దట్టమైన, సాంద్రమైన; ధైర్యమైన; నిశ్చింత అయిన.
నిభ వి. సమానమైన; ప్రకాశించే.
నిభం నా. కాంతి, ప్రకాశం, వెలుగు; నెపం, వ్యాజం.
నిభుడు నా. సమానుడు; ప్రకాశించేవాడు.
నిభృత వి. నిశ్చలమైన, కదలని, స్థిరమైన; పూర్ణమైన; గుప్తమైన, కనబడని; గూఢమైన, స్పష్టంకాని; అణకువ గల.
నిభృతం నా. వినయం, అణకువ.
నిమంత్రణం నా. యజ్ఞాదులకు పిలవడం; ఆవశ్యకమైన శ్రాద్ధ భోజనాదులకు దౌహిత్రాదులను పిలవడం (దేనిని చేయకపోతే ప్రత్యవాయం కలుగుతుందో అది నిమంత్రణం. అలా ప్రత్యవాయం కలగనిది ఆమంత్రణం).
నిమగ్నం నా. మునిగిపోవడం.
నిమగ్నుడు నా. మునిగినవాడు; లీనమైనవాడు, అణగినవాడు.
నిమజ్జనం నా. స్నానం, మునగడం; అణగడం; లీనమవడం.
నిమిత్తం నా. కారణం, హేతువు; కారణ భేదం; నామమాత్ర కారణం; చిహ్నం, గుర్తు; గురి, లక్ష్యం; ఉద్దేశం; శకునం.
నిమిషం నా. రెప్పపాటు, రెప్ప వేయడం; రెప్పవేసే కాలం; గంట కాలంలో అరవయ్యో భాగం. రూ. నిమేషం, నిముసం.
నిమీల నా. కనుమూయడం; నిద్ర, కునికిపాటు; కనుగీటడం; కపటం, వ్యాజం.

నిమీలనం నా. కనులుమూయడం; (పువ్వులు) ముకుళించడం.
నిమీలించు క్రి. మూసుకొను, ముకుళించు.
నిమురు క్రి. వాత్సల్యంతో చేతితో రాయు, సవరించుకొను, స్పృశించు, తాకు, అవరించు, అలము. రూ. నివురు.
నిముసం నా. రెప్పపాటు; రెప్పపాటు కాలం, అల్పకాలం.
నిమేషం నా. - పై -
నిమ్న వి. లోతైన; తక్కువైన, కిందిది అయిన.
నిమ్నం నా. తక్కువ; పల్లం.
నిమ్నగ నా. పల్లానికి పారేది, ఏరు.
నిమ్నజాతులు నా. అట్టడుగు జాతులు.
నిమ్మకు నీరెత్తినట్లు క్రి.వి. నిశ్చలంగా, ఏ స్పందనా లేకుండా. (ఎందరు ఎన్ని అన్నా కొందరు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటారు.)
నిమ్మళం నా. స్వాస్థ్యం, ఆరోగ్యం, ఉపశాంతం, జబ్బు తగ్గడం; (మీకిప్పుడు నిమ్మళంగా ఉందా) మందం, నెమ్మది. (కొంచెం నిమ్మళంగా నడవండి.)
నియంత నా. నియమించేవాడు, శాసించేవాడు, విధించేవాడు; దండించేవాడు, శిక్షించేవాడు; ఎదురు లేని పాలకుడు.
నియంత్రణ నా. అడ్డగింత; నియమించడం, నిర్వచించడం, అర్థం నిరూపించడం.
నియంత్రించు క్రి. అదుపులో ఉంచు.
నియంత్రితం నా. అడ్డగింపబడినది, వారింపబడినది.
నియత వి. కట్టబడిన; నియమయుతమైన, నియమం గల; నియమం చేయబడిన; నియమింపబడిన, ఏర్పరుపబడిన, కట్టుబాటు చేయబడిన; నిగ్రహింపబడిన; నిత్యమైన; స్థిరమైన; అనివార్యమైన, ఆవశ్యకమైన.
నియతి నా. నియమం; భాగ్యం, పూర్వ జన్మ నుంచి పొందిన కర్మ; ఇంద్రియ నిగ్రహం; దుర్గాదేవి.
నియమం నా. ఏర్పాటు, వ్యవస్థ, కట్టుబాటు; కట్టుబంధం; అణచడం, నిగ్రహం; ఆజ్ఞ, పనుపు; ప్రతిజ్ఞ; నియంత్రణ, నిర్దేశించడం; నిశ్చయం, నిర్ణయం.
నిరంకుశ వి. అంకుశం లేని; అడ్డు లేని; వారింపరాని; వ్యతిరేకం లేని, తిరుగు లేని.
నిరంకుశం నా. కరిన వైఖరి అవలంబించడం.
నిరంకుశత్వం నా. నిర్దాక్షిణ్యంగా ఉండడం, అడ్డులేకపోవడం.
నిరంతర వి. ఎల్ల వేళలా ఉండే, కాలంతో ఎడతెంపు లేని; సాంద్రమైన, దట్టమైన; మరుగులేని; భేదం లేని.
నిరంతరాయంగా క్రి.వి. అంతరాయం లేకుండా; ఏ అడ్డంకి లేకుండా.
నిరక్షర కుక్షి నా. పొట్టలో అక్షరం ముక్క కూడా లేనివాడు, చదువు రానివాడు.
నిరత వి. మిక్కిలి ఆసక్తి కల; స్థిరమైన, చంచలం కాని; అవిచ్ఛినమైన (నిరతాన్నదానం). నా. ఆసక్తి గలది.
నిరతం అ. ఎల్లప్పుడు, అనవరతం.
నిరతి నా. ఎక్కువ ఆసక్తి.
నిరతిశయ వి. అత్యధికమైన, ఎక్కువైన
నిరతుడు నా. ఆసక్తిగలవాడు.
నిరన్వయ వి. వంశం లేని, సంతతి లేని; పొసగని; ప్రకరణానికి సంబంధించని.

నిరపరాధుడు నా. అపరాధం లేనివాడు, నేరం చేయనివాడు.
నిరపాయ వి. అపాయం లేని; నాశం లేని.
నిరపేక్ష వి. కోరిక లేని, అపేక్ష లేని; దేనితోను సంబంధం లేని. నా. కోరిక లేమి, అనపేక్ష.
నిరర్గళ వి. అడ్డు లేని; గడియ లేని.
నిరర్గళంగా క్రి.వి. యథేచ్ఛగా, విచ్చలవిడిగా.
నిరర్గళగతి నా. అడ్డులేని విధం.
నిరర్థక వి. అర్థం లేని; ప్రయోజనం లేని, నిష్ఫలమైన, వ్యర్థమైన.
నిరలంకృత వి. అలంకరింపబడని.
నిరవ వి. ధ్వని లేని.
నిరవద్యుడు నా. ఉత్కృష్టుడు, దోషం లేనివాడు; నింద లేనివాడు.
నిరవధిక వి. అవధి లేని, మేరలేని; ఎడతెగని, నిరంతరమైన.
నిరవధికంగా క్రి.వి. నిరంతరంగా.
నిరవశేష వి. నిశ్శేషమైన, మిగులు లేని, సమగ్రమైన.
నిరశనం నా. ఉపవాసం, పస్తు.
నిరసన వి. తొలగించే; వెడలగొట్టే; తిరస్కరించే. నా. తిరస్కారం; ప్రత్యాఖ్యానం, నిరాకరించడం, ఖండించడం; తోసివేయడం; వెడలగొట్టడం.
నిరసించు క్రి. తిరస్కరించు; ఖండించు; తొలగించు; పోగొట్టు; అసమ్మతిని ప్రకటించు.
నిరస్త వి. తొలగింపబడిన; వెడలగొట్టబడిన; ప్రయోగింపబడిన; విడువబడిన; నిరాకరింపబడిన, ఖండింపబడిన; తిరస్కరింపబడిన; ఉమియబడిన.
నిరస్తం నా. తొలగించడం, తోసివేయడం; ఉమియడం; చిమ్మడం, విసిరివేయడం.
నిరహంకారుడు నా. నేను అనే గర్వం లేనివాడు; కోపం లేనివాడు.
నిరహంకృతి నా. - పై - ష. నిరహంకృతుడు.
నిరాకరణం నా. తొలగించడం, తోసివేయడం; తిరస్కరించడం; అనాదరం చేయడం, నిర్లక్ష్యం చేయడం; ప్రత్యాఖ్యానం చేయడం, వాదాన్ని ఖండించడం.
నిరాకరణీయ వి. నిరాకరింపదగిన.
నిరాకరించు క్రి. అనాదరం చేయు; ఒప్పుకోకపోవు.
నిరాకార వి. ఆకారంలేని, రూపం లేని; వికృత రూపం కల; ఆహ్వానం లేని, పిలుపు లేని.
నిరాకారం నా. నిరాకరణం, తిరస్కారం, రూపం లేనిది (పరమాత్మ మొ॥).
నిరాకృతి వి. ఆకృతి లేని, రూపం లేని; వికృతరూపం కల. నా. నిరాకరణం.
నిరాఘాట వి. మేరలేని, హద్దులేని; అప్రతిహతమైన.
నిరాఘాటంగా క్రి.వి. అడ్డు లేకుండా.
నిరాటంకం నా. అడ్డు లేకపోవడం.
నిరాడంబర వి. ఆడంబరం లేని, దర్పం లేని.
నిరాతంక వి. జంకు లేని, భయం లేని; రోగం లేని; నొప్పింపని; ఆటంకం లేని, అడ్డు లేని.
నిరాతప వి. ఎండ లేని. నా. రాత్రి.
నిరాదరణ నా. ఆదరణ లేకపోవడం.
నిరాధార వి. ఆధారం లేని.
నిరామయ వి. రోగం లేని; కపటం లేని, అమాయక.
నిరామయం నా. రోగం లేమి; ఆరోగ్యం; అడవి మేక; పంది.
నిరామయుడు నా. రోగం లేనివాడు.
నిరాయాస వి. ఆయాసం లేని, సుకరమైన, సులువైన.

నిరాయుధుడు నా. ఆయుధం లేనివాడు.
నిరాశ నా. నెరవేరని ఆశ.
నిరాశావాది నా. ఆశ నెరవేరనివాడు, ఏదీ నెరవేరదు అనే అభిప్రాయం కలవాడు.
నిరాశ్రయ వి. ఆశ్రయం లేని.
నిరాహార వి. ఆహారం లేని.
నిరీక్ష నా. దృష్టి, చూపు; ఎదురు చూడడం. ప. నిరీక్షణ, నిరీక్షణం.
నిరీక్షించు క్రి. చూచు; ప్రతీక్షించు, ఎదురుచూచు.
నిరీశ్వరవాదం నా. ఈశ్వరుడు (దేవుడు) లేడనే సిద్ధాంతం.
నిరుడు నా. గత సంవత్సరం, గడచిన ఏడు.
నిరుత్తరుడు నా. ప్రతివచనం లేనివాడు; జవాబు చెప్పనివాడు; జవాబు పొందనివాడు; నిశ్చేష్టుడైనవాడు.
నిరుత్సాహ వి. ఉత్సాహం లేని.
నిరుద్ధ వి. అడ్డగింపబడిన, చెరపట్టిన
నిరుద్ధుడు నా. అడ్డగింపబడినవాడు; చెరపట్టబడినవాడు.
నిరుపమ వి. అనుపమానమైన, అసమానమైన, సాటిలేని.
నిరుపమాన వి. - పై -
నిరుపహత వి. కొట్టని; ఉపద్రవంలేని; నాశం లేని; ప్రశాంతమైన. ప. నిరుపహతి.
నిరూఢ వి. మిక్కిలి రూఢమైన, ప్రసిద్ధి కెక్కిన; పెళ్ళిచేసుకోని.
నిరూఢి నా. మిక్కిలి ప్రసిద్ధి; నిర్ధారణ, నిశ్చయం; ప్రావీణ్యం, నేర్పు.
నిరూపణ .నా. నిర్ధారణ చేయడం, నిర్ణయించడం; విచారణ, అరయిక; తార్కాణం, నిదర్శనం, రుజువు, నిర్వచించడం.
నిరూపించు క్రి. నిర్ణయించు; ఏర్పాటుచేయు; నిర్వచించు, నిర్ధారణచేయు; రుజువుచేయు.
నిరూపితం నా. నిరూపించబడినది, నిరూపణ చేయబడినది.
నిర్పతి నా. దక్షిణ పశ్చిమ దిశల మధ్య మూలను పాలించేవాడు, ఒక దిక్పాలుడు.
నిరోధ వి. అడ్డగించదగిన.
నిరోధం నా. బంధించడం, చెరబెట్టడం; రాక పోకలు లేకుండా అడ్డుపెట్టడం; అడ్డగింత; నాశం. ప. నిరోధనం.
నిరోధించు క్రి. నిరోధంచేయు, అడ్డగించు, ఆపు.
నిర్గత వి. వెడలిన; నశించిన; పైకి వచ్చిన (రక్తం, రసం, మొ); ఉద్గత, బయలుదేరిన (మొగ్గ, మొక్క, మొ।).
నిర్గమం నా. ద్వారం; నిర్గతి, వెలువడడం, వెళ్ళిపోవడం, నిష్క్రమణం. ప. నిర్గమనం.
నిర్గమనుడు నా. ప్రతీహారి, ద్వారపాలకుడు.
నిర్గమించు క్రి. వెడలు, బయటకు వెళ్ళు, బయలుదేరు; ఉద్భవించు, పుట్టు, పైకి వచ్చు.
నిర్గుణుడు నా. గుణాలు లేనివాడు, పరమాత్మ.
నిర్గ్రంథనం నా. చంపడం.
నిర్గ్రంథనుడు నా. సంహరించేవాడు; నాశనం చేసేవాడు.
నిర్ఘాంతపోవు క్రి. నిశ్చేష్టమవు.
నిర్ఘాతం నా. నాశం, చేటు; దెబ్బ, కొట్టు; వజ్రాయుధం; పిడుగు.
నిర్ఘోష వి. ఘోషం లేని, ధ్వని లేని.
నిర్ఘోషం నా. శబ్దం, మోత; మహాధ్వని, హోరు.

నిర్ఘోషించు క్రి. ధ్వనిచేయు.
నిర్జన వి. జనం లేని.
నిర్జనం నా. ఏకాంతం, జనం లేని చోటు.
నిర్జనారణ్యం నా. (నిర్జన+అరణ్యం) జనావాసం లేని అడవి.
నిర్జరం నా. అమృతం.
నిర్జరుడు నా. దేవత, వేలుపు; ముదిమి లేనివాడు.
నిర్జించు క్రి. జయించు; వశపరచుకొను; బాధించు; చంపు.
నిర్జిత వి. జయింపబడిన.
నిర్జితుడు నా. పరాజితుడు, జయింపబడిన వాడు, లోబరచుకొనబడినవాడు, ఓడినవాడు.
నిర్జీవ వి. జీవంలేని, చనిపోయిన; జీవులులేని.
నిర్ఝరం నా. ఝరం, సెలయేరు; ఏనుగు; తుషానలం, ఊకనిప్పు; సూర్యాశ్వం.
నిర్ఝరి నా. నది, సెలయేరు; సెలయేళ్లు కలది, పర్వతం.
నిర్ఝరిణి నా. నది, సెలయేరు.
నిర్ణయం నా. నిశ్చయం, నిర్ధారణ; తీర్పు.
నిర్ణయించు క్రి. నిశ్చయించు, స్థిరపరచు, నిర్ధారణ చేయు.
నిర్ణిక్త వి. శోధితమైన, కడుగబడిన, శుద్ధం చేయబడిన; పవిత్రం చేయబడిన.
నిర్నిద్ర వి. నిద్రలేని, జాగరూకమైన, జాగ్రత్త కల; వికసించిన.
నిర్ణీత వి. నిర్ణయించబడిన.
నిర్దయ వి. దయ లేని, క్రూరమైన.
నిర్దయుడు నా. దయ లేనివాడు, క్రూరుడు.
నిర్దళనం నా. పూర్తిగా చీల్చడం, భేదించడం.
నిర్దాక్షిణ్య వి. దాక్షిణ్యం లేని, జాలి లేని.
నిర్దిష్ట వి. చూపబడిన; ఏర్పాటు చేయబడిన; నిరూపింపబడిన; నిర్ణయ పూర్వకంగా చెప్పబడిన; నిర్దేశించబడిన.
నిర్దుష్ట వి. స్పష్టమైన, తప్పులు లేని.
నిర్దేశం నా. చూపడం; ఆజ్ఞ, పనుపు; ఉపదేశం; నిర్ణయపూర్వకంగా చెప్పడం.
నిర్దేశకుడు నా. నిర్దేశించేవాడు; చూపేవాడు.
నిర్దేశించు క్రి. నిరూపించు, నిర్ణయ పూర్వకంగా చెప్పు; ఆజ్ఞాపించు; సూచించు.
నిర్దోష వి. దోషం లేని, స్వచ్ఛమైన.
నిర్ద్వంద్వ వి. ద్వంద్వం లేని; కచ్చితమైన, సూటి అయిన.
నిర్ద్వంద్వుడు నా. ద్వంద్వాలు(సుఖదుఃఖాలు మొ॥) లేనివాడు, స్థితప్రజ్ఞుడు.
నిర్ధనుడు నా. ధనం లేనివాడు, దరిద్రుడు.
నిర్ధరించు క్రి. నిర్ధారణ చేయు, నిశ్చయించు.
నిర్ధారణ నా. నిశ్చయం; నిర్ణయం; తీర్పు, పరిష్కారం. రూ. నిర్ధారణం.
నిర్ధారణ చేయు క్రి. నిరూపించు, స్థిరపరచు, రుజువు చేయు.
నిర్ధారి నా. నిర్ధారణ చేసేవాడు, తీర్పు చెప్పేవాడు.
నిర్ధారించు క్రి. నిశ్చయించు, నిర్ణయించు, పరిష్కరించు.
నిర్ధారిత వి. నిర్ధారణ చేయబడిన, నిర్ణయం చేసిన.
నిర్ధార్య వి. నిర్ధారింపదగిన.
నిర్ధార్యమాణ వి. నిశ్చయం చేస్తున్న, నిర్ణయం చేయబడుతున్న.
నిర్ధూత వి. తొలగించబడిన, విదల్చబడిన, నిరాకరించబడిన.
నిర్నిబంధ వి. ఎలాంటి ఆంక్షలు లేని.
నిర్నిమిత్త వి. నిమిత్తం లేని, అకారణమైన.
నిర్బంధం నా. బలాత్కారం; ఆగ్రహం, పట్టుదల; గట్టిగా బంధించడం.
నిర్బంధించు క్రి. గట్టిగా బంధించు; బలవంతపెట్టు, బలాత్కరించు.

నిర్భయ వి. భయం లేని, ధైర్యం గల.
నిర్భర వి. మిక్కిలి భారం గల, అధికమైన; తీవ్రమైన; గాఢమైన; (సమాసాంతమందు) పూర్ణమైన, నిండైన (ఆనంద నిర్భరుడు), భారం లేని.
నిర్భరం నా. అతిశయం, ఆధిక్యం; భారం లేమి, అవలీల.
నిర్భాగ్యుడు నా. భాగ్యం లేనివాడు, . అదృష్టహీనుడు.
నిర్భీతి వి. భయం లేని.
నిర్మగ్న వి. మునిగిన, లీనమైన.
నిర్మథన వి. మథించిన; బాధించిన.
నిర్మనుష్య వి. మనుష్యులు లేని, నిర్జనమైన. రూ. నిర్మానుష్య.
నిర్మల వి. మురికి లేని, శుద్ధమైన; తెల్లని; పాపం లేని; స్వచ్ఛమైన; ప్రశాంతమైన.
నిర్మలం నా. అభ్రకం; నిర్మాల్యం; పవిత్రం; ప్రశాంతత.
నిర్మల మతి నా. నిర్మలమైన మనస్సు.
నిర్మాణం నా. సృజించడం, సృష్టి చేయడం; (గ్రంథ) రచన; కూర్పు; కట్టడం; రూపం, ఆకృతి.
నిర్మాత నా. నిర్మించేవాడు.
నిర్మానుష్య వి. నిర్జనమైన, మనుష్యులు లేని. రూ. నిర్మనుష్య.
నిర్మాల్యం నా. దేవతలను పూజించిన తర్వాత తీసివేసిన పుష్పాలు మొ।।.
నిర్మించు క్రి. సృజించు; కట్టు; చేయు; రచించు.
నిర్మీన వి. చేపలు లేని.
నిర్ముక్తుడు నా. సంగం విడిచినవాడు, సన్యాసి.
నిర్మూలించు క్రి. నిర్మూలనం చేయు, పెకలించు; ఊడదీయు.
నిర్యాణం నా. ప్రాణవాయువు దేహం నుండి వెడలడం, మరణం; మోక్షం.
నిర్లక్ష్యం నా. లక్ష్యం చేయకపోవడం, ఉపేక్ష, ఉదాసీనత, గౌరవం లేకపోవడం.
నిర్లజ్జ వి. లజ్జ లేని.
నిర్లిప్తత నా. ఉదాసీనత, ఏదీ పట్టని గుణం, ఆసక్తి లేకపోవడం.
నిర్వక్ర వి. వక్రం కాని, చక్కనైన; తిన్ననైన; తిరుగులేని.
నిర్వచన వి. వచనం లేని; మిన్నకుండే, మాట్లాడని.
నిర్వచనం నా. అర్థ వివరణ చేసి చెప్పడం; ఒక శాస్త్రంలో నిర్ధారించిన అర్థం.
నిర్వచనీయ వి. నిర్వచించదగిన.
నిర్వచించు క్రి. నిర్వచనం చేసి చెప్పు, స్పష్టంగా చెప్పు.
నిర్వర్తించు క్రి. నెరవేర్చు, చేయు, పూర్తిచేయు.
నిర్వర్తిత వి. నిర్వర్తింపబడిన, చేయబడిన, ఆచరించే.
నిర్వహణ నా. నిర్వహించడం, నెరవేర్చడం; కొనసాగించడం, జరపడం. రూ. నిర్వహణం.
నిర్వహించు క్రి. నెరవేర్చు, పూర్తిచేయు; వహించు, భరించు; జరుపు, చేయు.
నిర్వాకం నా. పరిపూర్తి; పనిచేసే తీరు; (వెటకారంగా) పనిలోని గొప్పతనం.
నిర్వాణ వి. చచ్చిన; శాంతమైన; శూన్యమైన; చలనం లేని; (ఏనుగు) నీళ్లలో మునిగిన; అస్తమించిన.
నిర్వాణం నా. మరణం; శూన్యత్వం; మోక్షం; అస్తమించడం; నిర్వృతి, ఆనందం; సంగమం; ఏనుగు నీళ్లలో మునగడం.

నిర్వాపకుడు నా. తర్పణం చేసేవాడు; దానం చేసేవాడు; పోగొట్టేవాడు; ఆర్పేవాడు.
నిర్వాపణ నా. దానం; తర్పణం చేయడం; దీపం మొ॥ ఆర్పడం; చంపడం; ఉపశమింప చేయడం.
నిర్వాసం నా. ప్రవాసం, ఇల్లు వదలి వెళ్ళిపోవడం, పరదేశవాసం; వెళ్లగొట్టడం.
నిర్వాసిత వి. వెళ్ల గొట్టబడిన; ఒకచోట నుంచి మరొక చోటుకు తరలించబడిన.
నిర్వాసితుడు నా. ఒక చోటు నుంచి మరొక చోటుకు తరలించబడిన నివాసం కలవాడు.
నిర్వాహం నా. నిష్పాదనం; నెరవేరడం, ఒన గూరడం; శక్తి; జరుగుబాటు.
నిర్వాహకుడు నా. నిర్వహించేవాడు; సమర్థుడు.
నిర్వికల్ప వి. వికల్పం లేని, వేరొక పక్షం లేని; సంశయం లేని, సందేహం లేని.
నిర్వికార వి. వికారం లేని, మార్పు లేని; భయాదులచే కలతచెందని (మనస్సు).
నిర్విఘ్న వి. విఘ్నం లేని, అడ్డులేని.
నిర్విరామ వి. విరామం లేని.
నిర్వివాద వి. వాదం లేని, తగవు లేని; ఆక్షేపం లేని, సర్వసమ్మతమైన.
నిర్విశేష వి. విశేషం లేని, భేదం చూపని; వేరు కాని, సమానమైన.
నిర్విషయ వి. విషయం లేని.
నిర్వీర్య వి. వీర్యం లేని, పుంస్త్వం లేని; పౌరుషం లేని; సారం లేని.
నిర్వీర్యుడు నా. అసమర్థుడు, అశక్తుడు.
నిర్వృత వి. స్వస్థమైన, సుఖంగా ఉండే; నశించిన.
నిర్వృతి నా. స్వాస్థ్యం, సుఖంగా ఉండడం; సుఖం; నాశం, మృత్యువు; మోక్షం.
నిర్వృత్త వి. నెరవేరిన, సిద్ధించిన.
నిర్వృత్తి నా. వృత్తి లేనివాడు, జీవిక లేనివాడు, నెరవేరడం, సిద్ధి; మోక్షానందం.
నిర్వేదం నా. రోత; తన్ను తాను నిందించు కోడం; దుఃఖం; వైరాగ్య భావం.
నిర్వ్యాజ వి. సహజమైన, స్వాభావికమైన; నిష్కపటమైన, మోసం లేని, శుద్ధమైన, నిర్దుష్టమైన; కారణం లేని.
నిర్వ్యాపార వి. పని లేని, చేష్టలు లేని.
నిర్హేతుక వి. హేతువు లేని, సరైన కారణం లేని.
నిలయం నా. ఉనికిపట్టు, వాసస్థానం; ఇల్లు.
నిలింప నా. ఆవు.
నిలింపుడు నా. వేల్పు, దేవత.
నిలుపుదల నా. ఆపుదల, ఆపడం.
నిలువరం వి. స్థిరమైన. నా. స్థిరం, నిలకడ; స్థావరం.
నిలువరించు క్రి. చలింపక నిలుచు; నిలుపు; అడ్డగించు, నిరోధించు.
నివర్తించు క్రి. మళ్ళించు; తొలగించు.
నివహం నా. సముదాయం. ప. బృందం, గుంపు.
నివారణ నా. అడ్డగించడం, నిరోధం; వారించడం; తొలగించడం. రూ. నివారణం.
నివారణి నా. నివారించేది; రోగం నయం చేసే మందు.
నివారించు క్రి. వారించు, ఆపు; తొలగించు, పోగొట్టు.
నివాళి నా. నీరాజనం, ఆరతి; దీపం; మరణించిన వారిని తలచుకొని హారతి సమర్పించటం. రూ. నివ్వాళి.

నివురు క్రి. (ప్రేమతో) తడవు; (చేతితో) రాయు; తాకు, స్పృశించు; దువ్వు, సవరించు. రూ. నిమురు. నా. బూడిద, భస్మం. రూ. నివులు, నిగులు, నిగురు, నీఱు.

నివృత్తి నా. మరలడం; విరమించడం; నశించడం; అప్రవృత్తి; ముక్తి.

నివేదనం నా. తెలపడం, ఎరిగించడం; విన్నవించడం; సమర్పణం, దేవతలకు పూజా ద్రవ్యాలను ఫలహారాలను సమర్పించడం; అప్పగించడం.

నివేదించు క్రి. తెలుపు, ఎరిగించు; విన్నవించు; సమర్పించు; అప్పగించు, స్వాధీనం చేయు.

నివేశనం నా. ప్రవేశం; ప్రవేశపెట్టడం; ఇల్లు; ఉనికిపట్టు; నగరం; దండు విడియు పాళెం, స్కంధావారం. రూ. నివేశం.

నివ్వటిల్లు క్రి. నెరవేరు, సిద్ధించు; అధికమగు, అతిశయించు; కలుగు, పుట్టు; వ్యాపించు, ప్రసరించు; వర్ధిల్లు, విజృంభించు; ఒప్పు, ప్రకాశించు. రూ. నివ్వటిలు.

నివ్వెర నా. మిక్కిలి ఆశ్చర్యం; ఆశ్చర్య మోహాదుల వలన కలిగే పారవశ్యం; మిక్కిలి భయం; భయాదుల వలన కలిగే నిశ్చేష్టత; భ్రాంతి. రూ. నివ్వెరగు, నివ్వెరపాటు.

నివ్వెరపడు క్రి. మిక్కిలి ఆశ్చర్యపడు.

నిశ నా. రాత్రి. (వి.) నిసి.

నిశాంత వి. మిక్కిలి శాంతమైన.

నిశాంతం నా. ఉషఃకాలం, ప్రభాతం; గృహం.

నిశాకరుడు నా. రాత్రిని కలిగించేవాడు, చంద్రుడు.

నిశాగృహం నా. రాత్రి పడుకొనే ఇల్లు, పడకటిల్లు.

నిశాచరం నా. నక్క; గుడ్లగూబ; పాము; చక్రవాకం.

నిశాచరి నా. రాక్షస స్త్రీ; కులట.

నిశాచరుడు నా. రాక్షసుడు; దొంగ; రాత్రులందు తిరిగేవాడు.

నిశాటం నా. గుడ్లగూబ; రాత్రిపూట తిరగడం. రూ. నిశాటనం.

నిశాటి నా. రాక్షస స్త్రీ; కులట; ఆడగుడ్లగూబ.

నిశాటుడు నా. రాత్రిళ్లు తిరిగేవాడు; రాక్షసుడు.

నిశాత వి. వాడి అయిన; పదునైన.

నిశాదుడు నా. బోయవాడు, కిరాతుడు; రాత్రిపూటే భోజనం చేసేవాడు.

నిశాపతి నా. రేరాజు, చంద్రుడు.

నిశిత వి. వాడి అయిన, పదునైన; మెరుగు పెట్టబడిన.

నిశీథం నా. జనులు పరుండే వేళ, నడిరేయి, అర్ధరాత్రి; రాత్రి.

నిశీథిని నా. రేయి, రాత్రి. రూ. నిశీథ్య.

నిశ్చయం నా. నిర్ణయం, నిర్ధారణ; దృఢమైన ఉద్దేశం, గట్టి తలపు; సిద్ధాంతం; స్థిరం.

నిశ్చయించు క్రి. నిర్ణయించు, స్థిరపరుచు.

నిశ్చల వి. స్థిరమైన, చలనం లేని, కదలని; ఏకరూపమైన, మారని. నా. భూమి.

నిశ్చింత వి. చింతలేని. నా. చింత లేమి, నిర్విచారం.

నిశ్చిత వి. నిశ్చయింపబడిన; నిశ్చయించిన.

నిశ్చితం నా. నిశ్చయం, నిర్ణయం.

నిశ్చేష్ట వి. చేష్టలు లేని, కదలని.

నిశ్చేష్టితుడు నా. చేష్టలు ఉడిగినవాడు. రూ. నిశ్చేష్టుడు.

నిశ్రేణి నా. నిచ్చెన.

నిశ్శ్రేయసం నా. మోక్షం, ముక్తి; మంగళం; మేలు. రూ. నిశ్శ్రేయసం.
నిశ్వాసం నా. నిట్టూర్పు; ఊపిరి బయటకు వదలడం.
నిశ్శబ్ద వి. శబ్దం లేని, సద్దు మణిగిన.
నిశ్శబ్దం నా. ఏ శబ్దాలు లేకపోవడం, ప్రశాంతం.
నిశ్శేష వి. శేషం లేని, మిగులు లేని.
నిషంగం నా. మిక్కిలి కూడిక, విషయానురాగం; అమ్ముల పొది; కత్తి.
నిషద్వరుడు నా. మన్మథుడు.
నిషాదుడు నా. బోయవాడు, కిరాతుడు.
నిషిద్ధ వి. నిషేధింపబడిన.
నిషూదన వి. చంపే; బాధించే.
నిషూదనం నా. చంపడం; బాధించడం; హింసించడం.
నిషేధం నా. నిరాకరణం; నివారణం; మరలించడం; అవరోధం, అడ్డుకోడం.
నిషేధించు క్రి. నిరాకరించు, త్రోసిపుచ్చు; అడ్డుకొను, నిరోధించు.
నిషేధిత వి. నిషేధింపబడిన.
నిషేవం నా. కొలువు, సేవ; వ్రతాలు చేయడం, ఆహారం మొ॥ వాటిని అనుభవించడం. రూ. నిషేవణం.
నిష్కంటక వి. (నిస్+కంటక) ముళ్లు లేని; నిర్బాధకమైన; అడ్డు లేని.
నిష్కపట వి. కపటం లేని, మోసం లేని.
నిష్కర్షం నా. సారాంశం; నిశ్చయం; ఊడ బెరకడం; నిర్ధారణం.
నిష్కల్మష వి. కల్మషం లేని, మలినం లేని.
నిష్కళంక వి. మచ్చ లేని.
నిష్కామ వి. కామం లేని, కోరిక లేని.
నిష్కామకర్మ నా. ఫలాపేక్షలేకుండా చేసే పని.
నిష్కారణ వి. కారణం లేని; కారణం చేత కలగని; సహజమైన.
నిష్కృత వి. ప్రాయశ్చిత్తం పొందిన; విముక్తి పొందిన.
నిష్కృతి నా. (రుణం, పాపం మొ॥ వాటి నుండి) విముక్తి; ప్రాయశ్చిత్తం; కృతి లేనివాడు,
నిష్క్రమణం నా. ఇంటి నుంచి బయటకు వెళ్ళడం; బయటకు వెళ్ళడం. రూ. నిష్క్రమం.
నిష్క్రమించు క్రి. వెడలు, వెడలిపోవు.
నిష్క్రియుడు నా. పని లేనివాడు; విహిత కర్మలు ఆచరింపనివాడు.
నిష్ఠ నా. స్థితి, ఉనికి; ఆధారం; కుదురు, నిలుకడ; ఆసక్తి; పూనిక, అభినివేశం; నియమం, ధర్మాదుల యందు శ్రద్ధ; నమ్మిక.
నిష్ఠుర వి. కఠినమైన, గట్టి అయిన; పరుషమైన; అశ్లీలమైన, అమంగళకరమైన.
నిష్ఠురం నా. పరుష వచనం; అమంగళకర వచనం; బాధించే మాట. రూ. నిష్ఠూరం.
నిష్ణాతుడు నా. నేర్పరి, ప్రవీణుడు; పూర్తిగా నేర్చినవాడు, పారంగతుడు.
నిష్పక్షపాతంగా క్రి.వి. పక్షపాతం లేకుండా, ఎటువైపు మొగ్గకుండా; న్యాయంగా.
నిష్పత్తి నా. ఉత్పత్తి, పుట్టుక; సామ్యం; సిద్ధి, నెరవేరడం.
నిష్పన్న వి. ఉత్పన్నమైన, కలిగిన, పుట్టిన; సిద్ధించిన, నెరవేరిన.
నిష్ప్రయోజన వి. ప్రయోజనం లేని.
నిష్ఫల వి. ఫలం లేని, ప్రయోజనం లేని, వ్యర్థమైన; పండ్లు లేని.
నిష్యంద వి. కారే, స్రవించే; ప్రవహించే.
నిసర్గం నా. స్వభావం; స్వరూపం; సృష్టి, సృజించడం; విడవడం; ఈవి.

నిసర్గ మనోహరం నా. సహజ సుందరం.
నిసి నా. రాత్రి; అర్ధరాత్రం, నడిరేయి.
బ. నిసులు.
నిసుగు నా. శిశువు; అంకురం. రూ. నిసువు.
నిస్తేజ వి. తేజస్సు లేని, వెలవెల పోయిన; పౌరుషం లేని, ప్రతాపం లేని.
నిస్త్రాణ వి. త్రాణ లేని, సత్తువ లేని, బలహీనమైన.
నిస్స్వన వి. ధ్వని లేని.
నిస్స్వనం వి. ధ్వని, మోత. రూ. నిస్స్వానం.
నిస్సంగుడు నా. సంగం లేనివాడు, విషయాసక్తి లేనివాడు, ముని.
నిస్సంతు నా. సంతానం లేనిది/వాడు.
నిస్సందేహం నా. సందేహం లేకపోవడం, అనుమానం లేకపోవడం.
నిస్సంశయం నా. సంశయం లేకపోవడం, అనుమానం లేకపోవడం.
నిస్సత్తువ నా. శక్తి లేమి, అశక్తి.
నిస్సారం నా. సారంలేకపోవడం, సత్తువలేమి.
నిస్సీమ వి. మేరలేని, హద్దులేని, అధికమైన.
నిహత వి. చంపబడిన, కొట్టబడిన.
నిహతి నా. చావు, మరణం.
నిహతుడు నా. చనిపోయినవాడు.
నిహన్యమానుడు నా. హతుడు, చనిపోయినవాడు.
నిహిత వి. ఉంచబడిన.
నీచార్థం నా. చెడ్డ అర్థం, దురర్థం, అల్పార్థం.
నీచ వి. జాతి గుణ క్రియాదులచే మిక్కిలి తక్కువైన, అధమమైన; పొట్టి; నిమ్నమైన, పల్లమైన; హీనమైన, బిగ్గర కాని.
నీచు నా. ధూర్తుడు; మత్స్య విశేషం; మత్స్య మాంసాదులతో కూడిన ఆహారం.
నీటిమూట నా. నిష్ఫల యత్నం, అసాధ్య కార్యం, అమలు చేయలేని వాగ్దానం.
నీటు వి. ఒప్పయిన, అందమైన. నా. మురిపం, శృంగార గర్వం; విలాసం, హొయలు; లావణ్యం; అందం, సొగసు; విధం, రీతి; సంపద; అలంకారం, నగ.
నీడం నా. పక్షిగూడు; ఆశ్రయం, ప్రాపు; ఉనికిపట్టు.
నీడజం నా. నీడంలో పుట్టినది, పక్షి.
ప. నీడోద్భవం.
నీతిశాలి నా. రాజనీతి తెలిసినవాడు; నీతిమార్గంలో నడిచేవాడు.
నీరం నా. జలం, నీరు; ద్రవపదార్థం, రసం.
నీరంధ్ర వి. రంధ్రములు లేని, సాంద్రమైన, దట్టమైన.
నీరజం నా. పద్మం; ముత్యం.
నీరజగంధి నా. పద్మగంధి.
నీరజబంధువు నా. పద్మబాంధవుడు, సూర్యుడు.
నీరజాకరం నా. (నీరజ+ఆకరం) పద్మాలకు నెలవైనది, చెరువు.
నీరజాక్షుడు నా. పద్మం వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు.
నీరజాతం నా. పద్మం.
నీరదం నా. మేఘం, మబ్బు.
నీరధి నా. నీటికి ఉనికిపట్టు, జలధి, సముద్రం. ప. నీరనిధి.
నీరవ వి. రవం లేని, ధ్వని లేని.
నీరస వి. రసం లేని, రుచి లేని; సరసం కాని; సారం లేని.
నీరసం నా. సారం లేకపోవడం, బలం లేకపోవడం.
నీరాజనం నా. దీపం మొ॥ వాటిచే దేవతా ప్రతిమలకు ఇచ్చే హారతి; ఆరాధనా భావంతో జేజేలు పలకడం. (నిస్వార్థంగా సేవ చేసేవారికి ప్రజలు నీరాజనాలు ఇస్తారు.)
నీరాట వి. నీటిలో సంచరించే.

నీరాటం నా. స్నానం, జలక్రీడ; మొసలి. రూ. నీరాట.
నీరాడు క్రి. జలకమాడు, స్నానం చేయు. రూ. నీళ్లాడు.
నీరార్చు క్రి. స్నానం చేయించు. రూ. నీళ్లార్చు.
నీరుగారిపోవు క్రి. నిరుత్సాహపడు, నీరసపడు. రూ. నీళ్లుగారిపోవు. (ఆశించిన ఫలితాలు రాకపోతే కొందరు నీరుగారిపోతారు.)
నీరేజం నా. పద్మం.
నీల వి. నల్లని.
నీలం నా. నలుపు; నీలపురాయి; కుబేరుని నవ నిధులలో ఒకటి; కళంకం, మచ్చ; మైలు తుత్తం; నీలిమందు; చీకటి.
నీలకంఠం నా. నెమలి; ఖంజనం, కాటుకపిట్ట; పాము; తుమ్మెద.
నీలకంఠుడు నా. నల్లని కంఠం గలవాడు, శివుడు.
నీలకంధరుడు నా. - పై -
నీలగ్రీవుడు నా. - పై -
నీలలోహిత వి. నలుపు కలిసిన ఎరుపు కల.
నీలలోహితుడు నా. శివుడు.
నీలాంబరుడు నా. బలరాముడు; నైర్ఋతి; శని.
నీలాలక నా. నల్లని కురులు కలది, స్త్రీ.
నీలిమ నా. నలుపు.
నీలుగు క్రి. ఒళ్ళు విరుచుకొను; మరణించు; గర్వించు. రూ. ఈలుగు, నీల్గు.
నీలోత్పలం నా. (నీల+ఉత్పలం) నల్ల కలువ, మన్మథుని పంచ బాణాలలో ఒకటి.
నీవారం నా. ఒకరకమైన ధాన్యం, నివ్వరి ధాన్యం.
నీవృతం నా. దేశం, గ్రామ సముదాయం; గ్రామం. రూ. నీవృత్తు.
నీహారం నా. మంచు. ప. హిమం, తుహినం, తుషారం, ప్రాలేయం.
నీహారవారి నా. మంచు నీరు.
నీళ్లాడు క్రి. స్నానం చేయు; ప్రసవించు.
నీళ్లు నములు క్రి. సంకోచంతో నెమ్మదిగా మాట్లాడు, వినిపించీ వినిపించనట్లు మాట్లాడు. (కొందరకు నీళ్ళు నములు తున్నట్లు మాట్లాడడం అలవాటు.)
నీరెండ నా. సాయంకాలపు ఎండ.
నుగ్గు క్రి. నలగు. నా. పొడి, ముక్క.
నుగ్గు చేయు క్రి. పొడిచేయు, నలగగొట్టు; చంపు (నుగ్గు నుగ్గు చేయు).
నుజ్జు వి. మిక్కిలి నలగిన, బాగా పొడి అయిన, మిక్కిలి చిన్న ముక్కలు అయిన. (నుజ్జు నుజ్జు)
నుడికారం వి. సరసమైన. నా. మాట, పలుకు; పలుకుబడి; చమత్కారం, సరసత.
నుడుగు క్రి. వచించు, చెప్పు; మాటలాడు, సంభాషించు; చదువు, పఠించు. నా. నుడి, మాట, పలుకు; లోకోక్తి, నానుడి. రూ. నుడువు.
నుడువరాని వి. చెప్పనలవిగాని, చెప్పలేని.
నుతి నా. స్తోత్రం.
నుతించు క్రి. స్తోత్రం చేయు, కొనియాడు. రూ. నుతియించు.
నును వి. నున్నని, స్నిగ్ధమైన; మెత్తని, మృదుల మైన; లేత అయిన; చక్కనైన; సాంద్రమైన.
నునుపు వి. నున్నని; సొగసైన. నా. సొగసు, నున్నన; స్నిగ్ధత; సొంపు, సౌందర్యం.
నున్న వి. నునుపైన, హెచ్చు తగ్గులు లేని; మృదువైన. రూ. నున్నన.
నురుమాడు క్రి. చంపు; పొడి చేయు; ఖండించు.
నురుము క్రి. పొడిచేయు; చంపు. నా. నలి, పొడి.

నురుము చేయు క్రి. పొడి చేయు, పిండి చేయు; సంహరించు.
నురువు నా. ఫేనం. ప. డిండీరం. రూ. నురుగు.
నులి వి. అల్పం, చిన్న, తక్కువ నా. చిక్కు మెలిక.
నులివంక నా. కొంచెం వంకర.
నులివెచ్చ వి. కొంచెం వెచ్చని, గోరువెచ్చని, కదుష్ణం.
నుసి నా. బూడిద, ధూళి.
నూకు క్రి. తోయు, గెంటు; పడదోయు, పడగొట్టు.
నూపురం నా. (కాలి) అందె, మంజీరం.
నూబూవు నా. నువ్వు పువ్వు, తిల పుష్పం.
నూరంచుల కైదువు నా. శతకోటి, వజ్రాయుధం.
నూరారు వి. అనేక, చాలా.
నూరిపోయు క్రి. బాగా తల కెక్కునట్లుగా చెప్పు. (కొందరు తమ అభిప్రాయాలను ఎదుటి వారికి నూరిపోస్తూ ఉంటారు.)
నృత్యం నా. నర్తనం, నాట్యం.
నృపతి నా. నరులకు ప్రభువు, రాజు; కుబేరుడు.
నృపాలుడు నా. నరులను పాలించేవాడు, రాజు. ప. నృపాలకుడు.
నృపుడు నా. -పై-
నెక్కొను క్రి. వసించు, ఉండు; పాదుకొను, స్థిరపడు; అతిశయించు; పొందు, పడయు. రూ. నెలకొను.
నెగడించు క్రి. నెగడజేయు, ప్రవర్తింపజేయు; వర్ధిల్లజేయు.
నెగడు క్రి. బయలుపడు, ప్రకటితమగు; ప్రసిద్ధికెక్కు; విజృంభించు,వృద్ధిపొందు; ఒప్పు, తగు; అతిశయించు, ప్రవర్తిల్లు; గర్వించు; వ్యాపించు; సంభవించు; రాణించు. రూ. నెవడు.
నెగయు క్రి. పైకిలేచు, ఎగురు; ఉద్గమించు, బయలు వెడలు; తేలు. రూ. ఎగయు.
నెగులు నా. బాధ, కష్టం; దుఃఖం; కోపం, పగ, విరోధం; కీడు, హాని. రూ. నొగులు.
నెచ్చెలి నా. (నెర+చెలి) ప్రాణస్నేహితుడు, ప్రాణ స్నేహితురాలు; స్త్రీ.(నెచ్చెలికాడు, నెచ్చెలికత్తె)
నెత్తమ్మి నా. (నెర+తమ్మి) తామర.
నెత్తరి నా. వళి, కడుపు మీది ముడుత; పెద్ద అల.
నెత్తావి నా. నిండు పరిమళం, సువాసన.
నెనయు క్రి. ఒప్పు. రూ. ఎనయు.
నెనరు నా. ప్రేమ, స్నేహం; వలపు, మోహం; దయ, కనికరం; మచ్చిక, చనవు; ప్రేమాస్పదం; కృతజ్ఞత.
నెన్నడ నా. (నెర+నడ) నిండైన నడక. రూ. నెన్నడక.
నెన్నడుము నా. (నెరి+నడుము) అందమైన నడుము, చక్కని నడుము.
నెన్నుదురు నా. (నెర+నుదురు) విశాల ఫాల భాగం, చక్కని నొసలు. ప. నెన్నొసలు.
నెపం నా. కారణం; వంక; ఉపాయం. రూ. నెవం.
నెమకు క్రి. వెదకు, అన్వేషించు.
నెమ్మి నా. నెమలి; ప్రేమ, అనురాగం; ఆసక్తి; స్నేహం; అనుగ్రహం; సుఖం; నెమ్మది; బండి చక్రం చుట్టూ ఉండే కమ్మి.
నెమ్మిక నా. నెమ్మి, అనురాగం.
నెయ్యం వి. ప్రియమైన, ఇష్టమైన. నా. ప్రేమ, అనురాగం; స్నేహం; చుట్టరికం; సంతోషం; ఇంపు. రూ. నెయ్యమి.
నెయ్యుడు నా. స్నేహితుడు; ఇష్టుడు.
నెరయు క్రి. నిండు; వ్యాపించు; నెరవేరు; ఒప్పు; విడువడు; వ్యక్తమవు; వెంట్రుకలు తెల్లనవు; అతిశయించు; చలించు; ప్రకటితమవు.

నెరవేరు క్రి. కలుగు, సిద్ధించు, ఈడేరు; ముగియు, సమాప్తియగు.
నెరి వి. కుటిలమైన, వంకర అయిన; శౌర్యం కల; సుందరమైన; న్యాయమైన; వాడి అయిన. నా. అందం, ఒప్పిదం; సౌశీల్యం; వెంట్రుక, ముంగురులు; ధర్మం; ఉత్సాహం; పరాక్రమం; విధం; రెక్క, పక్షం. అ. మిక్కిలి, అత్యంతం; గట్టిగా; చక్కగా.
నెరిగురి నా. సరైన లక్ష్యం.
నెరులు నా. బీటలు, పగుళ్ళు; రంధ్రాలు.
నెల నా. చంద్రుడు; మాసం. (నెలలు పన్నెండు: చైత్రం, వైశాఖం, జ్యేష్ఠం, ఆషాడం, శ్రావణం, భాద్రపదం, ఆశ్వయుజం, కార్తీకం, మార్గశీర్షం, పుష్యం, మాఘం, ఫాల్గుణం.)
నెలత నా. స్త్రీ; భార్య. రూ. నెలతుక.
నెలతాలుపు నా. నెలను ధరించినవాడు, శివుడు.
నెలవు నా. ఉనికి, స్థితి; చోటు, స్థానం; ఉనికిపట్టు, వాసస్థానం; ప్రదేశం; పరిచయం.
నెవులు క్రి. బాధపడు. నా. బాధ. రూ. నెగులు, నొగులు.
నెవ్వ నా. దుఃఖం; బాధ; ఆయాసం; దారిద్ర్యం.
నెవ్వగ నా. (నెర+వగ) అధిక దుఃఖం, మిక్కిలి విచారం.
నెవ్వడి నా. ఎక్కువ వేగం.
నేత నా. నాయకుడు, అధిపతి; రాజు; విష్ణువు. రూ. నేతృడు.
నేత్రం నా. కన్ను. ప. చక్షువు, నయనం.
నేత్రోత్సవం నా. కన్నుల పండుగ.
నేపథ్యం నా. భూషణం, అలంకారం; వేషం; తెరకు లోపలి భాగం; పూర్వరంగం, కార్యరంగానికి వెనుక భాగం.
నేమం వి. సమీపంలోని; సాటి అయిన. నా. నియమం, కట్టుబాటు; భాగం; కాలం; మేర; వ్యాజం, మిష; సగం.
నేమి నా. నెమ్మి, వజ్రాయుధం; బండి చక్రం చుట్టు కమ్మి; గాడిద.
నేరబోలు క్రి. తెలిసికొన సాధ్యమవు.
నేరమి నా. తెలియమి, అజ్ఞానం; దోషం, తప్పు.
నేరిమి నా. సామర్థ్యం, శక్తి, ప్రావీణ్యం, చతురత.
నేరుపరి నా. నేర్పుకలవాడు, చతురుడు.
నేర్చు క్రి. తెలిసికొను; అభ్యసించు.
నేవళం నా. హారం. రూ. నేవడం.
నేస్తం నా. చెలిమి, మైత్రి, నెయ్యం; మిత్రుడు, స్నేహితుడు, స్నేహితురాలు.
నైగనిగ్యం నా. నిగనిగలాడడం.
నైఘంటుక వి. నిఘంటువును గురించి రచింపబడిన, నిఘంటువుకు సంబంధించిన.
నైచ్యం నా. నీచత్వం.
నైజం వి. సహజమైన, స్వాభావికమైన; స్వకీయమైన, తన. నా. స్వభావం.
నైపుణ్యం నా. నిపుణత్వం, కౌశలం, నేర్పు. రూ. నైపుణం.
నైమిత్తిక వి. నిమిత్తం వలన కలిగే; నిమిత్తాన్ని బట్టి చేయబడిన.
నైమిత్తికం నా. నిమిత్తాన్ని అనుసరించి వచ్చినది, కార్యం, ఫలం; ఒకానొక నిమిత్తాన్ని బట్టి ఆయా కాలాల్లో చేయబడే కర్మ.
నైరాశ్యం నా. నిరాశత్వం, ఆశలేనితనం.
నైరృతి నా. దక్షిణ పశ్చిమాల నడిమి దిక్కు (మూల).
నైర్మల్యం నా. నిర్మలత్వం.
నైష్ఠికుడు నా. నిష్ఠ కలవాడు.
నొంచు క్రి. నొప్పించు, బాధించు; చంపు, నొగియించు.
నొగిలించు క్రి. బాధించు, నొప్పించు; పగులగొట్టు. రూ. నొగుల్చు.
నొగులు క్రి. వికలమవు; నొచ్చు, బాధపడు, బాధనొందు. నా. వికలమవడం; నొప్పి, బాధ, వ్యథ. రూ. నొవులు.

నొదువు క్రి వచించు, చెప్పు; రచించు, పఠించు; ఉచ్చరించు. నా. పలుకు, మాట. రూ. నొదుగు, నుదువు

నొప్పించు క్రి. బాధించు.

నొసలారంగ అ. నొసటి నిండుగా.

నొసలు నా. నుదురు, లలాటం.

నోచు క్రి. (వ్రతం మొ) ఆచరించు; నోముకొను.

నోము క్రి. వ్రతాదులు ఆచరించు; పూజించు. నా. వ్రతం, యజ్ఞం.

నోమునోచు క్రి. వ్రతాదులు ఆచరించు, పుణ్యం చేసికొను.

నోముపంట నా. వ్రతఫలం; ఉత్తమ సంతానం గురించి చేసే ప్రశంస. (దశరథుని నోము పంటగా శ్రీరాముడు జన్మించాడు.)

నోయు క్రి. నొచ్చు, బాధపడు.

నోరాడనట్లు చేయు క్రి. మాట్లాడడానికి వీలు లేకుండా చేయు. (కొందరు తెలివితేటలతో ఎదుటివారిని నోరాడనట్లు చేయగలరు.)

నోరాడించు క్రి. తింటూ ఉండు. (కొందరు ఎప్పుడూ నోరాడిస్తూ ఉంటారు.)

నోరాడు క్రి. నోరు మెదలు, మాట వెలువడు.

నోరారా అ. నోటి నిండుగా, అభిమానంతో, ప్రేమతో. (ఎవరైనా మన ఇంటికి రాగానే నోరారా మాట్లాడాలి.)

నోరు నా. వాయి, ఆస్యం; మాట్లాడే శక్తి, మాట (నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది).

నోరుకదుపు క్రి. మాట్లాడు (ఎన్ని అన్నా కొందరు నోరు కదపరు).

నోరుచేయు క్రి. పరుషంగా మాట్లాడు (కొందరు అనవసరంగా ఎదుటివారి మీద నోరు చేసికొంటూ ఉంటారు).

నోరునొక్కు క్రి. మాట్లాడనీయకపోవు, మాట్లాడకపోవు (బలవంతులు బలహీనుల నోరునొక్కుతారు).

నోరుపారవేసికొను క్రి. దూషించు, తిట్టు; అనవసరంగా మాట్లాడు (మంచిచెడులు తెలుసుకోకుండా ఎవరిమీదా నోరుపారవేసికోకూడదు).

నోరుపెద్దది నా. గట్టిగా మాట్లాడడం.

నోరుమూయు క్రి. మాట్లాడకుండా ఉండు.

నోరుమెదపు క్రి. మాట్లాడు (ఎంత రెచ్చగొట్టినా కొందరు నోరు మెదపరు).

న్యస్త వి. ఉంచబడిన; విడవబడిన; మంత్రోచ్చారణతో తాకిన.

న్యూన వి. తక్కువైన; నిందింపదగిన.

న్యూనత నా. తక్కువతనం.

న్యూనాధిక వి. తగ్గు మొగ్గులు కల, హెచ్చు తగ్గులు కల.

ప ఫ

పంకం నా. బురద; పాపం.
పంకజం నా. తామరపువ్వు, పద్మం.
పంకజనాభుడు నా. పద్మం నాభియందు కలవాడు, విష్ణువు.
పంకజముఖి నా. తామరపూవు వంటి ముఖం కలది, స్త్రీ.
పంకరుహం నా. తామరపువ్వు
పంకించు క్రి. చలించు, భయపడు; బురద పట్టించు; అంకిత మొనరించు; నూనె మొ॥ వాటిని జుట్టుకు పట్టించు, రాయు; రుద్దు; ఆడించు, (తల) ఊపు; సరిచేయు.
పంకిలం నా. బురద గలది.
పంకేజం నా. తామరపువ్వు, పద్మం.
పంకేరుహం నా. - పై -
పంక్తి నా. వరుస, శ్రేణి, బంతి.
పంక్తికంఠుడు నా. దశకంఠుడు, రావణుడు. ప. పంక్తిగ్రీవుడు.
పంక్తిభోజనం నా. ఏ భేదం లేకుండా అందరు కలిసి చేసే భోజనం.
పంక్తిరథుడు నా. దశరథుడు.
పంచ వి. ఐదు అయిన (పంచ కావ్యాలు). నా. వసార; అండ, ఆశ్రయం; పార్శ్వ ప్రదేశం.
పంచకం నా. ఐదింటి సమూహం.
పంచకషాయం నా. ఐదింటితో చేసిన కషాయం (పిప్పళ్ళు, పిప్పలి దుబ్బులు, శేవ్యం, చిత్రకం, శొంఠి); (వస, మాంసరోహిణి, చేదుపొట్ల, ప్రియంగు, నింబం).
పంచకావ్యాలు నా. ఐదు ప్రసిద్ధ కావ్యాలు. (సంస్కృతం: రఘువంశం, కుమార సంభవం, మేఘసందేశం, కిరాతార్జు నీయం, శిశుపాలవధ లేదా నైషధీయ చరిత్ర; తెలుగు: ఆముక్తమాల్యద లేదా శృంగార నైషధం, మనుచరిత్ర, పారిజాతాపహరణం, వసుచరిత్ర, కళాపూర్ణోదయం లేదా విజయవిలాసం.)
పంచేకుచేరు క్రి. ఆశ్రయించు.
పంచకోశాలు నా. అయిదు అయిన తావులు. (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలు)
పంచగవ్యాలు నా. ఆవుకు చెందిన ఐదు పదార్థాలు. (మూత్రం, పేడ, పాలు, పెరుగు, నెయ్యి.)
పంచతంత్రాలు నా. ఐదు రాజనీతి పద్ధతులు. (మిత్రలాభం, మిత్రభేదం, సంధి-విగ్రహం, లబ్ధనాశం, అసంప్రేక్ష్యకారిత్వం.)
పంచతత్త్వాలు నా. పంచభూతాలు.
పంచతన్మాత్రలు నా. పంచభూతాల గుణాలు. (శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం.)
పంచత్వం నా. పంచభూతాలలో లయ మవడం, మృత్యువు. రూ. పంచతం.
పంచదశ వి. పదిహేనో; పదిహేను అయిన.
పంచదశి నా. పదిహేనోది, పక్షంలో పదిహేనో తిథి. (పూర్ణిమ, అమావాస్య); పదిహేను సంఖ్య కలది. (వేదాంత పంచదశి)
పంచనఖం నా. ఐదు గోళ్లు కల మృగం; ఏనుగు; తాబేలు; సింహం; పులి.
పంచప్రాణాలు నా. శరీరంలో ఉండే ఐదు వాయువులు. (ప్రాణం, అపానం, వ్యానం, ఉదానం, సమానం.)
పంచబాణుడు నా. మన్మథుడు. (తామరపూవు, అశోకం, మామిడి, నవమల్లిక, నల్లకలువ అనే ఐదు బాణాలు కలవాడు.)

పంచభక్ష్యాలు నా. ఐదు రకాలుగా తినదగిన ఆహారాలు. (భక్ష్యం, భోజ్యం, లేహ్యం, చోష్యం, పానీయం.)
పంచభూతాలు నా. ప్రకృతిలోని ఐదు ధాతువులు. (పృధివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం.)
పంచమ వి. ఐదవ. (పంచమాధ్యాయం)
పంచమం నా. పంచమ స్వరం; రాగ భేదం; వర్గంలో ఐదవ వర్ణం, అనునాసికం.
పంచమి నా. ఐదవది, పక్షంలో ఐదో తిధి.
పంచముఖుడు నా. ఐదు ముఖాలు కలవాడు, శివుడు. ప. పంచాస్యుడు, పంచవక్త్రుడు.
పంచరత్న కీర్తనలు నా. త్యాగరాజు రచించిన ఐదు ప్రసిద్ధ కృతులు. (జగదానందకారకా, దుడుకుగల, సాధించెనే, కనకనరుచి, ఎందరో మహానుభావులు.)
పంచలోహాలు నా. ఐదు లోహాలు. (బంగారం, వెండి, ఇత్తడి, కంచు, ఇనుము.)
పంచవింశ వి. ఇరవై ఐదో.
పంచవింశతి నా. ఇరవై ఐదు, ఇరవై ఐదు సంఖ్య కలది. (భేతాళ పంచవింశతి కధలు)
పంచవింశతితమ వి. పంచవింశ.
పంచశరుడు నా. పంచ బాణాలు కలవాడు, మన్మధుడు.
పంచాంగం నా. ఐదు అంగాలు కలది. (తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం.)
పంచాగ్నులు నా. ఐదు అగ్నులు. (దక్షిణాగ్ని, గార్హపత్యాగ్ని, ఆహవనీయాగ్ని, సభ్యాగ్ని, ఆహవసథ్యాగ్ని.)
పంచాననం నా. అయిదు ముఖాలు కలది, సింహం; సింహరాశి.
పంచాననుడు నా. శివుడు.
పంచామృతాలు నా. ఐదు ద్రవాలు. (నీరు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె.)
పంచారామాలు నా. ఐదు శైవ క్షేత్రాలు. (దాక్షారామం, భీమారామం, క్షీరారామం, కుమారారామం, అమరారామం.)
పంచాస్యం నా. అయిదు ముఖాలు గల రుద్రాక్ష.
పంచాస్యుడు నా. శివుడు.
పంచితం నా. పశుమూత్రం; గోమూత్రం.
పంచిపెట్టు క్రి. విభజించి అందజేయు.
పంచు క్రి. ఆజ్ఞాపించు, నియమించు; భాగాలుగా చేయు, విభజించు.
పంచోపచారాలు నా. దేవునికి చేసే ఐదు విధాలైన సేవలు. (స్నానం, పూజ, నైవేద్యం, ప్రదక్షిణం, నమస్కారం.)
పంజా నా. (సింహం, పులి మొ।) జంతువుల ముందుకాలి పాదం.
పండితపుత్రుడు నా. తెలివి తక్కువవాడు.
పండితబ్రువుడు నా. పాండిత్యం లేకుండా పండితుడుగా చెలామణీ అయ్యేవాడు.
పండితమ్మన్యుడు నా. తనను తాను పండితునిగా తలచుకొనేవాడు.
పంతం నా. ప్రతిజ్ఞ, శపధం; పట్టుదల; పోటీ, స్పర్థ.
పంథా నా. మార్గం, పద్ధతి.
పందెం నా. ఇద్దరి మధ్య పోటీ వచ్చినప్పుడు ఓడిన వారు గెలిచినవారికి ధనం మొ। ఇచ్చే విధంగా చేసికొనే ఒప్పందం; పణంగా పెట్టిన సొమ్ము.
పందెమాడు క్రి. దేనినైనా పణంగా పెట్టి జూదం మొ॥ ఆడు; ఒడ్డు.
పందేరం నా. దేవునికి నివేదించే పదార్థాలు ఉంచే తావు; ధనాదులను పంచిపెట్టడం.

పంపు నా. ఆజ్ఞ; పంపడం. రూ. పనుపు.
పక్కి నా. (ప్ర.) పక్షి.
పక్వం నా. పరిణతం, పండినది; పరువం పొందినది, పూర్తిగా ఎదిగినది; వండబడినది; జీర్ణించినది, అరిగినది; వినాశోన్ముఖం, పోవనున్నది.
పక్షం నా. పతత్రం, రెక్క; పదిహేను రోజుల కాలం; పార్శ్వం, పక్క వైపు; వర్గం, తెగ; సమాన ఖండం.
పక్షపాతం నా. ఒక పక్కకు ఒరగడం; కొన్నిటిలో ఒక దాని వైపు మొగ్గడం; పక్షుల రెక్కలు ఊడడం; దురభిమానం.
పక్షపాతి నా. పక్షపాతం కలవాడు; ఒకే పక్షమునందు అభిమానం గలవాడు
పక్షి నా. పక్షాలు కలది, పులుగు. ప. ఖగం, విహంగం. (వి.) పక్కి
పక్షీంద్రుడు నా. (పక్షి+ఇంద్రుడు) గరుత్మంతుడు.
పక్ష్మం నా. కనురెప్ప వెంట్రుక; పక్షి ఈక; నూలి పోచ; పుష్ప కేసరం.
పక్ష్మభాగం నా. కనురెప్ప వెంట్రుకల ప్రదేశం.
పగ నా. విరోధం, వైరం; విరోధి, శత్రువు.
పగగొను క్రి. శత్రుత్వాన్ని వహించు.
పగటికలలు నా. మేల్కొని ఉండి పొందే చిత్త విభ్రమ; అసాధ్యమైన దానిని సాధ్యంగా భావించడం. (కొందరు తమ స్థాయికి మించి పగటికలలు కంటూ ఉంటారు.)
పగడం నా. నవరత్నాలలో ఒకటి, విద్రుమం. రూ. పవడం.
పగడి నా. కానుక, ఉపద; కప్పం, పన్ను; ధరావత్తు సొమ్ము. రూ. పగిడి.
పగతుడు నా. శత్రువు, పగవాడు. బ. పగతురు.
పగతురు నా. శత్రువులు, మార్తురు. రూ. పవతురు.
పగర నా. శత్రువు.
పగిది నా. వలె, రీతి, ప్రకారం; కప్పం, పన్ను.
పగులు క్రి. బద్దలగు, భేదిల్లు; చెదురు; భయపడు. నా. చీలిక; బీట.
పగ్గె నా. సామర్థ్యం, శక్తి. రూ. పగ్గియ. (ప్ర.) ప్రజ్ఞ.
పచన వి. వండే; పరిపాకం పొందించే.
పచనం నా. అగ్ని; పాకం, వండడం.
పచరించు క్రి. ప్రస్తరించు, మెలగు; విహరించు; (అంగట్లో సరుకులు మొ॥) అమర్చు; పరచు; చాచు; ప్రయోగించు; సిద్ధపరచు; చేయు.
పచ్చడం నా. వస్త్రం; కట్టు బట్ట, పైబట్ట, ఉత్తరీయం.
పచ్చవిలుకాడు నా. మన్మథుడు.
పజ్జ నా. వెనుక భాగం; సమీపం, చేరువ; ప్రాంతం, సమీప ప్రదేశం; ఒద్ద, కడ; వెంబడించడం; చోటు; మార్గం.
పటం నా. వస్త్రం; చిత్తరువు వ్రాసిన వస్త్రం మొ ; చిత్రరువు; తెర.
పటలం నా. సమూహం; పరివారం; ఒక నేత్ర రోగం; తిలకం; వృక్షం; భాగం; గ్రంథ భాగం; ఇంటి కప్పు.
పటలి నా. సమూహం; ఇంటి కప్పు.
పటాగ్రం నా. వస్త్రం అంచు.
పటాపంచ వి. చెల్లా చెదరయిన, మిక్కిలి చెదరిన; నశించిన; చినిగిన. రూ. పటాపంచం.
పటాపంచలుచేయు క్రి. భేదించు, ఛేదించు, బయలుపెట్టు; చెల్లాచెదరగునట్లు చేయు.

పటాలం నా దండు, సేన.
పటిమ నా. పటుత్వం.
పటిష్ఠం నా. మిక్కిలి పటువైనది, గట్టిది.
పటిష్ఠత నా. గట్టితనం, బలం.
పటీరం నా. చందనం; జల్లెడ; పొట్ట; వరిపొలం; మేఘం.
పటు వి. వాడి ఐన, పరుషమైన, గట్టిదైన, కటువైన; సమర్థమైన.
పటువ నా. భిక్షాపాత్రం.
పటువు నా. సమర్థుడు; నేర్పరి; ధూర్తుడు; నిష్ఠురం; తీక్షణం.
పట్టం నా. రాజ్యాభిషేకం; రాజ్యం; బిరుదు; అధికారం; ఫలకం; సింహాసనం, పీఠం; పట్టుబట్ట; భూములు మొ।వాని క్రయ విక్రయాలు రాసుకునే పత్రం; ఉత్తరీయం; నేత్రం, కన్ను.
పట్టంగట్టు క్రి. రాజుగా చేయు, అధికారిగా చేయు.
పట్టపగలు నా. (పగలు+పగలు) మధ్యాహ్నం.
పట్టరాని వి. అదుపు లేని, హద్దు లేని.
పట్టాభిషేకం నా. రాజులకు నొసట పట్టం కట్టి చేసే అభిషేక సంస్కారం; పదవిలో ప్రతిష్ఠితుని జేయడం.
పట్టి నా. సంతతి; బిడ్డ; కుమారుడు, కూతురు; పలక; నొసటను కట్టే పట్టం.
పట్టిసం నా. ఒక రకమైన ఆయుధం; కత్తి, ఖడ్గం; ఒక గ్రామం (ఇది గోదావరి పశ్చిమ తీరాన ఉన్న శైవక్షేత్రం). రూ. పట్టిస.
పట్టుగొమ్మ నా. ఊతకోల; ఆధారం; ఆశ్రయం, ఉనికిపట్టు; వాసస్థానం.
పఠనం నా. చదవడం, పఠించడం; వల్లించడం; చెప్పడం, కథనం.
పఠనీయం నా. పఠింపదగినది, పఠితవ్యం.
పఠిత నా. పఠించువాడు.
పడగ నా. భోగం; ఫణం; టెక్కెం, ధ్వజం; పాము, ఫణి.
పడతి నా. స్త్రీ, మగువ. రూ. పడతుక, పణతి.
పడయు క్రి. కలుగు; పొందు; ప్రాప్తించు; గ్రహించు; అనుభవించు.
పడిగాపు నా. వేచి ఉండే సేవకుడు.
పడిగాపులుకాయు క్రి. ఎక్కువసేపు వేచి ఉండు, నిరీక్షించు.
పడియ నా. నీటి గుంట, పల్వలం.
పడిహారి నా. ద్వారపాలకుడు, సేవకుడు; ప్రతీహారి. రూ. పడిహారి.
పణం నా. పందెం.
పణ్యం నా. అమ్మదగిన సరకు; బేహారం, వ్యవహారం; మూల్యం, వెల.
పణ్యవీథి నా. అంగడి వీథి.
పణ్యాంగన నా. వేశ్య, వెలయాలు.
పణ్యారం నా. భక్ష్య విశేషం, ఒక రకం పిండివంట. రూ. పణ్దెరం, పణేరం.
పతంగం నా. పక్షి; అమ్ము, బాణం; మిడత; శలభం; గుఱ్ఱం; గాలిపటం. రూ. పతగం.
పతంగుడు నా. సూర్యుడు.
పతనం నా. పడడం, పాటు, వాలడం; అధోగతి, క్షయం; స్వధర్మాదుల భ్రంశం.
పతాకం నా. జెండా, ధ్వజం; చిహ్నం, లాంఛనం; సౌభాగ్యం, మంచి అదృష్టం. రూ. పతాక.
పతాక స్థాయి. నా. చిట్టచివరి దశ, ఫలప్రాప్తి పొందేస్థాయి.
పతి నా. భర్త; యజమానుడు, స్వామి, ఏలిక, పాలకుడు, రాజు (భూపతి, కులపతి).
పతిత వి. పడిన, భ్రష్టమైన, చెడిన.
పతితం నా. పతనం.
పతితపావనుడు నా. పాపులను పవిత్రులుగా చేసేవాడు.

పతితుడు నా. పడినవాడు; భ్రష్టుడైనవాడు; పాపి.
పతివ్రత నా. భర్తయే వ్రతంలాగ ఉపాసింప దగినవాడుగా గలది, పతిభక్తి గల ఇల్లాలు, సాధ్వి.
పత్తిరి నా. పర్ణం, ఆకు, పూజకు ఉపయోగించే ఆకులు పూల సముదాయం. రూ. పత్రి.
పత్ని నా. భార్య.
పత్రం నా. పర్ణం, ఆకు, పూవురేకు; రాయడానికి వాడే తాటేకు, కాగితం; పరస్పరం అంగీకారానికి రాసుకునే కాగితం. (దస్తావేజు వంటిది; ఋణపత్రం, దానపత్రం)
పత్రరథం నా. రెక్కలు రథంగా గలది, పక్షి.
పథం నా. మార్గం, తోవ, దారి.
పథకుడు నా. మార్గ కుశలుడు, తోవ చక్కగా తెలిసినవాడు.
పథికుడు నా. బాటసారి. ప. తెరువరి, పాంథుడు.
పథ్యం నా. హితకరమైన భోజన ద్రవ్యం; మేలు, శ్రేయస్సు; జబ్బు చేసినప్పుడు తీసుకొనే నియమ బద్ధమైన ఆహారం.
పదం నా. పాదం, అడుగు; పద్యపాదం; ఒక రకం గేయం (అన్నమయ్య పదాలు); శబ్దం, మాట.
పదంపడి అ. పిమ్మట, తర్వాత. రూ. పదపడి.
పదను వి. పరిపక్వమైన; తడిసిన, ఆర్ద్రమైన; తీక్షణమైన, వాడియైన. నా. సమయం, తగిన సమయం; అనుకూల్యం, అనుకూల స్థితి; ఆర్ద్రత, తడి; తీక్షణత, వాడిమి. రూ. అదను, హదను, పదును.
పదనుపెట్టు క్రి. వాడి కలదిగాజేయు.
పదభ్రంశం నా. పదవి నుంచో అధికారం నుంచో స్థానం నుంచో తొలగడం; అడుగు జారడం.
పదరు క్రి. తొందరపడు; కోపించు; అరుచు; వదరు, ఎక్కువ మాట్లాడు; పరిహసించు. నా. తొందర మాట; అరుపు; చప్పుడు; కలత, విధం.
పదాంభోజం నా. (పద+అంభోజం) పద్మం వంటి పాదాలు.
పదాబ్జం నా. - పై -
పదారవిందం నా. - పై -
పదిలం వి. దృఢమైన; సురక్షితమైన; స్థిరమైన. నా. నిలుకడ, స్థైర్యం; జాగరూకత, అప్రమత్తత.
పదిలపరచు క్రి. గట్టిపరచు, స్థిరంగా ఉంచు; చక్కబరచు.
పదివేవురు నా. పదివేలమంది.
పదుగురు నా. పదిమంది. రూ. పదుగుండ్రు.
పదురుచు క్రి. త్వరపడజేయు. రూ. పద్రుచు.
పద్దియం నా. (ప్ర.) పద్యం. రూ. పద్దెం.
పద్ధతి నా. మార్గం, తోవ; వరుస; విధం, రీతి.
పద్మగంధి నా. పద్మంవంటి వాసనగలది, స్త్రీ.
పద్మగర్భుడు నా. పద్మం జన్మ స్థానంగా గలవాడు, బ్రహ్మ, తమ్మిచూలి; పద్మం గర్భము నందు గలవాడు, విష్ణువు, అంబుజోదరుడు.
పద్మజుడు నా. పద్మంలో పుట్టినవాడు, బ్రహ్మ. ప. పద్మభవుడు, పద్మసంభవుడు.
పద్మనయన నా. పద్మాలవంటి కన్నులు కలది, స్త్రీ.
పద్మనాభుడు నా. పద్మం నాభియందు గలవాడు, విష్ణువు.
పద్మపత్రం నా. తామరాకు; తామర రేకు.
పద్మబాంధవుడు నా. సూర్యుడు.
పద్మముఖ నా. తామరవంటి ముఖం కలది, స్త్రీ. రూ. పద్మముఖి.

పద్మాకరం నా. పద్మాలకు నెలవు, చెరువు.
పద్మాక్షుడు నా. తామరవంటి కన్నులు కలవాడు, విష్ణువు.
పద్మిని నా. పద్మలత, తామర తీగ; తామర కొలను; ఒక జాతి స్త్రీ; లక్ష్మి.
పద్మినీకాంతుడు నా. సూర్యుడు.
పనిగొను క్రి. పూను, యత్నించు; విజృంభించు, అతిశయించు.
పనిముట్టు నా. సాధనం, ఉపకరణం.
పనివడు క్రి. పూను, యత్నించు.
పనుపు నా. ఆజ్ఞ, పంపడం; ఆజ్ఞాపించిన పని. రూ. పంపు.
పన్నగం నా. పాము, సర్పం.
పన్నాగం నా. ఎత్తుగడ.
పన్నింపడు క్రి. సిద్ధం కమ్మని ఆజ్ఞాపింపడు.
పన్నిదం నా. పందెం.
పన్నిద్దరు నా. పండ్రెండుమంది. రూ. పన్నిరుగురు.
పన్ను క్రి. సిద్ధపడు; పూను, ఉద్యమించు, కల్పించు; నిర్మించు; వేయు. నా. దంతం; కప్పం.
పన్నుగడ నా. ఏర్పాటు, యుక్తితో చేసిన ఏర్పాటు.
పబ్బం నా. పండుగ; భోజనం. (ప్ర.) పర్వం.
పబ్బంగడుపుకొను క్రి. తెలివిగా రోజులు వెళ్లబుచ్చు.
పయనం నా. బయలుదేరడం. (ప్ర.) ప్రయాణం.
పయనమగు క్రి. బయలుదేరు.
పయస్సు నా. నీరు; పాలు; రాత్రి; అన్నం.
పయికొను క్రి. పడు, మీదబడు. రూ. పైకొను.
పయిడి నా. బంగారం. రూ. పైడి.
పయోజం నా. పద్మం.
పయోజముఖి నా. పద్మంవంటి ముఖం గలది, స్త్రీ.
పయోజానన నా. (పయోజ+ఆనన) పద్మం వంటి ముఖం కలది, స్త్రీ.
పయోధరం నా. (పయః+ధరం) నీటిని ధరించునది, మేఘం, మబ్బు; స్తనం.
పయోధారలు నా. క్షీరధారలు; జలధారలు.
పయోధి నా. సముద్రం. ప. అంభోధి, జలధి, పయోనిధి, వారిధి.
పయోముఖ విషకుంభం నా. పైకి పాలు లోపల విషం ఉన్న కుండ; మనసులో ద్వేషం పెట్టుకొని పైకి మంచిగా మాట్లాడే వ్యక్తి.
పర వి. ఇతరుల; అన్యమైన.
పరంపర నా. వరుస, క్రమం; పంక్తి; ఎడతెగక సాగేది; వంశం.
పరక నా. గడ్డి పరక; పదుమూడు.
పరకాయ ప్రవేశం నా. ఆత్మ ఒక శరీరం నుంచి మరొక మృత కళేబరంలోకి ప్రవేశించడం.
పరకాయించు క్రి. పరికించు, పరిశీలించు.
పరకీయ వి. అన్య సంబంధమైన. నా. ఒక నాయిక.
పరగడుపు నా. పొద్దున ఏ ఆహారం తీసికోకుండా ఉన్నప్పటి కడుపు (కొన్ని మందులు పరగడుపునే పుచ్చుకోవాలి).
పరగు క్రి. ఒప్పు; ప్రవర్తిల్లు; పడు; ప్రసిద్ధమగు; వ్యాపించు.
పరచు క్రి. పరుగెత్తు; ఎగురు; వెలపలకు ప్రసరించు; పారు; పడజేయు; చెల్లాచెదరు చేయు. నా. చెడ్డవాడు, చెడ్డది.
పరతంత్రం నా. పరాధీనత, ఇతరులకు లోబడడం.
పరతంత్రుడు నా. పరాధీనుడు, ఇతరులకు లోబడినవాడు.
పరతెంచు క్రి. వచ్చు; కలుగు; వెళ్లు.

పరదేశం నా. విదేశం, స్వదేశం కాని దేశం.
పరదేశి నా. ఇతర దేశంవాడు, విదేశీయుడు.
పరధ్యానం నా. మరొక దాని మీద మనస్సు ఉంచడం, పరాకు; పరమాత్మ ధ్యానం.
పరపతి నా. గౌరవం; ఇతరుల దగ్గర చేబదులు పుచ్చుకోడం; అప్పు పుడుతుందనే నమ్మకం.
పరపీడన నా. ఇతరులను బాధించడం.
పరభుక్త వి. ఇతరులు అనుభవించిన.
పరభృత వి. మరొకటి లేదా మరొకరు పెంచిన. నా. ఆడు కోయిల.
పరభృతం నా. కోకిల, పికం.
పరభృత్తు వి. ఇతరులను పోషించే. నా. కాకి.
పరమపదం నా. శ్రేష్ఠమైన స్థానం; మోక్షం, వైకుంఠం.
పరమపదించు క్రి. మరణించు, మోక్షాన్ని పొందు.
పరమాన్నం నా. పాయసం, క్షీరాన్నం.
పరమార్థం నా. సత్యం; ఉత్తమ ప్రయోజనం.
పరమావధి నా. చివరి ఆశయం, చివరి లక్ష్యం, ఉన్నతమైన గమ్యం.
పరమేష్ఠి నా. ఉత్కృష్టమైన స్థానంలో ఉన్నవాడు, బ్రహ్మ; విష్ణువు; శివుడు.
పరవశం నా. ఒళ్ళు తెలియకపోవడం, తనను తాను మరచిపోవడం; మరొకదానికి వశమవడం.
పరవశించు క్రి. తనను తాను మరచిపోవు.
పరశు నా. శత్రువును చంపునది, ఒక ఆయుధం; గండ్రగొడ్డలి; పరశురాముని ఆయుధం. రూ. పరశువు.
పరశ్శతం నా. నూరు కంటె ఎక్కువ పరిమితి గలది.
పరస్పరం అ. అన్యోన్యం, ఒకరికి మరొకరు.
పరహితం నా. ఇతరులకు మేలు.
పరాకాష్ఠ నా. గరిష్ఠస్థాయి, అత్యున్నతస్థితి; చివరి హద్దు.
పరాకు నా. అనవధానత, ఏమరుపాటు; హెచ్చరికను తెలిపే మాట; మైమరపు, ఏకాగ్రత, సావధానత.
పరాక్రమం నా. శౌర్యం; బలం; ప్రయత్నం.
పరాగం నా. పుప్పొడి; దుమ్ము.
పరాఙ్ముఖుడు నా. విముఖుడు; పెడమొగం పెట్టినవాడు; ఒల్లనివాడు; వెనుదిరిగినవాడు.
పరాజయం నా. అపజయం; పరాభవం.
పరాజితుడు నా. పరాజయం పొందినవాడు.
పరాధీనుడు నా. అస్వతంత్రుడు.
పరాన్నభుక్కు నా. ఇతరుల ఆహారాన్ని తినేది/వాడు, పరుల సొత్తును అనుభవించేది/వాడు.
పరాభవం నా. అవమానం; ఓడిపోవడం.
పరాభవించు క్రి. అవమానించు; ఓడించు.
పరాభూతుడు నా. అవమానితుడు; ఓడింపబడినవాడు.
పరామర్శ నా. వివేచన, ఆలోచన; స్మరణ, తలపునకు తెచ్చుకోడం; పలకరింపు, ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలోనివారిని చూసి ఓదార్చడం. రూ. పరామర్శనం.
పరామర్శించు క్రి. పరిశీలించు, వివేకించు, చక్కగా ఆలోచించు, పరీక్షించు; పలకరించు.
పరాయణ వి. ఎక్కువ ఆసక్తి ఉన్న; ప్రియమైన, అభీష్టమైన.
పరాయణం నా. తత్పరత; ఉత్తమమైన ఆశ్రయం.

పరాయణుడు నా. ఎక్కువ ఆసక్తి ఉన్నవాడు.
పరార్థ వి. మరొక ప్రయోజనం కల; మరొకని కోసం ఉంచిన.
పరార్థం నా. ఉత్తమ ప్రయోజనం; ఇతరుని ప్రయోజనం.
పరికరం నా. సాధనం, పనిముట్టు, ఉపకరణం; సమూహం, పరివారం; ఒక అర్థాలంకారం.
పరికించు క్రి. ఆలోచించు; పరిశీలించు, పరీక్షించు; వెదకు.
పరిఖ నా. చుట్టును తవ్వబడిన అగడ్త, కందకం; సముద్రం; పర్వతం.
పరిఖాతం నా. పరిఖ; నాగలి, బండి చక్రం మొ। వాటి చాలు.
పరిగణన నా. ఎన్నిక, లెక్కించడం; తలచడం.
పరిగణించు క్రి. లెక్కించు; తలచు.
పరిగత వి. తెలుసుకొన్న; చుట్టబడిన; మరువబడిన; కదలిపోయిన.
పరిగ్రహం నా. స్వీకారం, పుచ్చుకోడం; పట్టుకోడం.
పరిగ్రహించు క్రి. పుచ్చుకొను, స్వీకరించు; పట్టుకొను.
పరిగ్రహీత నా. భర్త; పెంచుకొనే తండ్రి; పరిగ్రహించేవాడు; పుచ్చుకొనేవాడు.
పరిచయం నా. స్నేహం, మచ్చిక; ఎరుక, తెలియడం.
పరిచయం చేయు క్రి. తెలియజేయు, ఎరుకపరుచు.
పరిచర్య నా. పూజ, ఆరాధన; సేవ.
పరిచారిక నా. సేవకురాలు.
పరిచితుడు నా. తెలిసినవాడు.
పరిచ్ఛేదం నా. గ్రంథభాగం, అధ్యాయం, ఆశ్వాసం; నరకడం.
పరిధవించు క్రి. ధరించు, వహించు.
పరిఢవిల్లు క్రి. అతిశయించు; ఒప్పు, శోభిల్లు.
పరిణతి నా. పరిణామం, పరిపక్వత.
పరిణద్ధ వి. కట్టబడిన; విశాలమైన.
పరిణమించు క్రి. మారు, వికారం చెందు; లీనమగు.
పరిణామం నా. మార్పు; ఫలితం, పర్యవసానం; చివర, తుద.
పరిణిష్ఠ నా. పూర్ణ కౌశలం; నిష్ఠ, స్థితి; పర్యవసానం; పూర్తిగా నెరవేరడం. రూ. పరినిష్ఠ.
పరిణిష్ఠుడు నా. నేర్పరి, నిష్ణాతుడు. రూ. పరినిష్ఠుడు.
పరితపించు క్రి. వ్యథనొందు, దుఃఖించు, బాధపడు; వేగు, తపించు.
పరితప్త వి. బాధింపబడిన, తపింపజేయబడిన; కాల్పబడిన.
పరితాపం నా. దుఃఖం, బాధ; మిక్కిలి వేడిమి.
పరితృప్తి నా. మిక్కిలి తృప్తి.
పరితోష వి. ఎక్కువ సంతోషపెట్టే.
పరితోషం నా. మిక్కిలి సంతోషం, ఎక్కువ తృప్తి.
పరిత్యజించు క్రి. విడుచు, వదలు.
పరిత్యాగం నా. పూర్తిగా విడవడం.
పరిత్యాగి నా. సర్వం విడిచిపెట్టినవాడు.
పరిత్రాణం నా. కాపాడడం, రక్షణ.
పరిధానం నా. కట్టుకొనే బట్ట; బట్టలు కట్టుకోడం.
పరిధి నా. ఆవరణం, కంచె; హద్దు.
పరినిర్వాణం నా. పూర్తిగా నశించడం; ముక్తి.
పరిపంథి నా. శత్రువు; దారిదోపిడి చేసేవాడు.
పరిపక్వం నా. పరిపాకం పొందడం.
పరిపాకం నా. పూర్తిగా పక్వమవడం; బుద్ధి, మనసు మొ। వాటి పరిపూర్ణత.

పరిపాటి నా. విధం, పద్ధతి; అలవాటు. (సెలవుల్లో స్వగ్రామం వెళ్ళడం ఆయనకు పరిపాటి.)
పరిపుష్టం నా. సంపూర్ణంగా అభివృద్ధి చెందడం, మరింత శక్తిమంతం కావడం. (ఆదాయ వనరులు పెరిగితేనే సంస్థలు పరిపుష్టం అవుతాయి.)
పరిపూర్ణ వి. సమృద్ధమైన; ముగిసిన, సమాప్తమైన.
పరిపూర్ణత నా. సంపూర్ణత్వం; నిండుదనం.
పరిపూర్తి నా. సంపూర్ణత్వం; సమాప్తి.
పరిపోషించు క్రి. చక్కగా పోషించు.
పరిఫుల్ల వి. విచ్చుకున్న, విప్పారిన.
పరిబృంహిత వి. అభివృద్ధిచెందిన.
పరిబృంహితం నా. ఏనుగు ఘీంకారం.
పరిభవం నా. పరాభవం.
పరిభాష నా. సాంకేతిక పదం; వివిధ శాస్త్రాలలో విశేషార్థ వివక్షతో వాడే పదం; పదజాలం; నిందా వచనం.
పరిభూత వి. అవమానింపబడిన.
పరిభ్రమణం నా. చుట్టూ తిరగడం; అంతటా తిరగడం.
పరిభ్రమించు క్రి. తిరుగు, సంచరించు.
పరిమళం నా. సువాసన, సౌరభం, తావి.
పరిమళించు క్రి. సువాసన వెదజల్లు; ప్రకటితమగు.
పరిమాణం నా. కొలత; వస్తువు ఆక్రమించే చోటు, వస్తువులో ఉన్న ద్రవ్యరాశి.
పరిమార్చు క్రి. చంపు; ఖండించు.
పరిమితం నా. మితంగా ఉండడం, కొద్దిగా ఉండడం.
పరిరక్షించు క్రి. కాపాడు, రక్షించు.
పరివర్తనం నా. మార్పు; మార్చడం; తిరగడం, భ్రమణం.
పరివాదం నా. నింద.
పరివారం నా. పరిజనం, దండు; చుట్టుకోడం.
పరివృత వి. చుట్టబడిన; పొందబడిన; తెలియబడిన.
పరివృతుడు నా. కూడినవాడు; పొందినవాడు; చుట్టబడినవాడు.
పరివేష్టించు క్రి. చుట్టివచ్చు; చుట్టూ ఉండు.
పరివ్యాప్తమగు క్రి. వ్యాపించు.
పరిశిష్ట వి. మిగిలిన.
పరిశిష్టం నా. మిగిలినది; అనుబంధం.
పరిశీలించు క్రి. శోధించు; బాగా వెతుకు.
పరిశుద్ధ వి. బాగా శుద్ధియైన; స్వచ్ఛమైన.
పరిశోధన నా. శాస్త్రీయ అధ్యయనం చేసి కొత్త అంశాన్ని కనుగొనడం; దోష రహితం చేయడం; రుణాదులను చెల్లించడం. రూ. పరిశోధనం.
పరిశోధించు క్రి. వెతుకు; పరిశోధన చేయు.
పరిశ్రమ నా. వస్తువులను ఉత్పత్తి చేసే విభాగం; కష్టం, శ్రమ, కృషి.
పరిశ్రాంతి నా. ఎక్కువ అలసిపోవడం; ఎక్కువ విశ్రాంతి.
పరిషత్తు నా. కొలువు, సభ, న్యాయం చెప్పే సభ; సంస్థ; పండిత సభ.
పరిషేచనం నా. తడపడం; చెట్లకు నీరుచేరేటట్లు పాదులు చేయడం, పుడిసిట నీళ్లు పోసుకొని మంత్రించి భోజన పాత్రాదుల చుట్టూ పోయడం.
పరిష్కరించు క్రి. తగువు తీర్చు; సమస్యలపై నిర్ణయం తీసికొను; శుద్ధంగా చేయు, చక్కబెట్టు.
పరిష్కారం నా. తగువు తీర్చడం; సంస్కరించడం, సమస్యలు చక్కబడడం.

పరిష్కృత వి. అలంకృతమైన; సంశోధితమైన; సిద్ధం చేసిన.
పరిష్కృతి నా. కైసేత; అలంకారం; తగువు తీర్చడం, శుద్ధి, పరిష్కారం.
పరిష్వంగం నా. కౌగిలి, అలింగన; కూడిక, కలయిక; సంబంధం.
పరిసమాప్త వి. చక్కగా ముగిసిన; లోపల చేర్చుకోబడిన.
పరిసమాప్తం నా. ముగింపు.
పరిసరం నా. దగ్గర; చుట్టు పక్కలు; మృత్యువు; వెడల్పు; వైశాల్యం.
పరిస్థితి నా. సందర్భం; ఉన్న విషయం.
పరిహరించు క్రి. వదలివేయు; విసర్జించు.
పరిహసించు క్రి. గేలిచేయు; పరాచకమాడు, ఎగతాళిచేయు; తిరస్కరించు.
పరిహసిత వి. గేలిచేయబడిన; తిరస్కరించబడిన.
పరిహారం నా. బాధితులైనవారికి అందించే సహాయం; విడవడం; ఊరి చుట్టూ ఉన్న ప్రదేశం. రూ. పరీహారం.
పరిహాసం నా. వేడుక; నవ్వు; ఎగతాళి. రూ. పరిహసనం
పరీక్ష నా. వస్తుతత్వాన్ని నిశ్చయించడం, పరిశీలనం; నేర్చుకొన్న విషయాన్ని తెలిసికొనే విధానం, శక్తి యుక్తుల్ని అంచనా కట్టడం.
పరీక్షకుడు నా. పరీక్షించేవాడు.
పరుడు నా. ఆసక్తుడు (ధ్యానపరుడు); భిన్నుడు; ఇతరుడు; పగవాడు, శత్రువు; పరమాత్ముడు.
పరుమ్రోల నా. ఇతరుల ముందు.
పరువం నా. పక్వస్థితి; ఈడు, ప్రాయం; మనోజ్ఞం; తగిన సమయం.
పరువడి నా. వరుస, పంక్తి; పద్ధతి, రీతి; వడి, వేగం; అధిక్యం, అతిశయం, అర్హత, శ్రద్ధ, విలాసం.
పరుష వి. అప్రియమైన; కరుకైన.
పరుషం నా. కఠినం; నొప్పించే మాట. (వి.) పరుసం.
పరుస వి. కఠినమైన; నిష్ఠురమైన. నా. తీర్థ యాత్రలు చేసేవారి గుంపు.
పరుసదనం నా. కఠినత్వం.
పరువం నా. పక్వస్థితి; ప్రాయం; తగిన సమయం.
పరువు క్రి. పరుగెత్తు, వ్యాపించు. నా. గౌరవం, మర్యాద.
పరువునష్టం నా. గౌరవ ప్రతిష్ఠలకు భంగం.
పరుసన నా. క్రూరం; కఠినం, పరుసదనం.
పరుసవేది నా. ఇనుమును బంగారం చేసే ఒక శిల. రూ. పరసువేది. ప. స్పర్శవేది.
పరేంగితజ్ఞానం నా. (పర+ఇంగిత) అలౌకిక జ్ఞానం, బ్రహ్మ జ్ఞానం.
పరోక్ష వి. కంటికి కనిపించని; ఎదురుగాలేని.
పరోక్షం నా. ఎదుట కాకుండా మరో చోట అవడం.
పరోపకారం నా. ఇతరులకు చేసే మేలు.
పరోపకారి నా. ఇతరులకు మేలు చేసేవాడు.
పర్జన్యం నా. ఉరుము; మేఘం; వర్షం.
పర్జన్యుడు నా. ఇంద్రుడు; విష్ణువు.
పర్ణం నా. ఆకు, పత్రం; రెక్క, పక్షం.
పర్ణశాల నా. కుటీరం, గుడిసె.
పర్యంకం నా. మంచం, పాన్పు; పల్లకి. రూ. పల్యంకం.
పర్యంతం నా. చివర, ఎల్ల; సమాప్తి, తుది. అ. వరకు, దాక.

పర్యవసానం నా. అంతం, తుది, ముగింపు.
పర్యాయం నా. ఒకదానికి బదులుగా మరొకటి; వంతు; చుట్టు తిరుగు.
పర్యాలోచనం నా. చక్కగా వివేచించడం; పరిశీలించడం.
పర్యావరణం నా. చుట్టూ ఉన్న వాతావరణం; పరిసరాలు.
పర్వం నా. పండుగ, ఉత్సవం; అంశం, భాగం; ఉత్సవ సమయం; భారత భాగం. (వి.) పబ్బం.
పర్వకాలం నా. ఉత్సవ సమయం; అమావాస్య; పౌర్ణమి.
పర్వతం నా. కొండ. ప. నగం, భూధరం.
పర్వతజ నా. నది; యేరు, వాగు, గెడ్డ.
పర్వతపతి నా. హిమవంతుడు.
పర్వతారి నా. ఇంద్రుడు, గోత్రభేది; కుమారస్వామి, క్రౌంచభేది.
పర్శువు నా. గంద్ర గొడ్డలి; పక్కటెముక.
పలకబారు క్రి. పండు, పక్వస్థితికి వచ్చు.
పలకరించు క్రి. మాట్లాడించు, ఓదార్చు, పరామర్శించు. రూ. పలుకరించు
పలలం నా. మాంసం; బురద.
పలవరించు క్రి. నిద్రలో మాట్లాడు; విలపించు; అసందర్భంగా మాట్లాడు.
పలవరింత నా. నిద్రలో మాట్లాడడం; అసందర్భంగా మాట్లాడడం, విలపించడం.
పలాయనం నా. పారిపోవడం.
పలాశ వి. ఆకుపచ్చని.
పలాశం నా. ఆకుపచ్చ రంగు; మోదుగు; మగధదేశం; ఆకు,దళం.
పలాశనుడు నా. రాక్షసుడు.
పలాశి నా. రాక్షసుడు; చెట్టు; లక్క
పలితకేశం నా. నెరసిన వెంట్రుక.
పలు వి. అనేక.
పలుకమి నా. మౌనం, మాట్లాడకుండా ఉండడం.
పలుకు క్రి. మాట్లాడు, అను, వచించు; నిందించు; రచించు; పొగడు; కూయు. నా. మాట, పదం; ముక్క, శకలం; ఉత్తరువు; ఆజ్ఞ; నింద; పొగడ్త; సత్యవచనం, కూత.
పలుకుబడి నా. మాట, వాక్యం; పరువు, మాట చెల్లుబడి.
పలుకు దొయ్యలి నా. సరస్వతి. ప. పలుకుల ముద్దరాలు.
పలుకుబోటి నా. – పై –
పలుగాకి నా. దుష్టుడు.
పలుగు నా. నేలను తవ్వే ఒక సాధనం, గునపం, గడ్డపార; నాగలి కర్రు; ఫాలం; ధూర్తుడు, మోసగాడు.
పలుగూతలు నా. దుర్భాషలు.
పలుచబడు క్రి. పలుచనగు, తేలికబడు.
పలుచన వి. బరువులేని, తేలిక; గౌరవం లేని.
పలుచనగు క్రి. తేలికబడు, తక్కువఅగు, చులకనగు.
పలుపోక నా. చెడ్డతనం. రూ. పల్పోక
పలుమరు అ. మాటి మాటికి, పలు సారులు. రూ. పల్మరు, పలుమారు, పల్మారు.
పలువ నా. వాచాలుడు; దుర్మార్గుడు.
పల్యంకం నా. మంచం. రూ. పర్యంకం
పల్యంకిక నా. పల్లకి.
పల్లటించు క్రి. పరితపించు, దుఃఖించు; చెల్లాచెదురగు; తగ్గు, క్షీణించు; వెలవెల పోవు; పెరుగు, వర్థిల్లు. రూ. పల్లటిలు, పల్లటిల్లు.
పల్లరుపులు నా. నీచమైన మాటలు, దుర్భాషలు.

పల్లవం నా. కొమ్మ, చిగురించిన కొమ్మ; చిగురు; ఆకు; విస్తారం; శృంగారం; పాటలో ఒక భాగం (పల్లవి).

పల్లవపాణి నా. చిగురు వంటి చేతులు కలది, స్త్రీ, సౌందర్యవతి.

పల్లవాధర నా. (పల్లవ+అధర) చిగురు వంటి పెదవి కలది, స్త్రీ.

పల్లవించు క్రి. చిగురించు; అతిశయించు.

పల్లాండు నా. ఆశీర్వాద గీతం, పెరియాళ్వారు విష్ణుమూర్తిని కీర్తిస్తూ (తమిళంలో) పాడినపాట.

పల్లార్చు క్రి. ఎక్కువగా బాధించు, పీడించు; పాడుచేయు.

పల్వలం నా. నీటి గుంట, చిన్న చెరువు. ప. పడియ.

పవతుడు నా. శత్రువు. రూ. పగతుడు.

పవన వి. నిర్మలమైన, శుద్ధమైన.

పవనం నా. గాలి.

పవనతనయుడు నా. హనుమంతుడు; భీముడు.

పవనాంధసులు నా. (పవన+అంధసులు) గాలి ఆహారంగా కలవి, పాములు.

పవనాంధోలోకం నా. (పవనాంధః+లోకం) పాతాళలోకం.

పవనాశనం నా. (పవన+అశనం) గాలి ఆహారంగా కలది, పాము.

పవమానుడు నా. గాలి, వాయువు; సోముడు; గార్హపత్యాగ్ని.

పవలు నా. పగలు.

పవళించు క్రి. పడుకొను, పరుండు, శయనించు, నిద్రించు. రూ. పవడించు, పవ్వళించు.

పవి నా. ఇంద్రుని వజ్రాయుధం, కులిశం; పిడుగు; ఆయుధపు పదునైన అంచు; గాలి.

పశుపతి నా. శివుడు; పశుధనం ఉన్నవాడు, పశువులకు సొంతదారు; పసుల కాపరి.

పశుప్రాయుడు నా. క్రూరుడు, నీచుడు.

పశుబలం నా. మృగశక్తి; అధికబలం.

పశువు నా. (వి.) పసరం, పసువు.

పశ్చాత్ అ. వెనక నుంచి; వెనక్కు; పిమ్మట, తరవాత; పడమటి వైపు, పడమటి నుంచి.

పశ్చాత్తాపం నా. అనుతాపం, తప్పు చేశానని విచారించడం.

పశ్చిమ నా. పడమర, ప్రతీచి.

పశ్యతోహరుడు నా. చూస్తుండగానే దొంగిలించేవాడు.

పస నా. శక్తి, సామర్థ్యం; సారం, చేవ; నేర్పు; పరిమళం; విధం, పద్ధతి.

పసందు వి. ఇష్టమైన, చక్కని. నా. ఇష్టం, అందం, సొగసుదనం.

పసగరగొను క్రి. పీడించు.

పసచెడు క్రి. రూపుమాయు, అందం చెడిపోవు, సారం నశించు.

పసదనం నా. కానుక, పారితోషికం; అలంకరణ.

పసపాడు క్రి. పసుపు రాసుకొని స్నానం చేయు, పసుపు నలుగుపెట్టుకొను. రూ. పసుపాడు.

పసరం నా. పశువు. రూ. పసలం.

పసరించు క్రి. వ్యాపించు; వ్యాపింపజేయు; ఆలోచించు.

పసికందు నా. పసిబిడ్డ, చంటిబిడ్డ.

పసిగట్టు క్రి. వాసన తెలిసికొను, జాడ తెలిసికొను, ఆచూకి తెలిసికొను.

పసిగొను క్రి. వాసన తెలిసికొను.

పసిడి నా. బంగారం. రూ. పసిండి.

పసిడి కొండ నా. బంగారు కొండ, మేరు పర్వతం. ప. పసిడి గట్టు.

పసిడి నిగ్గులు నా. బంగారు కాంతులు.
పసిడి పలుకులు నా. బంగారంలాంటి మాటలు, విలువైన మాటలు.
పసిమి నా. అకుపచ్చన; పసుపు వన్నె; అందం, నవకం.
పసుపాడు క్రి. పసపాడు.
పసుపార్చు క్రి. పసుపు పూసి స్నానం చేయించు.
పసులు నా. పశువులు.
పస్తు నా. ఉపవాసం.
పాంచజన్యం నా. కృష్ణుని శంఖం.
పాంచభౌతిక వి. పంచ భూతాలతో చేయబడిన.
పాంచాలి నా. ద్రౌపది.
పాంచాలిక నా. బొమ్మ.
పాంచాలుడు నా. ద్రుపదుడు, పాంచాల దేశపు రాజు; శిల్పి.
పాండిమం నా. తెలుపు, శ్వేతవర్ణం.
పాండుర వి. తెల్లని.
పాండురం నా. తెలుపు, తెల్లని పొడల జబ్బు; మరువం. రూ. పాండువు.
పాంథుడు నా. బాటసారి, తెరువరి, పథికుడు, యాత్రికుడు; సూర్యుడు.
పాంసుల వి. దుమ్ముఉన్న; పాపంఉన్న, చెడిన.
పాంశులం నా. శివుని ఆయుధాలలో ఒకటి.
పాంసువు నా. దుమ్ము, ధూళి; ఎరువు. రూ. పాంశువు.
పాకం నా. వంటకం.
పాకశాసని నా. అర్జునుడు; జయంతుడు; వాలి.
పాకశాసనుడు నా. ఇంద్రుడు.
పాకారి నా. - పై -
పాకులాడు క్రి. పొర్లాడు, దొర్లు; ఆశ్రయించు, ఆశతో తిరుగు.
పాచకుడు నా. వంటలవాడు.
పాటల వి. ఎర్రనైన.
పాటవం నా. శక్తి; సామర్థ్యం, నేర్పు; ఓపిక; చురుకుదనం.
పాటిలు క్రి. కలుగు, పుట్టు; నెరవేరు, సిద్ధించు; ఒప్పు, ప్రకాశించు. రూ. పాటిల్లు.
పాటుపడు క్రి. శ్రమపడు; కృషిచేయు.
పాఠం నా. పఠనం, చదవడం; చదివించడం, అధ్యాపనం.
పాఠకుడు నా. చదివేవాడు; చదివించేవాడు, అధ్యాపకుడు.
పాఠనం నా. చదివించడం, అధ్యాపనం.
పాఠాంతరం నా. పాఠభేదం.
పాఠి నా. పఠించేవాడు.
పాఠ్య వి. పఠింపదగిన.
పాఠ్యం నా. పఠింపదగినది, పాఠ్యగ్రంథంలో చదివేది.
పాఠ్యగ్రంథం నా. పాఠ్యాలు ఉండే పుస్తకం, పఠించే పుస్తకం, పాఠ్యపుస్తకం.
పాడి వి. సాటి అయిన, న్యాయం తప్పని, ధర్మంతో కూడిన. నా. న్యాయం; ధర్మం; ఆచారం, పద్ధతి; ఆలమంద; పాలు.
పాడె వి. శవ వాహనం.
పాణి నా. చెయ్యి, హస్తం. ప. కరం, కేలు.
పాణింధమం నా. కొలిమితిత్తి; చీకటి.
పాణిగ్రహం నా. పెళ్ళి, వివాహం. ప. పాణి గ్రహణం.
పాణితలం నా. అరచెయ్యి.
పాతం నా. పడడం, పాటు, పతనం, పాడవడం, నాశనం, దెబ్బ; జరగడం, సంభవించడం; దిగడం; అవతరణం.
పాతకం నా. పాపం, మహాపాపం.
పాతకాపు నా. చిరకాల వాసి, చాలా కాలం నుంచి ఉన్నవాడు; ఒక విషయంతో ఎక్కువ పరిచయం ఉన్నవాడు.
పాతిక నా. ఒకటిలో నాల్గవ భాగం; నాల్గవ భాగం; ఇరవై అయిదు.

పాతు నా. మూలం; ముందు తరం నుంచి వచ్చిన నిధి.

పాత్ర వి. కాపాడే, రక్షించే, యోగ్యమైన; తాగే; తాగదగిన. నా. నాటకంలో అభినయింప దగిన నాయకుడు నాయిక మొ। నాటక వేషం; గిన్నె; నది; యోగ్యత; ఆకు; ఆజ్ఞ; సొమ్ము, ధనం; సుగుణం. రూ. పాత్రం.

పాత్రధారి నా. పాత్రను ధరించేవాడు.

పాత్రికేయుడు నా. పత్రికా రచయిత

పాథం నా. నీళ్ళు; అగ్ని; తిండి; ఆకాశం; నెలవు.

పాథేయం నా. దారి బత్తెం. (మార్గ మధ్యలో తినడానికి తీసికొని వెళ్లే అన్నం మొ।.)

పాథోధి నా. సముద్రం. ప. పాథోనిధి.

పాదం నా. అడుగు, చరణం; కిరణం; వేరు; పద్యపాదం.

పాదచారి నా. నడచి వెళ్లేవాడు.

పాదనఖం నా. కాలిగోరు.

పాదపం నా. వేరుతో తాగేది, చెట్టు.

పాదాబ్జం నా. (పాద+అబ్జం) పద్మం వంటి పాదాలు.

పాదు వి. స్థిరమైన, కదలకుండా ఉండే. నా. మొక్కలకు మొదట్లో నీరు నిలబడి ఉండడానికి మట్టితో గుండ్రంగా కట్టిన గట్టు; ఆశ్రయం; స్థైర్యం, నిలకడ; తీగ మొక్క (పొట్ల పాదు).

పాదుకొను క్రి. స్థిరపడు, నిలదొక్కుకొను, పుట్టు, ధ్రువపడు.

పాదుకొలుపు క్రి. నెలకొల్పు; బీజం వేయు; నిలకడ చేయు; ఆశ్రయం కల్పించు. రూ. పాదుకొల్పు.

పాద్యం నా. నీరు (పాదాలు కడగడం కోసమైన నీళ్లు).

పానవట్టం నా. లింగపీఠం, అభిషేకజలం పడడానికి శివలింగం చుట్టూ పీఠంలా ఉండేది.

పానీయం నా. జలం; తాగదగినది.

పాపభోగులు నా. పాపాత్ములు.

పాపు క్రి. తొలగజేయు, వెడలజేయు, దూరం చేయు (ఎడబాపు); పోగొట్టు, నశింపజేయు; దున్ను.

పాపౌఘం నా. (పాప+ఓఘం) పాపాల సముదాయం.

పామరుడు నా. సామాన్యుడు, తెలివి లేనివాడు, అవివేకి.

పాయక క్రి. విడువక, ఎడబాయక.

పాయు క్రి. విడుచు, వదలు, తొలగు; ఎడబాయు; దూరమగు; తెగు; చెడిపోవు.

పాసిన క్రి. వదలిన, వీడిన.

పారం నా. అవతలి దరి, ఆవలి గట్టు; చిట్ట చివరిది, కడపటి మేర.

పారంగతుడు నా. దరిచేరినవాడు; ఆరితేరిన వాడు, నిపుణుడు.

పారంపర్యం నా. కులక్రమం, వంశానుగతం; వరుస, క్రమం.

పారగుడు నా. పారంగతుడు.

పారటం నా. పరుగెత్తడం, ప్రవహించడం, పరుగెత్తుకొనిపోవడం. రూ. పారడం.

పారడు వి. పరుగెత్తేవాడు కాదు, పరుగెత్తడు.

పారణ వి. దాటించే; ఉద్ధరించే.

పారణం నా. భోజనం; ఉపవాసం తరువాత చేసే భోజనం; వ్రతాంత భోజనం; తృప్తి; మేఘం; పూర్ణగ్రంథం.

పారతంత్ర్యం నా. పరాధీనత, ఇతరుల అధికారానికి లోబడి ఉండడం, దాస్యం.

పారదర్శకం నా. అవతలి వైపును చూపేది; అద్దంలా అవతలి వైపు చూపేటంత తేటతనం ఉన్నది.

పారద్రోలు క్రి. పారిపోయేటట్లుగా చేయు. రూ. పారదోలు.
పారని క్రి. పరుగెత్తని; ప్రవహించని.
పారమార్థిక వి. పరమార్థమైన శ్రేయస్సుకు సాధనమైన; యథార్థంగా కలిగిన.
పారమార్థికుడు నా. యథార్థం తెలిసినవాడు.
పారముముట్టు క్రి. చివరకు చేరు, తుదనెగ్గు, విజయం సాధించు.
పారమ్యం నా. ఉత్కృష్టత, శ్రేష్ఠత్వం.
పారలౌకికం నా. పరలోకానికి చెందినది.
పారవశ్యం నా. పరవశత్వం, మైమరపు.
పారాణి నా. నీళ్ళలో పసుపు సున్నం కలపగా ఏర్పడే ఎర్రని పదార్థం; లత్తుక మొ॥ వాటితో పాదాలకు చేసే అలంకారం.
పారాయణం నా. వేదం మొ॥ వాటిని మొదటి నుండి చివరిదాకా చదవడం; స్తోత్రాలు మొ॥ వాటిని దీక్షతో చదవడం; పారం పొందడం.
పారావతం నా. పావురం, పావురాయి.
పారావారం నా. సముద్రం.
పారాశరుడు నా. పరాశరుని కొడుకు, వ్యాసుడు.
పారించు క్రి. ప్రవహింపజేయు.
పారితోషికం నా. కానుక, ప్రతిఫలంగా ఇచ్చేది, బహుమతి; సంతోషం కోసం ఇచ్చేది.
పారిషదుడు నా. పరిషత్తులోని సభ్యుడు; రాజుకు అనుచరుడు.
పారీణుడు నా. పారము ముట్టినవాడు, పారగుడు, మిక్కిలి కుశలుడు, అరితేరినవాడు.
పారు క్రి. పరుగెత్తు, ప్రవహించు.
పారుడు నా. బ్రాహ్మణుడు.
పారువం నా. పావురం.
పారుష్యం నా. పరుష భావం, కరకుదనం; క్రూరత్వం; పరుష వాక్యం.
పార్థసారథి నా. కృష్ణుడు.
పార్థివ వి. పృథివీ సంబంధమైన.
పార్థివం నా. ఒక సంవత్సరం; గుర్రం.
పార్థివుడు నా. రాజు.
పార్థుడు నా. పాండవుడు, యుధిష్ఠిరుడు మొ॥; అర్జునుడు; రాజు.
పార్వతి నా. గౌరి; ద్రౌపది.
పార్వతీనందనుడు నా. పార్వతీదేవి కొడుకు, కుమారస్వామి; గణపతి.
పార్శ్వ వి. సమీపం.
పార్శ్వం నా. పక్కటెముకలు ఉండే భాగం; పక్క భాగం.
పాలకడలి నా. పాల సముద్రం, క్షీర సాగరం.
పాలమున్నీరు నా. – పై –
పాలవెల్లి నా. పాల సముద్రం; సముద్రం; దేవుని పీఠంపై వేలాడగట్టే ఒకరకమైన పందిరి. (వినాయక చవితికి పాలవెల్లి కట్టి పూజచేస్తారు.)
పాలసుడు నా. మూఢుడు, యుక్తాయుక్త వివేక శూన్యుడు; పాపాత్ముడు; దుర్జనుడు.
పాళి నా. వరుస; గుర్తు; హద్దు; ఒడి; అంచు; వంతెన; పరిధి. రూ. పాళి.
పాలిత వి. రక్షించబడిన; నెరవేర్చబడిన.
పాలిపోవు క్రి. రక్తహీనత వల్ల తెల్లబడు.
పాలు వి. అధీనమైన, వశమైన; అర్హమైన, తగిన; అవశ్యకమైన. నా. దాయ భాగం; భాగం,వంతు; వశం, లోకువ; ఒద్ద, సన్నిధి, సమక్షం, మ్రోల; పౌరుషం, బలం; పక్షం, ఎడ; క్షీరం; రసం.
పాలుడు నా. రక్షించేవాడు, కాచేవాడు, కావలివాడు; రాజు. బ. పాలురు.
పాలుపోవు క్రి. తోచు, మనసుకు ఆలోచన తట్టు (నాకేమి పాలుపోవడం లేదు).
పావంచ నా. మెట్టు, సోపానం.

పావక వి. పవిత్రం చేసే.
పావకం నా. నిప్పు.
పావకుడు నా. వరుణుడు; సూర్యుడు; అగ్నిహోత్రుడు; పవిత్రం చేసేవాడు.
పావన వి. పవిత్రం చేసే; పవిత్రమైన.
పావనం నా. అగ్ని; పవిత్రం చేయడం; నీళ్ళు; అవుపేడ; రుద్రాక్షం.
పావని నా. తులసి; గంగ; గోవు; భీముడు; హనుమంతుడు; పవిత్రురాలు.
పావనుడు నా. పవిత్రుడు.
పావు నా. నాల్గవ భాగం.
పాశం నా. తాడు; బంధం; సముదాయం (కేశపాశం).
పాశవిక వి. క్రూరమైన.
పాశుపత వి. పశుపతికి సంబంధించిన.
పాశ్చాత్య వి. పడమటి దిక్కుకు చెందిన.
పాషాణం నా. రాయి, శిల.
పాసిన క్రి. వదలిన, ఎడబాసిన.
పాళి నా. పాలి.
పింగళం నా. గోరోజన వర్ణం (పసుపు ఎరుపు కలిసిన రంగు); ఒక సంవత్సరం; కోతి; ముంగిస; ఒక నిధి.
పించం నా. మదం, గర్వం, శక్తి, బలం. రూ. పీచం.
పింఛం నా. నెమలి పింఛం.
పిండ వి. ఘనమైన, గట్టి అయిన.
పిండం నా. గుండ్రని వస్తువు; ముద్ద; పితృదేవతలకు నైవేద్యం పెట్టే అన్నపు ముద్ద; జలం; శరీరం.
పిండు క్రి. పాలు పితుకు; రసం, నీళ్ళు మొ। పైకి వచ్చేటట్లు నొక్కు, పిడుచు. వి. సమూహం, గుంపు.
పికం నా. కోయిల.
పిక్కటిల్లు క్రి. నిండు, పూర్ణమగు; వర్ధిల్లు, పెరుగు; అతిశయించు, విజృంభించు; వ్యాపించు; బ్రద్దలగు; చినుగు, పిగులు.
పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం నా. అల్పుణ్ణి దండించడానికి అధిక ప్రయత్నం చేయడం.
పిడుచు క్రి. పిండు.
పిత నా. తండ్రి. రూ. పితర, పితరుడు.
పితామహి నా. తండ్రి తల్లి.
పితామహుడు నా. తండ్రి తండ్రి; బ్రహ్మ.
పితృమందిరం నా. శ్మశానం.
పితృవనం నా. – పై –
పిత్రార్జితం నా. తండ్రి తాతలు సంపాదించిన ఆస్తి.
పిదప అ. తరువాత, వెనుక.
పినాకం నా. శివుని విల్లు; త్రిశూలం.
పినాకపాణి నా. పినాకం చేతిలో కలవాడు, శివుడు.
పిన్న వి. చిన్న; అల్పమైన. రూ. పిన.
పిపాస నా. దప్పిక, నీరు తాగాలనే కోరిక; కోరిక, తృష్ణ
పిపీలకం నా. చీమ. రూ. పిపీలికం.
పిపీలకమార్గం నా. స్థిమితం లేని వ్యక్తి ప్రవర్తన, లక్ష్య శుద్ధి లేని ప్రవర్తన.
పిప్పలం నా. రావి. రూ. పిప్పిలి.
పిరి నా. మెలి. రూ. పురి.
పిరిగొను క్రి. మెలిగొను, పెనగొను; అతిశయించు, దట్టమగు.
పిరుదు నా. వెనుక, వెనుక భాగం, పిఱ్ఱ, నితంబం. రూ. పిరుందు.
పిశితం నా. మాంసం.
పిష్ట వి. పొడిచేయబడిన; పిసుకబడిన.
పిష్టం నా. పొడిచేయబడిన పదార్థం, ముద్దగా అయిన పదార్థం, పిండి.
పిసాళం నా. వికాసం; కాంతి; వ్యాపనం; పరిహాసం; కపట ప్రవర్తనం.

పిసాళి వి. ప్రకాశం కల, మనోజ్ఞమైన; వ్యాపనం కల, వ్యాపించే; ఎగతాళితో కూడిన; వివేకం లేని; దొంగయెత్తు కల.

పిసాళించు క్రి. ప్రకాశించు; బయలుపడు; వ్యాపించు; కంపించు; కపటంగా ప్రవర్తించు.

పీచం నా. శక్తి, బలం; గర్వం, మదం. రూ. పించం.

పీచమడచు క్రి. చంపు; గర్వాన్ని అణచు. రూ. పీచమణచు.

పీఠం నా. ఆసనం, పీట; విభాగం (సాహిత్య పీఠం, లలితకళా పీఠం); మూల స్థానం (శక్తి పీఠం, గురు పీఠం).

పీడ నా. బాధ; కీడు; నాశం.

పీడకుడు నా. బాధించేవాడు, పీడించేవాడు.

పీడనం నా. పీడించడం, బాధించడం; గట్టిగా అదమడం, ఒత్తడం.

పీత నా. ఎండ్రి; పసుపు.

పీతాంబరుడు నా. పసుపు పచ్చని వస్త్రం ధరించినవాడు, విష్ణువు.

పీన వి. స్థూలమైన, బలిసిన; పెరిగిన; నిండైన.

పీయూషం నా. అమృతం; ఈనిన ఏడు రోజుల్లోని ఆవుపాలు. ప. సుధ.

పీలిక నా. చినిగిన బట్ట ముక్క; సన్నని పొడవైన ముక్క

పుంఖాను పుంఖాలు అ. తెరపి లేకుండా, ఒకదాని వెంట మరొకట, అసంఖ్యాకంగా. (కొందరు రచనలు పుంఖాను పుంఖాలుగా ప్రకటిస్తూ ఉంటారు.)

పుంగవుడు నా. శ్రేష్ఠుడు.

పుంజం నా. రాశి, పోగు, సమూహం.

పుంజీ నా. నాలుగు.

పుంజీభవించు క్రి. రాశిగా ఏర్పడు, పోగువడు.

పుంజుకొను క్రి. పొందు, కూడగట్టుకొను.

పుండరీకం నా. తెల్ల తామరపూవు; ఆమ్రఫలం, మామిడి; మందు; పెద్దపులి; కమండలువు; ఒక రకం బియ్యం; అగ్ని.

పుండరీకాక్షుడు నా. తెల్లతామరల వంటి కన్నులు కలవాడు, విష్ణువు.

పుండ్రం నా. నలుపు కలిసిన ఎర్ర చెరకు; నుదుటను పెట్టుకొనే బొట్టు. రూ. పుండ్రకం.

పుంభావం నా. పురుషత్వం; ప్రౌఢత్వం.

పుంభావ సరస్వతి నా. పురుషాకృతిలో ఉన్న సరస్వతి.

పుంశ్చలి నా. రంకుటాలు.

పుంశ్చలుడు నా. మిండడు.

పుంస్కోకిలం నా. మగ కోయిల, గండు కోయిల.

పుక్కిటి పురాణం నా. నిరాధారమైన కథ, అసత్య వార్త.

పుచ్చు క్రి. పంపు; వెళ్ళేటట్లు చేయు; తేయు; జరుపు; ప్రయోగించు; విడుచు; గ్రహించు.

పుచ్ఛం నా. తోక, వెనుక పక్క

పుటంవేయు క్రి. లోహాలను శుద్ధిచేయడానికీ ఔషధాల తయారీలోను మూలపదార్థాలను నిప్పులో పెట్టి కాల్చడం, మేలైన రూపం వచ్చేలా నిప్పులో కాల్చడం. రూ. పుటంపెట్టు

పుట్టం నా. వస్త్రం, బట్ట.

పుట్టపుట్టువు నా. పుట్టలో పుట్టినవాడు, వాల్మీకి. రూ. పుట్టబుట్టువు.

పుట్టి నా. బుట్ట; నదిని దాటడానికి ఉపయోగించే ఒక రకమైన దోనె.

పుట్టి మునగడం క్రి. ప్రమాదంలో పడడం, ప్రాణం మీదికి రావడం.

పుట్టుగట్టు నా. ఉదయ పర్వతం.

పుట్టువు నా. జన్మ.

పుడమి నా. భూమి, అవని. (ప్ర.) పృథివి.

పుణ్యం నా. శుభం, మంచిపని. (వి.) పున్నెం.

పుణ్యపురుషుడు నా. ఉత్తముడైన వ్యక్తి.
పుత్తడి నా. బంగారం.
పుత్తెంచు క్రి. పంపు, పంపించు.
పునః అ. తిరిగి, మరల, మళ్ళీ
పునరుక్తం నా. (పునః+ఉక్తం) మళ్ళీ చెప్పడం. రూ. పునరుక్తి.
పునరుద్ధరణ నా. తిరిగి ఉద్ధరించడం; తిరిగి నిలబెట్టడం.
పునర్వికసనం నా. (పునః+వికసనం) పునరుజ్జీవనం; తిరిగి వికాసం చెందడం.
పునర్వివాహం నా. మళ్ళీ పెళ్లి చేసికోడం.
పునశ్చరణం నా. (పునః+చరణం) మళ్ళీ మళ్ళీ పఠించడం.
పునస్సంధానం నా. (పునః+సంధానం) మళ్ళీ కూర్చడం.
పునీత వి. పవిత్రమైన.
పున్నమ నా. శుక్ల పక్షంలోని చివరి రోజు, పౌర్ణమి. రూ. పున్నమి. (ప్ర.) పూర్ణిమ.
పున్నాగం నా. తెల్ల ఏనుగు; తెల్ల కలువ; సురపొన్న.
పున్నెం నా. సుకృతం, మంచిపని. (ప్ర.) పుణ్యం.
పుయిలోడు క్రి. వెనుదీయు, జంకు; భయపడు.
పురంజనుడు నా. క్షేత్రజ్ఞుడు, జీవుడు.
పురందర నా. గంగ.
పురందరుడు నా. ఇంద్రుడు; శివుడు; విష్ణువు; అగ్ని.
పురంధ్రి నా. స్త్రీ.
పురడించు క్రి. వర్థిల్లు, పెంపొందు; చెలరేగు; మార్కొను; పోలు; తలపించు; తిరస్కరించు. రూ. పురుడించు.
పురస్కరించు క్రి. పూజించు; ముందిడుకొను; సందర్భాన్ని కల్పించుకొను, ఆధారం చేసికొను.
పురస్కారం నా. పూజనం; సత్కారం; ముందు పెట్టుకోడం.
పురస్కృత వి. ముందు పెట్టకోబడిన; పూజింపబడిన; సత్కరింపబడిన.
పురహరుడు నా. శివుడు.
పురా వి. తొల్లిటి, పూర్వ కాలానికి చెందిన.
పురాకృత వి. పూర్వం చేసిన, పూర్వజన్మలో పొందిన.
పురాణ వి. పురాతనమైన, పూర్వ కాలపు.
పురాణం నా. సర్గం, ప్రతిసర్గం, వంశం, మన్వంతరం, వంశానుచరితం అనే ఐదు లక్షణాలతో కూడిన గ్రంథం. (బ్రహ్మాండాది అష్టాదశ పురాణాలు)
పురాణ దంపతులు నా. ఆది దంపతులు, పార్వతీ పరమేశ్వరులు.
పురాణ పురుషుడు నా. విష్ణువు; వృద్ధుడు.
పురాణించు క్రి. పురాణం చెప్పు/రచించు; అతిశయించు, వర్థిల్లు; చెలరేగు, విజృంభించు. రూ. పురణించు.
పురాతన వి. ప్రాచీనమైన, పాతదైన.
పురారాతి నా. శివుడు.
పురారి నా. - పై -
పురి ఎక్కించు క్రి. పురికొల్పు; పేని గట్టిగా పెనగొనజేయు; కొండేలు చెప్పు, కోపం పెరిగేటట్లు చేయు.
పురికొల్పు క్రి. ప్రేరేచు, ప్రోత్సాహపరుచు.
పురుడించు క్రి. పురడించు.
పురుషకారం నా. పురుష ప్రయత్నం, మానవ యత్నం.
పురుషార్థం నా. పురుష ప్రయోజనం (ఇవి ధర్మం అర్థం కామం మోక్షం అని నాలుగు); పురుష ప్రయత్నం.
పురుషుడు నా. మనుష్యుడు; మగవాడు; చతుర్ముఖ బ్రహ్మ; పరమాత్మ, విష్ణువు.

పురోగతి నా. ముందుకు నడవడం; అభివృద్ధి. రూ. పురోగమనం.
పురోగామి నా. ముందు నడిచేవాడు, అగ్రగామి.
పురోడాశం నా. హవిస్సు, యజ్ఞంలో హోమం చేస్తూ దేవతలను ఉద్దేశించి అగ్నిలో వేసే ద్రవ్యం.
పులకండం నా. పటిక బెల్లం.
పులకరించు క్రి. గగుర్పొడుచు, పులకితమగు.
పులకలు నా. రోమాంచం, గగుర్పాటు, రోమహర్షణం.
పులకాంకురం నా. - పై -
పులకించు క్రి. రోమాంచితమవు, గగుర్పాటు కలుగు.
పులకింత నా. పులకాంకురం.
పులకితుడు నా. పులకించినవాడు, హర్షించినవాడు.
పులినం నా. ఇసుక, ఇసుక దిబ్బ. ప. సైకతం.
పులినవతి నా. నది, ఏరు.
పులు నా. లోహం రత్నం మొ॥ వాటి మాలిన్యం (పులు కడిగిన ముత్యం); గడ్డి, కసవు.
పులుగు నా. పక్షి. ప. విహంగం, ఖగం, పిట్ట.
పులుము క్రి. అలుకు; రుద్దు; పూయు; నలుపు.
పుల్లరి నా. పశువులను మేపుకోడం కోసం కట్టే పన్ను.
పుల్లవిరుగు క్రి. నిస్సారమగు, వికటించు.
పుల్లవిరుపు మాటలు నా. ఎత్తిపొడుపు మాటలు, వెటకారపు మాటలు.
పువ్విలుకాడు నా. మన్మథుడు. ప. పువ్విలుతుడు.
పుష్కరం నా. తామరపూవు, పద్మం; తొండం చివర; ఆకాశం; పంజరం; యుద్ధం; కలయిక; భాగం, అంశం; స్వర్గం; సరస్సు; నదులకు పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఉత్సవ విశేషం. (ఇది పన్నెండు రోజుల పాటు జరుగుతుంది. గురువు సింహరాశిలో ప్రవేశించి నప్పుడు గోదావరినదికి పుష్కర పుణ్యదినాలు ప్రారంభమవుతాయి).
పుష్కరిణి నా. కోనేరు; తామర కొలను; తామరతీగ.
పుష్కలంగా క్రి.వి. సమృద్ధంగా; శ్రేష్ఠంగా.
పుష్టి నా. పోషణం; వృద్ధి; బలుపు, బలం.
పుష్పంధయం నా. తుమ్మెద, భ్రమరం.
పుష్పకం నా. పుష్పం; కుబేరుని విమానం.
పుష్ప కేతనుడు నా. మన్మథుడు. రూ. పుష్ప కేతువు.
పుష్పచయం నా. పువ్వులు కోయడం. రూ. పుష్పాపచయం.
పుష్పచాపుడు నా. మన్మథుడు, పువ్విలుకాడు. ప. పుష్పధన్వుడు, పుష్పబాణుడు.
పుష్పధ్వజుడు నా. - పై -
పుష్పమంజరి నా. పూగుత్తి.
పుష్పలావి నా. మాలాకారుడు, పూదండలు గుచ్చి అమ్మే స్త్రీ. రూ. పుష్పలావుడు.
పుష్పలావిక నా. పూదండలు గుచ్చి అమ్మే స్త్రీ.
పుష్ప శరాసనుడు నా. మన్మథుడు, పూవిలుతుడు
పుష్పాపచయం నా. పూలు కోయడం.
పుష్పాయుధుడు నా. మన్మథుడు.
పుష్పాస్త్రుడు నా. - పై -
పుస్తకం నా. గ్రంథం. (వి.) పొత్తం.
పుస్తకాల పురుగు నా. ఎప్పుడూ చదువుతు ఉండేవాడు.
పూగ నా. పోక, క్రముకం; గంగరావి; పోగు, సమూహం. రూ. పూగం.

పూజకుడు నా. పూజించేవాడు, అర్చకుడు; గౌరవించేవాడు, సమ్మానించేవాడు.
పూజనీయుడు నా. పూజ్యుడు, గౌరవించ దగినవాడు, కొలవదగినవాడు.
పూజితుడు నా. - పై -
పూజ్య వి. గౌరవించదగిన, కొలువదగిన; ఉత్తదైన, సున్నా అయిన.
పూజ్యం నా. శూన్యం, సున్న.
పూజ్యపాదుడు నా. పూజనీయుడు.
పూజ్యుడు నా. పూజింపదగినవాడు.
పూనిక నా. ప్రయత్నం; పట్టుదల, ప్రతిజ్ఞ. రూ. పూనికి, పూన్కి
పూను క్రి. ఉద్యమించు, ప్రయత్నించు; మొదలుపెట్టు; తలచు; వహించు.
పూనుకొను క్రి. పొందు; పట్టుకొను; మొదలు పెట్టు; నడుంకట్టు, సిద్ధపడు; పక్షం వహించు.
పూన్చు క్రి. గ్రహించు, పట్టుకొను; (రథానికి గుర్రాలను) కట్టు; ధరింపజేయు, మోసేటట్లుజేయు, వహింపజేయు, పూనజేయు. రూ. పూంచు.
పూప నా. పిందె, లేత పిందె; చంటి పిల్ల.
పూబోడి నా. స్త్రీ, పూవువలె మనోహర ఐన స్త్రీ. రూ. పూబోణి.
పూరం నా. ప్రవాహం; నింపడం; మాదీఫలం.
పూరక వి. నించే, నిండించే.
పూరణ వి. పూరించే, నెరవేర్చే
పూరణం నా. సేతువు; సముద్రం.
పూరించు క్రి. పూర్తి చేయు; నిండించు.
పూరిత వి. నించిన; పూర్తి ఐన.
పూరుషాళి నా. (పూరుష+ఆళి) మానవ సమూహం.
పూరుషుడు నా. మానవుడు, మగవాడు, పరమాత్మ.
పూర్ణ వి. నిండైన, సమగ్రమైన; నెరవేర్పబడిన; ముగిసిన; జరిగిన.
పూర్వ వి. జరిగిపోయిన; మొదటి; ముందరి; తూర్పునకు చెందిన; పురాతమైన.
పూర్వపక్షం నా. శుక్లపక్షం, నెలలో మొదటి పదిహేను రోజులు; ముందు భాగం; అధికరణంలోని మూడో అవయవం (విషయి, విషయం, పూర్వపక్షం, సిద్ధాంతం అనేవి నాలుగు అవయవాలు).
పూర్వపక్షం చేయు క్రి. అభిప్రాయాన్ని కొట్టిపారవేయు.
పూర్వపర్వతం నా. తూర్పుకొండ.
పూర్వభాగం నా. ముందరి భాగం.
పూర్వరంగం నా. నాటక ప్రారంభానికి ముందు చేసే నాందీ ప్రస్తావనలు; ఒక పని జరగడానికి ముందు చేసేపని.
పూర్వాద్రి నా. (పూర్వ+అద్రి) తూర్పుకొండ.
పూలరంగడు నా. విలాసపురుషుడు, శృంగార పురుషుడు.
పూవుబోడి నా. స్త్రీ, పూబోడి.
పూవులమ్మినచోటే కట్టెలమ్ము క్రి. బాగా బతికిన చోటే కష్టాలు అనుభవించు.
పూవులలోపెట్టి ఇచ్చు క్రి. ఇచ్చినదానిని ఇచ్చినట్లుగానే తిరిగి ఇచ్చు (ఇతరుల వస్తువులను పూవుల్లో పెట్టినట్లుగా తిరిగి ఇవ్వాలి).
పూషుడు నా. సూర్యుడు.
పూసగుచ్చినట్లు క్రి.వి. ఉన్నది ఉన్నట్లుగా; వరుసగా; సవివరంగా. (కొందరు సంఘటనలను పూసగుచ్చినట్లు చెపుతారు.)
పూసల్లో దారంలా క్రి.వి. తన ఉనికి తెలియకుండా అందరితోను కలసిమెలసి.

పృచ్ఛ నా. ప్రశ్న, అడగడం.
పృచ్ఛకుడు నా. అడిగేవాడు, ప్రశ్నించేవాడు.
పృథ నా. కుంతి, పాండురాజు భార్య.
పృథక్ అ. వేరయిన, భిన్నమైన, విడిగా, వేరుగా.
పృథక్కరణం నా. వేరుచేయడం, విభజించడం.
పృథివి నా. భూమి. రూ. పృథ్వి (వి.) పుడమి.
పృథివీపతి నా. రాజు; యముడు.
పృథివీరుహం నా. చెట్టు.
పృథు వి. పెద్దదైన, విరివి అయిన.
పృథ్వి నా. భూమి; ఒక పద్యం.
పృష్ఠం నా. వీపు; వెనుక పక్క
పెంజీకటి నా. కారుచీకటి, గాఢాంధకారం.
పెండ్లినడక నా. నెమ్మదిగా నడవడం, పెళ్లిలో ఊరేగేటప్పుడు నడిచే నడకలా నెమ్మదిగా రీవిగా నడవడం, మందకొడిగా నడవడం. రూ. పెళ్ళినడక.
పెందోవ నా. రాజమార్గం, పెద్దవీథి; మోక్ష మార్గం. రూ. పెంద్రోవ.
పెంపగు క్రి. వర్ధిల్లు, అభివృద్ధినొందు; అతిశయించు.
పెంపరి నా. అధికుడు, గొప్పవాడు. రూ. పెనుపరి.
పెంపరు క్రి. పెంపుచెడు, తక్కువపడు.
పెంపారు క్రి. అభివృద్ధినొందు, అతిశయించు. రూ. పెనుపారు.
పెంపారుచు క్రి. వర్ధిల్లజేయు, అతిశయింపజేయు.
పెంపుమీరు క్రి. అతిశయించు, ఘనత కెక్కు. రూ. పెంపెక్కు, పెంపెసగు, పెంపెసలారు
పెంపెసలార్చు క్రి. అతిశయింపజేయు, అభివృద్ధి నొందించు.
పెంపేదు క్రి. (పెంపు+ఏదు) గొప్పతనం నశించు.
పెకలించు క్రి. పెల్లగించు, ఊడబెరుకు. రూ. పెకల్చు.
పెకలు క్రి. పెల్లగిల్లు; పగులు. రూ. పెగలు.
పెక్కు వి. అనేకమైన.
పెక్కురు వి. అనేకులైన. రూ. పెక్కండ్రు.
పెడచెవిబెట్టు క్రి. శ్రద్ధతో వినకపోవు, చెప్పిన మాటను నిర్లక్ష్యం చేయు (పెద్దల మాటలను ఎప్పుడూ పెడచెవిని పెట్టకూడదు). రూ. పెడచెవినిబెట్టు.
పెడతల నా. తల వెనుక భాగం.
పెడదారి నా. తప్పు దారి.
పెడబాయు క్రి. ఎడబాయు.
పెత్తందారు నా. పెత్తనం కలవాడు, అధికారం చెలాయించేవాడు; పెద్ద భూస్వామి.
పెద్దచేయు క్రి. గొప్పచేయు, గౌరవించు.
పెద్దనిద్దుర నా. దీర్ఘనిద్ర, చావు.
పెద్దన్న నా. జ్యేష్ఠుడయిన అన్న, సోదరు లందరిలో పెద్దవాడు; అసమర్థుడు, సోమరి.
పెద్దపీట వేయు క్రి. ఎక్కువగా గౌరవించు.
పెద్దమ్మ నా. పెదతల్లి, తల్లి అక్క, పెదతండ్రి భార్య; జ్యేష్ఠాదేవి, అభాగ్యదేవత.
పెద్దరికం నా. పెద్దవానితనం; గొప్పతనం; గౌరవం; వివేకం.
పెద్దవీథి నా. రాచబాట, రాజమార్గం.
పెనకువ నా. పెనగులాట; కలహం, యుద్ధం; మెలిక, తగవు; అసక్తి.
పెనగు క్రి. కూడు, కలియు; పెనగొను, మెలిగొను; పోరు, యుద్ధం చేయు; తగవులాడు; గుంజు, లాగు; అతిశయించు; వ్యాపించు; చుట్టుకొను; తలపడు. నా. పెనగులాట.
పెనగొను క్రి. మెలిగొను, అల్లుకొను; కలియు, కూడు; అతిశయించు; ఒక దానితో మరొకటి కలియు; చుట్టుకొను, ఆవరించు.

పెనచు క్రి. పెనవేయు, మెలివేయు; కలుపు; నిర్మించు, బంధించు.
పెనవేసుకొను క్రి. అల్లుకొను.
పెనుచిచ్చు నా. పెద్ద అగ్ని.
పెనుపారు క్రి. అతిశయించు, అధికమగు. రూ. పెంపారు.
పెనుపు నా. వృద్ధి, అతిశయించడం; పెంచడం, వృద్ధినొందించడం; గొప్పతనం; ఉన్నతి; అందం, ఒప్పిదం; వైభవం. రూ. పెంపు.
పెనుపొందు క్రి. బాగా పెరుగు, బలపడు.
పెన్నిధానం నా. గొప్పనిధి, పెద్దనిక్షేపం. రూ. పెన్నిధి.
పెర వి. ఇతరమైన, అన్యమైన. నా. పగవాడు.
పెరడు నా. దొడ్డి, ఇంటి చుట్టూ మొక్కలు పెంచుకొనే స్థలం.
పెలుచన క్రి.వి. గట్టిగా, దృఢంగా; వెంటనే, శీఘ్రంగా; బిగ్గరగా. వి. పెద్దదైన, గట్టిదైన, క్రూరమైన. నా. అతిశయం, ఆధిక్యం; ఆగ్రహం, కినుక; ఆటోపం, ఉద్ధతి. రూ. పెల్చన.
పెల్ల నా. మట్టిగడ్డ. రూ. పెళ్ల.
పెల్లగించు క్రి. పెకలించు, ఊడదీయు; కదల్చు; కలత నొందించు.
పెల్లగిల్లు క్రి. పెకలు, ఊచు, ఊడిపోవు; చలించు, క్షోభించు; కదలు.
పెల్లు నా. అధికం; అతిశయం; పెంపు; ఉద్రేకం; సమూహం; నెలవు; రీతి, విధం.
పేట నా. దండ, హారంలోని వరుసలలో ఒకటి; పట్టణంలోని ఒక ప్రాంతం; గ్రామం.
పేట నా. దండ, హారంలోని వరుసలలో ఒకటి; పట్టణంలోని ఒక ప్రాంతం; గ్రామం.
పేటిక నా. పెట్టె; గుంపు.
పేరాస నా. అత్యాశ, ఎక్కువ ఆశ.
పేరిమి వి. ఇంపైన, హితమైన. నా. పెంపు, అభివృద్ధి; కూరిమి; గౌరవం; వలపు; ఆసక్తి. రూ. పేర్మి.
పేర్చు క్రి. చెలరేగు, విజృంభించు; అతిశయించు, వర్ధిల్లు; సంతోషించు; ఒక వరసలో పెట్టు, ఒక పద్ధతిలో కూర్చు, అమర్చు; కూడబెట్టు; అధికంగా చేయు. నా. పెంపు, అతిశయం.
పేలవం వి. కోమలమైన, మెత్తని; చిక్కిన; పలుచని; బలహీనమైన.
పేశల వి. కోమలమైన; అలంకృతమైన, చక్కని.
పైకం నా. రెండు కాసుల నాణెం; రొక్కం, డబ్బు; సమూహం.
పైకొను క్రి. అతిశయించు, మీరు; విజృంభించు, చెలరేగు; ఎదుర్కొను, పయిబడు; ప్రయత్నించు; కలుగు, సంభవించు; ఆలింగనం చేయు, కౌగలించు; ఆక్రమించు, ఆవరించు; పొందు, కూడు; అతిక్రమించు.
పైచిలుకు అ. అధికంగా, ఎక్కువగా.
పైడి నా. బంగారం; ధనం. రూ. పయిడి, పసిడి.
పైదలి నా. స్త్రీ, మహిళ. రూ. పయిదలి.
పైపెచ్చు అ. పైగా, అదనంగా.
పైలాపచ్చీసు నా. నిండు యవ్వనంలో ఉండే ఆనందమయ జీవితం, వదుచుతనపు ఆడంబర జీవనం.
పైశాచిక వి. అతిక్రూరమైన, అమానుషమైన.
పొంకం నా. అతిశయం, గర్వం; పొందిక, సౌష్ఠవం, సౌందర్యం; కాంతి, నిగారింపు; విధం, రీతి.

పొంగారు క్రి. అతిశయించు, నిండుగా ఉండు; ఉబ్బు; నిక్కు పైకి పొడుచుకొని వచ్చు; విజృంభించు, వ్యాపించు; సంతోషించు.
పొంత నా. సమీపం; తీరం, ఒడ్డు; చోటు, ప్రదేశం.
పొంపిరివోవు క్రి. అతిశయించు, అధికమగు; వెల్లివిరియు; వర్ధిల్లు, పెరుగు; వ్యాపించు; విజృంభించు; సంతోషించు, ఉప్పొంగు; శోభిల్లు, ఒప్పారు; ప్రసిద్ధికెక్కు
పొక్కిలి నా. బొడ్డు, నాభి; గుంట.
పొక్కు క్రి. కుములు, పొగులు; పరితపించు; ప్రకటితమవు; బెదురు; పుండవు.
పొగచూరు క్రి. పొగబారు, పొగవాసన వేయు.
పొగరు నా. గర్వం, మదం; పొంగు, ఉబ్బు; తళుకు, కాంతి; అతిశయం.
పొగులు క్రి. కుములు, బాధపడు.
పొచ్చెం నా. మోసం, కపటం; కొరత, తక్కువ; అవమానం; తప్పు. రూ. ఒచ్చెం.
పొటకరించు క్రి. ఉద్గతమగు, పైకివచ్చు; వర్ధిల్లు, పెరుగు; అంకురించు, పుట్టు.
పొటమరించు క్రి. – పై –
పొట్టపోసికొను క్రి. చాలీచాలని ఆదాయంతో బతుకు; తన మానాన తాను బతుకు.
పొడ నా. రూపు, ఆకారం, మూర్తి.
పొడగట్టు క్రి. గోచరించు, కనబడు.
పొడగాంచు క్రి. చూచు.
పొడచూచు క్రి. – పై –
పొడచూపు క్రి. కనబడు, తోచు.
పొడతెంచు క్రి. పుట్టు, కలుగు. రూ. పొడముతెంచు
పొడము క్రి. ఉదయించు, పొడుచు (పొద్దుపొడవడం); పుట్టు; తోచు, కనబడు; బయలుపడు.
పొడుచు క్రి. యుద్ధం చేయు, పోట్లాడు; ఉదయించు, కుమ్ము, గుచ్చు, వేయు, ప్రశ్నించు, కుట్టు, పెట్టు.
పొత్తం నా. (ప్ర.) పుస్తకం.
పొత్తి నా. మెత్తని బట్ట. (పొత్తిళ్ళలో బిడ్డ)
పొత్తిక నా. బొమ్మలకు కట్టే చిన్న వస్త్రం; కూడిక, కలయిక.
పొత్తు నా. స్నేహం, చెలిమి; కలయిక, కూడిక; సంబంధం.
పొదలాడు క్రి. అతిశయించు; సంచరించు, తిరుగు.
పొదలు క్రి. పొంగు; పెరుగు, వర్ధిల్లు; కలుగు, పుట్టు; ఉండు; అతిశయించు; ఒప్పు, ప్రకాశించు; విజృంభించు.
పొదవు క్రి. కలుగు, సంభవించు; ఒప్పు. రూ. ఒదవు.
పొదువు క్రి. కప్పు, ఆచ్ఛాదించు; ఆవరించు; చుట్టుకొను; ఆక్రమించు; చెక్కు; ఉంచు; కలియు; కలుగు, పుట్టు; వ్యాపించు.
పొద్దు నా. సూర్యుడు; దినం.
పొద్దుపొడుచు క్రి. సూర్యుడు ఉదయించు, సూర్యోదయమగు.
పొరలాడు క్రి. దొర్లు, అటు ఇటు దొర్లు; పరితపించు.
పొరలు క్రి. ప్రవర్తిల్లు; దొర్లు; నీరు ఎక్కువై దిగువకు జారు. రూ. పొర్లు.
పొరిపొరి అ. మళ్ళీ మళ్ళీ, తిరిగి తిరిగి.
పొలతి నా. స్త్రీ. ప. ఇంతి, పడతి.
పొలయలుక నా. ప్రణయ కోపం, నాయికా నాయకులకు ఒకరిపై మరొకరికి కలిగే కోపం.
పొలయు క్రి. ప్రసరించు; వీచు; తిరుగు; ప్రవేశించు; ప్రకాశించు; పొసగు; ఒప్పు.
పొలికలను నా. యుద్ధభూమి.

పొలిమేర నా. హద్దు, సీమ, గ్రామం సరిహద్దు.
పొలియు క్రి. చచ్చు, నశించు.
పొలుచు క్రి. ప్రకాశించు; పుట్టు, ఉదయించు; కనబడు, సాక్షాత్కరించు; ప్రసరించు, వీచు.
పొలుపారు క్రి. ఒప్పు, శోభిల్లు. రూ. పొల్పారు.
పొలుపు వి. కమ్మని, ఎక్కువైన. నా. అందం; కాంతి; ఆహ్లాదం, పెంపు; జాడ; రూపు; రీతి; సువాసన; విలాసం.
పొల్పగు క్రి. ప్రకాశించు, ఒప్పు. రూ. పొలుపగు.
పొసగు క్రి. కుదురు, సిద్ధించు; సరిపడు; తగు, యుక్తమగు; సార్థకమగు, సఫలమగు; శోభించు, ప్రకాశించు, ఒప్పు.
పోకడ నా. నడక, గమనం; చేష్ట, నడత, ప్రవర్తన; మరణం, చావు.
పోకార్చు క్రి. చంపు, చంపుకొను; పోగొట్టు, పోగొట్టుకొను.
పోకాలు క్రి. వెళ్ళిపోవు; నాశనమవు; మరణించు.
పోకు నా. గడ్డి; ప్రవర్తన; చరిత్ర; దొంగతనం.
పోగవు క్రి. గుమిగూడు.
పోగు నా. రాశి, కుప్ప.
పోటరి నా. శూరుడు. ప. పోటరికాడు.
పోటు నా. యుద్ధం, సంగరం; సలుపు, బాధ; పొంగు. (సముద్రం పోటులో ఉంది); పొడువు, కుమ్ము.
పోడిమి నా. సౌఖ్యం; ఆదరం, గౌరవం; చక్కన, అందం, ఒప్పు; లక్షణం, చిహ్నం; సంపద. రూ. పోణిమి. బ. పోడుములు.
పోరాటం నా. యుద్ధం, సమరం; కలహం, జగడం.
పోరు క్రి. యుద్ధం చేయు; విసుగు కలిగేటట్లు ఏడ్చు లేదా మాట్లాడు. నా. యుద్ధం; పిల్లలుచేసే అల్లరి; అదే పనిగా విసుగు కలిగేటట్లు మాట్లాడడం.
పోలుచు క్రి. సాటిగా దెచ్చు, ఉపమించు. రూ. పోల్చు.
పోల్చుకోలేకపోవు క్రి. గుర్తుపట్టలేకపోవు.
పోషించు క్రి. పోషణ భారం వహించు, పెంచు; రంగస్థలంపై పాత్రను ధరించు.
పోహణించు క్రి. కూర్చు; పొగడు, స్తుతించు. రూ. పోహళించు.
పౌనఃపున్యం నా. మళ్ళీమళ్ళీ చెప్పడం, మళ్ళీ మళ్ళీ కలగడం; తిరిగిరావడం, ఆవృత్తి.
పౌరుడు నా. పురవాసి, దేశవాసి. బ. పౌరులు.
పౌరుషం నా. మగతనం; పురుష ప్రయత్నం.
పౌర్ణమి నా. పున్నమి; నిండు వెన్నెల రోజు, శుక్లపక్షం పదిహేనవ రోజు.
పౌర్వాపర్యం నా. పూర్వాపరత్వం; అనుక్రమం; ముందరిది తరవాతది అనే వరుస.
పౌలస్త్యుడు నా. పులస్త్యుని సంతానం; రావణుడు, కుంభకర్ణుడు, విభీషణుడు, కుబేరుడు, చంద్రుడు.
పౌలోమి నా. పులోముని కూతురు, శచీదేవి.
ప్రకంపనం నా. వణకడం, కదలడం.
ప్రకటనం నా. వెల్లడి చేయడం, ప్రకాశపరచడం
ప్రకరం నా. సమూహం.
ప్రకరణం నా. గ్రంథభాగం, అధ్యాయం.
ప్రకాండం నా. ప్రశస్తం; చెట్టు బోదె.
ప్రకాశం నా. కాంతి, వెలుతురు; వికాసం.
ప్రకాశకుడు నా. వెల్లడించేవాడు, ప్రకటించేవాడు.
ప్రకాశమాన వి. ప్రకాశిస్తున్న.
ప్రకృతం నా. ఇప్పటిది, ప్రస్తుత విషయం.
ప్రకృతి నా. సహజస్థితి; సహజ స్వభావం; సహజ స్వరూపం; చెట్లు కొండలు నదులు మొ। వాటితో కనిపించే సహజ ప్రపంచం; మాయ.
ప్రకృతి వనరు నా. సహజ సంపద.

ప్రకృతి వైపరీత్యం నా. ఉపద్రవం, తుపాను, భూకంపం మొ॥.
ప్రకృష్ట వి. శ్రేష్ఠమైన.
ప్రకోపం నా. తీవ్రమైన కోపం, ఉద్రేకం.
ప్రకోపించు క్రి. ఉద్రేకించు, ఎక్కువకోపం వహించు.
ప్రకోష్ఠం నా. ముంజేయి; ముంగిలి.
ప్రక్రియ నా. పద్ధతి; అధికారం; ప్రకరణం; చక్కని పని.
ప్రక్షాళనం నా. శుద్ధిచేయడం; చక్కగా కడగడం; పూర్తిగా లోపాలను సరిదిద్దడం.
ప్రక్షిప్త వి. విసరివేయబడిన; అక్రమంగా దూర్చిన.
ప్రక్షిప్తం నా. మధ్యలో ఉంచినది.
ప్రక్షీణ వి. మిక్కిలి క్షీణించిన, బాగా తగ్గిపోయిన.
ప్రఖ్యాత వి. మిక్కిలి ప్రసిద్ధికెక్కిన.
ప్రఖ్యాతి నా. ప్రసిద్ధి, కీర్తి.
ప్రగతి నా. పురోభివృద్ధి; అభ్యుదయం.
ప్రగల్భత నా. దిట్టతనం, దృఢత్వం; గర్వం; ప్రవీణత, ప్రావీణ్యం; మాటకారితనం.
ప్రగల్భుడు నా. ప్రతిభ గలవాడు; ప్రౌఢుడు; డంభాలు పలికేవాడు.
ప్రగాఢ వి. అధికమైన; దృఢమైన; తీవ్రమైన.
ప్రచండ వి. తీవ్రమైన; అధికమైన; దృఢమైన; మిక్కిలి వేడిగల; భీషణమైన; దుస్సహమైన; వాడియైన.
ప్రచలిత వి. చలించుచున్న, కదలుచున్న.
ప్రచుర వి. బహుళమైన; విపులమైన; అధికమైన.
ప్రచేతసుడు నా. వాల్మీకి; మనువు; దక్షుడు; వరుణుడు, దృఢ చిత్తం కలవాడు. రూ. ప్రచేతుడు, ప్రాచేతసుడు.
ప్రచోదనం నా. చోదనం చేయడం, ప్రేరేచడం.
ప్రచ్ఛన్న వి. కప్పబడిన; రహస్యమైన; దాచిపెట్టిన
ప్రజానీకం నా. ప్రజలు, జన సముదాయం.
ప్రజానురంజకంగా క్రి.వి. ప్రజలను ఆనందింప చేసేటట్లుగా.
ప్రజాపతి నా. బ్రహ్మ; దక్షుడు మొ॥వారు; రాజు; సూర్యుడు; అగ్ని; విశ్వకర్మ; తండ్రి, జనకుడు; యజ్ఞం; ఒక సంవత్సరం.
ప్రజాస్వామ్యం నా. ప్రజా ప్రభుత్వం, ప్రజల అభిమతం మేరకు ప్రజా ప్రతినిధులు పాలించే విధానం.
ప్రజాహితం నా. ప్రజలకు హితమైనది, నీరు మొ॥ .
ప్రజ్ఞ నా. తెలివి, బుద్ధి.
ప్రజ్ఞానం నా. జ్ఞానం, తెలివి, బుద్ధి; గుర్తు.
ప్రజ్వరిల్లు క్రి. మండు; ప్రకాశించు.
ప్రజ్వలనం నా. మండడం; ప్రకాశించడం.
ప్రణతి నా. నమస్కారం.
ప్రణమిల్లు క్రి. నమ్రుడగు; నమస్కరించు.
ప్రణయం నా. వలపు, ప్రేమ.
ప్రణయ కలహం నా. నాయికా నాయకుల మధ్య జగడం. ప. వలపు కయ్యం, వలపు టలుక, పొల యలుక, నెయ్యపు కినుక.
ప్రణయ కోపం నా. - పై -
ప్రణవం నా. ఓంకారం; విష్ణువు, పరమాత్మ.
ప్రణామం నా. వంగడం; నమస్కారం.
ప్రణాళిక నా. ఏర్పరచుకొన్న కార్యాచరణ పథకం.
ప్రణీత వి. చేయబడిన, రచించబడిన; విహితమైన, విధింపబడిన.
ప్రణుతి నా. మిక్కిలి పొగడిక, పొగడ్త.
ప్రణుతించు క్రి. పొగడు.

ప్రణేత నా. చేసేవాడు, రచించేవాడు; (ఒక దర్శనానికి గాని, సిద్ధాంతానికి గాని) స్థాపకుడు, బోధకుడు.

ప్రతతి నా. విరివి, విస్తారం; గుంపు.

ప్రతాపం నా. వేడిమి, తాపం; ప్రభ, కాంతి; తేజస్సు; శౌర్యం, పరాక్రమం.

ప్రతికూల వి. అనుకూలం కాని; వ్యతిరేకమైన.

ప్రతిక్రియ నా. మారుచేత, చేసినదానికి బదులు చేయడం; పగ తీర్చుకోడం.

ప్రతిగ్రహం నా. స్వీకారం, పుచ్చుకోడం.

ప్రతిగ్రహీత నా. పుచ్చుకొనేవాడు.

ప్రతిఘటన నా. మారొడ్డడం, ఎదుర్కొనడం; తిరుగుబాటు.

ప్రతిజ్ఞ నా. ఒట్టు; శపథం; ఏదైనా ఒక పనిని తప్పక చేస్తానని దృఢంగా చెప్పడం; ఒప్పుకోడం, అంగీకారం. (వి.) ప్రతిన.

ప్రతిద్వంద్వి నా. పగవాడు, శత్రువు; ప్రతి కూలుడు, ఒవ్వనివాడు; తుల్యరూపుడు, సమానుడు.

ప్రతిధ్వని నా. ఒక ధ్వని వల్ల పుట్టే సమాంతర ధ్వని, ప్రతి శబ్దం.

ప్రతిన నా. శపథం; నియమం, నిష్ఠ, పట్టుదల. (ప్ర.) ప్రతిజ్ఞ.

ప్రతినిధి నా. ప్రతిమ; మారు, ఒకరి పక్షాన వ్యవహరించేవాడు.

ప్రతిపక్ష వి. సదృశమైన, సమానమైన; ఎదిరి పక్షానికి చెందిన.

ప్రతిపక్షం నా. ఎదిరి పక్షం; విరుద్ధ పక్షం.

ప్రతిపత్తి నా. ప్రాప్తి, పొందడం; ఎరుక, తెలివి, జ్ఞానం; ప్రవృత్తి, పూనిక; ప్రాగల్భ్యం, నేర్పు; గౌరవం, హోదా.

ప్రతిపాదక వి. ఇచ్చే; నిరూపించే; స్థాపించే, బోధకమైన, తెలిపే.

ప్రతిపాదన నా. దానం ఇవ్వడం; నిరూపణం; బోధనం, తెలపడం; చర్చను ప్రారంభించడానికి ఏదైన అంశాన్ని సూచించడం; సభవారి ముందు ఒక అంశాన్ని ఉంచడం.

ప్రతిపాదించు క్రి. ఇచ్చు, దానం చేయు, సూచించు.

ప్రతిఫలం నా. ప్రతిబింబం; చేసిన పనికి తగిన ఫలం.

ప్రతిఫలనం నా. ప్రతిబింబించడం, సాదృశ్యం.

ప్రతిఫలించు క్రి. ప్రతిబింబించు.

ప్రతిబంధం నా. బంధించడం, కట్టడం; అడ్డగింత; ఎదిరించడం.

ప్రతిబంధక వి. బంధించే, కట్టే; అడ్డగించే; ఎదిరించే, విరోధించే.

ప్రతిబంధకం నా. అడ్డు, అవరోధం.

ప్రతిబింబం నా. నీడ, ప్రతిరూపం, ప్రతిఫలనం; ప్రతిమ.

ప్రతిభ నా. సృజన శక్తి; కల్పనా శక్తి; దీప్తి, కాంతి; బుద్ధి; అప్పటప్పటికి కొత్తగా వికసించే బుద్ధి.

ప్రతిభాష నా. ప్రత్యుత్తరం, మారుమాట.

ప్రతిమ నా. విగ్రహం, బొమ్మ; పోలిక, సాదృశ్యం; ప్రతిబింబం.

ప్రతిమానం నా. సమానత్వం; ప్రతిబింబం; ప్రతిమ; మాదిరి; ఏనుగు దంతాల నడిమిభాగం.

ప్రతియోగి నా. విరోధి, విరోధించేది; విరుద్ధపక్షం.

ప్రతిరోధం నా. ఎదిరించడం; అడ్డగింత.

ప్రతివాది నా. ప్రత్యుత్తరం పలికేవాడు, మారు పలికేవాడు; విరుద్ధంగా పలికేవాడు; వాదికి ప్రతిపక్షంవాడు.

ప్రతిషేధించు క్రి. నిషేధించు.

ప్రతిష్టంభం నా. అడ్డగింత.
ప్రతిష్టంభన నా. ఎటూ నిర్ణయం తీసికోలేక పోవడం, స్తంభించిపోవడం; పని మధ్యలో ఆగిపోవడం, అడ్డుపడడం.
ప్రతిష్ఠ నా. గౌరవం; కీర్తి; స్థానం, చోటు; స్థైర్యం, నిలుకడ; స్థాపించడం, నెలకొల్పడం.
ప్రతిష్ఠించు క్రి. శాశ్వతంగా నిలుపు.
ప్రతిష్ఠిత వి. నెలకొల్పబడిన; శాశ్వతంగా నిలుపబడిన; వాసికెక్కిన; నిశ్చయింపబడిన.
ప్రతిస్పర్థి నా. పోటిచేసేవాడు.
ప్రతిహత వి. మరలగొట్టబడిన, మారు దెబ్బ పడిన; త్రోసిపుచ్చబడిన, తరుమగొట్టబడిన.
ప్రతిహారి నా. వాకిటి కావలివాడు, ద్వారపాలకుడు. రూ. ప్రతిహారుడు.
ప్రతీకారం నా. ప్రతిక్రియ, బదులుగా చేసే పని; పగతీర్చడం; పరిహారం; విరోధం.
ప్రతీతి నా. దృఢ జ్ఞానం, ఎరుక; ప్రసిద్ధి.
ప్రతీహారుడు నా. ప్రతిహారి.
ప్రత్యంత వి. దాపయిన.
ప్రత్యంతం నా. దాపు.
ప్రత్యక్ష వి. కంటికి కనబడే.
ప్రత్యక్షం నా. ఇంద్రియ జ్ఞానం, కంటికి కనిపించడం.
ప్రత్యగాత్మ నా. బ్రహ్మ చైతన్యం, పరమేశ్వరుడు.
ప్రత్యయం నా. దృఢాభిప్రాయం, గట్టి తలంపు; నిశ్చయం; జ్ఞానం; పదాంశం, అపదం.
ప్రత్యర్థి నా. ప్రతికూలుడు; పోటీచేసేవాడు; ప్రతివాది.
ప్రత్యవాయం నా. పాపం; దురదృష్టం; విపరీతంగా ఆలోచించడం.
ప్రత్యాహారం నా. (యోగశాస్త్రంలో) చిత్తాన్ని ఇంద్రియాల్ని విషయాల నుంచి మరలించడం; (వ్యాకరణంలో) వర్ణ సంగ్రహ విశేషం (అణ్ మొ౹).
ప్రత్యుత్తరం నా. మారు ఉత్తరం, బదులు, జవాబు; మారు పలకడం.
ప్రత్యుపకారం నా. ఉపకారానికి బదులు చేసే ఉపకారం.
ప్రత్యూష నా. వేకువ, ప్రభాతం. రూ. ప్రత్యుషం, ప్రత్యూషం.
ప్రత్యూషుడు నా. సూర్యుడు; ఒక వసువు.
ప్రత్యూహం నా. విఘ్నం, చెరుపు.
ప్రత్యేకం నా. వేరు వేరు, విడి విడి; అన్నింటితో సమం కాక వేరుగా ఉండడం.
ప్రథ నా. కీర్తి, ప్రఖ్యాతి.
ప్రథమ వి. మొదటి; అద్య; ముఖ్య.
ప్రథమం నా. మొదటిది; అద్యం; ముఖ్యం.
ప్రథమ గణ్యం నా. మొదట లెక్కింప దగింది.
ప్రథమ చికిత్స నా. మొదట చేసే వైద్యం.
ప్రథిత వి. ఖ్యాతమైన, ప్రసిద్ధినొందిన.
ప్రదక్షిణ వి. కుడి అయిన, కుడిపక్క అయిన, కుడికి తిరిగి వచ్చే.
ప్రదక్షిణం నా. దేవతాదులను ఉద్దేశించి ఎడమవైపు నుంచి కుడివైపుకు గుండ్రంగా తిరిగి రావడం; వలయాకారంగా తిరగడం; ఒకరిని ఉద్దేశించి అదేపనిగా తిరగడం.
ప్రదర్శన నా. విశదపరచి చూపడం, తెలిసేలా చూపడం. రూ. ప్రదర్శనం.
ప్రదానం నా. దానం; ఇవ్వడం (బహుమతి ప్రదానం).
ప్రదోషం నా. దోషం, తప్పు; సంధ్య.
ప్రదోషకాలం నా. సంధ్యా సమయం.
ప్రద్యుమ్నుడు నా. మన్మథుడు; రుక్మిణీ శ్రీకృష్ణులకు మన్మథాంశలో పుట్టిన కొడుకు.

ప్రద్యోతనుడు నా. సూర్యుడు.
ప్రధాన వి. ముఖ్యమైన, ప్రశస్తమైన.
ప్రపంచించు క్రి. విస్తరించు, అతిశయింపజేయు; స్పష్టపరచు.
ప్రపత్తి నా. విశిష్టమైన భక్తి, భక్తులు చేసే శరణాగతి.
ప్రపన్న వి. పొందిన, చెందిన; శరణాగతమైన, శరణు పొందిన.
ప్రపన్నుడు నా. శరణాగతుడు.
ప్రఫుల్ల వి. చక్కగా విరిసిన, వికసించిన; ప్రకాశించిన; సంతోషం గల.
ప్రబల వి. వ్యాపించు; మిక్కిలి బలమైన; మిక్కుటమైన; గొప్ప అయిన; ముఖ్యమైన.
ప్రబలు క్రి. పెరుగు, వర్ధిల్లు; ఉప్పొంగు; వర్తిల్లు, ఉండు.
ప్రబుద్ధుడు నా. పండితుడు; బడుద్ధాయి, పనికిమాలినవాడు, టక్కరి.
ప్రబోధం నా. ఉపదేశం; తెలివి, జ్ఞానం.
ప్రబోధించు క్రి. చక్కగా తెలియజేయు; జ్ఞానోపదేశం చేయు; చాటి చెప్పు.
ప్రభ నా. కాంతి, దీప్తి; కిరణం; కుబేరుడి పట్టణం; సూర్యుడి భార్య.
ప్రభంజనం నా. ఎక్కువగా విరిచేది, వాయువు, సుడిగాలి.
ప్రభవించు క్రి. పుట్టు; పుట్టించు.
ప్రభవిల్లు క్రి. కలుగు.
ప్రభాతం నా. ప్రాతః కాలం, సూర్యోదయ కాలం.
ప్రభావం నా. సామర్థ్యం, శక్తి; పుట్టుక; స్ఫూర్తి.
ప్రభూత వి. పుట్టిన; ప్రచురమైన, అధికమైన; ఉన్నతమైన, ఎత్తైన; దీర్ఘమైన.
ప్రభృతి నా. మొదలు.
ప్రభృతులు నా. మొదలైనవారు.
ప్రమత్తుడు నా. మిక్కిలి మత్తుగొన్నవాడు; ఉన్మత్తుడు; ఏమరిపాటు గలవాడు.
ప్రమథాధిపుడు నా. ప్రమథులకు అధిపుడు, శివుడు.
ప్రమద నా. స్త్రీ. ప. మహిళ, వనిత.
ప్రమదం నా. ఆనందం, హర్షం.
ప్రమదావనం నా. అంతఃపుర స్త్రీ విహరించే ఉద్యానం. రూ. ప్రమదవనం.
ప్రమాణం నా. కొలత; అవధి, మేర; గుణ దోషాలను నిశ్చయించడానికి తగిన ఆధారం.
ప్రముఖ వి. ముఖ్యమైన; ప్రథమమైన; గొప్పఐన.
ప్రమేయం నా. సంబంధం; కల్పించుకోడం, పట్టించుకోడం.
ప్రమోదం నా. ఎక్కువ సంతోషం.
ప్రమోషించు క్రి. మోసగించు.
ప్రయాస నా. క్లేశం; పూనిక, ప్రయత్నం; పరిశ్రమ, పాటు, శ్రమ.
ప్రయోక్త నా. ప్రయోగించేవాడు; కర్త, చేసేవాడు; నాటకాన్ని ప్రదర్శించేవాడు.
ప్రయోగం నా. వాడుక, వినియోగం; (బాణం మొ॥ వాటిని) ఏయుట, వైచుట, వేయడం, ఎక్కుపెట్టి వదలడం; (నాటకం మొ॥ వాటిని) ప్రదర్శించడం, నిదర్శనం.
ప్రయోజకుడు నా. కార్యం నెరవేర్చేవాడు; క్రమశిక్షణతో అభివృద్ధి చెందేవాడు.
ప్రయోజనం నా. కార్యం; ఉపయోగం.
ప్రయోజనాత్మక వి. ఉపయోగకరమైన.
ప్రరోచన వి. రుచిని కలిగించే. నా. రుచి కలిగించడం; ఉత్సుకత కలిగించడం; ప్రస్తావనలో ఒక అంగం. రూ. ప్రరోచనం.
ప్రరోహం నా. మొలకెత్తడం; మొలక, అంకురం. రూ. ప్రరోహణం
ప్రలాపం నా. సంభాషణం, మాట్లాడడం; అర్థంలేని మాట, వాగుడు, పలవరం.

ప్రలోభం నా. మిక్కిలి లోభం, పేరాస.
ప్రలోభపెట్టు క్రి. మోసగించు, వంచించు; ఏదో ఆశ చూపి మోసగించు.
ప్రల్లదనం నా. వదరుబోతుతనం, వాచాలత్వం; పొగరుబోతుతనం.
ప్రల్లదుడు నా. దుష్టుడు.
ప్రవరుడు నా. శ్రేష్ఠుడు.
ప్రవచనం నా. చక్కగా మాట్లాడడం; చాటడం; అర్థం చెప్పి వివరించడం; వ్యాఖ్యానంతో కూడిన ఉపన్యాసం.
ప్రవర్తన నా. ప్రవర్తిల్లడం; నడపడం, ప్రవర్తింపజేయడం; నడవడిక.
ప్రవర్ధకం నా. వృద్ధిచేసేది.
ప్రవర్ధనం నా. అభివృద్ధి, వృద్ధిచేయడం.
ప్రవహించు క్రి. పారు.
ప్రవాదం నా. ఒకరి కొకరు ముచ్చట లాడుకోడం; లోకవాదం, లోకం అంతటా వ్యాపించిన మాట.
ప్రవాళం నా. పగడం; చిగురు; వీణాదండం.
ప్రవాళాధర నా. (ప్రవాళ+అధర) పగడం వంటి పెదవి కలది, స్త్రీ.
ప్రవాస వి. విదేశంలో నివసిస్తున్న.
ప్రవాసం నా. పరదేశవాసం. రూ. ప్రవాసనం.
ప్రవాహం నా. వెల్లువ, స్రోతస్సు.
ప్రవిమల వి. మిక్కిలి నిర్మలమైన, మిక్కిలి స్వచ్ఛమైన.
ప్రవిష్ట వి. ప్రవేశించిన.
ప్రవిష్టం నా. అనుభవం.
ప్రవిష్టుడు నా. ప్రవేశించినవాడు.
ప్రవీణుడు నా. నిపుణుడు, కుశలుడు.
ప్రవృత్తి నా. ప్రవాహం, నిరంతర ప్రసరణం; నడవడి; వృత్తి, బ్రతుకుదెరువు, మానసిక వ్యాపారం.
ప్రవృద్ధ వి. పెరిగిన, హెచ్చిన; పెద్దదైన; ప్రౌఢమైన.
ప్రవృద్ధి నా. పెంపుదల, మిక్కిలి వృద్ధి; ఉన్నతి.
ప్రశంస నా. స్తోత్రం, మెచ్చుకోలు, పొగడ్త; కీర్తి, యశస్సు; ప్రస్తావం.
ప్రశంసార్హ వి. ప్రశంసించుటకు తగిన.
ప్రశంసించు క్రి. స్తుతించు, పొగడు.
ప్రశంసితుడు నా. పొగడబడినవాడు.
ప్రశమనం నా. శాంతత కలిగించడం; శాంతి; వధ, హత్య.
ప్రశస్త వి. ప్రసిద్ధి కెక్కిన; శ్రేష్ఠమైన.
ప్రశస్తి నా. ప్రశంస, పొగడ్త; ప్రసిద్ధి.
ప్రశిష్యుడు నా. శిష్యుని శిష్యుడు.
ప్రసంగం నా. మిక్కిలి కూడిక; ప్రస్తావం; చర్చా విషయం; ఉపన్యాసం, ప్రవచనం.
ప్రసంగించు క్రి. ఉపన్యసించు, మాట్లాడు.
ప్రసక్తి నా. ప్రసంగం; ప్రస్తావం.
ప్రసన్న వి. నిర్మలమైన; సంతుష్టమైన; దయగల, అనుగ్రహం గల; తేట అయిన; సరిఅయిన.
ప్రసరణం నా. కాంతి కిరణాల ప్రయాణం; అంతటా విస్తరించడం.
ప్రసరించు క్రి. ప్రవర్తించు; వ్యాపించు; ప్రవహించు.
ప్రసవం నా. పువ్వు; కాన్పు; ప్రేరణ.
ప్రసాదం నా. నైవేద్యం; అనుగ్రహం; నైర్మల్యం, ప్రసన్నత, తేటదనం; కావ్యగుణాలలో ఒకటి.
ప్రసాదన వి. తీర్చే, తేటపరచే; నిమ్మళం కావించే ఉపశమింపజేసే; ఉల్లాసం కలిగించే.
ప్రసాదనం నా. సంతోష పెట్టడం; ప్రసన్నంగా చేయడం.
ప్రసాదించు క్రి. అనుగ్రహించు; సదుద్దేశంతో ఇచ్చు.
ప్రసారం నా. వ్యాపనం, వ్యాపించడం (వార్తా ప్రసారం).

ప్రసారణ నా. ప్రచారం చేయడం; చాచడం; వ్యాపించడం. రూ. ప్రసారణం.
ప్రసిద్ధ వి. వాసి కెక్కిన, ప్రసిద్ధి కెక్కిన.
ప్రసిద్ధి నా. ఖ్యాతి.
ప్రసూన వి. పుట్టిన.
ప్రసూనం నా. పువ్వు; పండు.
ప్రస్తరించు క్రి. విస్తరించు, పెంపొందించు; ప్రస్తారం చేయు.
ప్రస్తరం నా. పరచడం, విస్తరించడం; సెజ్జ, శయ్య; చదునైన ప్రదేశం.
ప్రస్తావం నా. ఆరంభం; అవతారిక; ప్రసంగం, ప్రసక్తి.
ప్రస్తావన నా. స్తోత్రం; ఆరంభం; ఉపోద్ఘాతం, అవతారిక; ఆముఖం; ప్రసంగం.
ప్రస్తుత వి. మిక్కిలి స్తుతింపబడిన; ఆరంభింపబడిన; ఉపస్థితమైన, సమీపించిన; ప్రాసంగికమైన, సందర్భానికి చెందిన.
ప్రస్తుతం నా. ప్రస్తావనకు వచ్చిన విషయం; ఉపమేయం.
ప్రస్తుతించు క్రి. మిక్కిలి కొనియాడు.
ప్రస్థానం నా. ప్రయాణం, గమనం, పోక; దర్శనాన్ని బోధించే శాస్త్రం.
ప్రస్థాన త్రయం నా. ఉపనిషత్తులు బ్రహ్మసూత్రాలు భగవద్గీత అనే మూడింటి సముదాయం.
ప్రస్ఫుటం నా. బాగా ప్రకటితం అవడం, బాగా వ్యక్తం అవడం.
ప్రస్ఫుటించు క్రి. తోచు, కన్పట్టు.
ప్రస్ఫోటనం నా. వికసనం; ప్రకాశనం, బయలుపుచ్చడం; చీల్చడం.
ప్రహసనం నా. పెద్దనవ్వు; పరిహాసం; దృశ్య కావ్య భేదం, హాస్యం ప్రధాన రసంగా గలనాటిక.
ప్రహారం నా. దెబ్బ, కొట్టడం; చంపడం.
ప్రళయం నా. కల్పాంతం, యుగాంతం; మృత్యువు; అపాయం; నాశనం.
ప్రాంగణం నా. ఇంటికి సంబంధించిన పరిసర ప్రదేశం, ఆవరణ భూమి; ముంగిలి.
ప్రాంచత్ వి. ప్రకాశిస్తున్న, ఒప్పుతున్న.
ప్రాంజలి నా. కైమోడ్పు, అంజలి.
ప్రాంతం నా. ప్రదేశం, చివర; ఎల్ల, మేర; సమీపం, వైపు; తీరం.
ప్రాంశువు నా. ఉన్నతమైనది; నిడుదసాగినది.
ప్రాకారం నా. చుట్టూ ఉన్న గోడ. (వి.) ప్రహరి.
ప్రాకులాడు క్రి. పాకులాడు.
ప్రాకృత వి. స్వభావసిద్ధమైన, సహజమైన.
ప్రాకృతం నా. ఒక భాష
ప్రాకృతిక వి. ప్రకృతి వలన కలిగిన.
ప్రాక్తన వి. మునుపటి, మునుపు కలిగిన; ప్రాచీనమైన, పాత.
ప్రాగల్భ్యం నా. దిట్టతనం; గర్వం; నేర్పు; మాటకారితనం.
ప్రాగ్రసరుడు నా. మొట్టమొదటివాడు, ప్రప్రథముడు, ముందునడిచేవాడు.
ప్రాచి నా. తూర్పు.
ప్రాచీన వి. ముందటి; తూర్పుకు చెందిన; పూర్వకాలపు, పురాతనమైన, చాలా కాలం నాటి. వ్య. నవీన.
ప్రాచుర్యం నా. ప్రచురత, ప్రసిద్ధి; విరివి, విస్తారం; సమూహం.
ప్రాచేతసుడు నా. వాల్మీకి; మనువు; దక్షుడు.
ప్రాచ్య వి. తూర్పు దిక్కుకు సంబంధించిన.
ప్రాజదువు నా. వేదం. ప. ప్రాబలుకు.

ప్రాజ్ఞ నా. మంచి బుద్ధి గల స్త్రీ; బుద్ధి.
ప్రాజ్ఞుడు నా. పండితుడు, బుద్ధిమంతుడు; సమర్థుడు.
ప్రాడ్వివాకుడు నా. న్యాయ నిర్ణేత, తగవరి.
ప్రాణంపోయు క్రి. బతికేలా చేయు; పని చేసేలా చేయు, పనికి వచ్చేలా చేయు.
ప్రాణగొడ్డం వి. ప్రాణాన్ని పోగొట్టే, ప్రాణాన్ని బాధించే.
ప్రాణనాథుడు నా. భర్త; యముడు.
ప్రాణప్రదం నా. బలం ఇచ్చేది; ఎక్కువ విలువ గలది; అపురూపమైనది.
ప్రాణభూతం నా. ప్రాణంతో సమానమైనది.
ప్రాణసంకటం నా. పెద్ద అపాయం; బతకడమా చావడమా అనే సందిగ్ధ దశ; ఎటూ తేల్చుకోలేని విలువైన సన్నివేశం.
ప్రాణాధిక వి. ప్రాణం కంటె ఎక్కువైన.
ప్రాణాలు కూడదీసుకోడం నా. అతి కష్టం మీద ఓపిక చేసుకోడం.
ప్రాణాలు తెగించడం నా. చావును లెక్కచేయక పోవడం.
ప్రాణావశిష్టుడు నా. (ప్రాణ+అవశిష్టుడు) ప్రాణాలతో బతికినవాడు, ప్రాణాలు మాత్రమే మిగిలినవాడు.
ప్రాణేశుడు నా. ప్రియుడు, పతి.
ప్రాతః కాలం నా. వేకువ, పొద్దు; పొద్దుటి వేళ, సూర్యోదయ సమయం.
ప్రాతః స్మరణీయుడు నా. ఉదయమే జ్ఞప్తికి తెచ్చుకోవలసినవాడు; మొట్టమొదట గుర్తు చేసుకోదగినవాడు. (తెలుగు గురించి ఆలోచించే వారందరకు గిడుగు రామమూర్తి గారు ప్రాతః స్మరణీయుడు.)
ప్రాతికూల్యం నా. ప్రతికూలత్వం, అనుకూలించని స్థితి.
ప్రాతినిధ్యం నా. ఒకరి పక్షాన నిలబడడం లేదా బాధ్యత వహించడం.
ప్రాతిపదిక నా. మూలం, ఆధారం.
ప్రాథమిక వి. మొదటిదైన; మొదటిసారి కలిగిన.
ప్రాథమ్యం నా. ప్రథమత్వం.
ప్రాదుర్భవించు క్రి. పుట్టు, కలుగు.
ప్రాదుర్భావం నా. పుట్టుక; అవతారం; పొడచూపడం.
ప్రాధాన్యం నా. ప్రధానత్వం, ప్రాముఖ్యం.
ప్రాధేయపడు క్రి. బతిమాలు, వేడుకొను.
ప్రాపకం నా. అవలంబం; ఆసరా; పోషణ.
ప్రాపించు క్రి. కలుగు.
ప్రాపు నా. అండ, ఆశ్రయం; రక్షణ; సాహాయ్యం, తోడ్పాటు; నెలవు.
ప్రాప్త వి. పొందదగిన; పొందబడిన; కలిగిన; ఉచితమైన, యుక్తమైన; విధిని అనుసరించి కలిగే; సమర్థమైన.
ప్రాప్తి నా. పొందు, లాభం; పొందడం, చేరడం; కూడుకొనడం; పూర్వ కర్మ ఫలం; విధి; శక్తి.
ప్రాబల్యం నా. బలం, శక్తి; ఉత్కర్షం, ఆధిక్యం.
ప్రాభవం నా. ప్రభుత్వం, దొరతనం; శ్రేష్ఠత్వం.
ప్రామాణిక వి. అనుసరింపదగిన; హేతుయుక్తమైన; శాస్త్రసిద్ధమైన, ప్రమాణ సిద్ధమైన.
ప్రామాదిక వి. ప్రమాదం వల్ల కలిగిన.
ప్రామిన్కు నా. వేదం.
ప్రాయ వి. సాటి అయిన, తుల్యమైన.
ప్రాయం నా. వయస్సు; యౌవనం; ఎక్కువ, తరచు; ఆత్మ బలిదానానికి సిద్ధపడే చర్య, చావు.
ప్రాయశః అ. తరచుగా; సుమారుగా.
ప్రాయశ్చిత్తం నా. పాప పరిహారార్థం చేసే కర్మ; ప్రతీకారం తీర్చుకోడానికి చేసే చర్య.
ప్రాయికంగా అ. తరుచుగా, సాధారణంగా.

ప్రాయోపవేశం నా. స్వచ్ఛంద మరణం కోరి ఉపవాసంతో ఉండడం; ఆత్మార్పణ గావించడం. (పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశంతో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది.)

ప్రాలు నా. బియ్యం (తలంబ్రాలు). ఏ. ప్రాయి.

ప్రాలేయం నా. హిమం, మంచు. ప. తుహినం, తుషారం, నీహారం.

ప్రాలేయరుఙ్మండలి నా. (ప్రాలేయరుక్ +మండలి) చంద్రబింబం.

ప్రాలేయాంశువు నా. చంద్రుడు; కర్పూరం.

ప్రావీణ్యం నా. ప్రవీణత్వం, నైపుణ్యం, నేర్పు.

ప్రావృట్కాలం నా. వర్షాకాలం.

ప్రాశనం నా. భోజనం.

ప్రాశస్త్యం నా. గొప్పతనం; మేమిలి; కొనియాడదగిఉండడం

ప్రాసంగిక వి. మిక్కిలి కూడిక వలన కలిగిన; ప్రసంగ వశాన వచ్చిన; ప్రస్తుతాంశానికి సంబంధించిన.

ప్రిదులు క్రి. జారు; తగ్గు; సడలు; తొలగు; వెనుదీయు.

ప్రియ వి. ఇష్టమైన; మనోజ్ఞమైన; ప్రేమగల; హెచ్చు వెల గల.

ప్రియం నా. ఇష్టం; సంతోషం; వలపు; దయ; ఎక్కువ వెలగలది.

ప్రియాతిప్రియం నా. మిక్కిలి ప్రియమైనది.

ప్రీణన వి. ప్రీతి కలిగించే.

ప్రీణిత వి. ప్రీతి కలిగించబడిన.

ప్రీతి నా. ప్రేమ, మక్కువ; హర్షం; ఆమోదం; తృప్తి, ఆనివి; దయ.

ప్రువ్వు నా. పురుగు.

ప్రేంఖణం నా. ఊయల; తిరగడం; పర్యటనం; ప్రవేశం; అభినయంతో కూడిన నృత్యం; ఒకే అంకం ఉన్న రూపకం.

ప్రేమ నా. మక్కువ; స్నేహం.

ప్రేముడి నా. ప్రేమబంధం, వాత్సల్యం; అనురాగం, ప్రణయం; స్నేహం.

ప్రేరకుడు నా. పురికొల్పేవాడు; ప్రోత్సహించేవాడు.

ప్రేరణ నా. ప్రేరేపించడం, పురికొల్పడం; ప్రోత్సహించడం.

ప్రేలు క్రి. వదరు, వాగు, కఠినంగా మాట్లాడు; తపించు, దహించు; వేగి బద్దలగు; శబ్దం చేస్తూ బద్దలగు (టపాకాయ పేలుతుంది); శబ్దం చేస్తూ విడుదలగు (తుపాకీ పేలుతుంది). రూ. పేలు.

ప్రోక్త వి. చెప్పబడిన.

ప్రోత్థిత వి. (ప్ర+ఉత్థిత) పైకెత్తిన, ఎత్తిపట్టిన.

ప్రోది వి. పెద్దదైన, హెచ్చబడిన. నా. పెంపు, వృద్ధి; పోషణం, పెంచడం; సంపద; పూనిక

ప్రోచు క్రి. రక్షించు.

ప్రోపు నా. రక్షణ; పాలన; పెంచడం; విజృంభణ.

ప్లవ వి. తేలే; దాటే.

ప్లవం నా. ఈదడం; తేలడం; నీటి వెల్లువ; తెప్ప; ఏటవాలు; కోతి; నీరుకోడి; తిరుగుబాటు; పురికొల్పడం;

ప్లవంగమం నా. కోతి; కప్ప.

ప్లవకం నా. నీటిపైన తేలియాడే మొక్క బ. ప్లవకాలు

ఫణం నా. పాము పడగ.

ఫణి నా. పడగ గల పాము, పాము.

ఫణితి నా. వాక్కు; పద్ధతి.

ఫణిపతి నా. ఆదిశేషుడు, వాసుకి, నాగేంద్రుడు.

ఫణీంద్రుడు నా. - పై -

ఫలం నా. పండు; ప్రయోజనం; ఫలితం.

ఫలదుడు నా. ఫలాలను ఇచ్చేవాడు, సంపదలను ఇచ్చేవాడు, భగవంతుడు.

ఫలాపేక్ష నా. ఫలితం పట్ల ఆశ.
ఫల్గునుడు నా. అర్జునుడు. రూ. ఫాల్గునుడు.
ఫసలీ నా. పన్ను వసూలు చేయడానికి నిర్ణయించే కాలపరిమితి, ఏడాది కాలం.
ఫాలం నా. నుదురు, నొసలు; పాపట దీర్చడం, సీమంత భాగం.
ఫాలనేత్రుడు నా. నొసటియందు కన్నుకలవాడు, ముక్కంటి, శివుడు.
ఫాలాక్షుడు నా. (ఫాల+అక్షుడు) - పై -
ఫాల్గుని నా. అభిమన్యుడు; ఫాల్గునమాస పూర్ణిమ.
ఫుల్ల వి. వికసించిన, విరిసిన.
ఫూత్కారం నా. బుసకొట్టడం.
ఫేనం నా. నురుగు; మంచు.

బ భ

బందుగు నా. బంధువు, చుట్టం.
రూ. బందువు.
బంధం నా. కట్టు, ముడి; దారం, తాడు; రచన, కూర్పు; సంబంధం; ఐకమత్యం.
బంధన వి. బంధించే, కట్టే; అడ్డగించే.
బంధనం నా. బంధించడం; అడ్డగించడం.
బంధువు నా. చుట్టం. (వి.) బందుగు.
బంధుర వి. ఇంపైన, రమ్యమైన; అందమైన; విషమమైన, ఎత్తువల్లాలుగా ఉండే; నమ్రమైన, వంగిన.
బంభరం నా. తుమ్మెద.
బకం నా. కొంగ.
బక్కచిక్కు క్రి. మిక్కిలి చిక్కిపోవు.
బచ్చు నా. కోమటి, వైశ్యుడు.
బటువు వి. గుండ్రని, వర్తులమైన; అందమైన; గొప్ప, పెద్ద. నా. గుండ్రన; గుండ్రని ఉంగరం; గుండ్రని తలగడ; దిట్టతనం, ప్రౌఢత.
బట్టబయలు అ. (బయలు+బయలు) మిక్కిలి బయలు.
బట్టబయలు చేయు క్రి. బాగా వెల్లడి చేయు, అందరకు తెలిసేటట్టు చేయు.
బడబాగ్ని నా. సముద్రంలో ఉండే ఒక రకమైన అగ్ని. ప. బడబానలం.
బడలిక నా. శ్రమ, అలసిపోవడం.
బడాయి నా. లేని గొప్పతనం నటించడం; గర్వం, అతిశయం.
బడిబడి అ. ఒకరి వెంట ఒకరు, ఒకదాని వెంట మరొకటి; మాటిమాటికి; వెనువెంటనే.
బడుగు వి. కృశించిన, క్షీణించిన, అట్టడుగుకు చెందిన. నా. శవం; శక్తి హీనుడు, అసమర్థుడు; అల్పుడు. రూ. బడగు.

బతిమాలు క్రి. దైన్యంతో అడుగు, అనునయ పూర్వకంగా అడిగి ఒప్పించు.
బతుకీడ్చు క్రి. కష్టంగా బతుకు, బతక లేక బతుకు.
బతుకు వెళ్ళదీయు క్రి. జీవితాన్ని గడుపు, కష్టం మీద బతుకు.
బదరి నా. రేగు చెట్టు. రూ. బదరిక.
బదరికాశ్రమం నా. (బదరిక+ఆశ్రమం) నర నారాయణులు తపస్సు చేసిన చోటు.
బదరీవనం నా. రేగు తోపు.
రూ. బదరికావనం.
బదలాయించు క్రి. ఒక చోటునుంచి మరో చోటికి మార్చు; ఒక దానికి బదులు మరొకటి ఇచ్చు.
బదులు నా. మారు; ప్రతి; అప్పు.
బద్ధకం నా. మాంద్యం, మందంగా ఉండడం; సోమరితనం.
బద్ధకించు క్రి. మందంగా ఉండు, పని చేయలేకపోవు.
బధిరుడు నా. చెవిటివాడు
బద్ధ వి. కట్టబడిన.
బద్ధుడు నా. కట్టబడినవాడు; ఒడంబడికకు లోబడినవాడు.
బన్నం నా. అవమానం, పరాభవం; ఓటమి, అపజయం; ఆపద, కీడు; దూషణం, నిందావాక్యం.
బమ్మర క్రి. బమ్మెరవోవు, భ్రాంతి చెందు. నా. భ్రాంతి, బమ్మరపడు.
రూ. బమ్మెర.
బర్హం నా. నెమలి పురి; ఆకు; పరివారం.
బర్హి నా. నెమలి. రూ. బర్హిణం.

బలభేది నా. ఇంద్రుడు.
బలయు క్రి. చుట్టు, పరివేష్టించు; పూను; కలియు.
బలసి క్రి. చుట్టి, గుమిగూడి; కలిసి.
బలాఢ్యుడు నా. బలవంతుడు, బలం ఎక్కువగా ఉన్నవాడు.
బలిమి నా. బలం; గర్వం.
బలియు క్రి. లావెక్కు; పెరుగు, వర్ధిల్లు; మదంతో ఉండు.
బలిష్ఠ వి. మిక్కిలి బలం గల.
బలీయ వి. ఎక్కువ బలం గల; చాలా ముఖ్యమైన, విలువ గల.
బలుపు నా. బలియడం; లావెక్కడం; మదంతో ఉండడం.
బల్లిదం వి. బలం గల, బలిష్ఠమైన.
బల్లిదుడు నా. బలం గలవాడు, శూరుడు; గొప్పవాడు.
బవరం నా. యుద్ధం.
బవరి వి. సాంద్రమైన, దట్టమైన; గుండ్రమైన. నా. ఇంటి చుట్టు గోడ. రూ. బవిరి.
బస నా. మకాం, వాసస్థానం; సంకేతం.
బహిరంగం నా. వెలుపలి భాగం, బయలు.
బహిరంగపరచు క్రి. బయటపెట్టు; ఒక విషయాన్ని అందరకు తెలియపరచు.
బహిష్కరించు క్రి. వెలివేయు; బయటకు పంపివేయు.
బహుధా అ. అనేక విధాలుగా.
బహుభంగుల అ. - పై -
బహుముఖీన వి. అనేక ముఖాలైన, అనేక విధాలైన.
బహుశః అ. సాధారణంగా, ప్రాయికంగా. రూ. బహుశా.
బాంధవ్యం నా. చుట్టరికం, బంధుత్వం.
బాడుగ నా. అద్దె, కిరాయి; జీతం. రూ. బాడిగ.
బాదరబందీ నా. జంజాటం; బరువు బాధ్యతలు.
బాదరాయణ సంబంధం నా. సంబంధం చెప్పలేని దూరపు అనుబంధం.
బాదరాయణుడు నా. వ్యాసుడు.
బాధ నా. కష్టం; పీడ; నొప్పి; వేదన.
బాధకం నా. బాధించేది, అడ్డుతగిలేది.
బాధ్యత నా. బాధ్యత్వం; పూచీ; జవాబుదారీతనం.
బానసం నా. వంటిల్లు; వంట.
బానసీడు నా. వంటవాడు.
బానిస నా. దాసి.
బానిసీడు నా. సేవకుడు.
బారి వి. గొప్పదైన; పెద్దదైన; ఉదారమైన. నా. హింస, బాధ; ఆపద, కష్టం; గురి, లక్ష్యం.
బారు నా. పంక్తి, వరుస.
బాలకుడు నా. పసివాడు, పసిపాప, చిన్నవాడు.
బాలగీతాలు నా. పిల్లల పాటలు, పిల్లల కోసం రాసిన పాటలు, పిల్లలు పాడుకొనే పాటలు.
బాలిశుడు నా. బాలుడు, పిల్లవాడు; మూర్ఖుడు.
బాలేందుడు నా. బాలచంద్రుడు.
బాలేందురేఖ నా. లేత చంద్రకళ.
బావుకొను క్రి. అనుభవించు; పూసుకొను.
బావురుమను క్రి. ఏడ్చు, దుఃఖించు; బోసిపోవు.
బాష్పం నా. కన్నీరు; ఊష్మం, ఆవిరి.
బాస నా. మాట; హితవచనం; ప్రతిజ్ఞ, శపథం; ప్రమాణం, ఒట్టు. (ప్ర.) భాష.

బాసట నా. తోడు, సహాయం.
బాసాడు క్రి. మాట్లాడు; ప్రతిజ్ఞ చేయు.
బాహాటంగా క్రి.వి. బహిరంగంగా.
బాహువు నా. భుజం.
బాహ్య వి. బయటి, వెలుపలి, వేరైన, అన్యమైన.
బింకం నా. బిగువు; డాంబికం; గర్వం; ధైర్యం; గట్టితనం.
బింబం నా. ప్రతిబింబం; దొండపండు; ప్రతిమ; మానం; మండలం; గుండ్రని ఆకారం.
బింబాధర నా. (బింబ+అధర) దొండపండు వంటి పెదవి కలది, స్త్రీ.
బింబానన నా. (బింబ+ఆనన) బింబం వంటి ముఖం కలది, స్త్రీ.
బింబోష్ఠి నా. (బింబ+ఓష్ఠి) బింబాధర.
బిట్టు క్రి.వి. వేగంగా; గట్టిగా; అకస్మాత్తుగా; బిగ్గరగా. వి. మిక్కిలి. నా. అతిశయం; గర్వం; ధైర్యం.
బిట్టులికి క్రి. (బిట్టు+ఉలికి) ఎక్కువగా కలవరపడి.
బిడారం నా. వాస స్థానం, ఉనికిపట్టు; విడిది, విడియు చోటు; శిబిరం.
బిడాలం నా. పిల్లి.
బిడియం నా. సిగ్గు
బిడౌజుడు నా. ఇంద్రుడు.
బిత్తరం వి. చంచలమైన, సరసమైన. నా. విలాసం, సౌందర్యం; తళతళ, కాంతి, ప్రకాశం.
బిత్తరపోవు క్రి. ఆశ్చర్యపడు, నిశ్చేష్టమగు, చలించిపోవు.
బిలం నా. రంధ్రం, బొరియ.
బిసనాభి నా. తామరతూడు. ప. బిసనాళిక.
బిసరుహం నా. తామరపూవు, పద్మం. ప. బిసప్రసూనం.
బిసలం నా. చిగురు, కిసలయం.
బీగం నా. తలుపు మొ వాటికి వేసే తాళం.
బీజం నా. విత్తనం; కారణం; మూలం.
బీజవాపం నా. విత్తనాలు విత్తడం; ఒక పని మొదలు పెట్టడం. (సంస్కృత సాహిత్య రచనకు 'మానిషాద...' అనే శ్లోకంతో బీజావాపం జరిగింది.) రూ. బీజావాపం.
బీటలు నా. పగులు.
బీటలుతీయు క్రి. బద్దలగు, పగులు; పతనమగు, శిథిలమగు.
బీభత్స వి. ఏవ కలిగించే, రోత పుట్టించే, అసహ్యకరమైన.
బీభత్సం నా. ఏవ, రోత, వెగటు; ఒక కావ్యరసం.
బీభత్సుడు నా. అర్జునుడు (వి.) విభ్వచ్చుడు.
బీరం నా. శౌర్యం, పరాక్రమం; ధైర్యం; గర్వం; బిగువు, కాఠిన్యం.
బుజ్జగించు క్రి. స్తుతించు, పొగడు; బతిమాలు, ఉపలాలించు; ఓదార్చు.
బుద్బుదం నా. నీటి బుడగ.
బుధుడు నా. పండితుడు; బుద్ధిమంతుడు. దేవత, వేలుపు; ఒక గ్రహం. బ. బుధులు.
బుద్ధిపుట్టు క్రి. కోరిక కలుగు; తెలివి ఏర్పడు, వివేకం కలుగు.
బుద్ధిబలం నా. ఎక్కువ తెలివి తేటలు.
బుద్ధిమంతుడు నా. మంచి గుణాలు కలవాడు, తుంటరితనం లేనివాడు.
బుద్ధిమాలిన వి. బుద్ధి లేని.
బుద్ధులు నా. మంచి మాటలు.
బుభుక్ష నా. భుజించాలనే కోరిక, ఆకలి.
బుభుక్షితుడు నా. ఆకలిగొన్నవాడు.

బుఱ్ర బద్దలుకొట్టుకొను క్రి. విపరీతంగా అలోచించు. (కొందరకు ఎంత బుఱ్ర బద్దలు కొట్టుకొన్నా ఏదీ జ్ఞాపకం రాదు.)
బూటకం నా. మాయ, మోసం; అబద్ధం.
బృంద వి. అనేకమైన, అసంఖ్యాకమైన; సామూహికమైన. నా. తులసి; రాధిక .
బృందం నా. సమూహం, గుంపు; రాశి, పోగు.
బృందగానం నా. సామూహికంగా పాడడం.
బృందార వి. విరివియైన; శ్రేష్ఠమైన; మనోహరమైన, ఇంపైన.
రూ. బృందారక.
బృందారకుడు నా. వేల్పు, దేవత.
బృందావనం నా. తులసి కోట; గోకులానికి దగ్గర ఉన్న అడవి.
బృహత్ వి. పెద్దదైన; గొప్పదైన (బృహత్కార్యం).
బెగడు క్రి. భయపడు, జంకు; కలతనొందు, వ్యాకులపడు; వడకు, కంపించు. నా. భయం.
బెట్టిదం నా. క్రౌర్యం; సాహసం, తెగువ; ఉద్ధతి, గర్వం; కఠినపు మాట.
బెట్టిదుడు నా. క్రూరుడు, నిర్దయుడు; కఠినుడు; ఉద్ధతుడు, శూరుడు, పొగరుబోతు.
బెట్టు వి. పెద్దదైన, ఎక్కువైన; ఉన్నతమైన. నా. ఉద్ధతి; గౌరవం; అధికం; అతిశయం; దిట్టతనం.
బెడగు నా. సౌందర్యం; విలాసం; కాంతి. రూ. బెణగు, బెళగు.
బెడద నా. ఆపద, ఇడుమ; గొడవ; బాధ; నింద.
బెడిదం నా. క్రౌర్యం, పరుషవచనం; భయంకరం.
బెదరు క్రి. భయపడు; జంకు, వెనుదీయు. నా. భయం, వెరపు; అధైర్యం; సంకోచం, వెనుదీత.
బెదరుగొడ్డు నా. పిరికివాడు.
బెబ్బులి నా. పెద్దపులి, వ్యాఘ్రం.
బెరయు క్రి అంటుకొను; తగులుకొను, వ్యాపించు; కలుగు, జనించు; అగు, సంభవించు; ప్రకాశించు, ఒప్పు; గుమికూడు, కూడుకొను; వీచు, విసరు; పొందు; చుట్టుకొను, పరివేష్టించు; కప్పు, ఆవరించు; సమీపించు; అనుకరించు; ప్రతిఫలించు; తాకు.
బెరయించు క్రి. చేర్చు; కూర్చు; పొందించు; అంటించుకొను.
బెరసి క్రి. వ్యాపించి; అంటుకొని; కలిగి; తాకి.
బెరుకు వి. పిరికి అయిన, భయశీలమైన. నా. భేదం; పరుష వచనం; ప్రయోజనం, పిరికివాడు.
బెల్లంకొట్టిన రాయి నా. శుద్ధ బుద్ధావతారం లాంటి వ్యక్తి, ఎటువంటి స్పందనా లేనివాడు.
బెల్లి వి. వంచించే, మోసపుచ్చే.
బెల్లించు క్రి. వంచించు, మోసపుచ్చు; ఉబ్బించు, ముఖస్తుతి చేయు.
బెళగు నా. చక్కదనం. రూ. బెడగు.
బెళుకు నా. కాంతి; చురుకుదనం; చాంచల్యం.
బేజారెత్తు క్రి. భయపడు, కంగారుపడు, నీరసించు.
బేల నా. ధైర్యం లేనిది/వాడు, భీరువు, పిరికి; తెలివి లేనిది/వాడు.
బేలతనం నా. తెలివి తక్కువతనం, అవివేకం; పిరికితనం; అమాయకత్వం, వెర్రిబాగులతనం.
బేసి వి. సరిసంఖ్య కాని (ఒకటి, మూడు, ఐదు, మొ॥), సమం కాని.

బేసికంటి నా. ముక్కంటి, శివుడు.
బేహారం నా. వర్తకం, వాణిజ్యం, బేరం. రూ. బేహరం.
బేహారి నా. వ్యాపారి, వర్తకుడు. రూ. బేహరి.
బొంకు క్రి. అబద్ధమాడు. నా. అబద్ధం, అసత్య వచనం.
బొందడం నా. చొక్కా, కవచం, కంచుకం. రూ. బొందళం.
బొంది నా. దేహం, మేను.
బొక్కసం నా. ధనాగారం, బండారం; పెట్టె; మూట; దనం, కోశం.
బొత్తం నా. చొక్కా గుండి. రూ. బొత్తాం.
బొత్తిగా క్రి.వి. పూర్తిగా, ఏమాత్రము.
బొమముడి నా. భ్రుకుటి. (తీక్షణంగా చూసేటప్పుడు కనుబొమల నడుమ ఒత్తిడి వల్ల కలిగే ముడుతలు). రూ. బొమ్మముడి.
బోటు నా. ఊతం. ఏదైనా వస్తువు కింద పడకుండా పెట్టిన ఆధారం; ప్రౌఢుడు, ఘనుడు, గొప్పవాడు; ధూర్తుడు.
బోరన క్రి.వి. ఒక్కపెట్టున; శీఘ్రంగా; ఎక్కువగా; ఏడుపుకు వర్షానికి అనుకరణ శబ్దం. రూ. బోరున.
బోల్తాకొట్టు క్రి. కిందపడు, తిరగబడు; దారితప్పు; అతితెలివి చేత అపజయం పొందు.
బ్రహ్మ నా. సృష్టికర్త, నలువ; బ్రాహ్మణుడు; ఋత్విక్కు (వి.) బమ్మ.
బ్రహ్మచెముడు నా. ఎక్కువ చెముడు; ఒక మొక్క
బ్రహ్మవిత్తములు నా. బ్రహ్మజ్ఞానం కలవారు.
బ్రహ్మవిద్య నా. బ్రహ్మజ్ఞానం; పట్టుబడని లేదా రాని విద్య.
బ్రాతి వి. ప్రియమైన, ఇష్టమైన; దుర్లభమైన; గొప్ప; అపురూపమైన, అపూర్వమైన. నా. ప్రీతి, ప్రేమ; ఆసక్తి, కోరిక; దుర్లభం; లోటు.
బ్రుంగు క్రి. మునుగు, దిగబడు, పూడు, కప్పబడు, మరుగుపడు, చెడిపోవు, నశించు, మరణించు.
భంగం నా. చీలిక అవడం, తెగిపోవడం; గండి; కోత; భ్రష్టత; విఘాతం, ఆటంకం, అడ్డు; తరంగం, అల; అవమానం.
భంగపడు క్రి. అవమానపడు.
భంగి నా. విన్యాసం, రచన; ఒప్పు; పగలు, విచ్ఛేదం; గతి; ఉపాయం; వలె, విధం, రీతి. రూ. భంగిమ.
భంగించు క్రి. మందలించు; భంగపరచు, అవమానపరచు; ఎదుర్కొను.
భంగిమ నా. తీరు, శైలి; గతి; రచన; అంగ విన్యాసం.
భంగుర వి. నశించే, నశ్వరమైన; మార్పుగల; వంకరైన, వక్రమైన; పెళుసైన.
భంజక వి. చీల్చే, విడదీసే.
భంజనం నా. విరుపు, చీల్చడం.
భండనం నా. కవచం; యుద్ధం; మోసం.
భక్తచతుష్టయం నా. నలుగురు భక్తులు. (నారదుడు, ధ్రువుడు, ప్రహ్లాదుడు, విదురుడు.)
భక్తి నా. గౌరవం, దైవ చింతన. (వి.) బత్తి.
భక్షించు క్రి. తిను, భుజించు.
భక్ష్య వి. తినదగిన.
భక్ష్యం నా. పిండివంట, ఆహారం.
భగీరథ ప్రయత్నం నా. చాలా కష్టం మీద చేసే పని, గొప్ప ప్రయత్నం.
భగ్న వి. భంగమైన, పగిలిన, చీల్చబడిన; విఫలమైన; నశింపచేయబడిన.
భగ్నహృదయుడు వి. భంగమైన హృదయం కలవాడు, ప్రేమలో విఫలమైనవాడు.
భజించు క్రి. సేవించు; ప్రార్థించు. రూ. భజియించు.

భటుడు నా. యోధుడు; సిపాయి.
భట్టారకుడు నా. ముని; సూర్యుడు; పండితుడు; పూజ్యుడు.
భద్ర వి. శుభప్రదమైన; శ్రేష్ఠమైన; సాధువైన, మంచి.
భద్రం నా. శుభం, మంగళం; బంగారం; ఎద్దు; మేరు పర్వతం; జాగ్రత్త.
భద్రపరచు క్రి. దాచిపెట్టు, జాగ్రత్తచేయు.
భద్రాయిత వి. శుభప్రదమైన, మంగళకరమైన.
భయంకర వి. భయం కలిగించే; అపాయం కలిగించే.
భయానక వి. భయంకరమైన.
భయానకం నా. పెద్దపులి; నవరసాలలో ఒకటి.
భర వి. భరించే.
భరం నా. అతిశయం; ఆసక్తి.
భరణం నా. పోషించడం, భరించడం, పరిహారంగా ఇచ్చే ధనం.
భరతవాక్యం నా. భరతుని వాక్యం (నాటకం చివర నాట్యశాస్త్ర కర్త అయిన భరతునికి అంకితంగా రచించబడే పద్యం); ముగింపు. (వాడు చదువుకి భరతవాక్యం పలికినట్లుగా ఉన్నాడు.)
భరించు క్రి. పోషించు; వహించు; మోయు. రూ. భరియించు.
భరితం నా. నిండినది, నిండింపబడినది.
భర్గం నా. కాంతి, దీప్తి, జిగి.
భర్గుడు నా. శివుడు.
భవం నా. పుట్టుక, జన్మ; మూలకారణం, నిధానం; బ్రదుకు, సంసారం; ఆరోగ్యం, శుభం; ప్రపంచం; ప్రాప్తి, పొందడం; శ్రేష్ఠత్వం, గొప్పతనం, ప్రాశస్త్యం.
భవత్ వి. నీ; మీ (భవత్సఖుడు).
భవతి నా. స్త్రీ.
భవతు అ. అగుగాక.
భవదీయ వి. మీ; నీ.
భవదీయుడు నా. మీవాడు, నీవాడు.
భవనం నా. ఉనికి; జన్మం, పుట్టుక; నివాసస్థానం, స్థానం, ఉనికిపట్టు; ఇల్లు.
భవాదృశుడు నా. నీ వంటివాడు.
భవాని నా. పార్వతి.
భవి నా. శైవుడు కానివాడు; గృహస్థు.
భవితవ్యం నా. శుభం, భాగ్యం; భవిష్యత్కాలంలో ఉండే పరిస్థితి.
భవిష్యత్తు నా. జరగబోయేది, కాబోయేది.
భవుడు నా. శివుడు.
భవ్య వి. అనుకూలమైన, సత్యమైన, శాంతమైన; ఉండే; గొప్ప. నా. పార్వతి.
భవ్యం నా. ఉనికి, స్థితి; భవిష్యత్కాలం; శుభం, యోగ్యత; సౌందర్యం; సౌమ్యం, శాంతం.
భవ్యుడు నా. సుందరుడు.
భస్మం నా. బూడిద, విభూతి. (వి.) బసుమం.
భస్మీకతం నా. భస్మంగా చేయబడినది.
భాస్మీభూతం నా. భస్మంగా అయినది.
భా నా. కాంతి
భాండం నా. కుండ; పాత్ర; వర్తకుడి సరుకులు లేదా మూలధనం.
భాక్కు వి. నెలవైన; పొందే; భాజం.
భాగధేయం నా. భాగం, వంతు; భాగ్యం, అదృష్టం.
భాగధేయుడు నా. భాగం కలవాడు.
భాగీరథి నా. గంగానది.
భాజనం నా. పాత్రం; స్థానం, ఉనికిపట్టు.
భాతి నా. ప్రకాశం, కాంతి; వలె, విధం, పోలిక.
భానుడు నా. సూర్యుడు, ప్రకాశించేవాడు. ప. ఇనుడు.
భానువారం నా. ఆదిత్యవారం, ఆదివారం.

భానువు నా. కిరణం; కాంతి, వెలుగు; అందం; దినం, పగలు; రాజు; శివుడు.
భానూదయం నా. (భాను+ఉదయం) సూర్యోదయం.
భామిని నా. స్త్రీ.
భారం నా. బరువు; కావడి; పూచీ. రూ. భరం.
భారతపర్వాలు నా. భారతంలోని భాగాలు. (ఆది, సభా, ఆరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంత, అనుశాసనిక, అశ్వమేధ, మౌసల, ఆశ్రమవాస, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వాలు.)
భార్గవి నా. లక్ష్మి, పార్వతి, దేవయాని; శుక్రాచార్యుని కూతురు.
భార్గవుడు నా. శుక్రాచార్యుడు; శివుడు; జమదగ్ని.
భార్య నా. అర్ధాంగి. ప. పత్ని, సతి.
భావం నా. రీతి, విధం; ఉద్దేశం, ఆలోచనం; అభిప్రాయం.
భావగర్భిత వి. నర్మగర్భమైన, గూఢార్థమైన.
భావజుడు నా. మనోభవుడు, మన్మథుడు.
భావనచేయు క్రి. ఆలోచించు, తలచు.
భావస్ఫోరక వి. భావం స్ఫురించే.
భావించు క్రి. అభిప్రాయపడు; తలచు, ఎంచు; ఊహించు, ఆలోచించు.
భావుకత నా. అర్థస్ఫోరకమైన మంచి తలపు.
భావుకుడు నా. భావన కలవాడు, తలపు కలవాడు; హృదయ స్పందన కలవాడు.
భావోద్విగ్నత నా. (భావ+ఉద్విగ్నత) మానసిక వ్యాకులత.
భాష నా. మాట. (వి.) బాస.
భాషాంతరీకరణం నా. అనువాదం; ఒక భాషలో ఉన్నదానిని మరో భాషలోకి మార్చడం.
భాషాపతి నా. బ్రహ్మ.
భాషావధూటి నా. సరస్వతి.
భాసమాన వి. ప్రకాశిస్తున్న.
భాసించు క్రి. ప్రకాశించు. రూ. భాసిల్లు.
భాసుర వి. ప్రకాశించే, దివ్యమైన.
భాస్కరుడు నా. కాంతిని కలుగజేసేవాడు, సూర్యుడు.
భాస్వంత వి. ప్రకాశమానమైన, ప్రకాశించే.
భాస్వంతుడు నా. సూర్యుడు; వీరుడు, శూరుడు; ప్రసిద్ధుడు.
భిక్షాటనం నా. భిక్షకై తిరగడం.
భిక్షువు నా. యాచకుడు, బిచ్చగాడు; సన్యాసి, యతి; బౌద్ధ సన్యాసి.
భిత్తి నా. గోడ; గోడలా వెనుక ఉండేది. రూ. భిత్తిక
భిషక్కు నా. వైద్యుడు.
భీకర వి. భయంకరమైన.
భీతమృగేక్షణ నా. (భీతమృగ+ఈక్షణ) భయపడిన లేడికన్నుల వంటి కన్నులు కలది, స్త్రీ.
భీతావహుడు నా. భయపడినవాడు.
భీతి నా. భయం. ప. వెరపు, త్రాసం.
భీతిల్లు క్రి. భయపడు.
భీతుడు నా. భయపడినవాడు.
భీమ వి. భయంకరమైన, భయాన్ని పుట్టించే.
భీమం నా. భయానక రసం; భయంకరం; ఈశ్వరుడి అష్టమూర్తులలో ఒకటి.
భీరుకం నా. భయం కలది; పెద్దపిల్లి, నక్క ఎలుగ్గొడ్డు, గుడ్లగూబ, అడవి.
భీరువు నా. పిరికి; నీడ; మేక; నక్క; పెద్దపులి.
భీషణ వి. దారుణమైన; గాఢమైన; భయంకరమైన.
భీషణం నా. భయానక రసం; పావురం.
భీషణుడు నా. శివుడు.

భుక్త వి. అనుభవించబడిన, తిన్న.
భుక్తం నా. అనుభవించడం, తినడం.
భుజంగం నా. పాము; రాహువు.
భుజగం నా. - పై -
భుజశాలి నా. బాహుబలం కలవాడు.
భుజాంతరం నా. రొమ్ము, వక్షస్థలం.
భుజాస్ఫాలనం నా. (భుజ+ఆస్ఫాలనం) జబ్బలను చరచుకోడం.
భుజించు క్రి. తిను; అనుభవించు. రూ. భుజియించు.
భుజుడు నా. భుజాలు కలవాడు.
భువనం నా. ప్రపంచం; లోకం; భూమి; నీరు, జలం; స్థానం, నివాస స్థానం, స్వర్గం.
భువనైక వి. (భువన+ఏక) లోకం అంతటికి ఒక్కటి ఐన.
భువి నా. భూమి, భూలోకం.
భూజం నా. చెట్టు, వృక్షం.
భూజాని నా. విష్ణువు; రాజు.
భూతదయ నా. ప్రాణుల మీద దయ.
భూతధాత్రి నా. భూమి.
భూతనాథుడు నా. శివుడు.
భూతాధిపతి నా. - పై -
భూతి నా. సంపద; పుట్టుక; క్షేమం; విభూతి.
భూదేవుడు నా. బ్రాహ్మణుడు.
భూధరం నా. పర్వతం.
భూనభోంతరం నా. భూమి ఆకాశాల మధ్యభాగం.
భూపాలుడు నా. రాజు.
భూపుత్రి నా. సీత.
భూమిక నా. మారు వేషం; రచన; నేపథ్యం; పూర్వ రంగం.
భూమిధరం నా. పర్వతం.
భూమిసురుడు నా. బ్రాహ్మణుడు.
భూయిష్ఠ వి. విస్తృతమైన, ఎక్కువగా కూడుకొన్న. (కొన్ని రచనలు సమాస పద భూయిష్ఠమై ఉంటాయి.)
భూరి వి. అధికమైన; పెద్ద, గొప్ప. (భూరి విరాళం)
భూరుహం నా. భూమి మీద మొలిచేది, చెట్టు, వృక్షం. ప. మహీరుహం.
భూవల్లభుడు నా. రాజు, భూపతి.
భూవరుడు నా. రాజు.
భూష నా. అలంకారం, నగ, సొమ్ము.
భూషణం నా. - పై -
భూషిత వి. అలంకరింపబడిన.
భూసురుడు నా. బ్రాహ్మణుడు.
భృంగం నా. తుమ్మెద. ప. భ్రమరం.
భృకుటి నా. కనుబొమ ముడి. రూ. భ్రుకుటి.
భృగునందనుడు నా. పరశురాముడు; శుక్రుడు.
భృగువాసరం నా. శుక్రవారం.
భృగువు నా. భృగుమహర్షి; జమదగ్ని మహర్షి; శుక్రుడు; శివుడు.
భృత వి. పోషింపబడిన; వహింపబడిన; పూర్ణమైన.
భృతి నా. పోషించడం; వహించడం; కూలి, జీతం.
భృత్యుడు నా. సేవకుడు; పోషింపదగినవాడు.
భేదం నా. చీల్చడం, పగులగొట్టడం; విభాగం, విభజనం; తారతమ్యం, అంతరం; మార్పు.
భేదక వి. పగులగొట్టే, చీల్చే, విడదీసే.
భేదనం నా. చీల్చడం, పగులగొట్టడం, విడదీయడం.
భేదించు క్రి. బద్దలుచేయు; వేరుచేయు.

భేదిల్లు క్రి. పగులు, బద్దలగు; పెల్లగిల్లు.
భేషజ వి. ఆరోగ్యకరమైన.
భేషజం నా. మందు, ఓషధి; సుఖం; దంబం, దర్పం.
భైరవ వి. భీకరమైన.
భోగం నా. తినడం, తిండి; సుఖం; దుఃఖం; పరిపాలన; భోజనం; ఫణం, పడగ; ధనం; రాజ్యం; వెలయాలికి ఇచ్చే డబ్బు; దేవాలయాల్లో నైవేద్యానికి భక్తులు చేయించే ఫలహారాలు.
భోగట్టా నా. సమాచారం; వివరాలు; విషయం.
భోజనం నా. (వి.) బోనం.
భౌగోళిక వి. భూగోళానికి సంబంధించిన, భూభాగ పరమైన, కనిపించే ప్రపంచం ఆధారంగా గల.
భౌతిక వి. భూతసంబంధమైన, పదార్థ సంబంధమైన, కనబడుతున్న.
భౌముడు నా. అంగారకుడు; నరకాసురుడు.
భ్రమ నా. తిరగడం, చలనం; చుట్టూ తిరగడం, గుండ్రంగా తిరగడం; సుడిగాలి; లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు భావించడం.
భ్రమణం నా. తిరగడం; చలనం, కదలిక; స్థైర్యం లేమి, వణకు.
భ్రమరం నా. తుమ్మెద, గండు తుమ్మెద; కులాల చక్రం, కుమ్మరి సారె.
భ్రమరి నా. ఆడు తుమ్మెద; లక్క
భ్రమించు క్రి. తిరుగు, పరిభ్రమించు; ఆశ పెట్టు, భ్రమపెట్టు. రూ. భ్రమియించు.
భ్రమింపజేయు క్రి. నమ్మింపజేయు.
భ్రష్ట వి. జారిన; చెడిన.
భ్రష్టుడు నా. చెడినవాడు; వెలివేయ బడినవాడు.
భ్రాంతి నా. భ్రమ, తిరగడం; కోరిక, వాంఛ; పొరపాటు.
భ్రాజిత వి. ప్రకాశించే.
భ్రాజిల్లు క్రి. ప్రకాశించు.
భ్రాజిష్ణువు నా. ప్రకాశించేది, దేదీప్యమానమైనది.
భ్రాత నా. తోబుట్టువు, సోదరుడు. ప. భ్రాతృడు.
భ్రాతలు నా. సోదరీ సోదరులు.
భ్రుకుటి నా. కనుబొమ ముడి. రూ. భృకుటి, భ్రూముడి.
భ్రూకుటి నా. - పై -
భ్రూణ నా. చూలాలు.
భ్రూణం నా. గర్భం; గర్భంలో ఉన్న బిడ్డ.
భ్రూణహత్య నా. భ్రూణాన్ని చంపడం; కడుపు దింపడం; గర్భస్రావం చేయడం.
భ్రూవు నా. కనుబొమ.

మంకుతనం నా. పెంకితనం, మొండితనం
మంగలం నా. శుభం; క్షేమం; శుభ సమయం; శుభ కార్యం. రూ. మంగళం.
మంగల స్నానం నా. శుభస్నానం, పెండ్లి మొ। శుభ సమయాల్లో చేసే స్నానం. రూ. మంగళ స్నానం.
మంచంపట్టు క్రి. వ్యాధిగ్రస్తుడగు.
మంజరి నా. పూలగుత్తి, పుష్పగుచ్ఛం; మౌక్తికం, ముత్యం. రూ. మంజరం.
మంజీరం నా. నూపురం, కాలి అందె.
మంజు వి. మృదువైన; మనోహరమైన; శ్రావ్యమైన.
మంజుభాషి నా. శ్రావ్యంగా మాట్లాడేవాడు.
మంజుభాషిణి నా. శ్రావ్యంగా మాట్లాడేది.
మంజుల వి. మనోజ్ఞమైన, అందమైన, శ్రావ్యమైన; మృదువైన.
మంజూష నా. పేటిక, పెట్టె; శిల, రాయి.
మంజూరు నా. అనుమతి.
మండన వి. అలంకరించే మండనం. నా. అలంకారం, అలంకరించడం, భూషణం.
మండపం నా. చావడి; ఇల్లు; శుభకార్యాలు జరిపే వేదిక (దేవతామండపం, వివాహమండపం). రూ. మంటపం.
మండలి నా. సంఘం, సమూహం; బింబం; సూర్యుడు; గరిక.
మండిపడు క్రి. ఎక్కువగా కోపించు.
మండిపోవు క్రి. కోపించు, ఆగ్రహించు; జ్వలించు, కాలిపోవు.
మండూకం నా. కప్ప.
మంద్రాటం నా. పెనగులాట; సంతాపం.
మంద్రాడు క్రి. పెనగులాడు; శ్రమపడు, బాధనొందు.
మంత్రం నా. జపించదగిన అక్షర సముదాయం; వేదం; ఆలోచన; రహస్యం; ఇంద్రజాల విద్య.
మంథనం నా. కవ్వం; మథించడం, తరచడం, చిలకడం.
మంద వి. మెల్లనైన, నెమ్మదైన. నా. పశువుల సమూహం; గొల్లపల్లె.
మందం నా. బలుపు, దళసరైనది, లావైనది.
మందగించు క్రి. మందమగు, తగ్గు. రూ. మందగిల్లు.
మందడి నా. గుర్రపుశాల.
మందభాగ్యుడు నా. దురదృష్టవంతుడు, అదృష్టం లేనివాడు.
మందమతి నా. తెలివి తక్కువది/వాడు.
మందలించు క్రి. బుద్ధి చెప్పు, నిర్ధారణచేసి చెప్పు; చీవాట్లు పెట్టు; హెచ్చరించు; విన్నవించు.
మందసమీరణం నా. పిల్లగాలి, నెమ్మదైన గాలి.
మందస్మితం నా. చిరునవ్వు.
మందహాసం నా. – పై –
మందాకిని నా. గంగ, ఆకాశ గంగ.
మందాక్షం నా. సిగ్గు, లజ్జ.
మందుడు నా. శని; యముడు; మూఢుడు; అల్పుడు; అసమర్థుడు.
మకరం నా. మొసలి; కుబేరుని నవ నిధులలో ఒకటి.
మకరందం నా. పూదేనె.
మకర కుండలం నా. మకరంలా ఉండే చెవి ఆభరణం.
మకర కేతనుడు నా. మన్మథుడు. రూ. మకర కేతువు.

మకర తోరణం నా. మొసలి రూపంలా చేసిన తోరణం, ఆలయాలలో దేవతా విగ్రహాల మీద ఉండే తోరణం.
మకర ధ్వజుడు నా. మన్మథుడు.
మకర వాహనుడు నా. వరుణుడు.
మకరాంకుడు నా. మన్మథుడు.
మకుటం నా. కిరీటం.
మక్కువ నా. ఇష్టం; ప్రేమ, కూరిమి; వాత్సల్యం; వలపు; స్నేహం; కుతూహలం.
మక్షిక నా. ఈగ.
మఖ నా. యజ్ఞం; ఒక నక్షత్రం. రూ. మఖం.
మగటిమి నా. శౌర్యం, పౌరుషం, పరాక్రమం; మగతనం.
మగరాయి నా. వజ్రం.
మగిడించు క్రి. మరలించు, తిప్పు; ఆపు, నివారించు. రూ. మగుడించు, మగుచు.
మగుడు క్రి. మరలు, వెనకకు మరలు; తిరిగివచ్చు, అభిముఖమగు; క్రమ్మరు, తిరుగు; పోవు, తొలగు; ముకుళించుకొను.
మగువ నా. స్త్రీ. ప. పడతి, ఇంతి, వనిత.
మగ్న వి. మునిగిన.
మఘం నా. యజ్ఞం.
మఘవుడు నా. ఇంద్రుడు. ప. మఘవానుడు, మఘవంతుడు.
మచ్చిక నా. వలపు, మోహం; ప్రేమ; చనువు; ఆసక్తి; భ్రాంతి.
మచ్చికచేయు క్రి. లోబరుచుకొను, వశపరుచుకొను.
మచ్చు నా. నికషోపలం, గీటురాయి; విధం, రీతి; పరీక్ష లేదా పరిశీలనకు తెచ్చేది.
మచ్చెం నా. చేప, మీనం. (ప్ర.) మత్స్యం.
మచ్చెకంటి నా. మీననేత్రి, స్త్రీ.
మజ్జనం నా. స్నానం; మునగడం.
మటుమాయం వి. (మాయం+మాయం) మిక్కిలి టక్కరి అయిన; అదృశ్యమైన; కానరాని. నా. మిక్కిలి మోసం, మాయ, కనిపించకుండా చేయడం.
మట్టం వి. సమానమైన; పొట్టి అయిన; అల్పమైన, తక్కువైన. నా. కొలది, మితి.
మట్టమధ్యాహ్నం నా. (మధ్యాహ్నం+మధ్యాహ్నం) పగటి నడిమి భాగం.
మట్టలు నా. కొమ్మలు, శాఖలు; కొబ్బరి మొ॥ చెట్ల ఆకులు.
మట్టికరుచు క్రి. కష్టాలపాలగు; హీనస్థితికి పోవు; ఓడిపోవు. (పోరులో ఎదుటి పక్షాన్ని మట్టికరిపించాలని చూస్తారు)
మట్టికొట్టుకుపోవు క్రి. చితికిపోవు, హీనస్థితికి పోవు; దరిద్రుడగు. (నీతిలేనివాడు మట్టికొట్టుకుపోతాడు)
మట్టుపడు క్రి. అణగారిపోవు.
మట్టుపెట్టు క్రి. అణచు; చంపు; నశింపజేయు; సమాధానపరచు; కుదురుపరుచు.
మడగు క్రి. తగ్గు; అడగు; నమ్రత నొందు; వంగు. రూ. మడుగు, మణగు.
మడతి నా. వనిత, స్త్రీ. రూ. మడది.
మడమర తిప్పని వి. వెనుదిరగని, ఓటమి లేని. (బ్రిటిషువారిపై అల్లూరి సీతారామరాజు మడమ తిప్పని పోరాటం చేశాడు.)
మడవు క్రి. వెనుదీయు, జంకు; విముఖమవు; మళ్ళు; కొరగాకపోవు; పెడమొగమవ్వు.
మడియు క్రి. చచ్చు, నశించు, చెడు.
మడివాలు నా. చాకలి. రూ. మడేలు.
మడిసంది నా. చంక, కక్షం.
మడుగు నా. కొలను, సరస్సు; ఏటి నడుమ లోతైన చోటు, హ్రదం. రూ. మడువు.

మణిమయ వి. మణులతో కూడిన.
మణుగు నా. బరువును తూచే ప్రమాణం, ఎనిమిది వీసెలు.
మత్ వి. నా; మా. (మత్పుణ్యం)
మతం నా. ఆశయం; అభిప్రాయం, దృక్పథం; ఇచ్ఛ; జ్ఞానం.
మతకం వి. కపటమైన; మాయగల; తెలివైన. నా. కపటం; మాయ; మర్మం; మంచి బుద్ధి, తెలివి.
మతకరి నా. మాయావి; తెలివైనవాడు.
మతల్లి వి. ప్రశస్తమైన, శ్రేష్ఠమైన. (నదీమతల్లి.) ప. మతల్లిక.
మతాంతీకరణం నా. వేరొక మతంలోకి మారడం.
మతావలంబకుడు నా. మతాన్ని అనుసరించేవాడు.
మతి నా. బుద్ధి, జ్ఞానం; ఇచ్ఛ, కోరిక.
మత్కుణం నా. నల్లి; దంతాలు లేని ఏనుగు; దున్నపోతు; కొబ్బరిచెట్టు.
మత్త వి. మత్తెక్కిన, మదించిన.
మత్తకాసిని నా. స్త్రీ, ఉత్తమ స్త్రీ.
మత్తవారణం నా. మదపు టేనుగు.
మత్తిల్లు క్రి. మదించు; పరవశమగు.
మత్తుడు నా. మదించినవాడు.
మత్సరం నా. అసూయ; ద్వేషం; గర్వం; లోభం; క్రోధం.
మథనం నా. చిలకడం, త్రచ్చడం; (క్షీరసాగర మథనం, మేఘమథనం).
మద వి. మదించిన.
మదం నా. గర్వం, అహంకారం; ఏనుగు కొవ్వు; మద్యం; గంధం.
మదజలం నా. మదపు టేనుగుల గండ స్థలం నుంచి కారే జలం.
మదనుడు నా. మన్మథుడు.
మదమడగు క్రి. బలహీనమగు.
మదమడచు క్రి చంపు. రూ. మదమడిగించు.
మదిరాక్షి నా స్త్రీ
మదీయ నా. నా; మా.
మదేభం నా. మదపు టేనుగు.
మదోత్కటం నా. - పై -
మధుకరం నా. తుమ్మెద. ప. భ్రమరం.
మధునిషూదనుడు నా. విష్ణువు.
మధుపం నా. తుమ్మెద.
మధుమాసం నా. వసంతకాలం.
మధుర వి. తియ్యనైన; ఇంపైన, మనోహరమైన; శోభనమైన.
మధురాతిమధురం నా. మిక్కిలి తియ్యనైనది.
మధురిపుడు నా. విష్ణువు. రూ. మధురిపువు.
మధువ్రతం నా. తుమ్మెద, మధుపం.
మధ్యందినం నా. మధ్యాహ్నం, పట్టపగలు.
మనఃపద్మం నా. పద్మం వంటి మనస్సు.
మననం నా. ఆలోచన, తలపోయడం; ధ్యానం, యోచన; తెలివి, జ్ఞానం.
మననీడు క్రి. ఉండనీయడు, బతకనీయడు.
మనము నా. హృదయం, మనస్సు.
మనవి నా. విన్నపం, విజ్ఞప్తి.
మనసగు క్రి. కోరిక కలుగు, అపేక్ష జనించు.
మనసిజుడు నా. మన్మథుడు, మనోభవుడు.
మనసు నా. చిత్తం, ఉల్లం; అనురాగం, వలపు; కోరిక, అభిలాష; అభిప్రాయం, ఉద్దేశం. రూ. మనస్సు.
మనసుపెట్టు క్రి. ఏకాగ్రత కలిగి ఉండు.
మనసులో మెదలు క్రి. ఎప్పుడూ జ్ఞాపకం వచ్చు, మరచిపోలేకపోవు.
మనసు విరుగు క్రి. విరక్తి చెందు, విముఖత కలుగు.
మనస్కరించు క్రి. ఇష్టమగు, సమ్మతిఅవు (చెడ్డపని చేయడానికి ఎవరికీ మనస్కరించదు); మనస్సులో ఉంచు.

మనస్తాపం నా. మానసిక బాధ; పశ్చాత్తాపం.
మనస్వి నా. ప్రశస్తమైన మనస్సు కలది/వాడు; విద్వాంసుడు.
మనస్విని నా మంచి మనస్సు కలది, స్త్రీ; దుర్గ, పార్వతి.
మనికి నా. బ్రతుకు, జీవనం; ఉనికి; చోటు; నెలవు.
మనీష నా. తెలివి, బుద్ధి.
మనీషి నా. తెలివిగలది/వాడు; పండితుడు.
మను క్రి. జీవించు, బతుకు; వర్ధిల్లు; ఒప్పు; వర్తించు.
మనుగడ నా. బతుకు, జీవనం.
మనుచు క్రి. బతికించు, జీవింపజేయు; పోషించు; రక్షించు, బ్రోచు. రూ. మంచు.
మనుజ నా. మనుష్య స్త్రీ.
మనుజాతుడు నా. మనిషి.
మనుపు క్రి. రక్షించు; పోషించు; బతికించు. నా. రక్షణ, కాపుదల.
మనోగతం నా. ఉద్దేశం, మనసులో ఉన్నది.
మనోజ్ఞ వి. మనోహరమైన, ఇంపైన, అందమైన, హృద్యమైన.
మనోభవుడు నా. మన్మథుడు.
మనోరథం నా. ఇచ్ఛ, కోరిక.
మనోరమ వి. మనోహరమైన, అందమైన, ఇంపైన. నా. అందమైనది.
మనోవేదన నా. మనస్సులోని బాధ.
మనోహర వి. మనస్సును హరించే, అందమైన.
మనోహారి నా. మనస్సును హరించేది, ఇంపైనది.
మన్నన నా. గౌరవం, సమ్మానం; ఆదరం; అనుగ్రహం, దయ.
మన్ననచేయు క్రి. గౌరవించు, సన్మానించు; ఆదరించు.
మన్నించు క్రి. గౌరవించు; క్షమించు; కరుణించు, అనుగ్రహించు.
మన్నీడు నా. సామంత రాజు; భూస్వామి, శ్రేష్ఠుడు.
మన్మథ నా. ఒక సంవత్సరం.
మన్మథుడు నా. రతీదేవి భర్త. ప. మరుడు, అనంగుడు.
మనఃప్రవృత్తి నా. మానసిక దృక్పథం.
మనఃకమలం నా. కమలం వంటి మనస్సు.
మనఃక్షోభ నా. మనోవ్యథ.
మనఃఖేదం నా. మనోవేదన.
మనఃఫలకం నా. మనస్సు.
మప్పు క్రి. అలవాటు చేయు.
మభ్యపెట్టు క్రి. ఉపాయంగా దాటవేయు; మోసగించు.
మమకారం నా. నాది నావాడు అనే భావం.
మయి నా. శరీరం. రూ. మై.
మయూఖం నా. కిరణం; కాంతి, వెలుగు; అందం; మంట, జ్వాల.
మయూరం నా. పాములను హింసించేది, నెమలి; నెమలి జుట్టు; కోడి.
మయూరి నా. ఆడు నెమలి.
మరందం నా. మకరందం, పూదేనె, పుష్పరసం
మరగు క్రి. మచ్చిక పడు; ఆసక్తమగు; అలవాటుపడు; స్వాధీనమగు; మోహించు, వలచు; అలవాటు చేసికొను; గ్రహించు; ఆశించు. రూ. మరుగు.
మరాళం నా. హంస.
మరియాద నా. మేర, హద్దు; కట్టుబాటు, ఒడంబడిక; న్యాయబుద్ధి;గౌరవం; హుందాతనం. రూ. మర్యాద.
మరీచి నా. కిరణం; వెలుగు, కాంతి; సూర్యుడు.
మరీచిక నా. ఎండమావి, మృగతృష్ణ; కాంతి.
మరుగు క్రి. చాటగు, దాగు; సలసల కాగు. నా. దాపరికం, చాటు; దాచేది, కప్పేది. రూ. మరువు.

మరుగుజొచ్చు క్రి. శరణుపొందు.
మరుగుపెట్టు క్రి. దాచు, కప్పిపుచ్చు.
మరుడు నా. మన్మథుడు. ప. మారుడు.
మరుత్తు నా. వాయువు, గాలి, పర్వత శిఖరం; దేవత, వేలుపు.
మరుత్పథం నా. వాయు మార్గం; ఆకాశం.
మరుత్వంతుడు నా. ఇంద్రుడు; మేఘుడు; హనుమంతుడు.
మరుద్వాహం నా. ధూమం, పొగ; అగ్ని.
మరున్నగం నా. (మరుత్+నగం) దేవతావృక్షం.
మరులు నా. మోహం, వలపు, ప్రేమ; అజ్ఞానం; పిచ్చి, ఉన్మాదం.
మరువు నా. మరుగు.
మర్కటం నా. కోతి, వానరం; సాలెపురుగు.
మర్కుడు నా. బ్రహ్మ; చంద్రుడు; సూర్యుడు.
మర్త్యుడు నా. మానవుడు.
మర్మం నా. ఆయువుపట్టు; గూఢార్థం, రహస్యం, గుట్టు.
మర్మజ్ఞుడు నా. రహస్యం తెలిసినవాడు.
మర్యాద నా. పొలిమేర, హద్దు; కట్టుబాటు, నీతి పద్ధతి; ఒప్పుదల, ఒడంబడిక; న్యాయ మార్గంలో ఉండడం; గౌరవం, సన్మానం, హుందాతనం. రూ. మరియాద.
మల నా. పర్వతం, కొండ. (తిరుమల)
మలపు క్రి. వెనుకకు తిప్పు, మరలించు. రూ. మలుపు.
మలపుతిప్పు క్రి. వెనుకకు తిప్పు; పక్కకు తిప్పు; అభివృద్ధికర దిశగా మార్పుచెందించు.
మలయమారుతం నా. చల్లని గాలి.
మలయవాసిని నా. దుర్గ.
మలయానిలం నా. (మలయ+అనిలం) మలయ పర్వతం మీద నుంచి వీచేగాలి, దక్షిణపు గాలి, చల్లని గాలి.
మలయు క్రి. వ్యాపించు; పోటీపడు; పోరాడు; కదులు; వీచు; తిరుగు; బాధపడు; తపించు; పెనగు.
మలహరుడు నా. శివుడు.
మలినం నా. మురికైనది; పాపం గలది.
మల్లడిగొను క్రి. పెనగొను; ఒకదానితో మరొకటి కలియు; వ్యాపించు; విజృంభించు; గుమిగూడు; అధికమగు; అతిశయించు; పరితపించు.
మశకం నా. దోమ; నీటితిత్తి, తోలుతో చేసిన నీటి సంచి.
మసకబడు క్రి. కాంతి హీనమగు.
మసకబారు క్రి. కాంతి తగ్గుదల మొదలగు.
మసగు క్రి. విజృంభించు, చెలరేగు.
మసనం నా. శ్మశానం; మార్పు; ఒక ఓషధి.
మసిపూసి మారేడుకాయచేయు క్రి. పైకి తెలియకుండా మోసం చేయు.
మసృణ వి. స్నిగ్ధమైన, చిక్కని; మెత్తని, మృదువైన; మనోహరమైన, ఇంపైన, శ్రావ్యమైన.
మస్తకం నా. శిరస్సు, తల.
మస్తిష్కం నా. మెదడు.
మస్తు నా. మత్తు, మదం.
మహజరు నా. వినతిపత్రం.
మహత్ వి. గొప్పదైన, పెద్దదైన; సమృద్ధమైన, అధికమైన; పవిత్రమైన, పుణ్యమైన.
మహతి నా. ఒక రకపు వీణ; నారదుని వీణ.
మహత్త్వం నా. గొప్పతనం, పెద్దతనం; సామర్థ్యం, బలం; ఉన్నత స్థితి, ఔన్నత్యం.
మహనీయుడు నా. ఘనుడు, గొప్పవాడు.
మహర్షి నా. (మహా+ఋషి) గొప్ప యోగి.
మహాత్ముడు నా. (మహా+ఆత్ముడు) గొప్పవాడు. రూ. మహాత్మ.

మహానసం నా. వంటిల్లు.
మహి వి. గొప్పదైన. నా. భూమి; గోవు; వాక్కు
మహిత వి. గౌరవింపబడిన, పూజింపబడిన.
మహితం నా. కైలాసపర్వతం.
మహితాత్ముడు నా. గొప్పదైన ఆత్మ గలవాడు
మహిమ నా. గొప్పతనం. రూ. మహిమం.
మహిషం నా. ఎనుబోతు, దున్న.
మహిషధ్వజుడు నా. యముడు.
మహిషవాహనుడు నా. - పై -
మహిషి నా. పట్టపుదేవి; ఎనుము, బర్రె.
మహిళ నా. స్త్రీ. ప. వనిత, పడతి, నారి.
మహీజ నా. భూపుత్రి, సీత.
మహీజం నా. వృక్షం, చెట్టు; అల్లం.
మహీతలం నా. భూప్రదేశం, భూమి.
మహీధరం నా. పర్వతం.
మహీపతి నా. రాజు, భూభర్త.
మహీభృతం నా. పర్వతం.
మహీభృతుడు నా. రాజు, భూ భర్త.
రూ. మహీభృత్తు.
మహీరాజ్యం నా. భూమండలం.
మహీరుహం నా. చెట్టు, భూజం.
మహీసురుడు నా. బ్రాహ్మణుడు, భూసురుడు.
మహేశ్వరుడు నా. (మహా+ఈశ్వరుడు) పరమేశ్వరుడు.
మహోగ్ర వి. (మహా+ఉగ్ర) ఎక్కువ తీక్షణమైన, ఎక్కువ క్రూరమైన.
మహోజ్వల వి. మిక్కిలి ఉజ్వలమైన, ఎక్కువ ప్రకాశం కల.
మహోదయం నా. గొప్ప అభివృద్ధి, చాల శ్రేయస్సు; మోక్షం.
మహోన్నత వి. మిక్కిలి ఉన్నతమైన, చాలా ఎత్తైన.
మహోరగం నా. గొప్పపాము, పెద్దపాము.
మహౌషధం నా. (మహా+ఔషధం) గొప్ప మందు; అల్లం; వెల్లుల్లి; శొంఠి.

మా నా. లక్ష్మి; జనని, తల్లి. అ. వద్దు.
మాంగల్య వి. శుభప్రదమైన.
మాంగల్యం నా. శుభం; అభివృద్ధి; తాళిబొట్టు.
మాంద్యం నా. జడత్వం; తెలివి తక్కువ, బుద్ధి హీనత; మెల్లన, సోమరితనం; దౌర్బల్యం; అనారోగ్యం.
మాకందం నా. మామిడి చెట్టు; తియ్యమామిడి.
మాగన్ను వి. నిద్రరాబోతున్న, నిద్రకోసం కళ్లు మూతబడుతున్న.
మాగు క్రి. ఎక్కువగా పండు. నా. నలుపు, మాలిన్యం.
మాటకారి నా. చమత్కారంగా మాట్లాడేవాడు; గడుసుగా మాట్లాడేవాడు.
మాటకారితనం నా. చక్కగా మాట్లాడడం; నొచ్చుకొనేటట్లు మాట్లాడే స్వభావం; ఎవ్వరిని లెక్కచేయకుండా మాట్లాడడం, దురుసుగా మాట్లాడడం.
మాటపడు క్రి. నింద పొందు.
మాటయిచ్చు క్రి. వాగ్దానం చేయు.
మాడపట్టు నా. తలపైని మధ్యస్థానం, బ్రహ్మరంధ్రం;
మాడికి నా. విధం, రీతి, పోలిక, వలె. రూ. మాడ్కి
మాతంగం నా. ఏనుగు.
మాతలి నా. ఇంద్రుని సారథి.
మాతాపితలు నా. తల్లిదండ్రులు.
మాతామహి నా. తల్లి తల్లి, అమ్మమ్మ.
మాతామహుడు నా. తల్లి తండ్రి, తాత.
మాతామహులు నా. అమ్మమ్మ తాత.
మాతులి నా. మేనమామ భార్య.
మాతులుడు నా. మేనమామ.
మాతృక నా. తల్లి; దాది; పార్వతి; వర్ణమాల; మూలగ్రంథం; బ్రాహ్మి మొ॥ సప్తమాతృకలు.

మాతృభాష నా. సహజభాష. (బాల్యదశలో తాను ఎదుగుతున్న సమాజానికి చెందిన భాష ఆ వ్యక్తి మాతృభాష.)
మాతృభూమి నా. జన్మభూమి.
మాత్రపితలు నా. తల్లిదండ్రులు.
మాత్సర్యం నా. అసూయ, ఓర్వలేనితనం.
మాదృశుడు నా. నావంటివాడు, నన్ను పోలినవాడు.
మాద్రేయులు నా. మాద్రి కొడుకులు. (నకులుడు, సహదేవుడు.)
మాధవసేవ నా. భగవంతునికి చేసే పూజ.
మాధుకర వి. మధుకర సంబంధమైన, తేనెటీగను పోలిన; భిక్షమెత్తుకొనే.
మాధురి నా. మాధుర్యం; కల్లు.
మాధుర్యం నా. తీపు, తీయదనం; ఆకర్షకమైన అందం; ఒక కావ్య గుణం.
మాధ్యందిన వి. మధ్యాహ్న సంబంధమైన.
మాధ్యాహ్నిక వి. - పై -
మానం నా. గౌరవం; ఆత్మాభిమానం; పౌరుషం; కొలవడం; లెక్కించడం, గుణించడం; ప్రమాణం.
మాననీయ వి. మన్నింపదగిన, గౌరవింపదగిన.
మానరేఖ నా. ఆత్మాభిమాన సంకేతం.
మానవహారం నా. దండ ఆకారంలో మనుష్యులు నిలబడడం.
మానవాతీత వి. మానవశక్తికి మించిన, దివ్యమైన.
మానస వి. మనస్సుకు సంబంధించిన; భావగర్భితమైన.
మానసం నా. మనస్సు.
మానికం నా. (ప్ర.) మాణిక్యం.
మానిత వి. గౌరవింపబడిన, మన్నింపబడిన.
మానిని నా. స్త్రీ, ఆత్మాభిమానం గల స్త్రీ.
మాను నా. చెట్టు రూ. మ్రాను.
మాన్య వి. మన్నింపదగిన.
మాన్యం నా. గౌరవపూర్వకంగా దానమిచ్చిన భూమి.
మాన్యుడు నా. గౌరవింపదగినవాడు.
మామక వి. నా; మా; మదీయ. (మామకాగమనం)
మామకీన వి. - పై -
మాయ నా. దంభం; వంచన, మోసం; గారడి విద్య, ఇంద్రజాలం మొ। వాటివల్ల కల్గిన భ్రాంతి; అసత్యం, యధార్థం కానిది; అవిద్య. (వేదాంతానికి సంబంధించినది)
మాయావి నా. మోసం చేసేవాడు.
మాయి నా. గారడివాడు; మోసకారి; బ్రహ్మ; మన్మధుడు; అగ్ని; శివుడు.
మాయికుడు నా. ఇంద్రజాలికుడు; మోసగాడు, మాయలు పన్నేవాడు.
మారకుడు నా. మన్మథుడు, మరుడు.
మారట నా. ప్రతిరూపం, ప్రతికూలం.
మారణం నా. చంపడం.
మారాం నా. పెంకితనం, గారాబంతో కూడిన పట్టుదల.
మారాకు నా. రెండో ఆకు, తర్వాత మొలిచిన కొత్త ఆకు; పల్లవించడం, చిగురించడం.
మారాకువేయు క్రి. చిగురించు, ఎదుగు, రెండవ ఆకు తొడుగు; అభివృద్ధి చెందు.
మారాముళ్లు నా. చిక్కులు, తంటాలు, గొడవలు, తగాదాలు.
మారుడు నా. మన్మధుడు.
మారుతం నా. గాలి, వాయువు.
మారుతాత్మజుడు నా. (మారుత+ఆత్మజుడు) వాయుదేవుని కొడుకు ఆంజనేయుడు.
మారుతాశనం నా. (మారుత+అశనం) వాయువు ఆహారంగా గలది, పాము.

మారుతి నా. హనుమంతుడు; భీముడు.
మారుపేరు నా. మరో పేరు, పర్యాయ నామం.
మార్కొను క్రి. ఎదుర్కొను, ప్రతిఘటించు.
మార్గం నా. దారి, తోవ; ఉపాయం.
మార్గణ నా. యాచన, యాచించడం, అర్థించడం; వెదకడం.
మార్గణం నా. యాచించడం; వెదకడం; బాణం, అమ్ము.
మార్గణుడు నా. వెదకేవాడు; అడిగేవాడు.
మార్గదర్శకుడు నా. దారిచూపేవాడు; ముందుకు నడిపించేవాడు.
మార్జాలం నా. పిల్లి.
మార్తాండుడు నా. సూర్యుడు.
మార్తుడు నా. శత్రువు, వైరి, పగతుడు.
మార్దవం నా. మృదుత్వం, మెత్తదనం; సాధుత్వం, నెమ్మది.
మార్మొగం నా. పెడ మొగం, పరాఙ్ముఖం.
మాలి క్రి. విడిచి, వదిలి.
మాలిక నా. పూలదండ; వరుస, పంక్తి; హారం, సరి; విరజాజి; కూతురు.
మాల్యం నా. పువ్వు; పూలదండ.
మాసం నా. నెల; చంద్రగ్రహం.
మించు క్రి. ప్రకాశించు, శోభించు; ఒప్పు; పెరుగు; అతిక్రమించు; జయించు. వి. గొప్పదైన, మెరిసే దైన. నా. పెంపు, ఆధిక్యం; కాంతి; కిరణం.
మించుబోడి నా. స్త్రీ.
మింటను క్రి. ఆకాశంలో.
మిండడు నా. విటుడు.
మిక్కుటం వి. మిక్కిలి, అధికమైన; శ్రేష్ఠమైన.
మిటారం నా. అతిశయం, విలాసం.
మిడిమేలం నా. గర్వం, మిడిసిపాటు.
మిడుచు క్రి. (వేళ్లు) విరుచు; ద్రవాన్ని బొట్టు బొట్టుగా విడుచు.
మిత వి. పరిమితిగల, కొంచెమైన.
మిత్రం నా. స్నేహితుడు.
మిత్రత్వం నా. స్నేహం, మైత్రి.
మిత్రభేదం నా. స్నేహం చెడగొట్టడం.
మిత్రలాభం నా. స్నేహితులను సంపాదించడం, మైత్రి కూర్చడం.
మిత్రుడు నా. స్నేహితుడు; సూర్యుడు.
మిథునం నా. ఆలుమగల జత, దంపతులు; కవలు; ఒక రాశి.
మిథ్య నా. అసత్యం; అశాశ్వతం; మోసం.
మిథ్యాచారం నా. చెడునడవడి.
మిథ్యావచనం నా. అసత్య వాక్కు
మిన్న వి. గొప్ప; ఎక్కువ; శ్రేష్ఠమైన, ప్రశస్తమైన. నా. మణి, రత్నం; కాంతి; ధనం; భూషణం.
మిన్నక క్రి.వి. అప్రయత్నంగా; నిష్కారణంగా; నిష్ప్రయోజనంగా; ఏమీచేయక; సులభంగా; మాట్లాడక.
మిన్నకుండు క్రి. మాట్లాడకుండా ఉండు.
మిన్ను నా. ఆకాశం. ప. గగనం.
మిన్నుముట్టు క్రి. ఆకాశం వరకు వ్యాపించు; ఉప్పొంగు, అతిశయించు.
మిన్నులువద్దచోటు నా. ఆకాశం వాలిన చోటు, భూమి ఆకాశం కలిసినట్లు కనపడే చోటు; అతిదూర ప్రదేశం.
మిన్ను విరిగి మీదపడు క్రి. ఎక్కువగా బాధ్యతలు మోయవలసివచ్చు; విపత్తు కలుగు. (కొందరు మిన్ను విరిగి మీద పడుతున్నా ఏమాత్రం చలించరు.)
మిన్నేరు నా. ఆకాశ గంగ.
మిరాసి నా. వంశ పారంపర్యంగా వచ్చిన హక్కు లేదా ఆస్తి.
మిరాసిదారు నా. వంశ పారంపర్యంగా వచ్చిన హక్కు కలవాడు.

మిరుమిట్లుగొను క్రి. ఎక్కువ కాంతినిచూడడం చేత కళ్లు చెదరు, కన్నులు చీకట్లు కమ్ము, చూపు చలించు.
మిత్రు నా. మిట్ట ప్రదేశం.
మిష నా. నెపం; కపటం.
మిసిమి వి. నున్నని; తళతళలాడే; స్నిగ్ధమైన. నా. లావణ్యం; కాంతి; నవనీతం, వెన్న; సంపద.
మిహిరుడు నా. సూర్యుడు.
మిళిందం నా. తుమ్మెద, భ్రమరం.
మిళిత వి. కూడుకొనిన, కలిసిన
మీనం నా. చేప, మత్స్యం.
మీనకేతనుడు నా. మన్మథుడు.
మీనమేషాలు లెక్కపెట్టు క్రి. ముహూర్తం కోసం ఎదురుచూచు, ఒక పనిని వెంటనే చేయకుండా ఆలోచనతో గడుపు, నిర్ణయం తీసుకోడంలో కాలక్షేపం చేయు.
మీను నా. చేప, మత్స్యం; జల జంతువు. బ. మీలు.
మీమాంస నా. లోతుగా ఆలోచించడం; పరిశోధన; షడ్దర్శనాలలో ఒకటి; ఏదీ తేల్చుకోలేని దశ (వాడు ఏం చెయ్యాలా అని మీమాంసలో పడ్డాడు.)
మీరు క్రి. అతిశయించు; ఒప్పు; కలుగు, జనించు; విజృంభించు; ఉల్లంఘించు, దాటు; నిరసించు; మించు, అతిక్రమించు.
ముంగడ నా. ముందుచోటు, ముందు
ముంగల నా. ముందుకాలం, తొల్లి, పురోభాగం.
ముంగాలు నా. కాలు ముందు భాగం.
ముంగిలి నా. ముని వాకిలి, ఇంటి ద్వారానికి ఎదురుగా ఉన్న ప్రదేశం, ఇంటి ముందరి స్థలం.
ముంచుకొచ్చు క్రి. మునగ జేయునట్లు వచ్చు, అనుకొంటున్న సంఘటన జరిగే సమయం సమీపించు. (పెళ్ళి ఘడియలు ముంచు కొస్తుంటే ఇంకా పనులు పూర్తి కాలేదు.)
ముంజేయి నా. మణికట్టు నుంచి మోచేయివరకు ఉండే చేయి భాగం.
ముందంజ నా. ముందడుగు.
ముందడుగు నా. ముందుకు ఉండడం, ముందుకు పోవడం; పని ప్రారంభించడం; అభివృద్ధి చెందడం.
ముందుచూపు నా. జరగబోవు దాని గురించి ముందుగానే ఊహించడం, రేపటి గురించి నేడే జాగ్రత్తపడడం.
ముకుందుడు నా. విష్ణువు.
ముకుదాడు నా. ఎడ్లకు ముక్కున గుచ్చే తాడు; కదలకుండా చేసే ఒక అడ్డంకి, ఒక పనిని చేయకుండా నిరోధించేది. (ఈ పనితో ఆయనకు ముకుదాడు వేసినట్లు అయింది).
ముకుబంటి నా. మనిషి నిలబడినపుడు ముక్కు వరకు ఉండేలోతు (ఇలాగే మోకాలి బంటి).
ముకుటం నా. కిరీటం; తురాయి; కొండ కొన, పర్వత శిఖరం.
ముకురం నా. అద్దం; మల్లికాలత.
ముకుళించు క్రి. మోడ్చు, సగం మూసుకొను.
ముక్కంటి నా. మూడు కన్నులు కలవాడు, శివుడు.
ముక్కిడి నా. ముక్కులేనిది/వాడు.
ముక్కున వ్రేలిడుకొను క్రి. విస్తుపోవు, ఆశ్చర్యపడు.
ముక్కుమీద కోపం నా. వేంటనే కోపం రావడం, క్షణాల్లో కోపం రావడం.
ముక్కూమొగం చూడక క్రి. మంచి చెడ్డలు ఆలోచించక; మొగమోటం లేకుండ, మర్యాద తెలియకుండ.
ముక్కోపం నా. వెంటనే వచ్చే కోపం. రూ. ముంగోపం

ముక్కోపి నా. ముక్కోపం కలవాడు, వెంటనే కోపించేవాడు.
ముక్త వి. విడువబడిన వదలిన.
ముక్తసంగుడు నా. సంసార బంధాన్ని విడిచిన వాడు, సన్యాసి.
ముక్తాఫలం నా. ముత్యం.
ముక్తాయింపు నా. ముగింపు.
ముక్తావళి నా. ముత్యాల హారం.
ముక్తి నా. విడుదల, స్వేచ్ఛ; మోక్షం.
ముఖం నా. మోము, తల ముందు భాగం; నోరు, మూతి; పురోభాగం, ముందుచోటు; ఇంటి గుమ్మం, గృహ ద్వారం; ప్రారంభం, మొదలు. (వి.) మొగం.
ముఖతః అ. నోటితో, నోటివెంట.
ముఖపద్మం నా. పద్మం వంటి ముఖం.
ముఖమార్జనం నా. ముఖం కడుక్కోడం.
ముఖాముఖీ అ. ఒకరి ఎదుట మరొకరు; సమక్షంలో, సమ్ముఖాన.
ముగ్గులోదింపు క్రి. కష్టాల్లో పడవేయు, పనిలో ప్రవేశపెట్టు.
ముగ్ధ వి. మూర్ఛపడిన, సొమ్మసిల్లిన; వివేకం లేని; చక్కని, సుందరమైన.
నా. ఒక శృంగార నాయిక.
ముగ్ధత్వం నా. చక్కదనం; అమాయకత్వం.
ముగ్ధుడు నా. లీనమైనవాడు, తన్మయుడు.
ముచ్చట నా. సల్లాపం, సంభాషణం; కోరిక; ప్రేమ; వృత్తాంతం; ఆనందం.
ముచ్చటపడు క్రి. కోరు, సంతోషించు, ఇష్టపడు.
ముచ్చటలాడు క్రి. సంతోషంతో మాట్లాడు, కబుర్లు చెప్పుకొను.
ముచ్చటించు క్రి. చెప్పు.
ముచ్చిచ్చు నా. యజ్ఞంలోని గార్హపత్యం ఆహవ నీయం దక్షిణాగ్ని అనే మూడు అగ్నులు, త్రేతాగ్నులు.
ముదం నా. సంతోషం.
ముదల నా. ఆజ్ఞ, ఉత్తరువు; లక్ష్యం, గురి.
ముదావహం నా. ఆనందం కలిగించేది.
ముదిత నా. స్త్రీ; సంతోషం, ఆనందం.
ముదితాత్ముడు నా. (ముదిత+ఆత్ముడు) సంతోషించిన ఆత్మ కలవాడు..
ముదిమి నా. ముసలితనం, వార్ధక్యం.
ముద్దరాలు నా. స్త్రీ, ముగ్ధ స్త్రీ.
ముద్దియ నా. స్త్రీ. రూ. ముదియ.
మునిగిపోవు క్రి. మునుగు; లీనమైపోవు (అతడు చదువులో మునిగిపోయాడు).
మునిత్రయం నా. సంస్కృతంలోని పాణిని, కాత్యాయనుడు పతంజలి అనే వ్యాకరణ కర్తల సముదాయానికి సంకేతం.
మునీంద్రుడు నా. (ముని+ఇంద్రుడు) మునిశ్రేష్ఠుడు.
మునుకడ అ. ముందుగా, తొలుదొల్త.
మునుపు అ. ముందు, పూర్వం, లోగడ.
మున్ను అ. – పై –. రూ. మున్
మున్నూరు నా. మూడు నూరులు.
మున్ముందు అ. ముందుముందు.
ముప్పంద్రు నా. ముప్పది మంది.
ముప్పది నా. మూడు పదులు.
ముప్పాతిక నా. మూడు పాతికలు.
ముప్పిడి వి. పెద్దదైన, పొడుగైన. నా. బాకు, కటారి.
ముప్పిరిగొను క్రి. పెనగొను, చుట్టుకొను; అతిశయించు.
ముప్పుతిప్పలుపెట్టు క్రి. కష్టాలు కలిగించు, ఇబ్బందులకు గురిచేయు.
ముప్పూట నా. మూడు పూటలు.
ముప్పేట వి. మూడు పేటలు గల; కొంత వరకు ముదిరిన (ఈ కొబ్బరి కాయలు ముప్పేటగా ఉన్నాయి).

ముభావం నా. ఉపేక్ష, పట్టించుకోకపోవడం.
ముముక్షువు వి. మోక్షమందు కోరిక గలవాడు; విడిచిపెట్టను ఇచ్ఛగలవాడు.
ముమ్మరం వి. అధికమైన, మిక్కుటమైన.
ముమ్మారు అ. మూడుమార్లు.
మురడించు క్రి. అతిశయించు.
మురద్విషుడు నా. మురారి, కృష్ణుడు.
మురిపం నా. చక్కదనం, సౌందర్యం; కులుకుదనం; సంతోషం. రూ. మురిపెం.
మురిసిపోవు క్రి. సంతోషపడు.
మురువు నా. సౌందర్యం, చక్కదనం, విలాసం; గర్వం; కాంతి; చేతి కడియం. రూ. మురుగు.
ములుచూపు క్రి. ముల్లు చూపు; త్రాసులో వేసిన వస్తువుల బరువును సూచించు; మొగ్గను చూపు; అతిశయించు.
ముల్లోకాలు నా. మూడులోకాలు.
ముప్వం నా. మృదుత్వం, మెత్తనిది.
ముప్వపు వి. మృదువైన.
ముష్కర వి. కఠినమైన, మొండిఐన.
ముష్కరాధముడు నా. మూర్ఖులలో ఎక్కువ మూర్ఖత్వం కలవాడు.
ముష్కరుడు నా. దుష్టుడు; మూర్ఖుడు.
ముష్టి నా. పిడికిలి; పిడికెడు బియ్యాన్ని దానం చెయ్యడం, బిచ్చం.
ముష్టింపచుడు నా. దరిద్రుడు, బిచ్చమెత్తుకొనే వాడు.
ముష్టిఘాతం నా. పిడికిటి దెబ్బ, గుద్దు.
ముష్టియుద్ధం నా. గుద్దులాట, పిడికిటి పోట్లతో చేసే యుద్ధం.
ముసరికొను క్రి. వ్యాపించు, చుట్టుకొను.
ముసరు క్రి. వ్యాపించు, పర్వు; పైబడు; కమ్ము. రూ. ముసురు.
ముసలం నా. రోకలి; నాశనం, కీడు.
ముసలంపుట్టు క్రి. అంతఃకలహాలు పుట్టు.
ముసురు నా. ఎడతెగని వర్షం.
ముస్తాబు నా. అలంకరణం.
ముహుర్ముహుః అ. (ముహుః+ముహుః) మాటిమాటికి.
ముహూర్తం నా. నిమేషకాలం, లిప్త; మంచి సమయం, సుముహూర్తం.
మూక నా. సేన, దండు; సమూహం; అల్లరి గుంపు
మూకుమ్మడిగా క్రి.వి. అందరు కలసిగట్టుగా, అందరు ఒక్కమాట మీద.
మూడుపూవులు ఆరుకాయలు నా. సమృద్ధితో ఉండడం, సుఖసంతోషాలతో ఉండడం. (కొందరి జీవితాలు మూడుపూవులు ఆరుకాయలుగా ఉంటాయి.)
మూఢనమ్మకం నా. గుడ్డి నమ్మకం.
మూణ్ణాళ్ళముచ్చట నా. తాత్కాలికం, కొద్దికాలం మాత్రమే ఉండే సంతోషం లేదా అనుభవం.
మూణ్ణాళ్ళు నా. మూడు రోజులు. రూ. మూన్నాళ్లు.
మూదల వి. ప్రమాణమైన, నిర్ణాయకమైన; సంబంధించిన.
మూర్కొను క్రి. ఆఘ్రాణించు, వాసన చూచు.
మూర్ఖుడు నా. తెలివి లేనివాడు, అవివేకి.
మూర్తీభవించు క్రి. ఆకృతి దాల్చు, రూపుకట్టు.
మూర్ధం నా. తల, శిరస్సు; నొసలు; శిఖరం, శిరోభాగం; ముఖ్యమైనది.
మూర్ధజం నా. తలవెంట్రుక, శిరోజం.
మూర్ధజుడు నా. జుట్టుకలవాడు.
మూర్ధన్య వి. తలపైనున్న; మూర్ధ స్థానమున పుట్టిన, ముఖ్యమైన, శ్రేష్ఠమైన.
మూర్ధన్యాలు నా. మూర్ధన్య స్థానంలో పుట్టిన వర్ణాలు (ఋౠటఠడఢణరషలు).

మూర్ధన్యుడు నా. శ్రేష్ఠుడు.
మూర్ధాభిషిక్తుడు నా. పట్టాభిషిక్తుడైనవాడు, రాజు.
మూల వి. మొదటిదైన. నా. దిక్కుల మధ్యమం; కోణం; కొప్పు; చాటు ప్రదేశం.
మూలం నా. వేరు; మొదలు; ఆధారం; పునాది; కారణం.
మూలకందం నా. వేరు దుంప; మూలాధారం, ప్రధానం.
మూలబడు క్రి. నిరుపయోగమగు (నా బండి మూలబడింది); ఆరోగ్యం చెడిపోవు. (ఆయన మూలబడ్డారు కదా!)
మూలభూతం నా. ప్రధాన ఆధారం.
మూల్యం నా. వెల, విలువ.
మూషకం నా. ఎలుక. రూ. మూషికం.
మూషక వాహనుడు నా. వినాయకుడు. రూ. మూషిక వాహనుడు.
మృగం నా. నాలుగు కాళ్ల జంతువు; లేడి; జింక; వేటాడదగిన జంతువు; కస్తూరి. (వి.) మెకం.
మృగతృష్ణ నా. ఎండమావులు, మరీచిక.
మృగనయన నా. లేడి కన్నులవంటి కన్నులు కలది, స్త్రీ. ప. మృగనేత్ర.
మృగనాభి నా. కస్తూరి.
మృగమదం నా. – పై –.
మృగయ నా. వేట.
మృగయుడు నా. వేటగాడు.
మృగరాజు నా. సింహం.
మృగాక్షి నా. (మృగ+అక్షి) లేడి కన్నుల వంటి కన్నులు కలది, స్త్రీ. ప. మృగనేత్ర.
మృగ్యం నా. వెదకదగినది, పరిశీలింపదగినది.
మృడాని నా. పార్వతి.
మృడుడు నా. శివుడు.
మృణాలం నా. తామరతూడు, బిసం.
మృణాలిని నా. పద్మలత, తామరతీగ; పద్మసమూహం.
మృణ్మయ వి. మట్టితో చేసిన.
మృతం నా. చావు, మరణం. రూ. మృతి.
మృతసంజీవని నా. చచ్చినవారిని బతికించే ఓషధి, అమృతం.
మృతి నా. చావు, మరణం.
మృత్తిక నా. మన్ను, భూమి. రూ. మృత్తు.
మృత్పిండం నా. మట్టిముద్ద.
మృత్యుంజయుడు నా. శివుడు; మృత్యువును జయించినవాడు; చావబోయి బతికినవాడు.
మృత్యుపాశం నా. యమపాశం.
మృత్యువాతబడు క్రి. మరణించు, చనిపోవు.
మృత్యువు నా. మరణం, చావు; యముడు; బ్రహ్మ; విష్ణువు; మాయ; మన్మథుడు, కామదేవుడు.
మృదంగం నా. మద్దెల; వెదురు; ధ్వని.
మృదు వి. మెత్తని, సరళమైన.
మృదుభాషి నా. నెమ్మదిగా మాట్లాడేది/వాడు; సౌమ్యంగా మాట్లాడేది/వాడు.
మృదుల వి. మృదువైన, లేతఅయిన, సుకుమారమైన.
మృదులం నా. జలం, నీరు.
మృదువు వి. మెత్తనైనది, సున్నితమైనది; సౌమ్యమైనది.
మృద్వీక నా. ద్రాక్ష. ప. మృద్వీ
మృష నా. అసత్యం.
మృష్ట వి. శుభ్రమైన; పవిత్రమైన మృష్టాన్నం. నా. రుచి కరమైన పదార్థాలతో కూడిన అన్నం.
మెండు వి. ఉన్నతమైన; ఎక్కువైన. నా. ఆధిక్యం; అతిశయం; విధం, రీతి; ఉద్ధతి, మిడిసిపాటు.

మెకం నా. నాలుగుకాళ్ల జంతువు, పశువు; జింక, లేడి. రూ. మెగం. (ప్ర.) మృగం.
మెత్త నా. దిండు, పరుపు, కాళ్లు తుడిచే పీచు.
మెత్తబడు క్రి. మృదువగు, బింకం వదలు; వశమగు; తగ్గు.
మెదపు క్రి. కదల్చు, చలింపజేయు, మెదలజేయు. రూ. మెదలించు.
మెదలు క్రి. కదలు.
మెదుగు క్రి. నలగు.
మెదుచు క్రి. నలగగొట్టు, మెత్తగాజేయు; మేదించు, మర్దించు; కలియగలుపు. రూ. మెదుపు.
మెయి నా. శరీరం, ఒడలు, మేను; భూమి; అ. కావ్యభాషలో తృతీయా విభక్త్యర్థంలో వచ్చే ప్రత్యయం. రూ. మయి, మై.
మెయికొను క్రి. కలుగు, పుట్టు; సమ్మతించు; పూను, ఉద్యమించు; అంగీకరించు; పొందు. రూ. మయికొను, మైకొను.
మెయికోలు నా. అంగీకారం.
మెయివడి నా. సమ్మతి; సౌమ్యం, అనుకూలం.
మెలగు క్రి. సంచరించు; వీచు; నడచుకొను, ప్రవర్తించు; పాకు; తిరుగు.
మెలత నా. స్త్రీ, నెలత.
మెలతుక నా. - పై -
మెసవు క్రి. తిను, భుజించు; అనుభవించు. రూ. మెసగు.
మెళకువ నా. జాగరూకత; నేర్పు.
మేకవన్నెపులి నా. మనస్సు లోపల క్రూర స్వభావం కలిగి ఉండి పైకి సాధుస్వభావం కలవాడిగా కనిపించేవాడు.
మేఖల నా. నడికట్టు, మొలనూలు, మొలతాడు, ఒడ్డాణం.
మేఘం నా. మబ్బు. ప. అంబుదం, పయోధరం, జీమూతం.
మేచక వి. నల్లని.
మేచకం నా. నలుపు; నెమలి కన్ను; మేఘం; పొగ; చీకటి.
మేటి వి. గొప్పఅయిన, అధికమైన. నా. గొప్పవాడు, గొప్పది; అధిపుడు, ప్రభువు, శ్రేష్ఠుడు.
మేదకుడు నా. వెర్రిబాగులవాడు.
మేదిని నా. భూమి. ప. పృథివి, ఉర్వర, ధరణి
మేదుర వి సాంద్రమైన, దట్టమైన.
మేధ నా. తెలివి, బుద్ధి.
మేధావి నా. తెలివిగలవాడు, బుద్ధిశాలి.
మేను నా. శరీరం; జన్మ, పుట్టువు; పార్శ్వం, పక్క
మేర నా. ప్రదేశం, చోటు; విధం, క్రమం; ధర్మం, న్యాయం; హద్దు, మర్యాద; దూరం; పద్ధతి.
మేలం నా. పరిహాసం; వేళాకోళం; సరసం; సమావేశం, కలయిక; నివాసం.
మేలనం నా. సంగమం, కూడిక; కలపడం; యుద్ధం; సభ.
మేలమాడు క్రి. పరిహాసం చేయు, వేళాకోళమాడు.
మేలిమి వి. శ్రేష్ఠమైన. నా. శ్రేష్ఠం; అపరంజి, ప్రశస్తమైన బంగారం; వలపు, ప్రేమ.
మేలు వి. మంచిదైన, శ్రేష్ఠమైన. నా. శ్రేష్ఠత, ఆధిక్యం, గొప్పతనం; ఉపకారం; సుకృతం, పుణ్యం; సుఖం; లాభం; శుభం; శ్రేయస్సు, క్షేమం; మంచి మాట; అందం, చక్కదనం; న్యాయం.
మేల్తరం వి. శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన.
మేషం నా. మేక, గొర్రె; ఒకరాశి
మేళ వి. స్వరం మొ। వాటికి అనుకూలంగా అమర్చబడిన లేదా రాగానికి అనుకూలంగా కూర్చిన.

మేళం నా. వేశ్యలు మొ॥ జన సమూహం; సన్నాయి మొ॥ వాద్యాల జత.
మేళగాడు నా. మేళం వాయించేవాడు.
మేళగించు క్రి. జతపరచు; కలుపు; మిశ్రమం చేయు. రూ. మేళవించు.
మై నా. శరీరం; జన్మం; పార్శ్వం; విధం. రూ. మయి, మెయి.
మైకొను క్రి. కలుగు; సమ్మతించు, అంగీకరించు; పొందు. రూ. మయికొను, మేకొను.
మైకోలు నా. సమ్మతి, అంగీకారం.
మైత్రి నా. దయ; స్నేహం. ప. చెలిమి, నేస్తం, నెమ్మి, సఖ్యం.
మైథిలి నా. సీత.
మైదీగె నా. తీగవంటి శరీరం.
మైదు నా. మాయ, మైకం; మోసం, వంచన.
మైమరచిపోవు క్రి. ఒళ్ళుమరచిపోవు, పారవశ్యం చెందు.
మొక్కలం నా. ధైర్యం; ఉత్సాహం.
మొక్కవోవు క్రి. చెడిపోవు, ఓడిపోవు, కుంఠితమగు. రూ. మొక్కపోవు. ప. మొక్కపడు.
మొగ నా. మొదలు, ప్రారంభం; వాకిలి; వీధుల కూడలి.
మొగి నా. పూనిక, ఉత్సాహం; తడవ, పర్యాయం; పూర్ణం, మొత్తం; విధం, రీతి.
మొగిడి క్రి. ముకుళించి.
మొగుడు క్రి. ముకుళితమగు.
మొగుడుచు క్రి. ముకుళితమగునట్లు చేయు.
మొగులు నా. మేఘం. రూ. మొగిలు, మొయిలు, మొయులు.
మొగ్గ క్రి. వాలు, ఒరగు.
మొగ్గచూపు క్రి. ఇష్టాన్ని ప్రకటించు, పక్షపాతం వహించు; బరువును చూపు, హెచ్చును చూపు.
మొత్తం నా. సమూహం; సంపూర్ణం; వెరసి.
మొత్తానికి అ. అన్నీ ఆలోచించి చూడగా; చివరకు, అన్నింటిని పరిగణలోకి తీసికొన్నాక. ప. మొత్తంమీద.
మొత్తు క్రి. కొట్టు, తలపై కొట్టు
మొత్తుకొను క్రి. తనకు తాను కొట్టుకొను; ఆందోళన చెందు. (మీరు రాలేదని ఆయన మొత్తుకొంటున్నాడు.)
మొదలు నా. ఆది, ఆరంభం, ప్రారంభం; పూర్వం, తొల్లి; మూలం, మూల కారణం; చెట్టు కాండం మూలభాగం.
మొదలుపెట్టు క్రి. ప్రారంభించు.
మొదవు నా. ఆవు, తొలిచూలి ఆవు.
మొన నా. సైన్యం; కొన, అగ్రం; ఆయుధం చివర, పదునైన చోటు.
మొనయు క్రి. యత్నించు, పూను; కలుగు, పుట్టు; సంభవించు; అవతరించు; ఒప్పు, శోభిల్లు; నశించు.
మొయిలు నా. మబ్బు, మేఘం. బ. మొయిలులు, మొయిళులు, మొయిళ్లు. రూ. మొయులు, మొగులు.
మొరగు క్రి. దాగు, వంచించు.
మొరటు నా. మోటు.
మొరడు నా. మొద్దు, మోడు.
మొరయు క్రి. ధ్వనించు, కూయు.
మొల్లం నా. అధికం, మొత్తం; ధనం; సమూహం.
మోకరించు క్రి. మోకాలు నేలకు తగులునట్లు ముందుకు పడు. రూ. మోకరిల్లు.
మోక్షం నా. ముక్తి, జన్మ పరంపర నుండి విడుదలవడం; విడుపు, విడుదల; మరణం. ప. కైవల్యం.
మోక్షణం నా. వదలడం, విడిచిపెట్టడం.
మోక్షదాయి నా. మోక్షాన్ని ఇచ్చేవాడు.

మోక్షదాయిని నా. మోక్షాన్ని కలిగించేది.
మోటబరి నా. బరువు మోసే ఎద్దు.
మోతుబరి నా. పెద్ద భూస్వామి.
మోదం నా. సంతోషం, ఆనందం, ఉల్లాసం; పరిమళం, సువాసన.
మోదక వి. సంతోషించే, ఆనందించే; సంతోషింపజేసే, ఆనందింపజేసే. వ్య. ఖేదం.
మోదకం నా. ఉండ్రం; గుడం, బెల్లం.
మోదనం నా. సంతోషం, ఆనందం; సంతోషపరచడం, ఆనందపరచడం.
మోపు క్రి. వహింపజేయు; ఆనించు, అనునట్లు చేయు; ఆరోపించు, లేనిది కల్పించు; గుచ్చు, దోపు. నా. సమూహం, గుంపు; మూట; కట్ట; బరువు.
మోము నా. మొగం, ముఖం.
మోమోట. నా. దాక్షిణ్యం, కనికరం; మనస్సంకోచం. రూ. మోమోటమి, మోమోటం.
మోర నా. ముఖం.
మోవి నా. పెదవి, ఓష్ఠం.
మోసులెత్తు క్రి. అంకురించు, మొలకెత్తు; కలుగు, పుట్టు.
మోసులువారు. క్రి. మొలకెత్తు.
మోహం నా. స్మృతి తప్పడం, మూర్ఛ; కోరిక, ఆశ; వలపు; కలవరపడడం; ఆశ్చర్యం; అజ్ఞానం.
మోహరం నా. వ్యూహం; దండు, గుంపు.
మోహరించు క్రి. వ్యూహంగా ఏర్పరచు; ప్రతిఘటించు.
మౌక్తికం నా. ముత్యం, ముక్తాఫలం.
మౌఖిక వి. ముఖ సంబంధమైన; నోటితో మాట్లాడే.
మౌగ్ధ్యం నా. ముగ్ధత్వం; అవివేకం; అందం.
మౌఢ్యం నా. మూఢత్వం, తెలివి లేమి; అజ్ఞానం; అవిద్య.
మౌనం నా. నోరు మూసుకోడం, మాటలాడకుండా ఉండడం; నిశ్శబ్దం పాటించడం.
మౌని నా. ముని, ఋషి; మౌనవ్రతం కలవాడు, మాటలాడకుండా ఉండేవాడు.
మౌర్వి నా. వింటినారి, అల్లెత్రాడు.
మౌలిక నా. మూలమైన; అసలైన; మొట్టమొదటి.
మౌళి నా. కిరీటం; సిగ; తల; తురాయి; శిరోభూషణం; భూమి.
మ్రగ్గు క్రి. నశించు, చచ్చు; వివశత్వం పొందు; లీనమగు.
మ్రాకు నా. వృక్షం, చెట్టు. రూ. మాకు, మ్రాను, మాను. బ. మ్రాకులు.
మ్రానుపడు క్రి. స్తంభించు, నిశ్చేష్టత నొందు. రూ. మ్రాన్పడు.
మ్రింగు క్రి. కబళించు; నశింపజేయు. రూ. మింగు.
మ్రుచ్చిమి నా. దొంగతనం. రూ. ముచ్చిమి.
మ్రుచ్చిలించు క్రి. దొంగిలించు; మోసగించు.
మ్రుచ్చిలు క్రి. - పై -
మ్రుచ్చు నా. దొంగ.
మ్రోల నా. ముందు, పురోభాగం; ఎదురు, సమ్ముఖం.
మ్లాన వి. వాడిపోయిన, కళావిహీనమైన.
మ్లానం నా. వాడిపోవడం, కళావిహీనమవడం.
మ్లేచ్ఛం నా. అపశబ్దం; ఒక దేశం; రాగి.
మ్లేచ్ఛితం నా. ద్వీపాంతర భాష; అపశబ్దం; తప్పుడు పలుకు.
మ్లేచ్ఛుడు నా. నీచజాతివాడు; పాపాత్ముడు.

య

యంత్రం నా. మర; బీజాక్షరాలతో కూర్చిన చక్రం. (వి.) జంత్రం.
యకాయకి క్రి.వి. అకస్మికంగా, తిన్నగా; త్వరితంగా; ఏ అవరోధం లేకుండా.
యజనం నా. యజ్ఞం; యజ్ఞం చేయడం.
యజమానుడు నా. యజ్ఞం చేసేవాడు; గృహస్థు, ఇంటిపెద్ద, హక్కుదారుడు. రూ. యజమాని.
యజ్ఞం నా. యాగం, క్రతువు, వైదిక కార్యం.
యజ్వ నా. యజ్ఞం చేసినవాడు.
యతి నా. సన్న్యాసి, పరివ్రాజికుడు; (ఛందస్సులో) విశ్రమం, వళిమైత్రి .
యత్నం నా. ప్రయత్నం, పూనిక; పట్టుదల, అభినివేశం. రూ. యతనం. (వి.) జతనం.
యథా అ. ప్రకారం (యధాపూర్వం); , అతిక్రమించ కుండా (యథాశక్తి); అనుసరించి (యధేచ్ఛ); ఏప్రకారంగా.
యథాక్రమం అ. క్రమానుసారంగా, వరుసగా.
యథాతథం అ. ఉన్నది ఉన్నట్లుగా, సరిగ్గా, హెచ్చు తగ్గులు లేకుండా.
యథాపూర్వం అ వెనుకటి వలె, ఎప్పటిలా, ముందు ఉన్నట్లు.
యథాప్రకారం అ. ఎప్పటిలాగే.
యథారీతి అ. రీతిని అనుసరించి, మునుపటివలె.
యథార్థ వి. సత్యమైన; నిజమైన; ఉచితమైన, సార్థకమైన.
యథార్థత నా. సత్యత, సార్థకత.
యథాలాపంగా క్రి.వి. మామూలుగా, అనాలోచితంగా.
యథావిధి అ. విధిని అతిక్రమింపక, విధి ప్రకారంగా, శాస్త్రానుసారంగా.
యథాశక్తి అ. శక్తి కొలది, శక్తి మేరకు,. శక్తిని అతిక్రమింపక.
యథాస్థితి నా. నిజస్థితి, ఉన్నది ఉన్నట్లు.
యథేచ్ఛం అ. కోరిక ప్రకారం, ఇష్టం వచ్చినట్లు; కావలసినంత.
యథోచితం అ. తగినట్లు, ఉచితమగునట్లు.
యవన వి. వేగంగల.
యవనం నా. వేగంగల గుర్రం; వేగం, వడి.
యవనిక నా. తెర, తెరచీర. (వి.) జవనిక.
యవ్వని నా . ప్రౌఢయైన స్త్రీ, యువతి.
యశం నా. కీర్తి, ప్రఖ్యాతి; ప్రతాపం; సత్త్వం, బలం; సంపద; జ్ఞానం. వ్య. అపయశం.
యశఃకాముడు నా. కీర్తిని కోరేవాడు.
యశఃకాయుడు నా. కీర్తే శరీరంగా కలవాడు, కీర్తిశేషుడు.
యశస్కర వి. పేరుతెచ్చే.
యశస్కాముడు నా. యశస్సు కోరేవాడు.
యశస్య వి. కీర్తి కల, కీర్తికరమైన.
యశస్వి నా. కీర్తి కలది/వాడు.
యశస్సు నా. యశం, కీర్తి, ప్రతాపం, బలం.
యశుడు నా. కీర్తికలవాడు.
యష్టి నా. దండం, కర్ర; హారం, సరం, పేట; ఒక రకమైన ఆయుధం; లత, తీగ.
యాంత్రికజీవితం నా. యంత్రంలా సాగే జీవితం, మనిషి అభిరుచులకు విలువ లేకుండా తమంత తాముగా జరిగే సంఘటనలు గల బతుకు.
యాగం నా. యజ్ఞం.
యాగభోక్త నా. భగవంతుడు.
యాచకుడు నా. భిక్షకుడు, బిచ్చగాడు; అర్థించేవాడు.
యాచన నా. అడుక్కోడం, అడగడం; అర్థించడం, ప్రార్థించడం. రూ. యాచనం.

యాజకుడు నా. యజ్ఞం చేయించేవాడు, ఋత్విక్కు ప. యాజ్ఞికుడు.
యాజనం నా. యజ్ఞం చేయించడం.
యాజి నా. యాగం, క్రతువు; యాగం చేసినవాడు. (సోమయాజి)
యాజుడు నా. యజ్ఞం చేసినవాడు.
యాజ్ఞసేని నా. యజ్ఞసేనుని (ద్రుపద మహారాజు) కూతురు, ద్రౌపది.
యాజ్ఞికుడు నా. యజ్ఞం చేసేవాడు, యజమానుడు; యజ్ఞం చేయించేవాడు, ఋత్విక్కు
యాతన నా. తీవ్ర వేదన, బాధ, కష్టం.
యాతృకుడు నా. బాటసారి, మార్గస్థుడు.
యాత్ర నా. ప్రయాణం, వెళ్లడం; సేన వెళ్లడం, దాడి వెళ్లడం; పుణ్యక్షేత్రానికి వెళ్లడం; ఉత్సవదినం; జాతర.
యాత్రికుడు నా. బాటసారి, మార్గస్థుడు; తీర్థవాసి, తీర్థయాత్ర చేసేవాడు; పర్యాటకుడు.
యాథార్థ్యం నా. వాస్తవికత్వం, సత్యత; న్యాయం.
యాదఃపతి నా. జలచరాలకు రాజు, సముద్రుడు.
యాదృచ్ఛిక వి. తనంతటతానే తటస్థించిన, ప్రయత్నం లేకుండా వచ్చిన; అకస్మికమైన, అనుకొనకే సంభవించిన.
యాదోనాథుడు నా. సముద్రుడు; వరుణుడు.
యానం నా. ప్రయాణం; శత్రువుల మీదికి దాడి చేయడం; వాహనం.
యానకం నా. వాహనం, బండి.
యానపాత్రం నా. ఒకరకమైన ఓడ.
యామవతి నా. రాత్రి.
యామిక నా. రాత్రి; పసుపు.
యామిని నా. - పై -
యామినీపతి నా. చంద్రుడు; కర్పూరం.
యామ్య నా. దక్షిణ దిక్కు; రాత్రి.
యామ్యం నా. చందనం; ఏనుగు.
యావ నా. తీవ్రమైన కోరిక.
యావచ్ఛక్తి అ. శక్తికొలది.
యావజ్జీవం అ. బతికి ఉన్నంత వరకు.
యావత్ అ. సదా, అంతా (యావజ్జీవం); పరిమితి (యావచ్ఛక్తి); సర్వం (యావద్ధనం).
యావత్తు అ. - పై -.
యావన్మంది నా. ప్రతిఒక్కరు, ప్రజలందరు.
యుక్త వి. కూడుకొనిన, కలసికొనిన; న్యాయమైన; ఉచితమైన.
యుక్తవయస్సు నా. తగిన వయస్సు.
యుక్తి నా. కూడిక, కలయిక; ఉపాయం, సాధనం; యోజన, పన్నుగడ; న్యాయం, సకారణంగా విషయాలను తెలపడం.
యుగళం నా. జత, కవ, జంట, ద్వయం. ప. యుగ్మం. రూ. యుగళి, యుగం.
యుగసంధి నా. ఒక కాలం నుంచి మరొక కాలనికి మారుతున్న దశ.
యుగ్మం నా. జత, యుగళం; కూడిక, కలయిక; ఏకాన్వయం గల పద్యాల జంట. రూ. యుగ్మకం.
యుగ్యం నా. వాహనం; గుర్రం; కాడెద్దు; శివుడి విల్లు.
యుత వి. కలిసిన, కూడిన; వేరుపడ్డ.
యుద్ధం నా. సమరం, కయ్యం, పోరు.
యుద్ధోన్మాదం నా. యుద్ధం చేయాలనే కోరిక.
యుధిష్ఠిరుడు నా. ధర్మరాజు, ఇంద్రుడు.
యుయుత్స నా. యుద్ధం చేయాలనే కోరిక.
యుయుత్సువు నా. యుద్ధం చేయాలనే కోరిక ఉన్నవాడు, కలహశీలుడు.
యువ నా. పడుచుదనం గలవాడు; పడుచువాడు, తరుణుడు; శ్రేష్ఠుడు, మంచివాడు; బలవంతుడు, ఆరోగ్యవంతుడు.

యువతి నా. పడుచుదనం గల స్త్రీ, తరుణ వయస్కురాలు; కన్యారాశి; పసుపు.

యుష్మత్ వి. నీ; మీ (యుష్మదాగమనం).

యుష్మదీయ వి. - పై -.

యూథం నా. మంద, సమూహం, సజాతీయ పశు పక్షి సమూహం (గజయూథం).

యూపదారువు నా. యజ్ఞంలో బలి ఇవ్వడానికి పశువుని కట్టే చెక్క స్తంభం. ప. యూపం.

యోక్త్రం నా. తాడు, పలుపు, పగ్గం; కవ్వపు తాడు.

యోగం నా. కలయిక, కూటమి, కూర్చడం; ధ్యానం, చిత్తవృత్తి నిరోధం; దేహస్థైర్యం.

యోగదృష్టి నా. దివ్యదృష్టి.

యోగారూఢుడు నా. నిశ్చలమైన సమాధిలో ఉన్నవాడు.

యోగి నా. ధ్యాననిష్ఠుడు, సన్న్యాసి, ముని. (వి.) జోగి.

యోగీశ్వరి నా. (యోగి+ఈశ్వరి) శ్రేష్ఠురాలైన యోగిని, దుర్గ.

యోగీశ్వరుడు నా. యోగిశ్రేష్ఠుడు.

యోగేశ్వరుడు నా. (యోగ+ఈశ్వరుడు) శ్రీకృష్ణుడు.

యోగ్యత నా. అర్హత.

యోగ్యుడు నా. తగినవాడు, అర్హుడు.

యోచించు క్రి. ఆలోచించు.

యోజన నా. సంధానం, కలపడం; కూర్చడం, నిర్మించడం; రూపకల్పన చేయడం; అన్వయం.

యోజనగంధ నా. కస్తూరి; వ్యాసునితల్లి, సత్యవతి; సీత; ఆమడదూరం పరిమళం వ్యాపింపజేసేది.

యోధుడు నా. యుద్ధ భటుడు, సిపాయి; వీరుడు.

యౌవనం నా. యువభావం, పడుచుదనం.

ర

రంగవల్లి నా. ముగ్గు.
రంగస్థలం నా. నాట్యం చేసే చోటు; కర్మభూమి.
రంగారు వి. ప్రశస్తమైన, వన్నెగలుగు; ప్రకాశించు, ఒప్పు; విలాసంతో కూడిన.
రంగు వి. శ్రేష్ఠమైన; ఇంపైన; రంగు కల. నా. వర్ణం; సొంపు; శోభ, ఒప్పు; కాంతి; విధం.
రంజనం నా. రంగువేయడం; రంగు, చాయ; సంతోషం, ఉల్లాసం; ఆనందపరచడం, ఆనందం కలిగించడం; రక్తచందనం, ఎఱ్ఱచందనం.
రంజింపజేయు క్రి. సంతోషపెట్టు; ప్రకాశింపజేయు.
రంజిల్లు క్రి. అనురాగం పొందు; ప్రకాశించు, ఒప్పు; సంతోషించు. రూ. రంజించు, రాగిల్లు, రాజిల్లు.
రంతు నా. ఆట, క్రీడ; అరపు, పెడబొబ్బ, సింహ నాదం; కలకలం, శబ్దం; మనవి, విన్నపం; కలహం, వాదులాట; మిడిసిపాటు; రతి, కామకేళి.
రంధి నా. ఏక చిత్తత, తత్పరత.
రంధ్రం నా. బెజ్జం, కన్నం, ద్వారం; నింద, దూరు; తప్పు, అపరాధం.
రంధ్రాన్వేషి నా. రంధ్రాలను వెదకేవాడు; లోపాలను వెదకేవాడు.
రంభ నా. అరటి చెట్టు, కదళీ వృక్షం; ఒక అప్సరస, నలకూబరుని భార్య, ఇంద్ర సభలోని నాట్యకత్తె.
రంహస్సు నా. వడి, వేగం.
రక్కసి నా. రాక్షసి, రాక్షసుడు.
రక్కసుడు నా. రాక్షసుడు.
రక్కొను క్రి. తేరుకొను.
రక్త వి. ఎఱ్ఱని.
రక్తం నా. నెత్తురు; తామ్రం; ఎరుపు రంగు; కుంకుమ పువ్వు; పుప్పొడి, పరాగం; ఇంగిలీకం; సిందూరం; రాగం, ఎరుపు.
రక్తప్లావితం నా. రక్తంతో తేల్చడం, రక్తంతో నిండడం లేదా తడపబడడం.
రక్తమాల్యం నా. ఎఱ్ఱని పూదండ.
రక్తి నా. మనోహరత; రాగం, అనురాగం.
రక్తికట్టు క్రి. శోభించు, ఒప్పు; అతిశయించు.
రక్తిమ నా. రక్త వర్ణం, ఎరుపు రంగు.
రక్ష నా. కాపాడడం, రక్షించడం.
రక్షకుడు నా. కావలి ఉండేవాడు; రక్షించేవాడు.
రక్షణ నా. రక్షించడం, కాచడం; భద్రపరచడం. రూ. రక్షణం.
రక్షించు క్రి. కాపాడు; భద్రపరచు.
రక్షిత వి. రక్షింపబడిన.
రగడ నా. వివాదం, గొడవ; ఒక మాత్రాఛందస్సు.
రగులు క్రి. మండు.
రగులుకొల్పు క్రి. రగులజేయు, మండజేయు; ఎగదోయు.
రగుల్చు క్రి. మండించు.
రచన నా. కృతి, గ్రంథ రచన; ఏర్పాటు, విన్యాసం; నిర్మాణం, సృష్టి; కల్పన, ఊహ.
రచ్చ నా. గ్రామ చావడి; సభ, కొలువు; గోష్ఠి; రాజమార్గం; స్థానం, ఉనికిపట్టు; గొడవ, కలకలం; బాధ, ఉపద్రవం; కాపు, రక్షణం.
రజం నా. రజస్సు; రజోగుణం; పాంశువు, ధూళి.
రజతం నా. వెండి; బంగారం; రక్తం; దంతం; పర్వతం; ఏనుగు; రూప్యం; తెలుపు.

రజతాద్రి నా. వెండికొండ, కైలాసం.
రజని నా. రాత్రి; పసుపు; లక్క; దుర్గాదేవి.
రజనికరం నా. కర్పూరం. రూ. రజనీకరం.
రజనికరుడు నా. చంద్రుడు. రూ. రజనీకరుడు.
రజనీకాంతుడు నా. - పై -
రజనీచరుడు నా. రాక్షసుడు; దొంగ; రాత్రి కాపలా ఉండేవాడు; చంద్రుడు. రూ. రజనిచరుడు.
రజనీపతి నా. చంద్రుడు. రూ. రజనిపతి.
రజస్సు నా. దుమ్ము, ధూళి; పుప్పొడి; నీరు; రజోగుణం; తేజస్సు, కాంతి; రాత్రి, పగలు.
రజ్జువు నా. తాడు.
రజ్జుసమాలంబితం నా. తాడుతో వేలాడదీయడం.
రటత్ వి. ధ్వని చేయుచున్న, మోగుచున్న.
రటనం నా. మాట్లాడడం.
రటితం నా. ధ్వని, కలకల ధ్వని.
రట్టు నా. నింద, దూరు; అపకీర్తి; ఆపద, ఉపద్రవం; అల్లరి, గోల; సాహసం, చొరవ.
రణం నా. యుద్ధం. ప. సంగ్రామం, అని.
రణరంగం నా. యుద్ధభూమి.
రణాంగణం నా. - పై -
రతి నా. ఆనందం, సంతోషం; వలపు, ప్రేమ, శృంగారరస స్థాయిభావం.
రతుడు నా. ఆసక్తి కలవాడు. (విద్యారతుడు.)
రత్నం నా. మణి, మాణిక్యం; అమూల్య వస్తువు; శ్రేష్ఠమైనది (పుత్రరత్నం).
రత్నగర్భ నా. భూమి, వసుంధర.
రత్నఖచిత వి. రత్నాలు పొదిగిన.
రత్నత్రయం నా. కన్నడంలోని పంప, పొన్న, రన్న అనే కవుల సముదాయానికి సంకేతం.
రత్నసానువు నా. మేరు పర్వతం.
రత్నాకరం నా. రత్నాలకు నెలవైనది, సముద్రం.
రత్నావళి నా. రత్న సమూహం.
రథం నా. తేరు, బండి, శకటం; శరీరం, దేహం; చక్రవాకం; పాదం, అడుగు. (వి.) అరదం.
రథాంగం నా. బండి చక్రం; కుమ్మరి సారె; చక్రవాక పక్షి; విష్ణు చక్రం.
రథి నా. రథం మీద వెళ్లేవాడు; రథం యజమానుడు.
రథికుడు నా. - పై -
రథోత్సవం నా. (రథ+ఉత్సవం) రథం ఊరేగింపు.
రథ్య నా. రాజమార్గం, రథాలు వెళ్లే మార్గం; మొగ, పెక్కు తోవలు కలిసే చోటు; రథాల సమూహం.
రథ్యం నా. రథాన్ని లాగే గుర్రం మొ॥.
రదం నా. బద్దలవడం; గీరడం, గోకడం; దంతం
రదనం నా. పన్ను, పల్లు, దంతం.
రదనచ్ఛదం నా. పెదవి.
రభస వి. ఉగ్రమైన, తీవ్రమైన; తొందర గల, వేగం గల; సంతోషం గల, ఆనందం గల.
రభసం నా. తొందర; కోపం; హర్షం; ఉత్కంఠ.
రమ నా. లక్ష్మి.
రమణ నా. ఒప్పిదం; ప్రేమము, ప్రీతి; ఆనందం, సంతోషం; ఆసక్తి; ప్రసిద్ధి రూ. రాణ.
రమణి నా. స్త్రీ, మహిళ.
రమణీయ వి. మనోహరమైన, అందమైన.
రమ్య వి. - పై -
రయం నా. శీఘ్రం, వేగం, వడి; ప్రవాహం, నదీప్రవాహం.
రవం నా. చప్పుడు, ధ్వని; పక్షుల కంఠధ్వని.
రవలి నా. ధ్వని. రూ. రవళి.

రవి నా. సూర్యుడు; పర్వతం.
రవివారం నా. ఆదిత్యవారం, ఆదివారం.
రవ్వ నా. వజ్రం; రేణువు; నింద, దూరు.
రశ్మి నా. సూర్య కిరణం; తాడు, పగ్గం; కళ్లెపు పగ్గం; రాబడి, ఆదాయం; పద్మం.
రస నా. భూమి, పుడమి; జిహ్వ, నాలుక.
రసం నా. పుష్పరసం; ద్రవం; నీరు; రుచి, చవి; కావ్యరసం; అమృతం; బంగారం; అన్నం.
రసజ్ఞ నా. జిహ్వ, నాలుక.
రసజ్ఞత నా. కావ్య రసగ్రహణ కౌశలం; రుచి జ్ఞానం; వివేకం, జ్ఞానం; సారాన్ని గ్రహించే శక్తి.
రసజ్ఞుడు నా. విమర్శకుడు, కవి, సౌందర్యం తెలిసినవాడు.
రసన నా. జిహ్వ, నాలుక; ఆస్వాదన, చవి చూడడం; మొలనూలు; తాడు.
రసవాదం నా. పాదరసంతో బంగారం చేసే విద్య.
రసాతలం నా. పాతాళం.
రసాభాసం నా. రసమనే భ్రాంతి, రసభంగం; చెడిపోవడం, కార్యక్రమం మధ్యలో అంతరాయం కలగడం.
రసాలం నా. మామిడి; చెరుకు.
రసీదు నా. ఏదైనా ముట్టినట్లు రాసి ఇచ్చిన కాగితం, చెల్లు పత్రం.
రహించు క్రి. ప్రకాశించు, శోభిల్లు; వర్థిల్లు.
రహిత వి. వదలివేయబడిన, లేని.
రాక నా. పూర్ణ చంద్రుడున్న పౌర్ణమి.
రాకించు క్రి. చిటుకగొట్టు.
రాకేందుడు నా. పున్నమి చంద్రుడు.
రాగం నా. అనురాగం, వలపు; ప్రీతి; రంగు, వన్నె; ఎరుపు, రక్తవర్ణం; సంగీతంలోని రాగం.
రాగతనం నా. నేర్పు, జాణతనం.
రాగిల్లు క్రి. సంతసిల్లు, సంతోషించు; అనురాగం కలిగి ఉండు; ప్రకాశించు, శోభిల్లు. రూ. రాజిల్లు, రంజిల్లు.
రాచట్టు నా. చత్రాయి.
రాజన్యుడు నా. రాజు; రాజపుత్రుడు, రాజశ్రేష్ఠుడు.
రాజవదన నా. చంద్రునివంటి ముఖం కలది, స్త్రీ.
రాజశేఖరుడు నా. చంద్రశేఖరుడు, శివుడు.
రాజసం నా. రజోగుణం వలన కలిగినది, గర్వం, రీవి.
రాజస్వం నా. రాజ సంబంధమైన సొమ్ము; ప్రభుత్వానికి చెందిన ధనం, నిధి; పన్ను.
రాజి నా. వరుస, పంక్తి; సమూహం; రేఖ; గీటు, కొందనాలుక.
రాజిత వి. ప్రకాశించే.
రాజిల్లు క్రి. ప్రకాశించు. రూ. రంజిల్లు, రాజిలు.
రాజీవం నా. పద్మం; ఏనుగు.
రాజీవనేత్ర నా. పద్మాలవంటి కన్నులు కలది, స్త్రీ.
రాజీవలోచన నా. - పై -
రాజీవాక్షుడు నా. (రాజీవ+అక్షుడు) పద్మం వంటి కన్నులు కలవాడు, విష్ణువు.
రాజీవానన నా. పద్మం వంటి ముఖం కలది, స్త్రీ.
రాజ్ఞి నా. రాణి; కాంస్యం, కంచు.
రాజు నా. పాలకుడు; చంద్రుడు. (వి.) అరసు.
రాజుకొను క్రి. (నిప్పు) అంటుకొను, ప్రజ్వరిల్లు.
రాజేయు క్రి. (నిప్పు) అంటుకొనేటట్లు చేయు.
రాటుదేలు క్రి. నిగ్గుదేలు, గట్టిపడు.
రాణ నా. ఒప్పిదం; ప్రేమ, అనురాగం; రక్తి, గానమాధుర్యం; ఆసక్తి; వేడుక, కుతూహలం; అతిశయం, ఆధిక్యం; విధం.

రాణించు క్రి. ఒప్పు; శోభించు, శోభిల్లు; అతిశయించు; ప్రతిభాపాటవాలను నిరూపించుకొను. రూ. రాణిల్లు.
రాణింపు నా. ఒప్పిదం; నిలకడ.
రాణివాసం నా. అంతఃపురం.
రాణువ నా. సేన; పరివారం.
రాత్రించరుడు నా. రాత్రులందు తిరిగేవాడు, దొంగ; కావలివాడు; రాక్షసుడు.
రాత్రిచరుడు నా. - పై -
రాద్ధాంతం నా. సిద్ధాంతం, స్థిరం చేయబడిన విషయం; తగవు, వివాదం.
రాపాడు క్రి. ఒరయు; రాయు.
రాపాడించు క్రి. ఒరపిడి చేయు; విసిగించు; ఒకే అంశం మీద ఒత్తిడి చేయు.
రాపిడి నా. ఒరయిక, సంఘర్షణం.
రాపులుగు నా. రాబందు.
రాబట్టుకొను క్రి. వచ్చేటట్లుగా చేసికొను.
రాబడి నా. ఆదాయం; లాభం, పెట్టుబడికి మించిన ఆదాయం.
రామ నా. స్త్రీ, అందగత్తె; అశోకం.
రామణీయకం నా. అందం, మనోహరత.
రామాయణ కాండలు నా. రామాయణంలోని భాగాలు. (బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ, ఉత్తర కాండలు.)
రాలు క్రి. కిందపడు, చెట్టునుంచి కాయలు మొ। కిందపడు; నశించు.
రాలుగాయ నా. తుంటరి, దుష్టుడు.
రాలుగాయతనం నా. దుండగం.
రాల్చు క్రి. రాలునట్లు చేయు; చల్లు; విదల్చు, విదిలించు.
రాల్పడు క్రి. కంపించు.
రావం నా. అరపు, బొబ్బరింత; ధ్వని.
రావణకాష్ఠం నా. సుదీర్ఘ కాలం కొనసాగే వ్యవహారం. (మనదేశంలో కాశ్మీరు సమస్య రావణకాష్ఠంలా తయారైంది.)
రావించు క్రి. రప్పించు, వచ్చునట్లు చేయు.
రాశి నా. సమూహం, పోగు, గుంపు; రాశి వి. చక్రం, మేషం మొ।. (ఇవి పన్నెండు; మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం.)
రాశీభూతం నా. రాశిగా అవడం.
రాసం నా. అరపు, కోలాహలం, ధ్వని; సల్లాపం, మాట; పరిహాసం; వినోదపు క్రీడ. (శ్రీకృష్ణుడు గోపికలు ఆడిన ఆట రాసక్రీడ)
రాసభం నా. గాడిద, గార్దభం.
రాహిత్యం నా. లేమి, లేకుండా ఉండడం.
రింఖ నా. పాకడం, జారడం; నృత్యం చేయడం; గుర్రపు డెక్క, గిట్ట.
రింగులు నా. వస్త్రపు కుచ్చెళ్లు; వర్తులాకారంలో ఉండేవి.
రింఛోళి నా. సమూహం.
రిక్క నా. నక్షత్రం.
రిక్కదారి నా. ఆకాశం.
రిక్త వి. నిష్ప్రయోజనమైన; శూన్యమైన, ఏమీలేని.
రిక్తహస్తుడు నా. శూన్య హస్తుడైనవాడు, ఉత్త చేతులతో ఉన్నవాడు; నిర్ధనుడు, డబ్బు లేనివాడు.
రిత్త వి. వ్యర్థమైన. నా. కల్ల, అబద్ధం; వ్యర్థత. అ. ఊరక, వ్యర్థంగా; నిష్కారణంగా; వృథాగా.
రిత్తవోవు క్రి. వ్యర్థమగు.
రిపువు నా. శత్రువు. ప. వైరి, విరోధి. బ. రిపులు
రిమ్మ నా. తిక్క, ఉన్మాదం.
రివ్వున క్రి.వి. జోరుగా, వేగంగా.

రీతి నా. విధానం, పద్ధతి; వైఖరి, స్వభావం.
రుక్కు నా. కాంతి; సూర్యకిరణం; కోరిక; వేదన; రోగం; ఒకవేదం.
రుగ్ణత నా. రోగం.
రుచ నా. సూర్యకిరణం; కాంతి; కోరిక; వేదన; రోగం.
రుచి నా. వెలుగు, కాంతి; సూర్య కిరణం; అందం; చవి, నోటికి ఇంపవడం.
రుచించు క్రి. ఇష్టమగు, నచ్చు; ప్రకాశించు.
రుచిర వి. మనోహరమైన, సుందరమైన; మధురమైన, తియ్యనైన.
రుజ నా. జర, ముసలితనం; మృత్యువు, మరణం; రోగం, జబ్బు.
రుతం నా. కూత, ధ్వని.
రుద్రప్రియ నా. రుద్రుని భార్య, పార్వతి.
రుద్రాణి నా. – పై –
రుద్రుడు నా. శివుడు.
రుధిరం నా. రక్తం, నెత్తురు; ఎఱ్ఱ రంగు; అంగారక గ్రహం.
రుష నా. కోపం, కినుక, రోషం.
రూక నా. ఒక నాణెం; డబ్బు.
రూక్ష వి. వేడి అయిన; కఠకైన; వంకరైన.
రూఢి నా. ప్రఖ్యాతి, ప్రసిద్ధి; సంప్రదాయం, ఆచారం, వాడుక; పుట్టుక, ఉత్పత్తి.
రూపకల్పనం నా. ఒక రూపాన్ని నిర్మించడం, ఒక ఆకారాన్ని కల్పించడం.
రూపసి నా. సౌందర్యవంతుడు, సౌందర్యవతి.
రూపాజీవ నా. వేశ్య, వెలయాలు.
రూపుకట్టు క్రి. రూపాన్ని ధరించు, రూపం ఏర్పడు.
రూపుదాల్చు క్రి. – పై –
రూపుమాపు క్రి. నశింపజేయు, చంపు.
రూప్య వి. అందమైన, మనోజ్ఞమైన
రూప్యం నా. వెండి; వెండి నాణెం; బంగారం.
రెంటికిచెడ్డ రేవడు నా. రెండు విధాలా నష్టపడ్డవాడు, భిన్నవిషయాలలో ప్రయోజనం ఆశించి కృషిచేసి దేనిని పొందలేకపోయినవాడు.
రెక్కలకష్టం నా. శారీరక శ్రమ, కాయకష్టం.
రే నా. రేయి, రాత్రి, నిసి.
రేకెత్తించు క్రి. పెంచు, రెచ్చగొట్టు.
రేకెత్తు క్రి వర్ధిల్లు, అభివృద్ధిచెందు.
రేఖ నా. గీత, గీటు; చిహ్నం; మార్గం, తోవ; రీతి, విధం.
రేగు క్రి. ఎగయు; విజృంభించు, చెలరేగు, వ్యాపించు.
రేడు నా. (ప్ర.) రాజు.
రేణువు నా. దుమ్ము, అణువు, చిన్న కణం; పుప్పొడి, పుష్ప పరాగం.
రేపకడ నా. ప్రాతఃకాలం, ఉదయం, వేకువ.
రేయి నా. రాత్రి, నిసి. బ. రేలు.
రేయింబవలు నా. రాత్రీపగలూ. రూ. రేయింబవళ్ళు.
రేయిటి వి. రాత్రికాలానికి చెందిన.
రేరాజు నా. చంద్రుడు. ప. రేరాయడు, రేరేడు, రేవెలుగు.
రొంపి నా. బురద, పంకం.
రొక్కం నా. ధనం, డబ్బు; సమూహం; నిర్బంధం.
రొద నా. ధ్వని; కలకలం.
రొదపెట్టు క్రి. ధ్వనిచేయు; గొడవచేయు.
రొప్పు క్రి. కూయు; కోపించు.
రొష్టు నా. గొడవ.
రోచన వి. ప్రకాశింపజేసే; ఇంపైన, మనోహరమైన; ఆకలి పుట్టించే.
రోచి నా. కాంతి, వెలుగు.
రోచిష్ణు వి. ప్రకాశించే; కాంతి గల; సొగసుగా ఉండే, అందంగా ఉండే; ఆకలి పుట్టించే.

రోచిస్సు నా. కాంతి, వెలుగు, ప్రకాశం.
రోదనం నా. ఏడ్పు; కన్నీరు.
రోదసి నా. విశ్వాంతరాళం; భూమ్యాకాశాలు, మన్నుమిన్నులు; భూమి; ఆకాశం, స్వర్గం, వ్యోమం.
రోదించు క్రి. ఏడ్చు.
రోమరాజి నా. నూగారు, రోమాలి, రోమావళి.
రోమాంచం నా. గగుర్పాటు, ఒడలు పులకరించడం.
రోయు క్రి. వదలు, విడుచు; నిందించు; వెదకు; చొచ్చు; భావించు; విసుగుకొను, అసహ్యించుకొను; వెనుదీయు, సంకోచించు.
రోలంబం నా. భ్రమరం, తుమ్మెద.
రోషం నా. కోపం, కినుక. రూ. రోసం.
రోసి క్రి. వదలి; వెదకి.
రౌద్రి నా. పార్వతి, దుర్గ.
రౌప్యం నా. వెండి.
రౌప్యభూధరం నా. వెండి కొండ.

ల

లంకె నా. అవినాభావ సంబంధం; కూడిక; సంగమం.
లంఘనం నా. దాటడం; దూకడం; మీరడం; పస్తు, నిరాహారం.
లంఘించు క్రి. దాటు; దూకు.
లంబ వి. వేలాడుతున్న.
లంబం నా. నిలువుగీత, అక్షరేఖ.
లంబిత వి. వేలాడదీసిన; మునిగిన; అంటిఉన్న; నిలిపిన.
లంబోదరుడు నా. పెద్దకడుపు గలవాడు, గణేశుడు.
లక్షించు క్రి. గురిచేయు; చూచు, పొడగను.
లక్షోపలక్షలు నా. లెక్కలేనన్ని, కోకొల్లలు, అసంఖ్యాకులు.
లక్ష్మి నా. శ్రీ, లక్ష్మీదేవి; సంపద; శోభ; కాంతి. ప. రమ, పద్మ. (వి.) లచ్చి.
లగాయతు అ. మొదలుకొని; నుంచి.
లగ్న వి. తగులుకొన్న, చిక్కుకొన్న; కలుసుకొన్న, కూడుకొన్న.
లఘిమ నా. తేలిక అవడం; చిన్నది అవడం; స్వల్పం అవడం; ముఖ్యం కాకపోవడం; అష్ట సిద్ధులలో ఒకటి.
లత నా. తీగ; శాఖ, కొమ్మ; స్త్రీ.
లతకూన నా. లేత తీగ వంటి స్త్రీ; లేత తీగ.
లతాంగి నా. (లతా+అంగి) స్త్రీ.
లతాంతం నా. పుష్పం.
లతాగ్రం నా. - పై -
లతిక నా. లత, తీగ, చిన్నతీగ; ముత్యాల హారం.
లత్తుక నా. లాక్షారసం.
లబ్ధ వి. పొందబడిన, సంపాదింపబడిన; గ్రహింపబడిన, తెలిసికొనబడిన; భాగహారం చేయగా ఏర్పడిన.
లబ్ధి నా. పొందడం, ప్రాప్తి; లాభం, ఆదాయం; భాగింపగా వచ్చిన సంఖ్య.
లభించు క్రి. కలుగు, ప్రాప్తించు, దొరకు.
లయం నా. కలసి ఉండడం, కూడుకొని ఉండడం; కరగించడం, ద్రవరూపంగా చేయడం; నశించడం, స్వరూపం లేకపోవడం, కనపడకుండా ఉండడం; సంగీతంలో విరామం, నిలుపు, ద్రుతం మధ్యం విలంబితం అనే మూడు విధాలైన కాలం.
లయబద్ధం నా. లయకు లోబడి, లయానుగుణం.
లయించు క్రి. నశించు; కలియు.
లలన నా. స్త్రీ; నాలుక.
లలాటం నా. నుదురు, నొసలు.
లలాటపట్టం నా. ప్రశస్తమైన లలాటం; ఒక రకమైన కిరీటం.
లలాటరేఖ నా. నొసటిపై రాయబడిన పంక్తి; ముడుతలుగల నొసలు; నుదుటిపై బొట్టు, తిలకం.
లలామం నా. బొట్టు, నుదుటి అలంకారం; అలంకారం, నగ; గుర్తు; టెక్కెం; గుర్రం; కొమ్ము; (ఉత్తర పదంగా ఉన్నప్పుడు) శ్రేష్ఠం, గొప్ప (సాధ్వీలలామ). రూ. లలామ.
లలిత వి. మనోహరమైన; ఉల్లాసకరమైన; సుకుమారమైన. నా. దుర్గ; స్త్రీ.
లలితం నా. ఆట, కేళి; అందం, సొగసు; అంగ విన్యాసరూప శృంగార చేష్ట; నిష్కాపట్యం.
లవం నా. కొంచెం; సూక్ష్మ కాలం; కోయడం.
లవలేశం నా. మిక్కిలి అల్పమైన అంశం.

లవిత్రం నా. కొడవలి.
లష్కరు నా. సైన్యం, సైన్య ఉండే పట్టణం.
లసత్ వి. ప్రకాశిస్తున్న.
లహరి నా. అల, తరంగం; ప్రవాహం.
లాంగలం నా. నాగలి; తాటిచెట్టు.
లాంగలి నా. బలరాముడు; కొబ్బరిచెట్టు.
లాంగూలం నా. తోక.
లాంఛనం నా. గుర్తు; పేరు, సంజ్ఞ; కలంకం, మచ్చ; చంద్రునిలో మచ్చ; నియమానుసారమైన పద్ధతి.
లాంఛనప్రాయం నా. పద్ధతి ప్రకారం చేసేది.
లాంఛనాలు నా. లాంఛనంగా చేసేవి, గౌరవాన్ని ప్రకటించడానికి చేయవలసినవి, విధిగా చేయవలసినవి.
లాంతరు నా. (ఇంగ్లీషు: లాంట్రిన్) దీపం. (గాలికి ఆరిపోకుండా ప్రత్యేకంగా తయారుచేసిన దీపం)
లాక్ష నా. లత్తుక, లక్క; ఒక రకమైన ఎరుపు రంగు పదార్థం.
లాఘవం నా. లఘుత్వం, తేలికతనం; అల్పత, కొద్దితనం; గాంభీర్యం లేమి; అగౌరవం; నేర్పు, ఒడుపు, నైపుణ్యం.
లాతి నా. ఇతరం, అన్యం; అన్యుడు. బ. లాతులు.
లాతివాడు నా. అన్యుడు, ఇతరుడు.
లాలన వి. బుజ్జగించే, లాలించే.
లాలస నా. కుతూహలం, తీవ్రమైన వాంఛ, ఆతృతతో కూడిన కోరిక; విచారం, దుఃఖం; ప్రార్థన, వేడుకొనడం.
లాలిత వి. మనోహరమైన; ప్రశంసనీయమైన. (ఏదో చేశామని అనిపించుకోడానికి చేసేది.)
లాలిత్యం నా. మనోజ్ఞత, మనోహరతి; సొగసు, చక్కదనం.
లావణ్యం నా. ఉప్పన; చక్కదనం, సౌందర్యం.
లావు నా. బలం, శక్తి; స్థూలం; సామర్థ్యం; ధైర్యం; రెక్క, పక్షం, రెక్క మొదలు, ఈక.
లాస్యం నా. నృత్యం; నృత్యం చేయడం; కామ వికారాలను తెలిపే నృత్యం; స్త్రీ నృత్యం; సుకుమార నృత్యం.
లాహిరి నా. మైకం, మత్తు.
లింగం నా. చిహ్నం, గుర్తు.
లిపి నా. పూతపూయడం; రాత, వ్రాత, అక్షర విన్యాసం; అక్షరాలు.
లిప్త నా. విగడియలో అరవయ్యో భాగం; క్షణమాత్ర కాలం.
లీల నా. క్రీడ, ఆట; వినోదం; అనాయాసం; పోలిక; సొగసు; విలాసం; నటన; విధం, రీతి.
లీలామాత్రం నా. విలాసమాత్రం.
లీలాశుకం నా. పెంపుడు చిలుక.
లీలోద్యానం నా. వినోదంకోసం ఉండే ఉద్యానం; ఇంద్రుని ఉద్యానం, నందన వనం.
లుంట నా. దోచుకోడం; దొర్లడం; ఛేదించడం.
లుంటాక వి. దొంగిలించే; దొర్లే; ఛేదించే.
లుంఠ నా. లుంట.
లుంఠాక వి. లుంటాక.
లురనం నా. దొర్లడం.
లుఠత్ వి. దొర్లుతూ ఉన్న.
లుఠిత వి. దొర్లిన.
లుప్తం నా. లోపింపజేయబడినది; నశింపజేయ బడినది; అతిక్రమింపబడినది; పోయినది; ఉపయెగంలో లేనిది.
లుబ్ధకుడు నా. బోయవాడు; లోభి.
లుబ్ధుడు నా. లోభి; అత్యాసక్తి గలవాడు.
లులాయం నా. దున్నపోతు, మహిషం.
లెంక నా. యోధుడు; భటుడు, సేవకుడు.

లెక్కపెట్టు క్రి. ఎంచు, గణించు; లక్ష్యపెట్టు, పరిగణించు. రూ. లెక్కసేయు, లెక్కించు.
లెస్స వి. క్షేమయుక్తమైన, మంచిదైన; శ్రేష్ఠమైన, ఉత్తమమైన. నా. క్షేమం; మేలు; మేలైనది. (దేశ భాషలందు తెలుగు లెస్స)
లే క్రి. లెమ్ము. వి. లేత, లేతదైన, చినదైన. (లేనగవు, లేగొమ్మ, లేమావి)
లేకునికి నా. లేకపోవడం.
లేగవును నా. సన్నని నడుము. రూ. లేగౌను.
లేత వి. పసిఐన, తరుణమైన; సుకుమారమైన, కోమలమైన; మెత్తనైన, అల్పమైన, చిన్నదైన.
లేనగవు నా. చిరునవ్వు, మందహాసం.
లేపం నా. పూయడం, రాయడం.
లేపనం నా. రాసే/పూసే పదార్థం; పూత, అలకడం.
లేప్రాయం నా. తరుణ వయస్సు.
లేమ నా. స్త్రీ.
లేమావి నా. లేత మామిడి, బాల రసాలం.
లేమి నా. లేకపోవడం; పేదరికం.
లేమిడి నా. అభావం; దారిద్ర్యం.
లేవడి నా. - పై -
లేశం నా. లవం, అత్యల్ప భాగం; అణువు.
లోకం నా. స్వర్గం, మర్త్యం, పాతాళం అనే మూడులోకాలు; ప్రపంచం; జనం; భూభాగం.
లోకకంటకుడు నా. దుర్మార్గుడు, లోకానికి బాధ కలిగించేవాడు.
లోకజ్ఞుడు నా. లోకస్వభావం తెలిసినవాడు.
లోకత్రయం నా. ముల్లోకాలు, స్వర్గ మర్త్య పాతాళాలు.
లోకపాలుడు నా. దిక్పాలకుడు; చక్రవర్తి.
లోకప్రవాదం నా. జనశ్రుతి, అందరు చెప్పుకొనే మాట, కిం వదంతి.
లోకబాంధవుడు నా. సూర్యుడు; శివుడు; విష్ణువు.
లోకసిద్ధం నా. జనుల వాడుకలో ఉన్నది; అందరిచే అంగీకరించబడినది.
లోకాపవాదం నా. (లోక+అపవాదం) లోకనింద, అందరు నిందించడం.
లోకాయతం నా. అనాత్మవాదం, నాస్తికమతం, చార్వాకమతం.
లోకులు నా. జనులు, ప్రజలు.
లోకోత్తరుడు నా. (లోక+ఉత్తరుడు) అసాధారణుడు; మానవులలో ఉత్తముడు.
లోకోక్తి నా. పదుగురాడు మాట, సామెత.
లోగడ అ. గతకాలం, పూర్వం, ఇంతకు ముందు.
లోగిలి నా. ఇల్లు.
లోగొను క్రి. లోపలికి దీసికొను; వశపరచుకొను.
లోచన వి. ప్రకాశింపజేసే; దృశ్యమైన, కనిపించే.
లోచనం నా. కన్ను; చూపు, చూడడం. రూ. లోచన.
లోచూపు నా. జ్ఞాన దృష్టి.
లోనుగా అ. మొదలుగా.
లోపాముద్ర నా. అగస్త్యుని భార్య.
లోపాయకారి వి. రహస్యంగా ఒక వైపుకు మొగ్గిన, గుట్టు అయిన.
లోబడు క్రి. వశమగు; కుంగు; హీనస్థితి నొందు.
లోబరచు క్రి. వశం చేయు.
లోభం నా. అత్యాశ, దురాశ; ఆసక్తి, అమితమైన కోరిక; పిసినారితనం.
లోభవర్తి నా. పిసినిగొట్టుతనం గలవాడు, లోభి.
లోభి నా. లోభం కలవాడు, పిసినారి; దురాశ కలవాడు; కోరికలు కలవాడు.

లోల వి. కదలే, చంచలమైన; మిక్కిలి ఆసక్తి కల; కలత పొందిన.

లోలాక్షి నా. (లోల+అక్షి) చంచలాక్షి, స్త్రీ.

లోలార్కుడు నా. కాశీ క్షేత్రంలోని సూర్యుడు.

లోలుడు నా. కోరిక కలిగినవాడు.

లౌకిక వి. లోక సంబంధమైన, భూలోక సంబంధమైన.

లౌక్య వి. ప్రపంచ సంబంధమైన, మనుష్య సంబంధమైన.

లౌక్యం నా. అనుకూల ప్రతికూల వర్గాల మెప్పుపొందుతూ పనిని సాధించే నేర్పు.

లౌల్యం నా. చంచలత, చపలత; ఎక్కువ కోరిక, విషయాసక్తి.

వ

వంక నా. వంకర; వక్రత; వంపు; సెలయేరు; వంకర పని; కుత్సితపు పని; పక్క, వైపు, దిక్కు; పక్షం; వ్యాజం, నెపం.
వంగడం నా. వంశం.
వంచకుడు నా. మోసం చేసేవాడు; చెడ్డవాడు, ఖలుడు.
వంచన నా. మోసం; కుట్ర; భ్రాంతి; నాశం.
వంటచెరకు వి. వంట చేయడానికి పొయ్యిలో పెట్టుకొనే కట్టెలు, వంటకట్టెలు.
వంత నా. దుఃఖం, విచారం.
వంతు నా. భాగం; పోటీ, స్పర్థ; సామ్యం; వరుస.
వందనం నా. నమస్కారం; స్తోత్రం.
వందనీయుడు నా. నమస్కరింపదగినవాడు.
వందారుడు నా. స్తోత్రం చేసేవాడు, స్తోత్ర పాఠకుడు; గోత్రనామాలు చెప్పి పాదాలు సోకి మొక్కేవాడు; స్తోత్రం.
రూ. వందారువు.
వంది నా. స్తోత్ర పాఠకుడు, స్తుతి చేస్తూ జీవించేవాడు. (వందిమాగధులు.)
వందితుడు నా. నమస్కరింపబడినవాడు, స్తుతింపబడినవాడు.
వందురు క్రి. దుఃఖపడు; పరితపించు.
వంద్యుడు నా. నమస్కరింపదగినవాడు, స్తుతింపదగినవాడు; కొనియాడదగినవాడు, శ్లాఘ్యుడు.
వంధ్య నా. గొడ్రాలు.
వంశం నా. వంగడం; అన్వయం; తండ్రి తాతల పరంపర; సంతతి; వెదురు; అమ్ము, బాణం; పిల్లన గ్రోవి.
వంశనాళం నా. పిల్లన గ్రోవి.
వంశి నా. పిల్లనగ్రోవి; రక్తనాళం.
వంశీధరుడు నా. కృష్ణుడు.
వకుళం నా. పొగడ, పొగడచెట్టు.
వక్కణ నా. వ్యాఖ్యానం, వివరణ; పలుకు.
రూ. వక్కణం.
వక్కాణించు క్రి. వ్యాఖ్యానించు, వివరించి చెప్పు; చెప్పు.
వక్త నా. మాట్లాడేవాడు; ప్రసంగించేవాడు; బోధించేవాడు.
వక్తృత్వం నా. వక్త లక్షణం; మాట్లాడే నేర్పు; ఉపన్యసించడం; ఉపన్యాస కళ.
వక్తవ్య వి. చెప్పదగిన, ప్రకటింపదగిన; నింద్యమైన; నీచమైన.
వక్త్రం నా. నోరు, ముఖం; జంతు ముఖం; ప్రారంభం, మొదలు.
వక్రం నా. వంకరైనది; మర్యాద లేనిది.
వక్రగతి వి. వంకరగా పోయే; వంకరైన నడకగల.
వక్రత నా. వంకర; వంకర బుద్ధి.
వక్రదృష్టి నా. మెల్లచూపు, వంకర చూపు గలవాడు; చెడు దృష్టి గలవాడు.
వక్రించు క్రి. వెనుకకు నడచు, మరలు; ప్రతిఘటించు; అదృష్టం కలసిరాకపోవు.
వక్రీకరించు క్రి. తప్పుగా చెప్పు.
వక్షం నా. స్తనం, రొమ్ము, కుచం, వక్షస్థలం, ఎడద. రూ. వక్షస్సు.
వక్షోజం నా. స్తనం, కుచం.
వక్షోరుహం నా. – పై –
వగ నా. తహతహ; దుఃఖం, విచారం, బాధ, సంతాపం; తలపు; విలాసం, టెక్కు
వగచు క్రి. దుఃఖించు, బాధపడు, విలపించు; పశ్చాత్తాపపడు; సంశయించు.
వగపు నా. దుఃఖం, బాధ, వగ; శోకం; కీడు.

వగర్చు క్రి. నిట్టూరుచు.
వగర్పు నా. శ్వాసం. రూ. వగరుపు.
వగలాడి నా. విలాసవతి, ఒయారి.
వగలు నా. విలాసం, ఒయారం, టెక్కు
వచనం నా. మాట, పలుకు, వాక్యం; చెప్పడం; సిద్ధాంతం (శాస్త్రవచనం, శ్రుతివచనం, స్మృతివచనం); ఛందోబద్ధం కాని రచన.
వచ్చుబడి నా. రాబడి.
వజ్రం నా. ఒక మణి; పిడుగు.
వజ్రనాభం నా. కృష్ణుని చక్రం, సుదర్శనం.
వజ్రమయం నా. వజ్రాలతో ప్రచురమైన; వజ్రంలా కఠినమైన; క్రూరమైన.
వజ్రాయుధం నా. ఇంద్రుని ఆయుధం.
వటం నా. మర్రి చెట్టు; గవ్వ; చిన్న గోళం, ఉండ; నిండు సున్న.
వటపత్రం నా. మర్రి ఆకు.
వటపత్రశాయి నా. విష్ణువు, శ్రీకృష్ణుడు.
వటబీజం నా. మర్రి విత్తనం.
వటువు నా. వడుగు; బాలుడు; బ్రహ్మచారి. రూ. వటుడు.
వట్టిపోవు క్రి. ఎండిపోవు; పాలులేనిదగు. (ఆవు వట్టి పోయింది.)
వట్టు క్రి. ఇంకు; శుష్కించు; కృశించు; పాలులేనిది అగు.
వట్రువ నా. రాతలో వ్యంజనంతో చేరిన ఋకార చిహ్నం (ృ). అ. గుండ్రంగా, వర్తులంగా.
వడముడి నా. భీముడు.
వడి నా. వేగం; శౌర్యం; శక్తి, సామర్థ్యం; (ఛందస్సులో) వళి .
వడుగు నా. ఉపనయనం; వడుగైన బాలుడు, బ్రహ్మచారి.
వత్స నా. లేగదూడ; బాలిక. రూ. వత్సం.
వత్సల నా. తన దూడపై మిక్కిలి ప్రేమగల ఆవు; బిడ్డలను మిక్కిలి ప్రేమించే తల్లి, స్త్రీ.
వత్సలత నా. సంతానం పై ఉండే ప్రేమ.
వదంతి నా. మాటలాడడం, సంభాషణ; జనశ్రుతి, జనప్రవాదం, జనులు అనుకొనే మాట.
వదనం నా. ముఖం; నోరు; ముందు భాగం.
వదరుబోతు నా. వ్యర్థంగా మాట్లాడేవాడు; దంభాలు పలికేవాడు.
వదాన్యుడు నా. గొప్ప దాత.
వధ నా. చంపడం. రూ. వధం
వధువు నా. పెళ్ళి కూతురు; స్త్రీ; భార్య కోడలు. బ. వధువులు.
వధూజనం నా. స్త్రీలు.
వధూటి నా. స్త్రీ; కన్యక; కోడలు.
వధ్య నా. చంపడం, వధించడం.
వధ్యభూమి నా. ఉరితీసే చోటు.
వధ్యశిల నా. వధించడానికి ఆధారంగా ఉంచే రాయి.
వధ్యుడు నా. చంపదగినవాడు.
వనం నా. అడవి; నివాసస్థలం, ఇల్లు; నీరు.
వనచరం నా. అడవి జంతువు.
వనచరుడు నా. అడవిలో తిరిగేవాడు.
వనజం నా. పద్మం, తామరపువ్వు
వనజాక్షి నా. (వనజ+అక్షి) పద్మాలవంటి నేత్రాలు కలది, స్త్రీ.
వనజాతం నా. పద్మం.
వనజాతముఖి నా. పద్మం వంటి ముఖం కలది, స్త్రీ.
వనధి నా. సముద్రం, కడలి.
వనమాలి నా. విష్ణువు, శ్రీకృష్ణుడు.
వనరు క్రి. విచారించు, చింతించు; దీనంగా మాట్లాడు; ఒప్పు; ఉండు. నా. విచారం, చింత; వీలు, సౌకర్యం; సహజ సంపద.

సుందరయ్య గ్రంథాలయ 88984

వనిత నా. స్త్రీ. ప. మహిళ, పడతి, నారి.
వన్య వి. అడవిలో పుట్టిన తద్రం. నా. కోట; కోట శిఖరం; తీరం; సీసం.
వన్నెలాడి నా. విలాసం కలది.
వన్నెలాడు నా. అందగాడు.
వయఃపరిణతి నా. పెద్దవయస్సు, పరిణతి చెందిన వయస్సు.
వయఃపరిమితి నా. తగిన వయస్సు.
వయఃప్రమాణం నా. జీవిత కాలం; జీవిత పరిమితి.
వయస్య నా. చెలికాడు, చెలికత్తె.
వయోధికుడు నా. (వయః+అధికుడు) ముసలివాడు; వయస్సుచే పెద్దవాడు.
వయోవృద్ధుడు నా. వయస్సులో పెద్దవాడు.
వయోహాని నా. వయస్సు గడవడం.
వర వి. శ్రేష్ఠమైన.
వరణం నా. ఎన్నుకోడం, ఎంచడం; యాచించడం, వేడికోలు; పరివేష్టించడం; కన్యను వరించడం; ఋత్విక్కులు మొ॥ వారిని పూజించడం; ప్రాకారం, చుట్టుగోడ; వంతెన.
వరద నా. నదీ ప్రవాహంలోకి ఎక్కువగా నీరు రావడం, ప్రవాహం, నదులు వాగులు పొంగి పరిసరాలను ముంచడం; ఒకనది; కన్యక; దుర్గ.
వరదుడు నా. వరాలను ఇచ్చేవాడు, భగవంతుడు; ప్రసన్నుడు.
వరపు నా. వాన లేకపోవడం, కాటకం.
వరవుడం నా. దాస్యం.
వరవుడు నా. సేవకుడు, సేవకురాలు.
వరలు క్రి. ప్రకాశించు, ఒప్పు; ప్రవర్తించు; వ్యాపించు.
వరానన నా. స్త్రీ, మనోజ్ఞమైన ముఖం గల స్త్రీ.
వరారోహ నా. సుందరి, అందగత్తె.
వరాహం నా. పంది, అడవిపంది. ప. సూకరం.
వరివస్య నా. పూజ, అర్చన; సేవ, ఉపచారం.
వరిష్ఠ వి. శ్రేష్ఠమైన; మిక్కిలి పెద్ద; మిక్కిలి విశాలమైన.
వరుడు నా. పెండ్లికొడుకు; శ్రేష్ఠుడు. (కవివరుడు.)
వరువాత నా. తెల్లవారగట్ల, ప్రాతఃకాలం.
వరేణ్య వి. కోరదగిన; శ్రేష్ఠమైన; ప్రధానమైన.
వరేణ్యుడు నా. ముఖ్యుడు, శ్రేష్ఠుడు. (కవివరేణ్యుడు)
వర్గం నా. సజాతీయ సమూహం, సంఘం; పక్షం, వైపు; విభాగం; బృందం; వర్ణ సముదాయం, పద సముదాయం. రూ. వర్గు, వర్గువు.
వర్చస్వి నా. శక్తి గలవాడు; చురుకైనవాడు; కాంతి గలవాడు.
వర్చస్సు నా. బలం, శక్తి; కాంతి, తేజస్సు; ఆకారం, రూపం.
వర్జనం నా. విడవడం, విడిచిపెట్టడం.
వర్జ్య వి. విడువదగిన.
వర్జించు క్రి. విడుచు, పరిత్యజించు.
వర్ణం నా. రంగు; కులం; అక్షరం. (వి.) వన్నె.
వర్ణన నా. గుణగణాల ప్రకటన.
వర్ణనీయ వి. వర్ణింపదగిన, ప్రశంసింపదగిన.
వర్ణుడు నా. వర్ణం కలవాడు.
వర్ధంతి నా. ఒకవ్యక్తి మరణించిన తేది.
వర్ధనం నా. పెంపు, అభివృద్ధి.
వర్ధిల్లు క్రి. అభివృద్ధి పొందు; ప్రబలు.
వర్ధిష్ణువు నా. వృద్ధిపొందేది/వాడు.
వర్షం నా. వాన, వాన కురవడం; సంవత్సరం; ప్రపంచభాగం, దేశం (భరతవర్షం); మేఘం, మబ్బు.

వర్షాభావం నా. (వర్ష+అభావం) వర్షాలు లేకపోవడం.
వల నా. జాలం, చేపలు పక్షులు మొ వాటిని పట్టేసాధనం.
వలకేలు నా. కుడి చేయి.
వలగొను క్రి. (వలను+కొను) చుట్టుతిరుగు, కుడికి తిరుగు, ప్రదక్షించు; చుట్టుకొను, పరివేష్టించు.
వలచినట్లు క్రి.వి. నచ్చిన విధంగా.
వలచు క్రి. అపేక్షించు, కోరు; మోహించు; ప్రేమించు.
వలచేయి నా. కుడి చేయి.
వలను వి. కుడి, దక్షిణపుదైన; యుక్తమైన; సాధ్యమైన. నా. దిక్కు, వైపు; పక్క అనుకూల్యం; పార్శ్వం; ఉపాయం; ఒప్పిదం; విధం; శక్తి, సామర్థ్యం; కారణం; మర్యాద.
వలపన్ను క్రి. జంతువులనుగాని పక్షులనుగాని పట్టుకోడానికి వల బిగించి ఉంచు; వశపరుచుకోడానికి మోసంతో పథకం వేయు.
వలపల నా. కుడి వైపు, దక్షిణ పార్శ్వం.
వలపించు క్రి. ప్రీతి నొందించు; కామింపజేయు.
వలపు నా. కోరిక, ప్రేమ, నెనరు; మోహం.
వలభి నా. ఇంటి నడి కొప్పు; ఇంటి పైన ఉండే చంద్రశాల; ముంజూరు.
వలయం నా. కడియం, మురుగు; చుట్టు; గుండ్రంగా ఉండేది; ఆవరణం, కంచె, ప్రహరి; చక్రం; మండలం. (భూవలయం)
వలయిత వి. చుట్టబడిన, చుట్టూ ఆవరింపబడిన.
వలరాజు నా. మన్మథుడు.
వలరాయడు నా. మన్మథుడు; జాలరి, బెస్త.
వలస నా. స్వదేశం విడిచి పరదేశం వెళ్లడం.
వలసపోవు క్రి. పరదేశం పోవు.
వలువ నా. వస్త్రం, బట్ట, సన్నవస్త్రం. రూ. వలువు, వలువం. ప. చేలం.
వల్కలం నా. చెట్టుమీది పట్ట (బెరడు), నార; నారబట్ట. రూ. వల్కం.
వల్మీకం నా. పుట్ట. రూ. వాల్మీకం.
వల్లకి నా. వీణ. రూ. వల్లకం.
వల్లభ నా. భార్య,ప్రియురాలు. బ. వల్లభలు.
వల్లభుడు నా. భర్త, ప్రియుడు. బ. వల్లభులు.
వల్లమాలిన వి. మితిమీరిన, ఎక్కువైన.
వల్లరి నా. లత, తీగ; లేతకొమ్మ; పూలగుత్తి. బ. వల్లరులు.
వల్లి నా. లత, తీగ; భూమి; సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భార్య.
వల్లె అ. అలాగే, సరే.
వశం నా. స్వాధీనత, లోకువ, లోబడడం, అధీనంలో ఉండడం.
వశంవదుడు నా. విధేయుడు, లోబడినవాడు.
వశపరచుకొను క్రి. లొంగదీసుకొను.
వశీకరణం నా. లోబరచుకోడం; మంత్రం మొ। వాటితో వశం చేసుకోడం; ఆకర్షించే సాధనం.
వశ్యవాక్కు నా. వాక్కు వశంలో ఉన్నవాడు.
వశ్యుడు నా. వశం చేసుకోదగినవాడు, లోబరచుకోదగినవాడు; లోబడినవాడు, విధేయుడు.
వసంతం నా. ఒక ఋతువు (చైత్ర వైశాఖ మాసాలు); సంగీతంలో ఒక రాగం; సంవత్సరం; నీళ్ళలో పసుపు సున్నం కలపగా ఏర్పడిన ఎర్రటి ద్రవం.
వసంతుడు నా. మన్మథుని సహచరుడు; నాటకాలలో విదూషకుని పేరు.

వసతి నా. వసించడం; ఉనికి; ఇల్లు; మార్గమధ్యంలో ఆగే బస; జైన మఠం.
వసారా నా. సావిడి (మండువా ఇళ్ల మధ్యభాగం), పంచ (ఇంటి పక్క చూరు కింది స్థలం). రూ. వసార.
వసివాడు క్రి. మిక్కిలి వాడిపోవు, ఎక్కువగా శుష్కించు.
వసిష్ఠ నా. గోదావరి పాయలలో ఒకటి.
వసిష్ఠుడు నా. సప్తర్షులలో ఒకడు, అరుంధతి భర్త; పురోహితుడు.
వసుంధర నా. భూమి.
వసుధ నా. - పై -
వసుధాధరం నా. పర్వతం.
వసుధాధిపుడు నా. (వసుధా+అధిపుడు) రాజు.
వసుధైక వి. (వసుధా+ఏక) లోకానికి అంతకు ఒక్కటిఐన; లోకం అంతా ఒక్కటిఐన.
వసుమతి నా. భూమి.
వసుమతీ చక్రం నా. భూమండలం.
వసువు నా. ధనం; రత్నం; బంగారం; నీరు; ఒక రాజు; కుబేరుడు; శివుడు; కిరణం; అగ్ని; సూర్యుడు; అష్ట వసువులలో ఒకరు.
వస్తుతః అ. స్వభావరీత్యా.
వహ్ని నా. అగ్ని.
వా నా. నోరు; మాట; కత్తి వాదర. రూ. వాయి.
వాంఛ నా. కోరిక, మనోరథం.
వాంఛనీయ వి. కోరదగిన.
వాంఛించు క్రి. కోరు.
వాంఛితం నా. కోరబడినది; కోరిక.
వాక నా. ఏరు, సెలయేరు.
వాకిలి నా. ద్వారం, గృహ ద్వారం; ఇంటి ముందరి భాగం.
వాక్పారుష్యం నా. పరుషవాక్కు, నిందించడం, కరకుదనంతో కూడిన మాటలు.
వాక్రుచ్చు క్రి. పలుకు; చెప్పు, వచించు, పేర్కొను.
వాగు నా. ఏరు, నది; సైన్యం; పక్షం, వైపు.
వాగ్దానం నా. మాట ఇవ్వడం, ఒట్టు.
వాగ్మి నా. గొప్ప వక్త, గొప్పగా ఉపన్యసించ గలిగినవాడు; బృహస్పతి.
వాగ్యుద్ధం నా. వాక్కలహం, తీవ్ర వివాదం.
వాఙ్మయం నా. భాషా ప్రపంచం; సారస్వతం.
వాచస్పతి నా. బృహస్పతి.
వాచాలుడు నా. వదరుబోతు, పనికిమాలిన మాటలు మాట్లాడేవాడు, ఎక్కువగా మాట్లాడేవాడు.
వాజి నా. గుర్రం; బాణం; ఇంద్రుడు; బృహస్పతి.
వాటిక నా. ఇంటిస్థలం, స్థలం; ఉద్యానం.
వాటిల్లు క్రి. కలుగు, సంభవించు, జరుగు.
వాడి వి. పదునైన, సూటి అయిన.
వాడిమి నా. తేజం, ప్రతాపం; పరాక్రమం; తీవ్రత; శౌర్యం.
వాణి నా. మాట, పలుకు; సరస్వతి.
వాతం నా. గాలి. ప. వాతూలం, వాయువు.
వాతపడు క్రి. వశమగు, దెబ్బకు గురి అగు, బలైపోవు. (కొందరు కలుషిత మద్యం వాతపడి మరణిస్తున్నారు.)
వాతాయనం నా. గుర్రం; కిటికి; గవాక్షం; మండపం; ఆకు.
వాతాహతి నా. గాలి తాకిడి, గాలి దెబ్బ; పెనుగాలి.
వాతూలం నా. గాలి, సుడిగాలి.
వాత్య నా. సుడిగాలి.
వాత్సల్యం నా. బిడ్డల పట్ల ప్రేమ; స్నేహం, చెలిమి; మిక్కిలి ప్రేమ, దయ.
వాదర నా. కత్తి మొ॥ వాటి అంచు, తీక్షణధార.
వాపి నా. నడబావి, దీర్ఘిక.

వాపోవు క్రి. ఏడ్చు; బాధపడు; అరుచు.
వామ వి. ఎడమదైన; ప్రతికూలమైన, వక్రమైన, కుటిల స్వభావం కల; అందమైన; పొట్టి. నా. స్త్రీ; సౌందర్యవతి అయిన స్త్రీ; గౌరి; లక్ష్మి; సరస్వతి.
వామదేవుడు నా. శివుడు.
వామలోచన నా. అందమైన కన్నులు గలది, స్త్రీ.
వామాక్షి నా. - పై -
వాయసం నా. కాకి.
వాయి నా. నోరు; ముఖం; వాదర.
వాయువు నా. గాలి. ప. అనిలం; పవనం; మరుత్తు; మారుతం; సమీరం; సమీరణం.
వాయుసఖుడు నా. వాయువు సఖుడుగా కలవాడు, అగ్ని.
వాయుసారథి నా. వాయువు సారధిగా కలవాడు, అగ్ని.
వారణం నా. ఏనుగు; కవచం; నివారించడం, అడ్డగించడం; విఘ్నం, ఆటంకం.
వారధి నా. వంతెన.
వారాంగన నా. వేశ్య.
వారాంనిధి నా. సముద్రం.
వారాశి నా. - పై -
వారాహం నా. పంది, అడవిపంది. రూ. వరాహం.
వారాహి నా. ఆడు పంది; భూమి.
వారి నా. నీరు, జలం.
వారించు క్రి. నిరోధించు.
వారిచరం నా. నీటిలో చరించేది, చేప; మొసలి.
వారిజం నా. శంఖం; పద్మం.
వారిజనేత్ర నా. పద్మాలవంటి కన్నులు కలది, స్త్రీ.
వారిదం నా. మేఘం.
వారిధరం నా. - పై -
వారిధి నా. సముద్రం. రూ. వార్ధి.
వారిరుహం నా. పద్మం, తామర.
వారువం నా. గుర్రం.
వారోత్సవం నా. వారం రోజులపాటు జరిగే ఉత్సవం.
వార్ధక్యం నా. ముసలితనం, ముదిమి.
వార్షిక వి. వర్షాల సంబంధమైన, వర్షాకాల సంబంధమైన; సంవత్సర కాల పరిమితి గల; సంవత్సరానికి వచ్చే లేదా సరిపోయే.
వార్షుక వి. వర్షించే.
వార్ష్ణేయుడు నా. కృష్ణుడు.
వాలం నా. బెబ్బులి, వ్యాఘ్రం; తోక; ఆచ్ఛాదనం; జుట్టు; గుర్రపు పిల్ల.
వాలాయం వి. నిరంతరమైన; అనివార్యమైన. నా. నిర్బంధం, నిరోధం. అ. అవశ్యం, తప్పక.
వాలారు క్రి. ఒప్పు; ఉపశమిల్లు. వి. దీర్ఘమైన; ఇంపైన, మనోహరమైన; వాడి అయిన.
వాలిక వి. దీర్ఘమైన, పొడుగైన; వాడి అయిన.
వాలుగంటి నా. విశాలమైన కన్నులు కలది, స్త్రీ. రూ. వాల్గంటి.
వాల్కలం నా. నారబట్ట. రూ. వల్కలం.
వాల్లభ్యం నా. వల్లభుని ధర్మం; దొరతనం, అధికారం; ప్రేమ, అనురాగం, వలపు.
వావదూకుడు నా. యుక్తి యుక్తంగా మాట్లాడేవాడు; వదరుబోతు; ఏకధాటిగా మాట్లాడేవాడు.
వావి నా. బంధుత్వం.
వావిడిచి అ. నోరారా.
వావిరి వి. ఎక్కువైన, అధికమైన; మేలైన. నా. క్రమం; అనుగతి; ఆధిక్యం, గొప్పది; ధూర్తుడు.
వాసగృహం నా. పడకటిల్లు.
వాసన నా. పరిమళం కలిగించడం; గంధం; ఆశ, అపేక్ష; జ్ఞానం; స్మృతికి హేతువగు సంస్కారం; భావన; పూర్వజన్మగత సంస్కారం; ఊహ, ఆశయం; గౌరవం.

వాసరం నా. దినం, దివసం.
వాసవి నా. అర్జునుడు; ఇంద్రుడు; - పై -
వాసవుడు నా. ఇంద్రుడు.
వాసస్థానం నా. నివసించేచోటు, ఇల్లు.
వాసి నా. తారతమ్యం; భేదం; ఆధిక్యం; ప్రసిద్ధి; గొప్పతనం; అందం.
వాసికెక్కు క్రి. ప్రసిద్ధికెక్కు
వాసితనం నా. గొప్పతనం.
వాస్తవం నా. యథార్థమైనది, నిజమైనది; నిశ్చితమైనది.
వాస్తవిక వి. యథార్థమైన, నిజమైన; సిద్ధాంతీకరింపబడిన; సహజమైన.
వాహకం నా. వహించేది, మోసేది.
వాహిని నా. సైన్యం, సేన; నది, ఏరు.
వాహ్యాళి నా. స్వారి; విహారం; షికారు.
వింగడించు క్రి. వేరుపరచు.
వింజామరం నా. విసనకర్ర, వీవెన.
వింటిబద్ద నా. ధనుస్సు.
వింత నా. అద్భుత కార్యం; సొగసు, అందం; చమత్కారం; ఆశ్చర్యం; వినోదం; అపూర్వ విషయం.
విందు నా. చుట్టం, బంధువు; అతిథి; బంధు మిత్రులకు పెట్టే భోజనం; ఆతిథ్యం.
వింశతి నా. ఇరవై, ఇరవై సంఖ్య గలది. (హంసవింశతి)
వింశతితమ వి. ఇరవయ్యో.
వికచ వి. విచ్చిన, వికసించిన; వ్యాపించిన, ప్రసరించిన; స్పష్టంగా కనిపించే
వికటించు క్రి. ప్రతికూలించు.
వికత్థనుడు నా. ఆత్మస్తుతి చేసికొనేవాడు; వ్యాజస్తుతి చేసేవాడు.
వికర్మం నా. అన్యాయ కార్యం, అపవిత్ర కార్యం; విభిన్న కార్యం.
వికల వి. ఒకభాగం లేదా ఒక అవయవం లేని; బెదరిన, భయపెట్టబడిన; కలత నొందిన, విచ్ఛిన్నమైన.
వికల్పం నా. సంశయం, విచికిత్స; ఊహ, భావన; కల్పనం; అజ్ఞానం; తారతమ్యం.
వికసనం నా. వికాసం.
వికసిల్లు క్రి. అలరు, పుష్పించు, వికసించు.
వికస్వర వి. వికసించే; ప్రకాశించే; బిగ్గరైన.
వికారం నా. ఆకారంలో మార్పు; రూపాంతర ప్రాప్తి; చిత్తవృత్తి, మనోవ్యాపారం, చేష్ట
వికాసం నా. స్పష్టపరచడం, స్ఫుటంగా చూపడం; వికసించడం, విరియడం; సంతోషం; పెరుగుదల, అభివృద్ధి.
వికీర్ణం నా. చెదరినది, విడిపోయినది; వెదజల్లబడినది; ప్రసిద్ధమైనది.
వికుంఠిత వి. అడ్డగింపబడిన.
వికృత వి. వికారం పొందిన, మార్పు చెందిన; మనోవికారం గల; ఇష్టం లేని; అసాధారణమైన; స్వభావ విరుద్ధమైన.
విక్రమం నా. పరాక్రమం, వీరత్వం.
విక్రమించు క్రి. పరాక్రమం చూపు.
విక్రయించు క్రి. అమ్ము.
విక్షేపం నా. చెదరగొట్టడం; ప్రయోగించడం, (బాణం మొ వాటిని) వదలడం; కంపించడం; కలవరపాటు; భయం.
విఖ్యాత వి. ప్రసిద్ధమైన.
విఖ్యాతి నా. ప్రసిద్ధి, కీర్తి.
విఖ్యాపనం నా. ప్రకటించడం, ఉద్ఘోషించడం; వివరించడం, స్పష్టపరచడం.
విగత వి. పోయిన; లేని.
విగతచక్షువు నా. కన్నులు లేనివాడు, అంధుడు, గుడ్డివాడు.
విగతజీవి నా. చనిపోయినవాడు; నష్టపోయినవాడు.
విగళిత వి. జారిన; కారిన; కరిగిన; చెదరిన; వదులైన; తొలగిపోయిన.
విగాధ వి. మునిగిన; లోతైన.

విగ్రహం నా. ఆకారం, రూపం; బొమ్మ, ప్రతిమ; శరీరం; కలహం; యుద్ధం (సంధికి వ్యతిరేకం); రాజ్యతంత్రంలోని ఆరు గుణాలలో ఒకటి.
విగ్రహపుష్టి నా. పొడుగ్గాను బలిష్టంగాను ఉండే శరీరాకృతి.
విగ్రహించు క్రి. కలహించు, విరోధపడు.
విఘటిత వి. వేరుచేయబడిన, పగులగొట్టబడిన; విఘ్నంచేయబడిన.
విఘాతం నా. నాశం; విఘ్నం, అడ్డంకి; చంపడం, హింసించడం; పెద్ద దెబ్బ.
విఘ్నం నా. అంతరాయం, ఆటంకం, అడ్డంకి; శ్రమ, కష్టం.
విఘ్ననాయకుడు నా. వినాయకుడు. ప. విఘ్ననాశకుడు, విఘ్నహారి.
విఘ్నాయత్తులు నా. (విఘ్న+ఆయత్తులు) విఘ్నాలకు అధీనులు.
విఘ్నాయాస సంత్రస్తులు నా. ఆటంకాల శ్రమవల్ల భయపడినవారు.
విచక్షణ నా. మంచి చెడులను గుర్తించే జ్ఞానం; వివేకం.
విచక్షణుడు నా. పండితుడు, సూక్ష్మ దృష్టి కలవాడు, మంచిచెడులను గుర్తించగలవాడు; వివేకశాలి; బుద్ధిమంతుడు; నిపుణుడు, నేర్పరి.
విచారణ నా. పరీక్ష, పరిశోధనం; ఆలోచన, పరిశీలన; సంశయం.
విచారపడు క్రి. సంతాపం చెందు, చింతిల్లు.
విచారించు క్రి. బాధపడు; పరిశీలించు; (అడిగి) తెలిసికొను; పరామర్శించు.
విచికిత్స నా. సంశయం, నిశ్చయం లేకపోవడం; తప్పు.
విచ్చలవిడి నా. స్వేచ్ఛా ప్రవృత్తి, స్వాతంత్ర్యం; స్వేచ్ఛ.
విచ్ఛిత్తి నా. నరకడం; పగులగొట్టడం; విభజించడం, వేరుచేయడం; వినాశం, ముగియడం.
విచ్ఛేదం నా. ముక్కలుగా చేయడం, నరకడం; విభజించడం, వేరుపరచడం; విఘాతం, ఆటంకం, అవకాశం, విరామం; ఆగిపోవడం, అంతమవడం; రూ. విచ్ఛేదనం.
విజనం నా. జనులులేని ప్రదేశం, నిర్జన స్థలం.
విజయంచేయు క్రి. విచ్చేయు, వచ్చు; వెళ్ళు.
విజయుడు నా. అర్జునుడు; యముడు; విష్ణువు ద్వారపాలకులలో ఒకడు.
విజాతీయ వి. వేరువర్గానికి చెందిన; ఇతర జాతికి చెందిన.
విజిగీష నా. జయించాలనే ఇచ్ఛ; పోటీ, స్పర్థ, ఒకరిని మించాలనే కోరిక.
విజృంభించు క్రి. చెలరేగు; వికసించు.
విజ్ఞానం నా. తెలివి, ప్రజ్ఞ. (వి.) విన్నాణం.
విజ్ఞానదాయకం నా. విజ్ఞానాన్ని కలిగించేది.
విజ్ఞుడు నా. విద్వాంసుడు, బాగా తెలిసినవాడు, జ్ఞాని; సమర్థుడు.
విటపం నా. కొమ్మ, శాఖ; చివురు, పల్లవం; కొత్తమొలక; వ్యాప్తి, విస్తరించడం.
విటపి నా. చెట్టు; మర్రిచెట్టు.
విడంబన నా. అనుకరణం; మారువేషం; వంచన, మోసం; బాధించడం; పరిహసించడం; తిరస్కరించడం.
విడంబించు క్రి. అనుకరించు, అనుసరించు; మోసపుచ్చు; అతిశయించు.
విడనాడు క్రి. విడుచు, త్యజించు.
విడిది నా. బసచేయు చోటు; నివాసం, ఉనికి; మార్గమధ్యంలో నివసించే చోటు.
విడియం నా. తాంబూలం. రూ. విడెం, విడ్యం, వీడెం, వీడియం, వీడ్యం.

విడియించు క్రి. విడియునట్లుచేయు, దింపు.
విడియు క్రి. బసచేయు; సేనలు బసచేయు; వీడిపోవు.
విడుత నా. తడవ, మారు, సారి. రూ. విడత.
విడుమర్చు క్రి. విడువడునట్లు చేయు, వేర్పాటుచేయు. రూ. విడమర్చు.
విడ్డూరం నా. వింత, ఆశ్చర్యం; మూర్ఖత్వం.
వితంతువు నా. భర్త చనిపోయిన స్త్రీ, విధవరాలు. వ్య. విధురుడు.
వితత వి. వ్యాపించిన, విస్తరించిన; ఆచరింపబడిన.
వితతి నా. వ్యాప్తి; సమూహం; వరుస, పంక్తి.
వితరణం నా. దానం, ఈవి.
వితరణశీలి నా. దానగుణం కలది/వాడు.
వితర్కించు క్రి. సంశయించు; ఆలోచించు.
వితానం నా. వ్యాప్తి; సమూహం; యజ్ఞం; అవసరం, అదను; తెరపి, అవకాశం.
వితావిత క్రి.వి. చెల్లాచెదరు.
విత్తం నా. ధనం, పైకం.
విదగ్ధుడు నా. పండితుడు; పొగరుబోతు; నేర్పరి, చతురుడు; కపటి అయినవాడు.
విదళనం నా. బద్దలవడం.
విదారక వి. చీల్చే, విభజించే.
విదారకం నా. ప్రవాహం మధ్యలో అడ్డుగా తగిలే చెట్టు లేదా రాయి; చెలమ.
విదారి నా. చీల్చేవాడు.
విదాహం నా. కాలడం, తగులబడడం; పెద్ద మంట; ఎక్కువ దాహం.
విదిత వి. తెలిసిన; తెలుపబడిన; ప్రఖ్యాతమైన.
విదుడు నా. వేత్త, జ్ఞాని. (శాస్త్రవిదుడు, ధర్మవిదుడు)
విదుల్చు క్రి. దులుపు, రాల్చు. రూ. విదుర్చు.
విదుషి నా. విద్వాంసురాలు, పండితురాలు
విదుషీమణి నా. - పై -
విద్య నా. చదువు; జ్ఞానం. (వి.) విద్దె, విద్దియ.
విద్యమాన వి. సమక్షంలో ఉన్న, ఎదుట ఉన్న; సత్యమైన, యథార్థమైన.
విద్యాచణుడు నా. విద్యచే ప్రసిద్ధి కెక్కినవాడు.
విద్యాధనం నా. విద్య అనే ధనం.
విద్యాపారగుడు నా. విద్యయందు నైపుణ్యం గలవాడు.
విద్యుల్లత నా. మెరుపు తీగ.
విద్యుల్లేఖ నా. - పై -
విద్రావణం నా. తరిమివేయడం; కరగించడం.
విద్రుచు క్రి. విదిలించు, దులుపు; చిమ్ము, విసరు. రూ. విదురుచు.
విద్రుమం నా. పగడం, ప్రవాళం.
విద్వేషం నా. విరోధం, పగ.
విధాత నా. సృష్టికర్త, బ్రహ్మ; దాత, మన్మథుడు, విధి.
విధాతృడు నా. - పై -
విధానం నా. ఏర్పాటు; పద్ధతి; ఆజ్ఞ; శాస్త్రవిధి; ఉపాయం.
విధాయకం నా. విధిని అనుసరించినది.
విధి నా. ఆజ్ఞ; పద్ధతి; పని; స్థితి; కర్తవ్యం; సమయం; బ్రహ్మ; విష్ణువు.
విధికృతం నా. దైవ నిర్ణయం.
విధురుడు నా. భార్య చనిపోయినవాడు. వ్య. విధవరాలు.
విధేయ వి. చేయదగిన; విధింపదగిన.
విధేయం నా. విహిత కార్యం.
విధేయుడు నా. ఒకరి అధీనంలో ఉన్నవాడు; వినయం కలవాడు.
విధ్వంసం నా. నాశం; పగ, విరోధం.
విధ్వంసకాండ నా. ఉద్దేశపూర్వకంగా నాశనం చేయడం.

విధ్వంసి నా. మిక్కిలి నాశనం ఐనది; విరోధి.
విధ్వంసిని నా. నశింపజేసేది.
విధ్యుక్త వి. యథావిధి ఐన.
వినత వి. వంగిన, ముందుకువాలిన; నమస్కరించే, అణకువకల. నా. గరుడుని తల్లి, కశ్యపుని భార్య.
వినతి నా. వంగడం, వాలడం; నమ్రత, విధేయత; ప్రార్థన, వేడికోలు, నమస్కారం.
వినతుడు నా. నమస్కరించినవాడు; విధేయుడు.
వినమిత వి. వంచబడిన, వంగిన.
వినమ్ర వి. మిక్కిలి వంగిన; విధేయమైన, అణకువగల.
వినమ్రత నా. వినయంతోకూడి ఉండడం.
వినయం నా. మంచి నడవడి; మర్యాద, గౌరవం, వందనం; క్రమశిక్షణ, మంచి పద్ధతులు నేర్పడం, అణకువ, నమ్రత.
వినిమయం నా. వస్తు మార్పిడి, ఒక వస్తువు నిచ్చి దానికి సమానమైన మరొక వస్తువును తీసుకోడం; పరివర్తన, మార్పు.
వినిర్గత వి. బయలు వెడలిన.
వినిర్జిత వి. జయింపబడిన.
వినుకలి నా. వినికిడి.
వినుత వి. ప్రశస్తమైన, పొగడబడిన.
వినుతించు క్రి. స్తుతించు.
విన్నాణం నా. నేర్పు; శక్తి, సామర్థ్యం; రమ్యత, ఒప్పిదం.
విన్యాసం నా. కూర్పు, ఏర్పాటు, రచన.
విపంచి నా. వీణ; క్రీడ, వినోదం. రూ. విపంచిక.
విపత్కర వి ఆపద కలిగించే; క్లిష్టమైన.
విపత్తు నా. కష్టం, ఆపద; చావు.
విపన్న వి. ఆపదనొందిన, కష్టాలలో పడిన; క్షీణించిన; నశించిన; చచ్చిన; అసమర్థమైన.
విపన్నుడు నా. కష్టాలకు లోనైనవాడు.
విపరీత వి. తారుమారైన, తలకిందైన; అసత్యమైన; తప్పయిన.
విపర్యయం నా. తారుమారు, వ్యతిరేకం; వినిమయం. రూ. విపర్యాయం.
విపర్యాసం నా. మార్పు; ప్రాతికూల్యం; వినిమయం.
విపాటనం నా. చీల్చడం; పెల్లగించడం; నాశనం చేయడం.
విపశ్చితుడు నా. పండితుడైనవాడు.
విపాటనం నా. చీల్చడం; పెల్లగించడం; నాశనం చేయడం.
విపాటిత వి. చీల్చబడిన.
విపినం నా. అరణ్యం.
విపుల నా. భూమి. ప. పృథ్వి.
విప్రతిపత్తి నా. పరస్పర విరోధం, ఒక అభిప్రాయానికి చెందిన విరుద్ధ భావం; అనంగీకారం, అడ్డు.
విప్రయోగం నా. ఎడబాటు, విరహం; విడిపోవడం; విరోధం.
విప్రలంభం నా. వంచించడం, మోసపుచ్చడం; భ్రాంతి చెందడం; కలహం; వియోగం; విరహం.
విప్రవాసం నా. పరదేశంలో ఉండడం, దేశాంతరవాసం.
విప్రవాసనం నా. దేశభ్రష్టత, దేశం నుండి వెడలగొట్టబడడం; దేశాంతరవాసం.
విప్లవం నా. తిరుగుబాటు.
విఫల వి. ఫలం లేని, నిరుపయోగమైన; ప్రయోజనం లేని; వ్యర్థమైన.
విఫల మనోరథుడు నా. నెరవేరని కోరిక కలవాడు.
విఫల యత్నం నా. ఫలించని కృషి.
విబుధుడు నా. విద్వాంసుడు, పండితుడు; వేల్పు, దేవత; చంద్రుడు.

విభ నా. కాంతి, వెలుగు; కిరణం; సౌందర్యం, శోభ.
విభక్త వి. భాగాలుగా చేయబడిన; విడదీయబడిన.
విభక్తి నా. విడదీయడం, వేరుచేయడం; (వ్యాకరణంలో) ప్రాతిపదికకుగాని ధాతువుకుగాని చేరే ప్రత్యయం.
విభజించు క్రి. విడదీయు, వేరుచేయు.
విభవం నా. సంపద, ధనం, ఆస్తి; బలం, శక్తి, మహత్త్వం; గొప్పతనం, ఉన్నత స్థితి.
విభాతం నా. వేకువ, ప్రభాతం, ప్రాతఃకాలం.
విభావరి నా. రాత్రి; పసుపు; కుటిల స్వభావం గల స్త్రీ.
విభీషణ వి. ఎక్కువ భయపెట్టే.
విభుడు నా. ప్రభువు, రాజు; యజమానుడు; భర్త; సేవకుడు; జీవుడు; శివుడు; బ్రహ్మ; సర్వవ్యాపకుడు. ప. విభువు.
విభూతి నా. బలం; అభ్యుదయం; ఐశ్వర్యం; ధనం; గొప్పతనం; అణిమ మొ అష్ట సిద్ధులుగల శక్తి; గోమయ భస్మం.
విభూష నా. అలంకారం; కాంతి; చక్కదనం.
విభూషణం నా. అలంకారం, నగ.
విభూషించు క్రి. అలంకరించు.
విభూషిత వి. అలంకరింపబడిన.
విభ్రమం నా. భ్రమ, పొరపాటు; ఇటు అటు సంచరించడం; మనస్సులో కుదురు లేకపోవడం; తొందర, తొట్రుపాటు; విలాసం.
విభ్రాంతి నా. పొరపాటు, ప్రమాదం; తొట్రుపాటు, కలవరపాటు.
విభ్రాజిత వి. ప్రకాశించే.
విమతి నా. బుద్ధిహీనుడు, మూర్ఖుడు.
విమతుడు నా. శత్రువు, విరుద్ధమైన అభిప్రాయం ఉన్నవాడు.
విమనస్కుడు నా. పరధ్యానంలో ఉన్న వాడు; కలతనొందినవాడు; మనస్సు విరిగినవాడు; దుఃఖం గలవాడు, ధైర్యం లేనివాడు.
విమర్శ నా. పరామర్శ, పరిశీలన, పర్యాలోచన. రూ. విమర్శనం.
విమర్శకుడు నా. గుణదోష నిర్ణయం చేసేవాడు, పరామర్శ చేసేవాడు.
విమర్శించు క్రి. పరామర్శచేయు, పరిశీలించు; పరిశోధనచేయు, ఆలోచించు, తప్పొప్పులు చర్చించు.
విమల వి. స్వచ్ఛమైన.
విముక్త వి. విడువబడిన, స్వేచ్ఛగా వదలివేయబడిన; విడుదల చేయబడిన; ప్రయోగింపబడిన.
విముక్తి నా. విడుదల, విమోచనం; మోక్షం.
విముక్తుడు నా. వదలబడినవాడు, విడుదల అయినవాడు; ఎడబాసినవాడు.
విముఖత్వం నా. వైముఖ్యం, అనిష్టత.
విముఖుడు నా. పెడమొగం పెట్టినవాడు; పరాఙ్ముఖుడు; మరలినవాడు; ప్రతికూలుడు.
విమోచనం నా. విడుదల, స్వేచ్ఛగా విడవడం; ముక్తి, మోక్షం.
వియచ్చరుడు నా. (వియత్+చరుడు) ఖేచరుడు; ఆకాశంలో తిరిగేవాడు.
వియత్తలం నా. (వియత్+తలం) ఆకాశమార్గం.
వియత్తు నా. ఆకాశం.
వియద్గంగ నా. (వియత్+గంగ) ఆకాశగంగ.
వియన్మండలం నా. (వియత్+మండలం) ఆకాశం మండలం.
వియోగం నా. ఎడబాటు, విడిపోవడం. వ్య సంయోగం.
విరక్తి నా. వైరాగ్యం, ఇంద్రియ సుఖాలపట్ల అపేక్ష లేకపోవడం, మనస్సు విరగడం.

విరసం నా. విరుద్ధం; ద్వేషం; బాధ; అనిష్టం.
విరహిత వి. విడువబడిన, విడిచిపెట్టబడిన.
విరాగి నా. విరక్తుడు, యోగి, వైరాగ్యుడు.
విరాజమాన వి. మిక్కిలి ప్రకాశించే.
విరాజిత వి. ప్రకాశించే, ప్రకాశంచేయబడిన.
విరాళి నా. మోహం, వలపు. రూ. విరలి.
విరి వి. విచ్చిన, వికసించిన; తొలగిన.
నా. పుష్పం. బ. విరులు.
విరించి నా. బ్రహ్మ; విష్ణువు; శివుడు.
విరిబోడి నా. పుష్పంవలె ఒప్పిదమైనది, స్త్రీ.
విరియు క్రి. వికసించు, పుష్పించు; విచ్చు; చెదరు; తొలగు; వివశమగు; వ్యాపించు.
విరివి వి. విస్తృతమైన, అధికమైన.
నా. ఆధిక్యం, విస్తారం.
విరుగు క్రి. విరిగిపోవు; ఆసక్తి లేకపోవు; ఓడు; నశించు.
విరోచనుడు నా. సూర్యుడు; చంద్రుడు; అగ్ని.
విరోధి నా. శత్రువు, పగవాడు.
విలంఘనం నా. అతిక్రమించడం, దాటడం.
విలంఘించు క్రి. అతిక్రమించు, దాటు.
విలంబం నా. వేలాడడం; ఆలస్యం, జాగు. రూ. విలంబనం.
విలంబించు క్రి. ఆలస్యం చేయు, జాగుచేయు.
విలంబిత వి. ఆలస్యం చేసే, వేలాడే.
విలక్షణ వి. విశేష లక్షణాలు కల, అసాధారణమైన.
విలయకాలం నా. ప్రళయకాలం.
విలసత్ వి. ప్రకాశిస్తున్న.
విలసితం నా. ప్రకాశం; తళుక్కుమనే మెరుపు; ఆట, క్రీడ.
విలసించు క్రి. ప్రకాశించు.
విలాపం నా. ఏడుపు, దుఃఖం.
విలాసం నా. చిరునామా; ఆట, వినోదం; చక్కదనం, సౌందర్యం; చేష్ట, స్త్రీల శృంగార చేష్టా విశేషం.
విలాసి నా. విషయాసక్తుడు, వన్నెకాడు; అగ్ని; కృష్ణుడు; శివుడు; మన్మథుడు; చంద్రుడు; పాము.
విలాసిని నా. శృంగార చేష్టలున్న స్త్రీ; వేశ్య.
విలీన వి. కలసిపోయిన; కరిగిపోయిన; నశించిన; అంతర్ధానమైన.
విలీనం నా. లీనంకావడం, కలిసిపోవడం.
విలులిత వి. చంచలమైన; చలించిన.
విలువ నా. మూల్యం, వెల; ప్రాముఖ్యం.
విలేపనం నా. పూయడం; పరిమళ ద్రవ్యం.
విలోకనం నా. చూడడం; చూపు; పరిశీలనం.
విలోకించు క్రి. వీక్షించు, చూచు; పరిశీలించు.
విలోకిత వి. చూడబడిన; పరిశీలించబడిన.
విలోచనం నా. కన్ను.
విలోమం నా. కుక్క; పాము; విరుద్ధం; విరుద్ధక్రమం.
విలోలం నా. చలించడం.
వివక్ష నా. భేదభావం చూపడం; అర్థం; ఉద్దేశం; తలంపు.
వివర్ణ వి. కాంతి లేని, పాలిపోయిన.
వివశుడు నా. మనస్సు తన వశంలో లేనివాడు, ఒళ్ళు తెలియనివాడు; వశం తప్పినవాడు, పరాధీనుడు; స్మృతి తప్పినవాడు; మృతుడు.
వివాదాస్పదం నా. తగవుకు చోటైనది, వివాదానికి స్థానమైనది.
వివేకం నా. తెలివి, జ్ఞానం; విచక్షణ.
వివేచన నా. విచారణ, వివేకం; ఆలోచన, పరిశీలన.
వివ్వచ్చుడు నా. బీభత్సుడు, అర్జునుడు.
విశద వి. స్ఫుటంగా కనబడే, స్పష్టమైన; స్వచ్ఛమైన, తెల్లని.
విశారదుడు నా. నిపుణుడు, నేర్పరి; తెలివి కలవాడు; ప్రఖ్యాతుడు; విద్వాంసుడు.
విశాల వి. పెద్దదైన, విపులమైన.

విశిఖ వి. శిఖ లేని, జుట్టు లేని. నా. బాణం.
విశిష్ట వి. విశేష గుణాలుకల, ఉత్తమమైన, శ్రేష్ఠమైన.
విశిష్టత నా. ప్రశస్తత, శ్రేష్ఠత్వం; విశేష గుణం, ప్రత్యేక గుణం.
విశిష్టుడు నా. గొప్పవాడు, విశేష లక్షణం గలవాడు.
విశీర్ణ వి. పగలగొట్టబడిన; సన్నగిల్లిన; రాలిన; ఎండిన; చెడిన; ముదిమి చెందిన.
విశుద్ధ వి. పరిశుభ్రమైన, కళంకం లేని, సరైన.
విశృంఖల వి. బంధనం లేని, అడ్డు లేని; మితిమీరిన, స్వేచ్ఛగల; అనర్గళమైన.
విశృంఖలత్వం నా. స్వేచ్ఛ, అడ్డుతొలగి పోవడం.
విశృంఖలుడు నా. శృంఖలాలు లేనివాడు; అడ్డు లేనివాడు; కట్టుపాటు లేనివాడు.
విశేషజ్ఞుడు నా. ఎక్కువ తెలిసినవాడు.
విశ్రమించు క్రి. విశ్రాంతి తీసికొను, ఊరడిల్లు.
విశ్రాంతి నా. విరామం, ఊరట; నిలుపుదల, సమాప్తి.
విశ్రావం నా. ప్రఖ్యాతి.
విశ్రుత వి. ప్రసిద్ధికెక్కిన; సంతోషించే.
విశ్రుతి నా. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.
విశ్రూయమాణ వి. వినబడుచున్న.
విశ్లేషం నా. ఎడబాటు; విడిపోవడం.
విశ్లేషణ నా. వింగడింపు.
విశ్వం నా. ప్రపంచం; జగత్తు, లోకం.
విశ్వంభర నా. భూమి.
విశ్వంభరుడు నా. పరబ్రహ్మం; విష్ణువు.
విశ్వజనీన వి. సకల జనులకు హితమైన.
విశ్వసనీయ వి. నమ్మదగిన.
విశ్వసించు క్రి. నమ్ము.
విశ్వస్త నా. వితంతువు.
విశ్వాసం నా. నమ్మకం; శ్రద్ధ.
విశ్వాసఘాతకుడు నా. ద్రోహి, నమ్మించి మోసపుచ్చేవాడు.
విశ్వాసపాత్రుడు నా. నమ్మదగినవాడు. రూ. విశ్వాసపాత్రం.
విషణ్ణ వి. చింతపొందిన; వ్యాకుల గ్రస్తమైన, విచారంతో కూడిన.
విషణ్ణుడు నా. విషాదం పొందినవాడు, దుఃఖితుడు.
విషధరం నా. పాము.
విషమ వి. సమానం కాని, బేసి అయిన; కఠినమైన; బాధాకరమైన; భయంకరమైన.
విషమపరిస్థితి నా. కష్ట సమయం.
విషమించు క్రి. అపాయం తెచ్చు; ప్రమాదస్థితికి వచ్చు.
విషయాంతరం నా. మరొక విషయం.
విషయాసక్తుడు నా. (విషయ+ఆసక్తుడు) ఐహిక సుఖాలను కోరేవాడు, ఇంద్రియ సుఖాలపట్ల ఆసక్తి కలవాడు.
విషాణం నా. ఎద్దు మొ। వాటి కొమ్ము; ఏనుగు దంతం; పంది కోర.
విషాదం నా. దుఃఖం; నిరాశ, ఆశాభంగం.
విష్ణువు నా. అంతటా వ్యాపించి ఉండేవాడు, శ్రీమన్నారాయణుడు.
విసరం నా. ప్రసరించడం, వీచడం, వ్యాపించడం; సమూహం; రాశి.
విసర్జనం నా. పరిత్యజించడం, వదలివేయడం; స్రవింపజేయడం; దానం.
విసర్జించు క్రి. వదిలివేయు, విడుచు.
విసిమాలు క్రి. శ్రమనొందు.
విస్తరం నా. విస్తరించడం, వ్యాప్తించడం; బాహుళ్యం, వైపుల్యం.
విస్తరణ నా. వ్యాప్తి, పెంపుదల.
విస్తరించు క్రి. ప్రస్తరించు, వ్యాపింపజేయు, పెంపుజేయు, వివరించు.

విస్తారం నా. వ్యాపించడం, విస్తరించడం; వైశాల్యం; ఆధిక్యం, వైపుల్యం .
విస్తారిత వి. విస్తరించిన, పెద్దదైన.
విస్తీర్ణ వి. వ్యాపించిన; వెడల్పైన; విశాలమైన, విరివిఐన.
విస్తృత వి. వ్యాపించిన, విస్తరిల్లిన; వెడల్పైన; పెద్దదైన, విశాలమైన.
విస్తృతి నా. విస్తారం, వ్యాప్తి; వైశాల్యం, విరివి.
విస్పష్ట వి. మిక్కిలి స్పష్టమైన, బాగుగా తెలిసిన.
విస్ఫారిత వి. విస్తరించిన; కంపించిన.
విస్ఫురిత వి. ప్రకాశించే; చలించే; విస్తరించే.
విస్ఫులింగం నా. నిప్పు రవ్వ, అగ్నికణం; మిణుగురు పురుగు.
విస్ఫూర్జితం నా. అరపు, బొబ్బరింత, గర్జన; దౌర్లడం; ఫలితం, పర్యవసానం.
విస్మయం నా. ఆశ్చర్యం, వింత; అద్భుతరసం.
విస్మరించు క్రి. మరచిపోవు.
విస్మృత వి. మరవబడిన, మరచిన.
విస్మృతి నా. మరుపు, మరవడం, విస్మరణం.
విహంగం నా. పక్షి, పిట్ట; మేఘం, మబ్బు; బాణం, అమ్ము. రూ. విహగం.
విహంగముడు నా. సూర్యుడు. రూ. విహగుడు.
విహగరాజు నా. గురుత్మంతుడు. ప. విహగేంద్రం.
విహాయసం నా. ఆకాశం; పక్షి.
విహారం నా. తిరగడం, వేడుకగా తిరగడం; వినోదం; ఉద్యానవనం; బౌద్ధ దేవాలయం, మఠం.
విహిత వి. ఏర్పరుపబడిన, స్థిరపరుపబడిన; విధింపబడిన, చెప్పబడిన, ఆజ్ఞాపింపబడిన; చేయదానికి అర్హమైన.
విహీన వి. అధమమైన; నిరాశాపూరితమైన.
విహ్వల వి. భయపడిన; వ్యాకులపడిన; స్మృతితప్పిన.
విహ్వలపడు క్రి. భయాదులచేత అవయవాలు స్వాధీనం తప్పు.
విహ్వలుడు నా. క్షోభపడినవాడు, వ్యాకులపడినవాడు; భయపడినవాడు; స్మృతి తప్పినవాడు.
వీక నా. శౌర్యం; గర్వం; ఉత్సాహం; పరాక్రమం.
వీక్ష నా. చూపు, చూడడం, దృష్టి; కన్ను, నేత్రం.
వీక్షణం నా. – పై –
వీక్షించు క్రి. చూడు, కనుగొను.
వీగిపోవు క్రి. ఓడిపోవు, తిరస్కరింపబడు, ఆమోదింపకపోవు.
వీగు క్రి. కదలు; తొలగు; ఓడిపోవు; ఉత్సహించు; నిక్కు; యుద్ధంవల్ల పారిపోవు.
వీచి నా. కెరటం, తరంగం, అల; కిరణం; అవకాశం; సుఖం. బ. వీచులు.
వీడు నా. పట్టణం; ఇల్లు; శిబిరం; దండు.
వీడ్కొను క్రి. వదలు, దిగపెట్టు.
వీత వి. పోయిన.
వీతరాగి నా. విరాగి, వైరాగ్యం కలవాడు. రూ. వీతరాగుడు.
వీతిహోత్రుడు నా. అగ్ని; సూర్యుడు.
వీతెంచు క్రి. వీచు, విసురు; వ్యాపించు.
వీథి నా. బాట, దారి, ఇళ్ల వరుసల నడిమి తోవ; ఒక రూపక భేదం. రూ. వీధి.
వీథికెక్కు క్రి. బయటపడు.
వీథిపాలుచేయు క్రి. విలువైన దానిని పనికి రాకుండా చేయు.
వీను నా. కర్ణం, చెవి.
వీనులవిందు నా. శ్రవణానందం, చెవులకింపు.
వీప్స నా. వ్యాప్తి, అంతటా వ్యాపించడం; ద్విరుక్తి, చెప్పింది మళ్ళీ చెప్పడం.

వీరవిహారం నా. విజయ గర్వంతో ప్రవర్తించడం, ఎవ్వరిని లెక్కచేయకుండా ముందుకు వెళ్లడం.
వీరిడి నా. బుద్ధి లేనిది/వాడు; వెర్రిది/వాడు; అవివేకి.
వీలు నా. అవకాశం; అనుకూల్యం.
వీవన నా. విసనకర్ర.
వృంతం నా. తొడిమ; చూచుకం.
వృకం నా. తోడేలు; నక్క; కాకి; గుడ్లగూబ.
వృకుడు నా. సూర్యుడు; పెద్దకడుపువాడు; దీనుడు.
వృకోదరుడు నా. తోడేలు పొట్టవంటి పొట్ట కలవాడు, భీముడు.
వృక్షం నా. చెట్టు.
వృక్షచ్ఛాయ నా. చెట్టు నీడ.
వృక్షవాటి నా. చెట్లతోపు, ఉపవనం; చిన్నతోట. రూ. వృక్షవాటిక.
వృత్త వి. ఉన్న, స్థితి అయిన; సంభవించిన; సమాప్తమైన; కడచిన; గుండ్రమైన.
వృత్తం నా. సంగతి, వృత్తాంతం; చరిత్ర; వర్తమానం; ప్రవర్తనం; నడవడి.
వృత్తాంతం నా. కథ, చరిత్ర; జరిగిన పని; వర్తమానం; విషయం.
వృత్తి నా. ఉనికి, ఉండడం; బతుకు, జీవనం; స్థితి; స్వభావం; పని, వ్యాపారం, ఉద్యోగం; ప్రవర్తనం, నడవడి; వ్యాఖ్య; పరిధి; సమాసం మొ ; అభిధ మొ॥; కైశికి మొ॥ .
వృత్రం నా. మేఘం; చీకటి; ధ్వని; చక్రం.
వృత్రాసురుడు నా. ఇంద్రునిచే చంపబడిన ఒక రాక్షసుడు.
వృథ అ. వ్యర్థంగా, నిష్ప్రయోజనంగా; అనవసరంగా. రూ. వృథా.
వృద్ధ వి. ముసలి.
వృద్ధాప్యం నా. ముదిమి, ముసలితనం.
వృద్ధి నా. పెరగడం, అధికమవడం, పెంపుదల (తపోవృద్ధి, జ్ఞానవృద్ధి); హెచ్చు అవడం (చంద్రకళల వృద్ధి); ఐశ్వర్యం (అభివృద్ధి, సమృద్ధి); జయం, మంచి స్థితి. వ్య. క్షయం.
వృద్ధు నా. చాలా పెద్దవాడు, ముదుసలి; పెద్ద అయినవాడు (జ్ఞానవృద్ధుడు, వయోవృద్ధుడు). రూ. వృద్ధుడు.
వృద్ధురాలు నా. వృద్ధ స్త్రీ, ముసలావిడ.
వృశ్చికం నా. తేలు; ఎండ్రకాయ, పీత.
వృష నా. ఇంద్రుడు; కర్ణుడు; ఎద్దు; గుర్రం.
వృషధ్వజుడు నా. శివుడు; గణపతి.
వృషపర్వుడు నా. శివుడు; ఒక రాక్షసుడు.
వృషభ వి. శ్రేష్ఠమైన, మేటి ఐన. (కవివృషభుడు)
వృషభం నా. ఎద్దు.
వృషాకపి నా. శివుడు; విష్ణువు; ఇంద్రుడు; అగ్ని; సూర్యుడు.
వృష్టి నా. వాన, వర్షం. (కుంభవృష్టి)
వెంటపడు క్రి. వెంబడించు, అనుసరించు.
వెండి అ. మరల, మళ్ళీ, ఇంకను, ఇకపైని, పిమ్మట. నా. ఒక లోహం (రజతం).
వెక్కసం నా. సహింపరాని స్థితి; ఆశ్చర్యం; అధికం.
వెగచు క్రి. ఏడ్చు.
వెగటు నా. రోత; చేదు; అసహ్యం, ఇష్టం లేకపోవడం.
వెగడు నా. ఆశ్చర్యం; భయం; తడబాటు; దుఃఖం.
వెగ్గలం వి. అధికమైన, విరివి ఐన.
వెచ్చం నా. వ్యయం; ఇంట్లో వాడకానికి కావలసిన పప్పు బెల్లం మొ।.
వెచ్చించు క్రి. ఖర్చుపెట్టు, వ్యయపరచు.
వెజ్జు నా. వైద్యుడు, భిషక్కు

వెట్ట నా. వేడిమి; వేసవి.
వెడగు వి. అవివేకమైన; వికారమైన.
నా. వివేకం లేనివాడు; అవివేకం, వెర్రితనం.
వెడవెడ అ. నెమ్మదిగా; కొంచెంగా;
మృదువుగా; బిగ్గరగా.
వెత నా. బాధ; దుఃఖం, విచారం. (ప్ర.) వ్యథ.
వెదజల్లు క్రి. వ్యాపింపజేయు.
వెన్నంటుకొను క్రి. వెనుకనే ఉండు.
వెన్నాడు క్రి. – పై –
వెన్నిచ్చు క్రి. వెనుకకు మరలు; పారిపోవు.
వెన్నుజూపు క్రి. – పై –
వెన్నుదన్ను క్రి. వెంబడించు, అనుసరించు.
నా. వెనుక బలం.
వెరగు నా. ఆశ్చర్యం, నిశ్చేష్టత, వింత.
వెరచు క్రి. భయపడు; సంకోచించు.
వెరపు నా. భయం.
వెరవక క్రి. భయపడక.
వెరవు వి. సమర్థమైన; యుక్తమైన; వశమైన,
అధీనమైన. నా. ఉపాయం; నేర్పు; విధం;
ధర్మం; అనుకూల్యం; ద్వారం.
వెలకాంత నా. వేశ్య.
వెలది నా. స్త్రీ; తళతళ మనే కాంతి.
వెలవెలపాటు నా. వైవర్ణ్యం, వన్నె చెడడం;
తెల్లబోవడం.
వెలవెలపోవు క్రి. వివర్ణమవు, వన్నె చెడిపోవు;
తెల్లబోవు.
వెలయు క్రి. ప్రసిద్ధి కెక్కు; ప్రకాశించు; ఒప్పు;
కలుగు, పుట్టు; అవతరించు; ఉండు.
వెలితి వి. తక్కువైన. నా. కొరత, న్యూనత.
రూ. వెల్తి.
వెలుగుచూడు క్రి. ప్రకటితమగు,
బహిర్గతమగు. (పరిశోధనలో కొన్ని
వాస్తవాలు వెలుగుచూశాయి.)
వెల్ల వి. తెల్లని. నా. సున్నం.
వెల్లి నా. ప్రవాహం; పరంపర. రూ. వెల్లిక.
వెల్లివిరియు క్రి. ప్రవహించు; ఉప్పొంగు;
వ్యాపించు; వృద్ధిపొందు.
వెల్లువ నా. ప్రవాహం; వాహిని, సేన.
వెస నా. వేగం. అ. శీఘ్రంగా; వేగంగా;
వెంటనే.
వేంచేయు క్రి. విజయంచేయు, వచ్చు.
వేండ్రం నా. తాపం, వేడిమి.
వేకి నా. జ్వరం.
వేకువ నా. తెల్లవారు జాము, ప్రభాతం
వేగ నా. త్వర, వేగిరపాటు, వేగం, వడి.
వేగంటి నా. వేయికన్నులుకలవాడు, ఇంద్రుడు.
వేగిరం నా. తొందర, వేగం
వేగు క్రి. తెల్లవారు, ప్రభాతమగు; పుట్టు,
ఉదయించు; పెనంపై కాలు; మసలు
(వివేకంలేని వాళ్ళతో వేగలేము).
నా. వార్త తెచ్చేవాడు, చారుడు;
రాజ్యంలోని సమాచారం, వార్త; ఉషః
కాలం. రూ. వేగువ.
వేగుట క్రి. తెల్లవారుట; పెనంపై కాలుట.
వేగురు నా. వేవురు, వేయిమంది; అనేకులు.
వేడికొను క్రి. ప్రార్థించు; యాచించు.
రూ. వేడుకొను.
వేడు క్రి. ప్రార్థించు; కోరు, అడుగు.
వేడుక నా. సరదా, కుతూహలం, వినోదం,
ఉబలాటం; కాంక్ష, అభిలాష; సంతోషం.
రూ. వేడ్క
వేణి నా. జుట్టు, జడ; ప్రవాహం. రూ. వేణిక.
వేత్త నా. జ్ఞాని, తెలిసినవాడు;
సంపాదించినవాడు, పొందినవాడు.
వేత్రం నా. బెత్తం, కర్ర.
వేత్రహస్తుడు నా. చేతిలో బెత్తం కలవాడు.
వేదం నా. జ్ఞానం, తెలివి; ఛందస్సు; శ్రుతి,
ఋగ్వేదం మొ .

వేదండం నా. ఏనుగు.
వేదన నా. బాధ, యాతన; జ్ఞానం, తెలివి; సుఖదుఃఖానుభవం.
వేదవిదుడు నా. వేదాలను బాగుగా తెలిసినవాడు, వేదవేత్త.
వేదవిహిత వి. వేదాలలో చెప్పబడిన, వేదాలచే విధింపబడిన.
వేదాంగం నా. వేదానికి అవయవం, వేదానికి సరైన ఉచ్చారణ అర్థం మంత్రోపయోగం మొ॥ వాటిని తెలిపేది (షడంగాలు)
వేదాంతం నా. వేదానికి చివరిభాగం, ఉపనిషత్తు.
వేనలి నా. జడ, వేణి; సిగ, జుట్టు; కొప్పు. ప. ధమ్మిల్లం.
వేబోక నా. వేకువ, ప్రభాతం.
వేభంగులు నా. (వేయి+భంగులు) అనేకవిధాలు.
వేమరు నా. పలుమారు; మాటిమాటికి. రూ. వేమారు.
వేము నా. వేప.
వేల నా. సముద్ర తీరం; చెలియలి కట్ట; ఒడ్డు; ఉప్పెన; అనాయాస మరణం; దాస్యం; కాలం.
వేలార్చు క్రి. వేలాడదీయు.
వేలెత్తిచూపు క్రి. దోషాన్ని ఎత్తిచూపు.
వేలుపు నా. దేవత. రూ. వేల్పు.
వేలుపు దపసి నా. దేవఋషి, నారదముని.
వేల్పుటావు నా. కామధేనువు.
వేల్లం నా. కదలిక, చలనం; వేలాడడం.
వేల్లనం నా. కదలడం, కంపం; దొర్లడం
వేల్లిత వి. కదలిన, కంపించిన; వేలాడే; వంకరైన.
వేవురు నా. వేయిమంది.
వేషం నా. రూపు; అలంకరణ. (వి.) వేసం.
వేష్టిత వి. చుట్టబడిన.
వేసరు క్రి. అలసిపోవు, శ్రమపడు; విచారించు.
వేళాకోళం నా. పరిహాసం.
వైకల్పిక వి. వికల్పంగా ప్రాప్తించే, పర్యాయంగా వచ్చే, పక్షాంతర ప్రాప్తమైన; రెండు అర్థాలు కల.
వైకల్యం నా. కలత; లోపం; అవయవ లోపం; అసమర్థత.
వైకుంఠం నా. విష్ణులోకం; శ్రీమహా విష్ణువు ఉండే పరమపదం.
వైకుంఠుడు నా. విష్ణువు.
వైకృతం నా. మార్పు; వికృతి పొందినది.
వైక్లబ్యం నా. క్షోభ, కలత, తడబాటు; అల్లరి; దుఃఖం, బాధ. రూ. వైక్లబం, వైక్లవ్యం, వైక్లవం.
వైఖరి నా. అర్థబోధకమై కంఠం మొ స్థానాలుగా ఉండి ఉచ్చరింపబడే ధ్వని, శబ్దం, మాట; విధం, పద్ధతి; ధోరణి, తీరు.
వైజయంతి నా. ధ్వజం, టెక్కెం, పతాక, జెండా; పూలదండ, సరం; వనమాల, విష్ణువు ధరించే పూలదండ.
వైతండికుడు నా. వితండవాదం చేసేవాడు;
వైతరణి నా. నరకంలో ఉండే ఒక నది.
వైతాళికుడు నా. స్తోత్రపాఠకుడు, బట్టువాడు; మేల్కొల్పేవాడు, జాగృతిపరచేవాడు; కొత్త పంథా ఏర్పరచేవాడు. రూ. వైతాలికుడు.
వైదగ్ధ్యం నా. నేర్పు, నైపుణ్యం; చక్కదనం; ఉపాయం, యుక్తి; చమత్కారం.
వైదర్భి నా. విదర్భరాజు కూతురు, దమయంతి; రుక్మిణి; లోపాముద్ర; కావ్యరీతులలో ఒకటి.
వైదుష్యం నా. పాండిత్యం.
వైదేహి నా. విదేహరాజు కూతురు, సీత.
వైదొలగు క్రి. నిష్క్రమించు, తొలగిపోవు.

వైద్యుడు నా. చికిత్సకుడు, భిషక్కు. (వి.) వెజ్జు.
వైధర్మ్యం నా. విరుద్ధ ధర్మాలు కలిగి ఉండడం; వ్యతిరేకం.
వైనతేయుడు నా. వినతాసుతుడు; అనూరుడు; గరుత్మంతుడు.
వైపరీత్యం నా. విపరీతత్వం, తలకిందులవడం.
వైపుల్యం నా. విపులత్వం, విరివి.
వైఫల్యం నా. విఫలమవడం, ఫలితం లేక పోవడం.
వైమనస్యం నా. విమనస్కత, మనస్సు చెదరడం; విచారం; మనస్పూర్థ, విరోధభావం.
వైముఖ్యం నా. ఇష్టం లేకపోవడం, విముఖత.
వైయక్తికం నా. వ్యక్తికి సంబంధించినది.
వైయాకరణుడు నా. వ్యాకరణ పండితుడు. వ్యాకరణం చదివినవాడు.
వైరాగ్యం నా. విరాగి లక్షణం, విరక్తి, ప్రాపంచిక విషయాలను వదలుకోడం.
వైరి నా. శత్రువు; వీరుడు.
వైరుధ్యం నా. వ్యత్యాసం, అసమానత.
వైలక్షణ్యం నా. విలక్షణత; వైశిష్ట్యం, ప్రత్యేకత; వ్యతిరేకం; భేదం.
వైవర్ణ్యం నా. వివర్ణత, రంగు మారడం; తెల్లబోవడం.
వైవస్వతుడు నా. పధ్నాలుగురు మనువులలో ఒకడు, ఏడవ మనువు; యముడు; అగ్ని.
వైవిధ్యం నా. వివిధత, పలు రకాలు.
వైశంపాయనుడు నా. వేదవ్యాసుని శిష్యుడు, జనమేజయ మహారాజుకు మహాభారత కథను వినిపించిన ఋషి.
వైశద్యం నా. విశదత్వం, స్పష్టత, తేటతనం; తెలుపు; శాంతత, ప్రసన్నత.
వైశారద్యం నా. నేర్పు, దక్షత, నైపుణ్యం.
వైశిష్ట్యం నా. విశిష్టత, శ్రేష్ఠత, ఉత్తమత్వం; విశేష గుణాలతో కూడి ఉండడం.
వైశ్రవణుడు నా. కుబేరుడు; రావణుడు.
వైషమ్యం నా. విషమత్వం, హెచ్చు తగ్గులుగా ఉండడం; సమంగా లేకపోవడం; భేదభావం.
వ్యంగ్యం నా. వ్యంజనా వృత్తిచే తెలుపబడిన లేదా సూచించబడిన వేరొక అర్థం; అధిక్షేపం; వెటకారం, వెక్కిరింత.
వ్యక్త వి. ప్రకటితమైన.
వ్యక్తీకరించు క్రి. ప్రకటించు, వ్యక్తం చేయు.
వ్యగ్రత నా. వ్యాకులత, చింత.
వ్యతిక్రమం నా. మంచి మార్గం నుండి తొలగడం; అతిక్రమించడం, ఉల్లంఘనం; వ్యతిరేకం, ప్రాతికూల్యం.
వ్యతిరిక్త వి. వేరైన, భిన్నమైన.
వ్యతిరేకం నా. భేదం; వ్యత్యాసం, సామ్యం లేకపోవడం; ఒక అర్థాలంకారం.
వ్యత్యాసం నా. వ్యతిరేకం; భేదం.
వ్యథ నా. బాధ, దుఃఖం; కలత, క్షోభ. (వి.) వెత.
వ్యథిత వి. బాధపడిన; కలత చెందన; నొప్పించిన.
వ్యపదేశం నా. తెలియపరచడం; పేర్కొనడం; సంజ్ఞ, పేరు; ప్రసిద్ధి.
వ్యయించు క్రి. ఖర్చు చేయు.
వ్యర్థ వి. నిష్ప్రయోజనమైన; అర్థం లేని.
వ్యవధానం నా. అవకాశం, తెరపి; అడ్డు, నిరోధం; మరుగు.
వ్యవసాయం నా. సేద్యం, కృషి; పని, పరిశ్రమ; ప్రయత్నం.
వ్యష్టి వి. విడి అయిన. నా. విడి, విడి అయినది. వ్య. సమష్టి.
వ్యసనం నా. చెడ్డ అలవాటు; మితిమీరిన అభ్యాసం.

వ్యాకుల వి. కలతనొందిన, క్షోభపడిన; భయపడిన.
వ్యాకులపడు క్రి. సంతాపపడు, కలతచెందు.
వ్యాఖ్యానం నా. వివరణం, సందర్భాదులతో అర్థాన్ని విశదపరచడం.
వ్యాఘ్రం నా. పులి, పెద్దపులి.
వ్యాధి నా. రోగం, జబ్బు.
వ్యాధుడు నా. బోయవాడు; క్రూరుడు; చెడ్డవాడు.
వ్యాపించు క్రి. విస్తరించు, పాకు.
వ్యామోహం నా. ఎక్కువ మోహం; అజ్ఞానం.
వ్యావహారిక వి. వ్యవహార సంబంధమైన; వాడుకైన, ఆచారంలో ఉన్న.
వ్యావహారికభాష నా. వాడుకభాష, ఆధునిక రచనా భాష.
వ్యాసంగం నా. మిక్కిలి అంటి ఉండడం; ఆసక్తి; తత్పరత; దీక్షగా పని చేయడం; ఆశ్రయం.
వ్యుత్పత్తి నా. ఉత్పత్తి, పుట్టుక; వైదుష్యం, పాండిత్యం.
వ్యూహం నా. పన్నాగం; ఊహ; సేనా రచన; సమూహం; ప్రణాళిక; ప్రత్యర్థులను గెలవడానికి వేసే ప్రణాళిక.
వ్యోమం నా. ఆకాశం; జలం; సూర్యదేవాలయం.
వ్రంత నా. రంధ్రం; పల్లం; నది.
వ్రక్క నా. ముక్క, ఖండం.
వ్రక్కలగు క్రి. బద్దలగు.
వ్రచ్చు క్రి. చీల్చు.
వ్రణం నా. పుండు.
వ్రతంపట్టు క్రి. దీక్ష వహించు, పట్టుదల పట్టు.
వ్రతంపూను క్రి. దీక్ష వహించు; నోమునకు లేదా పూజా విధికి సిద్ధపడు.
వ్రతుడు నా. వ్రతం పట్టినవాడు, దీక్ష బూనినవాడు.
వ్రయ్య నా. చీలిక; తునక.
వ్రయ్యవారు క్రి. బద్దలగు, చీలు.
వ్రయ్యు క్రి. - పై -
వ్రాతం నా. సముదాయం, గుంపు, మొత్తం.
వ్రాయసగాడు నా. లేఖకుడు; వృత్తి చేత లేఖకుడు.
వ్రాయి నా. అక్షరం. బ. వ్రాలు.
వ్రీడ నా. సిగ్గు, లజ్జ; అణకువ, వినయం.
వ్రీలు క్రి. చీలు, పగులు; చెడిపోవు.
వ్రీహి నా. వడ్లు, ధాన్యం.
వ్రేగు నా. బరువు, భారం; గర్వం.
వ్రేత నా. గొల్ల స్త్రీ.
వ్రేల్చు క్రి. హోమంచేయు.
వ్రేల్మి నా. హోమం, యజ్ఞం.
వ్రేల్మిడి నా. అవలీల; చిటికె; తృటికాలం. రూ. వేల్మిడి.

శ

శంక నా. సందేహం, సంశయం; అనుమానం; అపోహ, భ్రాంతి.
శంకించు క్రి. అనుమానించు; సందేహించు.
శంకుస్థాపన నా. ఇల్లు లేదా భవనం కట్టడానికి మొదట చేసే భూమి పూజ.
శంప నా. మెరుపు.
శంపాలత నా. మెరుపు తీగ.
శంబర వి. శ్రేష్ఠమైన, ఉత్తమమైన.
శంబరం నా. పర్వతం; జలం; వ్రతం; ఒక జాతి లేడి.
శంబరభంజనుడు నా. మన్మథుడు. ప. శంబరారి.
శంబరారాతి నా. (శంబర+ఆరాతి) శంబరుని శత్రువు, మన్మథుడు.
శకటం నా. బండి; రోహిణీ నక్షత్రం.
శకటారి నా. శకటాసురుని శత్రువు, శ్రీకృష్ణుడు.
శకలం నా. భాగం, అంశం, ముక్క, ఖండం; చేప పై పొలుసు.
శకుంతం నా. పక్షి, పులుగు.
శక్తి నా. ఆదిశక్తి, పార్వతి, లక్ష్మి; బలం. (వి.) సత్తి.
శక్య వి. సాధింపదగిన, సాధ్యమైన.
శక్యం నా. సాధ్యమైనది.
శక్రం నా. వజ్రాయుధం; మేఘం; పర్వతం; ఏనుగు.
శక్రుడు నా. ఇంద్రుడు; శివుడు.
శఠగోపంపెట్టు క్రి. మోసగించు, వంచించు. రూ. శఠకోపంపెట్టు.
శఠుడు నా. మోసగాడు; మూర్ఖుడు; నలుగురు శృంగార నాయకులలో ఒకడు; సోమరి.
శతం నా. వంద, నూరు; నూరు మంది; నూరు సంఖ్య.
శతకం నా. నూరు సంఖ్య కలది; ఒక కావ్య ప్రక్రియ.
శతకోటి నా. నూరుకోట్లు; వజ్రాయుధం.
శతక్రతువు నా. ఇంద్రుడు, శతమన్యుడు.
శతతమ వి. నూరవ.
శతధా అ. నూరు విధాలు; నూరు భాగాలు.
శతధృతి నా. ఇంద్రుడు; బ్రహ్మ; స్వర్గం.
శతపత్రం నా. నెమలి; తామరపువ్వు.
శతమఖుడు నా. నూరు యజ్ఞాలు చేసినవాడు, ఇంద్రుడు.
శతమన్యువు నా. ఇంద్రుడు; శుక్రుడు.
శతమానం నా. వంద పరిమాణం; తాళిబొట్టు.
శతాంగం నా. రథం, తేరు.
శతాంశం నా. నూరవ వంతు, నూరవ భాగం.
శతాబ్దం నా. నూరు సంవత్సరాల కాలం. రూ. శతాబ్ది.
శతారం నా. వజ్రాయుధం.
శత్రువు నా. పగవాడు, విరోధి.
శపథం నా. ప్రమాణం, ప్రతిజ్ఞ; శాపం.
శపించు క్రి. తిట్టు, నిందించు.
శఫరం నా. ఒక జాతి చేప, చేప.
శబరి నా. సవర జాతికి చెందిన స్త్రీ; శబర స్త్రీ; రామాయణంలో ఒక భక్తురాలు; గోదావరికి ఒక ఉపనది. రూ. శబర.
శబరుడు నా. బోయవాడు; శివుడు; శబరజాతి పురుషుడు.
శమం నా. అంతరింద్రియ నిగ్రహం; శాంతి, మనోనిగ్రహం, కామ క్రోధాదులు లేకపోవడం.
శమించు క్రి. శాంతించు.
శయనం నా. నిద్ర, నిద్రించడం; పడక, పరుపు.

శయనించు క్రి. పడుకొను, నిద్రించు.
శయ్య నా. మంచం; పాన్పు, పరుపు; నిద్రించడం; పదాల కూర్పు. (వి.) సెజ్జ.
శరజన్ముడు నా. కుమారస్వామి. ప. శరజుడు.
శరజ్జ్యోత్స్న నా. (శరత్+జ్యోత్స్న) శరత్కాలం నాటి వెన్నెల.
శరణం నా. రక్షణం; ఆశ్రయం, ప్రాపు; ఇల్లు.
శరణాగతుడు నా. శరణు పొందినవాడు, రక్షణ కోరి వచ్చినవాడు.
శరణార్థి నా. శరణు కోరేవాడు.
శరణు నా. రక్షణ; నమస్కారం; ప్రాపు; దిక్కు.
శరణ్య వి. ఆశ్రయమైన; రక్షించే; రక్షణకోరే.
శరణ్యం నా. రక్షక స్థానం, తల దాచుకొనే చోటు; రక్షణం, ప్రాపు.
శరత్తు నా. ఒక ఋతువు (ఆశ్వయుజ కార్తీక మాసాలు); సంవత్సరం.
శరం నా. బాణం, అమ్ము; నీరు.
శరవణం నా. రెల్లు వనం (రెల్లు గడ్డి).
శరవేగం నా. బాణంతో సమానమైన వేగం.
శరాఘాతం నా. బాణపు దెబ్బ.
శరాసనం నా. విల్లు.
శరాసనధరుడు నా. వింటిని ధరించినవాడు.
శరీరం నా. ఒళ్లు, దేహం. ప. మేను, కాయం, తనువు.
శర్మిష్ఠ నా. వృషపర్వుడనే రాక్షసరాజు కూతురు, యయాతి భార్య.
శర్వరం నా. చీకటి; రాత్రి.
శర్వరి నా. రాత్రి; సంధ్యాకాలం; పసుపు; స్త్రీ.
శర్వరుడు నా. మన్మథుడు.
శర్వాణి నా. పార్వతీదేవి.
శర్వుడు నా. శివుడు; విష్ణువు.
శలభం నా. మిడత.
శలాక నా. చిన్నకర్ర, కొయ్య మేకు; బాణం; ఈటె; ఎముక; అంకురం, మొలక; పందుం పుల్ల; శారిక, గోరువంక.
శల్యం నా. చిన్న ఈటె; బాణం; ముల్లు; కొయ్య మేకు; శరీరంలో గుచ్చుకొని బాధించే వస్తువు; ఎముక.
శల్యుడు నా. మద్ర దేశాధిపతి, నకుల సహదేవుల మేనమామ.
శశం నా. కుందేలు; చంద్రునిలోని మచ్చ. ప. శశకం.
శశాంకమౌళి నా. శివుడు.
శశాంకుడు నా. చంద్రుడు.
శశి నా. – పై –
శశిభూషణుడు నా. శివుడు. ప. శశిభృత్తు.
శశిరేఖ నా. చంద్రకళ.
శశిశేఖరుడు నా. శివుడు.
శశ్వత్ అ. శాశ్వతంగా, ఎప్పటికిని, ఎల్లప్పుడు; మాటిమాటికిని, ఎడతెరిపి లేని.
శస్త వి. శ్రేష్ఠమైన; స్తుతింపబడిన; శుభమైన.
శస్త్రం నా. ఆయుధం; సాధనం, పనిముట్టు.
శాంకరి నా. పార్వతి; కుమారస్వామి; వినాయకుడు; అగ్ని.
శాంత వి. ప్రసన్నమైన; మెల్లని; మందమైన. నా. దశరథుని కూతురు.
శాంతం నా. ఓర్మి, సహనం; ఉపశమనం; ఆనందం.
శాంతనవుడు నా. శంతనుని పుత్రుడు, భీష్ముడు.
శాంబరి నా. మాయ; ఇంద్రజాలం; రతీదేవి.
శాంభవి నా. పార్వతి.
శాంభవుడు నా. శివ భక్తుడు; శివ పుత్రుడు.
శాకం నా. కూర; ఆకుకూర; కూరకు ఉపయోగించే కాయ.
శాఖ నా. కొమ్మ; విభాగం; గ్రంథంలో ఒక భాగం; బాహువు; తెగ, జాతి; సమాన ధర్మం అనుసరించే జనుల సముదాయం.

శాఖాచంక్రమణం నా. ఒక కొమ్మ పై నుంచి మరో కొమ్మ మీదికి దూకడం; ఒక అంశం గురించి మాట్లాడుతూ మధ్యలో మరో అంశంలోకి వెళ్లడం.
శాఖి వి. శాఖలు గల. నా. చెట్టు; వేదం.
శాఖోపశాఖలు నా. కొమ్మలు రెమ్మలు; పెక్కు విభాగాలు, అంతర్విభాగాలు.
శాటి నా. బట్ట; దుప్పటి; కాషాయ వస్త్రం. రూ. శాటిక.
శాఠ్యం నా. కపటం; మోసం; మొండిపట్టు.
శాత వి. వాడి ఐన; కృశించిన; అందమైన.
శాతోదరి నా. సన్నని నడుముగలది, స్త్రీ.
శాత్రవం నా. శత్రు సంఘం; శత్రుత్వం, పగ.
శాత్రవుడు నా. శత్రువు, పగవాడు, విరోధి.
శాదం నా. లేత పచ్చిక; అడుసు.
శాద్వల వి. లేత పచ్చిక గల.
శాపగ్రస్త వి. శాపం పొందిన.
శాబకం నా. పిల్ల, శిశువు.
శాయశక్తుల అ. శక్తికొలది.
శారిక నా. గోరువంక.
శార్ఙ్గం నా. విల్లు; విష్ణువు విల్లు; అల్లం.
శార్ఙ్గపాణి నా. చేతిలో శార్ఙ్గం అనే ధనుస్సు కలవాడు, విష్ణువు. ప. శార్ఙ్గి.
శార్దూల వి. శ్రేష్ఠమైన.
శార్దూలం నా. పెద్దపులి; ఒక పద్యం.
శార్వర వి. రాత్రికి సంబంధించిన; హింసించే; చంపే.
శార్వరి నా. రాత్రి.
శాల నా. జనం గుమిగూడి ఉండేది (పాఠశాల); ఇల్లు; చావడి. (వి.) సాల.
శాలి నా. వరి పైరు.
శాలిగోపి. నా. వరిపొలం కావలికాసే స్త్రీ.
శాలిగోపుడు నా. వరిపైరు కాపరి.
శాలీనత నా. సిగ్గు.
శాలీనుడు నా. సిగ్గు గలవాడు; దిట్టతనం లేనివాడు; కళాపూర్ణోదయంలో ఒక పాత్ర.
శాల్యోదనం నా. (శాలీ+ఓదనం) వరి అన్నం.
శాశ్వత వి. ఎప్పటికీ ఉండే; విధి విహితమైన; స్థిరమైన.
శాశ్వతం నా. నిత్యం; స్వర్గం.
శాసనం నా. పరిపాలన, ఏలుబడి; ఆజ్ఞ; రాత మూలకమైన ఆజ్ఞ.
శాసించు క్రి. ఆజ్ఞాపించు; దండించు, శిక్షించు.
శాస్త్రవిదుడు నా. శాస్త్రాలను ఎరిగినవాడు. ప. శాస్త్రవేది.
శాస్త్రోక్త వి. (శాస్త్ర+ఉక్త) శాస్త్రంలో చెప్పిన.
శింజం నా. నగల చప్పుడు, భూషణ ధ్వని.
శింజితం నా. - పై -
శింజిని నా. వింటినారి; అందె, నూపురం.
శిక్ష నా. దండనం, శాస్తి; అభ్యాసం; బోధనం; వేదాంగాలలో ఒకటి.
శిక్షణ నా. చదువు చెప్పడం, బోధించడం; చదువుకోడం, అభ్యసించడం.
శిక్షించు క్రి. దండించు; బోధించు.
శిఖ నా. అగ్ని జ్వాల; మంట; జుట్టు ముడి; పర్వత శిఖరం; బట్ట కొంగు, వస్త్రాంచలం; కిరణం; నెమలి జుట్టు; కొమ్మ ఊడ. (వి.) సిగ.
శిఖండి నా. ద్రుష్టద్యుమ్నుని అన్న, ద్రుపదుని కొడుకు, స్త్రీగా పుట్టి కొంతకాలానికి పుంస్త్వం పొందినవాడు; మొండివాడు, మొండిది; నెమలి; కోడి; బాణం; రెండు తలల పాము.
శిఖరం నా. కొండ కొన, పర్వత శిఖరం; కొన, అగ్రం; సిగ.
శిఖరి నా. పర్వతం.
శిఖామణి నా. శిరోరత్నం, సిగపై ధరించే మణి.

శిఖి నా. శిఖ కలది, నెమలి; కోడిపుంజు; బాణం; చెట్టు; దీపం; అగ్ని; పర్వతం.
శిత వి. వాడి అయిన.
శిబిరం నా. దండు విడిసిన చోటు; తాత్కాలిక శిక్షణ కేంద్రం.
శిరం నా. తల.
శిరఃకంపం నా. శిరస్సు కంపించడం; మెచ్చుకోలు.
శిరసావహించు క్రి. నెత్తిమీద పెట్టుకొను; తు.చ. తప్పకుండా పాలించు; పూర్తిగా అమోదించు.
శిరసు నా. శిరం, తల. రూ. శిరస్సు.
శిరీషం నా. దిరిసెన పువ్వు.
శిరోధార్యం నా. శిరస్సునందు ధరింపదగినది, తలపై పెట్టుకోదగినది.
శిరోభారం నా. తలనొప్పి.
శిరోభూషణం నా. తలపై పెట్టుకొనే ఆభరణం.
శిరోమణి నా. శిరస్సుపై ధరించే మణి, తలమానికం; శ్రేష్ఠమైనది.
శిరోరత్నం నా. తలమానికిం.
శిల నా. రాయి.
శిలాజం నా. భూమి లోపల చాలా ఏళ్లక్రితం రాయిలా ఏర్పడిన జీవ పదార్థం; మట్టి తైలం; ఇనుము; ఖనిజ పదార్థం, రాతిలో పుట్టినది; గనిలో పుట్టినది.
శిలీముఖం నా. తుమ్మెద; బాణం; యుద్ధం.
శిలోచ్చయం నా. పర్వతం, కొండ.
శివ వి. శుభకరమైన; సుఖకరమైన.
శివం నా. మోక్షం; వేదం; దేవత; శుభం, సుఖం; జలం; పరబ్రహ్మం.
శివంకరం నా. శుభప్రదమైనది, శుభం ఇచ్చేది.
శివప్రియ నా. దుర్గ, పార్వతి.
శివాని నా. – పై –
శివేతర వి. అమంగళమైన, శుభం లేని
శిశిర వి. చల్లనైన.
శిశిరం నా. మంచు; ఒక ఋతువు (మాఘ ఫాల్గుణ మాసాలు); చల్లదనం.
శిశిరకరుడు నా. చల్లని కిరణాలు కలవాడు, చంద్రుడు.
శిశిరోపచారం నా. చల్లదనం కలిగించే సేవ.
శిశుపాలుడు నా. చేదిదేశపు రాజు.
శిశువు నా. బిడ్డ, పసిబిడ్డ.
శిష్ట వి. మంచి గుణం గల; గౌరవార్హమైన; నాగరికత కల, సభ్యమైన; ముఖ్యమైన.
శిష్టాచారం నా. శిష్టుల ఆచారం; మంచి పద్ధతి.
శిష్టుడు నా. ప్రసిద్ధ పురుషుడు; పండితుడు; సదాచార సంపన్నుడు, మంచి నడవడి గలవాడు.
శీకరం నా. తుంపర, నీటిబిందువు.
శీత వి. చల్లనైన. నా. చల్లదనం; నాగటి చాలు.
శీతకరుడు నా. చల్లని కిరణాలు కలవాడు, చంద్రుడు. ప. శీతాంశువు, శీతకిరణుడు.
శీతల వి. చల్లని; ప్రసన్నమైన.
శీతలం నా. చల్లదనం; చలికాలం; ముత్యం; తామరపువ్వు.
శీతశైలం నా. చల్లని పర్వతం, మంచుకొండ. ప. హిమాలయ పర్వతం, చలిమల, హిమాద్రి.
శీతాద్రి నా. (శీత+అద్రి) – పై –
శీధువు నా. మద్యం.
శీర్ణ వి. వాడిన; ఎండిన, శుష్కించిన; పగిలిన, విరిగిన, బద్దలు చేయబడిన; సన్నగిల్లిన.
శీలం నా. స్వభావం; ప్రవర్తన, నడవడి; మంచిగుణం; రాగద్వేషాలను వదలడం.
శుండం నా. ఏనుగు తొండం; ఏనుగు గండ స్థలం నుంచి కారే మద జలం.
శుండాలం నా. ఏనుగు.

శుకం నా. చిలుక.
శుక్త వి. పవిత్రమైన; కఠినమైన.
శుక్తి నా. ముత్యపు చిప్ప; శంఖం.
శుక్రం నా. వెలుగు; నీరు; బంగారం; వీర్యం; సారం.
శుక్ల వి. తెల్లని.
శుక్లం నా. వెండి; తెలుపు.
శుక్లపక్షం నా. నెలలో వెన్నెల క్రమంగా పెరిగే పదిహేను రోజుల కాలం, తెలుగు నెలల్లో మొదటి పదిహేను రోజుల కాలం, శుద్ధ పక్షం.
శుద్ధాంత నా. రాణి.
శుద్ధాంతం నా. అంతఃపురం; రాణి, అంతఃపుర స్త్రీ, రాజు ఏకాంత స్థలం.
శుభ నా. ప్రకాశం, కాంతి; సౌందర్యం; కోరిక, ఇచ్ఛ.
శుభం నా. మంగళం; అలంకారం, నగ.
శుభలగ్నం నా. మంచి ముహూర్తం.
శుభాంగి నా. అందగత్తె, చక్కని స్త్రీ.
శుభావహ వి. శుభం కలిగించే, మంచి కలిగించే.
శుల్కం నా. సుంకం, పన్ను; లబ్ధి, ఆదాయం; పెట్టుబడి సొమ్ము.
శుశ్రూష నా. సేవ, కొలువు; గౌరవం; విధేయత; వినాలనే కోరిక.
శుష్క వి. ఎండిన; శుష్కించిన, సన్నగిల్లిన; వాడిపోయిన; శూన్యమైన, ఏమీ లేని; నిరుపయోగమైన, వ్యర్థమైన; ఆధారం లేని, కారణం లేని.
శుష్క ప్రతిపాదన నా. ప్రయోజనం లేని ఆలోచన, వ్యర్థమైన, సూచన.
శుష్కించు క్రి. ఎండు, చిక్కు, ఇంకు.
శూన్య వి. ఉనికి లేని; అర్థం లేని; ఏమీలేని, వట్టిదైన.
శూన్యం నా. రిక్తం; శూన్య ప్రదేశం; ఏమీ లేని చోటు, సున్న, బిందువు; అభావం, లేకపోవడం.
శూర్పం నా. చేట.
శూర్పకర్ణుడు నా. చేటల వంటి చెవులు కలవాడు, వినాయకుడు.
శూలపాణి నా. చేతిలో శూలం కలవాడు, శివుడు. ప. శూలధరుడు, శూలధారి, శూలధన్వుడు, శూలి.
శృంఖల నా. ఇనుప గొలుసు; గొలుసు; మొలనూలు, నడికట్టు. (వి.) సంకెల.
శృంగం నా. కొమ్ము, విషాణం, కొన, అగ్రం; శిఖరం.
శృంగాటం నా. నాలుగు వీధుల మొగ, చతుష్పథం, చదుకం. రూ. శృంగాటకం.
శృంగారం నా. నవరసాలలో ఒకటి; కామం; చిహ్నం; అలంకారం.
శృంగి నా. శృంగం కలది, పర్వతం; ఏనుగు; చెట్టు; ఎద్దు.
శేఖరం నా. తలపై ధరించే పూలదండ; కిరీటం; కొండ కొన; శిరోభూషణం (చంద్ర శేఖరుడు), శ్రేష్ఠం (కావ్య శేఖరం).
శేముషి నా. బుద్ధి, ప్రజ్ఞ.
శేష వి. మిగిలిన.
శేషశయనుడు నా. విష్ణువు. ప. శేషశాయి.
శేషాహి నా. ఆదిశేషుడు.
శేషించు క్రి. మిగులు.
శేషుడు నా. ఆదిశేషువు; బలరాముడు; లక్ష్మణుడు; పతంజలి.
శైథిల్యం నా. శిథిలత్వం; బిగువు లేమి; మాంద్యం, మెల్లన; దౌర్బల్యం, పిరికితనం.
శైలం నా. పర్వతం. ప. కొండ, అద్రి.
శైలజ నా. పార్వతి, హైమవతి. ప. శైలతనయ, శైలసుత.

శైలధన్వుడు నా. శివుడు.
శైలధరుడు నా. శ్రీకృష్ణుడు.
శైలాగ్రం నా. కొండ కొన.
శైలి నా. రచనా పద్ధతి, రచనా రీతి; నడవడి, ప్రవర్తన.
శైలూషి నా. నర్తకి, నటి.
శైలూషుడు నా. నర్తకుడు; నటుడు, మేళగాడు; ధూర్తుడు. రూ. శైలూషికుడు.
శైవలం నా. నాచు, నీటి పాచి, ఒక జాతి నీటి మొక్క. రూ. శైవాలం.
శైవలిని నా. నది, ఏరు, తటిని, ధుని. రూ. శైవాలిని.
శైశవం నా. శిశుత్వం, పసితనం; బాల్యం.
శోకం నా. ఏడుపు, దుఃఖం, వగపు
శోచనీయ వి. శోకింపదగిన, వగవదగిన, దుఃఖపడదగిన.
శోచ్యం నా. శోకింపదగినది; దుష్టమైనది; నీచమైనది.
శోణం నా. ఎరుపు, రక్తవర్ణం; అగ్ని; రక్తం, నెత్తురు, సిందూరం.
శోణిత వి. ఎఱ్ఱని.
శోణితం నా. రక్తం.
శోణిమం నా. ఎరుపు, రక్తవర్ణం.
శోధనం నా. శుభ్రం చేయడం, పవిత్రం చేయడం; పరిశీలించడం; తప్పు దిద్దడం.
శోధించు క్రి. వెదకు, పరీక్షించు; శుద్ధిచేయు.
శోభ నా. ప్రకాశం, వెలుగు, దీప్తి; అందం; సౌందర్యం; ప్రతిభ; రంగు; పసుపు.
శోభన వి. ప్రకాశించే; అందమైన; మంగళ ప్రదమైన; గుణవంతమైన. నా. సౌందర్యవతి అయిన స్త్రీ, సుగుణాలుగల స్త్రీ; పసుపు.
శోభనం నా. పునస్సంధానం, గర్భాదాన సంస్కారం; గ్రహం; అందం; సుగుణం; నగ; తామరపువ్వు.
శోభించు క్రి. ప్రకాశించు. రూ. శోభిల్లు.
శోభిత వి. ఒప్పుచున్న, అలంకృతమైన.
శోషం నా. ఎండడం, ఇగిరిపోవడం, కంఠశోషం; వడలిపోవడం, వాడడం.
శోషణం నా. ఎండించేది, పోగొట్టేది.
శోషించు క్రి. శుష్కించు, క్షీణించు, వడలు.
శోషిత వి. ఎండిన; వాడిన; క్షీణించిన.
శోషిల్లు క్రి. శోషించు.
శౌక్తిక వి. శుక్తిసంబంధమైన, ముత్తెం సంబంధమైన.
శౌచం నా. పారిశుధ్యం, పవిత్రత, నైర్మల్యం; మురికి పోగొట్టడం.
శౌచకర్మం నా. శుద్ధి కలిగించడానికి చేసే శాస్త్రవిహిత కర్మ.
శౌనికం నా. వేట, మృగయ.
శౌరి నా. శ్రీకృష్ణుడు, విష్ణువు; బలరాముడు.
శౌర్యం నా. పరాక్రమం; బలం.
శ్మశానం నా. శవాలు శయనించే ప్రదేశం, వల్లకాడు.
శ్మశ్రువు నా. గడ్డం మీసాలు.
శ్యామ నా. చీకటి; రాత్రి; కాళికాదేవి; యువతి; గోధ్రాలు; ఆవు; ఆడకోయిల; నల్లతులసి; యమునానది.
శ్యామం నా. నలుపు, నీలవర్ణం; ఆకుపచ్చ; మేఘం; కోకిల.
శ్యామల నా. దుర్గ.
శ్యామలం నా. నలుపు, నీలవర్ణం.
శ్యామసుందరుడు నా. కృష్ణుడు.
శ్యేనం నా. తెలుపు, శ్వేతవర్ణం; డేగ; తీవ్రత, ఉగ్రత్వం.
శ్రద్ధ నా. నమ్మకం, విశ్వాసం; మనః ప్రసాదం, మనస్సు కలతచెందకుండా ఉండడం; ఆసక్తి, పట్టుదల; మనస్సుపెట్టడం.
శ్రద్ధాళువు నా. నమ్మకం ఉన్నవాడు; ఆసక్తి ఉన్నవాడు
శ్రమజీవి నా. ఎప్పుడూ శ్రమించేవాడు.

శ్రవణం నా. చెవి; వినడం.
శ్రవణగోచరం నా. చెవికి వినబడేది.
శ్రవణసుభగం నా. చెవికి ఇంపైనది.
ప. శ్రుతిసుభగం.
శ్రవణానందం నా. వీనుల విందు.
శ్రావ్యం నా. వినదగినది; వినబడునట్టిది; వినడానికి ఇంపైనది.
శ్రిత వి. ఆశ్రయించిన, దరిచేరిన; రక్షింపబడిన.
శ్రీ నా. లక్ష్మి; సంపద, ధనం, సమృద్ధి; శోభ, కాంతి; ఉన్నత స్థితి; గొప్పతనం; విషం; కీర్తి. (వి.) సిరి.
శ్రీకంఠుడు నా. కంఠంలో విషం కలవాడు, శివుడు.
శ్రీకర వి. ఐశ్వర్యాన్ని కలిగించే.
శ్రీకరుడు నా. విష్ణువు.
శ్రీకాంతుడు నా. - పై -
శ్రీదయితుడు నా.- పై - ప. శ్రీధరుడు, శ్రీనికేతనుడు, శ్రీనివాసుడు, శ్రీపతి.
శ్రీమంత వి. మంగళకరమైన; సంపదగల; శుభప్రదమైన.
శ్రీమంతుడు నా. ధనవంతుడు; సుఖవంతుడు; సుందరుడు; కీర్తిగలవాడు; విష్ణువు; శివుడు.
శ్రీవత్సలాంఛనుడు నా. విష్ణువు. ప. శ్రీవరుడు, శ్రీవత్సాంకుడు, శ్రీవత్సుడు, శ్రీవల్లభుడు.
శ్రుత వి. వినబడిన, వినిపింపబడిన.
శ్రుతం నా. వినడం; వినబడినది; వేదం; శాస్త్రం; జ్ఞానం.
శ్రుతకీర్తి నా. కీర్తిగలవాడు; శత్రుఘ్నుని భార్య.
శ్రుత పాండిత్యం నా. వినడం ద్వారా కలిగిన పాండిత్యం.
శ్రుతి నా. చెవి, శ్రవణం; వేదం; ప్రసిద్ధి; పాండిత్యం; సూక్తి.
శ్రుతికటువు నా. వినడానికి పరుషమైనది.
శ్రేణి నా. పంక్తి, వరుస; సమూహం, గుంపు; వర్తకుల సమాజం; శిల్పుల సమాజం.
శ్రేయం నా. ధర్మం; క్షేమం; శుభం; భాగ్యం; ఆనందం; మోక్షం. రూ. శ్రేయస్సు.
శ్రేయస్కరం నా. సుఖం కలిగించేది; శుభం కలిగించేది.
శ్రేయస్కాముడు నా. శ్రేయోభిలాషి.
శ్రేయోభిలాషి నా. శుభం కోరేవాడు.
శ్రేష్ఠం నా. మిక్కిలి ప్రశస్తమైనది, ఉత్తమమైనది; మిక్కిలి ఇష్టమైనది.
శ్రేష్ఠుడు నా. ఉత్తముడు, ప్రశంసనీయుడు.
శ్రోణి నా. కటి ప్రదేశం, పిరుదు; బాట, మార్గం.
శ్రోత నా. వినేవాడు.
శ్రోతస్సు నా. చెవి; జ్ఞానేంద్రియం; వేదం.
శ్రోత్రం నా. చెవి.
శ్రోత్రపేయం నా. చెవితో తాగదగినది, ఆసక్తితో వినదగినది, చెవులకు ఇంపైనది.
శ్రోత్రియుడు నా. వేదం చదువుకొన్న బ్రాహ్మణుడు.
శ్రౌత వి. వేదసంబంధమైన, వేద విహితమైన.
శ్రౌతి నా. శ్రౌత సూత్రాలు తెలిసినవాడు.
శ్లాఘనీయ వి. శ్లాఘించదగిన, కొనియాడదగిన, స్తుతింపదగిన. ప. శ్లాఘ్యం.
శ్లాఘించు క్రి. ప్రశంసించు.
శ్వానం నా. కుక్క.
శ్వేతం నా. తెలుపు; తెల్లమబ్బు; శంఖం; వెండి.

ష

షండం నా. రాశి, సమూహం.
షట్కం నా. ఆరు; ఆరింటి సమాహారం.
షట్కర్మలు నా. (షట్+కర్మలు) ఆరు కర్మలు. (అధ్యాపనం, అధ్యయనం, యజనం, యాజనం, దానం, ప్రతిగ్రహం.)
షట్చక్రవర్తులు నా. ఆరుగురు చక్రవర్తులు. (హరిశ్చంద్రుడు, నలుడు, పురుకుత్సుడు, పురూరవుడు, సగరుడు, కార్తవీర్యుడు.)
షట్శాస్త్రాలు నా. (షట్+శాస్త్రాలు) ఆరు శాస్త్రాలు. (శిక్ష, వ్యాకరణం, అలంకారం, జ్యోతిషం, ఛందస్సు, తర్కం. లేదా తర్కం, వ్యాకరణం, ధర్మం, మీమాంస, వైద్యం, జ్యోతిషం.)
షట్పదం నా. ఆరు పాదాలు కలది, తుమ్మెద.
షట్పది నా. ఆడు తుమ్మెద; ఆరు పాదాలు ఉన్న ఒక పద్యం.
షడంగాలు నా. (షట్+అంగాలు) ఆరు వేదాంగాలు. (శిక్ష, కల్పం, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు, జ్యోతిషం); శరీరంలో ఆరు అవయవాలు. (రెండు చేతులు, రెండు కాళ్ళు, తల, నడుము); మంత్రోచ్చారణ పూర్వకంగా స్పృశించే అంగాలు. (హృదయం, శిరస్సు, శిఖ, నేత్రం, కవచం, అస్త్రం.)
షడాననుడు నా. ఆరు ముఖాలు కలవాడు, కుమారస్వామి. ప. షణ్ముఖుడు.
షడృతువులు నా. (షట్+ఋతువులు) ఆరు ఋతువులు. (వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం.)
షడ్దర్శనాలు నా. (షట్+దర్శనాలు) ఆరు విధాలైన భారతీయ తత్త్వాన్వేషణ మార్గాలు (సాంఖ్యం, యోగం, న్యాయం, వైశేషికం, మీమాంస, వేదాంతం.)
షడ్రసాలు నా. (షట్+రసాలు) ఆరు రుచులు. (ఒగరు, తీపి, ఉప్పు, కారం, చేదు, పులుపు.)
షడ్రసోపేతం నా. ఆరు రుచులతో కూడినది; రుచికరమైనది.
షడ్రుచులు నా. ఆరు రుచులు. (ఉప్పు, కారం, పులుపు, తీపి, చేదు, వగరు.)
షణ్ముఖుడు నా. (షట్+ముఖుడు) ఆరు ముఖాలు కలవాడు, కుమారస్వామి, కార్తికేయుడు.
షష్టి నా. అరవై సంఖ్య, పార్వతి.
షష్టిపూర్తి నా. అరవై సంవత్సరాలు నిండడం.
షష్ట్యబ్ది నా. అరవై సంవత్సరాలు.
షష్ఠ వి. ఆరవ. (షష్ఠాశ్వాసం)
షష్ఠాంశం నా. ఆరవ పాలు, ఆరవ భాగం.
షష్ఠి నా. ఆరోది; ఆరో తిథి; దుర్గ.
షహర్ నా. పట్టణం.
షోడశ వి. పదహారో; పదహారు అయిన. (షోడశ మహారాజులు)
షోడశకళలు నా. చంద్రుని పదహారు వన్నెలు.
షోడశి నా. పదహారోది; పదహారు కలది.
షోడశోపచారాలు నా. దేవునికి చేసే పదహారు విధాలైన సేవలు. (ఆవాహనం, ఆసనం, పాద్యం, అర్ఘ్యం, ఆచమనీయం, అభిషేకం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, ప్రదక్షిణం, నమస్కారం.)

స

సంకటం నా. ఇరుకు; ఇబ్బంది; కష్టం; ఆపద; దుఃఖం; బాధ.

సంకరం నా. భిన్నాంశాల కలయిక; భేదం తెలుసుకోలేని కలయిక.

సంకర్షణం నా. కలపడం, దగ్గరగా చేర్చడం; ఆకర్షించడం, లాగడం.

సంకలనం నా. పోగు చేయడం, రాశి చేయడం; కలపడం, కూడిక.

సంకలిత వి. పోగు చేయబడిన; కలుపబడిన; కూడిన.

సంకల్పం నా. మనో నిశ్చయం; లక్ష్యం, ఉద్దేశం; ఆలోచన; కోరిక; తలంపు, భావన; ఒక పని చేయడానికి ముందు చేసే ప్రతిజ్ఞ.

సంకల్పబలం నా. సంకల్పం చేయడంలోని నిశ్చయ భావం, సంకల్పంలోని గట్టితనం.

సంకాశ వి. సమానమైన, పోలిన.

సంకాశం నా. రూపం, ఆకారం; సన్నిధి, సామీప్యం.

సంకీర్ణ వి. నానావిధమైన; భేదం కానరాకుండా కలిసిన; స్వచ్ఛం కాని.

సంకీర్తనం నా. స్తోత్రం చేయడం, పొగడడం; దేవతా గుణాలను గానం చేయడం.

సంకు నా. (ప్ర.) శంఖం.

సంకుచించు క్రి. సంకోచం పొందు, ముడుచుకొను, వెనుదీయు. రూ. సంకోచించు.

సంకుచిత వి. సంక్షేపం చేయబడిన; ముడుచుకొనిన; విశాలం కాని.

సంకుల వి. కలవరపడిన, తొట్రుపడిన; నిండిన, విస్తరించిన; ముందు వెనుకలు లేని, క్రమం లేని; సంకీర్ణమైన.

సంకుల సమరం నా. విస్తరించిన యుద్ధం; దొమ్మి; యుద్ధం; మనుగడ కోసం చేసే తీవ్రమైన పోరాటం.

సంకేతం నా. సంజ్ఞ, పేరు, గుర్తు; సమ్మతి, అంగీకారం; ఏర్పాటు, నిబంధనం.

సంకోచం నా. ముడుచుకొనడం; సంగ్రహపరచడం, సంక్షేపం; జంకు, వెరపు, భయం.

సంక్రందనుడు నా. ఇంద్రుడు.

సంక్రమణం నా. సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడం.

సంక్రమించు క్రి. చొరబడు, ప్రవేశించు; ప్రాప్తించు, చేరు; కలసివచ్చు.

సంక్లిష్ట వి. మిక్కిలి కష్టమైన; నలిగిన; గాయపడిన.

సంక్షిప్త వి. సంగ్రహపరుపబడిన; తగ్గింపబడిన; సంకోచింపజేయబడిన; పోగు చేయబడిన.

సంక్షేపం నా. సంగ్రహం.

సంక్షోభం నా. సంచలనం; కంపం; కలత, కలవరపాటు; వ్యత్యస్తం, తలకిందవడం.

సంగం నా. కలయిక; చెలిమి; ఐహిక విషయాసక్తి.

సంగడి వి. పక్క, పార్శ్వం, తోడైన, జతయైన. నా. స్నేహితుడు, చెలిమి, సంగడం, స్నేహం, జత; కూడిక, సాహచర్యం; అనురాగం; చేరువ, సాంగత్యం, సంబంధి జనం.

సంగడికాడు నా. మిత్రుడు, చెలికాడు.

సంగడీడు నా. – పై –

సంగమం నా. కూడిక, కలియడం; నదులు కలిసే చోటు; కూడలి.

సంగరం నా. యుద్ధం, పోరు, అని; వాగ్దానం, ప్రతిజ్ఞ పూనుకొనడం; జ్ఞానం; కష్టం, ఆపద.
సంగ్రహించు క్రి. సంపాదించు; గ్రహించు, పట్టుకొను; సంక్షేపించు, కుదించు; దోచుకొను.
సంగ్రామం నా. యుద్ధం. ప. సమరం, అని, రణం.
సంగ్రాహకుడు నా. సంగ్రహించేవాడు, పోగుచేసేవాడు; గ్రంధాల నుంచి కొన్ని భాగాలను ఎత్తి మరో చోట రాసేవాడు.
సంఘటన నా. కూర్పు, సంయోగం; ఒక సందర్భంలో తటస్థించిన చర్య
సంఘటిల్లు క్రి. సమకూడు, కలుగు.
సంఘర్షణ నా. రాపిడి; పోటీ; పోట్లాట; ఆందోళన.
సంఘాతం నా. దృఢ సంయోగం; సహవాసం; సమూహం; చంపడం.
సంచయం నా. పోగుచేయడం; సముదాయం.
సంచరించు క్రి. తిరుగు.
సంచలనం నా. కదలిక; క్షోభ; కలవరపాటు.
సంచారం నా. తిరగడం, గమనం.
సంచారి నా. సంచరించేవాడు.
సంచారిత వి. సంచరించేటట్లు చేయబడిన
సంచిత వి. సంపాదించుకొన్న; పోగుచేయబడిన; సాంద్రమైన, దట్టమైన; కూడబెట్టబడిన; లెక్కింపబడిన.
సంఛన్న వి. కప్పబడిన; ఆవరింపబడిన.
సంజననం నా. పుట్టుక.
సంజనితుడు నా. పుట్టినవాడు.
సంజాత వి. పుట్టిన; గడచిపోయిన (కాలం).
సంజీవని నా. చచ్చిన వారిని బతికించే ఓషధి, జీవనౌషధం.
సంతత వి. ఎడతెగని, అవిచ్ఛిన్నమైన; శాశ్వతమైన, ఎల్లకాలం ఉండే; వ్యాపింప చేయబడిన; అధికమైన, సమృద్ధమైన.
సంతతి నా సంతానం, పుత్రపౌత్ర పరంపర.
సంతనకట్టు క్రి. సంఘీభవించు, ఏకమగు; సిద్ధపడు.
సంతప్త వి. తపింపజేయబడిన, కాల్చబడిన; కాలిన, దగ్ధమైన; మిక్కిలి బాధపెట్టబడిన, బాధపడిన.
సంతమసం నా. దట్టమైన చీకటి, గాఢాంధకారం, మహా మోహం.
సంతరించు క్రి. సంపాదించు, గడించు; కలిగించు, పుట్టించు; ధరించు; రచించు, నిర్మించు; చక్కబెట్టు, సవరించు; పూయు, అలదు; పూను; పోషించు.
సంతర్పణ నా. తృప్తి, తనివి కలిగించడం; పుణ్యకార్యాల సందర్భంగా ఏర్పాటు చేసే పంక్తి భోజనం.
సంతసం నా. ఆనందం. (ప్ర.) సంతోషం.
సంతాపం నా. వేడిమి, కాక; అధిక తాపం; విచారం; బాధ; పశ్చాత్తాపం.
సంతాపజలం నా. బాధవల్ల కలిగిన కన్నీరు.
సంతాపితం నా. విచారం కలిగినది, ఎక్కువ తాపం పొందినది.
సంతు నా. సంతానం; వంశం.
సంతుష్టి నా. సంతోషం; మిక్కిలి తృప్తి.
సంత్రస్తుడు నా. భయపడినవాడు.
సందర్భశుద్ధి నా. సమయానికి తగినట్లుగా ఔచిత్యాన్ని పాటించడం.
సందిగ్ధ వి. నిశ్చయం లేని, సందేహం కల; స్పష్టంగా లేని.
సందియం నా. సంశయం. (ప్ర.) సందేహం.
సందిలి నా. దండచేయి.
సందేశం నా. సమాచారం, వార్త; ఆకాంక్ష; హితవచనం; అభిప్రాయం.

సందేహం నా. సంశయం. (వి.) సందియం.
సందోహం నా. సమూహం.
సంద్రం నా. జలనిధి, కడలి. (ప్ర.) సముద్రం.
సంధాత నా. సంధానకర్త, సంధి చేసేవాడు.
సంధానం నా. కూర్చడం; అతకడం; కలపడం, సంధిచేయడం; వింటినారిలో బాణం కూర్చడం.
సంధానకర్త నా. సంధానం చేసేవాడు. ప. సంధాయకుడు.
సంధి నా. కలయిక, కూడిక; సమ్మతి ఒడంబడిక; పొందు, మైత్రి, పొత్తు; అక్షర సంయోగం.
సంధ్య నా. సూర్యోదయానికి ముందు ఐదు గడియల కాలం, సూర్యాస్తమయానికి తరువాత మూడు గడియల కాలం; యుగాల నడిమి కాలం; పొద్దు. (వి.) సందె, సంజ.
సంపత్తి నా. ఐశ్వర్యం; అభివృద్ధి.
సంపద నా. ఐశ్వర్యం; సమృద్ధి; ఆస్తి; జయం.
సంపన్న వి. సంపదతోకూడిన; సమృద్ధమైన; సాధింపబడిన; సమగ్రమైన.
సంపన్నుడు నా. సంపదకలవాడు.
సంపర్కం నా. సంబంధం; కలయిక; సాహచర్యం; స్పర్శ.
సంపాతం నా. పడడం, వాలడం.
సంపూజ్యం నా. గౌరవం.
సంప్రదాయం నా. ఆచారం; పరంపరాగత జ్ఞానం; రూఢమైన వ్యవహారం.
సంప్రదించు క్రి. చర్చించు, మాట్లాడు; సలహా అడుగు; సరిచూచు.
సంప్రీతి నా. ప్రేమానుబంధం; అనురాగం అహ్లాదం, ఆనందం.
సంప్రోక్షణం క్రి. నీరు చల్లడం; అభిషేకించడం; శుద్ధిచేయడం.
సంఫుల్ల వి. బాగా వికసించిన.
సంబాళించు క్రి. సర్దిచెప్పు; ఆదరించు; సరిచూచు; సమాధానపరచు.
సంభవం నా. పుట్టుక; సాధ్యం.
సంభవించు క్రి. కలుగు; పుట్టు; జరుగు.
సంభారం నా. వస్తుజాలం, సామగ్రి, సమూహం.
సంభావన నా. భావించడం, ఊహించడం; సమ్మానం; సామర్థ్యం; పేరు.
సంభావ్య వి. సంభావింపదగిన; ఊహింపదగిన; గౌరవింపదగిన.
సంభూత వి. పుట్టిన; ఏర్పడిన; కలిసిన; సాటిఐన.
సంభృత వి. చక్కగా భరింపబడిన; చక్కగా ధరింపబడిన; పొందబడిన; పోషింపబడిన; గౌరవింపబడిన.
సంభ్రమం నా. గుండ్రంగా తిరగడం; ఆతురత; ఆశ్చర్యం; వేగిరపాటు, తొట్రుపాటు; భ్రాంతి.
సంయమనం నా. నిగ్రహం, ఇంద్రియ నిగ్రహం; అదుపులో ఉండడం; వ్రతం;నిరోధం,అడ్డగింపు; లోపలికి గ్రహించడం, చతుశ్శాల మండువా లోగిలి బంధనం, కట్టడం.
సంయమి నా. చిత్తం నిగ్రహించినవాడు, కామాది వికారాలను అణచినవాడు, యతి.
సంయమీంద్రుడు నా. మునీశ్వరుడు, మునిశ్రేష్ఠుడు.
సంయుత వి. కూడిన, కలిసిన; సంపన్నమైన, కూడి ఉన్న, కలిగి ఉన్న.
సంయుతుడు నా. కూడిఉన్నవాడు, కలిగి ఉన్నవాడు.
సంయోగం నా. కూడిక, కలయిక. వ్య. వియోగం.

సంరంభం నా. ఆరంభం; సంక్షోభం; ఉద్రేకం; గర్వం; కోపం; తీవ్రస్థితి; హడావిడి, ఆర్భాటం.
సంరంభించు క్రి. వేగిరపడు; తహతహపడు.
సంరక్షించు క్రి. కాపాడు.
సంవదించు క్రి. సమ్మతించు; సమాలోచించు సంప్రదించు; సరిపడు, సరిపోలు; మోగించు, వాయించు; ప్రకటించు; పోలియుండు.
సంవరణం నా. కప్పడం, ఆవరించడం; మరుగుపరచడం, దాచడం; వరించడం, ఎన్నుకోడం.
సంవర్ధనం నా. పెంపొందించడం, పోషించడం; నిండువృద్ధి, పెరుగుదల.
సంవిధానం నా. ఏర్పాటు; ఆచరణ; పద్ధతి; క్రియ, నిర్వహణ; రాజ్యాంగం.
సంశయం నా. సందేహం; అనుమానం, ఊహ.
సంశయాత్ముడు నా. అనుమానించే హృదయం కలవాడు.
సంశయిత వి. సందేహింపదగిన; అనిశ్చితమైన.
సంసక్త వి. కలిసిన, అంటుకొని ఉన్న; లగ్నమై ఉన్న.
సంస్కరించు క్రి. చక్కజేయు, సరిచేయు; శుభ్రంచేయు.
సంస్కారం నా. చక్కబరచడం, మెరుగు పెట్టడం; మంచి గుణాలు అలవరచుకోడం; కర్మఫలం; పవిత్రం చేయడం.
సంస్తుతి నా. స్తోత్రం, పొగడ్త.
సంస్తుత్య వి. కీర్తింపదగిన; స్తోత్రం చేయదగిన.
సంస్మరణం నా. చక్కగా జ్ఞప్తికి తెచ్చుకోడం.
సంహతి నా. దృఢ సంబంధం; కూడిక; సాంద్రత; సమూహం; సత్తువ; శరీరం; మిక్కిలి హింసించడం; అతుకు; వాపు.
సంహరణం నా. సంహరించడం; సంకుచితం అవడం; నశింపజేయడం; వెనుదీయడం.
సంహరించు క్రి. చంపు; నిరోధించు.
సంహర్త నా. నశింపజేసేవాడు; చంపేవాడు.
సంహారం నా. చంపడం; ముగింపు, సమాప్తి; పోగుచేయడం; నాశం, ప్రళయం.
సంహారకుడు నా. సంహర్త.
సంహిత నా. కూడిక; సంకలనం; సంధి; ధర్మశాస్త్ర సంగ్రహం, స్మృతి.
సకల వి. సమస్తమైన, సంపూర్ణమైన.
సకలం నా. సర్వం, అంతా, అఖండమైనది.
సకాలం నా. యుక్తకాలం, నిర్ణీతకాలం, తగిన సమయం.
సఖ్యం నా. స్నేహం, చెలిమి; సామ్యం, పోలిక.
సగపాలు నా. అర్ధభాగం, అరపాలు.
సచివుడు నా. సహాయుడు, తోడు; మంత్రి; మిత్రుడు; కావ్యాలలో శృంగార నాయకునికి తోడ్పడేవాడు.
సచేతన వి. చైతన్యం కల.
సచేల స్నానం నా. కట్టుబట్టలతో చేసే స్నానం.
సచ్ఛీలం నా. మంచి స్వభావం, మంచి నడవడి.
సజల జలధరం నా. వర్షాకాల మేఘం.
సజాత వి. కలిసిపుట్టిన.
సజాతి వి. ఒకే తెగకు చెందిన; పోలిన; సదృశమైన. నా. ఒకే జాతికి చెందిన వ్యక్తి.
సజాతీయ వి. అదేజాతిఐన; అదే కోవకు చెందిన; సదృశమైన

సజావు వి. సక్రమమైన, స్పష్టమైన, తిన్నగా ఉన్న.
సజీవుడు నా. బతికి ఉన్నవాడు.
సజ్జనుడు నా. మంచివాడు; నీతిమంతుడు. వ్య. దుర్జనుడు.
సడలించు క్రి. విప్పు, సడలజేయు; విడుచు; తెరచు; తీయు; పోగొట్టు, ఊడగొట్టు; తొలగించు; వదులు.
సడలింపు నా. సడలించడం.
సడలు క్రి. వదులగు; క్షీణించు; నశించు, చలించు, కదలు; ఊడు; జారు.
సడి నా. ధ్వని, చప్పుడు; అపకీర్తి, నింద; జాడ.
సడిసన్న వి. నిష్కళంకమైన, ప్రసిద్ధిచెందిన.
సత వి. అవిచ్ఛిన్నమైన, ఎడతెగని. రూ. సతత.
సతం నా. శాశ్వతం, ఎడతెగనిది, నిరంతరం; స్థిరం.
సతతం నా. – పై –
సతమతమగు క్రి. పనిలో మునిగి ఉండి తీరికలేకపోవు; పనిలో ఒత్తిడివల్ల నిర్ణయం తీసుకోలేకపోవు; ఉక్కిరి బిక్కిరి అగు.
సతి నా. స్త్రీ; భార్య; పతివ్రత; పార్వతి.
సతీర్థ్యుడు నా. సహాధ్యాయి, సహపాఠి, కూడా చదివేవాడు.
సత్కరించు క్రి. సన్మానించు, పూజించు.
సత్కర్మ నా. మంచి పని.
సత్కారం నా. సన్మానించడం, గౌరవించడం; విందు భోజనం.
సత్కార్యం నా. మంచి పని.
సత్కృతి నా. సత్కారం, మర్యాద.
సత్తువ నా. దేహబలం.
సత్త్వం నా. స్వభావం, నిసర్గం; నైసర్గిక గుణం, పుట్టుకతో వచ్చిన గుణం; ప్రాణం; ద్రవ్యం, పదార్థం; భూమి, జలం, వాయువు; బలం, శక్తి; జ్ఞానం; జంతువు.
సత్పథం నా. ప్రశస్తమైన మార్గం, సన్మార్గం; ఆకాశం.
సత్ప్రవర్తన నా. మంచి నడవడి.
సత్వరం అ. వేగంగా, వెంటనే.
సదనం నా. గృహం, ఇల్లు, భవనం.
సదమల వి. (సత్+అమల) సత్యమైన, నిర్మలమైన, అధిక స్వచ్ఛమైన.
సదవగాహన నా. బాగుగా అర్థం చేసుకోడం.
సదసత్ వి. (సత్+అసత్) ఉన్నదీ లేనిదీ అయిన, సత్యాసత్యాలైన.
సదా అ. ఎల్లప్పుడు, అన్నివేళల.
సదృశ వి. పోలిన, సమానమైన.
సద్గతి నా. మంచి స్థితి; ఉత్తమ లోకం.
సద్దు నా. ధ్వని, చప్పుడు.
సద్మం నా. ఇల్లు; స్థానం, చోటు; ఆలయం, గుడి; ఆసనం, పీఠం; యుద్ధం; జలం.
సద్యః అ. వెంటనే.
సద్యస్స్ఫూర్తి నా. (సద్యః+స్ఫూర్తి) తక్షణమే స్ఫురించడం, వెంటనే తోచడం.
సద్యోజాత వి. అప్పుడే పుట్టిన.
సద్వినియోగం నా. బాగుగా ఉపయోగించడం.
సద్వృత్తం నా. మంచి నడవడి.
సనాతన వి. శాశ్వతమైన; ప్రాచీనమైన.
సనాథ వి. పరిపూర్ణమైన; కూడియున్న.
సనికలు నా. రుబ్బురోలు. రూ. సన్నికలు, సనికల్లు, సన్నికల్లు, సనెకలు, సనెకల్లు, సన్నకల్లు.
సన్న నా. గుర్తు, సంకేతం. (ప్ర.) సంజ్ఞ.
సన్నకారు వి. తక్కువస్థాయి అయిన. (సన్నకారు రైతులు)

సన్నద్ధ వి. కట్టబడిన; వికసించడానికి సిద్ధంగా ఉన్న; పని ప్రారంభించడానికి సిద్ధపరచిన; కవచం ధరించిన, వ్యూహాలు పన్ని యుద్ధానికి సిద్ధంగా ఉన్న.
సన్నద్ధుడు నా. సిద్ధమైనవాడు; ప్రయత్నించినవాడు.
సన్నాహం నా. యుద్ధానికి సిద్ధమవడం; పనికి సిద్ధమవడం; ప్రయత్నం, పూనిక.
సన్నికర్షం నా. దగ్గరగా రావడం; సామీప్యం, చేరువ; దగ్గరగా తీసుకోడం.
సన్నిధానం నా. ఎదురు, సమక్షం; సమీపం; కలిపి ఉంచడం.
సన్నిధి నా. సామీప్యం, చేరువ; సాక్షాత్కారం, ప్రత్యక్షం.
సన్నిభ వి. సమానమైన.
సన్నిభుడు నా. సమానమైనవాడు.
సన్నిహిత వి. దగ్గరగా ఉన్న, ప్రత్యక్షంగా ఉన్న.
సన్నుత వి. పొగడబడిన.
సన్నుతి నా. స్తుతి, పొగడ్త.
సన్నుతించు క్రి. నుతించు, స్తోత్రంచేయు; పొగడు.
సన్న్యసించు క్రి. త్యజించు, వదలివేయు, సన్యాసాశ్రమాన్ని స్వీకరించు, ప్రాపంచిక విషయాలపట్ల ఆసక్తిపోవు.
సపర్య నా. సేవ; పూజ; గౌరవం.
సప్త వి. ఏడు అయిన. (సప్త స్వరాలు)
సప్తకం నా. ఏడింటి సముదాయం.
సప్తజిహ్వుడు నా. ఏడు నాల్కలు కలవాడు, అగ్ని (కాళి, కరాళి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, ఉగ్ర, ప్రదీప్త అనేవి అగ్ని నాలుకల పేర్లు); సప్తజ్వాలుడు.
సప్తతి నా. డెబ్బై, డెబ్బై సంఖ్య కలది. (సుక సప్తతి)
సప్తతితమ వి. డెబ్బయ్యవ
సప్తద్వీపాలు నా. ఏడు ద్వీపాలు. (జంబు, ప్లక్షం, శాల్మలం, కుశం, క్రౌంచం, శాకం, పుష్కరం.)
సప్తమ వి. ఏడవ.
సప్తమాతృకలు నా. ఏడు మాతృకలు. (బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి.)
సప్తమి నా. ఏడోది, పక్షంలో ఏడో తిథి.
సప్తర్షులు నా. ఏడుగురు ఋషులు. (భృగువు, అంగిరసుడు, కశ్యపుడు, అత్రి, వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, అగస్త్యుడు.)
సప్తవింశతి నా. ఇరవైఏడు.
సప్తవ్యసనాలు నా. ఏడు వ్యసనాలు. (స్త్రీ, జూదం, పానం, వేట, వాక్పారుష్యం, తగని వెచ్చం, కఠిన దండనం.)
సప్తశతి నా. ఏడు వందలు; ఏడు వందలు కలది. (గాథా సప్తశతి)
సప్తసంతానాలు నా. ఏడు విధాలైన సంతానాలు. (తనయుడు లేదా సత్ర ప్రతిష్ఠ, తటాకం, కావ్యం, నిధానం, ఆలయం, వనం, భూదేవ స్థాపనం.)
సప్తసముద్రాలు నా. ఏడు సముద్రాలు. (లవణం, ఇక్షు, సుర, సర్పి, దధి, క్షీరం, జలం.)
సప్తస్వరాలు నా. ఏడు స్వరాలు. (షడ్జమం, రిషభం, గాంధారం, మధ్యమం, పంచమం, దైవతం, నిషాదం.)
సప్తాశ్వుడు నా. సూర్యుడు.
సప్తాహం నా. ఏడు రోజుల కాలం, ఒక వారం, ఏడు రోజులు చేసే భజన మొ। ఉత్సవాలు.
సప్పం నా. పాము. (ప్ర.) సర్పం.
సప్రమాణం నా. ప్రమాణంతో కూడినది, ఆధారంతో కూడినది.

సఫలం నా. ఫలంతో కూడినది; నెరవేరినది; వ్యర్థంకానిది.
సఫలత నా. ఫలించడం, నెరవేరడం.
సబ్రహ్మచారి నా. ఒకే గురువు వద్ద వేద విద్యాభ్యాసం చేసే సహపాఠి; సుఖ దుఃఖాలలో సానుభూతి కలవాడు; సమానుడు.
సభక్తిక వి. భక్తితోకూడిన.
సభర్తృక నా. భర్త ఉన్న స్త్రీ.
సమంచిత వి. సుందరమైన; ఒప్పుచున్న.
సమంజస వి. ఉచితమైన, అర్హమైన, యుక్తమైన; ధర్మసహితమైన.
సమంజసం నా. తగి ఉండడం, సముచితం.
సమఉజ్జీ నా. సమమైన శక్తికలవాడు.
సమకట్టు క్రి. యత్నించు, పూనుకొను, కడగు; సిద్ధపడు, సన్నద్ధమగు; సమకూరు; ఏర్పరచు, నిర్ణయించు; ఘటించు, సమకూర్చు; సిద్ధం చేయు; ధరించు.
సమకాలీనుడు నా. ఏక కాలంలో ఉన్నవాడు.
సమకూడు క్రి. కలుగు, కూడుకొను.
సమకూరు క్రి. – పై –, తటస్థించు, శక్యమగు; లభించు; సిద్ధించు, కలుగు.
సమకూర్చు క్రి. సిద్ధంచేయు; తెచ్చిపెట్టు; కలుగజేయు.
సమక్ష వి. కన్నుల ఎదుట ఉన్న, ప్రత్యక్షమైన.
సమక్షం నా. సన్నిధి.
సమగ్ర వి. సమస్తమైన; సంపూర్ణమైన.
సమత నా. సమత్వం, సమానత్వం; పోలిక; కావ్యగుణాలలో ఒకటి.
సమతూకం నా. సరిసమానంగా ఉండడం.
సమతౌల్యం నా. ఎటువైపూ మొగ్గకుండా సమంగా ఉండడం.
సమదర్శి నా. అన్ని వస్తువులను బ్రహ్మ భావంతో చూసేవాడు; అందరినీ సమంగా చూసేవాడు.
సమధిక వి. మిక్కిలి ఎక్కువైన.
సమన్వయం నా. పరస్పర సంబంధం, ఒక దానితో మరోదానికి ఉండే కలయిక, పొందిక.
సమన్వయకర్త నా. సమన్వయం చేసేవాడు.
సమయజ్ఞత నా. పరిస్థితిని బట్టి ఉపయోగించే తెలివి.
సమయజ్ఞుడు నా. సమయం తెలిసినవాడు.
సమయస్ఫూర్తి నా. సమయానికి తగినట్లు స్పందించడం, సమయానికి తగిన ఆలోచన చేసే శక్తి.
సమయాభావం నా. (సమయ+అభావం) సమయం లేకపోవడం.
సమయించు క్రి. చంపు.
సమయు క్రి. చచ్చు, చెడు, తగ్గు, ఇంకు, అస్తమించు.
సమరం నా. మరణంతో కూడినది, యుద్ధం. ప. కదనం, రణం, అని, పోరు.
సమర్చనం నా. పూజించడం.
సమర్థ వి. తగిన; శక్తిఉన్న; అన్వయ యోగ్యమైన అర్థం ఉన్న.
సమర్థించు క్రి. బలపరచు, ఒక అభిప్రాయానికి అనుకూలంగా మాట్లాడు.
సమర్థుడు నా. సామర్థ్యం కలవాడు, చాకచక్యం కలవాడు.
సమర్పించు క్రి. ఇచ్చు, గౌరవ భావంతో ఇచ్చు.
సమవర్తి నా. యముడు.
సమష్టి వి. కలిసికట్టుగా ఉండే, ఉమ్మడి ఐన. నా. సమస్తం, మొత్తం.
సమసిపోవు క్రి. శాంతించు, తొలగిపోవు, చక్కబడు.
సమస్కంధుడు నా. సమ ఉజ్జీ ఐనవాడు.
సమస్య నా. ఇబ్బంది, కష్టం; పరిష్కరింపబడని అంశం; కవులను పూరించమని ఇచ్చే పద్యపాదం.

సమాకర్షించు నా. ఎక్కువగా ఆకర్షించు.
సమాఖ్య నా. యశస్సు, కీర్తి; పేరు, నామధేయం; యోగంచేత అర్థాన్ని చెప్పడం, జాతి కట్టుబాటు; కూటమి, కొన్ని సంస్థల లేదా దేశాల ఉమ్మడి వేదిక.
సమాగత క్రి. వచ్చిన.
సమాగతం నా. రావడం, రాక.
సమాగమం నా. కలయిక; రాక.
సమాచారం నా. వార్త, వృత్తాంతం.
సమాధి నా. నిరంతర ధ్యానం, మనోలయం; మౌనం; ఇంద్రియ నిగ్రహం; ధ్యేయమునందు ఏకాగ్రతతో మనస్సు నిల్పడం, తపస్సు; సంయోగం; కూడిక.
సమాధికట్టు క్రి. నామరూపాలు లేకుండా చేయు.
సమాపనం నా. ముగింపు; సంహరించడం; చంపడం.
సమాప్తం నా. ముగింపు.
సమాప్తి నా. ముగింపు, అవసానం, సమర్థించడం; సఫలమవడం; పరిపూర్ణత.
సమామ్నాయం నా. ఆమ్నాయం, వేదం, వేదభాగం; పఠించడం, కంఠపాఠం, పాఠం; సమూహం. (అక్షర సమామ్నాయం)
సమాయత్తమగు క్రి. సిద్ధమగు; ఏర్పాట్లు చేసుకొను.
సమారంభం నా. ఉపక్రమం, మొదలు పెట్టడం; యత్నం, పని; ఉద్యమం.
సమారాధన నా. సేవించడం, పూజించడం; తృప్తి కలిగించడం, సంతర్పణ. (అన్న సమారాధన) రూ. సమారాధనం.
సమాలోకనం నా. లోతైన ఆలోచన, పరిశీలన, సమాలోచన, విమర్శ.
సమాలోచన నా. లోతుగా ఆలోచించడం.
సమావిష్ట వి. బాగా కూర్చున్న, అమరిన.
సమావృత వి. ఆవరింపబడిన; మరుగు పరచబడిన.
సమాశ్రయం నా. ఆశ్రయించడం; ప్రాపు,
సమాశ్లిష్ట వి. బాగా కౌగలించబడిన; బాగా కూడి ఉన్న.
సమాశ్లేష నా. బిగి కౌగిలి.
సమాసం నా. సంగ్రహ పరచడం, సమూహం, సమర్థమైన పదాలు కలిసి ఏకపదంగా ఏర్పడిన రూపం. (చెరువుగట్టు, మంచినీళ్లు మొ .)
సమాసాదిత వి. పొందబడిన; కలసిఉన్న.
సమాహారం నా. సమూహం.
సమాహిత వి. చక్కగా ఉంచబడిన, స్వస్థమైన, నిశ్చలమైన (మనస్సు), ప్రతిజ్ఞ చేయబడిన, ఏకాగ్రమైన, ఒక్క విషయమునందే లగ్నమైన.
సమాహృత వి. సంక్షేపింపబడిన, కుదింపబడిన, కూర్పబడిన, పోగుచేయబడిన, అధికమైన, అంగీకరించబడిన.
సమాహ్వాయం నా. పిలవడం, పేరు, యుద్ధం, ద్వంద్వ యుద్ధం.
సమిధ నా. చిదుగు, యజ్ఞ వేదిలో వేసే కట్టె.
సమీకరణం నా. సమానం చేయడం; ఒక్కటిగా చేయడం; కూడగట్టడం. (అన్ని శక్తులను సమీకరించుకొని పని చేస్తే తప్పక విజయం కలుగుతుంది)
సమీక్ష నా. సమాలోచనం, సమ్యగ్దర్శనం, సమగ్ర పరిశీలన; అన్ని విషయాలను స్పృశిస్తూ పరిమిత పరిధిలో చేసే గ్రంథ పరిచయం.
సమీక్షణం నా. అన్వేషించడం, సూక్ష్మంగా పరిశోధించడం, చూపు.

సమీచీనం నా. సత్యం, సత్యమైనది; ఔచిత్యం; పరిశుద్ధం; తగిఉండడం, యోగ్యమైనది.
సమీరం నా. వాయువు; జమ్మిచెట్టు.
సమీరణం నా. వాయువు, ఊర్పు, ప్రాణం.
సమీరణుడు నా. యాత్రికుడు, పాంథుడు; బాటసారి.
సముఖం నా. ఎదురు, సమక్షం.
సముచిత వి. బాగాతగిన, యోగ్యమైన.
సముచ్చయం నా. ఒక చోట చేర్చడం, పోగు చేయడం, సముదాయం; పదాలనుగాని వాక్యాలనుగాని కలిపే ప్రత్యయం.
సముత్తుంగ వి. మిక్కిలి ఎత్తైన.
సముత్థితాంగుడు నా. పొంగిన శరీరం కలవాడు.
సముత్పన్న వి. పుట్టిన, కలిగిన.
సముత్సేధ వి. ఎత్తైన; లావైన.
సముదంచిత వి. పూజింపబడిన, మిక్కిలి ప్రకాశించే, ఒప్పయిన.
సముదయం నా. పుట్టడం; లేవడం; యత్నం; గుంపు; యుద్ధం; దినం.
సముదాయించు క్రి. ఓదార్చు.
సముద్దీప్తి నా. మిక్కిలి ప్రకాశం.
సముద్దేశం నా. వివరణ; మంచి తలపు; సిద్ధాంతం.
సముద్ధతి నా. గర్వం, విజృంభణం.
సముద్ధరణం నా. పైకెత్తడం, రక్షించడం; చక్కబరచడం.
సముద్ధరించు క్రి. పెకెత్తు, రక్షించు; పునరుద్ధరించు, సముద్భవించు.
సముద్ధూత వి. ఎగురగొట్టబడిన.
సముద్భవం నా. పుట్టుక; ఉత్పత్తి.
సముద్రం నా. చంద్రోదయం వల్ల వృద్ధి పొందేది, కడలి. (వి.) సంద్రం.
సముద్ర మేఖల నా. భూమి.
సమున్నత వి. ఎత్తయిన; పైకెత్తబడిన; గొప్పదైన.
సమున్మీలనం నా. తెరవడం, వికసించడం.
సమున్మేషం నా. రెప్పలు విప్పారడం (మేల్కొనడం); వికసించడం.
సముపార్జన నా. సంపాదన, కలిసి సంపాదించడం.
సముల్లసిత వి. మిక్కిలి ప్రకాశించే, చక్కగా వికసించే, చక్కగా వ్యక్తమైన.
సముల్లాసం నా. ఎక్కువ సంతోషం; ఎక్కువ కాంతి.
సమృద్ధ వి. చాలా సంపద ఉన్న; పుష్కలమైన.
సమేత వి. కూడుకొన్న.
సమ్మతం నా. ఇష్టం, ఆమోదం.
సమ్మదం నా. అధిక సంతోషం, ఆనందం.
సమ్మానం నా. గౌరవం.
సమ్మార్జనం నా. తుడవడం, శుద్ధిచేయడం, పులికాపు.
సమ్మితం నా. సమానమైనది, పోలినది.
సమ్మీలనం నా. ముడుచుకొనడం, కప్పడం.
సమ్ముఖం నా. ఎదురు; సన్నిధి, దర్శనం.
సమ్మేళనం నా. సమావేశం; కూడిక.
సమ్మోదం నా. సంతోషం.
సమ్మోహం నా. అకర్షణ; అజ్ఞానం.
సమ్మోహనం నా. మోహం, వలపు; భ్రమ కలిగించేది.
సమ్యక్ వి. సత్యమైన, సరైన, చక్కనైన; పూర్తి అయిన.
సమ్రాట్టు నా. రాజు, చక్రవర్తి.
సయిరణ నా. ఓర్పు. రూ. సైరణ.
సరంగు నా. ఓడ లేదా పడవ నడిపేవాడు.
సరంజామా నా. సామగ్రి.
సరకు నా. లక్ష్యం, లెక్క; సామగ్రి.

సరకుసేయు క్రి. లక్ష్యపెట్టు
సరణి నా. మార్గం; వరుస; తీరు, రీతి, విధం.
సరభస వి. వేగంతో కూడిన, ఉగ్రమైన, ఉద్రిక్తమైన, హర్షం గల.
సరస నా. సమీపం, పక్క దాపు; సమక్షం; వరుస, శ్రేణి.
సరసం నా. కులుకు, సయ్యాట; పరిహాసం. వ్య. విరసం.
సరసి నా. కొలను, సరస్సు.
సరసిజం నా. పద్మం, తామర.
సరసిజనాభుడు నా. పద్మం నాభియందు గలవాడు, విష్ణువు ప. పద్మనాభుడు.
సరసిజనేత్రుడు నా. పద్మాలవంటి నేత్రాలు గలవాడు. ప. సరసిజనయనుడు.
సరసిజభవుడు నా. పద్మము నందు పుట్టినవాడు, బ్రహ్మ. ప. పద్మభవుడు.
సరసిజాక్షి నా. (సరసిజ+అక్షి) పద్మాలవంటి కన్నులు కలది, స్త్రీ. ప. పద్మాక్షి.
సరసిజాక్షుడు నా. పద్మాలవంటి కన్నులు కలవాడు, విష్ణువు. ప. పద్మాక్షుడు.
సరసీరుహం నా. తామర, పద్మం. ప. సరోజం, సరోజిని, సరోరుహం.
సరిగ నా. దండ, హారం. అ. చక్కగా, సరిగ్గా.
సరిత్తు నా. నది; దారం, సూత్రం; దుర్గ.
సరిత్పతి నా. సముద్రం.
సరోవరం నా. సరస్సు, కొలను.
సర్పి నా. నెయ్యి; నీళ్ళు; ఒక చర్మ వ్యాధి.
సర్వజనీన వి. అందరకు తెలిసిన, ప్రసిద్ధమైన, ప్రఖ్యాతమైన, అందరకు హితమైన.
సర్వతః అ. అంతటా, పూర్తిగా; అన్ని విధాలా.
సర్వతోముఖ వి. అన్ని విధాలైన, అపరిమితమైన.
సర్వతోముఖం నా. ఆకాశం; జలం; స్వర్గం; ఆత్మ.
సర్వత్ర అ. అన్నిచోటులందు, అన్నివేళలందు.
సర్వదా అ. అన్ని వేళలందు, ఎల్లప్పుడు.
సర్వథా అ. అన్ని విధాలా.
సర్వనామం నా. నామానికి బదులుగా వాడే పదం. (అది, వాడు మొ॥.)
సర్వమంగళ నా. పార్వతి.
సర్వస్వం నా. అంతా; ఆస్తి మొత్తం.
సర్వాంగీణ వి. అన్ని అవయవాలకు సంబంధించిన.
సర్వాంతర్యామి నా. అన్నిటిలోను ఉండేవాడు, పరమేశ్వరుడు.
సర్వులు నా. అందరు.
సలిలం నా. నీరు.
సలుపు క్రి. చేయు. నా. నొప్పి, పోటు, బాధ.
సవిత నా. సూర్యుడు; తండ్రి; సృష్టికర్త; ఇంద్రుడు.
సవితృడు నా. - పై -
సవిత్రి నా. తల్లి; ఆవు.
సవురు నా. అందం, ఒప్పిందం, వైభవం. రూ. సౌరు.
సవ్యం నా. కుడి; ఎడమ; ప్రతికూలం. అ. సరిగ్గా, సక్రమంగా.
సవ్యసాచి నా. అర్జునుడు.
సవ్వడి నా. చప్పుడు.
సశేషం నా. పూర్తికానిది, మిగిలినది.
సస్యం నా. పైరు; శుభ లక్షణం.
సస్య శ్యామలం నా. పంటలతో పచ్చగా ఉండడం.
సహ అ. సహవాస బోధకం, తోడు, కూడా, సహితం.
సహకారం నా. తియ్యమామిడిచెట్టు, కలిసి పనిచేయడం, ఐకమత్యం, తోడ్పాటు.
సహచరి నా. స్నేహితురాలు; చెలికత్తె; భార్య.

సహచరుడు నా. వెంట ఉండేవాడు; మిత్రుడు; భర్త.
సహజ వి. జన్మసిద్ధమైన; స్వభావసిద్ధమైన.
సహజం నా. స్వభావం.
సహజన్ముడు నా. తోడబుట్టినవాడు, సోదరుడు.
సహజాత వి. తోడబుట్టిన.
సహజీవనం నా. కలసి జీవించడం, సంఘ జీవనం, సాహచర్యం.
సహనం నా. ఓర్పు.
సహపాఠి నా. కూడా చదివేవాడు.
సహవాసం నా. కూడా ఉండడం; స్నేహం.
సహస్రం నా. వెయ్యి; అనేకం.
సహస్రకిరణుడు నా. సూర్యుడు.
సహస్రపాదుడు నా. విష్ణువు; సూర్యుడు.
సహస్రాక్షుడు నా. ఇంద్రుడు.
సహాధ్యాయి నా. సహపాఠి, తోటి విద్యార్థి.
సహిత వి. కూడిన.
సహితం అ. కూడా, సైతం, తోడుగా.
సహితుడు నా. కూడినవాడు.
సహిష్ణువు నా. సహించే శీలం గలవాడు, ఓర్పు ఉన్నవాడు.
సహృదయుడు నా. విద్వాంసుడు, రసజ్ఞుడు, విమర్శ జ్ఞానం గలవాడు; మంచి మనస్సు ఉన్నవాడు.
సహోదరి నా. తోబుట్టువు, అక్క లేదా చెల్లెలు.
సాంగత్యం నా. కలయిక; స్నేహం; సహవాసం.
సాంగోపాంగం నా. అంగాలతోను ఉపాంగాలతోను కూడినది; సవిస్తరమైనది, సంపూర్ణమైనది.
సాంత్వనం నా. శాంతపరచడం, ఓదార్చడం; సాదరవచనాలు; శాంతం, మార్దవం; ఆదరంతో కూడిన పలకరింపు. రూ. సాంత్వన.
సాంద్ర వి. చిక్కని, దట్టమైన, కిక్కిరిసిన, దృఢమైన, గాఢమైన.
సాంధ్యరాగం నా. సంధ్యాకాలానికి సంబంధించిన ఎరుపు.
సాంప్రదాయిక వి. సంప్రదాయ సిద్ధమైన.
సాకతం నా. అనుగ్రహం, దయ; పోషణ, ఊరడింపు.
సాకల్యం నా. సకలత్వం, పూర్ణత్వం.
సాకార వి. రూపం ధరించిన.
సాకేతం నా. అయోధ్యా పట్టణం.
సాక్షాత్కారం నా. ప్రత్యక్షం అవడం, ఇంద్రియ గోచరం అవడం, జ్ఞానం.
సాగరం నా. సముద్రం.
సాగర మేఖల నా. భూమి.
సాతత్యం నా. శాశ్వతత్వం.
సాత్విక వి. నిజమైన, యథార్థమైన, సహజమైన, సత్వగుణానికి సంబంధించిన, మనస్సున పుట్టిన.
సాత్వికం నా. సత్వగుణం వల్ల పుట్టిన భావం. (ఇవి ఎనిమిది: స్తంభం, ప్రలయం, రోమాంచం, కంపం, స్వేదం, వైస్వర్యం, వైవర్ణ్యం, అశ్రుపాతం.)
సాత్వికుడు నా. సత్వగుణం కలవాడు, నెమ్మదస్తుడు.
సాదం నా. అన్నం.
సాదృశ్యం నా. పోలిక, సామ్యం; ప్రతిరూపం, ప్రతిబింబం.
సాధనం నా. సాధించడం; ఉపకరణం, పనిముట్టు; ఉపాయం; అభ్యాసం.
సాధర్మ్యం నా. సామ్యం, సమాన ధర్మాలు కలిగి ఉండడం.
సాధారణం నా. ఎల్లరకు వర్తించే విధి, సామాన్య నియమం.
సాధారణీకరణం నా. సామాన్యం చేయడం, విశ్వజనీనం చేయడం.

సాధించు క్రి. సంపాదించు, సమకూర్చు, పూర్తిచేయు, నెరవేర్చు.
సాధికార వి. అధికారయుతమైన; ప్రామాణికమైన.
సాధికారిక వి. -పై -
సాధు వి. సాత్వికమైన; చక్కని, మంచి; తిన్నని.
సాధ్య వి. సాధింపదగిన.
సాధ్వి నా. పతివ్రత; ఉత్తమురాలు.
సానుకూల వి. అనుకూలమైన.
సానునయ వి. వినయం గల, మర్యాద గల, ఆదరం గల.
సానుభూతి నా. దయ, ఇతరుల బాధలో మానసికంగా పాలు పంచుకోడం.
సానుమంతం నా. పర్వతం.
సానువు నా. చరియ; పర్వత శిఖరం; అడవి; సుడిగాలి; తోవ; సూర్యుడు; విద్వాంసుడు.
సాన్నిధ్యం నా. సామీప్యం, ప్రత్యక్షం.
సాన్నిహిత్యం నా. సామీప్యం; దగ్గరితనం; పోలిక.
సాపత్న్యం నా. సవతితనం, పోటీ, వైరం.
సాపత్యం నా. ఒకేవిధమైన పోలిక ఉండడం; పొంతన.
సాపేక్ష వి. సంబంధించిన.
సాఫల్యం నా. ఫలప్రాప్తి, జయం.
సాబాలు నా. సగం భాగం.
సాభిప్రాయ వి. ఉద్దేశ పూర్వకమైన, సార్థకమైన.
సామంజస్యం నా. ఔచిత్యం, యోగ్యత, సరిపడి ఉండడం, ఒప్పు.
సామంత వి. పొరుగున ఉన్న.
సామంతం నా. చుట్టాలు, దిట్టతనం
సామజం నా. ఏనుగు.
సామరస్యం నా. సమరసభావం, మైత్రి, చెలిమి, ఐకమత్యం.
సామర్థ్యం నా. శక్తి, బలం, దక్షత, ఏకార్థత్వం, యోగ్యత.
సామాజిక వి. సమాజానికి సంబంధించిన.
సామీప్యం నా. సమీపత్వం, చేరిక.
సామెత నా. లోకోక్తి.
సామ్యం నా. సాదృశ్యం, పోలిక, సమానత్వం.
సామ్రాజ్ఞి నా. మహారాణి.
సాయకం నా. బాణం; కత్తి.
సాయించు క్రి. ఇచ్చు; ఉపదేశించు; చెప్పు; నచ్చు
సాయుజ్యం నా. మోక్షం; లయం, ఐక్యం; చతుర్విధ ముక్తులలో ఒకటి. (సాలోక్యం, సామీప్యం, సారూప్యం, సాయుజ్యం అని ముక్తి పొందే పద్ధతులు నాలుగు.)
సారంగం నా. లేడి; సింహం; ఏనుగు; తుమ్మెద; కోయిల; కొంగ; నెమలి; ఛత్రం; మేఘం; జుట్టు; కేశం; కమలం; కర్పూరం; విల్లు; చందనం; భూమి; రాత్రి; ఒక రాగం.
సారంగుడు నా. పక్షుల వేటగాడు, మన్మథుడు, శివుడు.
సారథి నా. రథం నడిపే వ్యక్తి; నాయకుడు; చెలికాడు; నిర్వహించే వ్యక్తి.
సారథ్యం నా. రథం నడిపే పని, నాయకత్వం.
సారమితి నా. వేదం.
సారమేయం నా. మగ కుక్క.
సారమేయి నా. ఆడ కుక్క
సారసం నా. తామర; హంస; బెగ్గురుపక్షి; చంద్రుడు.
సారస్యం నా. సరసత్వం; సరసత; కావ్యంలోని రసభావాది చమత్కారం.
సారస్వతం నా. సరస్వతీ సంబంధమైనది, సాహిత్యం

సార్థక వి. ఫలవంతమైన; అర్థవంతమైన.
సార్వకాలిక వి. శాశ్వతమైన; అన్నికాలాలకు సంబంధించిన.
సార్వజనిక వి. సర్వ జనులకు సంబంధించిన.
సార్వజనీన వి. – పై –
సార్వత్రిక వి. సర్వ ప్రదేశాలకు సంబంధించిన, అన్ని సందర్భాలకు తగిన; అందరకు చెందిన.
సాలం నా. చెట్టు, మద్దిచెట్టు; గోడ.
సాలంకార వి. అలంకారాలతో కూడిన.
సాలంకృత వి. చక్కగా అలంకరింపబడిన.
సాలప్రాంశువు నా. పెద్ద మద్దిచెట్టు.
సాలు నా. సంవత్సరం.
సావధానం నా. ఏకాగ్రత ఉన్న, శ్రద్ధ ఉన్న.
సాహచర్యం నా. కలసి ఉండడం; చెలిమి.
సాహసం నా. తెగువ; ధైర్యం.
సాహిణి నా. గుర్రపువాడు, అశ్వపాలకుడు.
సాళువం నా. ఒక జాతి డేగ. రూ. సాళ్వం.
సిందూరం నా. ఎర్రరంగు పొడి. రూ. సిందురం.
సింధుజ నా. లక్ష్మీదేవి.
సింధురం నా. ఏనుగు.
సింధువు నా. నది; సముద్రం; ఏనుగు.
సింహ వి. శ్రేష్ఠమైన. (పురుష సింహం)
సింహం నా. (వి.) సింగం.
సికత నా. ఇసుకనేల, ఇసుక.
సిక్త వి. తడపబడిన, కలపబడిన.
సిగ్గరి నా. సిగ్గు గలది/వాడు.
సిగ్గిడి నా. సిగ్గు లేనిది/వాడు.
సికత నా. ఇసుకనేల, ఇసుక.
సిత వి. తెల్లని; చుట్టబడిన; పూర్తి అయిన.
సిరి నా. లక్ష్మి; సంపద; శోభ (ప్ర.) శ్రీ.
సీకు నా. ఆపద; జబ్బు; చింత
సీత నా. నాగటి చాలు; దున్నిన నేల; శ్రీరాముని భార్య; లక్ష్మి; పార్వతి.
సీతి నా. శైత్యం, చలి; చలికాలం.
సీధువు నా. మద్యం.
సీమ నా. దేశం; ఎల్ల, పొలిమేర; ఉనికి; పొలం.
సీమంతిని నా. స్త్రీ; ముత్తైదువ.
సీరం నా. నాగలి.
సుకర వి. సులభమైన, సులభంగా చేయదగిన.
సుకర్మం నా. మంచి పని.
సుకృత వి. చక్కగా చేయబడిన, పవిత్రమైన.
సుకృతం నా. మంచిపని, పుణ్యం.
సుకృతి నా. మంచిపని చేసేవాడు, పుణ్యశాలి.
సుఖావహుడు నా. సుఖం కలవాడు.
సుగతుడు నా. బుద్ధుడు.
సుగమ వి. సుఖంగా పొందదగిన, సులువైన.
సుగృహీతనామం నా. పవిత్రమైన నామం, సార్థక నామం, కీర్తిగల పేరు.
సుజనత్వం నా. మంచితనం, సాధుత్వం.
సుతుడు నా. కొడుకు.
సుత్రాముడు నా. ఇంద్రుడు.
సుదతి నా. మంచి దంతాలు గలది, స్త్రీ.
సుదీర్ఘ వి. చాలా పొడవైన.
సుదూర వి. మిక్కిలి దూరంలో ఉన్న.
సుదృఢ వి. చాలా గట్టిదైన.
సుద్దులు నా. ముచ్చట్లు; నీతులు; ఒక రకమైన జానపద గేయాలు.
సుధ నా. అమృతం; పాలు; నీరు; సున్నం; తేనె; విద్యుత్తు.
సుధర్మ నా. దేవ సభ.
సుధాకరుడు నా. చంద్రుడు.
సుధాపూర వి. అమృతంతో నిండిన.
సుధి నా. పండితుడు; చురుకైన బుద్ధి.
సునయన నా. అందమైన కన్నులుగలది, స్త్రీ.
సునాయాస వి. అవలీలయైన, తేలికైన; శ్రమలేని.

సునిశితం నా. వాడి కలిగిన.
సున్నిత వి. సుకుమారమైన, కచ్చితమైన.
సుపర్ణుడు నా. గరుత్మంతుడు.
సుపర్వుడు నా దేవత, వేలుపు.
సుప్త వి. నిద్రించిన.
సుప్తం నా. నిద్ర.
సుప్రతిష్ఠిత వి. చక్కగా నెలకొల్పబడిన, చక్కగా ప్రతిష్ఠ చేయబడిన, ప్రసిద్ధి కెక్కిన.
సుప్రతీక వి. చక్కని రూపం గల, అందమైన.
సుప్రియ నా. మనోహరం, అందగత్తె, ప్రియురాలు.
సుభగ వి. అందమైన; అదృష్టం ఉన్న; ఇష్టమైన; ప్రసిద్ధమైన. నా. భాగ్యవంతురాలు; ముత్తైదువ; సౌందర్యవతి; పసుపు; కస్తూరి; తులసి .
సుభటులు నా. వీరులు.
సుభాషితం నా. సూక్తి, హితవచనం, మంచిమాట.
సుభిక్షం నా. సమృద్ధి, కరువు లేకపోవడం.
సుమం నా. పువ్వు.
సుమంగలి నా. పుణ్య స్త్రీ, ముత్తైదువ. రూ. సుమంగళి.
సుమతి నా. మంచి బుద్ధి గల వ్యక్తి. వ్య. దుర్మతి.
సుమనస్సు నా. మంచి మనస్సు; వేల్పు, విద్వాంసుడు.
సుమనస్కుడు నా. వేల్పు; పండితుడు.
సుముఖ నా. అందమైన ముఖం గలది, స్త్రీ; అద్దం. రూ. సుముఖి.
సుముఖం నా. అనుకూలం, అంగీకారం.
సుముఖుడు నా. విద్వాంసుడు; అనుకూలుడు.
సురచాపం నా. ఇంద్రధనుస్సు.
సురభి వి. మనోజ్ఞమైన, మంచివాసన గల. నా. కామధేనువు, ఆవు; తులసి; వసంత ఋతువు; మల్లె; మద్యం; భూమి.
సురభిళ వి. మంచివాసన గల.
సురలు నా. దేవతలు.
సురారి నా దేవతల శత్రువు, రాక్షసుడు.
సురుచిర వి. మిక్కిలి మనోజ్ఞమైన; ప్రకాశిస్తున్న.
సువర్ణం నా. బంగారం.
సువాసిని నా. పేరంటాలు, ముత్తైదువ.
సుశిక్షితుడు నా. మంచి శిక్షణ పొందినవాడు.
సుశ్లోక వి. కీర్తి కలిగిన.
సుషుప్తి నా. గాఢనిద్ర.
సుష్ఠుగా క్రి.వి. బాగుగా, చక్కగా; ఎక్కువగా.
సుస్థిర వి. కదలని, చెక్కుచెదరని, స్థిరమైన.
సుస్మిత నా. మంచి చిరునవ్వు గలది, స్త్రీ.
సుస్వర వి. చెవికి ఇంపైన, ఉచ్చధ్వని గల.
సుహృత్తు వి. మంచి హృదయం గల.
సూకం నా. బాణం; గాలి, కమలం.
సూకరం నా. పంది, వరాహం. రూ. శూకరం.
సూక్తి నా. మంచిమాట, సుభాషితం.
సూక్ష్మ వి. స్థూలంకాని, చిన్నదైన, అల్పమైన.
సూక్ష్మదర్శి నా. చురుకైన చూపు ఉన్నది/వాడు, కుశాగ్రబుద్ధి ఉన్నది/వాడు.
సూచన నా. నిర్దేశించడం; ప్రకటించడం; సలహా ఇవ్వడం; సలహా; నిర్దేశం.
సూడిద నా. అలంకారం; కానుక.
సూతి నా. కొడుకు.
సూతుడు నా. రథ చోదకుడు; సారథి; సూర్యుడు, వ్యాసుని శిష్యులలో ఒకడు.
సూత్రం నా. దారం, తాడు, నూలిపోగు; తీగ; తంత్రి; యజ్ఞోపవీతం; వ్యాకరణ సూత్రం.
సూనృత వి. సత్యమైన, శుభప్రదమైన, ప్రియమైన.
సూనృతం నా. సత్య వాక్కు, సాధు భాషణం, శుభం, శోభనం.

సూపం నా. పప్పు; వంటపాత్ర; బాణం.
సూరి నా. విద్వాంసుడు, పండితుడు.
సూరెలు నా. పార్శ్వాలు, రెండు పక్కలు.
సూర్యుడు నా. భాస్కరుడు. ప. అర్కుడు, ఆదిత్యుడు, ఇనుడు, రవి, దివాకరుడు, ప్రభాకరుడు, మిత్రుడు.
సూర్యోదయం నా. (సూర్య+ఉదయం) పొద్దు పొడవడం.
సృజన నా. సృష్టి.
సృజించు క్రి. పుట్టించు. రూ. సృజియించు.
సృష్టి రా. ఉత్పత్తి; ప్రపంచ సృజన; ప్రపంచం; ప్రకృతి; నిర్మాణం.
సెజ్జ నా. పక్క, పడక, పాన్పు. (ప్ర.) శయ్య.
సేకం నా. తడపడం, చల్లడం; సెగ, వేడిమి; బొట్టు, బిందువు; జల్లు స్నానం.
సేకరణ నా. పోగుచేయడం, సంపాదించడం.
సేతువు నా. వారధి, వంతెన; కనుమ; సరిహద్దు.
సేసబ్రాలు నా. మంత్రాక్షతలు.
సేసలు నా. అక్షింతలు.
సైంధవ వి. సింధుదేశంలో పుట్టిన, సముద్రానికి సంబంధించిన.
సైంధవం నా. గుర్రం; ఒక రకమైన రాతిఉప్పు.
సైకతం నా. ఇసుక; ఇసుక నేల.
సైగ వి. సంకేతం. (ప్ర.) సంజ్ఞ.
సైచు క్రి. సహించు.
సైదోడు నా. సహోదరుడు; తోబుట్టువు.
సైరంధ్రి నా. అంతఃపుర కావలికత్తె; ద్రౌపది.
సైరణ నా. సహనం; శాంతం; ఓటమి.
సైరించు క్రి. సహించు; క్షమించు.
సైరిక వి. నాగలికి సంబంధించిన.
సైరికం నా. దుక్కిటెద్దు.
సైరికుడు నా. సేద్యగాడు, రైతు.
సొంత వి. స్వకీయ, తనకు చెందిన.
సొంపారు క్రి. మనోహరమగు; ప్రకాశించు.
సొంపు నా. సమృద్ధి; సౌందర్యం, మనోజ్ఞత; ఠీవి; సుఖం; సంతోషం; ప్రాశస్త్యం; కాంతి.
సొగసు నా. అందం; ఒయ్యారం; ఆనందం; విధం.
సొబగు నా. చక్కదనం; ఒప్పిదం; స్వారస్యం.
సొరిది నా. క్రమం; వరుస, పంక్తి.
సొరుగాకు నా. ఎండుటాకు.
సొరుగాకులగు క్రి. ఎండిపోవు, వాడిపోవు.
సొలయు క్రి. పరవశమగు; వెనుదీయు; మిక్కిలి అలసటనొందు, బాధపడు; సొమ్మసిల్లు.
సోకు క్రి. తాకు, తగులు.
సోన నా. ప్రవాహం; బిందువు.
సోపానం నా. మెట్టు; నిచ్చెన.
సోముడు నా. చంద్రుడు; శివుడు; బుధుడు.
సోయగం నా. సౌందర్యం, చక్కదనం; విలాసం, విధం, రీతి.
సోలు క్రి. వివశత్వం పొందు, పరవశమగు, వాలు, ఒరుగు; నశించు, చెడు.
సౌకుమార్యం నా. మృదుత్వం, కోమలత్వం.
సౌఖ్యావహం నా. (సౌఖ్య+ఆవహం) సుఖం కలిగించేది.
సౌజన్యం నా. సుజనత్వం, మంచితనం.
సౌదామిని నా. మెరుపు, మెరుపు తీగ.
సౌధ వి. సున్నంతో కట్టిన; అమృతమయమైన.
సౌధం నా. మేడ; నగరు; రాజభవనం; భవనం.
సౌభద్రుడు నా. సుభద్ర కొడుకు, అభిమన్యుడు.
సౌభ్రాత్రం నా. సోదరభావం.
సౌమనస్య వి. చిత్తానందం కలిగించే.

సౌమనస్యం నా. చిత్త ప్రసన్నత, మనస్తృప్తి; దేవతాభావం.
సౌమిత్రి నా. లక్ష్మణుడు. రూ. సౌమిత్రుడు.
సౌమ్య వి. మృదువైన; శాంతమైన; చల్లనైన. నా. దుర్గ; ముత్యం; ఒక సంవత్సరం.
సౌరభ వి. సువాసన గల.
సౌరభం నా. సువాసన, ఆమోదం.
సౌరు నా. చక్కదనం; విధం. రూ. సవురు.
సౌశీల్యం నా. సుశీలత్వం; మంచి నడవడి.
సౌష్ఠవం నా. సుష్ఠు భావం; చక్కదనం; నేర్పు; ఆధిక్యం; పొందిక, నిండుదనం.
సౌహార్దం నా. సుహృద్భావం; మైత్రి; ప్రేమ.
సౌహిత్యం నా. నిండుదనం; తృప్తి.
సౌహృదం నా. మంచి హృదయం; స్నేహం; సౌహార్దం.
స్కందుడు నా. కుమారస్వామి; శివుడు.
స్కంధం నా. భుజాగ్రం; మూపురం; చెట్టుబోదె, ప్రాను, పెద్దకొమ్మ; సేనావిభాగం, శరీరం; మార్గం.
స్కంధావారం నా. రాజనగరు, రాజధాని, సేన విడిసిన చోటు, యుద్ధ శిబిరం.
స్ఖలనం నా. జారుపాటు; పొరపాటు.
స్ఖలిత వి. జారిన; సంభ్రమించిన; పడిన; పొరపడిన; కలత నొందిన.
స్ఖాలిత్యం నా. ఏమరుపాటు; జారుపాటు, పొరపాటు; మోసం.
స్తంబకం నా. గుత్తి.
స్తంభం నా. గుంజ; మొద్దు బారడం, చేష్ట లేకుండా ఉండడం; చెట్టు బోదె. (వి.) కంబం.
స్తంభకం నా. నిరోధించే, గట్టిపరిచే; కదలనీయని.
స్తంభనం నా. మ్రాన్పడజేయడం; నిరోధం; అణచడం.
స్తంభించు క్రి. మ్రాన్పడు, ఆగిపోవు.
స్తన్యం నా. చనుబాలు.
స్తబ్ధ వి. అణగిన, చేష్టారహితమైన; ఆపబడిన; కఠినమైన.
స్తబ్ధత నా. దృఢత; కాఠిన్యం; మ్రానుపాటు.
స్తవం నా. స్తుతి; పొగడ్త; ప్రశంస.
స్తుతి నా. స్తవం.
స్తేనం నా. దొంగతనం.
స్తేనుడు నా. దొంగ
స్తేయం నా. దొంగతనం; దాచిన వస్తువు; రహస్యం.
స్తేయి నా. దొంగ; కంసాలి. బ. స్తేయులు.
స్తైనం నా. దొంగతనం.
స్తైన్యుడు నా. దొంగ.
స్తోమం నా. యజ్ఞం; స్తోత్రం; సమూహం; మూర్ధం, తల; సంపద; ధాన్యం; ఇనుప దండం.
స్థపతి నా. శిల్పి; అంతఃపుర కావలివాడు; సారధి; వఢ్రంగి.
స్థలం నా. చోటు, నేల. (వి.) తలం.
స్థలాంతరం నా. మరొకచోటు.
స్థాణు వి. స్థిరమైన; కదలని.
స్థాణువు నా. శివుడు; ఈటె; శూలం; చిలక్కొయ్య; ధ్రువుడు.
స్థానం నా. చోటు, తావు; ఉనికి; ప్రదేశం; నివాసం, ఇల్లు, మనుగడ; ఆశ్రయం; ఒక రంగంలో ఉండే గుర్తింపు.
స్థానాపతి నా. మధ్యవర్తి; దూత, రాయబారి.
స్థాలీపులాకం నా. వంటగిన్నెలోని అన్నపు మెతుకు.
స్థాలీపులాకన్యాయం నా. అన్నం ఉడికిందో లేదో తెలుసుకోడానికి ఒక మెతుకు పట్టి చూస్తే తెలుస్తుందన్న రీతిలో; ఎక్కువ

గుణాలు ఉన్నచోట ఒక గుణాన్ని బట్టి మంచిచెడులు తెలుసుకోవచ్చు అనే విధంగా.
స్థితప్రజ్ఞుడు నా. అన్ని కోరికలను విడిచిపెట్టి ఆత్మ సంతుష్టుడైనవాడు; ఎటువంటి భ్రాంతీ లేనివాడు; కష్టసుఖాలను సమంగా భావించేవాడు.
స్థితి నా. ఉనికి; నిలుకడ; మనుగడ; పరిస్థితి; సంపన్నత.
స్థితిమంతుడు నా. సంపన్నుడు, ధనవంతుడు.
స్థిర వి. కదలని, నిలుకడ అయిన.
స్థిరీకరణం నా. గట్టిపరచడం.
స్థిరీకృత వి. స్థిరంగా చేయబడిన.
స్థూల వి. లావైన, బలిసిన; సాధారణమైన; క్లుప్తమైన.
స్థేమం నా. స్థిరత్వం.
స్థైర్యం నా. స్థిరత్వం; నిశ్చయత్వం.
స్నిగ్ధ వి. స్నేహం గల; చిక్కనైన; ఉజ్జ్వలమైన; చల్లని; అందమైన; మృదువైన. నా. కాంతి; చిక్కదనం; నూనె.
స్నేహం నా. చెలిమి, ప్రేమ; అనురక్తి; నూనె, నేయి మొ॥.
స్పందన నా. కదలిక; అదరడం.
స్పందిత క్రి. కదలిన.
స్పర్ధ నా. పంతం, పోటీ; అసూయ; సాదృశ్యం.
స్పర్శ నా. తాకడం, తగలడం.
స్పర్శించు క్రి. తాకు.
స్పష్ట వి. వెల్లడియైన; ప్రత్యక్షమైన; వాస్తవమైన.
స్పష్టత నా. తేటదనం; విశదమవడం.
స్పృశించు క్రి. అంటు, తాకు; ప్రస్తావించు.
స్పృష్ట వి. స్పృశింపబడిన; స్థానకరణాల సంపూర్ణ స్పర్శచే పుట్టిన.
స్పృహ నా. గాఢమైన కోరిక; జ్ఞప్తి.
స్ఫాలనం నా. తట్టడం, కదల్చడం; అదరడం.
స్ఫుట వి. స్పష్టమైన; వికసించిన; తెల్లని; నిర్మలమైన.
స్ఫురణ నా. తోచడం, జ్ఞప్తికి రావడం; ప్రకాశం.
స్ఫురత్ వి. ప్రకాశించే.
స్ఫురించు క్రి. తోచు; ప్రత్యక్షమగు, ప్రకాశించు.
స్ఫూర్జిత వి. ప్రకాశించిన; విడివడిన.
స్ఫూర్జితం నా. పిడుగు.
స్ఫూర్తి నా. తోచడం; కాంతి, ప్రకాశం; తళుకు; ఉత్సాహం; చైతన్యం.
స్మరణం నా. తలపు; జ్ఞప్తి; మనస్సులో మెదలడం; మనస్సులో జపించడం.
స్మరణీయ వి. స్మరించుకోదగిన.
స్మరించు నా. తలచు, స్మరణం చేయు.
స్మరుడు నా. మన్మథుడు. ప. మరుడు.
స్మారక వి. జ్ఞప్తికి దెచ్చే.
స్మారకం నా. స్మృతి చిహ్నం.
స్మిత వి. నవ్విన, నవ్వే.
స్మితం నా. పెదవిపై ప్రకాశించే చిరునవ్వు
స్మృతి నా. జ్ఞాపకం, తలపు; ధర్మశాస్త్రం; స్మరణం; బుద్ధి.
స్మేర వి. వికసించిన; కొంచెంగా నవ్విన.
స్మేరం నా. చిరునవ్వు; వికాసం.
స్యందం నా. కారడం; నీటి ఊట; రథం; చెమట.
స్యందనం నా. పారడం; కారడం; త్వరగా ప్రవహించే నీరు; యుద్ధరథం, తేరు; వాయువు.
స్రజం నా. పూలదండ; వరుస; ఒంటిమీద పెట్టుకునే ఒక భూషణం.
స్రవంతి నా. నది. ప. ఝరి, కూలంకష
స్రవించు నా. కారు; చేపు.
స్రష్ట నా. బ్రహ్మ; నిర్మాత.

స్రావం నా. స్రవం, కారడం.
స్రుక్కు క్రి. చిక్కిపోవు, వాడిపోవు; వెనుదీయు; ముడుచుకొను; చింతించు; ఆయాసం చెందు. నా. చిక్కు; బాధ; గర్వం.
స్రుత వి. కారిన; పోయిన.
స్రుతి నా. కారడం; నీటివాలు; తోవ.
స్రువు నా. ఊట కాలువ.
స్రోతస్విని నా. నది, ఏరు.
స్రోతస్సు నా. జల ప్రవాహం; ఏరు; తరంగం; నీరు; తూము; తొండం చివర.
స్వకపోల కల్పనం నా. స్వయంగా కల్పించడం.
స్వకీయ వి. తన; తనకు సంబంధించిన.
స్వగతం నా. తనలోతాను మాట్లాడుకోడం; రహస్యం.
స్వచ్ఛ వి. తేట, కల్తీ లేని, నిర్మలమైన; తెల్లని; అందమైన.
స్వచ్ఛంద వి. సొంతమైన; కల్మషం లేని; సహజమైన; తన ఇష్టమైన; తనకు తానైన.
స్వజనుడు నా. జ్ఞాతి; బంధువు.
స్వతంత్ర వి. ఆత్మీయమైన; స్వేచ్ఛ గల.
స్వతంత్రత నా. స్వతంత్ర భావం.
స్వతంత్రుడు నా. ఇతరుల అధీనంలో లేనివాడు.
స్వతః అ. స్వభావరీత్యా.
స్వతస్సిద్ధ వి. సహజమైన.
స్వనం నా. స్వరం; ధ్వని; ఘోష.
స్వప్నం నా. కల; నిద్ర.
స్వప్రకాశ వి. తనంతటి తాను ప్రకాశించే.
స్వయంకృత వి. స్వయంగా చేయబడిన; సహజమైన; తనకు తానుగా చేసికొన్న.
స్వయంభువు నా. శివుడు; బ్రహ్మ; విష్ణువు; కాల పురుషుడు; మన్మథుడు .
స్వరాట్టు నా. పరమాత్మ; ఇంద్రుడు.
స్వర్గం నా. దేవలోకం; ముక్తి.
స్వర్గంగ నా. ఆకాశగంగ.
స్వర్గస్థుడు నా. స్వర్గమునందున్నవాడు; మరణించినవాడు. రూ. స్వర్గతుడు.
స్వర్ణం నా. బంగారం; బంగారు నాణెం.
స్వర్భానువు నా. రాహువు.
స్వల్ప వి. కొంచెమైన; అప్రధానమైన, మిక్కిలి అల్పమైన.
స్వవచోవ్యాఘాతం నా. తాను అన్నమాటకు తానే విరుద్ధంగా పలకడం.
స్వస్తి నా. క్షేమం; శుభం; ఆశీర్వాదం.
స్వస్తిపలుకు క్రి. శుభం పలుకు; ముగింపు చెప్పు; ముగించు.
స్వస్తివాచకం నా. ఆశీర్వచనం; శుభాభినందనతో కూడిన పుష్ప పారితోషికం; అభినందనం.
స్వస్థత నా. ఆరోగ్యంగా ఉండడం.
స్వాంతం నా. మనస్సు; అనునయించడం.
స్వాగతం నా. శుభాహ్వానం చెప్పడం; కుశల ప్రశ్నలు వేయడం.
స్వాతంత్ర్యం నా. స్వతంత్ర భావం; స్వేచ్ఛ, తమను తామే పాలించుకోడం.
స్వాదిష్ఠం నా. మిక్కిలి రుచికరమైనది.
స్వాదు వి. ఇంపైన; రుచియైన; పరిశుద్ధమైన; తియ్యనైన.
స్వాదువు నా. మాధుర్యం; బెల్లం; రుచి; అందం.
స్వాధీన వి. తన వశమైన.
స్వాధ్యాయం నా. వేదాధ్యయనం; వేదం; జపం.
స్వానం నా. ధ్వని.
స్వానుభవం నా. తన అనుభవం; సొంత అనుభవం.
స్వాప్న వి. నిద్రకు సంబంధించిన; కలలో వచ్చిన.
స్వాప్నిక వి. - పై -

స్వాభావిక వి. స్వభావంచేత కలిగిన; సహజమైన.

స్వాభిమానం నా. ఆత్మాభిమానం; ఆత్మ గౌరవం.

స్వాభీల వి. చాలా భయంకరమైన; ఎక్కువ గొప్పదైన.

స్వామ్యం నా. సొంతం అవడం; ఆధిపత్యం. (ప్రజాస్వామ్యం)

స్వారస్యం నా. సహజ సౌందర్యం కలిగి ఉండడం; లాలిత్యం.

స్వార్థం నా. తన ప్రయోజనం.

స్వావలంబన నా. తమ కాళ్ళమీద తాము నిలబడడం.

స్వాహ నా. అగ్ని దేవుని భార్య.

స్వాహావల్లభుడు నా. అగ్నిదేవుడు.

స్వీకర్త నా. స్వీకరించేవాడు.

స్వీకారం నా. గ్రహించడం.

స్వీయ వి. సొంతదైన.

స్వేదం నా. చెమట; ఉష్ణం.

స్వేదజలం నా. చెమట నీరు.

స్వైర వి. స్వేచ్ఛతోకూడిన; తన ఇష్టం వచ్చినట్లు సంచరించే.

హ

హంగు నా. ఒనరు, అనుకూల్యం; ప్రయత్నం; ఆర్భాటంతోకూడిన ప్రయత్నం.
హంత నా. చంపేవాడు; దొంగ.
హంతకుడు నా. హత్య చేసినవాడు.
హంస నా. పక్షి విశేషం; పరమాత్మ; యోగి. (వి.) అంచ.
హంసకం నా. కాలి అందె; హంస.
హజారం నా. ఆస్థాన మండపం; కొలువుకూటం; మొగసాల. రూ. అజారం.
హట్టం నా. అంగడి వీధి, సంత.
హట్టభూమి నా. అంగడి స్థలం.
హఠం నా. పట్టుదల, మారాం; బలాత్కారం.
హఠాత్తుగా క్రి.వి. ఒక్కసారిగా; అకస్మాత్తుగా; ఆకస్మికంగా, దబ్బున.
హడలు క్రి. భయపడు.
హతం నా. చంపడం; కొట్టడం.
హతమార్చు క్రి. చంపు.
హతాశుడు నా. ఆశ కోల్పోయినవాడు, విషణ్ణుడు; శక్తిహీనుడు.
హతి నా. దెబ్బ; కొట్టడం; చంపడం.
హతుడు నా. కొట్టబడినవాడు; చంపబడినవాడు.
హత్తి నా. ఏనుగు.
హత్తించు క్రి. అతికించు; కలుపు; చేర్చు.
హత్తు క్రి. కలుగు; అంటు; నాటుకొను; ఉండు; చేరు; కలియు; తాకు, పొందు, చేరు; తగులుకొను; కౌగిలించుకొను. రూ. అత్తు.
హద్దు నా. పరిమితి; ఆజ్ఞ; మేర.
హననం నా. చంపడం; కొట్టడం.
హనువు నా. దవడ, చెక్కిలి మీది భాగం; ఆయుధం.
హయం నా. గుర్రం; ఏడు అంకె.
హరణం నా. దొంగిలించడం; గ్రహించడం; తొలగించడం; నాశనం చేయడం.
హరప్రియ నా. పార్వతి.
హరవల్లభ నా. – పై –
హరి వి. పచ్చని; పసుపు పచ్చని. నా. విష్ణువు; ఇంద్రుడు; శివుడు; బ్రహ్మ; యముడు; సూర్యుడు; చంద్రుడు; అగ్ని; వాయువు; గుర్రం; కిరణం; సింహం; కోతి; కప్ప; చిలుక; పాము; నెమలి.
హరించు క్రి. నశించు; లయమగు; అపహరించు. రూ. హరియించు.
హరిచందనం నా. పసుపు పచ్చని గంధం; మంచిగంధం; వెన్నెల.
హరిచాపం నా. ఇంద్ర ధనుస్సు.
హరిణ వి. తెల్లని; కిరణాలుగల.
హరిణం నా. లేడి; తెలుపు రంగు.
హరిణాంకం నా. కర్పూరం.
హరిణాంకుడు నా. చంద్రుడు.
హరిణాక్షుడు నా. (హరిణ+అక్షుడు) శివుడు.
హరిణాక్షి నా. లేడి కన్నులవంటి కన్నులు గలది; స్త్రీ.
హరిణి నా. ఆడులేడి; ఆకుపచ్చ రంగు; పసుపు; ఒక అప్సరస.
హరిణుడు నా. సూర్యుడు; విష్ణువు; శివుడు.
హరిత వి. ఆకుపచ్చ వన్నెకల; నీల వర్ణం కల.
హరితం నా. ఆకుపచ్చ రంగు; సింహం.
హరినీలం నా. నీలమణి.
హరిప్రియ నా. లక్ష్మి; భూమి; తులసి.
హరిమధ్య నా. సింహం నడుము వంటి నడుము కలది, స్త్రీ.

హరివిల్లు నా. ఇంద్రధనుస్సు.
హరివీణం నా. పళ్లెం; ఒకరకమైన పాత్ర.
 రూ. అరివాణం.
హరుడు నా. శివుడు.
హర్త వి. హరించేవాడు; గ్రహించేవాడు.
 నా. దొంగ; సూర్యుడు.
హర్మ్యం నా. పెద్ద భవనం; ప్రాసాదం.
హర్యక్షం నా. సింహం.
హర్షం నా. సంతోషం; ఆనందం.
హర్షాశువులు నా. ఆనంద బాష్పాలు.
హలం నా. నాగలి; ఆయుధం.
హలధరుడు నా. కర్షకుడు; బలరాముడు.
హలాయుధుడు నా. బలరాముడు.
హలాహలం నా. విషం. రూ. హాలాహలం.
హవనం నా. హోమం; అగ్ని.
హవిస్సు నా. హోమంలో వేసే పదార్థం;
 అగ్నిలో వేసి దేవతలకు అర్పించే అన్నం
 నెయ్యి మొ॥ హోమద్రవ్యం.
హవేలి నా. నగరు, రాజగృహం.
హవ్యం నా. హవిస్సు.
హవ్యవాహనుడు నా. హవ్యం వాహనంగా
 కలవాడు, అగ్ని. రూ. హవ్యవాహుడు.
హసం నా. నవ్వు; పరిహాసం; ఆనందం;
 హాస్యరసం.
హసనం నా. – పై –
హసించు క్రి. నవ్వు, హాసం చేయు;
 పరిహసించు, ఎగతాళి చేయు.
హసిత వి. నవ్వే; వికసించే.
హసితం నా. నవ్వు; వేళాకోళం.
హస్తం నా. చేయి; ఏనుగుతొండం.
 ప. కరం, కేలు, పాణి.
హస్తగతం నా. చేజిక్కినది; పొందబడినది.
హస్తలాఘవం నా. చేతినేర్పు; కనికట్టు
 విద్య, గారడీ; దొంగతనం.
హస్తాక్షరం నా. చేవ్రాలు.
హస్తామలకం నా. (హస్త+అమలకం)
 అరచేతిలోని ఉసిరికాయ; వశమైనది.
హస్తి నా. హస్తం కలది, ఏనుగు.
హస్తిని నా. ఆడ ఏనుగు.
హస్తిమశకాంతరం నా. ఏనుగుకూ దోమకూ
 ఉన్నంత భేదం, ఏపాటి పోలిక లేకపోవడం.
హాటకం నా. బంగారం.
హాటకగర్భుడు నా. బ్రహ్మ.
హాని నా. కీడు; అపకారం; నష్టం.
హారి వి. హరించే; గ్రహించే; మనోహరమైన;
 అతిశయించే.
హార్దం నా. ప్రేమ; దయ; స్నేహం.
హార్దిక వి. హృదయపూర్వకమైన.
హాలహలం నా. విషం. రూ. హాలాహలం
హాలికుడు నా. కర్షకుడు, రైతు.
హావం నా. పిలుపు; ముఖ కవళికలచేత
 (నొసలు, కళ్లు మొ॥ వాటితో) తెలిసే
 మనో వికారం.
హాసం నా. నవ్వు; ఆనందం; పరిహాసం;
 వికాసం.
హాస్య వి. నవ్వదగిన, నవ్వించే.
హాస్యం నా. నవ్వు, సంతోషం, వేళాకోళం.
హాళి నా. ఆసక్తి; సంతోషం; ఉత్సాహం;
 ప్రేమ.
హింస నా. పీడ; మోసం; చంపడం; బాధ.
హిత వి. మేలుకలిగించే.
హితం నా. మేలు; లాభం; సంక్షేమం.
హితవరి నా. మేలుచేసేది/వాడు.
హితవు నా. సఖ్యం, చెలిమి; ఇష్టం, ప్రీతి.
హితుడు నా. మిత్రుడు; ఆప్తుడు.
హితోపదేశం నా. మేలు కూర్చే ఉపదేశం,
 సుభాషితం.
హిమం నా. మంచు; కర్పూరం; చల్లదనం.
 ప. నీహారం, తుహినం, తుషారం,
 ప్రాలేయం.

హిమకరుడు నా. చంద్రుడు.
హిమవంతం నా. హిమాలయ పర్వతం.
హిమవన్నగం నా. (హిమవత్+నగం) – పై –.
హిమాంబువు నా. మంచునీరు; పన్నీరు.
హిమాంశువు నా. చంద్రుడు; కర్పూరం.
హిమాద్రి నా. (హిమ+అద్రి) మంచుకొండ, హిమాలయం.
హిమాని నా. మంచు, దట్టమైన మంచు.
హిరణం నా. బంగారం.
హిరణ్మయ వి. స్వర్ణవికారమైన; బంగారుమయమైన.
హిరణ్మయుడు నా. బ్రహ్మ.
హిరణ్యం నా. బంగారం; బంగారు పాత్ర; వెండి; సంపద.
హిరణ్యకశిపుడు నా. ప్రహ్లాదుని తండ్రి.
హిరణ్యగర్భుడు నా. బ్రహ్మ; విష్ణువు; సూక్ష్మ శరీరంలోని ఆత్మ.
హీనుడు నా. వివేకం లేనివాడు; తప్పు చేసినవాడు; ద్రోహం చేసినవాడు.
హుంకరించు క్రి. హుం అని ధ్వనిచేయు.
హుంకృతి నా. హుంకారం.
హుందా నా. ఠీవి; గౌరవం.
హుటాహుటి అ. వేగంగా, అతిత్వరగా.
హుతం నా. హవిస్సు, హోమం చేసే పదార్థం.
హుతభుక్కు నా. హుతాన్ని భుజించేవాడు, అగ్నిహోత్రుడు. ప. హుతవహుడు.
హుతాశనుడు నా. హుతం ఆహారంగా కలవాడు, అగ్ని.
హృదయం నా. హరింపబడేది, మనస్సు, గుండె. ప. ఎద, ఎడద, డెందం.
హృదయంగమ వి. మనోహరమైన; మనసుకు ఇంపైన.
హృదయవిదారకం నా. గుండెను కోసేది, మనస్సుకు బాధ కలిగించేది.
హృదయేశ్వరి నా. (హృదయ+ఈశ్వరి) ప్రాణేశ్వరి, భార్య.
హృదయేశ్వరుడు నా. ప్రాణేశ్వరుడు, భర్త.
హృది నా. మనస్సు, ఎద.
హృద్గత వి. మనసులో ఉన్న; ప్రియమైన.
హృద్య వి. హృదయంగమమైన; మనోహరమైన.
హృద్యంగా క్రి.వి. మనోహరంగా.
హృషీకం నా. ఇంద్రియం.
హృషీకేశుడు నా. విష్ణువు.
హృష్ట వి. సంతోషించిన; వికసించిన.
హెగ్గడి నా. అంతఃపుర కావలివాడు, కావలికత్తె; హెగ్గడికాడు; హెగ్గడికత్తె.
హెచ్చరించు క్రి. ప్రోత్సహించు; జాగ్రత్త చెప్పు; అవధానం తెలుపు.
హెచ్చరిక నా. అవధానం, జాగరూకత; సూచన. రూ. ఎచ్చరిక.
హెచ్చు క్రి. ఎచ్చు, అతిశయించు, మించు, పెంచు, విజృంభించు, ఉద్రేకించు. నా. ఆధిక్యం, గొప్పతనం.
హేతువు నా. కారణం, ఉద్దేశం, మూలం.
హేమం నా. బంగారం, జలం, మంచు.
హేమంతం నా. ఒక ఋతువు. (మార్గశీర్ష పుష్య మాసాలు)
హేమాహేమీలు నా. అధికులు, గొప్పవారు.
హేయ వి. విడువదగిన.
హేయం నా. నీచం.
హేరంబుడు నా. గణేశుడు.
హేల నా. శృంగార విలాసం; ఆనందం; అవమానం; ద్వేషం.
హేలనం నా. విలాసంగా వినోదించడం; అనుమానించడం.

హేవాకం నా. అత్యంతాసక్తి.
హేష నా. (గుర్రపు) సకిలింత.
హేళన నా. అవమానించడం; చిన్నబుచ్చడం.
హైమవతి నా. పార్వతి; ఆకాశగంగ.
హైహయుడు నా. కార్తవీర్యార్జునుడు.
హొయలు నా. విలాసం; సొగసు.
హోత నా. యజ్ఞం చేసేవాడు; ఋత్విజుడు; అగ్ని.
హోమం నా. యజ్ఞం.
హోరాహోరీ అ. అవిరామంగా, ఎడతెగక.
హ్రదం నా. లోతైన కాసారం, మడుగు.
హ్రస్వ వి. కురుచఅయిన, పొట్టిఅయిన.
హ్రస్వం నా. చిన్నది; పొట్టిది; లఘువు.
హ్రాదిని నా. వజ్రాయుధం; మెరుపు; ఏరు.
హ్రీ నా. సిగ్గు, లజ్జ.
హ్లాదం నా. సంతోషపడడం, ఆనందం.

*****

అనుబంధం

విరామ చిహ్నాలు
(Punctuation Marks)

1. ముగింపు చుక్క (Period, Full Point, Full Stop) [·] :

1.1 ఇది సాధారణంగా వాక్యం ముగింపును సూచిస్తుంది. దీనిని ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక వాక్యాలు కాని, ఇతర వాక్యాల చివర ఉంచుతారు. అంటే నిశ్చయార్థక వాక్యాల చివర ముగింపు చుక్క ఉంటుంది.

ఉదా: తెలుగులో నన్నయ ఆదికవి.

మహాప్రస్థానం శ్రీశ్రీ రచించారు.

1.2 పదాల సంగ్రహ రూపాల చివర దీనిని ఉంచుతారు.

ఉదా: రూపాయి : రూ. కుటుంబ నియంత్రణ : కు.ని.

గంటలు : గం. క్రీస్తుశకం : క్రీ.శ.

1.3 పదాలను పట్టికలా రాస్తున్నప్పుడు ఆపదాల చివర ముగింపు చుక్క పెట్టనక్కరలేదు.

ఉదా: రాయప్రోలు

కృష్ణశాస్త్రి

విశ్వనాథ

2. ప్రశ్నార్థక చిహ్నం లేదా ప్రశ్న చిహ్నం (Question Mark) [?] :

2.1 ప్రశ్న అడిగే పదం లేదా వాక్యం చివర ప్రశ్నార్థక చిహ్నం ఉంచుతారు. ఇది ప్రత్యక్ష ప్రశ్న అడిగే వాక్యం చివరే గాని, పరోక్ష ప్రశ్న అడిగే వాక్యం చివర ఉండదు.

ఉదా: ఎవరు? నీ పేరు ఏమిటి?

ఎక్కడ నుంచి వచ్చావు? ఇది ఎందుకు?

పరోక్ష ప్రశ్న గల వాక్యాలు: ఆయన నువ్వు ఏం చదువుతున్నావు అని అడిగారు.

రవి పాడుతాడో పాడడో నాకు తెలియదు.

ఇలాంటి వాక్యాల చివర ప్రశ్నార్థక చిహ్నం ఉండదు. ముగింపు చుక్కే ఉంటుంది.

2.2 సమాపక క్రియకు చివర "ఆ" కలిపితే ప్రశ్నార్థకం అవుతుంది. దీని తర్వాత ప్రశ్నార్థక చిహ్నం ఉంచాలి.

ఉదా: అవునా? కాదా? పాప పడుకొందా?

వెళ్తారా? వెళ్ళరా? బాబు పడుకోలేదా?

2.3 అభ్యర్థనతో కూడిన ప్రశ్న వాక్యాల చివరా, అవును కాదు; ఉంది లేదు అనేటటువంటి సమాధానాలు వచ్చే ప్రశ్నల చివరా ప్రశ్నార్థక చిహ్నాన్ని ఉంచుతారు.

ఉదా: మీరు వచ్చేటప్పుడు కొంచెం ఫోన్‌చేసి వస్తారా?

మీరు ఈ పుస్తకం లైబ్రరీలో ఇవ్వగలరా?

మీరు రాజమండ్రి నుంచి వచ్చారా?

మీ దగ్గర రాజశేఖరచరిత్ర ఉందా?

2.4 అదా ఇదా అనే సంశయం ఉన్నప్పుడు అలాంటి పదాల లేదా వాక్యాల చివర ప్రశ్నార్థక చిహ్నం వాడాలి.

ఉదా: రంగనాథ రామాయణాన్ని రచించిన కవి, రంగనాథుడా? బుద్ధారెడ్డా?

2.5 ఏదైనా విషయంపై ఇటు అటుగా స్వల్ప సందేహం ఉన్నప్పుడు ఆ పదం లేదా సంఖ్య తర్వాత ప్రశ్నార్థక చిహ్నాన్ని కుండలీకరణంలో ఉంచాలి.

ఉదా: 2005 ఆగస్టు 19వ తేది శుక్రవారం (?) అవుతుంది.

పాణిని క్రీ.పూ. 5 (?) వ శతాబ్దికి చెందినవాడు.

3. ఆశ్చర్యార్థక చిహ్నం (Exc amation Mark) [!] :

3.1 హఠాత్తుగా కలిగే విచారం, బాధ, ఆనందం, విస్మయం మొ॥ భావాలను; అలాగే పొగడ్తను ప్రకటించవలసి వచ్చినప్పుడు ఆ పదాల లేదా వాక్యాల చివర ఆశ్చర్యార్థక చిహ్నం వాడతారు.

ఉదా: హా! అయ్యో! అమ్మో! భళిభళీ! శభాష్! జాగ్రత్త!

హా! హతవిధీ! శివశివా! అయ్యో! ఎంత పని జరిగింది!

అమ్మో! నా ప్రాణం పోతోంది! శభాష్! మంచి పని చేశావు!

3.2 సంబోధ్య పదం చివర ఆశ్చర్యార్థకం ఉంచుతారు.

ఉదా: రాజా! విను. దాశరథీ! కరుణాపయోనిధీ!

దేవా! అనుగ్రహింపుము. ఏమయ్యా! ఏంచేస్తున్నావు?

4. కామా (Comma) [,] :

4.1 ప్రధాన వాక్యం నుంచి ఉపవాక్యాన్ని వేరు చేసి చూపడానికి కామా వాడతారు.

ఉదా: రమేశ్ బడికి వెళ్తూ, చెరువు దగ్గర ఆగాడు.

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలుతాయి, ముందు జాగ్రత్తతో ఉండాలి.

అన్నయ్య అయిదవ తరగతి, చెల్లెలు నాల్గవ తరగతి చదువుతున్నారు.

4.2 అర్థంలో స్పష్టత కోసం గాని, మరొక అర్థాన్ని వారించడానికి గాని, కామాను వాడతారు.

ఉదా: నన్నెచోడుడు, నన్నయ తర్వాతివాడు.

చేను మేసిన, కంచె. (ఈ వాక్యంలో కర్త "చేను")

చేను, మేసిన కంచె. (ఈ వాక్యంలో కర్త "కంచె")

4.3 కాబట్టి, కాని/గాని, ను(సముచ్చయార్థకం), హేత్వర్థంలో వచ్చే చేత, వల్ల మొ॥ వాటి తర్వాత కామా ఉంచుతారు.

ఉదా: సురేశ్ బాగా చదివాడు కాబట్టి, ఎక్కువ మార్కులతో పాస్ అయ్యాడు.

తెలుగులోగాని, ఇంగ్లీషులోగాని, పట్టభద్రులై ఉండాలి.

ఆయన విద్యావంతుడే కాని, నీతిమంతుడు కాదు.

తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ, పట్టభద్రులై ఉండాలి.

పునాది గట్టిగా ఉండడం చేత, వరద వచ్చినా ఇంటికి ప్రమాదం లేదు.

4.4 విశేషణాలు, విశేష్యాలు ఒకటి కంటె ఎక్కువ ఉంటే చివరి దానికి తప్ప మిగిలిన వాటి తర్వాత కామా ఉంటుంది.

ఉదా: తెలివిగాను, చురుకుగాను ఉన్నవాళ్లు చదువులో బాగా రాణిస్తారు.

గిడుగువారు వ్యావహారిక భాషోద్యమకర్తే కాదు, ఆయన ఒక భాషా శాస్త్రవేత్త, శాసన పరిశోధకుడు, సవరల విద్యాభివృద్ధికి కృషి చేసినవాడు.

కందుకూరి, గురజాడ, గిడుగు అనే ముగ్గురూ ఆంధ్రదేశంలో ఆధునికతకు మూలపురుషులు.

4.5 ఒకటి కంటె ఎక్కువ అంశాలు ఉన్నప్పుడు చివరిదానికి తప్ప ముందున్న అన్నిటి చివర కామా ఉంటుంది.

ఉదా: కందుకూరివారు నవల, నాటకం, ప్రహసనం, వ్యాసం, పత్రికా రచన మొ॥ ప్రక్రియలలో తెలుగువారికి మార్గదర్శకులు.

4.6 లేఖలలోని సంబోధన చివరలో కామా ఉంటుంది.

ఉదా: ప్రియమైన వెంకట్, అయ్యా, మీ లేఖ చేరింది

4.7 కొన్ని పదాలను అడ్డంగా ఒక వరసలో రాస్తున్నప్పుడు చివరి పదం తప్ప ముందున్న ప్రతి పదం చివర కామా ఉంచాలి.

ఉదా: సంధి, సమాసం, కారకం, క్రియ

తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం

4.8 పేరు తర్వాత హోదా, చిరునామా రాస్తే చివరి దానికి తప్ప ముందున్న ప్రతీదాని చివర కామా ఉంచాలి.

ఉదా: రామారావు, ఎం.ఏ.

సుబ్బారావు, అధ్యక్షుడు, ఆంధ్ర లలితకళా సమితి, విశాఖపట్నం.

4.9 లేఖలో విశేషణం తర్వాత కామా పెట్టాలి.

ఉదా: మీ, మీ విధేయుడు,

రవి రవి

4.10 అవును, కాదు, లేదు మొదలైన పదాలతోను; ఎందుచేతనంటే, చెప్పేది ఏమిటంటే, సారాంశం ఏమనగా మొదలైన ప్రశ్నార్థకాలతోను వాక్యం ప్రారంభం అయితే వీటి తర్వాత కామా పెట్టాలి.

ఉదా: నేను చెప్పేది ఏమనగా, ఆయన ఎప్పుడూ నిజమే మాట్లాడతారు.

అవును, ఆయన నిజాయితీపరుడే.

4.11 ఉల్లేఖన పదాలకు, వాక్యాలకు ముందు ఉన్న పదం తర్వాత కామా ఉండాలి.

ఉదా: ఆయన నాతో, "గుడికా వెళ్లేది" అని అడిగారు

నేను, "కాదు, బడికి" అని ఆయనతో అన్నాను.

5. సెమీకోలన్ (Semicolon) [;] :

5.1 సమప్రాధాన్యం గల లఘువాక్యాలు ఏకాన్వయంతో దగ్గరకు చేరితే ముందు వాక్యాల చివర సెమీకోలన్ ఉంచుతారు.

ఉదా: చదువు వల్ల సంస్కారమూ పెరగాలి; ఒక్క తెలివే కాదు.

చదువు వల్ల జ్ఞానం కలుగుతుంది; సమాజంలో గౌరవమూ దక్కుతుంది.

ఇంగ్లీషు నేర్చుకోవాలి; తెలుగు ఇంకా బాగా నేర్చుకోవాలి.

5.2 సమానాంశాలు గుంపులుగా ఉంటే గుంపుల మధ్య సెమీకోలన్ ఉంచుతారు.

ఉదా: మల్లె, జాజి, మందారం; తామర, కలువ; క్యాబేజీ, కాలిఫ్లవర్ మొ॥

6. కోలన్ (Colon)[:] :

6.1 ఒక పదం లేదా వాక్యం తర్వాత, దానితో అన్వయం ఉండే అంశాలను ఒక వరుసలో పట్టికలా ఇవ్వవలసి వస్తే, ఆ పదం లేదా వాక్యం తర్వాత కోలన్ ఉంచాలి.

ఉదా: కొన్ని ప్రముఖ తెలుగు కావ్యాలు: కవిత్రయ భారతం, శృంగారనైషధం, మనుచరిత్ర, పారిజాతాపహరణం మొ।

ప్రజలు అందరూ తప్పక పాటించవలసినవి: సత్యం, అహింస, పరోపకారం మొ।

6.2 గమనిక, సూచన, ఉదాహరణ, షరా మొ॥ మాటల తర్వాత కోలన్ ఉంచి తర్వాత ఆ విషయం రాయాలి.

6.3 ఇలాగే ఉల్లేఖన వాక్యానికి ముందు కోలన్ ఉంచుతారు.

ఉదా: ఆయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు : ప్రతి విద్యార్థి పది మందికి చదువు చెబితే నిరక్షరాస్యత తొలగిపోతుంది.

6.4 నాటకాల్లోగాని, అటువంటి సంభాషణాత్మక రచనల్లోగాని పాత్రలను రాసి ఎదురుగా సంభాషణలు రాస్తారు. ఆ సందర్భంలో పాత్ర తర్వాత కోలన్ ఉంచుతారు.

7. ఉల్లేఖన చిహ్నాలు (Quotation Marks) [" "] :

7.1 మన రచనలో మరొకరి మాటలనుగాని, రచననుగాని యథాతథంగా తీసుకొని అన్వయం కల్పించి నప్పుడు, అలా గ్రహించిన ఇతరుల మాటలను లేదా వాక్యాలను ఉల్లేఖన చిహ్నాల మధ్య ఉంచాలి. ఇలా రాసిన దానిని ప్రత్యక్ష కథనం అంటారు.

ఉదా: ఆయన, "నీకు పాడడం వచ్చా" అని నన్ను అడిగారు.

ఆయన, "నాకు పాడడం రాదు" అని నాతో అన్నారు.

గమనిక: మరొకరి మాటలను మనమే అంటున్నట్లు రచనలో వాడితే అక్కడ ఉల్లేఖన చిహ్నాలు అక్కరలేదు. దీనిని పరోక్షకథనం అంటారు. పై వాక్యాల్ని పరోక్ష కథనంలో ఇలా రాయవచ్చు :

ఆయన నాకు పాడడం వచ్చా అని నన్ను అడిగారు.

ఆయన తనకు పాడడం రాదు అని నాతో అన్నారు.

7.2 మన రచనలో వచ్చిన కొన్ని మాటలుగాని, వాక్యాలుగాని కొంత ప్రత్యేకత కలవి అనో, లేదా పాఠకుల దృష్టి ఆకర్షించాలి అనో అనుకొంటే వాటిని ఉల్లేఖన చిహ్నాల ద్వారా చూపుతారు.

ఉదా: మనదేశంలో అందరూ "అక్షరాస్యులు" అయితే ప్రజాస్వామ్యం మరింతగా విజయవంతం అవుతుంది.

8. ఒంటి ఉల్లేఖన చిహ్నాలు [' '] :

ఒక్కొక్కప్పుడు ఇతరుల వాక్యాలలోని భావాన్ని మన వాక్యాల ద్వారా వ్యక్తపరిచి మన రచనను కొనసాగిస్తాం. అలా ఇతరుల భావాలను తెలిపే మన వాక్యాలను ఒంటి ఉల్లేఖన చిహ్నాల మధ్య ఉంచుతారు.

9. కుండలీకరణం (Parentheses) [( )] :

9.1 రచనలోని వాక్యంతో అన్వయం పొందకుండా ఆ వాక్యంలోని విషయంతో సంబంధం ఉన్న అంశాన్ని కుండలీకరణంలో చూపుతారు.

ఉదా: అప్పకవీయంలోని వర్ణ పరిచ్ఛేదానికి (ద్వితీయాశ్వాసం) వచ్చిన వ్యాఖ్యానం పేరు "దీపిక".

నన్నయ (11శ.) ఆంధ్రమహాభారతం ఆది సభా పర్వాలు, అరణ్య పర్వంలో కొంతభాగం (4వ ఆశ్వాసంలో 142వ పద్యం వరకు) రచించాడు.

9.2 ఇంగ్లీషు వంటి ఇతర భాషా పదాలను తెలుగులోకి అనువదించిగాని, లిప్యంతరీకరించిగాని రాస్తూ ఉంటే మూల భాషా పదాన్ని తెలుగు లిపిలోనో లేదా మూల భాషా లిపిలోనో కుండలీకరణంలో చూపాలి.

ఉదా: చెట్లు బొగ్గుపులుసు వాయువును (కార్బన్-డై-ఆక్సైడ్) తీసుకొని ప్రాణ వాయువును (ఆక్సిజన్) వదిలిపెడతాయి.

తెలుగు భాషకు సేవచేసిన పాశ్చాత్యుల్లో సి పి బ్రౌన్‌ను (C.P. Brown) మొట్టమొదట పేర్కోవాలి.

9.3 రచన మధ్యలో ఇతరుల వాక్యాలనుగాని, అభిప్రాయాలనుగాని పొందుపరచి ఉల్లేఖన చిహ్నాలు ఉంచి రాస్తాం. ఆ ఉల్లేఖన చిహ్నాలు ముగిసిన వెంటనే ఆ వాక్యాలు లేదా అభిప్రాయాలు ఏ రచన నుంచి గ్రహించామో దాని వివరాలను కుండలీకరణంలో చూపాలి. (ఈ వివరాలను కుండలీకరణంలో కాకుండా

అధస్సూచిలో చూపడం మరొక పద్ధతి.) ఇలా చూపడం ముఖ్యంగా పరిశోధన రచనల్లో ఉంటుంది.

10. మూడు చుక్కలు (Ellipsis, Marks of Omission) [...] :

10.1 ఒక వాక్యంలో కొంత భాగాన్ని లోపింప జేసి రచన చేస్తే, అలా లోపించిన చోట మూడు చుక్కలు ఉంచుతారు.

ఉదా: రామాయణంలో విశ్వామిత్రుడు యాగ సంరక్షణార్థం రామ లక్ష్మణులను తీసుకొని వెళ్లడం, తాటక వధ, సీతాస్వయంవరం, ... ఇలా కొంత కథ జరిగాకా సీతాపహరణ ఘట్టం వస్తుంది.

10.2 రచనలో సంభాషణలను చూపుతున్నప్పుడు కొన్నిచోట్ల ఒక పాత్ర పలికిన మాటలే ఉండి; మరొకపాత్ర మౌనం పాటించిన సన్నివేశాలు చూపవలసివస్తుంది. అలాంటి చోట్ల మౌనాన్ని చుక్కల ద్వారా చూపుతారు.

ఉదా: ఉపాధ్యాయుడు : ఏమయ్యా! ఈ పని ఎందుకు చేశావు?
విద్యార్థి : ...
ఉపాధ్యాయుడు : నిన్నే, సమాధానం చెప్పవేం?
విద్యార్థి : ...
ఉపాధ్యాయుడు : ఇక నిన్ను ఏం అన్నా ప్రయోజనం లేదు. వెళ్లు!

11. గీత (Dash) [–] :

11.1 వాక్యంలో పూర్వోత్తర పదాలకు ఉండే అన్వయాన్ని డాష్ వంటి చిన్న గీత ద్వారా చూపడం ఉంది. వివరణగా ఎక్కువ రాయడాన్ని ఇది వారిస్తుంది.

11.2 కోలన్ (:) పెట్టవలసిన చోట, దానికి బదులు చిన్న గీతను కూడా ఉంచుతారు.

11.3 కుండలీకరణానికి బదులుగా, దానిలో ఉంచదగిన పదం లేదా వాక్యం ముందు చిన్న గీతను ఉంచుతారు.

11.4 ఎక్కడైనా లోపించిన పదానికి లేదా నింపవలసిన పదానికి సూచనగా గీతను కొంచెం పెద్దగా పెడతారు.

11.5 ఒక పంక్తిలోని చివరి పదాన్ని ఖండించి, దానిలోని కొన్ని అక్షరాలతో తరువాతి పంక్తిని మొదలుపెట్టవలసివస్తే, ఆ ముందు పంక్తి చివర చిన్న గీత పెడతారు.

12, **చతురస్ర కుండలీకరణం (Square Brackets) “[ ]” :**

12.1 కుండలీకరణం పెట్టేచోట, దానికంటే వేరుగా చూపడానికి దీనిని వాడతారు. ఇది అరుదుగా ఉపయోగంలో ఉంటుంది.

12.2. రెండు లేదా అంతకంటే ఎక్కువగా ఉన్న కుండలీకరణాలను అన్నింటినీ కలిపి ఒక కుండలీకరణం ద్వారా చూపవలసివస్తే దీనిని వాడతారు.

ఉదా: [...(...)...(...)...]

తెలుగులో ప్రాచీన సాహిత్యం [చంపూ కావ్యాలు(నన్నయ భారతం మొ), ద్విపద కావ్యాలు (రంగనాథ రామాయణం మొ), శతకాలు మొ॥] చాలా మటుకు ఛందోబద్ధంగానే రచితమైంది.

*****

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
AC No 88984
హైదరాబాద్-500 044.

ఎన్.ఎస్.రాజు (1948)

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు భాషా సాహిత్యాలు, భాషాశాస్త్రం చదువుకొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఛందశ్శాస్త్రంలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పట్టా పొందారు.

ఛందశ్శాస్త్ర పరిశోధక వ్యాసాలను **ఛందోవ్యాసావళి** (1983)గాను, పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథాన్ని **తెలుగులో ఛందో విశేషములు** (1985) అనే పేరుతోను ప్రకటించారు.

1984 లో ఒంగోలు ఎఱ్ఱనపీఠం **ఎఱ్ఱన శ్రీనాథుల సూక్తివైచిత్రి** అనే అంశం మీదా, 1987 లో కాకినాడ శ్రీవిశ్వనాథ సాహిత్యపీఠం **విశ్వనాథ మధ్యాక్కరల** మీదా, 1989 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం **శివకవుల రచనల్లో సమాజం** అనే అంశం మీదా నిర్వహించిన పరిశోధక రచనల పోటీలలో వీరి రచనలు ఉత్తమమైనవిగా ఎంపికై బహుమతులను అందుకొన్నాయి. ఈ రచనల్లో **శివకవుల రచనలు - సమాజం** (1991), **అక్షర విశ్వనాథ** (1997) అనే గ్రంథాలు ప్రచురితమయ్యాయి.

అప్పకవీయ ద్వితీయాశ్వాస వర్ణపరిచ్ఛేదానికి భాషా ఛందో వ్యాకరణ శాస్త్రాల సమన్వయంతో వీరు రచించిన **దీపికా** వ్యాఖ్యానం (1996) పండితుల ప్రశంసలు అందుకొంది. గిడుగు రామమూర్తిగారి లేఖలను సంపాదించి **గిడుగు లేఖలు** (2001) పేరుతో విశాలాంధ్ర సంస్థ ద్వారా ప్రచురించారు. డెట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్ (అమెరికా) ప్రచురించిన **మరోసారి గిడుగు రామమూర్తి: వ్యాసాలు, లేఖలు** (2005) అనే సంకలన గ్రంథానికి చేకూరి రామారావుగారితో సంపాదకత్వంలో పాలు పంచుకొన్నారు. భారత ప్రభుత్వ జాతీయ సార్వత్రిక పాఠశాల తెలుగు వాచకాల (1996, 2003) రచయితగా, సంపాదకుడుగా బాధ్యతలు నిర్వహించారు.

నేటి తెలుగు సమాజంలో తెలుగుకు ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ సామాజిక భాషాశాస్త్ర భూమిక మీద **తెలుగును కాపాడుకొందాం అది మనల్ని కాపాడుతుంది** (1995, 1996) అనే లఘు రచనను ప్రకటించి, దాని నేపథ్యంలో సమాజంలో తెలుగు వాడుక పెరగడానికి కొందరు భాషావేత్తలతో కలిసి ఏర్పడిన "సమితి" ద్వారా ఈయన తనవంతు కృషి చేస్తున్నారు.

1998లో బెంగుళూరు తంగిరాల సాహిత్యపీఠంవారి "ఉత్తమ పరిశోధకుడు" పురస్కారం, 2001లో వరంగల్లు జిల్లా పాలకుర్తి సోమనాథ కళాపీఠంవారి "సోమనాథ సామాజిక శోధన పురస్కారం" పొందారు. భాషా ఛంద స్సాహిత్య విమర్శ రంగాలలో చేసిన పరిశోధనకు గుర్తింపుగా 2002లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి "అబ్బూరి రామకృష్ణారావు వరద రాజేశ్వరరావు స్మారక పురస్కారం" అందుకొన్నారు.

ప్రస్తుతం ఈయన హైదరాబాదు విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ) తెలుగు శాఖలో ఆచార్యుడుగా పనిచేస్తున్నారు.